PV02C423
P/19

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
చింతవద్దు సొంత ఇంటి కోసం !
చెంత ఉంది ఆర్.కె. మీ కోసం !!
50
మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ ముద్దులూరి మాలకొండయ్య
RK
ఆర్.కె. టౌన్‌షిప్ ప్రమోటర్స్ (ప్రై) లిమిటెడ్
డోర్ నెం. 27-14-56, I ఫ్లోర్, రాజగోపాలాచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520 002 ఫోన్: 66376, 77376
బ్రాంచీలు
డోర్ నెం. 16-55, I ఫ్లోర్, పాతగాజువాక, విశాఖపట్నం - 26 ఫోను : 514952
డోర్ నెం. 12-4-26, II ఫ్లోర్, అప్సరారోడ్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం - 2 ఫోను : 595727
డోర్ నెం. 7-27-4, కేబిన్ నెం. 102, క్రిష్ణా కాంప్లెక్స్, టి. నగర్, రాజమండ్రి, ఫోను : 61131

నీటికి, మీ ఇంటికి అత్యధిక నాణ్యతగల
Kumar®
TRADE MARK
జీవితకాలం మన్నికకు మేలైన స్పేర్ పార్ట్స్ ఉపయోగించటమైనది. గ్లాండ్ వద్ద లీకేజీ కాకుండా పూర్తి రక్షణ కల్పించబడినది. తక్కువ ధర, తక్కువ విద్యుత్ ఖర్చు - ఎక్కువ నీటి సరఫరా జీవితకాల మన్నిక
శబ్దం లేకుండా సున్నితంగా ఎక్కువ కాలం మన్నికకు అతి నాణ్యమైన బేరింగులు గన్ మెటల్‌తో తయారు చేయబడిన ఇంపెల్లర్స్ బిగించబడినవి.
హెవీ డ్యూటీ మోటార్ గ్లాండ్ విధానమై ఆయిల్ సీల్ విధానం ఎక్కువ కాలం మన్నిక.
మన్నికైన త్రీఫేస్ వ్యవసాయ పంపుసెట్
సింగిల్ ఫేస్ మోటార్
25060, 23231 (WORK SHOP)
24498 (Office)
23650 (RESI M.D.)
Kumar
నకిలీలను చూసి మోసపోవద్దు
కుమార్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
అరుణ జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్
వహాబ్‌రోడ్, తెనాలి - 522 201
కుమార్
పిస్టన్ పంపులు, జెట్ పంపులు మోనో బ్లాకులనే వాడండి.

P/19 PV02C423

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక

విషయ సూచిక

1. త్వరితగతిని పూనుకోవాల్సింది యువతరం	మోటూరు హనుమంతరావు	6
2. స్వర్ణోత్సవ సందర్శనం	తెలకపల్లి రవి	7
3. నేటికీ నెరవేరని స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలు	హరికిషన్‌సింగ్ సూర్జిత్	10
4. స్వాతంత్ర్యదినం-ఆనాటి జ్ఞాపకాలు	జ్యోతిబాసు	19
5. కార్మికవర్గం స్వాతంత్ర్య దిన స్వర్ణోత్సవాలు	ఎం.కె. పాంధె	24
6. భారత స్వాతంత్ర్యోద్యమం జవహర్‌లాల్ నెహ్రూ	ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్	28
7. 50 ఏళ్ళ స్వాతంత్ర్యంలో కమ్యూనిస్టుల విశిష్ట పాత్ర	నండూరు ప్రసాదరావు	34
8. రాష్ట్రంలో గిరిజనుల స్థితిగతులు	బి.వి. రాఘవులు	46
9. మానవహక్కుల పరిరక్షణకు విశాల ఉద్యమం	డా॥ వై. రాధాకృష్ణమూర్తి ఎం.పి.	54
10. నూతన పరిస్థితుల్లో భూ సమస్య ప్రాధాన్యత	పి. మధు	61
11. ఓ విప్లవ కారిణి గాథ	లక్ష్మీసెహగల్‌తో ఇంటర్వ్యూ	67
12. 1857 ప్రథమ భారత సంగ్రామం	వి. శ్రీహరి	78
13. జలియన్‌వాలాబాగ్ ఘోర దురంతాలు	సుమతీ ప్రియ	88
14. అల్లూరి సీతారామరాజుతో ఇంటర్వ్యూ	చెరుకూరి నరసింహమూర్తి	99
15. ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఆనాటి అన్వేషణ	బిషన్‌చంద్ర	101
16. మహాత్ముని హత్య	దర్శి చెంచయ్య	114
17. స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ	జి. భారతీమోహన్	118
18. అర్ధ శతాబ్దం పయనం భారత్-చైనాలు	ఎస్. వెంకట్రావు	130
19. భారత బూర్జువా వర్గం-విదేశీ పెట్టుబడులు	గుడిపూడి విజయరావు	154
20. స్త్రీజనావళికందని స్వాతంత్ర్య ఫలాలు	డి.బి.ఎస్.ఆర్.సి.హెచ్. మూర్తి	162
21. పల్నాటి పుల్లరి తిరుగుబాటు		168
22. స్వర్ణోత్సవ భారతంలో బండబారుతున్న బాల్యం	ఇ.వి. బాలాజీ	175
23. భారత స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులపాత్ర	బి.టి. రణదివె	184
24. భారత విదేశాంగ విధానం	ఎం. కోటేశ్వరరావు	200
25. ప్రభుత్వ రంగం నేటికీ అవసరం	జి.. రఘుపాల్	213
26. స్వాతంత్ర్య స్వర్ణోత్సవంలో శ్రీరంగ దర్శనం	పోతుకూరి శ్రీనివాసరావు	221
27. స్వాతంత్ర్య సమరాంగణంలో సాహిత్యరణ శంఖం	అక్కిరాజు రమాపతిరావు	230
28. చీరాల పోరాటాల పోరు	పాణకాల అప్పారావు	244
29. అర్ధశతాబ్ది స్వాతంత్ర్యం (గేయం)	అడిగోపుల వెంకటరత్నం	248
30. కల్లోలిత భారత పయనం ఎటువైపు	ఎన్. రామ్	250
31. స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించిన చలనచిత్రాలు		260
32. రాడికల్ రీతిమాటున ప్రగతి నిరోధక ధోరణులు	కె.ఎన్. ఫణిక్కర్	266
33. "సరళీకరణ" ప్రచారాలు "ప్రగతి" లెక్కలబూటకాలు	అశోక్ మిత్రా	270
34. స్వర్ణ భారతం	కొండబాబు	276
35. మతోన్మాదం తెచ్చిన ప్రమాదం	హరిశ్చంద్ర	280
36. అవినీతి విషవృక్షం	తె.ర.	287
37. కుల వ్యక్తీకరణలో రెండు కోణాలు	సీతారాం ఏచూరి	297

సంపాదకులు:
మోటూరు హనుమంతరావు

సహ సంపాదకులు:
తెలకపల్లి రవి

ప్రచురణకర్త: వి. కృష్ణయ్య
ముద్రణ: ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ

50ఏళ్ళ దేశ గమనాన్ని అంతకు ముందరి చరిత్ర ఘట్టాలను రేఖామాత్రంగా స్పృశించడం ఈ సంచిక లక్ష్యం. ఈ అంశాలన్నింటినీ ఒకే సారి, ఒకే చోట సమగ్రంగా సమీక్షించడం సాధ్యంకాదని విజ్ఞులకు చెప్పనవసరం లేదు. ఆనాటి యోధులతో సహా పలువురు ప్రముఖులు, నిపుణులు చేసిన రచనలు ఆయా విషయాలపై విశ్లేషణను అందించగలవని ఆశిస్తున్నాం. ఇతర అంశాలు కూడా వీలువెంట అందించే ప్రయత్నం జరుగుతుందని తెలియజేస్తున్నాం. 'ఫ్రంట్‌లైన్' స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంచికలోని వ్యాసాలను కూడా కొన్నిటిని ఇందులో ఇచ్చాము. ఈ సంచికకు వ్యాసాలు అందించిన రచయితలకు, ఇతర విధాల సహకారం అందించిన వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు.

-ఎడిటర్

15-8-1997

స్వాతంత్ర్య విలువలన్నింటినీ చంపింది కాంగ్రెస్

పునరుద్ధరణకు త్వరితగతిని పూనుకోవలసింది యువతరం

మన స్వాతంత్ర్యం స్వర్ణోత్సవాన్ని జరుపుకుంటోంది. హక్కు రీత్యా అందరిదీ యీ స్వాతంత్ర్యం. ఆ పేరు చెబితేనే ఎవరికైనా అత్యుత్సాహం, సంపూర్ణమైన స్పందన కలగడం సహజం. అవన్నీ స్వాతంత్ర్యంకోసం పోరాడుతూ కన్నకలలు. దాన్ని సాధించి అర్ధశతాబ్దం అయింది. లాంఛనంగా దానికి స్వాగతం పలకాలని అందరికీ అనిపిస్తుంది. కాని దేశంలో అత్యధికులైన కష్టజీవులు కంటతడిబెట్టి మాత్రమే, ఏడవలేక నవ్వినట్లు, దానికి స్వాగతం పలుకుతున్నారు. కలవాళ్ళు మరింత కలిగినోళ్ళయినారు. దరిద్రులు కంటున్న పిల్లలతో సహా, దాదాపు వందకోట్ల మంది నిష్ట, నికృష్ట దరిద్రులవుతున్నారు. ఇంటింట దీపావళి వారింట మాత్రం తిమిరావళే.

ఎవరిందుకు బాధ్యులు? అదివరకు పరిపాలించిన బ్రిటిషువాళ్ళు. వాళ్ళా సామ్రాజ్యవాదులు, దోపిడీగాళ్ళు. పాపాలకు భైరవులు. మరి గత 50 సంవత్సరాల పాపాలన్నింటికీ భైరవులు బ్రిటిష్‌వాళ్ళు. మరి ఇప్పటి పాపాలకు భైరవులు ఎవ్వరు. న్యాయానికి రెండు కొలబద్దలు పనికిరావు. మన పరిపాలనకూ తెల్లచర్మం తొడుగుపోయి నల్లచర్మం తొడుగు వచ్చింది. అయినా పాపం పాపమే. కాకపోతే అది పరాయివాళ్ళ అపరాధం. ఇది స్వయంకృతాపరాధం.

స్వాతంత్ర్యం అంటే, అంటూ కలలు కల్పించినవారే వాటిని కల్లలు చేశారు. ఎన్ని ప్రణాళికలు వేసినా, ఎంతెత్తు సౌధాలు నిర్మించినా, ఎన్ని చట్టాలు చేసినా అవన్నీ పునాదులు లేని ప్రతిజ్ఞలైనాయి. సామెతగా చెప్పుకునే ఆకాశహర్మ్యాలు అయినాయి. పేకమేడలవలె కూలుతున్నాయి, లేస్తున్నాయి. నివాసయోగ్యతకు మాత్రం అవి నోచుకోలేదు. స్వర్ణోత్సవ తళుకుబెళుకలన్నింటినీ తొలగించి చూస్తే కనిపించే నగ్నసత్యం అది.

మాదాల హనుమంతరావు

స్వర్ణోత్సవాన్ని యీ దిక్కుకు మరల్చిన మహామహులెవరు? మేమేనని సిగ్గువిడిచి సగర్వంగా చెప్పుకుంటున్నారు కాంగ్రెస్‌నేతలు. ఎందుకంటే యీ 50 సంవత్సరాలపాలనలో 45 సంవత్సరాలు పాలన చేసినవాళ్ళం తామేనంటున్నారు. ఎవరైనా తప్పులు ఎత్తిచూపినప్పుడు అడపాదడపా పరిపాలనకు ఇతరులు వచ్చిన ఐదేళ్ళలోనే పరిస్థితి అంతా ఖరాబు అయిపోయిందని చెబుతూంటారు. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 45 సంవత్సరాలపాలనకే గాదు వీరు బాధ్యులు. 1937 నుండి నాలుగేళ్ళపాటు, 46,47 సంవత్సరాల్లోనూ పెద్ద రాష్ట్రాలన్నింటా పరిపాలనను వెలగబెట్టినవారు కూడా వీరే. రాజాజీ ప్రభుత్వం క్రిందనే గదా చీరాల పొగాకు కార్మికులపై కాల్పులు జరిగింది. ప్రకాశంగారి ప్రభుత్వం క్రిందనేగదా 1947 జనవరిలో ఆర్డినెన్స్‌వచ్చి కమ్యూనిస్టుపార్టీపైనా, మున్సిపల్ కార్మికులపైనా కర్కోటక పోలీసు దాడి జరిగింది !

మౌలిక సమస్యలను మాత్రం వేటిని కాంగ్రెస్ పాలకులు పరిష్కరించగలిగారు? పారిశ్రామికాభివృద్ధిని సాధించుకున్నామన్న దేశంలో విదేశీ పరిశ్రమలు, పెట్టుబడులు పోవాలి, పోవాలి అని అప్పుడన్నాం. ఇప్పుడు అది ఇంకా రావాలి, రావాలి అని అన్నార్తులవలె అడుక్కుంటున్నాం: భారతదేశ ఆర్థిక పరిస్థితి 6వస్థానంలో వున్నదంటున్నాం. అయినా ప్రపంచ పేదదేశాల్లోనే మనం 147వ స్థానంలో వున్నాం. సోవియట్ యూనియన్ అందించిన భారీ పరిశ్రమ పుణ్యంవల్లనే ఆరవస్థానం అని చెప్పుకోగలుగుతున్నాం. అయినా పరిశ్రమల్లో పనిచేయవలసిన శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు, కార్మికులు అందరూ నిరుద్యోగంలోనే వున్నారు.

భారతదేశం గ్రామాల్లో నివసిస్తూన్నదని గాంధీజీ అన్నారు. ఆ గ్రామాలే దరిద్రావస్థలో వున్నాయి. వ్యవసాయ కార్మికుడికి చేతినిండా పనిలేదు. చేసిన పనికి న్యాయమైన జీతమూలేదు. కౌలుదారునికి రక్షణలేదు. వీరంతా కలిసి పండించిన పంటలకు గిట్టుబాటుధర లేదు. చేనేత, గీత మొదలైన గ్రామీణ పేదలందరూ అయోమయావస్థలో వున్నారు. దున్నుకునేవాడికి భూమి అన్నది బూటకం అయింది.

పదేళ్ళలో 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నిర్బంధోచిత విద్య నివ్వాలన్నది రాజ్యాంగచట్ట ఆదేశం. 50 సంవత్సరాలు గడిచినా నిరక్షరాస్యుల సంఖ్య సగానికి సగంగా వున్నది. హరిజన, గిరిజనోద్ధరణను పదేళ్ళలో సాధించుదాం అన్నది మరొక చట్టరీత్యా పొందిన సదుపాయం. భారతదేశానికి కులవ్యవస్థ వేరుగు పురుగువంటిదన్నది మన పరిశీలన. ఆ రిజర్వేషన్‌నే పరిష్కరించలేని దశలో యీ తాత్కాలిక ప్రయోజనాన్ని అయినా అందరికీ కల్పించటంలో ప్రభుత్వాలు విఫలమైనాయి. దీంతో వెనక్కుపోయిన రిజర్వేషన్ల కులాలు, మతాలు మొదలైనవన్నీ చిలవలు పలవులుగా ప్రవహిస్తున్నాయి.

హిందూ ముస్లిం ఏక్‌హై, రాం- రహీం అన్న నినాదాలతో స్వతంత్ర సమరం బయలుదేరింది. కాంగ్రెస్ పాలనా, దుష్టశక్తులకు అది ఇచ్చిన ఊతం బాబ్రీమసీద్‌ను కూల్చడానికి దారితీసింది. సామరస్యంగా వుండవలసిన కులాలు, మతాలూ ఒకదానిపై ఒకటి కత్తులు దూసుకుంటున్నాయి.

ఆరోగ్యవసతినైనా కనీస ధర్మంగా నెరవేర్చలేని ప్రభుత్వాలు అన్ని సమస్యల ముందూ తెల్లజెండాలెత్తాయి. కనుక ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలకు నెత్తినెక్కి కూర్చోవడం తప్ప మరేపనీ చేయకుండా వున్నాయి.

కాంగ్రెస్ పాలించలేక దేశాన్నే చెడగొట్టింది. తాను పోతే మరో మతోన్మాదశక్తికి ఊతమిచ్చి నిలిపింది. ప్రస్తుతం యీ రెండు పార్టీలూ గాట్లో కుక్కలవలె మరెవ్వరినీ పరిపాలించ నీయకుండా అడ్డంగా నిలిచాయి.

రాష్ట్రాల స్వయంపరిపాలనా హక్కును సైతం అమలు జరపకపోగా సంకుచిత చీలిక వాదాలు ఎదురైవచ్చాయి. దేశ సమగ్రతకే ముప్పవాటిల్లింది.

గత 50 సంవత్సరాల్లో ఇన్ని ముఖ్యమైన సమస్యలపై పాలకవర్గాలు విఫలం అయినాయి. ఇంకా తామే తగుదుమని బ్రహ్మాండమైన ప్రసంగాలు చేస్తున్నారు. దేశం అప్పులపాలై దివాళా తీస్తున్నది. గత నలభైఐదు సంవత్సరాల్లో టోకు ధరలు 20 రెట్లు పెరిగాయి. చిల్లర ధరలు ఇంకా పెరిగాయి. దేశంలో పెరిగిన ఆర్థికాభివృద్ధి ఆరుశాతం మాత్రమే. వామపక్షం, ముఖ్యంగా సి.పి.ఎం. మీద తప్ప, అవినీతి ఆరోపణలు ప్రబలంగా వచ్చాయి. అందులో ముఖ్యంగా కాంగ్రెస్‌దే తారాస్థాయి. పేరుకు సత్యం, అహింస తారకనామంవలె వల్లించడం తప్ప అవి సమాజంలో సోదిలోకి కూడా రాకుండా పోయాయి. ఇంకా ఈ పాలకులు మిగిల్చిన విలువలేమిటి?

మాతరం స్వాతంత్ర్యం, సోషలిజం ఆశయాలుగా పెట్టుకొని జీవితాలను గత 50-60 సంవత్సరాలుగా అందుకు అంకితం చేయడం జరిగింది. సామాజిక న్యాయాన్ని. సంస్కరణలను ధ్యేయంగా పెట్టుకొని వాటికోసం నిలబడటం జరిగింది. ఇప్పుడవి పాలకుల్లోనే పూర్తిగా లోపించగా నేటి తరాన్ని ఎలా ఉత్సాహపరచ కలుగుతుంది. డబ్బు సంపాదన, అధికారదాహం, అరాచకత్వం తప్ప అత్యధిక సంఖ్యాకులైన యువతరం ఆశయాలే లుడిగిపొందె ఇతర ఏ విలువలకు నేడు విలువలేదు. అన్ని విలువల్నీ నాశనం చేసిన ఘనత కాంగ్రెస్‌ది. స్వర్ణోత్సవ సందర్భానికి తయారైన స్థితి అధ్వానస్థితి. ఉజ్వల భవిష్యత్‌కు పాటుబడాలన్న ఆశయాలే సన్నగిల్లాయి. పనికిమాలిన వరవడులను విడనాడి భవిష్యత్తుకు మార్గమేమిటో యువతరం త్వరగా అన్వేషించాలి. అదే దేశముందున్న మార్గం.

రామరాజ్యం, శ్రేయో రాజ్యాలన్నవి కుప్పకూలాయి. సోషలిస్టు తరహా సమాజ నిర్మాణం హుళక్కి అని తేలిపోయింది. కల్లబొల్లి కబుర్లు మాని దేశం సోషలిజం వైపు పరుగులు దీయడం కన్నా మరో మార్గమేలేదు.

స్వర్ణోత్సవ సందర్శనం

తెలకపల్లి రవి

స్వతంత్ర భారతం స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నది. అతి ప్రాచీనమైన సంస్కృతి, చరిత్రలతో జనాభారీత్యా ప్రపంచంలో రెండవస్థానం ఆక్రమించి ఈ సువిశాలదేశానికి ఇదొక చారిత్రాత్మక సన్నివేశం. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వాతంత్ర్య సమరయోధుల అమూల్య వారసత్వాన్ని అశేష త్యాగాలను గుర్తు చేసుకోవలసినరోజు. ఆనాటి సంకల్పాలు, స్వప్నాలు ఏమేరకు నిజమయ్యాయో సమీక్షించుకోవలసిన సందర్భం. ఈనాటి ప్రపంచంలో వలస దేశాలు దాదాపు లేకుండా పోవడానికి వెనుకగల దశాబ్దాల, శతాబ్దాల పోరాటాలు, త్యాగాల చరిత్ర గుర్తు చేసుకోవాల్సిన తరుణం. అంతర్జాతీయ సోషలిజం, జాతీయ విముక్తి ఉద్యమాలు సామ్రాజ్యవాదుల కొమ్ములు వంచాయిగనుకే దేశదేశాలు స్వాతంత్ర్యం సాధించుకోగలిగాయి. భారతదేశం బ్రిటిష్‌రాణి కిరీటంలో మణిపూస అని ఒకప్పుడు బ్రిటిష్ పాలకులు ప్రగల్భాలు పలికేవారు. అందుకే వలస వ్యవస్థ విచ్ఛిన్నంలోనూ భారత స్వాతంత్ర్య పోరాట విజయానికి ఒక ప్రత్యేక స్థానం లభించింది. అందువల్ల ఈ 50 ఏళ్ళ అనుభవానికి అంతర్జాతీయ ప్రాముఖ్యత కూడా వుంది. ప్రపంచ పరిస్థితులు మారిపోయిన నేపథ్యంలోనే మన దేశంలో వచ్చిన మార్పులనుకూడా చూడవలసి వుంటుంది.

II

భారత స్వాతంత్ర్య పోరాటం అంటే గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ నడిపిన ఉద్యమమే స్ఫురణకు రావడం సర్వసాధారణం. స్వాతంత్ర్యానికి ముందూ తర్వాత కూడా పాలకవర్గాలు ఇచ్చిన చిత్రణ అది. మన జాతీయోద్యమంలో కాంగ్రెస్ ప్రధాన పాత్రధారి అయినప్పటికీ అది అంతకన్నా చాలా విశాలమైనది. ఎన్నెన్నో భిన్నశక్తులు, స్రవంతులు, రాజకీయ పార్టీలు దానిలో భాగం పంచుకున్నాయి. కాంగ్రెస్ తర్వాత దేశంలో రెండవ పురాతన పార్టీ కమ్యూనిస్టు పార్టీ. అలాగే జాతీయ విప్లవకారులు కూడా ఒక ప్రత్యేక మార్గంలో స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేశారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు దానికి ఒక సమగ్ర అవగాహన ఇచ్చారు. సంపూర్ణ స్వాతంత్ర్య నినాదాన్ని రంగంమీదికి తెచ్చారు. అందుకే వారు లేని జాతీయోద్యమ చిత్రణ సమగ్రమైందికాదు. ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చి చరిత్రను వక్రీకరించి కమ్యూనిస్టులను దేశద్రోహులుగా చిత్రించే ప్రయత్నాలు స్వాతంత్ర్య సాధనకుముందు, తర్వాత కూడా అనేకం జరిగాయి. అయినా వాటన్నింటినీ వమ్ము చేసి కమ్యూనిస్టులు పురోగమిస్తూనే ఉన్నారు. భూస్వామ్య శక్తులతో రాజీపడిన కాంగ్రెస్ స్వదేశీ సంస్థానాల్లో ప్రజా పోరాటాలను నిర్లక్ష్యం చేస్తే కమ్యూనిస్టులు వాటిని ముమ్ముందుకు నడిపించారు. వీరతెలంగాణా విప్లవపోరాటం, తెబాగా, ఉన్నప్రవాయలార్‌వంటి మహోజ్వల అధ్యాయాలు రచించారు. స్వాతంత్ర్యానంతరం కూడా భాషాప్రయుక్త రాష్ట్రాల సాధనకు అగ్రగాములయ్యారు. శ్రామికవర్గ ప్రయోజనాల పరిరక్షణకు కంకణధారులయ్యారు. జాతీయోద్యమ ఉత్తమ సాంప్రదాయాలను కొనసాగించిన విశిష్టత కమ్యూనిస్టులకు దక్కగా కాంగ్రెస్ క్రమంగా పతనమైంది. బూర్జువా భూస్వామ్యవర్గ నాయకత్వం అధికారంలోకి రాగానే అదివరకటి ఆదర్శాలను పూర్తిగా విస్మరించింది. స్వాతంత్ర్యానికి ముందు తాత్కాలిక ప్రభుత్వాల కాలంలోనే ఈ పతనం మొదలుకావడం చారిత్రక వాస్తవం. అందుకే గాంధీజీ ఆనాడే దాన్ని రద్దుచేయాలన్నారు. అప్పటికే ఆయనను మరచిపోయిన కాంగ్రెస్ ఈ అర్ధ శతాబ్దంలో మరింత అధఃపతనానికి గురైంది. ఖద్దరు అంటేనే కాలుష్యానికి, కాపట్యానికి ప్రతిరూపంగా పరిగణించే గతి పట్టించింది. ఈ 50 ఏళ్ళలో అత్యధికభాగం అధికారం చెలాయించిన ఆ పార్టీ దేశాన్ని అన్నివిధాలా దివాళా ఎత్తించి ప్రజలను బికారులను చేసింది. విద్య, వైద్యం, ఆహారం, ఉద్యోగం, భూమి, స్త్రీ, శిశు సంక్షేమం, అట్టడుగువర్గాల అభివృద్ధి, పారిశ్రామికీకరణ, వ్యవసాయాయం ఏ రంగంలో చూసినా సాధించింది స్వల్పం కాగా, వెనకబాటుతనం వెక్కిరిస్తూనే వుంది. అర్ధశతాబ్దంలోనూ పాలకులనుంచి ప్రజలకు వ్యర్థ నినాదాలు, శుష్క వాగ్దానాలు తప్ప వాస్తవ ప్రయోజనం దక్కలేదు. సాధించుకున్న రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యంగా మార్చుకునే బదులు దేశం అప్పుల ఊబిలో చిక్కుకుపోయింది. చివరకు నూతన ఆర్థిక విధానాల పేరుతో దీన్నే ఖరారు చేసి అదే గొప్ప అభివృద్ధి అని నమ్మమంటున్నారు. వాటంగా వున్నప్పుడు సోషలిజం, అభ్యుదయం గురించి మాట్లాడిన పాలకులు ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారేసరికి వాటిని భూస్థాపితం చేసి బహుళజాతిసంస్థల భజనగీతాలు ఆలపిస్తున్నారు. తివాసీలు పరిచి వరుసగా ఒక్కో రంగంలోకి వాటిని ఆహ్వానిస్తున్నారు. ఒకప్పుడు తరిమికొట్టిన పరాధీనతను ఇప్పుడు కోరి కావలించుకుంటున్నారు. అందుకే 50ఏళ్ళ స్వాతంత్ర్య గమనానికిది యాంటీక్లైమాక్స్.

III

స్వాతంత్ర్య పోరాటకాలంలోనే మతతత్వ మహమ్మారి దేశాన్ని ఆవరించింది. దేశ ప్రజలు ఏకోన్ముఖంగా తమను ప్రతిఘటించకుండా ఆంగ్లేయులు అనుసరించిన "విభజించి పాలించే" కపటనీతి, మతోన్మాద విషసర్పాన్ని పాలుపోసి పెంచింది. చివరకు అది స్వాతంత్ర్య సమయంలో దేశం రెండు ముక్కలు కావడానికి దారితీసింది. మత సామరస్యం ప్రబోధించిన మహాత్ముని బలిగొన్నది. ఈ విషాద అనుభవం స్వతంత్ర భారతానికి గుణపాఠం కావలసింది. కాని ఆచరణలో జరిగింది అందుకు భిన్నం. ఓట్ల కోసం అన్నిరకాల మతతత్వాలను ఉపయోగించుకునే క్షుద్ర రాజకీయం దేశానికి అనర్థదాయకంగా పరిణమించింది. వెనక్కుపోవలసిన కుల, మతతత్వాలను ప్రకోపింపచేసింది. నానారకాల వేర్పాటువాద విచ్ఛిన్నకర పోకడలను ఎగదోసింది. సమైక్య సౌహార్ద్ర వాతావరణానికి బదులు సంక్షోభం తాండవించింది. దేశ సమగ్రత సవాలు చేయబడింది. దేశం అగ్నిగుండంలా మండిపోవలసి వచ్చింది. ఇప్పుడిప్పుడు పంజాబ్, కాశ్మీర్, అస్సాంవంటిచోట్ల ప్రశాంతత కనిపిస్తున్నా ప్రమాదాలు సమసిపోలేదు.

→

మరీముఖ్యంగా మతోన్మాదం కోరలు చాస్తోంది. మహాత్ముని బలిగొన్న కాషాయకూటమి ఇందుకూ ఆధ్వర్యం వహిస్తోంది. రాముడు వారికి ఓట్లు తెచ్చే పాచిక అయ్యాడు. ఫలితం? జాతి చరిత్రలో మరో ఘోర విషాదం. రామాయణంలో అయోధ్య ఎలావున్నా నవభారతంలో అయోధ్య మాత్రం నరమేధానికి రంగస్థలమైంది. ఆ మతోన్మాద కీలల్లో దేశమే భగ్గుమన్నది. రాజకీయాల్లో మతాన్ని నేరుగా జొప్పించిన నికృష్టవ్యూహం లౌకికప్రజాస్వామ్యానికేకాక నాగరిక విలువలకు జనజీవన సామరస్యానికి కూడా విఘాతం కల్గించింది. కులాల వారీ ఓట్ల రాజకీయాలు ఇందుకు తోడై స్వతంత్ర భారతం కుల,మతాల కుంపటిగా మారిపోయింది. పరాయిపాలకులను తరిమికొట్టి సాధించుకున్న స్వరాజ్యాన్ని ఈ అంతర్గత సవాళ్ళనుంచి కాపాడుకోవడం ఒక పెద్ద కర్తవ్యంగా దేశం ముందుకొచ్చింది.

IV

జనాభారీత్యాను, వైశాల్యంరీత్యాను ఐరోపాలోని అనేక దేశాలకన్నా పెద్దవైన సుదీర్ఘమైన సాంస్కృతిక వారసత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారత దేశం ఆవిర్భవించింది. అయినా రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి, సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించే బదులు కాంగ్రెస్ పాలకులు మితిమీరిన కేంద్రీకృత పెత్తనాన్ని రుద్దారు. కోట్లాది ప్రజల మద్దతుతో ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టానుసారం రద్దు చేశారు. రాష్ట్రాల హక్కులు వనరులను హరించివేశారు. ఆర్థికాభివృద్ధి,ఉపాధి కోసం ఆయా ప్రాంతాల ప్రజల కోర్కెలనుపట్టించుకోక పోగా వారి పోరాటాలను అణిచి వేసేందుకు ప్రయత్నించారు. మరో వైపున రాజకీయ స్వార్థం కోసం తామే వేర్పాటు వాద ఉద్యమాలను ప్రోత్సహించారు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు విశాలభారతం ఒక్కటేనన్న భావన దెబ్బతినడానికి కారకులయ్యారు. రాష్ట్రాల హక్కుల వనరుల విస్తరణ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడితే తప్ప దేశ సమైక్యత రక్షించబడదని ఈ అనుభవాల సారాంశం.

V

పాలకుల నిర్వాకాల వల్ల ఏర్పడిన ఈ దుస్థితికి భారత ప్రజల సంస్పందన అభినందనీయమైనది. అవిద్య, అష్ట దరిద్ర్యం పీడిస్తున్నప్పటికీ చైతన్యంలో మాత్రం తాము అల్పులం కామని సగటు భారతీయులు చాటి చెప్పారు. దేశ రక్షణ, ప్రజాస్వామ్య, సమైక్యత, లౌకికతత్వంవంటి మౌలిక విలువల పరిరక్షణలో వారు ముందు నిలిచారు. ఎమర్జన్సీని, అవినీతిని, మతోన్మాదాన్ని ఓడించి చేవచూపారు. సాధారణ మెజారిటీ పద్ధతి ఓటింగ్ వ్యవస్థ వల్ల కలిగే వక్రీకరణలు తాత్కాలికంగా ఎవరికి లాభించినప్పటికీ ఓటర్ల తీర్పులు మాత్రం ఎక్కువసార్లు ప్రజాస్వామ్య లౌకిక విలువలకు అనుకూలంగానే ఉండటం మనకు గర్వకారణం. అవినీతినేతలకు శాస్తిచేయడం లోనూ ప్రజలు అంతటి చైతన్యం ప్రదర్శించారు. అయితే బూర్జువా ప్రతిపక్షాల సూత్ర రాహిత్యం, విధానపరమైన అస్పష్టత ఈ చైతన్యాన్ని ముందుకు తీసుకుపోలేక పోవడం వల్లనే రాజకీయ వ్యవస్థ తరచు అస్థిరత్వానికి గురైనట్లు కనిపిస్తుంది. కానిదుష్ట శక్తులు స్థిరంగా పీఠం వేసుకోవడం కన్నా ప్రజాస్వామ్యంలో ఇటువంటి "అస్థిరత్వమే" ఆహ్వానించదగినది. జాతీయోద్యమ వారసురాలిగా దేశ సారథ్యం స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ మరణశయ్యపైకి చేరి కాయకల్ప చికిత్సకోసం ప్రాకులాడుతుండగా ఆస్థానాన్ని ఆక్రమించాలని ఆరాటపడిన కాషాయ కూటమి కూడా స్వీయ దోషాల వల్ల అప్రతిష్టపాలై అఘోరిస్తోంది. స్వర్ణోత్సవ సంవత్సరంలో ఎర్రకోటపై కాంగ్రెసేతర లౌకిక ప్రభుత్వ ప్రధాని జాతీయ పతాకావిష్కరణ చేయడం ఈ పరివర్తనా క్రమానికి ప్రతీక. ఇప్పటి వరకు అమలు జరిగిన అనర్థక విధానాలకు ప్రత్యామ్నాయం రూపొంది తీరుతుందనే విశ్వాసాన్నిచ్చే పరిణామమిది. వామపక్ష, మధ్యేవాద పార్టీలకు తోడు వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే ప్రాంతీయ పార్టీలు కూడా భాగస్వాములైన ఈ ప్రయోగంలో లోపాలు, లొసుగులు ఉన్నప్పటికీ ప్రజాచైతన్యమే వాటిని చక్కదిద్దుతుంది. ప్రక్క దోవలు పట్టేవారిని దారికి తెస్తుంది. అయితే అందుకు అవసరమైనవి సూత్రబద్ధమైన వైఖరి, విధాన పరమైన స్పష్టత. ప్రజానుకూల దిశలో ఉండే ఆర్థిక విధానాలను అమలు జరపడం ఈ ప్రత్యామ్నాయ నిర్మాణానికి ప్రాణ వాయువు.

VI

స్వాతంత్ర్యానికి ముందులాగే స్వాతంత్ర్యానంతరం కూడా దేశంలోని ఏ ఇతర రాజకీయ పార్టీతో, శక్తితో పోల్చినా కమ్యూనిస్టులు ఈ విషయంలో విశిష్టత నిలబెట్టుకోగలిగారు. స్వాతంత్ర్యం వచ్చిన తరుణంలోనే అటు ప్రజాపోరాటాల ద్వారాను ఇటు ఎన్నికలలోను కూడా కాంగ్రెస్‌కు తొలి సవాల్ విసిరింది వారే. పదేళ్ళలో కేరళలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచి దాన్ని ఓడించడం సుసాధ్యమని విశ్వాసం కలిగించింది వారే. అటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు ఇతర అభివృద్ధి నిరోధక శక్తులుచేస్తున్న దాడులను, నిర్బంధాలను, హత్యాకాండను తట్టుకొని శ్రామిక వర్గంకోసం ఎలుగెత్తి నినదించిన యోధులు కమ్యూనిస్టులే. ఆ పాలక వర్గాల ప్రభావంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక భాగం వక్రమార్గం పట్టినప్పటికీ సి.పి.ఐ(ఎం) అచంచల విప్లవ దీక్షతో సవాళ్ళను ఎదుర్కొన్నది. కమ్యూనిస్టుల పొడ గిట్టనివారు ఎన్ని పెడబొబ్బలు పెడుతున్నా దేశ రాజకీయాలలో వారు స్థిమితంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచంలోనే అపూర్వమైన రీతిగా రెండు దశాబ్దాలు పూర్తిచేసుకొని ముమ్ముందుకు సాగుతున్న పశ్చిమబెంగాల్ వామపక్ష సంఘటన ప్రభుత్వం ఇందుకు తలమానికమైంది. కేరళ, త్రిపుర రాష్ట్రాలలోను వామపక్ష ప్రభుత్వాలు దిగ్విజయంగా పనిచేస్తున్నాయి. వాటి నాయకత్వంలోని ప్రజాసంఘాలు ఆయా తరగతుల ప్రజల ఆకాంక్షలను ఆవేదనాగ్రహాలను ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ నాడు వామపక్షాలు లేని జాతీయ రాజకీయాలను ఎవరూ ఊహించలేని పరిస్థితి. స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినిచ్చి, తర్వాత మన స్వావలంబన పునాది పటిష్ట పడటానికి, దేశ రక్షణకు నమ్మకమై మిత్రురాలిగా నిలిచిన సోషలిస్టు సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పటికీ ఈ గడ్డపై ఎర్రజెండా తలవంచేందుకు నిరాకరించి మహాప్రస్థానం కొనసాగిస్తోంది. చెల్లాచెదురైన ప్రపంచ విప్లవ శక్తుల పునస్సమీకరణకు ఆతిథ్యమిచ్చింది. అన్ని విషయాల్లోను స్పష్టమైన ప్రత్యామ్నాయ పంథాను దేశ ప్రజలకు సమర్పిస్తూ, వారిని సమీకరిస్తోన్నది. తనకున్న బలం పరిమితం గనుక ఇతర ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడగట్టుకోవల్సిన అవసరం కమ్యూనిస్టులకు బాగా తెలుసు. ఆవిధంగా ప్రగతి శీల శక్తులు ప్రజాశ్రేణులు ప్రత్యామ్నాయ నిర్మాణం కోసం ఎంత ఎక్కువగా కలసి వస్తే అంతగా ఈ స్వతంత్ర భారత భవితవ్యం తీర్చిదిద్దబడుతుంది.

With Best Compliments From :

ABC

EDUCATIONAL INSTITUTIONS

Srinagar Colony, Ring Road, VIJAYAWADA - 8

BOYS HIGH SCHOOL
GIRLS HIGH SCHOOL

Separate Hostel Facility for Boys & Girls

PH : OFFICE - 540949 RES : 470943

Principal:
K.Santhi B.Com. B.Ed.,

Managing Director
A. Buchaiah Chowdary

నేటికీ నెరవేరని స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలు

బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టేందుకై పోరాడిన సమయంలో కోట్లాదిమంది భారతీయులు భవిష్యత్ గురించి ఎలా ఊహించుకున్నారు? వారి ఉద్దేశ్యంలో స్వాతంత్ర్యం అంటే ఎలా వుండేది? బ్రిటిష్‌పాలన స్థానంలో స్వదేశీ ప్రభుత్వం ఏర్పడితే చాలని అనుకున్నారా?

అంతిమ లక్ష్యాన్నిగురించి వివిధ పార్టీల దృక్పథాలు, విధానాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ అందరికీ ఒక ఉమ్మడి దృష్టి మాత్రం వుండేది. బ్రిటిష్ శృంఖలాలనుండేగాక ఆకలి, దారిద్ర్యం, నిరాశ్రయత లేని భారతదేశం గురించి వారు కలలు కన్నారు. ఎలాంటి భయసంకోచాలు లేకుండా ప్రతి ఒక్కరూ తలెత్తుకొని సగర్వంగా తిరిగే దేశాన్ని ఊహించుకున్నారు. స్వాతంత్ర్యమంటే దేశంలోని అపారమైన ప్రకృతివనరులను ప్రజల ఉమ్మడి సంక్షేమంకోసం వినియోగించుకోవడమేనని భావించారు.

ఈ అవగాహనతో పాలుపంచుకుంటూనే కమ్యూనిస్టులు మరొకడుగు ముందుకేశారు. మొట్టమొదటిగా వారే సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదమిచ్చారు. వలస దోపిడి నుండి దేశం విముక్తి కావడంతోపాటు వ్యావసాయక విప్లవం సంపూర్తి కావాలని అదే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థమని వారు భావించారు. అలా జరిగివుంటే ఉత్పత్తిశక్తుల విజృంభణకు అవకాశం కలిగేది. దేశంలోని అపారమైన ప్రకృతివనరులను వినియోగించుకునేందుకు వీలు కలిగేది. కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనల పూర్వాపరాలన్నింటిలోకి పోవడం ఇక్కడ ఉద్దేశ్యంకాదు. మనం ఆ దశలో నిర్దేశించుకున్నఉమ్మడి లక్ష్యాన్ని ఏమేరకు చేరుకోగలిగామన్న విశ్లేషణ చేసుకోవడం అవసరం. మనం చేసిన వాగ్దానాలు ఏ మేరకు అమలు జరిగాయి. ఏ విషయాలలో వెనుక పడ్డాము అని పరిశీలించుకోవాలి.

అప్పట్లో కాంగ్రెస్ జాతీయోద్యమానికి నాయకత్వం వహించింది. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించడంలో అది ముందుంది. దారిద్ర్యం, నిరుద్యోగం, ఆకలిమంటలు, పౌష్టికాహారలోపం, అసమానతలు లేని భారతదేశాన్ని అది ప్రజలముందుంచింది. నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, పరిపాలన జరుగుతాయని, లౌకికవిలువలు, పరిశుద్ధమైన పాలనాయంత్రాంగం బలపడతాయని చెప్పింది. 1947 ఆగస్టు 14వ తేదీన రాజ్యాంగపరిషత్తునుద్దేశించి పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ చేసిన ప్రసంగం ఆ భావాలను చక్కగా ప్రతిబింబించింది. ఆయన ఇలా అన్నారు.

"...... భవిష్యత్ సులభతరమైందిగానీ, విశ్రాంతి తీసుకోవలసిందిగానీ కాదు. మనం తరచూ చేసుకున్న, ఈరోజుకూడా చేస్తున్న ప్రతిజ్ఞలు నిజమయ్యేందుకు నిర్విరామ కృషి జరపాల్సిన కాలం. దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యం, అవకాశాలలో అసమానతలు వీటన్నింటినీ అంతమొందించడమే దాని అర్థం. ప్రతి ఒక్కరి కళ్ళలోని ప్రతి కన్నీటిచుక్కను తుడవాలని మన తరంలోని మహోన్నతమైన వ్యక్తులందరూ చెప్పారు. 'అది మనకు సాధ్యంకాకపోవచ్చు. కాని కన్నీళ్ళు, కష్టాలు ఉన్నంతకాలం మన పని పూర్తయినట్లు కాదు."

చేసిన బాసలు

ఆ మరునాడు అంటే 1947 ఆగస్టు 15వ తేదీన పత్రికలకు విడుదల చేసిన ఒక సందేశంలో నెహ్రూ ఇలా పేర్కొన్నారు. "భవిష్యత్ మనకేసి చూస్తున్నది. మనం ఎటు వెళ్తాం? మన గమ్యం ఏమిటి? సామాన్యుడకి భారతదేశంలోని రైతులకు, కార్మికులకు స్వాతంత్ర్యం అవకాశాలు కల్పించాలి దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని, అనారోగ్యాన్ని నిర్మూలించాలి. సౌభాగ్యవంతమైన ప్రజాతంత్రయుతమైన ప్రగతిశీల దేశాన్ని నిర్మించాలి. స్త్రీపురుషలందరికీ న్యాయం, సంపూర్ణ జీవితం అందించే సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను సృష్టించాలి."

అదేరోజు జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో నెహ్రూ ఇలా చెప్పారు. "మనమీ సమస్యలను ఒక్కసారిగా పరిష్కరించలేము. వాటి పరిష్కారాన్ని జాగుచేయనూలేము. అందువల్ల

పాలకపక్షనేతల సూక్తి

ప్రజలపైగల భారాలు తగ్గించి వారి జీవన ప్రమాదాన్ని పెంచే విధంగా మనం క్రమబద్ధమైన ప్రణాళిక రూపొందించుకోవాలి. మనం ఎవరికీ చెడు జరగాలని కోరుకోము. అయితే దీర్ఘకాలంగా కడగండ్లనెదుర్కొంటున్న జనబాహుళ్యం ప్రయోజనాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనే విషయం మనం స్పష్టంగా గుర్తించాలి. ఇందుకు అడ్డం వచ్చే స్వార్థపర ప్రయోజనాలు ఏవైనా సరే అధిగమించాలి. కాలం చెల్లిన మన భూమి కౌలు విధానాన్ని త్వరితంగా మార్చాలి. బారీ ఎత్తున, సమతుల్యతతో మనం పారిశ్రామికీకరణను ప్రోత్సహించాలి. ఆవిధంగా మన దేశ సంపదను పెంచుకోవాలి. పెరిగే జాతీయ ఆదాయాన్ని సమానంగా పంచాలి."

కొన్ని మాసాల తర్వాత 1948 జనవరి 30న ఒక మతోన్మాది మహాత్మాగాంధీని హత్య చేశాడు. ఫిబ్రవరి 12న గాంధీ చితాభస్మ నిమజ్జనం సందర్భంలో మాట్లాడుతూ నెహ్రూ ఇలా అన్నారు. "మనం అప్రమత్తంగా వుండకపోతే, సకాలంలో చర్య

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

నాగార్జున హాస్పిటల్స్

కానూరు, విజయవాడ-7

ఫోన్: 554701, యాక్సిడెంట్ ఎమర్జన్సీ - 554702, అంబులెన్స్ - 554703

అత్యవసర కేసులకు, ఆత్మీయమైన సేవలకు కోస్తాజిల్లాల ప్రజానీకానికి ఎన్.ఆర్.ఐ. వారి కానుక!

ప్రత్యేకతలు:

* ఇంటెన్సివ్ కేర్ విభాగంలో ప్రాంతీయ అత్యవసర మరియు ట్రామా కేంద్రము, దీంతోపాటుగా న్యూరో, ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ మరియు సాధారణ సర్జికల్ విభాగాలు.
* "కీ హోల్" సర్జరీకి అత్యాధునిక కేంద్రం (ఇ.ఆర్.సి.పి. మరియు స్టెంటింగ్, లాప్రోస్కోపిక్ మరియు సిస్టోస్కోపిక్ విధానాలతో కూడిన ఎండోస్కోపి థెరప్యూటిక్)
* రక్తమార్పిడి సదుపాయాలు.
* 24 గంటలు లేబరేటరీ, అంబులెన్స్ సదుపాయం.
* అన్నిరకాల సదుపాయాలు ఒకేచోట.
* అంకితభావంగల వైద్యుల బృందం.





పరికరాలు:

* వెంటిలేటర్స్
* నెబ్యులైజర్స్
* కంప్యూటరైజ్డ్ ట్రెడ్‌మిల్
* ఇన్‌ఫ్యూజన్‌పంప్స్
* ఐ.ఐ. టి.వి.తో సైమన్స్ ఎక్స్‌రే
* అల్ట్రా సౌండ్ స్కానర్
* ఇమేజ్ ఇంటెన్సిఫైర్
* పల్స్ ఆక్సిమేటర్స్
* నాన్ ఇన్‌హేసివ్ బి.పి. మోనిటర్
* ఎండోస్కోప్స్ అండ్ లాప్రోస్కోప్స్
* 3 ఛానల్స్ ఇ.సి.జి.
* ఇంటెన్సివ్ కరోనరీ కేర్‌యూనిట్
* ఎకోకార్డియోగ్రఫీ
* 'సి' ఆర్మ్ ఇమేజ్ ఇంటెన్సిఫైర్
* ఫంక్షన్ టెస్టు
* బ్లడ్ గ్యాస్ యనలైజర్

అత్యాధునిక వైద్యసేవ ఇప్పుడు మీ చెంతనే, మీరు అందుకోగల స్థాయిలోనేవుంది.

తీసుకోకపోతే మన దేశానికి సర్వనాశనం తెచ్చిపెట్టిన మతతత్వ విషం మన స్వాతంత్ర్యాన్నే అంతం చేస్తుంది. పొంచివున్న ఈ ప్రమాదంగురించి మనలను మేల్కొలిపేందుకే గాంధీజీ తన చివరి రెండుమూడు వారాలపాటు నిరాహారదీక్షలు చేశారు. ఆయన ఆత్మ బలిదానం జాతి అంతరాత్మను మేల్కొలిపింది. మెరుగ్గా ప్రవర్తిస్తామని ఆయన ముందు మనం వాగ్దానం చేశాకే ఆయన దీక్ష విరమించారు.''

రాజ్యాంగపరిషత్తుకు సభ్యుడైన అనంతశయనం అయ్యంగార్ 1948 ఏప్రిల్ 3న క్రింది తీర్మానం ప్రవేశపెట్టారు. ''ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయాలంటే, జాతీయ సమైక్యత, సంఘీభావం పెంపొందాలంటే మతతత్వం భారతజాతి జీవనంనుండి నిర్మూలించబడాలి. ఏ సంఘమైనా నిబంధనావళి రీత్యాగాని, దాని నిర్వాహకులకు లేక పత్రికలకు కల్పించిన విచక్షణాధికారాన్నిబట్టిగాని మతం, జాతి, కులం, వీటన్నింటి లేదా వీటిలో ఏ ఒక్కదాని ప్రాతిపదికన ఎవరినైనా తన సభ్యులుగా చేరరాదని, దూరం వుంచేటట్లయితే అలాంటి సంస్థ తన మతపరమైన, సాంస్కృతికమైన అవసరాలకు మినహా ఇతర కార్యకలాపాలలో పాల్గొనకుండా చేయాలి. అలాంటి కార్యకలాపాలను నిరోధించేందుకు కావలసిన శాసనపరమైన, పాలనాపరమైన చర్యలన్నీ చేపట్టాలి.''

ఆ తీర్మానంపై మాట్లాడుతూ నెహ్రూ ఇలా చెప్పారు. ''రాజకీయాలలో మతతత్వం మనను ఎంతవరకు తీసుకువెళ్ళిందో మనం వాస్తవంగానే చూశాం. మనం ఎలాంటి తీవ్ర ప్రమాదాలను ఎదుర్కొన్నామో దానివల్ల భయానకమైన పర్యవసానాలకు గురయ్యామో చూశాం. ఏదిఏమైనప్పటికీ ఇప్పుడు మనకు మరో ప్రత్యామ్నాయం లేదు. మతతత్వ రూపంలో మతం, రాజకీయాలు కూటమి కట్టడం ఎంత ప్రమాదకరమని మన మనస్సుల్లోనూ, దేశం మనసుల్లోనూ స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అది అత్యంత విపరీతమైన అక్రమ మార్గాలకు దారితీస్తుంది..... మతం, రాజకీయాల కలయిక సూక్ష్మంగా చెప్పాలంటే మతతత్వ రాజకీయాలు చాలా ప్రమాదకరమైన కలయిక అని గుర్తించాలి. దాన్ని అంతమొందించాలి.'' అదే ప్రసంగంలో ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడుతూ నెహ్రూ ఇలా అన్నారు. ''ప్రజాస్వామ్యం అన్నది కేవలం రాజకీయ వ్యవహారం కాదు. ఒక మనిషికి ఒక ఓటు అనే 19వ శతాబ్దపు ప్రజాస్వామ్య దృక్పథం ఆనాటికి మంచిదే కాని నేడు అసమగ్రమైంది. ఈనాడు ప్రజలు మరింత లోతైన, విస్తృతమైన ప్రజాస్వామ్యాన్ని గురించి ఆలోచిస్తున్నారు. ఓటు హక్కు వున్న ఒక బికారికి, ఒక కోటీశ్వరుడికి మధ్య సమానత్వం లేదు. కోటీశ్వరుడు తన పలుకుబడి ప్రదర్శించడానికి వందలాది మార్గాలున్నాయి. కాని బికారికి ఏమీ లేవు. బ్రహ్మాండమైన విద్యావకాశాలు వున్న వ్యక్తికి, అవి లేనివారికి మధ్య సమానత్వం లేదు. అందువల్ల విద్యాపరంగా, ఆర్థికంగా ఇతరత్రా ప్రజల్లో అనేక తారతమ్యాలు వున్నాయి -


అధికారాన్ని అందచేస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

నాణ్యత కోరే వారికే

మెర్క్యురి

రిజిడ్ పి.వి.సి. నీటి పైపులు



Cables Approved by: DEFENCE: Military Engg. Service Hindustan Aeronatics, B.H.E.L.; B.H.P.V.; APSRTC; S.A.I.L; H.S.L.; H.P.C.L.; A.P.S.E.B.; VTPS.; C.P.W.D.; T.T.D.; T.H.B.; A.P.S.I.D.C. & so many others.

Pipes Approved by: A.P.S.I.D.C.; C.P.W.D. Etc.

MERCURY MARKETING PRIVATE LTD.,

14-3-4, EMVEE HOUSE., GOVT. HOSPITAL ROAD, VIJAYAWADA -520003. PHONES: 66930, 77456, 76847,

47-3-16, 4th Lane, Dwarakanagar, VISAKHAPATNAM-530016. Ph: 554067

6-2-977/1/A, Raj Bhavan Road, Khairatabad, HYDERABAD-500 004, Ph: 392879

13

ఈనాడు భారతదేశంలో కొన్ని బృందాల, వర్గాల మధ్య, వ్యక్తుల మధ్య విస్తారమైన తేడాలున్నాయన్నది సుస్పష్టం. అగ్రభాగాన వున్నవారికి, అట్టడుగున వున్నవారికి మధ్య పెద్ద తేడా వుంది. మనం ప్రజాస్వామ్యం కావాలనుకున్నట్లయితే ఈ వ్యత్యాసాన్ని అధిగమించే వారధి నిర్మించడమే కాదు వ్యత్యాసాలను గణనీయంగా తగ్గించగలగాలి. వాస్తవానికి జీవన పరిస్థితుల్లో, జీవితావసరా లను అందుకోవ డంలో వారిని సాధ్యమైనంత సన్నిహితంగా తీసుకురావాలి.'

దేశానికి ప్రజలకు ద్రోహం

నెహ్రూ మాటల్లో వ్యక్తమైన నాటి జాతీయోద్యమ ఆకాంక్షలు ఇలా వున్నాయి. అయితే ఈ వాగ్దానాలు అమలు జరిగాయా? ఈ వాగ్దానాలు ఇప్పటికి అసంపూర్ణంగా మిగిలివున్నాయని తెలుసుకున్నప్పుడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారు చాలా నిరుత్సాహానికి గురవుతారు. జనబాహుళ్యం, జీవన పరిస్థితుల మెరుగుదల, ప్రజాస్వామ్య విస్తరణ, సమాజం లౌకిక చట్రం పటిష్టత వగైరాలన్నీ అసంపూర్ణ కార్యక్రమాలుగానే మిగిలివున్నాయి. ఈలోగా దేశం కొంత ప్రగతి సాధించిందనడంలో సందేహం లేదు. ఒక మంచి ప్రాతిపదిక ఏర్పడింది. కీలకమైన పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. వివిధ రంగాలలో దేశీయ స్వావలంబన సాధించబడింది. దేశీయ సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలు వగైరా పెంపొందాయి. సామాజిక రంగంలో విద్యా, వైద్య సదుపాయాలు వగైరాలు స్వాతంత్ర్యం ముందునాటికన్నా మెరుగుపడ్డాయి.

అయినప్పటికీ స్వతంత్ర భారతం సాధించాల్సిందాని గురించి కన్న కలలతో పోలిస్తే సాధించింది చాలా స్వల్పం. పారిశ్రామికాభివృద్ధి వున్నప్పటికీ వాటితో పాటే గుత్త సంస్థలు కూడా పెంపొందాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. ధనికులకు, పేదలకు మధ్య వ్యత్యాసం గణనీయంగా పెరిగింది. జనాభాలో 39శాతం (అధికార రీత్యా) ఇప్పటికి దారిద్ర్య రేఖ దిగువన జీవిస్తున్నారు. వారికి రోజుకు రెండు పూట్లా భోజనమే కనాకష్టం. నిరుద్యోగుల సంఖ్య 4 కోట్లకు దరిదావులో వుంది. అనధికారికంగా ఈ సంఖ్య 12 కోట్ల వరకు వుండవచ్చంటున్నారు. గ్రామసీమల్లో పరిస్థితులు నేటికీ అత్యంత దయనీయంగా వున్నాయి. దేశంలోని కొన్ని ప్రాంతాలలో త్రాగడానికి కూడా నీరు లేదు. దేశంలో ఒక భాగంలో వరదలు సంభవిస్తుంటే, మరో భాగం కరువు, నీటికొరత ఎదుర్కొం టుంది. జనాభాలో అత్యధికులలో మురికివాడలలో హృదయవిదారకమైన, దుర్భరమైన పరిస్థితులలో జీవిస్తున్నారు. అక్కడ పారిశుధ్య వసతులు, ఇతర ప్రాథమిక సదుపాయాలు →

రాజకీయ జీవితం తొలిఅడుగులు

మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ చిన్నతనంలో జాతీయోద్యమంలో చేరిన ఘటనలు, జాతీయోద్యమానికి సంబంధించి ఆయన జ్ఞాపకాలను ఇటీవల ఇండియా న్యూస్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. ఇంటర్వ్యూ పూర్తి పాఠం ఈ క్రింది విధంగా వుంది.

ప్రశ్న : కామ్రేడ్ సూర్జిత్ మీరు చాలా చిన్నతనంలోనే జాతీయోద్యమంలో చేరారు కదా! మీ కుటుంబ పూర్వరంగం, మీ చిన్ననాటి జ్ఞాపకాలు మిమ్మల్ని స్వాతంత్రోద్యమంలోకి తోడ్కొని వచ్చిన ప్రభావాల గూర్చి వివరిస్తారా?

జవాబు : మా తాతగారు ఒక ధనిక రైతు. ఆయన చాలాకాలం పాటు ఆస్ట్రేలియాలో పనిచేసి బాగా డబ్బు గడించి తిరిగి వచ్చారు. మా నాన్న ఆయనకు ఒక్కగానొక్క కొడుకు. అప్పట్లో ఆయన సైన్యంలో పనిచేస్తుండేవారు. మొదటి ప్రపంచయుద్ధం అయిపోయిన వెంటనే ఆయన జాతీయోద్యమంలో చేరారు. అప్పట్లో అకాలీ పార్టీ చాలా చురుగ్గా పనిచేసేది. కాంగ్రెస్, అకాలీలు, ఖిలాఫత్ ఉద్యమాల మధ్య సమన్వయం కూడా వుండేది. అయితే మా తాతగారికి మాత్రం మా నాన్న అకాలీ పార్టీలో చేరడం ఎంతమాత్రం ఇష్టం వుండేది కాదు. మా నాన్నని ఇంట్లో నుండి వెళ్ళిపొమ్మన్నాడు. స్నేహితులు, బంధువులు నచ్చచెప్పిన తర్వాత రెండెకరాల భూమి మాత్రం మా నాన్నకు ఇవ్వడానికి మా తాతగారు అంగీకరించారు. అందువల్ల మా కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలా హీనంగా వుండేది. మా తల్లివైపు బంధువుల సహకారంతో కుటుంబాన్ని చాలా కష్టంగా ఈడ్చుకొచ్చేవారు. అకాలీ పార్టీలో మా నాన్న అనతికాలంలోనే పై స్థాయికి వచ్చారు. జలంధర్ జిల్లా అధిపతిగా ఎన్నుకోబడ్డారు. అప్పట్లో బ్రిటిష్ వాళ్ళ చిత్రహింసలను, అణచివేతను ఎదుర్కొని 500 మంది చొప్పున అకాలీ వాలంటీర్లు ముందుకు వచ్చి అరెస్టవుతుండేవాళ్ళు. మా అమ్మ నిరక్షరాశ్యురాలు.

(మిగతా 181వ పేజీలో)

P/19.

చలపతి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఓరియంటల్ ఇన్సూరెన్స్ గుంటూరు వారి సృజనాత్మక ఒడంబడిక

చిట్ ఫండ్ రంగంలోనే ప్రప్రథమంగా,

చలపతి సంస్థల చిత్తశుద్ధికి దర్పణంగా, సభ్యుల భద్రతకై అహరహం తపిస్తూ, అనుక్షణం శ్రమిస్తున్న, ఉన్న మా కార్యదక్షతకు తార్కాణంగా, సభ్యులకోసం రూపొందించిన ప్రమాద భీమా రక్షణ పథకం.

ప్రమాద భీమా రక్షణ పథకం :

ఓరియంటల్ ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో రూపొందించిన ఈ పథకం మీ చిట్ కాలపరిమితి వరకూ, అకస్మాత్తుగా ప్రాణ నష్టం వాటిల్లినప్పుడు చిట్ మొత్తంలో సగభాగం వరకు అందేటట్లు రూపొందించబడినది. (చిట్ మొత్తం మీరు పాడుకున్నా కూడా) చలపతి సంస్థ మీకు కల్పించిన ఈ పథకానికి అదనంగా మీరు ఏమీ చెల్లించనవసరం లేదు. కేవలం సభ్యత్వం ద్వారానే ఈ అవకాశాన్ని పొందవచ్చును.

ఎందుకోసం ఈ పథకం :

మా సభ్యుల ద్వారా మేము సాధించిన అభ్యున్నతి మా సభ్యులకే అంకితం చేయాలనే ఆశయంలో రూపొందించినదే ఈ భీమా రక్షణ పథకం.

ప్రతికూల సమయంలో కూడా కొండంత అండగా నిలవాలనే లక్ష్య సాధనలో మరో శిఖరం అధిరోహించగలిగాం. ఎన్నెన్నో అభ్యున్నత పథకాలతో, మరెన్నో అభ్యుదయ ఆశయాలతో వేవేల చందాదారుల అచంచల విశ్వాస విత్తులతో ఆంధ్రదేశమంతటా వేళ్ళూనుకుంటున్న వటవృక్షం 'చలపతి'

ఎవరిదీ ఘనత ?

చిట్‌ఫండ్ రంగంలో ఎన్నో సంస్థలున్నప్పటికీ యావదాంధ్ర దేశంలోనే తొలిసారిగా ప్రమాద భీమా రక్షణ పథకానికి మా చేత శ్రీకారం చుట్టించిన ఘనత సభ్యులదే.

లబ్ది పొందిన సభ్యుల కుటుంబాలు

మా ప్రియమైన సభ్యులు దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురియై మరణించిన పిమ్మట ఓరియంటల్ ఇన్సూరెన్స్ ద్వారా పొందిన లబ్ది.

శ్రీమతి. ఎ. రాజేశ్వరి	శ్రీమతి. శాఖమూరి రమాదేవి	శ్రీమతి. పి.భరణి	శ్రీమతి. పి. విద్యుల్లత
W/o లేటు ఎ. శ్రీనివాసచార్యులు	W/o లేటు జనార్ధన్ నాయుడు	W/o లేటు షేక్ దిలీఫ్	W/o లేటు పి.వి. రమణరావు
డోర్ నం : 2/995, కమలాంబ స్ట్రీట్,	ఎగువ కొణతనేరు	దిలీఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్	డోర్ నం : 37-1-433/2
రీడ్స్‌పేట, చిత్తూరు - 517001	తొట్టంబేడి మండలం చిత్తూరు జిల్లా	వేదాయపాలెం, నెల్లూరు	1వ లైను, రామ్ నగర్.ఒంగోలు.
రూ॥ 1,00,000/-	రూ॥ 25,000/-	రూ॥ 25,000/-	రూ॥ 2,00,000/-

చలపతి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిష్టర్డ్ & సెంట్రల్ ఆఫీస్ : 5-88-1, 3వలైను, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్స్ : 235597, 353106

శాఖలు :- ● గుంటూరు: అరండల్‌పేట, ఫోన్ : 234595 ● ఒంగోలు : కోర్టురోడ్, ఫోన్ : 23052 ● కర్నూలు : బళ్ళారి రోడ్, ఫోన్ : 24071
● విశాఖపట్నం : అసిల్‌మెట్ట జంక్షన్. ఫోన్ : 550220. ● విశాఖపట్నం : మెయిన్‌రోడ్, గాజువాక, ఫోన్ : 512777 ● తిరుపతి : ఎ.వి. మహల్ రోడ్, ఫోన్ 22737
● నెల్లూరు : ఫోన్ : 328978 ● అనంతపూర్ : ఫోన్ : 30038 ● రాజమండ్రి : డోర్ నెం. 10-7-25, కోటగుమ్మం సెంటర్, ఫోన్ : 63730

మీ భద్రతకై నిబద్ధమైయున్న సంస్థ

15

కూడా వుండవు. భూస్వామ్య శక్తులతో రాజీపడటం వల్ల వామపక్షాలకు బలం గల రాష్ట్రాలలో తప్ప ఇతర చోట్ల పాత భూసంబంధాలు కొనసాగుతున్నాయి. విద్యా వైద్య సదుపాయాలు కొంత విస్తరించినప్పటికీ పెరుగుతున్న అవసరాలతో పోలిస్తే అవి చాలా తక్కువే. "ప్రజలపై భారాలు తగ్గి వారి జీవన ప్రమాణాలు పెరిగే విధంగా మనం తెలివిగా ప్రణాళికలు రూపొందించాలి" అని నెహ్రూ చెప్పిన మాటల అర్థం ఇదేనా?

స్వావలంబనకు తిలోదకాలు

స్వాతంత్ర్యానంతరం తొలి దశలో స్వావలంబన దేశీయ సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత లభించింది. కానీ గత చాలాకాలంగా సరళీకరణ, ప్రపంచీకరణ మంత్రాలు వినిపిస్తున్నాయి. బహుళజాతి సంస్థలకు ద్వారాలు తెరవడం, ఐ.ఎం.ఎఫ్. ప్రపంచబ్యాంక్ ఆదేశాలకు అంతకంతకూ ఎక్కువగా తలవంచడమే దీని సారాంశం. భారత ప్రజల కఠోర శ్రమతో, ధనంతో నిర్మాణమైన ప్రభుత్వరంగాన్ని ఇప్పుడు విచ్ఛిన్నం చేసి కారుచౌకగా విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విధానాల వల్ల కలిగే పర్యవసానాలను ప్రస్తుత పాలకులు గుర్తిస్తున్నట్లు కనబడదు. ఈస్టిండియా కంపెనీ చేసిందేమిటో, ఆర్థిక దోపిడీ రాజకీయ ప్రభావం ఎలా వుంటుందో వారు చాలా తేలిగ్గా మరచిపోయారు. అంతేగాక విద్య, వైద్యం, రవాణా తదితర సామాజిక రంగాల నుండి ప్రభుత్వం వెనక్కు తగ్గేందుకు చూస్తున్నది. వ్యవసాయరంగంలో హరిత విప్లవం వచ్చినప్పటికీ మనం ఆహార ధాన్యాల స్వయం సమృద్ధి సాధించినప్పటికీ ప్రజలలో అత్యధికులు ఇప్పటికీ సరైన తిండికి నోచడం లేదు. నిత్యావసర సరకుల ధరలు నిర్విరామంగా పెరుగుతూనే వున్నాయి. వ్యవసాయ కార్మికుల స్థితిగతులు దారుణంగా వున్నాయి. వారి కనీస వేతనాలు, పని పరిస్థితులకు సంబంధించి కేంద్ర శాసనం కావాలన్న కోర్కె చిరకాలంగా అలాగే మిగిలివున్నది.

ముఖ్యంగా రాష్ట్రాల స్థాయి నుండి పంచాయతీలకు కొంత వికేంద్రీకరణ జరిగినప్పటికీ ఉమ్మడి జాబితాలోని అంశాలను కేంద్ర జాబితాలోకి బదలాయించిన సందర్భాలు కూడా వున్నాయి. బలమైన ప్రజాతంత్ర దేశాన్ని నిర్మించాలని నెహ్రూ చెప్పారు. ఆయన గాని, రాజ్యాంగ నిర్మాతలు గాని మీసా, నాసా, ఎస్మా వంటి కర్కోట శాసనాలు రూపొందించబడతాయని ఊహించలేదు. ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు వస్తాయని కూడా భావించలేదు. 356 అధికరణం వంటిది ఎడతెగని దుర్వినియోగానికి గురైంది. అయితే భారత ప్రజల ప్రతిఘటన వల్ల ఈ సమస్యను అధిగమించడం జరిగింది. అయినప్పటికీ ప్రజల భావాలను తొక్కిపట్టే ఎత్తుగడలు, కుట్రలకు పాల్పడటం జరుగుతున్నది. ఎన్నికైనా ప్రజాప్రతినిధులు ఇష్టానుసారం పార్టీలు మార్చడం, అమ్ముడుపోవటం జరుగుతున్నది.

అసమాన ఆర్థికాభివృద్ధి, వివిధ ప్రాంతాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం, వారి కోర్కెలను పట్టించుకోకపోవడం, వేర్పాటువాద పెరుగుదలకు, విచ్ఛిన్నకర ధోరణులకు దారితీశాయి. దీంతోపాటే మతతత్వ విషం పాకింది. స్వతంత్ర భారత పాలకులు మతతత్వ శక్తుల పట్ల రాజీ వైఖరి అనుసరించడం కూడా ఇందుకు దోహదపడింది. మతాన్ని రాజకీయాలను వేరు చేయాలని రాజ్యాంగ పరిషత్‌లో జరిగిన చర్చను మరొకసారి గుర్తుచేసుకోవడం అవసరం. కులతత్వాలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగపరచడం జరుగుతున్నది. క్రమేణా ఈ ధోరణి పెరుగుతున్నది. కులతత్వ పార్టీలు, కూటములు ఏర్పడుతున్నాయి.

పరిశుద్ధపాలన ఏర్పాటు గురించిన వాగ్దానాల విషయం ఎంత తక్కువ చెబితే అంత మంచిది. గత కొద్ది సంవత్సరాలలో బట్టబయలైన కుంభకోణాల పరంపర దేశానికి సిగ్గుచేటుగా పరిణమించింది. మొత్తంగా రాజకీయవేత్తలు ప్రజల ఛీత్కారాలకు గురవుతున్నారు. ఆఖరుకు ఒక మాజీ ప్రధాని, ఆయన సహచరులు అనేక మంది కూడా వీటిలో చిక్కుకుని వున్నారు. వారంతా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల మేరకు నష్టం కలిగించినట్లు ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజల విశ్వాసం దెబ్బతినిపోతున్నది.

పునరంకితానికి తరుణం

మనం స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈనాడు స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా మన పితామహులు చేసిన ప్రతిజ్ఞలను గుర్తుచేసుకోవాలి. అనేక రంగాలలో అభివృద్ధి సాధించినప్పటికీ అశేష జనబాహుళ్యం పరిస్థితిని మెరుగుపరచడానికి అది ఏమాత్రం సరిపోవడం లేదు. దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం, అనారోగ్యం, అవిద్య, దేశంలో కోట్లాదిమందిని పట్టి పీడిస్తున్నాయి. వారి ఆశలు అడియాసలవుతున్నాయి. ఒక నవీన స్వతంత్ర భారతాన్ని గురించిన వారి స్వప్నాలు అలాగే వున్నాయి. అందుకే మన జాతీయోద్యమం మన ముందుంచిన ఈ లక్ష్యాల సాధనకు పునరంకితం కావలసిన సమయం ఆసన్నమైంది.

కమ్యూనిస్టులు తాము సాధించిన విజయాలకు గర్వించవచ్చు. స్వాతంత్రోద్యమంలో అంతర్భాగంగా వారు అశేష త్యాగాలు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వ క్రూర నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. ఆ ప్రభుత్వం వారిని చట్టబద్ధంగా పనిచేయనివ్వలేదు. స్వాతంత్ర్యం తరువాత కమ్యూనిస్టులు, ముఖ్యంగా సి.పి.ఐ.(ఎం) దేశాన్ని పై లక్ష్యాల సాధన దిశగా నడిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నది. ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యంపై దాడులకు వ్యతిరేకంగా పార్టీ పోరాటాలు సాగిస్తున్నది. మన సమాజ లౌకిక పునాదిని రక్షించడానికి పోరాడుతున్నది. జాతీయ సమైక్యతను, సమగ్రతను పరిరక్షించేందుకు ప్రపంచాధిపత్యానికై సామ్రాజ్యవాదుల పన్నాగాలను వమ్ము చేసేందుకు కృషి చేస్తున్నది.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సందర్భంలో అందుకోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులకు మనం అంజలి ఘటించాలి. తాము ఊహించే ఉజ్వల భవితవ్యం కోసం వారు చేసిన పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాలి. దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం లేని భారతదేశాన్ని, మనిషికి, మనిషికి మధ్య అసమానతలు లేని దోపిడీలేని భారతాన్ని నిర్మించేందుకు దీక్ష పూనాలి. స్వాతంత్ర్యోద్యమాన్ని ఉత్తేజపరిచిన ఈ లక్ష్యాల పరిపూర్తి కోసం ఈనాడు మనం పునరంకితం కావాలి.

శుభాకాంక్షలతో



మంచినీరు!
వాటర్!
పానీ కావాలి!

నేను 'భారతి' అనే ఉపాధ్యాయురాలిని

* తెలుగు మాత్రమే తెలిసిన వెంకట్రావు 'మంచినీళ్ళు' కావాలన్నాడు

* ఇంగ్లీషు మాత్రమే వచ్చిన జాన్ డేవిడ్ మంచినీళ్ళు వద్దు 'వాటర్' కావాలన్నాడు

* హిందీ మాత్రమే మాట్లాడే షహీద్‌బేగ్ మంచినీళ్ళు, వాటర్ కాదు 'పానీ' తెమ్మన్నాడు

పై మూడు భాషలూ తెలిసిన భారతి.... విషయాన్ని గ్రహించి, చెంబుతో నీళ్ళు, గ్లాసు తేగా పై ముగ్గురూ "అదే కావాల్సింది!" అన్నట్లుగా చూశారు.

* మతాలు - భాషలూ వేరైనా - అందరి అవసరం ఒక్కటే!

* అన్ని మతాల - దేవుళ్ళ ఆశయం - మానవులంతా సుఖశాంతులతో జీవించడమే!!

బావి నీటితో కూడా
మురికి పోగొట్టే సుగుణం

M/s భారతీ సోప్ వర్క్స్

త్రిపుల్ ఎక్స్ - XXX

1. ఒకటవ × మురికిని మటుమాయం చేయడం
2. రెండవ × చేతులు మండనీయదు
3. మూడవ × ఖర్చు తక్కువ - పనితనం ఎక్కువ

భారతీ సోప్ వర్క్స్

ఇందిరాగాంధీనగర్, Iవ లైన్, (నల్లచెరువు) గుంటూరు - 3. ఫోన్స్ : 225833, 223154

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

రైతు సోదరులకు శుభవార్త

'మోనార్క్ పైపుల వెంట'

బంగారు పంట





నాణ్యతకు, గట్టితనానికి
సాటిలేని మోనార్క్ పైపులు
20 mm (1/2") నుండి
3/5 mm (1/2") సైజులలో
లభించును.



లక్షలాది రైతులు
కోరుకొనేవి

మోనార్క్
పైపులు

రిజిడ్ పి.వి.సి. పైపులు బ్లూకేసింగ్ పైపులు

మోనార్క్ పైప్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :
701, పైగా ప్లాజా, భషీర్ బాగ్, హైదరాబాద్ - 500 029
ఫోన్ : 598158, 598159

ఫ్యాక్టరీ :
ఎన్.హెచ్-7, బెంగుళూరు రోడ్,
హంపాపురం,
అనంతపురం - 515721

బ్రాంచి :
12-3-25, పీనా మొహమ్మద్ స్ట్రీట్
తారాపేట, విజయవాడ -1.
ఫోన్ : 423735

WITH BEST COMPLEMENTS FROM

VIKAS

వికాస్

ఇ.బి.ఎస్.ఆర్. కాంప్లెక్స్, ఆర్.సి. రోడ్
తిరుపతి, ఫోన్ : 22888

ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం
ఫోన్ : 551182, 571949

18

స్వాతంత్ర్య దినం - ఆనాటి జ్ఞాపకాలు

జ్యోతిబసు

1947 ఆగస్టు 15న ఇండియా స్వతంత్ర దేశమైనది. అయితే, ఈ స్వతంత్రం నిజమైనదేనా? రక్తపాతంతో కూడిన దేశవిభజన ఏమిటి? ఇండియా-పాకిస్తాన్‌లుగా. రెండు వేరు వేరు దేశాలుగా ఏర్పడటమేమిటి? పార్టీకి సంబంధించిన మేము విభజనకు పూర్తిగా వ్యతిరేకం. మరి ఈ స్వాతంత్ర్యానికి విలువేమిటి? బ్రహ్మాండమైన ప్రతిఘటన జరిగినా విభాజన తప్పనిసరైనది. "ఇండియా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నది" అన్న తన గ్రంథంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ స్పష్టంగా ఇలా పేర్కొన్నారు. "గాంధీజీ లాగానే నేను కూడా ఈ విభజనను వ్యతిరేకించాను. అయితే జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్‌లాంటి మా కంటే శక్తివంతమైన నాయకులు ఈ నిర్ణయానికి అంగీకరించారు.

బెంగాల్ మాత్రం ఐక్యంగా వుండేలా చూడాలని మా పార్టీ కృత నిశ్చయంతో వుంది. "మహా బెంగాల్" ఏర్పడాలనే సుహ్రావర్దీన్ ప్రతిపాదనతో కూడా మేము పూర్తిగా విభేదించాం. ఎందువల్ల నంటే ఆ ప్రతిపాదన మూలంగా మత విద్వేషం ఖచ్చితంగా కొనసాగుతుంది. అంతేకాదు; ఇండియాలో బ్రిటిష్ పాలన అందులోనూ మరింత ఎక్కువ కాలం కొనసాగి, మనదేశానికి శాశ్వతంగా విపత్తు ఏర్పడగలదు.

భారతదేశానికి స్వాతంత్ర్య రావడంతో మా రాష్ట్రం మంత్రివర్గం కూడా మారిపోయింది. డాక్టర్ ప్రఫుల్లచంద్రఘోష్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన మంత్రివర్గంలో 8 మంది సభ్యులున్నారు. వారిలో డాక్టర్ సురేష్ చంద్రబెనర్జీ, హేమచంద్రనస్కర్, కమల్ కృష్ణరాయ్‌మోహినీ మోహన్ బర్మన్, అన్నదాప్రసాద్ చౌదరి, చారుచంద్ర భండారి, భూపతి మజుందార్, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ స్థానంలో డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ వచ్చారు. కమ్యూనిస్టు పార్టీ తరపున శాసనసభలో రతన్‌లాల్ బ్రహ్మన్, నేనూ మాత్రమే వున్నాం. రూపనారాయణరాయ్ నియోజకవర్గం తూర్పుబెంగాల్ పరిధిలోకి వెళ్ళింది. పశ్చిమబెంగాల్‌లో మిగిలిపోయిన కొంతమంది ముస్లింలీగ్ సభ్యులు ప్రతిపక్షంలో చేరలేదు. అయితే వారు అనేక ముఖ్యమైన సమస్యలపై ప్రతిపక్షంలోనే వుండేవారు. అలాంటి గ్రూపులో మహమ్మద్ ఖుదాబుక్ష్, అబుల్‌హాషీమ్ వుండేవారు. హాసీమ్‌కు అభ్యుదయ ముస్లింలీగ్ సభ్యుడుగా పేరున్నది. ఆ విధంగా నూతన శాసనసభలో ప్రతిపక్షం దాదాపు లేనట్లే. మొత్తంమీద కమ్యూనిస్టుపార్టీ సభ్యులమైన మేము ఇద్దరమే శాసనసభలో ప్రతిపక్ష పాత్రను నిర్వహించుతూ ఉండేవారం.

నవంబర్ 21వ తేదీన శాసనసభా సమావేశం ప్రారంభమైంది. ఆ ప్రారంభం హింసాకాండతో పరిణమించింది. తూర్పు ఎస్ప్లనేడ్ ప్రాంతంలోనే పాతికవేలమందిపైగా రైతులు, విద్యార్థులపై క్రూరంగా లాఠీచార్జి చేసి వారిని పోలీసులు చావమోదారు. నూతన ప్రభుత్వాన్ని అభినందించటానికి ఆ వూరేగింపు శాంతియుతంగా అసెంబ్లీ భవనంవైపుకు వస్తూ వుండగా పాశవికంగా వారిపై లాఠీఛార్జి చేయటమేగాక, వారిపై బాష్పవాయువును ప్రయోగించారు. నేను శాసనసభా భవనంలో ప్రవేశించేముందే ఈ వార్త నా చెవినపడింది. వెంటనే నేను ముఖ్యమంత్రిని కలుసుకొని ఈ విధంగా శాంతియుతంగా మమ్ములను అభినందించటానికి వచ్చినవారిపై ఈ దౌర్జన్యకాండ ఎందుకు జరపవలసి వచ్చిందని, ఇలా ఎందుకు జరిగిందో చెప్పవలసిందిగా నేను ఆయనను ప్రశ్నించాను. సభలో అందుకు ఆయన సంతృప్తికరమైన జవాబునివ్వటంలో ఘోరంగా విఫలమైనారు. ఇందుకు తీవ్రంగా అసంతృప్తి చెందిన నేను శాసనసభ వెలుపలికి వచ్చి కల్లోలిత ప్రాంతంవైపుకు నడిచి వెళ్ళాను.

భయకంపితులైన వేలాది ప్రజలు దమనకాండను సాగిస్తున్న పోలీసుల నుండి తప్పించుకొని పారిపోవటం దూరంగా వుండే నేను చూడగలిగాను. అక్కడ గాలిఅంతా బాష్పవాయువుతో నిండి నిబిడీకృతమైవుంది. జనం కండ్లన్నీ ఎర్రబడినాయి. నా కండ్లలో కూడా బాష్ప వాయువు ప్రవేశించటంలో కండ్లవెంట నీరు కారటం ప్రారంభమైంది. ఇదంతా కండ్లారా చూసిన నేను వెనువెంటనే రైటర్స్ బిల్డింగ్‌లోకి వెళ్ళి, బయట ఏమి జరుగుతున్నదో తమ కండ్లతో స్వయంగా చూడవలసిందిగా ముఖ్యమంత్రి ప్రఫుల్లబాబును, కాళీబాబును అభ్యర్థించాను. కాని ఆయన అలా చేయటానికి బదులుగా బాష్పవాయువులో వుండే రసాయనిక విశేషాలను నాకు శాస్త్రీయంగా బోధించటానికి తయారయ్యారు. ఈ పరిస్థితుల్లో ఆ సమూహాన్ని తాను చూడలేనని చెప్పి, తనకు బదులు కాళీబాబు వెళతారని ప్రఫుల్లఘోష్ నాతో చెప్పారు.

ఆ ప్రాంతానికి కాళీబాబు, నేను వెళ్ళి చూస్తే అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడివుంది. కాళీబాబు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రజలు ఎగతాళి చేయనారంభించారు. పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారుకావడంతో ప్రజలు ఏమి చేస్తారోననే ఉద్దేశ్యంతో కాళీబాబును వెనక్కు వెళ్ళిపోవలసిందిగా నేను ఆయనకు సలహానిచ్చాను. ఆ తరువాత నేను ఉద్రిక్తతతో వున్న జనసమూహం మధ్యకు ప్రవేశించి వారితో కలిసిపోయి చిన్న చిన్న గ్రూపులుగా వారితో మాట్లాడి వారిని శాంతింపవలసిందిగా నచ్చజెప్పడానికి యత్నించాను. భయకంపితులైన వారిని, వారందరికీ ధైర్యంచెప్పి, క్రమంగా ప్రశాంతంగా అక్కడినుండి వెళ్ళిపోయేటట్లు చేయగలిగాను. ఈ సంఘటనంతటినీ డాక్రాస్ వీధిలో వున్న పార్టీ కార్యాలయానికి వెళ్ళి రిపోర్టు చేసిన తరువాత ఇంటికివెళ్ళాను. నేను పూర్తిగా అలసి పోయాను. అయితే పరిస్థితి మరింత విషమించి

Hindustan Shipyard Ltd.

(A Govt. Of India Undertaking)
VISAKHAPATNAM-530 005

1947 *1997*

GOLDEN JUBILEE YEAR OF OUR INDEPENDENCE

STRIVING FOR GLOBAL PRESENCE AS
SHIP BUILDERS AND SHIP REPAIRERS
PAR EXCELLENCE
QUALITY AND RELIABILITY
HALLMARK OF OUR PRODUCT

FAX: +91 0891 - 577356, 577502, TEL: +91 0891 - 577437, 577404

GRAM: SHIPYARD, TELEX: 0495-224/227

HSL - An ISO 9001 Company

20

అవాంఛనీయ ఘటనలేవీ జరగకుండా చేయగలిగాననే సంతృప్తి పడ్డాను.

వేమ ఏ కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నప్పటికీ, మానవహక్కులకు భంగం కలిగించే ఏ చర్యనైనా నేనూ, మా కామ్రేడ్స్ ప్రతిఘటించకుండా వుండే వారం కాదు. ఇలాంటి వాటిల్లో, చివరికి ప్రభుత్వం చేపట్టిన "పశ్చిమబెంగాల్ సెక్యూరిటీ లా" అనేది. దాన్ని మేము "కాలా కానూన్" అంటే నల్లచట్టం అని పిలిచేవాళ్ళం. ఈ చట్టం ఏ ప్రయోజనంతో తేబడిందో అర్థం చేసుకునేందుకు ప్రత్యేకంగా న్యాయశాస్త్రంలో పాండిత్యం వుండనవసరం లేదు. క్లుప్తంగా చెప్పాలంటే గతంలో వున్న సుహ్రోర్దీన్ మంత్రివర్గం పాస్ చేసిన స్పెషల్ పవర్ ఆర్డినెన్స్‌ను తిరగి ధ్రువపరచడమే. పైకి చెప్పేది రాష్ట్రంలోని మతోన్మాద శక్తులను అణచివేయటానికి ఇది ఉద్దేశించ బడిందని అంటారు. కాని వాస్తవంలో ప్రతిపక్షానికి వ్యతిరేకంగా దీన్నొక ఆయుధంగా ఉపయోగించ టానికి ఉద్దేశించబడింది. సహృదయులైన సాధారణ పేదల ప్రజాతంత్ర హక్కులను తుడిచిపెట్టడమే ఈ చట్టం లక్ష్యం. న్యాయమైన కొన్ని వ్యతిరేక అభిప్రాయాలను కలిగివున్న వారిని అరెస్ట్‌చేసి, జైళ్ళల్లో నిర్బంధిం చేందుకు పాలకులకు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలను సంరక్షించే నెపంతో వ్యతిరేక అభిప్రాయాలు కలవారని కాలరాయటం జరుగుతుంది.

ఇంతకుముందే ఈ బిల్లుకు కమ్యూనిస్టుపార్టీ తన తీవ్ర వ్యతిరేకతను వెల్లడించింది. కాని మా అసమ్మతిని పాలకవర్గం ఖాతరు చేయలేదు. ప్రఫుల్లచంద్ర ఘోష్ మంత్రివర్గం మరింతముందుకు వెళ్ళి, ఈ ఆర్డినెన్స్‌ను అమలు జరిపింది. నా ఉద్దేశ్యంలో ఒక స్వతంత్ర దేశంలో ప్రజాస్వామ్యాన్ని వమ్ము చేయడమే దీని లక్ష్యం. ప్రజాతంత్ర వ్యతిరేకమైన ఈ బిల్లు రాష్ట్రవ్యాపితంగా ప్రజా ఉద్యమాలకు, ఆందోళనలకు దారితీసింది. పౌరుల హక్కులను సంరక్షించేందుకు మా పార్టీ అఖిలపక్ష కంట్రోల్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో మాతోపాటు శరత్‌చంద్రబోస్, బెంగాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మృణాల్‌కాంతి బసు, ప్రఖ్యాత బారిష్టర్ నిర్మల్ చంద్ర ఛటర్జీ, ప్రొఫెసర్ రక్షితప్రసాద్ ఛటోపాధ్యాయ (ఆయన కాంగ్రెస్ నాయకుడు) వున్నారు. మేము ఆ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్మల్ ఛటర్జీ ఇంటిలోగానీ, శరత్‌చంద్రబోస్ నివాసంలోగానీ జరిపేవారం. దురదృష్టవశాత్తూ మానవత్వ చైతన్యం లోపించిన ప్రభుత్వంలో మేము వ్యవహరించవలసి వచ్చింది.

1947 డిసెంబర్ 10వ తేదీన అమాయకుడైన రిలీఫ్ అండ్ వెల్ఫేర్ అంబులెన్స్ కోర్‌కుచెందిన శిసిర్ మండల్‌ను తుపాకులతో విచ్చలవిడిగా కాల్చిచంపారు. ఈ ఘటన నా కండ్లముందే నేను చూస్తూ వుండగానే జరిగింది. నేను దిగ్భ్రాంతి చెందాను. కలకత్తా హైకోర్టు గేట్లవద్ద నేను నిలబడి వున్నాను. దగ్గరలోనే వున్న సొలిసిటర్ చాంబర్ రెండో అంతస్తులోకి అడుగుపెట్టి చూడగా గుర్రాలపై పోలీసులు భయకంపితులైన జన సమూహాన్ని తరిమికొడుతున్నారు. దీనితోపాటు బాష్పవాయువును ప్రయోగించుతున్నారు. తుపాకీ గుండ్ల ధ్వనిని, భయకంపితులైన జనం ఆర్తనాదాలను నేను విన్నాను. మానవకల్పిత నరకాన్ని చూశాను. ఆ ఘోరమైన దృశ్యం నన్ను వెంటాడటం మానలేదు.



ఈ ఘోరంపట్ల ఆ తరువాత జరిగిన శాసనసభ సమావేశంలో నా తీవ్ర వ్యతిరేకతను, కోపోద్రేకాన్ని వ్యక్తం చేశాను. ఆనాడు జరిగిన అమానుషమైన ఘటనను వర్ణించాను. దురదృష్టవశాత్తూ నన్ను ఆ సభలో బలపరిచినవారు లేకపోయారు. ఈ ఘటన కారణంగా ప్రమాదం సంభవించవచ్చునని ముఖ్యమంత్రి అనుమానించి వుంటారు. ఇందుకు ఆయన శరత్ చంద్రబోస్‌ను, నిర్మల చంద్రఛటర్జీనీ, మృణాళ్‌కాంతి బసును అనుమానించారు. ఈ పాశవిక చట్టం 1967 వరకూ కొనసాగింది. ఆ సంవత్సరం మార్చిలో అధికారానికి వచ్చిన యునైటెడ్‌ఫ్రంట్ ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించింది. 1967 తరువాత ఆ పిమ్మట వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఖచ్చితమైన కారణం లేకుండా ఏ ఒక్క వ్యక్తినీ అరెస్ట్ చెయ్యడం జరగలేదని నేను స్వయంగా చెప్పగలను. పశ్చిమబెంగాల్ సెక్యూరిటీ బిల్లును చట్టరీత్యా ధ్రువపరిచిన వెంటనే సమావేశం ముగిసింది.

-'రాజకీయ జ్ఞాపకాలు' నుండి

షుగర్ వ్యాధి కలదా? చింతించవద్దు..
మీరుకూడా సుదీర్ఘకాలము ఆరోగ్యంగా జీవించాలంటే

సంప్రదించండి

డాక్టర్ ఎం. రమేష్‌కుమార్
M.B.B.S., Dip. Diab (Yugoslavia)

తియ్యటి షుగర్‌లో ఎంతటి చేదు ఉందో

మధు మేహ వ్యాధి ఉన్న వారిలో అంధత్వం 20 రెట్లు ఎక్కువ షుగర్ వ్యాధి ఉన్న వారిలో గుండె పోటు మామూలు వారి కంటె మూడు రెట్లు ఎక్కువ. (ఎటువంటి నొప్పి లేకుండానే గుండె పోటు రావచ్చు)

మూత్రపిండాలు వ్యాధులు మెదడు రక్తనాళలకు, కాళ్ళు రక్తనాళలకు వ్యాధుల వలన పక్షపాతం డైయబెటిక్ గాంగ్రీన్ (Diabetic Gaxgen). కుళ్ళిపోవుటం ఇంక అనేకమైన ప్రాణాంత ప్రమాదకర జబ్బులు వచ్చును.

షుగర్ వ్యాధి వుందా? చింతించవద్దు

అమెరికన్ డయాబెటిస్ అసోషియేషన్ వారు చేసిన పరిశోధనలో వైద్యం చేయంచుకున్న వారిలో ఈ జబ్బు నివారించుకొని, లేక ప్రమాదకర స్థాయికి రాకుండ చేయవచ్చునని నిర్ధారించబడినది.

షుగర్ వ్యాధి ఏ లక్షణాలు లేకుండ రావచ్చు?

అవును అనేకమందికి ఏ లక్షణాలు లేకుండానే షుగర్ వ్యాధి వుంటుంది. ముందు జాగ్రత్తగా ముప్పై సంవత్సరములు లోబడిన స్థూలకాయులు, షుగర్ వ్యాధి కలవారు వారి రక్తసంబంధికులు (తండ్రి, తల్లి, సోదరి, సోదరులు, మేనఅత్త, మేనమామలు, బాబాయిలు, పిన్ని, పెద్దమ్మలు, కుమారులు, కుమార్తెలు)

ముప్పై సంవత్సరములు పై బడిన వారు అందరు నాలుగు కెజీలు కన్న ఎక్కువ బరువు గల బిడ్డలు పుట్టిన స్త్రీలు, మెదలగువారు.

ప్రామాణికమైన షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయంచుకోవడం అవసరము.

డయాబిటిస్ (షుగర్) వ్యాధి కలవారికి సాధరణముగా వచ్చు నరముల బలహీనత, మూత్రపిండవ్యాధులు కంటి సమస్యలు, రక్తనాళములకు సంబంధించిన వ్యాదులు, కాళ్లకు లేదా శరీరములోని యితర భాగములకు వచ్చు చీము గడ్డలు లేదా కురుపుల నివారణకు ప్రత్యేక వైద్యము చేయబడును.

ఎటువంటి ప్రమాదము లేకుండా షుగర్ వ్యాధి కలవారు ఆపరేషను చేయించుకొనుట మరియు షుగర్ వ్యాధి కలవారు గాని లేదా షుగర్ వ్యాధి గల కుటుంబములోని గర్భిణీ స్త్రీలకు, గర్భణీ కాలములో మరియు ప్రసవ సమయములో తల్లికి మరియు బిడ్డకు ప్రమాదము లేకుండా వైద్యము చేయబడును.

1983 నుండి గాజువాకలో ప్రజా వైద్యశాల నడుపుతూ పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్. రమేష్‌కుమార్‌గారు మద్రాసు అపోలో తో పాటు ఇతర సంస్థలో షుగర్ వ్యాధి నిపుణులు పర్యవేక్షణలో ఎన్నో మెలకువులు నేర్చుకొని యూగోస్లేవియాలో ఉన్నత విద్య అభ్యసించి అమెరికా, కెనడ లాంటి అంతర్జాతీయ డయాబెటిస్ అసోషియేషన్‌లో సభ్యత్వాని పొంది యున్నారు.

సంప్రదించాల్సిన చిరునామా: M.V.R డయాబిటిస్ హాస్పిటల్
స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఎదురుగా గల వీధి,
కన్య, శ్రీ కన్యా థియేటర్లు ప్రక్కన, గాజువాక, విశాఖపట్నం: 530026

ఎమ్.వి.ఆర్. డయాబిటిస్ హాస్పిటల్

స్టేట్ బ్యాంక్ ఆప్ ఇండియా ఎదురుగా గల వీధి, కన్యా...శ్రీకన్యా థియేటర్ల పక్కన,
గాజువాక, విశాఖపట్నం-530 026. ఫోన్: (H) 517163, (R) 513601

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

విశాఖలో మీ సొంత ఇంటి కలను నిజం చేస్తుంది
శ్రీ లక్ష్మీప్రియ నెలనెలా సులభవాయిదాల పద్ధతిపై



అతి త్వరలో మీ ముందుకు వస్తుంది
ఆనందపురం వద్ద మా 4వ నగర్

శ్రీ N.H.C. శివారెడ్డి
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ గన్ని వీరాంజనేయులు
డైరెక్టర్

విశాఖలో మా వెంచర్లు

లక్ష్మీప్రియనగర్	శివప్రియ టౌన్‌షిప్	శివప్రియనగర్
లంకెలపాలెం వద్ద	పెందుర్తి - ఆనందపురం హైవేపై	పెందుర్తి వద్ద

పూర్తి వివరములకు

శ్రీ లక్ష్మీప్రియ
ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఫ్లాట్ నెం.12, విజయనగర ప్యాలస్ లే-అవుట్, పెదవాల్తేరు, విశాఖపట్నం - 530 017.
ఫోన్స్ : 552965, 571489

కార్మికవర్గం, స్వాతంత్ర్యదిన స్వర్ణోత్సవాలు

భారతదేశ 50వ స్వాతంత్ర్యదిన వేడుకల్లో లక్షలాది మంది కార్మికులు కష్టజీవులు పాలుపంచుకోబోతున్నారు. స్వాతంత్ర్యోద్యమంలోని కొద్దిమంది నాయకుల పాత్ర గురించే పాలకవర్గాలు చాలా ఘనంగా చెపుతాయి. ఈ అధికార వేడుకల్లో కావాలనే కార్మికవర్గ వీరోచిత పాత్ర గురించి మరుగున పెడతాయి.

కాబట్టి భారతదేశ స్వాతంత్ర్య సాధనలో కార్మికవర్గం, కష్టజీవులు నిర్వహించిన పాత్ర గురించి కార్మికవర్గానికి తెలియచేయాల్సిన కర్తవ్యం వుంది. స్వాతంత్ర్య పోరాట నాయకత్వం బూర్జువావర్గ నాయకత్వం చేతుల్లో వుండేది. దానిని వారు అవకాశంగా తీసుకొని ఫలితాలను పొందుతున్నారు.

భారతదేశంలో కార్మికోద్యమానికంటే ముందుగానే కార్మిక వర్గం సామ్రాజ్య వాద వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించింది. బొంబాయి లోని జౌళిమిల్లులలోని, బెంగాల్‌లోని జూట్ మిల్లుల లోని, అస్సాంలోని తోటలలోని దారుణమయిన పరిస్థితులు అనేక పోరాటాలకు దారి తీసాయి. ఈ పోరాటాలలో అనేకమంది చరిత్ర కందని వీరులను బ్రిటీష్ పాలకులు నిర్దాక్షిణ్యంగా చంపివేశారు. అత్యంత దారుణమయిన విషయం అనేకమంది కార్మికులను కాల్చివేసి శవాలను నదులలోకి తోసివేయటం వంటి ఘటనలు.

ఇండిగో తోటల కార్మికుల పోరాటాలు, బెంగాలు రైతాంగ పోరాటాలు ప్రథమ భారతదేశ కష్టజీవుల ఉద్యమాలు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన అనేక రైతాంగ పోరాటాలు బ్రిటీష్ పాలకుల గ్రామీణ పునాదులను కదల్చివేశాయి.

గత శతాబ్దంలో అనేక సమ్మె పోరాటాలు జరిగాయి. రైల్వే కార్మికులు అనేక సమ్మెలు నిర్వహించారు. నాగపూర్‌లోని ఎంప్రెస్‌మిల్లు కార్మికుల సమ్మె పోరాటం (1873) ఆ కాలంలో చెప్పుకోదగినది.

తిలక్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా బొంబాయి నూలుమిల్లు కార్మికులు నిర్వహించిన 3 రోజుల సమ్మె (1908) ఆనాటి భారత కార్మికుల బ్రిటీష్ పాలన వ్యతిరేక రాజకీయ సమ్మె. తమిళనాడులో చిదంబరం నాయకత్వంలో కార్మికులు జరిపిన సమ్మె పోరాటాలు దారుణంగా అణచివేయబడ్డాయి. ఆనాడు కార్మికవర్గం ఏ పోరాటం నిర్వహించినా దానిని బ్రిటీష్ పాలకులు తిరుగుబాటుగా పరిగణించి అతిదారుణంగా అణచివేసేవారు. కాని పాలకులు ఎటువంటి అణచివేత చర్యలకు పాల్పడినా, కార్మికోద్యమం సంఘాలను నిర్మించుకొని, తమ నిరసనలు తెలియజేస్తూ వచ్చింది.

భారతదేశ కార్మికోద్యమం మొదటి ప్రపంచ యుద్ధం తరువాత నూతన మలుపు తిరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటంతో దేశవ్యాప్తంగా, అన్ని పారిశ్రామిక కేంద్రాలలో సమ్మె వెల్లువలు, పోరాటాలు ప్రారంభమయ్యాయి. ఎ.ఐ.టి.యు.సి. ఏర్పాటు కార్మికోద్యమ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభించింది. ఎ.ఐ.టి.యు.సి. అధ్యక్షునిగా లాలా లజపతిరాయ్ ఎన్నిక కార్మికోద్యమానికి, స్వాతంత్ర పోరాటానికి వున్న సన్నిహిత సంబంధాన్ని తెలియచేస్తుంది.

1917 అక్టోబరు విప్లవం భారత కార్మికోద్యమానికి నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని యిచ్చింది. కార్మికవర్గంలో సోషలిస్టు భావ బీజాలు ఏర్పడ్డాయి. యువరక్తం సోషలిస్టు, కమ్యూనిస్టు సిద్ధాంతం వైపు ఉత్సాహం చూపాయి. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు సామాజిక విప్లవం ఆలోచన చోటు చేసుకోవటం ప్రారంభించింది. కార్మిక ఉద్యమంలో నూతన విప్లవ భావాలు చిగురించాయి.

బ్రిటీష్ పాలకులు ఈ విప్లవ ధోరణుల ప్రాధాన్యతను గుర్తించి ఈ ఉద్యమాలను అత్యంత హేయంగా, దారుణంగా అణచివేయటానికి పూనుకున్నారు. ఈ ఆలోచనాధోరణులు తమ పాలన అంతానికి అత్యంత ప్రమాదకారిగా బ్రిటీష్ పాలకులు గ్రహించారు.

ఈ విప్లవకారుల త్యాగాలను ఈనాటి స్వర్ణోత్సవాలలో ప్రతిబింబించటం లేదు. ఈ విప్లవకారులు కార్మికోద్యమానికి ఒక సరైన మార్గం చూపెంచటానికి ప్రయత్నం చేశారనే విషయాన్ని చెప్పటం లేదు. పైగా ప్రజలను పక్క దోవ పట్టించటానికి ఇది విదేశీయుల చేత రెచ్చగొట్టబడింది అని చెప్తున్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినపటికీ కార్మికవర్గంలో సోషలిస్టు చైతన్యం పెరుగుతున్నది. బూర్జువా నాయకత్వం చేపట్టిన విదేశీ పాలన వ్యతిరేక నామమాత్రపు పోరాటానికి బదులుగా కార్మికవర్గం ప్రజా ఉద్యమం, సంపూర్ణ స్వాతంత్ర్యం గురించి ప్రచారం పెద్ద ఎత్తున చేసింది. పెరుగుతున్న సోషలిస్టు ఉద్యమాన్ని చూసి బెంబేలెత్తిన బ్రిటీష్ పాలకులు బొంబాయి, బెంగాల్, మద్రాస్ ప్రెసిడెన్సీ ప్రాంతాలలో దారుణంగా అణచివేతకు పూనుకున్నారు. కార్మికోద్యమానికి నాయకత్వం వహిస్తున్న వారిపై కాన్పూర్ కుట్ర కేసు (1924), మీరట్ కుట్రకేసు (1928) పెట్టి అనేక సంవత్సరాలు వారిని జైలులో పెట్టడానికి బ్రిటీష్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఈ నాయకులను విడుదల చేయాలని →


Celebrate
50
50
50
Years of
FREEDOM
with Vijaya Milk
FROM VISAKHA COOP. DAIRY. PH : 517181

దేశవ్యాపితంగా పోరాటాలు బయలు దేరాయి. మీరట్ కుట్రకేసు ప్రపంచ ప్రజలనే ఆకర్షించింది.

విదేశీ పాలనకు వ్యతిరేకంగా టెర్రరిస్టు ఉద్యమం చెప్పుకోదగిన పాత్ర నిర్వహించింది. భగత్‌సింగ్, అతని అనుచరులు యింకా భారతదేశ ప్రజల మనన్సులో మెదులుతూనే వున్నారు. 1930లో చిట్టగాంగు ఆయుధాగార దోపిడీ, సాయుధ పోరాటం దానిని బ్రిటీష్ సైన్యం క్రూరంగా అణచివేయ్యటం మొత్తం దేశంలో విదేశీపాలన వ్యతిరేకతను బలోపేతం చేసింది.

పాలన వ్యతిరేకత బలపడటానికి, పోరాటాలు నిర్వహించటానికి దోహదపడింది. భగత్‌సింగ్ అనుచరులు, చిట్టగాంగ్ ఆయుధాగారంపై దాడి చేసిన వారు తరువాత కాలంలో కార్మికోద్యమంలో భాగస్వాములయ్యారు.

ఈ స్వాతంత్ర దిన సందర్భంగా ఇంగ్లాండ్‌లో కార్మికవర్గనాయకుడు, మీరట్ కుట్రకేసులో ఇరికించబడిన బెన్‌బ్రాడ్లే వంటి వారి సేవలను మనం మననం చేసుకోవాలి. బ్రిటీష్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఆర్. పి. దత్ తన రచనల ద్వారా భారతదేశ కార్మికవర్గాన్ని, నాయకులను ఉత్తేజపరిచారు. వీరు కనబరచిన సౌహార్ద్రతను మనం మరిచిపోరాదు.

కార్మికవర్గం ప్రధాన పాత్ర వహించిన ఈ ఉద్యమం 1930లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ స్వరాజ్యం అని డిమాండు చేసేవిధంగా



చేయగలిగింది.

దేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించటానికి గదర్‌పార్టీ ఆయుధాలు సమకూర్చుకోవటం, ముజఫర్ అహమ్మద్, సింగార వేలు మొదలయిన వారు భారత దేశంలోను, కొంతమంది తాష్కెంట్, జర్మనీ, అమెరికాలలో కమ్యూనిస్టు ఉద్యమ ఆరంభానికి చేసిన కృషి ఈ సందర్భంలో మనం గుర్తు చేసుకోవాలి.

పెషావర్‌లో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న వారిపై కాల్పులు జరపటానికి భారతీయ సైనికులు నిరాకరించారు. దానికి నాయకత్వం వహించిన చాద్రసింగ్ గార్‌వాలీని, ఆ సైనికులను బ్రిటీష్ ప్రభుత్వం కోర్టుమార్షల్ జరిపి అనేక కఠిన శిక్షలు విధించింది. ఈ సైనికుల దేశభక్తి కార్మికవర్గంలో విదేశీ

1930లో షోలాపూర్‌లోని కార్మికవర్గం బ్రిటీష్ అధికారులను, పోలీసులను తరిమివేసి షోలాపూర్ పట్టణాన్ని మూడు రోజులపాటు తమ స్వాధీనంలో వుంచుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బ్రిటీష్ పాలకులు యితర ప్రాంతాల నుండి సైన్యాన్ని రప్పించి అనేక మంది కార్మికులను కాల్చి చంపింది. నలుగురు నాయకులను ఉరి తీసింది. ఇది భారత స్వాతంత్ర్యోద్యమంలో మరపురాని ఘటన.

సామ్రాజ్యవ్యతిరేక పోరాటంలో తిలక్, గాంధీజీ, నెహ్రూ, బోస్‌లు ప్రజలను సమీకరించారనటంలో ఎటువంటి సందేహం లేదు. కార్మిక వర్గాన్ని వారు ప్రభావితం చేశారనే విషయాన్ని స్వాతంత్రదినం

(మిగతా 278వ పేజీలో) →

CAREER COURSES WITHIN REACH

BCIT

SPEND YOUR VACATION TIME, LEISURE TIME, VALUABLE TIME, IN SIRISHA TO LEARN

COMPUTER SOFTWARE AND HARDWARE COURSES, RADIO, T.V., V.C.R., ELECTRICAL AND OTHER SHORT TERM TECHNICAL COURSES

SRI SIRISHA INSTITUTE OF ELECTRONICS · MACHILIPATNAM

Ph : 23638

శ్రీ శిరీష
ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్

డా॥ మల్లికాంబగారి ఇంటి వద్ద,
బుట్టాయిపేట, మచిలీపట్నం-521001

☏ STD: 08657
42079 (H. Junction)

KRIMICOM
FOODS PRIVATE LIMITED
(Regd. No. 4204)
Marribandam (Via) Hanuman Junction - 521105.
Nuzvid Mandal, Krishna District. (A.P.)

Managing Director
Dr. P. Venkateswara Rao.
B.A., G.M.V.C., P.G.
Retd. Joint Director (A.H.)

K.M. Brand : Cattle feed & Fish feed
ANIMIX Brand : Minaral MIXTURE Supplementing Poultry feed & Cattle Feed & Prawn feed & Fishfeed with I.S.I. Mark
K.M. Brand : Dog Biscuits

PRINTING PARADISE

*Leave Your Print - Work to us
We Leave an Imprint
for you*

- ★ Magazines
- ★ Calendars
- ★ Cartons
- ★ Wrappers
- ★ Lables
- ★ Brochures
- ★ Posters
- ★ Souvenirs
- ★ Books
- ★ Periodicals
- ★ Folders
- ★ Pamphlets etc.

SRI Sarathi
OFFSET PRINTERS
Tentu Ramulu Street,
Opp. Andhra Jyothi,
Mahatma Gandhi Road,
Labbipet, Vijayawada - 520 010.
Phones : 476394 & 471433

Quality Multi Colour Printers

PRINT SHOPPE
MULTI COLOUR OFFSET
28-8-3, DURGAIAH ST., ARUNDALPET,
VIJAYAWADA - 2. PH : 77713, (RES) 475627

భారత స్వాతంత్ర్యోద్యమం

జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర

ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్

1930 దశాబ్దపు ప్రారంభ సంవత్సరాలలో నెహ్రూ మార్క్సిజం వైపు మొగ్గుచూపాడని చాలామంది భావించారు. ప్రత్యేకించి ఈ కాలంలోనే నెహ్రూ వ్రాసిన వ్యాసాలు, ఆయన ఉపన్యాసాలు, పత్రికలలో ఇంటర్వ్యూలను ఆధారం చేసుకొని '1933 -36 కాలంలో నెహ్రూలో మార్క్సిజం ధోరణి ఎక్కువగా కనిపిస్తుంది' అని బిపన్ చంద్ర వ్రాశారు.

సోషలిజం గురించి అస్పష్టంగా మాట్లాడటంగా నెహ్రూ మార్క్సిజం యొక్క పునాదియైన వర్గపోరాటం పై కూడా విశ్వాసం ప్రకటించారు. అంతేగాక మార్క్సిజం జీవిత వాస్తవమేగాని కొందరు ఆందోళనకారుల, తత్వవేత్తల సృష్టి మాత్రం కాదని నెహ్రూ భావనగా బిపిన్‌చంద్ర వ్రాశారు. నెహ్రూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఆమోదించటమే గాక దోపిడీవర్గాలకు సాధనంగా ఉపయోగపడుతున్న రాజ్యాంగ సాధనానికి వ్యతిరేకంగా విప్లవపోరాటం ఆవశ్యకతను కూడా ఆమోదించాడని బిపిన్‌చంద్ర స్పష్టం చేశారు.

బిపిన్‌చంద్ర ననుసరించి- గాంధేయ వాదంతో సహా బూర్జువా విధానాలకు నెహ్రూ చాలా ఎడమైనట్లు లక్నో కాంగ్రెస్ మహాసభలో ఆయన అధ్యక్షోపన్యాసం స్పష్టం చేస్తుంది.

గాంధీ, ఇతర మితవాద నాయకత్వం 1932 పోరాటం విఫలమైన తరువాత వైస్రాయితో రాయబారాలు నడిపి రాజీకి వచ్చేందుకు ప్రయత్నాలు జరుపుతున్నారని యింతకుముందు చెప్పాం. ఈ ప్రయత్నాలతోపాటు, వీటిలో భాగంగా కూడా గాంధీ ఆశీస్సులతో భారత పారిశ్రామికవేత్త జి.డి. బిర్లా పాలకవర్గంతో రాయబారాలు సాగించారని బిపిన్‌చంద్ర స్పష్టం చేశారు. అభ్యంతరాలు ఎన్ని వున్నప్పటికీ భారత రాజ్యాంగ సంస్కరణల అమలుకు కాంగ్రెస్ సిద్ధంగా వున్నదని బిర్లా ప్రత్యక్షంగానూ, గాంధీ బిర్లా ద్వారా పరోక్షంగానూ బ్రిటిష్ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. కాని నెహ్రూ, ఆయన నాయకత్వంలోని వామపక్షవాదులు దీనిని వ్యతిరేకించారని కూడా బిపిన్‌చంద్ర స్పష్టం చేశారు.

రాజ్యాంగ సంస్కరణలపై కాంగ్రెస్ ఎలాంటి వైఖరి నవలంభించాలి అనేది లక్నో మహాసభలో వచ్చిన ప్రధాన రాజకీయ సమస్య. కాంగ్రెస్ సంస్కరణలను వ్యతిరేకించినప్పటికీ 1919 సంస్కరణల విషయంలోలాగా అసెంబ్లీని బహిష్కరించే కార్యక్రమాన్ని రూపొందించలేదు. బహిష్కరణ కార్యక్రమం యొక్క పనికిమాలినతనం, ఆ తరువాత స్వరాజ్ పార్టీ ఏర్పాటు గాంధీతోసహా కాంగ్రెస్ వాదులకు గుణపాఠం నేర్పాయి.

పార్లమెంటరీ కార్యక్రమం నాయకత్వం ఆమోదించడాన్ని ఆవేశపూరితంగా వ్యతిరేకించిన వామపక్ష కాంగ్రెస్‌వాదులు కూడా 1934లో కొత్త రాజ్యాంగ సంస్కరణలననుసరించి జరగబోయే ఎన్నికలను బహిష్కరించాలని డిమాండ్ చేయలేదు. దానికి బదులుగా 'అసెంబ్లీలో వీలైనన్ని అవరోధాలు కల్పించటం, బయట ఆందోళనలు జరపటం' అనే ఎత్తుగడలను అమలు పరచాలని సలహా యిచ్చారు.

ఎన్నికల తరువాత కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తే రాష్ట్రాలలో మంత్రివర్గాలనేర్పాటు చేసే సమస్య చర్చకు వచ్చింది. ఎన్నికలలో పాల్గొనడమంటే అవకాశం వస్తే మంత్రివర్గాలను ఏర్పాటు చేయటానికి ఆమోదించటమేనని మితవాద కాంగ్రెస్ వాదులు వాదించారు. అధికారాన్ని ఆమోదిస్తే కాంగ్రెస్ యింకా బలపడుతుందని తద్వారా పాలక వర్గాలతో బేరసారాలాడటానికి వెసులుబాటు పెరుగుతుందని వారు భావించారు. కాని ఈ విధానాన్ని వామపక్షం తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్ అధికారాన్ని ఆమోదిస్తే సంస్థ పోరాట స్వభావాన్ని కోల్పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో పోరాడటానికి మారుగా కాంగ్రెస్ మంత్రులు, బ్రిటిష్ పాలనా యంత్రాంగంలో భాగంగా ప్రజలపై అణచివేత చర్యలు చేపట్టవలసిన స్థితికి నెట్టివేయబడతారని కూడా ఆందోళన చెందారు. ఈ అభిప్రాయాన్ని నెహ్రూ లక్నో అధ్యక్షోపన్యాసంలో వ్యక్తం చేశారు. నెహ్రూ యింకా యిలా అన్నారు:

"మన భారతదేశంలో విప్లవకరమైన మార్పులు రావాలని కోరినా లేక బ్రిటిష్ సామ్రాజ్యవాదం క్రింద వుండి సంస్కరణలకొరకు పనిచేసినా అధికారాన్ని ఆమోదించటం వెనుక కొంతవరకు స్వాతంత్ర్య సమస్య దాగివుంటుంది. చట్టప్రకారం అధికారాన్ని, మంత్రి పదవులను ఆమోదించడమంటే, దాన్ని తిరస్కరించటాన్ని మనం వ్యతిరేకిస్తునట్లే! ఆత్మ విద్రోహానికి తలపడినట్లే! మనం సహకరించటమంటే సామ్రాజ్యవాద అణచివేత యంత్రాంగంతో కొంతమేరకు మనం తోడ్పడటమే కనుక మన ప్రజలను అణచివేయటంలో, దోపిడీ చేయటంలో మనమూ భాగస్వాములమవుతాము. జాతీయగౌరవం, ఆత్మగౌరవం ఈ స్థితిని అంగీకరింపజాలవు".

→

చేరండి!

చేర్పించండి!!

మా సభ్యులకు, ఏజెంట్లకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

స్థంబాద్రిలో అడుగిడినంత

కలుగును సంపద మీకింక

స్థంబాద్రి చిట్ ఫండ్ (ప్రై) లిమిటెడ్

వైరారోడ్, ఖమ్మం

మేనేజింగ్ డైరెక్టర్:

చావా రామారావు

డైరెక్టర్:

పాశం హనుమంతరావు

50 వసంతాల స్వాతంత్ర్య దినోత్సవం

సర్వజనావళిలో నూతన ఉత్తేజం కలిగించాలని ఆకాంక్షిస్తూ

వివేకవర్ధని

జూనియర్ / డిగ్రీ కాలేజి

లక్ష్మీదేవిపల్లి - కొత్తగూడెం - 507 101. ఫోన్: 46021

B.Sc., కంప్యూటర్స్

మైక్రో బయాలజీ, ఎం.పి.సి.

జన్మభూమి మహోద్యమంలో

అమలాపురం పురపాలక సంఘం ప్రగతి

డాక్టర్ మెట్ల సత్యనారాయణ ఎం.ఎల్.ఎ
సహకారశాఖమంత్రి


శ్రీ కె.ఎస్.ఆర్. మూర్తి ఎం.పి.
ఎక్స్ అఫీషియో మెంబరు

శ్రీ పి. బాలకృష్ణ
కమీషనర్, అమలాపురం.

శ్రీమతి కల్వకొలను ఛాయాదేవి
చైర్‌పర్సన్

శ్రీ కలకొండ సుబ్బారావు,
వైస్‌చైర్‌పర్సన్

వార్డు మెంబర్లు

శ్రీమతి గుత్తుల
పద్మావతి

శ్రీ కల్వకొలను వీర వెంకటసత్య
సుబ్రమణ్యేశ్వరరావు

శ్రీమతి పావులూరి
[illegible]

శ్రీమతి మానేపల్లి
పుష్పలత

శ్రీ తిక్కిరెడ్డి నేతాజీ
సుభాష్ చంద్రబోసు

శ్రీమతి నరెళ్ళ భాగ్యం

శ్రీ కర్రి రామస్వామి

శ్రీ [illegible]

శ్రీ [illegible]రెడ్డి సత్తిరాజు

శ్రీ నాగరప్పు వెంకటేశ్వరరావు

శ్రీమతి పంపన పద్మలత

శ్రీ పేరూరి
సత్యనారాయణ

శ్రీ కైరం నరసింహరావు

శ్రీ పేరి బాలకామేశ్వరరావు

శ్రీమతి దిట్టకవి
వెంకట నర్సమాంబ

శ్రీ చిట్టూరి వీరవెంకట
సత్యనారాయణ

శ్రీమతి లక్కింశెట్టి
సూర్యకుమారి

శ్రీ బండారు సత్యనారాయణ

శ్రీ సుంకర వెంకట్రావు

శ్రీ వెల్లిగట్ల
రామలక్ష్మణరావు

శ్రీ గుర్రాల
వెంకటేశ్వరరావు

శ్రీ కడలి
హరిహరస్వామి

శ్రీ మహ్మద్ వలి
కో-ఆప్టెడ్ మెంబరు

శ్రీ బండారు వెంకట కోటేశ్వరరావు
కో-ఆప్టెడ్ మెంబరు

శ్రీ చిక్కాల
సూర్యప్రకాశరావు

అమలాపురం పురపాలక సంఘంలో తొలివిడత కార్యక్రమంలో రు.71,000/-లు విలువగల 24 పనులు చేపట్టి పూర్తి చేయుట జరిగింది. రెండవ విడత కార్యక్రమంలో 70శాతం పనులు క్రింద రు. 7.87 లక్షల విలువ గల 7పనులు మరియు 50శాతం పనులు క్రింద రు. 2.90లక్షల విలువగల మూడు పనులు చేపట్టబడినవి. ఇందు 70శాతంపనులు అన్నియు పూర్తి చేయడమైనది. 50శాతం పనులలో 2పనులు పూర్తిచేయబడి, మూడవ పని పురోగతిలోనున్నది. జన్మభూమి తొలివిడత కార్యక్రమములో విజయవంతంగా నిర్వహించినందున ప్రభుత్వం వారు గుర్తించి జిల్లాలో ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపికచేసిన అవార్డు ఇచ్చియున్నారు. మరియు కమిషనర్ శ్రీ పి. బాలకృష్ణగారి సేవలను గుర్తించి, జిల్లాలో ఉత్తమ కమిషనర్‌గా ఎంపికచేసి మెమెంట్‌ను బహుకరించి యున్నారు. ప్రజలువద్దకు పాలన నిధులతో రు.1.50 లక్షలు గ్రాంట్‌లో నల్లవంతెన దిగువ గల స్మశాన ప్రాంగణములో మూడు ప్లాట్‌ఫారంలు నిర్మించి, రోడ్డువేయుట జరిగింది. నవంబరు 1996నెలలో సంభవించిన తుపాను వల్ల పాడైపోయిన పనులు పునరుద్ధరించుటకుగాను, వరద గ్రాంటుగా మంజూరైన రు. 15.00 లక్షల నిధులతో పట్టణములో రోడ్లు, స్కూలు భవనములు, మంచినీటి సరఫరా పునరుద్ధీకరణ, పట్టణ పారిశుధ్యము, వీధి దీపములు మెరుగుపర్చుటకు వినియోగించబడినవి. ఇదియే గాక పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి రు.6.50లక్షలు విలువగల పనులు చేపట్టుట జరిగినది.

మరియు రు.7.00లక్షల ఖర్చుతో ఎస్.ఆర్.వై. పనులు క్రింద రోడ్లు, డ్రైన్లు మరమ్మత్తులు చేపట్టబడుచున్నవి.

1996నవంబరు నెల తుపాను వల్ల పట్టణములో పాడైపోయిన వీధి దీపములు పునరుద్ధరణ నిమిత్తము స్థానిక పార్లమెంట్ సభ్యులు గౌ॥ శ్రీ కె.ఎస్.ఆర్.మూర్తిగారు తమ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రు.3.00లక్షలు గ్రాంటుగా మంజూరుచేసియున్నారు. సదరు గ్రాంటులో 262 నెంబర్లు ట్యూబులైటు ఫిక్చర్లు కొనుగోలు చేయబడి పట్టణములో వివిధ ప్రాంతములలో ముఖ్యమైన ప్రదేశములలో వేయుట జరిగింది. పురపాలక సంఘ కార్యాలయ భవనము పునర్నిర్మాణము నిమిత్తం రు.5-00లక్షలు గౌ॥మంత్రివర్యులు డాక్టర్ మెట్లసత్యనారాయణరావుగారు తమ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి విడుదల చేసియున్నారు. మరియు రు.1.00లక్షల రూపాయలు మంచినీటి సరఫరా అభివృద్ధి నిమిత్తం మంజూరుచేసియున్నారు.

1997-98 సంవత్సరములో అమలాపురం పురపాలక సంఘం వారిచే చేపట్టబడిన కార్యక్రమములు :

1. నూతన కార్యాలయ భవన నిర్మాణము రు. 60.00లక్షల వ్యయంతో పూర్తిచేయుట.
2. సర్క్యులర్ బజార్‌లో ఎన్.బి.సి.సి.వారిచే 1.20కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 36షాపుల నిర్మాణము.
3. నాలుగుకోట్ల రూపాయల ప్రణాళికతో మంచినీటి సరఫరా అభివృద్ధి పథకము చేపట్టుట.
4. 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్రస్తుతము మార్కెట్‌ను పునర్వ్యవస్థీకరించి స్టాల్స్, గొడౌన్స్ నిర్మించుట.
5. 2.00కోట్ల రూపాయలు అంచనా గల స్టేడియం మరియు గోడౌన్స్ గరిగుంట చెరువు వద్ద చేపట్టుట

30

దీనికి సంబంధించిన సంస్థాపరమైన సమస్య వున్నది. కార్మిక-కర్షక, ఇతర ప్రజా సంఘాలకు సామూహిక గుర్తింపు ఇవ్వటం ద్వారా క్రిందిస్థాయిలో వున్న కాంగ్రెస్ యూనిట్లకు, సామాన్య కాంగ్రెస్ కార్యకర్తలకు చురుకైన కార్యక్రమాలు అప్పజెప్పటం ద్వారా కాంగ్రెస్‌ను ప్రజాస్వామ్యయుతం చేయాలనే వామపక్ష ప్రతిపాదనకు నెహ్రూ తన అధ్యక్షోపన్యాసంలో మద్దతు తెలిపారు. అధికారాన్ని ఆమోదించటానికి వ్యతిరేకత, కాంగ్రెస్‌ను ప్రజాస్వామ్యయుతం చేయాలన్న ప్రతిపాదనలు మితవాద నాయకత్వానికి రాజకీయపరమైన, సంస్థాపరమైన సవాళ్ళుగా పరిణమించాయి. 1933-36 కాలంలో కమ్యూనిస్టుల, సోషలిస్టుల, ఇతర వామపక్ష కాంగ్రెస్ వాదుల ప్రతినిధిగా ఈ సవాళ్ళను నినదించటంలోనే నెహ్రూ ప్రతిభ వున్నదంటారు బిపిన్‌చంద్ర.



ఇది బూర్జువా సిద్ధాంతానికీ, సోషలిజానికీ మధ్యనున్న వైరుధ్యం కాదు. స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన రెండు వైఖరుల మధ్య ఘర్షణ-అన్నారు బిపిన్‌చంద్ర. ఇంకా యిలా అన్నారు: 'ఆయన 1880 నుండి కాంగ్రెస్ నాయకత్వం అవలంభిస్తూ వస్తున్న ప్రాథమిక జాతీయ రాజకీయ ఎత్తుగడలను సవాల్ చేశాడు. నిరంతరం పెరుగుతున్న రాజకీయ ఒత్తిడితో చేరుకున్న మజిలీల ద్వారా రాజకీయాధికారం స్వాతంత్ర్యం కొరకు ముందుకుపోయే ఎత్తుగడ!... ఈ ఎత్తుగడనే ఒత్తిడి-సర్దుబాటు-ఒత్తిడి' అని నేను వివరించాను...."

బిపిన్‌చంద్ర విశ్లేషణ యిలా వున్నది: 1934-36 నాటి నిర్దిష్ట రాజకీయ పరిస్థితిలో ఆధిక్యత గల కాంగ్రెస్ నాయకత్వం, భారత పెట్టుబడిదారీ వర్గ నాయకత్వం తీవ్రమైన పోరాటం గడిచిపోయిందని, రాజీ, సహకారం, సదవగాహనగల స్థాయి వచ్చిందని భావించారు. శాసనోల్లంఘనోద్యమం సద్దుమణగడంతో 1933 సంవత్సరాంతం నుండి వారు నెమ్మదిగా రాజకీయపరమైన రాజీకొరకు కృషిచేయడం ప్రారంభించారు. గాంధీ, ఇతర ప్రముఖ మితవాద నాయకత్వం అధికారాన్ని తిరస్కరించే విధానం కాంగ్రెస్‌చే ఆమోదం పొందకుండా చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. పాలకులకు, కాంగ్రెస్ నాయకత్వానికి, ప్రత్యేకించి గాంధీకి మధ్య పరస్పర విశ్వాసము. వ్యక్తిగత సాన్నిహిత్యం పెంచేందుకు తగిన వాతావరణాన్ని కల్పించడానికి జి.డి.బిర్లాకు గాంధీ యిచ్చిన ప్రోత్సాహం ఈ విషయాన్ని స్పష్టం చేస్తుంది.

వామపక్షవాదుల ప్రతినిధియైన నెహ్రూ వైఖరి బూర్జువా ఎత్తుగడలకు పైఎత్తుగా కనపడేటట్లు చేయడానికి బిపిన్‌చంద్ర ప్రయత్నించాడు. బిపిన్‌చంద్ర భావాలననుసరించి అధికార ఆమోదాన్ని వ్యతిరేకించడం రాజీ ఎత్తుగడలను వ్యతిరేకించడమే. గాంధీ, ఇతర మితవాదులు అవలంభించిన 'ఒత్తిడి-రాజీ-ఒత్తిడి' నినాదానికి మారుగా నెహ్రూ, ఆయన సహచరులు 'ఒత్తిడి-విజయం' (అనగా విజయం సాధించేవరకు రాజీలేని పోరాటం) ఎత్తుగడను అమలు జరపటానికి ప్రయత్నించినట్ల ఇది సూచన.

ఈ విశ్లేషణలో ప్రాథమికమైన తప్పులున్నట్లు ఇప్పటివరకు మేమందజేసిన వాస్తవాలు స్పష్టం చేస్తున్నాయి. అవిచ్ఛిన్నంగా అభివృద్ధిచెందుతున్న బూర్జువాలు సామ్రాజ్యవాదం మీద ఎక్కువ ఒత్తిడి తీసుకొనివచ్చి ఈ ఒత్తిడిని ఉపయోగించుకొని ఎక్కువ అధికారాలను కైవసం చేసుకొనడానిక కృషి చేశారు. ప్రారంభంలో మితవాద సంస్థగా ప్రారంభించబడిన సంస్థ తిలక్ నాయకత్వంలో తీవ్రవాద కార్యక్రమం, తరువాత గాంధీ నాయకత్వంలో అహింసాయుత సహాయ నిరాకరణ కార్యక్రమం ఆమోదించటం ఈ వాస్తవాన్ని తెలియజేసే పరిణామాలే.

ఇంతకుముందు అధ్యాయాల్లో సూచించినవిధంగా ఇదే కార్యక్రమాన్ని అమలు పరచటంలో భాగంగానే కాంగ్రెస్ స్వరాజ్ పార్టీని స్థాపించటం, వామపక్షవాదుల చొరవతో సంపూర్ణ స్వరాజ్యం ఆమోదం, పిదప లాహోర్ మహాసభ, ఆ తరువాత వచ్చిన శాసనోల్లంఘనోద్యమం లాంటి పరిణామాలు వచ్చాయి.

ఈ ఎత్తుగడలో భాగంగానే లాహోర్ మహాసభలో కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా నెహ్రూ పేరు స్వయంగా గాంధీచే ప్రతిపాదించ బడింది. మరలా లక్నో మహాసభలో గాంధీ, ఇతర మితవాద →

నాయకత్వం నెహ్రూను ప్రెసిడెంట్‌గా చేశారు. రానున్న పుటలలో మనం గమనించబోయే విధంగా అదే మితవాద నాయకత్వం నెహ్రూ అధ్యక్షతన మరొక సంవత్సరం పాటు పొడిగించింది. మరొక వామపక్ష నాయకుడైన సుభాష్‌చంద్రబోస్‌ను నెహ్రూ తరువాత అధ్యక్ష పదవికి ఎంపిక చేశారు.

మితవాద నాయకత్వం వరుసగా మూడు సంవత్సరాలు వామపక్షీయులను కాంగ్రెస్ అధ్యక్షులుగా చేసింది- వామపక్షవాదుల ఒత్తిడివలన కాదని, వారి ఇష్టానుసారం అలా చేయాలనే చేశారని ప్రత్యేకించి ప్రస్తావించవలసి వున్నది. నాయకత్వం అలా ఎందుకు చేసింది? ఈ ప్రశ్నకు జవాబు కనుగొనడానికి బిపిన్‌చంద్ర విశ్లేషణ పూర్తిగా తప్పని నిరూపించవలసివున్నది.

ఒకటి:మితవాద నాయకత్వం "ఒత్తిడి-రాజీ-ఒత్తిడి" ఎత్తుగడను విడనాడి పూర్తిగా రాజీధోరణి చేపట్టారనడం వాస్తవ విరుద్ధం. కాని గాంధీ, బిర్లాలు తుది పరిష్కారం ఉద్దేశ్యంతో ముందుకు సాగినమాట వాస్తవమే. కాని బూర్జువా నాయకత్వానికి యిది సులభసాధ్యం కాదని తెలుసు. తుది పరిష్కారం ఒత్తిడి పెంచటంవలననే సాధ్యపడుతుందని విశ్వసించారు.

రెండు: 'ఒత్తిడి-రాజీ-ఒత్తిడి' ఎత్తుగడ స్థానంలో నెహ్రూ 'ఒత్తిడి-విజయం' ఎత్తుగడను అవలంభించారనటం కూడా అంతే తప్పు. నెహ్రూ తరచుగా మితవాద నాయకత్వాన్ని వ్యతిరేకించే విధానాలు అవలంబించినప్పటికీ ఆయన ప్రధానమైన రాజకీయవైఖరి (1933-36 కాలంలో కూడా) కాంగ్రెస్ వైఖరే. వివిధ రాజకీయ సమస్యలపై మాటల్లో గాంధీ అభిప్రాయాలతో, మితవాద నాయకత్వం అభిప్రాయాలతో కూడా ఆయన కార్యాచరణలో కాంగ్రెస్ క్రమశిక్షణకు ఎప్పుడూ కట్టుబడి వుండేవారు. అందుకే మితవాద నాయకత్వం ఆయనను ఇప్పుడు లక్నో మహాసభకు, ఇంతకుముందు లాహోర్ మహాసభకు అధ్యక్షునిగా ఎంపిక చేసింది. బిపిన్‌చంద్ర ఉటంకించిన గాంధీ, బిర్లాల కొన్ని ప్రకటనలు ఈ వాదననే సమర్థిస్తాయి.

మార్క్సిస్టు సిద్ధాంతమైన వర్గపోరాటాన్ని నెహ్రూ ఆమోదించాడని బిపిన్‌చంద్ర చెపుతున్న 1933-36 కాలంలో కూడా నెహ్రూ బూర్జువా నాయకత్వంలో వున్న కాంగ్రెస్‌ను మాత్రమే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వేదికగా చూడగలిగారు.

మూడు : బూర్జువా 'ఒత్తిడి ఎత్తుగడలను' కూడా వారు 'మచ్చిక' చేసుకొనగలమని విశ్వసించిన వామపక్షీయుడైన నెహ్రూను అధ్యక్షునిగా పెట్టటం, తద్వారా కాంగ్రెస్ సంస్థలో వామపక్ష వైఖరి పెరుగుతుందనే అభిప్రాయం కలిగించటం వారికి అనుకూలం. అధికారాన్ని ఆమోదించగం, ఆ తరువాత ప్రయత్నాలు ప్రయోజనకారిగా వుండాలంటే దేశంలోని వామపక్ష శక్తులను వినియోగించుకొనగల నాయకత్వం అవసరం. దీనికి సరియైన వ్యక్తి నెహ్రూ. మార్క్సిజం వైపు మొగ్గి, బయటికి గాంధీతో సహా మితవాద సిద్ధాంతాలను వ్యతిరేకించే అధ్యక్షుడు వుండటం మితవాద నాయకత్వానికి అవసరం. అలాంటి వామపక్ష మద్దతు లేకపోతే పాలకవర్గంతో రాజీకి ప్రయత్నించటం కూడా అసాధ్యమైవుండేది.

బిపిన్‌చంద్ర వ్యాసంలో ఒక సంఘటన ఈ వాస్తవాన్ని బయటపెడుతుంది. నెహ్రూ లక్నో అధ్యక్షోపన్యాసం యెడల కోపోద్రిక్తులయిన బొంబాయి పెట్టుబడిదారుల గ్రూపు నెహ్రూను అధ్యక్షుని చేసినందుకు కాంగ్రెస్ నాయకత్వాన్ని విమర్శిస్తూ, నెహ్రూను ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు. కాంగ్రెస్ వైఖరితో ఆమోదింపలేని బొంబాయికి చెందిన మరొక పెట్టుబడిదారుడు పురుషోత్తమ దాస్ ఠాకూర్ దాస్ ఈ విషయమై జి.డి.బిర్లాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాడు.

'చాలా దూరదృష్టి గలవారని' వర్ణింపబడుతున్న భారత పెట్టుబడిదారుల మనసులలో ఏమున్నదో బిర్లా-ఠాకూర్‌దాస్‌ల ఉత్తర ప్రత్యుత్తరాలు బహిర్గతం చేశాయి. నెహ్రూ మాటలతో ఎలాంటి ఆటలు ఆడినప్పటికీ గాంధీ, ఇతర మితవాద నాయకత్వం ఆయనను తమలో యిముడ్చుకొనగలరు. గనుక వారే మాత్రం భయపడనవసరం లేదని- ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు స్పష్టం చేశాయి. నెహ్రూ, ఇతర వామపక్ష నాయకులు వ్యతిరేకించినప్పటికీ, అధికారాన్ని ఆమోదించటానికి అనుకూలంగా కాంగ్రెస్ నిర్ణయం వుంటుందని గాంధీ, ఇతర మితవాద నాయకులు ప్రముఖ పెట్టుబడిదారులకు వాగ్దానం చేసినట్లు కూడా ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు బహిర్గతం చేశాయి.

వామపక్ష ఉపన్యాసాలు చేస్తున్న నెహ్రూను బూర్జువాలు మచ్చిక చేసుకొనగలిగారని, 1933-36 కాలంలో నెహ్రూ వ్రాసిన వ్యాసాలు, ఇచ్చిన ఉపన్యాసాల ఆధారంగా ఆయన మార్క్సిజం దృక్పథానికి చేరువయ్యారని చేసిన బిపిన్ చంద్ర విశ్లేషణలోని అవాస్తవాన్నీ, గాంధీ, బిర్లా, ఠాకూర్‌దాస్‌ల ఆశాభావం వాస్తవరూపం దాల్చిందని తరువాత సంఘటనలు రుజువు చేశాయి. బూర్జువాల ఎత్తుగడయైన 'ఒత్తిడి-రాజీ-ఒత్తిడి'కి నెహ్రూ ఒక సాధనం. భారతీయ బూర్జువాలకు వారి ఒత్తిడి రాజకీయాలు ఫలించాలంటే మాటల్లోనే గాంధేయవాదాన్ని వ్యతిరేకించటం, మార్క్సిజాన్ని వల్లించటం చేయగల నాయకుడు కావలసిన సమయం అది.

-'భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర'నుండి

50వ భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలు

సి.పి. బ్రౌన్స్ టాలెంట్ స్కూల్స్

హెచ్.ఒ.: బాలాజీనగర్, కృష్ణలంక,

విజయవాడ - 13, ఫోన్: 479082.

మా ఇతర సంస్థలు:

సి.పి.బ్రౌన్ కాన్వెంట్

ఎల్.కె.జి. నుండి 7వ తరగతి వరకు, (తెలుగు మీడియం)

రామలింగేశ్వరనగర్, విజయవాడ - 14.

సి.పి బ్రౌన్స్ హైస్కూల్

ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు (తెలుగు మీడియం)

బాలాజీనగర్, కృష్ణలంక,, విజయవాడ - 13.

మదర్ ఇండియా పబ్లిక్ స్కూల్

ఎల్.కె.జి. నుండి 8వ తరగతి వరకు, (ఇంగ్లీషు మీడియం)

కామకోటి నగర్, విద్యాధరపురం, విజయవాడ-12

సి.పి. బ్రౌన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్

ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)

బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ - 13.

ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్

ఎల్.కె.జి. నుండి 7వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)

రామలింగేశ్వరనగర్, విజయవాడ - 14

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

పాస్ గ్యారంటీ శిక్షణ

10వ తరగతి పాస్ / ఫెయిల్

JOIN INTER ONE SITTING

ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేయండి

బి.ఎ., బి.కాం., ఎంట్రన్స్ మరియు 3 సం॥ల కోర్సులకు శిక్షణ

హాస్టల్ వసతి కలదు

పోస్టల్ మరియు రెగ్యులర్ శిక్షణ కలదు

ఇంటర్ మ్యాథ్స్, కామర్స్ ట్యూషన్లు చెప్పబడును

ఆషా ఎడ్యుకేషనల్ అకాడమి

హెచ్.ఒ.: తేజా అపార్టుమెంట్	బి.ఒ.: బాబూరావు మేడ సెంటర్,
పైడయ్యవీధి, లబ్బీపేట,	శివాలయంవీధి,సత్యనారాయణపురం,
విజయవాడ - 10.	విజయవాడ - 11

ఫోన్: 483242

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భముగా

మా ఖాతాదారులకి, శ్రేయోభిలాషులకి

మా శుభాకాంక్షలు

శ్రీ పద్మనాభ ప్రింటింగ్ వర్క్సు

సాంబమూర్తిరోడ్, రామనగరం

విజయవాడ - 520 003

ఫోన్: 76357, 66933

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల

శుభాకాంక్షలు

VILÄN

Not Just Underwear. Action wear

50 ఏళ్ళ స్వాతంత్ర్యంలో కమ్యూనిస్టుల విశిష్టపాత్ర

నండూరి ప్రసాదరావు

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళయ్యింది. మానవ సమాజ పరిణామంలో యాభై ఏండ్లు చాలా స్వల్పమే అయినా దేశ ప్రగతికి చాలినంత కాలం. మనకన్నా రెండేళ్ళ తర్వాత విముక్తి పొందిన చైనా, మనకన్నా లోగడ వెనకబడి ఉన్న స్థితి నుండి ఇప్పుడు ఎంతో ముందుకుపోయింది. సోషలిస్టు పంథాను స్వీకరించటం వలననే అది ఈ ప్రగతిని సాధించగలిగినది. అమెరికా తెచ్చే ఒత్తిడిలనన్నింటిని తట్టుకుంటూ నిలబడింది. మనం ఎక్కడ నుండి ఎక్కడికి వచ్చాం ?

బ్రిటిష్ కాలంలో మనదేశాభివృద్ధి అడుగంటింది. వ్యవసాయ సంక్షోభం మిన్నుముట్టింది. బట్టల మిల్లులు, జూట్‌మిల్లులు మినహా చెప్పుకోదగ్గ పరిశ్రమలేమీ లేవు. నూటికి 35 మంది కంటే అక్షరాస్యులు లేరు. విద్య, వైద్య సౌకర్యాలు నామమాత్రం. దేశ భాషలు అణగద్రొక్కబడినవి. దేశంలో మూడవ వంతు సంస్థానాధీశుల నిరంకుశ పాలనలో మ్రగ్గిపోతుండేది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వీటినన్నింటిని అధిగమించి సత్వరం దేశాభివృద్ధి సాధించవల్సిన కర్తవ్యం ఏర్పడింది. కాంగ్రెస్ అందుకు పెట్టుబడిదారీ పంథాను అనుసరించింది. పంచవర్ష ప్రణాళికలను చేపట్టింది. సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాల సహాయంతో కీలక పరిశ్రమలను, భారీ పరిశ్రమలను నిర్మించింది. పెద్ద నీటి వనరు ప్రాజెక్టులను నిర్మించింది. సంస్థానాధిపతుల పద్ధతిని రద్దు చేసి, సంస్థానాలన్నింటిని భారతదేశంలో విలీనం చేసింది. నష్టపరిహారం ఇచ్చి జమీందారీ విధానాన్ని రద్దు చేసింది. కౌలుదారీ చట్టాలను సీలింగ్ చట్టాలు చేసింది. విద్య, వైద్య సౌకర్యాలను పెంచింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పర్చింది. అయినా ....

దేశంలో ఈనాడు దారిద్ర్య రేఖకు దిగువనున్న వారి సంఖ్య ఆసియా అభివృద్ధి బ్యాంక్ లెక్క ప్రకారం 51 శాతం, ప్రణాళికా సంఘం లెక్క ప్రకారం 37 శాతం. ప్రపంచంలో అన్ని దేశాలలో ఉన్న దరిద్రుల సంఖ్య కంటే బహుశా మనదేశంలో దరిద్రుల సంఖ్య ఎక్కువ. పట్టణాలలో నిరుద్యోగుల సంఖ్య 3 కోట్ల 75 లక్షలు దాటగా, గ్రామసీమలలో 7 కోట్లకు మించే వున్నది. 4 లక్షల పారిశ్రామిక సంస్థలు మూతపడి, ఖాయిలాపడి ఉన్నవి. గ్రామజీవనం భూస్వాముల క్రింద ఉంటున్నది. భూసంస్కరణలలో అనేక సందుగొందులు వదిలి పెట్టబడట వలన భూస్వాములు వాటి నుండి తప్పించుకుపోయారు. నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం అమలు జరుపుతున్నామన్నా ఒకటవ తరగతిలో చేరిన పిల్లల్లో 75 శాతం మంది 5వ తరగతి వచ్చేసరికి మానుకుంటున్నారు. 3, 4 లక్షలు రూపాయలు పెడితేగానీ వృత్తి కళాశాలలో సీటు దొరుకుట లేదు. ఉన్నత విద్య ధనికులకు మాత్రమే లభ్యం. ఎల్.కె.జి.లలో చేర్చాలన్నా వేల రూపాయల డొనేషన్లు చెల్లించాలి. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ పేరుతో సాగే విధానాలు దేశ ఆర్థిక, పారిశ్రామిక రంగాలను తిరిగి విదేశీ పెట్టుబడిదారుల చేతులలో పెట్టబడుతున్నది. గాట్ ఒప్పందంపై సంతకం చేసి వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌లో చేరటం వలన మన పరిశ్రమలు ప్రమాదానికి గురవుతున్నాయి.

ఇక మనరాష్ట్ర పరిస్థితి కూడా ఇదే నమూనాలో ఉన్నది. ఒకే తానులో గుడ్డకదా!

1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. తెలుగుజాతి అంతా ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, శ్రీశైలం వంటి పెద్ద ప్రాజెక్టులు, వంశధార, సోమశిలలాంటి మధ్యరకం ప్రాజెక్టులు నిర్మించబడినవి. జమీందారీ విధానం రద్దుచేయబడింది. అరకొర సీలింగ్ చట్టం, కౌలుదారీ చట్టం చేయబడింది. హైదరాబాద్, విశాఖపట్టణంలలో ప్రభుత్వరంగంలో భారీ అయిన, కీలకమైన పరిశ్రమలు నెలకొల్పబడినవి. ప్రతి గ్రామానికి విద్యుత్ సప్లయ్ చేయబడుతున్నది. విద్యా, వైద్య సౌకర్యాలు కొంత మెరుగైనవి. కానీ...

రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య 35శాతం పైబడి ఉన్నది. 30లక్షలకు పైగా పట్టణ నిరుద్యోగులున్నారు. దాదాపు 20వేల పారిశ్రామిక సంస్థలు మూతపడి, ఖాయిలాపడి వున్నాయి. సీలింగ్ చట్టానికి సుప్రీంకోర్టు ఆదేశించిన సవరణలు చేయబడలేదు. దేశంలోకెల్లా ఎక్కువశాతం వ్యవసాయ కూలీలు మనరాష్ట్రంలోనే ఉన్నారు. అంతర్జాతీయ ఖ్యాతిగడించిన షిప్‌యార్డ్, హెచ్.ఎం.టి., ఐ.డి.పి.ఎల్.లాంటి పరిశ్రమలు మూతపడే స్థితిలోగాని, ప్రైవేట్ పరంగా చేయబడే స్థితిలోగాని ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థలైన ఆల్విన్‌లో కొంత భాగం ప్రైవేట్‌పరం కాగా, కొంత భాగం మూసివేయబడింది. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూసివేయబడుతున్నవి.

→

50 ఏళ్ళ స్వతంత్ర భారత్
ఐదు దశాబ్దాల పురోగతి పోరాటం

ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు సంరక్షణ
రేపటి భారత నిర్మాణం, సాధనకోసం తమ ప్రాణాలు అర్పించిన
వీర నారీమణులకు, యోధులకు
భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన వారికి
ప్రజాస్వామిక సమాజ పరిరక్షణ కోసం అకుంఠిత దీక్షతో ఈ
పోరాటంలో పాల్గొని అసువులుబాసిన వారందరికీ
'ఫ్రెండ్స్' తరపున మేము ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము.

భారతదేశాన్ని మరింత పటిష్టంగాను, సమైక్యంగాను, స్వతంత్రంగా నిలిపేందుకు మావంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము.

మీ పాదాల రక్షణలో 25 పాతికేళ్ల అనుబంధం



FRIENDS ఫ్రెండ్స్
పాదరక్షల ప్రపంచం
మల్లిఖార్జున స్ట్రీట్, హనుమాన్‌పేట, విజయవాడ-520 003

రాజకీయపరిస్థితి చూస్తే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 36 ఏండ్లు రాష్ట్రాన్ని కాంగ్రెస్ అవిచ్ఛిన్నంగా పరిపాలించింది. 1955 మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని అసంఖ్యాక ప్రజలనుకున్నారు. కాని అది జరగలేదు. ఈ గుత్తాధిపత్యానికి 1983లో తెలుగుదేశం గండికొట్టింది. తిరిగి 1989లో కాంగ్రెస్ పాలనకు రాగా 1994లో తెలుగుదేశం ప్రభుత్వం మరలా అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ అయినా, తెలుగుదేశం అయినా వాటి వర్గ స్వభావంలో తేడాలేదు.

ఇటువంటి పూర్వరంగంలో కమ్యూనిస్టుపార్టీ 1964 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ, అటు పిమ్మట భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) పనిచేస్తూ వచ్చింది. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల విధానాలకు ప్రత్యామ్నాయమైన

విధానాలను అనుసరిస్తూ వచ్చింది. రాష్ట్ర రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో అద్వితీయమైన కృషిని గావించి సమాజంపై చెరగని ముద్రవేసింది.

భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వాన సాగింది. ఈ సాయుధ పోరాటంలో 4వేల మందికిపైగా అసువులు బాయటం జరిగింది. ఈ పోరాటం రెండు అతి ప్రధానమైన సమస్యలను ముందుకు తెచ్చింది. 1) భూసమస్య 2) భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు.

భూమి కొరకై వ్యవసాయ కూలీలు, పేద రైతాంగం ఎంత తెగువతో పోరాడుతారో, ఆయుధాలు పుచ్చుకొని రక్షణ చేసుకుంటారో ఈ పోరాటం తెలియజేస్తుంది. పోరాటకాలంలో దాదాపు 3వేల గ్రామాలను విముక్తం చేసి, 10లక్షల ఎకరాల భూమిని భూమిలేని వారికి పంచింది. గ్రామ పంచాయతీ రాజ్యాన్ని నెలకొల్పింది. ఈ విప్లవ ఉద్యమానికి పోటీ భూదానోద్యమం బయల్దేరింది. విప్లవ పోరాటం ద్వారాగాక భూస్వాముల వితరణపై పేదలు భూమి సంపాదించుకోవచ్చనే సిద్ధాంతంతో బయల్దేరిన ఉద్యమమిది. చివరకు ఈ భూదానోద్యమం ఎటువంటి ప్రహసనంగా మారిందో మనకందరికీ తెలును. ఈనాడు భూస్వాములు గ్రామీణ ఆర్థిక, రాజకీయ జీవనంలో ఎటువంటి పట్టుకలిగి వున్నారో, అనేక రిపోర్టులు తెలియజేస్తున్నాయి.

1916లోనే భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికపై కాంగ్రెస్ సంస్థాన నిర్మాణం ఏర్పడినా అధికారంలోకి వచ్చిన తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఎగనామంపెట్ట ప్రయత్నించింది. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు 1938లోనే మద్రాసు రాష్ట్ర శాసనసభ తీర్మానించినా, రాజాజీ కుయుక్తులవల్ల అది అమలు జరగలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కమ్యూనిస్టులు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కొరకై తీవ్ర ఆందోళన సాగించారు. దానిపై ఏర్పడిన థార్ కమిటీ ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకించింది. తరువాత ఏర్పడిన జె.వి.పి. కమిటీ కూడా (జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్‌పటేల్, పటాభి) →

With Best Compliments from:

GOLDEN JUBILEE *Independence Special Issue*

JAYALAKSHMI GROUP

JAYALAKSHMI GROUP

1. SRI JAYALAKSHMI TOBACCO CO. LTD
(a TRADING HOUSE Recog. by Govt. of India)
Post Box No. 6, Tobacco Colony, Guntur-522 001
Tel: +91 863 221 924 Fax: +91 863 356 793 Tlx: 471277 JLTC IN

2. GOGINENI TOBACCOS LIMITED
(An EXPORT HOUSE Recog. by Govt. of India- Growers, Redriers, Packers and Exporters of All Varieties of Indian Tobaccos)
Post Box No. 49, Tobacco Colony, Guntur-522 001
Tel: +91 863 356 730 Fax: +91 863 356 793 Tlx: 471224 GT IN

3. GREEN LEAF TOBACCO THRESHERS LTD
(Tobacco Threshing Plant)
Post Box No. 24, 8-14-26, Tobacco Colony, Guntur-522001
Tel: +91 863 222 456/ 225 379

4. JAYALAKSHMI EXPORTS
(An EXPORT HOUSE Recognised by Govt. of India- Exporters of TEA & Spices)
Regd: Office: Post Box No. 6, Tobacco Colony, Guntur-522 001
Branch & Factory: 24/165 KPK Menon Road, W/ Island, COCHIN 682 003
Tel: +91 484 666 123, Fax: +91 484 667697 Tlx: 885 6889/6526 JE IN

5. SRI JAYALAKSHMI SPINNING MILLS LTD
(A Modernised Spinning Mill 25,000 spindles manufacturing 100% Polyster & Cotton yarn)
Regd. Office: Post Box No. 6, Tobacco Colony, Guntur-522001
Mills: Jayalakshmi Nagar, Chebrolu, Guntur District
Tel: +91 863 284378, 284242 Fax: +91 863 284266

6. SRI JAYALAKSHMI POWER CORP LIMITED
Bridging the gap between Generation and Consumption of Power
Regd. Office: Post Box No. 6, Tobacco Colony, Guntur-522001
Tel: +91 863 221 924 Fax: +91 863 356 793 Tlx: 471277 JLTC IN

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

Grams :"KECICI BANK" ☎ 23530, 23533, 22615

ది కృష్ణా జిల్లా సహకార కేంద్రబ్యాంక్ లిమిటెడ్

మచిలీపట్నం.



కృష్ణాజిల్లాసహకార కేంద్ర బ్యాంక్‌లో
పొదుపు చెయ్యండి
అధికమొత్తం పొందండి.

జిల్లా వ్యాప్తంగా గల మా 54బ్రాంచిల ద్వారా మీకు అందించు సేవలు :

1. డిపాజిట్లపై అన్నివాణిజ్య బ్యాంకుల కన్నఎక్కువ వడ్డీ యివ్వబడును.
2. డిపాజిట్లపై ఇన్సూరెన్స్ భద్రత మరియు నామినేషన్ సౌకర్యము కలదు.
3. డిపాజిట్లపై ఆటోమేటిక్ రెన్యువల్ పద్ధతి కలదు.
4. జిల్లా అభివృద్ధి ప్రణాళికలో అత్యధిక రుణాలను అందజేస్తున్న ఏకైక బ్యాంక్.
5. లాకరు సౌకర్యము మరియు బంగారు నగలపై, రు.లక్ష వరకు రుణం ఇవ్వబడును.

తేదీ 1-6-97నుండి డిపాజిట్లపై ఇచ్చు వడ్డీ రేట్లు :

1. సేవింగ్స్ డిపాజిట్లపై 6%
2. కరెంటు ఖాతాలపై (వ్యక్తిగత 1%)

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై :

1. 30రోజుల నుండి 90రోజుల వరకు -9%, 2. 91రోజుల నుండి 179 రోజుల వరకు -9.5% 3. 180రోజుల నుండి 364రోజుల వరకు - 10%, 4. 1సం॥ము నుండి 2 సం॥ముల లోపు 12%, 5. 2సం॥ముల నుండి 3సం॥ముల లోపు 13%, 6. 3సం॥ముల నుండి 5 సం॥ముల లోపు 14%, 7. 5సం॥ములు -ఆపైన 15%

* "కృష్ణా ధనవర్ష" పథకం * "కృష్ణా డ్యూయల్ డిపాజిట్ పథకము" * "కృష్ణవేణి జీవన రక్ష" డిపాజిట్ పథకము

తొండపు దశరథ జనార్ధనరావు ఎం.ఎ.,
చైర్మన్.

కొడాలి వెంకటేశ్వరరావు ఎం.కాం.,
జనరల్ మేనేజర్.

Ph: 75455 (O) 74666, 476336 (R)



50 సం॥ స్వర్ణోత్సవాల సందర్భంగా

భారతదేశ స్వాతంత్ర్య ఆశయాలు నెరవేరాలని కోరుతూ....

వల్లూరు శ్రీనివాసులు

రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి : గ్యాస్ స్టౌ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్

OFFICE:
BOMBAY GAS, BESANT ROAD
VIJAYAWADA - 520 002.

RESIDENCE:
D.NO. 39-15-7, OPP: ANDHRA JYOTHI,
LABBIPET, VIJAYAWADA - 520 010.

స్వచ్ఛతకు, ఆరోగ్యానికి, నాణ్యతకు మారు పేరు
"విజయ" పాలు, పాల ఉత్పత్తులు

విజయ

మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ

ది కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల
సహకార సమితి లిమిటెడ్, విజయవాడ.
ఫోన్ : 568461

Sai

50వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో



శ్రీ సోమూరి వెంకట్రామయ్య

తెల్లదొరల దోపిడి పోయి నల్లదొరల దోపిడి వచ్చింది. ప్రతిమనిషి తిండి, బట్ట, గూడు కల్గి స్వతంత్రంగా జీవించడం మా స్వాతంత్ర్య లక్ష్యం. అదే సోషలిజంలో సాధ్యం

సోమూరి వెంకట్రామయ్య

(స్వాతంత్ర్య సమరయోధుడు)
విజయవాడ.

40

స్థాపితం: 1992 ఫోన్: 71547

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ఎటువంటి లాభాపేక్ష లేకుండా
ఆదర్శవంతముగా నడుస్తున్న విద్యాసంస్థ

కీ.శే.కొండబోలు వెంకయ్యచౌదరి
మాజీ ఎం.ఎల్.ఎ., మధిర

కొండబోలు వెంకయ్య చౌదరి మెమోరియల్ డిగ్రీ కళాశాల

వైరా, ఖమ్మంజిల్లా

మేము ఆఫర్ చేస్తున్న కోర్సులు

* B.Sc., (Maths, Physics, Computer Science)
* B.Sc., (Maths, Physics, Chemistry)
* B.A. (H.P.P., H.E.P., E.P.P.)
* B.Com.

సెక్రటరీ & కరస్పాండెంట్ : **చింతనిప్పు నర్సయ్య**

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో విశాఖపట్నం జిల్లా
షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ, విశాఖపట్నం

అభివృద్ధి కార్యక్రమాల వివరాలు

జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ 1974 సం॥లో స్థాపించబడిన నాటి నుండి 31-5-97 వరకు జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల వారి ఆర్థికాభివృద్ధికై రు. 4,167.869 లక్షలు వివిధ పథకముల ద్వారా 74,193 మందికి ఆర్థిక సహాయం సమకూర్చడమైనది.

1997-98 ఆర్థిక సం॥నకు గాను ఈ క్రింద నుదహరించిన కార్యక్రమములు ఈ సంస్థ ద్వారా చేపట్టబడుచున్నవి.

వ. స.	పథకం పేరు	ఇచ్చు రుణం	లబ్ధిదారులు
1.	బోరు బావులు	రు. 52,800	ఇద్దరు
2.	ఫిల్టరు పాయింట్స్	రు. 24,000	ఇద్దరు
3.	చెక్‌డ్యాంలు నిర్మించుట	రు. 10,000	ఒకరు
4.	జె.ఆర్.వై. బావులు	రు. 27,200	(ఒక్కొక్క బావికి)
5.	డగ్ కం బోరు బావులు	రు. 34,800	ఇద్దరు
6.	ఆయిల్ ఇంజన్లు	రు. 18,300	--
7.	విద్యుత్ మోటారుకు	రు. 12,000	--
8.	హైబ్రీడు కూరగాయల పెంపకం	రు. 4,000	(ఎకరమునకు)
9.	పట్టు పురుగుల పెంపకం	రు. 15,400	"
10.	భూమి అభివృద్ధి	రు. 2,000	"
11.	కోత పందులు	రు. 17,000	పట్టణ ప్రాంత ఎస్.సి.లకు
12.	పాడి గేదెలు పథకం	రు. 13,200	రెండు గేదెలు (ఒకరికి)
13.	వ్యాపారం	రు. 10,000 నుండి రు. 50,000 వరకు	ఆర్థికసహాయం

14. పండ్ల తోటలు పెంపకం పథకం క్రింద కొబ్బరి, జీడి, మామిడి, నర్సరీలు పెంచుటకు ఆసక్తి గలవారికి పూర్తి రుణం సమకూర్చబడును.

42

15. పూలతోటలు పెంపకం (కనకాంబరం, గులాబీ, మల్లె, చామంతి)నకు రుణం.
16. స్ప్రేయరుపై 30 శాతం సబ్సిడీ, 20 శాతం మార్జినుమనీ, 50 శాతం అప్పు బ్యాంకు రుణంపై సమకూర్చబడును.
17. నిమ్మగడ్డి పెంపకంనకు ఈ సంస్థ నుండి మార్జినుమనీ బ్యాంకు రుణంపై సమకూర్చబడును.
18. స్పింక్లర్లు : షెకు. స్త్రీ రైతులకు వ్యవసాయ శాఖ నుండి 90 శాతం సబ్సిడీ, కార్పొరేషన్ నుండి 10 శాతం లోనుగా సరఫరా చేయబడును.
19. రోడ్ల కిరువైపులా, చెరువు గట్లపైన కొబ్బరి, చింత, మామిడి మొక్కలు నాటిన లబ్ధిదారులకు జె.ఆర్.వై. నుండి పూర్తి సబ్సిడీ.
20. గట్లు కిరువైపులా కిత్తినార వేయుటకు పూర్తి రాయితీపై కిత్తనార సరఫరా.
21. పారిశుధ్య పనివారలకు ఎంపికైన ఒక్కొక్కరికి రు. 50,000లు ఆర్థిక సహాయం.
22. మినీ డైరీ యూనిట్లు పథకం క్రింద నీటిసదుపాయం కలిగిన ఒక ఎకరమున్న పశుగ్రాసములు పెంచుటకు అనుకూలంగా యుండవలెను. పథకం విలువ రు. 50,000లు, దానిలో 20 శాతం మార్జినుమనీ, రుణంగాను, 30 శాతం సబ్సిడీ గాను (రు. 6,000 మించకుండా) 50 శాతం బ్యాంకు రుణం మంజూరు.
23. బ్రాయిలర్ యూనిట్స్ పథకం క్రింద (25౦ కోళ్ళు) యూనిట్ విలువ రు. 30,000. దీనిలో మార్జినుమనీ 20 శాతం, సబ్సిడీ 30శాతం (రు. 6,000 మించకుండా) 50 శాతం బ్యాంకు రుణం.
24. **రవాణా మరియు చిన్నతరహా పరిశ్రమలు** : ఈ పథకం క్రింద ఆటో మంజూరు చేయబడును. దీని విలువ రు. 52,000లు ఇందులో మార్జినుమనీ 20 శాతం, 30 శాతం సబ్సిడీ (రు. 6,000 మించకుండా) 50 శాతం బ్యాంకు రుణం మంజూరు.
25. ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. (స్వయం ఉపాధి) : ఈ పథకమునకు 1995 - 96 నుండి ప్రారంభించబడినది. 1997-98 సం.నకు రు. 62.63 లక్షలు కేటాయించబడినవి. ఇందులో ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. నుండి 75 శాతం రుణంగానూ ఎస్.సి. కార్పొరేషన్ నుండి 20 శాతం మార్జినుమనీ గాను అందించబడును. మిగిలిన 5 శాతం లబ్ధిదారుని వాటాగా చెల్లించబడును.
26. **శిక్షణా కార్యక్రమములు 1997-98** : ఈ పథకం క్రింద ఎస్.ఎస్.సి. పాసైన వారికి 18 నుండి 30 సం॥ల మధ్య వయస్సు కలిగిన వారికి స్త్రీ / పురుష నిరుద్యోగులకు వివిధ వృత్తులలో శిక్షణ ఇవ్వబడును. ఈ కాలంలో రు. 350 నెలకు శిక్షణాభృతి ఇవ్వబడును.
27. చర్మకారుల పథకం క్రింద ట్రైనింగ్, చర్మం కొనుగోలు, చర్మం తీయుట మొ. వృత్తులు చేయువారులకు ఒక్కొక్కరికి రు. 10,000 యూనిట్ మొత్తానికి లోబడి 20 శాతం మార్జినుమనీ, 50 శాతం సబ్సిడీ
(రు. 6,000లు మించకుండా) మిగిలిన మొత్తం బ్యాంకు రుణంగా మంజూరు.
28. షెడ్యూల్డ్ కులములకు చెందిన లబ్ధిదారులకు 45,000 మామిడి మొక్కలు ఉచితంగా (మూడవ విడత జన్మభూమి కార్యక్రమంలో) పంపిణీ చేయుట జరిగింది.
29. షెడ్యూల్డ్ కులములకు చెందిన లబ్ధిదారుల నర్సరీల నుండి కొనుగోలు చేసిన 40,000 కొబ్బరి మొక్కలను వుడా, నగరపాలక సంస్థ ద్వారా జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేయుట జరిగింది.

మరిన్ని వివరాలకు, దరఖాస్తులకు సంప్రదించండి :

కార్యనిర్వాహక సంచాలకులు,
జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ,
మవ్వలవానిపాలెం, విశాఖపట్నం-17.

శ్రీమతి కె. సునీత,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.

శ్రీమతి వీణా ఈష్, ఐ.ఎ.ఎస్.,
కలెక్టర్ మరియు చైర్‌పర్సన్.

50 సంవత్సరాల స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

సుజాతనగర్ గ్రామ పంచాయతీ

కొత్తగూడెం మండలం : ఖమ్మం జిల్లా



శ్రీ కాసాని అయిలయ్య,
సర్పంచ్

శ్రీ కాసాని అయిలయ్య

సర్పంచ్

శ్రీ కున్సోత్ ధర్మా

ఉపసర్పంచ్

వార్డు సభ్యులు :
పెద్దమళ్ళ నాగేశ్వరరావు
శ్రీమతి ఉబ్బనపల్లి సుజాత
శ్రీమతి బర్ల జ్యోతి
శ్రీ రాయంకుల బాలకృష్ణారావు
శ్రీమతి కుంచం మహాలక్ష్మి
శ్రీ చెన్నబోయిన బిక్షం
శ్రీమతి బాషోత్‌పూలి
శ్రీ భూక్యా రాంచందర్
శ్రీ మూడ్ భావేసింగ్
శ్రీ ఉప్పెర్ల వెంకట్రాములు
శ్రీ మండె వెంకటేశ్వర్లు
శ్రీ చేవుల వెంకటేశ్వర్లు
శ్రీమతి గూని స్వరాజ్యం

**మూడుసార్లు ఉత్తమ
గ్రామపంచాయతీగా ఎంపిక**

చేసిన అభివృద్ధి పనులు

మంచినీటి పథకాలు : 7.5 హెచ్.పి. మోటార్లు -2, 260 ప్రైవేట్ పంపులు, 60 పబ్లిక్ పంపులు

విద్యుత్ సౌకర్యం : - పంచాయతీ శివారు ఎనిమిది గ్రామాలకు గత 10 సంవత్సరాల కాలంలో విద్యుత్ సౌకర్యం కల్పించబడినది.

- పంచాయతీలో 350 కరెంట్ స్తంభాలతో 180 ట్యూబులు, 164 బల్బులు, 6 మెర్క్యురిక్ బల్బులతో విద్యుత్ సదుపాయం జరుగుతున్నది.

పారిశుధ్యం : పంచాయతీలో సంవత్సరానికి రు. 30,000తో పారిశుధ్యం జరుగుచున్నది.

జెఆర్‌వై నిధుల వినియోగం : గ్రామాలలో రోడ్స్ మరియు మెటల్ రోడ్ల నిర్మాణం 12,56,835 రూపాయలతో జరిగినవి.

శాశ్వత నిర్మాణాలు : పాఠశాల భవనాలు, ప్రహారీలు, బందెలదొడ్డి, డ్రైనేజీలకు 3,62,577 రూపాయల వ్యయం

చెరువులు, కుంటలు : 69,120 రూపాయలతో మరమ్మతులు

ఎం.పి. గ్రాంటు : - లక్ష్మీదేవిపల్లి నుండి గరీబ్‌పేట, మెటల్‌రోడ్డు నిర్మాణం 2 లక్షల రూపాయలతో నిర్మాణం

- పంచాయతీ శివారు 5 గ్రామాలలో మినీ వాటర్ స్కీమ్ సప్లయ్ పనులకు 1,50,000 రూపాయల కేటాయింపు

జన్మభూమి పనులు / ప్రజల వద్దకు పాలన పనులు

- డ్రైనేజీల నిర్మాణానికి 4,00,000 రూపాయలు.
  కేటాయించబడి నిర్మాణంలో ఉన్నవి
- రహదారులకు 7,00,000 అంచనాలతో పూర్తి కాబడినవి
- ప్రజల వద్దకు పాలనలో 2,00,000 రూపాయలతో రెండవ వాటర్ ట్యాంక్ నిర్మాణంలో వున్నది.
- పంచాయతీ శివారు 5 గ్రామాలలో మినీ వాటర్‌స్కీమ్ సప్లయ్ 9 లక్షల రూపాయలతో ప్రణాళిక రూపొందించి మంజూరు అయినది

1997 - 98 సంవత్సరానికి గాను 3,00,000 రూపాయలతో ప్రణాళిక

- పాఠశాల ప్రహారీ నిర్మాణం - సుజాతనగర్
- పాఠశాల ప్రహారీ నిర్మాణం - నిమ్మలగూడెం
- పంచాయతీ పరిధిలో 9 గ్రావెల్ రోడ్లు

కాసాని అయిలయ్య, సర్పంచ్
సుజాతనగర్, కొత్తగూడెం మండలం.

వ్యతిరేకించింది. చివరకు ఆంధ్రదేశమంతా బ్రహ్మాండమైన ఆందోళన జరగడం, పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ గావించడం, అనేకచోట్ల తిరుగుబాట్లు జరగటం జరిగింది. ఈ ఆందోళనలలోను, తిరుబాట్లలోను కమ్యూనిస్టులు ముందుపీఠిని నిల్చారు. టెక్కలి లాంటి చోట్ల పోలీసుల తుపాకీలు లాక్కొన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరుస్తానని నెహ్రూ నోటపలికించిన తరువాతనే ఈ ఉద్యమం చల్లారింది.

కామ్రేడ్ సుందరయ్య వ్రాసిన "విశాలాంధ్రలో ప్రజారాజ్యం"అన్న పుస్తకం ఒక చారిత్రాత్మక ఉద్యమానికి నాందీ ప్రస్తావన గావించింది. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అన్న నినాదం ప్రతి ఆంధ్రుని నోట ప్రతిధ్వనించింది. హైదరాబాద్ రాష్ట్రాన్ని విభజించి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తిని ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలుగజేసింది. చివరకు ఫజలాలీ కమిటీ ఏర్పాటు తెలంగాణాతో కూడిన ఆంధ్రప్రదేశ్ ఏర్పడటం జరిగింది.

దక్షిణ భారతదేశంలోకెల్లా పెద్దదై గోదావరి, కృష్ణా నదులలోని నీరు ఎక్కువ భాగం వృధా సముద్రంలోకి పోతోంది కాబట్టి కృష్ణానదిపై నందికొండ ప్రాజెక్టును, గోదావరినదిపై రామపాద సాగర్‌ను నిర్మించాలని ఆందోళన బయలుదేరింది. ఈ ఆందోళనలో కమ్యూనిస్టులు ప్రధాన పాత్ర నిర్వహించారు. నందికొండ ప్రాజెక్టుకు మారుగా సంజీవరెడ్డి ప్రభుత్వం కృష్ణాపెన్నారు ప్రాజెక్టు నిర్మించతలపెట్టింది. నందికొండ ప్రాజెక్టుకై రాష్ట్రమంతా బ్రహ్మాండమైన ఆందోళన జరిగింది. ఆ ఉద్యమంలో కమ్యూనిస్టులు ముందు పీఠిన నిల్చారు. చివరకు నందికొండ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు అంగీకరించబడింది. రామపాదసాగర్ ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించబడింది.

కీర్తిశేషులు కళావెంకట్రావు హాస్యానికో, శ్లాఘించటానికో ఆంధ్ర కమ్యూనిస్టుల గురించి ఒకటి అంటూ వుండేవారు. ఆంధ్రదేశానికి వీరు బుర్రను, బూరాను అందించారు అంటూ ఉండేవారు. ఇది వాస్తవం. జానపదగేయాలు మరుగునపడుతున్న సమయంలో ఆ కళారూపాలను వెలికితీసి... పరిస్థితులకు అనుకూలమైన ఇతివృత్తాలతో బుర్రకథల ద్వారా రాష్ట్రమంతటా ప్రచారం సాగించబూనింది కమ్యూనిస్టులునీ, 'కష్టజీవి', 'బుర్రకథ', 'మాభూమి' నాటకం ప్రదర్శనలలో రికార్డు స్థాపించినవి. నాజర్ బుర్రకథ దళం జగద్విఖ్యాతమైంది. అదేవిధంగా గ్రామగ్రామాన, వీధివీధినా చిన్నచిన్న మీటింగులు పెట్టి, మైకుల వాడకం వ్యాప్తిలోకి రానికాలంలో బూరాలతో ప్రచారం చేశారు కమ్యూనిస్టులు. ఈ విధంగా అత్యధిక ప్రజానీకానికి పార్టీ వాణిని వినిపించడానికి వీలైంది.

తెలుగు ప్రబంధయగంతో ఆంధ్ర వాఙ్మయం చిత్రవిచిత్ర రూపాలు ధరించింది. పండితులకు కూడా సామాన్యంగా అర్థంకాని రాఘవ పాండవీయం లాంటి ద్వ్యర్థికావ్యాలు వ్రాయబడేవి. ఈగ్రాంధిక భాషనుండి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రచనలు సాగించడం కందుకూరి, గురజాడ. గిడుగులాంటి భాషా సంస్కరణవాదులు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకొని నడవటానికి కమ్యూనిస్టు అభ్యుదయ రచయితల సంఘం ఏర్పర్చి శైలిలోను, వస్తువులోని విప్లవాత్మక మార్పులు తెచ్చారు. శ్రీశ్రీ, కొడవటిగంటి లాంటి రచయితలు విప్లవ సాహిత్యానికి తోడ్పడ్డారు.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం ఏర్పడిన చాలా కాలం వరకు పెద్ద భూస్వాముల, లాయర్ల చేతుల్లో ఉండేది. దానిని నిజమైన ప్రజా ఉద్యమంగా గ్రామగ్రామానికి విస్తరింపజేసి, ప్రజాతంత్ర ఉద్యమంగా అభివృద్ధి చేసింది కమ్యూనిస్టులు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమం కూడా రాష్ట్రమంతటా విస్తరించింది. కమ్యూనిస్టుల నాయకత్వాన విద్యుత్ కార్మికుల సంఘం, ఐ.ఎల్.టి.డి. కార్మికుల సంఘం. రైల్వే కార్మికుల సంఘం మున్నగు వాటి నిర్మాణం అభివృద్ధి కా॥ కె.ఎల్. నరసింహంగారి పేరుతో పెనవేసుకుని వున్నది.

1935లో కాకినాడలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర యువజన సంఘానికి కామ్రేడ్ సుందరయ్యగారు కార్యదర్శిగా ఎన్నుకోబడిన తరువాతనే అది రాష్ట్రమంతటా విస్తరించింది. అదే విధంగా బలీయమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించిందీ కమ్యూనిస్టులే.

మరొక ముఖ్యమైనది ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘం ఆవిర్భావం. అంతకు ముందు మహిళా మండలులకే లేదా క్లబ్బులకే పరిమితమై వున్న మహిళా సంఘాలను ఒక బలీయమైన సంఘంగా నిర్మించిందీ కమ్యూనిస్టులే.

తెలంగాణాలో పెద్ద భూస్వాముల ప్రాబల్యంలో వున్న ఆంధ్ర మహాసభను విస్తృత ప్రజాసంస్థగా అభివృద్ధి చేసి తెలంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహింపజేసింది కమ్యూనిస్టులే.

ఈ విధంగా ఆంధ్రలోని ప్రతి ప్రజా ఉద్యమాన్ని నిజమైన ప్రజా ఉద్యమంగా అభివృద్ధి చేసింది కమ్యూనిస్టులు. ఈ 50సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టులు ఒక్క రాజకీయ రంగంలోనే కాకుండా, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఒక శాస్త్రీయ ఆలోచనతో ఎనలేని కృషి సల్పారు. ప్రజల మధ్య ఐక్యత కోసం నింతరం కృషి చేశారు, చేస్తున్నారు. అనేక త్యాగాలు చేశారు, చేస్తున్నారు.

రాష్ట్రంలో గిరిజనుల స్థితిగతులు

నేడు రాష్ట్రంలో అన్ని తరగతులకన్నా, అన్నిరకాలుగా వెనకబడి వున్నవారు గిరిజనులు. ఆర్థికంగానూ, విద్యాపరంగానూ, రాజకీయంగానూ, ఆహార, ఆరోగ్య విషయాలలోనూ మిగతా పేద తరగతుల స్థాయికి కూడా వీరు నోచుకోలేదు. ఏ ఇబ్బంది వచ్చినా. కష్టం వచ్చినా మొదట బలయ్యేది వీరే. 91 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 41,99,481 మంది గిరిజనులున్నారు. రాష్ట్ర జనాభాలో వీరిశాతం రు.6.31దేశం మొత్తం మీద గిరిజన జనాభా 8 శాతం వుంది. దీనితో పోల్చినప్పుడు రాష్ట్రంలో గిరిజనుల శాతం కొద్దిగా తక్కువ. దక్షిణాది రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో గిరిజనుల శాతం ఎక్కువ.

మన రాష్ట్రంలో గిరిజన జనాభా అన్ని జిల్లాల్లో వ్యాపించివున్నా ఎనిమిది జిల్లాలలో హెచ్చు సంఖ్యలో వున్నారు. ఈ జిల్లాలు 1. ఖమ్మం, 2. ఆదిలాబాద్, 3. విశాఖ, 4.వరంగల్, 5. నల్లగొండ, 6. విజయనగరం, 7. మహబూబ్‌నగర్.

గిరిజనులు అన్ని ప్రాంతాలలో నివసిస్తున్నప్పటికి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వారి సాంద్రత ఎక్కువగా వున్నది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్. మహబూబ్‌నగర్ అటవీ ప్రాంతాలలో గిరిజన జనాభా కేంద్రీకరించబడి వున్నది. ఈ ప్రాంతాలను నోటిఫైడ్ గిరిజన ప్రాంతం (షెడ్యూల్డ్ ఏరియా)గా ప్రభుత్వం ప్రకటించింది.

దేశంలో 350 గిరిజన తెగలున్నాయి. మనరాష్ట్రంలో 33 తెగలున్నాయి. లంబాడీ, కోయ, యానిం, ఎరుకల, గోండు, కొండదొర, బగత, జాతావు, సవర వంటి తెగలు ఎక్కువ సంఖ్య జనాభా కల్గి వున్నారు.

లంబాడీ, ఎరుకల, మానాటివంటి కొన్ని తెగలు ప్రధానంగా మైదానప్రాంతాలలో నివసిస్తున్నారు. మిగిలిన తెగలలో ఎక్కువ భాగం అటవీ ప్రాంతాలైన షెడ్యూలు ఏరియాలో నివసిస్తున్నారు.

ఆర్థిక పరిస్థితి

గిరిజనులలో ఎక్కువశాతం ప్రజలు ఆర్థిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటారు.

గిరిజనుల జీవనంలో అడవి చాలా ప్రధానపాత్ర వహిస్తుంది. అడవి వీరికి దుంపలు. వేళ్ళు, ఆకులు, పండ్లు, మాంసం ఇవ్వడం ద్వారా ఆహారవనరుగా వుంది. వన మూలికలిచ్చి ఆరోగ్యవనరుగా వుంది. తోళ్ళు, దంతాలు. కొమ్ములు. ఇతర అటవీ ఉత్పత్తులు అమ్మకం కోసం వినియోగించబడుతున్నాయి.

అటవీ ఉత్పత్తులు సేకరించటం, తమ ఆహారాన్ని సేకరించుకోవటం ప్రధానంగా నల్లమల, అమరాబాద్ పీఠభూమి ప్రాంతాలలో నివసించే చెంచులలో వున్నది. దీనితోపాటు వీరు అప్పుడప్పుడు అటవీ కూలీలుగా వెళ్తుంటారు.

అత్యధిక గిరిజనుల ఆర్థిక జీవనానికి వ్యవసాయమే ప్రధానం.

పోడు వ్యవసాయం ప్రధాన ఆదాయం వనరుగా సామంతులు. గదబలు. కొండరెడ్లు, సవరలు వంటి కొద్ది తెగలు మాత్రమే జీవిస్తున్నాయి. వీరు ఎత్తైన అటవీ ప్రదేశాలలో నివసిస్తుంటారు. వారికి విశాలమైన చదును భూములు దొరకవు. అందువలన ప్రధానంగా పోడు వ్యవసాయం మీద ఆధారపడతారు. పోడు మీద వచ్చే ఆదాయం కోసం సరిపాక, అటవీ ఉత్పత్తుల సేకరణవంటి ఇతర పనులు కూడా చేస్తారు. అలాగే పోడు వ్యవసాయాన్ని ఉప వృత్తిగా ఇతర తెగలూ చేస్తుంటాయి.

జీవనోపాధులు

స్థిర వ్యవసాయాన్ని కొండ మొగలలోనూ, చదును ప్రదేశాలలోనూ, కొండ లోయలలోనూ నివసించే గిరిజనులు ప్రధానంగా చేస్తుంటారు. కోయ, బగత, వాల్మీకి, నాయక్‌పోడ్, గోండ్లు ప్రధానంగా స్థిర వ్యవసాయదార్లు, మెట్టగాని, మాగాణిగాని చాలనంత దొరకనప్పుడు వీరు కొంత 'పోడు' చేస్తారు.

గిరిజన ప్రాంతాలలో వ్యవసాయం

కొండ కోనలలో వ్యవసాయం అంత లాభసాటిగా వుండదు. ఉత్పాదకత చాలా తక్కువ అయినందున మిగులు పెద్దగా వుండదు.

లంబాడీలు అత్యధిక భాగం మైదానాలలో నివసిస్తున్నారు. వీరు కూలీలుగాను, చిన్న రైతులుగాను వున్నారు. మైదాన ప్రాంతమైనందున వీరి వ్యవసాయం మిగతా గిరిజన ప్రాంతాలకన్నా మెరుగుగా వున్నది.

చెల్లాచెదురుగా గిరిజన తెగ ప్రజలు ప్రధానంగా గృహ పరిశ్రమలు వృత్తిగా కలిగి వున్నారు. తమ చుట్టూ వున్న ప్రధాన జనాభాకు అంటిపెట్టుకుని, వారికి తమ వస్తువులను, సేవలను అందిస్తుంటారు. ఎరుకలు, యానాదులు ఈరకంగా జీవిస్తున్న పెద్ద తెగలు ఎలుకలు పట్టడం, పాములు పట్టి తోళ్ళు అమ్మడం, మంత్రసానితనం, ఇంటి చాకిరీ, పందులు, బాతులు పెంచటం, బుట్టలు అల్లటం, చిన్న చిన్న వస్తువులు చేసి అమ్మటం చేస్తుంటారు. వీరిలో ఎక్కువమంది పాక్షిక సంచార జీవనం సాగిస్తుంటారు.

అటవీ ప్రాంతాలలో అంతకంతకు భూమి పోగొట్టుకుని గిరిజనులుగా మారుతున్నారు. మైదాన ప్రాంతాలలోని గిరిజనులు ఎక్కువగా వ్యవసాయ కూలీలుగా వున్నారు.

రవాణా సౌకర్యాలు, సమాచార సౌకర్యాలు మెరుగుపడటం, అంటువ్యాధులు తగ్గటం వలన మైదాన ప్రాంత ప్రజలు గిరిజన →

శక్తివంతమైన జాతి నిర్మాణానికి ఉక్కు పునాది కావాలి !

స్వతంత్ర భారతి స్వర్ణోత్సవాలు

జాతికి శక్తి నందించడంలో ప్రముఖపాత్ర నిర్వహించే అవకాశాన్ని వైజాగ్ స్టీల్
తన అదృష్టంగాను, గర్వకారణంగాను భావిస్తోంది.

నేటి స్వాతంత్ర స్వర్ణోత్సవ శుభసందర్భంలో
భరతమాతకు అభివాదం చేస్తూ
సర్వోత్తమమైన ఉక్కును ఉత్పత్తి చేస్తూ
దేశానికీ, ప్రజలకూ సేవలందించడానికి
పునరంకితమవుతున్నాము.

VIZAG STEEL
ఖండాంతర ఖ్యాతి గల స్టీల్

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్
విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, విశాఖపట్నం – 530 031

RINL VSP 0197

• బిల్లెట్స్ • టింప్‌కోర్ రీ-బార్స్ • వైర్‌రాడ్స్ • రౌండ్స్ • స్క్వేర్స్ • ఫ్లాట్స్ • ఛానెల్స్ • ఆంగిల్స్ • యూనివర్సల్ బీమ్స్ •

ప్రాంతాలకు వలనలు వెళ్తున్నారు. వ్యాపారులుగా, వ్యవసాయదార్లుగా, షావుకార్లుగా స్థిరపడుతున్నారు. దీనివలన భూపరాయీకరణ జరగటంతో గిరిజన వ్యవసాయదార్ల భూములు పోగొట్టుకొని వ్యవసాయ కార్మికులుగా, ఫారెస్ట్ కూలీలుగా మారుతున్నారు.

విద్యా ఉద్యోగాలు

రాష్ట్రంలో గిరిజనులలో విద్యాస్థాయి చాలా తక్కువగా వున్నది. ఇతర రాష్ట్రాలకన్నా గిరిజన అక్షరాస్యతలో మన రాష్ట్రం వెనుకబడి వున్నది. మైదాన ప్రాంతంలోని గిరిజనులకన్నా షెడ్యూల్డ్ ఏరియా గిరిజనులు ఇంకా వెనుకబడివున్నారు. మిగతా జిల్లాల కన్నా తెలంగాణా జిల్లాలోని గిరిజనులు చదువులో వెనుకబడివున్నారు.

గిరిజనులలో అక్షరాస్యత...

గిరిజనులలో అక్షరాస్యత అభివృద్ధికోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. గిరిజన పిల్లలకు ఫీజుల మినహాయింపు, పిల్లలకు వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, స్కాలర్‌షిప్‌ల వంటి అనేక ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడ్డాయి.

అయినా, అక్షరాస్యత ఆశించినంత సాధించలేదు. మన రాష్ట్రం చాలా వెనుకబడి వున్నది. పాఠశాలలు సక్రమంగా నడవకపోవటం, ఉపాధ్యాయులు సక్రమంగా హాజరుకాకపోవడం, సెలవులు స్థానిక పరిస్థితులకనుగుణంగా లేకపోవటం, సిలబస్ సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితులకనుగుణంగా లేకపోవటం, అన్నింటికన్నా మించి గిరిజనుల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవటం వంటి అనేక అంశాలు అక్షరాస్యతా పెరుగుదలకు ఆటంకంగా ఉన్నాయి.

ఉద్యోగాలు

గిరిజనులలో ప్రభుత్వోద్యోగులు, పారిశ్రామిక కార్మికులు చాలా తక్కువ. స్వాతంత్ర్యానంతరం రిజర్వేషన్ సౌకర్యం మూలంగా కొద్దిమంది ప్రభుత్వోద్యోగాలు పొందారు. వీరు కూడా మైదాన ప్రాంత గిరిజన తెగలనుండి ఎక్కువగా వున్నారు.

సమస్యలు

భూమి సమస్య

గిరిజనులకు ప్రధాన జీవనాధారం భూమి. ఇప్పటికీ అత్యధిక గిరిజన కుటుంబాలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నాయి. గతంలో ప్రతి గిరిజన కుటుంబానికి సరిపోయినంత భూమి ఉండేది. అనేక కారణాల వలన గిరిజనులు తమ భూమిని కోల్పోతూ వస్తున్నారు.

గిరిజన ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వం (ఉదా: డ్యామ్‌లు, గనులు) భూములను స్వాధీనం చేసుకోవటం వలన గిరిజనులు నిర్వాసితులవుతున్నారు.

వడ్డీ వ్యాపారులు అప్పుల నిమిత్తం గిరిజనులు భూముల స్వాధీనం చేసుకుంటున్నారు.

తనఖా పెట్టుకోవటం, లీజుకు తీసుకోవటం, బినామీ పేర్లమీద పట్టాలు పుట్టించటం, భూ పట్టాలలోని లొసుగులను ఆసరాచేసుకొని దొంగ యాజమాన్య పత్రాలు పుట్టించటం (చట్టాలు అమలులోకి రాకముందు కొనుగోలు చేసినట్లు పత్రాలు పుట్టించటం), గిరిజనుల భూములలో ఇళ్ళు, ఫ్యాక్టరీలు నిర్మించటం, వాటిని స్వాధీనం చేసుకునేందుకు చట్టంలోవున్న లొసుగులను ఆసరా చేసుకొని లిటిగేషన్ నడపటం, రెవెన్యూ అధికార్లతో కుమ్మక్కయి రికార్డుల్లో సాగురాయించటం, గిరిజనులు చేసిన పోడును బలవంతంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకోవటం, గిరిజన స్త్రీని వివాహం చేసుకోవటం పేర, గిరిజన బిడ్డను దత్తత తీసుకునే పేర, గిరిజన పాలేరు పేర భూమిని స్వాధీనంలో ఉంచుకొంటున్నారు. పైన పేర్కొన్న అన్ని మార్గాల ద్వారా గిరిజనేతరులు గిరిజనుల భూములను స్వంతం చేసుకొని అనుభవించగల్గుతున్నారు.

సరైన సెటిల్‌మెంట్ లేకపోవటం, భూమి రికార్డులు లేకపోవటం, చట్టం గురించి తెలియకపోవటం, సంఘటిత నిర్మాణం లేకపోవటంతో గిరిజనులు సులువుగా భూములు కోల్పోతున్నారు.

భూమి పరాయీకరణను అరికట్టేందుకు గతంలో కొన్ని చట్టాలున్నప్పటికీ రాష్ట్రం మొత్తానికి వర్తించేటట్టు 1959లో "గిరిజన భూ బదలాయింపు నిరోధక చట్టాన్ని" ప్రవేశపెట్టింది. ఈ చట్టానికి బలం చేకూరుస్తూ 1970లోనూ 1971లోనూ సవరణలు జరిగాయి. సవరణల అనంతరం చట్టం ప్రకారం-

(1) ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసుల భూమిని

WE ♥ BEAUTIFUL LAND OF WONDERFUL PEOPLE

WITH BEST COMPLIMENTS

50

FROM

TIM **Trade-wings**

INSTITUTE • OF • MANAGEMENT

14th, 2E, Prakasam Road, Tirupathi - 517501, Ph : 23158

An Institute Internationally recognised offering
Job oriented Diplomas & P.G. Diplomas in the field of

* Hotel Management
* International Air-Line Travel Management
* Courier & Cargo Management with Computers & Tourism.

Fresh Batches Commencing Soon
NELLORE CENTRE LANCHING SOON

" BE PREPARED FOR TOMORROW TODAY "

---

50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు
జరుపుకొంటున్న సింహపురి ప్రజానికానికి
మరియు మా క్లబ్ సభ్యులకు ఇవే మా హార్దిక
శుభాకాంక్షలు

ఇట్లు

మెట్లా చంద్రశేఖర్‌రెడ్డి

(మెక్లిన్స్ క్లబ్ కార్యదర్శి)

మెక్లిన్స్ క్లబ్ నెల్లూరు.

50

50 సంవత్సరాల స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు
జరుపుకుంటున్న
దేశ ప్రజానీకానికి ఇవే మా శుభాకాంక్షలు

KREBS BIOCHEMICALS LIMITED

Manufacturers of Bulk Drugs of

PSEUDO EPHEDRINE HYDROCHLORIDE BP/USP
PSEUDO EPHEDRINE SULPHATE USP EPHEDRINE
HYDROCHLORIDE IP/BP/USP

Regd. Office
Unit No.5 & 6, 1st Floor
Topaz Complex, 6-3-713
Amrutha Hills
Punjagutta
Hyderabad
A.P. 500 482
Phone No.040-3319281

Works
Regadichelika
Racharlapadu (post)
Talamanchi Panchayat
Kodavaluru Mandal
Nellore Dist
A.P. 524316
Phone:08622-75104

గిరిజనేతరులకు బదలాయించటం చెల్లదు.

(2) తెలంగాణా ప్రాంతంలో 1963కు, ఆంధ్రప్రాంతంలో 1970కు ముందు గిరిజనేతరులు కల్గివున్న భూమి చట్టబద్ధమైనది. ఆ సంవత్సరాల అనంతరం గిరిజనేతరులు పొందిన భూమి అక్రమమైనది.

(3) ఏజెన్సీ ప్రాంతాలలో స్థిరాస్తి గిరిజనులకు తప్ప వేరొకరికి అమ్మేందుకు వీలు లేదు. గిరిజనులు కొనలేని యెడల ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తీసుకోవాలి.

(4) అక్రమ బదలాయింపుకు సంబంధించిన ఫిర్యాదులపై విచారించేందుకు అలాగే సూమోటో విచారణ చేసేందుకు అధికారులకు అవకాశం కల్పించింది. ద్రవ్య డిక్రీలకు భూమి స్వాధీనం కాకుండా ఆంక్షపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం 1979లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్.నెం. 129 ద్వారా ఏజెన్సీ ఏరియాలో ఐదెకరాల మాగాణీ, పది ఎకరాల మెట్టలోపు భూమి కల్గివున్న గిరిజనేతరులను భూమి నుండి తొలగించకుండా ఉండేందుకు అవకాశం కల్పించింది. అయితే. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ ఉత్తర్వులను చట్టబద్ధమైనవి కాదని 13-9-1993న తన తీర్పు ద్వారా రద్దుచేసింది. అసలు 1 ఆఫ్ 70ని రద్దు చేయాలనే ఆలోచన ప్రభుత్వవర్గాలలో వచ్చినప్పటికీ నిరసన వ్యక్తం కావటంతో ఆ ఆలోచన విరమించబడింది. 14-7-1988 నాడు సుప్రీంకోర్టు కూడా 1 ఆఫ్ 70ని పూర్తిగా సమర్థిస్తూ తీర్పు చెప్పింది.

ఉన్న చట్టాలను కూడా సక్రమంగా అమలు చేయకపోవటం మూలంగా భూపరాయీకరణ యథావిధిగానే కొనసాగుతున్నది.

1988 మార్చి నాటికి ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అన్యాక్రాంతమైన గిరిజనుల భూముల గురించి 45,867 కేసులు వేయబడ్డాయి. 1,93,667 ఎకరాల భూమి సైతం 47.3శాతం అంటే 81,845 ఎకరాలు మాత్రం గిరిజనులకు స్వాధీనం చేయబడింది. ఈ సమాచారం కూడా ప్రభుత్వం ఇచ్చింది. వాస్తవంలో ఇంకా తక్కువ భూమి గిరిజనులకు పునరుద్ధరించబడి ఉంటుంది. కేసులే నమోదుకాని వేల ఎకరాల భూమి భూస్వాముల దగ్గర ఇంకా వున్నది.

1963, 1970 సంవత్సరాలకు ముందే బదలాయింపు జరిగినట్లు తప్పుడు విక్రయ పత్రాలు సృష్టించి గిరిజనేతరులు సగానికిపైగా భూమి రక్షించుకున్నారు. అనేక గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామ హోదానుండి తప్పిస్తూ ఉత్తర్వులు సాధించుకొని బదలాయింపు నిషేధం నుండి తప్పుకుంటున్నారు. ఇప్పటికీ ఈ పద్ధతి సాగుతున్నది. లీజు పేరుతో భూములు స్వాధీనం చేసుకొని సంవత్సరాల తరబడి అనుభవించటం, వివాహం, దత్తత పేరుతో భూములు స్వాధీనంలో ఉంచుకోవటం చట్టాన్ని ఉల్లంఘించటానికి అనుసరిస్తున్న ఇతర మార్గాలు.

భూ బదలాయింపు చట్టాలను ఉల్లంఘించేందుకు అనుసరిస్తున్న పద్ధతులన్నింటినీ అరికట్టడానికి అవసరమైన సవరణలను చట్టంలో చేయాలి.

అటవీ విధానం - గిరిజనులు

గిరిజనులకు, అడవులకు అవినాభావ సంబంధం ఉన్నది. వారి ఆర్థిక జీవనం, సంస్కృతి కూడా అడవితో ముడిపడి ఉంది. ఆహారానికి, వంట చెఱకుకు, కలపకు, ఇంటి నిర్మాణ పరికరాలకు, వన మూలికలకు, పశువుల మేతకు, వ్యవసాయ పనిముట్లకు అడవిని వినియోగించుకుంటారు.

గతంలో అటవీ సంపదను, వనరులను అనుభవించేందుకు, వినియోగించుకోవడానికి గిరిజనులకు ఎంతో స్వేచ్ఛ ఉండేది. 19వ శతాబ్దంలో అడవులు ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు వచ్చిన దగ్గరనుండీ ఈ పరిస్థితి మారిపోయింది.

1914లో అడవుల నిర్వహణకు సంబంధించి మొదట జాతీయ విధానాన్ని బ్రిటిష్ పాలకులు ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యానంతరం 1952లో కొత్త అటవీ విధానం ప్రకటించబడింది. దీన్ని 1980లోను, 1988లో సవరించి కొత్త విధానాన్ని రూపొందించటం జరిగింది. సరళీకృత ఆర్థిక విధానాలకనుగుణంగా 1994లో నూతన అటవీ విధానాన్ని, ముసాయిదాను రూపొందించడం జరిగింది. ఈ విధానాలు అడవులను సంరక్షించి, వినియోగించటంకన్నా అడవులను కొల్లగొట్టి నాశనం చేయటానికి తోడ్పడ్డాయి. విచక్షణారహితంగా నరికివేయడం జరిగింది. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కయి అడవులను ధ్వంసం చేశారు.

ఈ అటవీ విధానాలు అటవీ సంపదపై సంప్రదాయ గిరిజన హక్కులను క్రమేణా హరించివేస్తూ వచ్చాయి. గిరిజనులను ఆక్రమణదారులుగా అటవీశాఖ అధికారులు వేధింపులకు గురిచేయటం జరుగుతున్నది. కాంట్రాక్టర్ల దోపిడీకి గురవుతున్నారు.

ప్రగతి పథములో

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ

తిరుపతి, చిత్తూరుజిల్లా

తిరుపతి పట్టణమును ప్రణాళికా బద్ధముగా అభివృద్ధి చేయుటకు తిరుపతి పట్టణవాసుల గృహావసరాలను తీర్చుటకు, కాలుష్య నివారణకు మరియు ప్రయాణికుల సౌలభ్యము కొరకు వివిధ రోడ్ల నిర్మాణమును చేపట్టుటకు ఈ సంస్థ ఎన్నో పథకములను మాస్టర్‌ప్లాను ప్రకారము రూపకల్పన చేసియున్నది. ఈ బృహత్ ప్రణాళిక యందలి భాగముగా ఈ సంవత్సరమందు చేపట్టిన కార్యక్రమములు.

ఎ. అపార్టుమెంట్ గృహముల నిర్మాణము

ప్రభుత్వ ఉత్తర్వులు 687 రెవెన్యూ, తేదీ 23-7-93 నందు తిరుపతి సర్వే నెం.943 నందలి 2.98 ఎకరముల స్థలమును సంస్థకు కేటాయించడమైనది. ఈ స్థలములో గృహ సముదాయ పథకము కొరకు ప్రభుత్వం వారు తమ ఉత్తర్వులు సంఖ్య 335, తేదీ 19-3-94 నందు రు.535.60 లక్షల అంచనాలతో అభివృద్ధిపరచుటకు ఆమోదము తెలిపియున్నది. ఈ స్థలము నందు సింగిల్ బెడ్‌రూము అపార్టుమెంట్లు 27, డబుల్ బెడ్‌రూము అపార్టుమెంట్లు 140 మరియు 30 వాణిజ్య గదులు మరియు మూడు బెడ్‌రూములు గల 14 అపార్టుమెంట్ నిర్మాణము కొరకు ప్రతిపాధించబడినది. ఇందులో ప్రథమార్థముగా సింగిల్ బెడ్‌రూము అపార్టుమెంట్‌లు 27, డబుల్‌బెడ్‌రూము అపార్టుమెంట్‌లు 39, మరియు 18 వాణిజ్య గదులను రు.191.00 లక్షల అంచనాలతో నిర్మాణం కొరకు ప్రతిపాధించబడినది. ఈ పథకము సెల్ఫ్‌ఫైనాన్సింగ్ ప్రాతిపదికన క్వార్టర్లీ వాయిదాల చెల్లింపు ప్రాతిపదికపై ప్రజలకు కేటాయింపు చేయబడినది.

బి.తిరుపతి పట్టణమునందు ఉద్యానవనములు మరియు శ్మశానవాటికలు అభివృద్ధి

తిరుపతి పట్టణమునందు భౌతిక ప్రాథమిక వసతులే కాక సాంఘిక వసతులైన ఉద్యానవనములు, శ్మశానవాటికల అభివృద్ధి చేపట్టబడినది. పై పథకము కింద రైల్వేకాలనీ వద్ద రు.3.60 లక్షల వ్యయంతోను, కనకభూషణము కాలనీ వద్ద రు.200 లక్షల వ్యయముతో ఉద్యానవనముల అభివృద్ధి మరియు మురికినేని గుంట, చెన్నారెడ్డికాలనీ మరియు బాలాజీ కాలనీల వద్ద గల శ్మశానవాటికలను రు.7.50 లక్షల వ్యయంతో అభివృద్ధిపరచుటకు ప్రతిపాధించబడినది.

సి. రహదారుల అభివృద్ధి

టి.టి.డి. బైపాస్ రోడ్డునకు తూర్పు దిశగా వున్న ప్రాంతం అభివృద్ధి కొరకు మరియు రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద వాహనముల రద్దీ తగ్గించుటకు, టి.టి.డి. బైపాస్ రోడ్డు మరియు రేణిగుంట రోడ్డు కలుపుచూ 1.562 కి.మీ. పొడవుతో 40 లక్షల అంచనా వ్యయంతో 60 అడుగుల వెడల్పు గల రోడ్డు ప్రతిపాధించబడినది. కపిలతీర్థము రోడ్డు, సరోజనీదేవి రోడ్డును ప్రభుత్వ పాలిటెక్నిక్ స్థలముల గుండా కలుపుచూ దాదాపు 800 మీ పొడవుతో 18 లక్షల అంచనా వ్యయంతో 60 అడుగుల వెడల్పు రోడ్డు ప్రతిపాధించడమైనది. రాయలసీమ రోడ్డు మరియు పోలీసు గృహ కాలనీలను కలుపుతూ 60 అడుగుల రోడ్డు రు.5.550 లక్షల వ్యయంతో చేయబడుచున్నది.

డి.ఉద్యాన వనముల అభివృద్ధి

తిరుచానూరు గ్రామము సర్వే నెం.234 యందు ఉద్యానవన అభివృద్ధికి ప్రతిపాధించబడినది. మరియు పదివేల మొక్కలను మురికివాడల ప్రాంతములో ప్రధాన రహదారుల వెంబడి నాటుటకు ప్రతిపాధించబడినది.

ఇ. షెడ్యూల్ కులములు మరియు తెగల వారి కొరకు చేపట్టిన అభివృద్ధి పనులు

షెడ్యూల్‌కులములు మరియు తెగల వారి అభివృద్ధి కొరకు దాదాపు రు.11.50 లక్షల వ్యయంతో ఉప్పరపల్లి హరిజనవాడ, చెంచుయానాది కాలనీ ప్రాంతములలో రహదారుల నిర్మాణము మరియు తదితర పనులు ప్రతిపాధించబడినది.

జి.అనంతరాము, ఐ.ఎ.ఎస్.
ఉపాధ్యక్షులు
తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ
తిరుపతి.

గిరిజనులను అడవులు ధ్వంసం చేసేవారిగా చిత్రీకరించటం జరుగుతున్నది. వాస్తవంగా గిరిజనులకు అడవులను పునరుజ్జీవనం చేసే పద్ధతులు బాగా తెలుసు. గిరిజనులకు రవాణా సౌకర్యాలు లేవు. కలపను అడవి నుండి బయటకు తీసుకుపోలేరు. వారు వంటచెరకు, చిన్న అటవీ ఉత్పత్తులు మాత్రమే అతికొద్ది మొత్తంలో (మోయగలిగినంత) తీసుకురాగలరు. అయినా అటవీ అధికారుల దౌర్జన్యాలను, లంచగొండితనానికి, వెట్టిచాకిరీకి గిరిజనులు బలవుతున్నారు. కాని కాంట్రాక్టర్లు, స్మగ్లర్లు అధునాతన పరికరాలతో, రవాణా సౌకర్యాలతో వందలమంది కూలీలను వినియోగించి, అధికారులకు లంచం మేపి అడవులకడవులనే లూటీ చేస్తున్నారు. అడవులు ధ్వంసం అయిపోవటానికి ఇది అసలు కారణం.

నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలతో వ్యాపారం కోసం అడవులను నాశనం చేయటం, గిరిజనుల హక్కులను కాలరాయటం ఇంకా ముమ్మరం అవుతోంది.

అటవీ ఉత్పత్తులు

మైనర్ అటవీ ఉత్పత్తుల సేకరణ వ్యవసాయం తర్వాత గిరిజనులకు ముఖ్యమైన జీవనాధారంగా మారింది.

గతంలో వ్యక్తిగత అవసరాలకు ఈ ఉత్పత్తులను గిరిజనులు వినియోగించుకునేవారు. కాలక్రమేణా కొన్ని అటవీ ఉత్పత్తులకు వ్యాపార విలువవచ్చి, వ్యాపారం అభివృద్ధి చెంది గిరిజనులకు ఆదాయవనరుగా మారింది.

ఈ వ్యాపారం అటవీశాఖ అజమాయిషీ క్రింద వుండేది. రాయల్టీగాని, డబ్బుగాని వసూలుజేసి సేకరణ హక్కులు కాంట్రాక్టర్లకు అటవీశాఖ అప్పగించేది. సేకరించిన గిరిజనులకు అతి తక్కువ చెల్లించి కాంట్రాక్టర్లు తీవ్ర దోపిడీ చేసేవారు.

దీన్ని నిరోధించాలన్న పేరుతో అటవీ ఉత్పత్తుల వ్యాపారాన్ని జాతీయం చేశారు. ఆ వస్తువుల కొనుగోలుపై ప్రభుత్వానికి గుత్త హక్కులు ఏర్పడ్డాయి. గిరిజన కార్పొరేషన్ ద్వారా కొన్ని అటవీ ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. మనరాష్ట్రంలో 29 అటవీ ఉత్పత్తులను జాతీయం చేశారు.

కాంట్రాక్టర్లకన్నా గిరిజన కార్పొరేషన్ భిన్నంగా వ్యవహరించటం లేదు. మార్కెట్‌లో వున్న రేట్లకన్నా చాలా తక్కువ చెల్లిస్తున్నది. తూకాలలో సైతం మోసం జరుగుతున్నది.

గిట్టుబాటు ధరకోసం ఆందోళన చేసినప్పుడు గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన అవసరంలేదు. అటవీ ఉత్పత్తులు ప్రభుత్వ ఆస్తి, వాటిని సేకరించినందుకు కూలీలాగా ఇస్తాం తప్ప మార్కెట్ ధర ఇవ్వాల్సిన అవసరంలేదు అని అధికారులు వాదిస్తున్నారు. గిరిజనులకున్న సంప్రదాయ హక్కులు విస్మరించటం తప్ప మరేమీ కాదు. గిట్టుబాటు ధరల విషయంలో గిరిజనులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు.

అన్ని గిరిజన ప్రాంతాలలో తునికాకు ప్రధానమైన అటవీ ఉత్పత్తిగా ఉన్నది. చింతపండు, జిగురు, తేనె, చీపుళ్ళు, కుంకుళ్ళవంటి ఉత్పత్తులను కూడా గిరిజనులు ఎక్కువగా సేకరిస్తున్నారు.

పోడు వ్యవసాయం - సమస్య

కొంత అటవీ ప్రాంతాన్ని నరికి, ఎండిన తర్వాత తగలబెడతారు. ఆ భూమిని రెండు మూడేండ్లు సాగుజేస్తారు. ఆ తర్వాత దాన్ని వదిలి మరొకచోట భూమిని బాగు చేస్తారు. దీన్ని పోడు వ్యవసాయం అంటారు. ఒక చోట వదిలిన భూమికి కొన్నేళ్ళ తర్వాత తిరిగి వచ్చి పోడు జేస్తారు. ఈ రకంగా ఒక చక్ర క్రమంలో పోడు వ్యవసాయం జరుగుతుంది.

గతంలో పోడు వ్యవసాయ చక్రం 10నుండి 15 సంవత్సరాలుండేది. భూ పరాయీకరణ వలన గిరిజనులు అంతకంతకూ కొండ పై ప్రాంతాలపై ఆధారపడవలసి రావటం మూలంగా పోడు వ్యవసాయ చక్రం మూడు, నాలుగు సంవత్సరాలు కుదించబడింది. దీని మూలంగా ఎక్కువ అటవీ భూములు పోడు వ్యవసాయానికి వినియోగించాల్సి వస్తుంది.

పోడు వ్యవసాయం పురాతనమైనది. నేలను బలహీనపరుస్తుంది. నేల కోతను ఉధృతం చేస్తుంది.

రాష్ట్రంలో 63,371 గిరిజన కుటుంబాలు కేవలం పోడు వ్యవసాయంపై బ్రతుకుతున్నారు. పోడు భూముల విస్తీర్ణం సుమారు 62వేల హెక్టార్లుంటుంది.

నూతన అటవీ విధానం మూలంగా ఈ పోడు చేసుకునే గిరిజనులకు రక్షణ లేకుండా పోతోంది. పోడును నిర్బంధంగా నిలుపుదల చేయడానికి ప్రయత్నిస్తే గిరిజన కుటుంబాలు మరింత దుర్భర పరిస్థితులకు, అసంతృప్తికి గురవుతాయి. పోడు వ్యవసాయదారులకు ప్రత్యామ్నాయ జీవన మార్గాలు ఏర్పరిచిన తర్వాతనే పోడు వ్యవసాయాన్ని మాన్పించాలి.

గిరిజనుల చేత వెట్టి చాకిరీ చేయించుకోవటం విస్తారంగా ఉన్నది. కనీస వేతనాలు అమలు జరగటం లేదు. కాంట్రాక్టర్లు తక్కువ కూలి ఇచ్చి, ఎక్కువ గంటలు పనిచేయించుకుంటారు. గిరిజన ప్రాంతాలలో అనేక ప్రాజెక్టులొస్తున్నప్పటికీ వాటినుండి లబ్ధి పొందగల స్థితిలో గిరిజనులు లేరు. అందువలన పనుల కోసం బయటి ప్రాంతాలకు తాత్కాలికంగా వలసలు వెళ్ళాల్సి వస్తున్నది.

కాంట్రాక్టర్లు, భూస్వాములు, అటవీ అధికారులు గిరిజనులకు తక్కువ కూలి ఇచ్చి వెట్టి చాకిరీ చేయించుకోవటాన్ని నిరోధించాలి. గిరిజనుల అమాయకత్వాన్ని, అసంఘటిత స్థితిని ఆసరా చేసుకొని వీరు చలామణీ కాగల్గుతున్నారు.

వివిధ ప్రాజెక్టుల వలన నిరాశ్రయులవుతున్న గిరిజనుల సమస్యలు కూడా చాలా ముఖ్యమైనవి. వాటిని సక్రమంగా పరిష్కరించేందుకు పూనుకోవాలి.

ప్రభుత్వ పథకాలు- అమలు

ట్రైబల్ సబ్ ప్లానునను సరించి కోట్ల రూపాయలు గిరిజనాభివృద్ధి పేర ఖర్చు చేయబడుతున్నాయి. ఈ పథకాల ప్రయోజనాలు గిరిజనులకు అందటంలేదు. అవినీతి పెద్దఎత్తున జరుగుతున్నది. ఐ.టి.డి.ఎ. అధికారులు, గిరిజన కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. అనేక కుంభకోణాలు బయటపడుతున్నాయి. గిరిజనాభివృద్ధి నిధుల వలన గిరిజనేతర భూస్వాములు లాభపడిన ఉదంతాలు ఎన్నో.

స్వచ్ఛంద సంస్థల పాత్ర

ఈ అసంతృప్తిని ఆసరా చేసుకొని కొన్నిచోట్ల విచ్ఛిన్నకర ఉద్యమాలు బయలుదేరుతున్నాయి. గిరిజనులలో కొద్దిగా ఆర్థికాభివృద్ధి సాధించినవారు ఆధునిక చదువులు పొందినవారు ఇటువంటి ఉద్యమాలవైపు మొగ్గుతున్నారు. విదేశీ ఏజెన్సీలు కూడా వీటిని ప్రోత్సహిస్తున్నాయి.

మా సభ్యులకు D.O.,F.O. లకు మరియు మిత్రులకు
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

సభ్యుల పైకమునకు తగిన ష్యూరిటీ ఇస్తున్న ఖమ్మం జిల్లాలోని ఏకైక సంస్థ.

నేడే 8వ నెల సభ్యుల సమావేశం

ఉషోదయ
ఫైనాన్షియర్స్

రాజీవ్‌గాంజు, కిన్నెరసాని థియేటర్ ప్రక్కన, ఖమ్మం, ఖమ్మంజిల్లా. ఫోన్ : ఆఫీస్ : 24293 (రె) 61147

మా సంస్థలో చేరిన సభ్యులకు మేము కల్పించు సదుపాయములు

- ★ మీ డబ్బుకు పూర్తి భద్రత, రెట్టింపు
- ★ లక్ష రూపాయల ప్రమాద భీమా
- ★ ఉచిత హెల్త్‌కార్డు
- ★ వాహన ఋణ సౌకర్యం
- ★ ఫ్లాట్ ష్యూరిటీ
- ★ ప్రోత్సాహక బహుమతులు
- ★ సంస్థ నడిపించె అన్ని రంగాలలో ప్రత్యేక రాయితీలు

D.O. F.O. లకు
- ★ నాలుగు అంకెల జీతం
- ★ 3 లక్షల ప్రమాధ భీమా
- ★ ఉచిత హెల్త్‌కార్డు
- ★ వాహనఋణ సౌకర్యం
- ★ సంస్థ నడిపించే అన్ని రంగాలలో ప్రత్యేక రాయితీలు

కొంగర వెంకట నారాయణ
చీఫ్ ప్రమోటర్



ప్రతి ఉషోదయం
కావాలి
శుభోదయం

Sai

53

మానవ హక్కుల పరిరక్షణకు విశాల ఉద్యమం

డా॥ వై. రాధాకృష్ణమూర్తి, ఎం.పి.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు. స్వర్ణోత్సవాలు ఘనంగా జరుపుకోబోతున్నాం.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం - సామ్రాజ్య వాదం బలహీనపడింది. మనతోపాటు మరో 100 దేశాలు వలస పాలన నుండి విముక్తి పొందాయి.

మానవుడికి జన్మత: ఈ భూమిపై బ్రతికే హక్కు సంక్రమిస్తుంది. అది సహజమైన హక్కు. అతడే ప్రాంతానికి చెందినవాడైనా, ఏ మతానికి చెందినా, ఏ జాతికి చెందినా స్త్రీ అయినా పురుషుడైనా ఈ నేల మీద తన భాగస్వామ్యం తనకుండాలి. అందరితో సమానంగా గౌరవంగా బ్రతకడానికే గాక అభివృద్ధి చెందడానికి కూడా అవకాశం వుండాలి. దీన్నే 'నాచురల్ రైట్స్' అంటున్నారు.

సామాజిక పరిణామ క్రమంలో వర్గ విభజన జరిగిన దశనుండి ఈ సహజమైన హక్కుకు విఘాతంఏర్పడింది. ఒక వర్గాన్ని మరొక వర్గం, మనిషిని మరొక మనిషి, ఒక దేశాన్ని మరొక దేశం, ఒక జాతిని మరొక జాతి అణిచి వుంచే స్థితి ఏర్పడింది.

కాని రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఈ అణచివేత మరింత వెర్రితలలు వేసింది. ఆలోచనాపరులందరి మనసులను కలిచివేసింది. కనుకనే ఐక్యరాజ్య సమితి ఏర్పడిన వెంటనే ప్రపంచం మొత్తం మీద మానవ హక్కుల్ని క్రోడీకరించి, అన్ని దేశాలలో, అన్ని ప్రభుత్వాలలో వాటిని పరిరక్షించేటట్లు చేయడానికి ఒక ప్రయత్నం జరిగింది.

1948 డిసెంబర్ 10వ తేదీన ఐ.రా.స. జనరల్ అసెంబ్లీ " విశ్వ మానవ హక్కుల పత్రాన్ని" ఆమోదించింది. అందుకనే యిది " మానవ హక్కుల ప్రణాళికకు కూడా స్వర్ణోత్సవం జరుపుకోవలసిన సమయం. ప్రారంభంలో సుమారు 50 దేశాల సంతకాలతో మొదలైన తరువాత దాదాపు ఐ.రా.స. దేశాలన్నీ ఈ పత్రంపై సంతకాలు చేయవలసివుంది. సభ్యదేశాలు ఇందులో క్రోడీకరించిన అంశాలను పాటించవలసిన నైతిక బాధ్యత మాత్రమే కాని, తప్పకుండా ఆచరించమని నిర్బంధించే అవకాశం లేదు.

ఈ హక్కులు స్థూలంగా రెండు రకాలుగా విభజింపబడ్డాయి. 1. రాజకీయ, పౌరహక్కులు, 2. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు. వీటికి వేరువేరుగా రెండు కోవెనెంట్స్ తయారుచేసి 1966 డిసెంబర్ 19వ తేదీన ఐ.రా.స.కు సమర్పించడం జరిగింది. పదేళ్ళ తరువాత కూడా ఆనాటి 150 సభ్యదేశాలలో 35 మాత్రమే వెంటనే ఆమోదించటానికి ముందుకువచ్చాయి. ఇది 1976 జనవరి-మార్చిలో అమలులోకి వచ్చినట్లు భావించాలి. ఇప్పటికే 81 దేశాలు మాత్రమే రాజకీయ, పౌరహక్కుల పత్రానికీ 85 దేశాలు రెండవ పత్రాలకీ ఆమోదం తెలియజేశాయంటే సభ్యదేశాలకు సమగ్ర మానవ హక్కులు అమలు చేయాలంటే వున్న సందిగ్ధం అర్థమవుతుంది.

భారతదేశం 1993లో ''మానవహక్కుల చట్టాన్ని'' తీసుకువచ్చింది. ''జాతీయ మానవ హక్కుల కమిషన్'' (ఎన్.హెచ్.ఆర్.సి) ఏర్పాటు చేసింది. దేశంలో ఈ హక్కుల అమలు, ఉల్లంఘనలు పరిశీలించి ఎప్పటికప్పుడు సమగ్రమైన పత్రాల్ని ప్రకటించటం ఈ కమిషన్ బాధ్యత.

ఎన్.హెచ్.ఆర్.సి. 1996 సెప్టెంబర్ 11 తేదీన తన తాజా వార్షిక రిపోర్టును పార్లమెంటుకు సమర్పించింది. అందులో కొన్ని అంశాలు : తనకు వచ్చిన ఆరోపణలు 10095. అందులో 5,894 ప్రాథమిక స్థాయిలోనే త్రోయబడ్డాయి. 1,178 కేసులలో సూచనలివ్వబడ్డాయి. పరిష్కరించినవి 546. ఇంకా అపరిష్కృతంగా వున్నవి 3,535 కేసులు.

ఈ రిపోర్టులో, దేశంలో ఇంకా దారుణమైన మానవహక్కుల ఉల్లంఘన జరుగుతున్నట్లు చెప్పబడింది. పోలీస్ ఘోరాలు, నేరాలు, స్టేషన్‌లలో మరణాలు, మానభంగాలు జరుగుతున్నట్లు చెప్పింది. కేవలం మూడు క్రిమినల్ కేసులు మాత్రమే పోలీసులపై నమోదైనట్లు, 26మందిపై శాఖాపరమైన విచారణ ఆదేశించబడినట్లు చెప్పింది. జైళ్ళ స్థితిగతుల్ని మెరుగుపర్చటానికి, పోలీస్ యంత్రాంగంలో మార్పులు తేవడానికి, టాడా, మిలిటరీ ప్రత్యేక పవర్స్ చట్టాలు, స్టేషన్‌లలో చిత్రహింసలు వగైరాలపై కొన్ని సూచనలు చేసింది.

ఈ కాలంలో అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా మానవ హక్కుల పరిరక్షణపై శ్రద్ధ చూపుతున్నాయి. కొన్ని కొత్త అంశాలపై పరిశీలన జరుగుతోంది. పాకీపని, ఆకలిచావులు, బాలవేశ్యలు, బాలల హక్కులు, స్త్రీల హక్కులు, బాల కార్మికుల, షెడ్యూల్డ్ కులాలు, తెగల హక్కులు, మానసిక వికలాంగులు, ఉగ్రవాద చర్యలు , జైళ్ళ పరిస్థితులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల నిర్మాణానికి, నిర్వాసితులైన పేద ప్రజల దయనీయ స్థితిగతులు ఇలా అనేక అంశాలు గమనికలోకి వస్తున్నాయి. ఈసందర్భంగా మనరాష్ట్రంలో పౌరహక్కుల ఉద్యమ ఆవిర్భావం, చరిత్ర, పరిణామాలను గురించి గుర్తు చేసుకోవడం అవసరం.

ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ నుండి విడివడి కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అవతరించింది. 1964 చివరి భాగంలో మొగ్గలోనే దాన్ని దెబ్బతీయాలనే దురాలోచనలతో ఆ పార్టీ నాయకత్వాన్ని జిల్లా స్థాయివరకూ ఆనాటి గుల్జారీలాల్ నందా ప్రభుత్వం ఏ ఆరోపణా లేకుండా నిర్బంధించింది. ఇది రాజకీయ హక్కుల్ని నగ్నంగా కాలరాయడమే. ఈ దురాగతాన్ని ఖండించి ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి మన రాష్ట్రంలో మొదటి ప్రయత్నం జరిగింది. 1964లో విజయవాడలో పెద్దఎత్తున ఊరేగింపు, సదస్సు, బహిరంగసభ జరిగాయి. ఆ కార్యక్రమంలో మొదట్లో సి.పి.ఐ కూడా సంప్రదింపులలో కలిసి వచ్చినా ఆఖరిరోజు సదస్సు ప్రారంభంలో చిల్లర తగువు పెట్టుకొని లేచి వెళ్ళిపోయింది. ఆ సదస్సుకు మహాకవి శ్రీశ్రీ అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా కలకత్తా హైకోర్టు మాజీ న్యాయాధికారి శ్రీ ఎన్.సి.ఛటర్జీ, కామ్రేడ్ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్‌లు పాల్గొన్నారు. అందులోనే "ఆంధ్రప్రదేశ్

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా

మా విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు
మా హృదయపూర్వక అభినందనలు

ఇంటర్ C.E.C/M.E.C. గ్రూపులకు మరియు

B.Com .,లోఅన్ని సబ్జెక్టులకు E.M/T.M లలో ఉత్తమ శిక్షణ

సుధా కామర్స్ కోచింగ్ సెంటర్

జయభారత్ హాస్పిటల్ ఎదురుగా, నెల్లూరు-3

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధిపథంలో తిరుపతి పురపాలక సంఘము

తిరుపతి పట్టణము ది.1-4-1886న పురపాలక సంఘముగా ఆవిర్భవించినది. 1947 నాటికి మూడవశ్రేణి పురపాలక సంఘంగా ఉండి 1970 నాటికి స్పెషల్ గ్రేడ్ పురపాలక సంఘంగా అభివృద్ధిచెందింది. 1978 నాటికి రు.560 లక్షల వ్యయంతో కళ్యాణి డ్యాము నుండి పట్టణమునకు నీటి సరఫరా చేయబడినది. రు.75 లక్షల వ్యయంతో కూరగాయల మార్కెట్ నిర్మాణం చేయబడినది.

1997లో పట్టణ జనాభా సుమారు 2 లక్షలు. అదనముగా ప్రతి దినము సుమారు 60,000 మంది యాత్రికులు శ్రీ స్వామి వారి దర్శనార్థం పట్టణమునకు రావడము జరుగుతుంది.

తిరుపతి పట్టణాభివృద్ధికి ప్రభుత్వము వారు విడుదల చేసిన నిధులతో మరియు హడ్కో వారి సహాయంతో ఈ క్రింది అభివృద్ధి పనులు చేపట్టినాము.

1. రు.65 కోట్ల వ్యయంతో తెలుగు గంగ కాలువ నుండి తిరుపతి పట్టణమునకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా పనులు
2. రు.36 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజి పథకము
3. పునర్ నిర్మాణ పనుల కొరకు ప్రభుత్వం వారు విడుదల చేసిన రు.75 లక్షలతో రోడ్లు, కాల్వల నిర్మాణము పూర్తికానున్నది.
4. ప్రభుత్వం నుండి విడుదలైన రు.100లక్షలతో భూగర్భ డ్రైనేజి వల్ల పాడైపోయిన రోడ్లు పునర్నిర్మాణము చేపట్టబడినది.
5. చిన్న, మధ్యతరహా పట్టణాభివృద్ధి పథకము క్రింద విడుదలైన రు.53 లక్షల గ్రాంటుతో గాంధీ రోడ్డులో మరియు బైపాస్ రోడ్డులో షాపు రూముల సముదాయము నిర్మాణములో వున్నది.
6. ఇంటింటికి మరుగుదొడ్డి పథకంలో ప్రభుత్వం వారు విడుదల చేసిన రు.55 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణము చేపట్టబడినది.
7. పట్టణ పారిశుధ్యమును మెరుగుపరచుటకు కొత్తగా ఏర్పడిన ప్రాంతములను ప్రైవేటీకరణ చేయబడినది.

డి.కరుణచంద్రబాబు
మున్సిపల్ కమిషనర్
తిరుపతి పురపాలక సంఘము

జి.అనంతరాము, ఐ.ఎ.ఎస్.
స్పెషల్ ఆఫీసర్
తిరుపతి పురపాలక సంఘము

పౌరహక్కుల సంఘం" ఆవిష్కరింపబడింది. దానికి శ్రీశ్రీ అధ్యక్షులు, కడియాల గోపాలరావు ప్రధానకార్యదర్శి. ఈసదస్సు ఇచ్చిన కార్యక్రమాన్ని అన్ని జిల్లాలకు తీసుకువెళ్ళి సదస్సులు, సభలు జరిపే క్రమంలోనే ఆసంస్థ ముఖ్య కార్యకర్తల్ని కూడా నవంబర్ '65లో భారత రక్షణ చట్టం క్రింద అరెస్ట్ చేసి దీర్ఘకాలం నిర్బంధంలో వుంచటం జరిగింది. తరువాత కూడా రాజకీయ పౌరహక్కుల కోసం ఆ సంస్థ తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ వచ్చింది.

తిరిగి 1974 మే అఖిల భారత రైల్వే సమ్మె సందర్భంగా, జూన్ 1975 "అత్యవసర పరిస్థితి" ప్రకటనతో కూడా పౌరహక్కుల సంఘ ముఖ్య కార్యకర్తల్ని నిర్బంధించింది. 1976లో జయప్రకాష్ ఉద్యమ నేపథ్యంలో జస్టిస్ వి.ఎం.తార్కుండే ఆధ్వర్యంలో పి.యు.సి.ఎల్ అఖిల భారత స్థాయిలో ఏర్పడింది. మనరాష్ట్రంలో ఆ సంస్థ కార్యక్రమాలను శ్రీ ఎం.వి. రామమూర్తి, శ్రీ కన్నాభిరాన్, శ్రీ కాళోజీలు ప్రచారంలో పెడుతూ వచ్చారు. 1977లో (అత్యవసర పరిస్థితి అనంతరం) ఖమ్మంలో పెద్ద ఎత్తున అఖిల పక్ష సదస్సు ఏర్పాటు చేయడం-పైనాయకులు కూడా అందులో పాల్గొనటం జరిగింది. ఖమ్మం కార్యకర్తలు ఆ ఉద్యమాన్ని గ్రామ స్థాయి ప్రజానీకంలోకి తీసుకువెళ్ళడంలో విశేష కృషి చేశారు. అదే సంవత్సరం కామ్రేడ్ సుందరయ్య గారి చొరవతో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. పై నాయకులతో పాటు శ్రీ అరుణ్‌శౌరి, శ్రీ కృష్ణకాంత్ (ప్రస్తుత ఉపరాష్ట్రపతి) కూడా అందులో పాల్గొని ప్రసంగించి, రాష్ట్ర గవర్నర్ దగ్గరికి రాయబారం నడిపి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయపౌరహక్కుల ఉల్లంఘన, పోలీస్ అత్యాచారాలు, బూటకపు ఎన్‌కౌంటర్లపై నిరసన వ్యక్తం చేశారు. వీటిపై విచారణ జరపవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

పర్యవసానంగానే, ఆనాటి జనతాపార్టీ కేంద్ర ప్రభుత్వం భార్గవ కమిషన్‌ను, తరువాత విమద్‌లాల్ కమిషన్‌ను వేసింది. భార్గవ కమిషన్ ముఖ్యంగా ఎన్‌కౌంటర్లు, చిత్రహింసలపై విచారణ జరిపింది. ఆ విచారణలో కామ్రేడ్ పి. సుందరయ్య, ఓంకార్, కన్నాభిరాన్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాదించడంతో పెద్దఎత్తున పత్రికా ప్రచారం లభించింది. దానితో బెంబేలెత్తిన రాష్ట్ర ముఖ్యమంత్రి వెంగళరావు విచారణను రహస్యంగా మాత్రమే జరపాలని ఆదేశించడం, నాయకులు అందుకు నిరసనగా దాన్ని బహిష్కరించడంతో విచారణ అర్థాంతరంగా ఆగిపోయింది. తరువాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక ప్రజాస్వామిక వ్యతిరేక చర్యలు, నిర్బంధాలు, చిత్రహింసలు, స్త్రీలపైనా, బలహీన వర్గాలపైనా దాడులు పెచ్చరిల్లిన నేపథ్యంలో తిరిగి విశాలప్రాతిపదికన పౌరహక్కుల ఉద్యమం అవసరమయింది. తిరిగి కా॥పి.ఎస్. అన్ని ప్రతిపక్ష పార్టీ నాయకుల్నీ కలిసి అందుకు ఒప్పించగలిగారు. 1982 నవంబర్ 22న విజయవాడలో తిరిగి పెద్దఎత్తున పౌరహక్కుల సదస్సు జరిగింది.

ఆంధ్రరాష్ట్ర పౌరహక్కుల ఉద్యమ చరిత్రలో ఈ సదస్సు పెద్ద మైలురాయిగా చెప్పుకోవచ్చు. అన్ని ప్రతిపక్షాల (బి.జె.పి మినహా) ముఖ్యనాయకులు, అప్పుడే ఆవిర్భవిస్తున్న తెలుగుదేశంతో సహా అందులో పాల్గొని ప్రసంగించారు. ఆ ఉద్యమ అవసరాన్ని నొక్కి చెప్పారు. ముఖ్యఅతిథిగా వచ్చిన జస్టిస్ జీవన్‌రెడ్డిగారి ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. శ్రీ కె.వి.రఘునాథరెడ్డి అధ్యక్షులుగా, డా॥వై. రాధాకృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా, డా॥ విఠల్, శ్రీ సుధాకరరెడ్డిలు కార్యదర్శులుగా, మరో వందమంది ప్రముఖులు కార్యవర్గ సభ్యులుగా "ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం" (ఎ.పి.సి.ఎల్.ఎ) ఏర్పడింది. ఆ సంఘ ప్రణాళికలో ముఖ్యమైన అంశాలుగా, ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ రాష్ట్ర హక్కులు, రాజకీయ, పౌరహక్కులు, స్త్రీలపైన, బలహీనవర్గాలపైన, హరిజన, గిరిజనులపైన జరుగుతున్న అత్యాచారాలు, అణచివేతలు,

మానవ హక్కుల అమలు తీరుకు ఓ ఉదాహరణ

పోలీస్‌స్టేషన్లలో చిత్రహింసలు, మరణాలు ఉన్నాయి. తరువాత కొన్ని సంవత్సరాలు ఈ సంస్థ ఈ అన్ని అంశాలపై కేంద్రీకరించి చురుకుగా పనిచేసింది. అనేక సందర్భాలలో నిజ నిర్ధారణ సంఘాలు వేసి నివేదికలు ప్రచురించింది. ప్రభుత్వంతో సంప్రదింపులు, చర్చలు జరిపింది. బులెటిన్ ప్రచురిస్తూ వచ్చింది.

నక్సలైట్ల సమస్యపై ప్రత్యేకించి కేంద్రీకరించి వారి సానుభూతిపరులైన మేధావులు కొందరు వేరుగా "ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల కమిటీ" (ఎ.పి.సి.ఎల్.సి.) ఏర్పాటు చేసుకున్నారు. నక్సలైట్ గ్రూపుల్లో వచ్చిన చీలికల ప్రభావం ఈ సంఘంపై కూడా పడింది. వారి లాగానే ఈ సంస్థకూడా గ్రూపులుగా చీలిపోతూ వచ్చింది. 'రాజ్యహింస' పై విమర్శను ప్రధానంగా కేంద్రీకరించిన ఈ సంస్థలు - నక్సల్‌హింస శృతిమించిపోయి ప్రజల ఆగ్రహానికి, జుగుప్సకు గురికావడంతో తిరిగి ఆలోచనలో పడ్డాయి. చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ చర్చల పర్యవసానాన్ని శ్రీ ఎం.వి.రామమూర్తి (ఆదినుండి వారితో వున్న మేధావి) ఇటీవల ఒక వ్యాసంలో చక్కగా విశ్లేషించారు. (హిందూ 22, జూన్) వారి వాదనలు ఆరు రకాలుగా వున్నట్లు పేర్కొన్నారు.

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

మండల పరిషత్ కార్యాలయం

బోనకల్, ఖమ్మంజిల్లా

శ్రీమతి పి. ఇందిర
అధ్యక్షురాలు

ఎం.పి.టి.సి. సభ్యులు

శ్రీమతి పిల్లలమర్రి ఇందిర	అధ్యక్షురాలు
శ్రీ పోతినేని సుదర్శనరావు	ఉపాధ్యక్షులు
శ్రీమతి కంచర్ల వెంకటలక్ష్మి	తణటికుంట్ల
శ్రీ కిలారు తిరపతయ్య	లక్ష్మీపురం
శ్రీ గండు సైదులు	రావినూతల
శ్రీమతి మరీదు కామేశ్వరి	బోనకల్
శ్రీ నిమ్మతోట బాషా	చిరునోములు
శ్రీ చింతలచెర్వు కోటేశ్వరరావు	పెద్దబీరవల్లి
శ్రీమతి ఈదె సీతమ్మ	బ్రాహ్మణపల్లి
శ్రీ వెంకల కోటయ్య	కలకోట
శ్రీమతి మందా రాజ్యం	ఆళ్ళపాడు
శ్రీ తాళ్ళూరు సాంబశివరావు	మోటమర్రి
శ్రీమతి కర్నాటి రాజేశ్వరి	ఎం.డి.ఒ.
శ్రీ పెదపాక ప్రసాదరావు	జడ్.పి.టి.సి. సభ్యులు

ఖమ్మంజిల్లా బోనకల్లు మండలంలో రాష్ట్రప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన 50% శ్రమదానం జన్మభూమి-1 మరియు జన్మభూమి -2 కార్యక్రమాలలో మండల పరిషత్ పరిధిలోని అన్ని గ్రామములలో ఈ క్రింది తెలిపిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడి ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల పట్టుదల, దీక్షా సమన్వయముతో ఇప్పటి వరకు మొత్తం (124) పనులు ఒక కోటి ముప్పది ఒక్క లక్ష డెబ్బది వేల రూపాయలు అంచనా వేయడంతో చేపట్టబడి అధికశాతం పనులు పూర్తికావచ్చుచున్న దశలో శరవేగంతో జరుగుచున్నవి. ఇట్టి పనులు నోడల్ అధికారిగారి నేపథ్యంలో మండల అధ్యక్షురాలి ప్రోత్సాహంతో మండలప్రాదేశిక జిల్లాప్రాదేశికసభ్యులు మరియుసర్పంచ్‌లకార్యదీక్షతో మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి గారి పట్టుదలతో కొనసాగుచున్నవి.

I. 50శాతం శ్రమదానం కార్యక్రమంలో

1. (16) రోడ్డు నిర్మాణం పనులకు	రు.9.80లక్షలు
2. (4) భవన నిర్మాణం పనులకు	రు.2.90 లక్షలు
3. (1) మెటల్ రోడ్డు పనికి	రు. 2.00 లక్షలు
4. (1) లెవలింగ్ పనికి	రు. 0.20 లక్షలు
(22) పనుల మొత్తం విలువ	రు.14.90 లక్షలు

II. జన్మభూమి-1 కార్యక్రమంలో

1. (1) రోడ్డు మెటలింగ్ పనికి	రు. 1.00 లక్షలు
2. (1) సైడ్ డ్రైన్ నిర్మాణం పనికి	రు. 2.00 లక్షలు
3. (1) ఫెన్సింగ్ పనికి	రు. 0.20 లక్షలు
4. (6) భవన నిర్మాణం పనులకు	రు. 4.30 లక్షలు
5. (9) రోడ్డు నిర్మాణం పనులకు	రు. 5.50 లక్షలు
(18) పనుల మొత్తం విలువ	రు.13.00 లక్షలు

III. జన్మభూమి-2 కార్యక్రమంలో

1. (29) రోడ్డు నిర్మాణం పనులకు	రు. 29.36 లక్షలు
2. (22) సైడ్ డ్రైన్స్ నిర్మాణం పనులకు	రు. 27.75 లక్షలు
3. (7) త్రాగునీరు పైప్‌లైన్ విస్తరణకు	రు. 19.00 లక్షలు
4. (12) మెటల్ రోడ్డు నిర్మాణం పనులకు	రు. 14.90లక్షలు
5. (6) చిన్ననీటివనరులు, పంట కాలవల పనులకు	రు. 06.19 లక్షలు
6. భవన నిర్మాణ కాంపౌండ్ పనులకు	రు. 06.00 లక్షలు
7. (2) లెవలింగ్ పనులకు	రు. 00.60 లక్షలు
(84) పనుల మొత్తం విలువ	రు. 103.80లక్షలు

జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ

చిత్తూరు, ఫోన్ నెం. 25282



శ్రీ నారాచంద్రబాబు.నాయుడు
ముఖ్యమంత్రి

జిల్లాలోని వెనుకబడిన తరగతుల ఆర్థిక ప్రగతి కొరకు ఈ సంస్థ 1976వ సంవత్సరంలో స్థాపించబడి ప్రతి సంవత్సరం అనేక పథకాలను అమలుపరుస్తూ వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషిచేస్తున్నది.

ఇంతవరకు జిల్లాలో 19.89 కోట్ల రూపాయల వ్యయంతో 33,163మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించి వారి అభివృద్ధికి సహకరించింది.

1996-97వ సంవత్సరం నందు 1440 మంది లబ్ధిదారులకు సుమారు 1.41 కోట్ల రూపాయలతో వివిధ పథకాలలో ఆర్థిక సాయం అందించింది.

1997-98వ సంవత్సరంకు గాను సుమారు 6,00,00,000 రూపాయల ఆర్థిక సాయంతో వివిధ పథకాల ద్వారా సుమారు 2020 మంది లబ్ధిదారులకు 385 గొట్టపుబావులు 360 సామూహిక సేద్యపు బావులు (జె.ఆర్.వై.) 100 విద్యుత్ మోటార్లు 100 మినీ డైరీలు ప్రతిపాదించబడినవి. మరియు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కింద ఆర్థిక సహాయం అందించబడును. ఈ అవకాశంను జిల్లా వెనుకబడిన తరగతుల వారు సద్వినియోగపరచుకోవాలని కోరుతున్నాము.

సి.ప్రభాకర్‌రెడ్డి
ఎం.ఎస్.సి., ఎం.ఎస్.సి.(టెక్)
కార్యనిర్వహణాధికారి

ఇట్లు
శ్రీ ఎస్.నర్సింగరావు ఐ.ఎ.ఎస్.
జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ చిత్తూరు

(1) ఉగ్రవాదులు తమకు తాము చట్టానికి అతీతంగా వుంచుకున్నారు. కనుక పౌరహక్కులు కోరలేదు.

(2) నిషేధింపబడిన సంస్థల వారు హక్కులు డిమాండ్ చేయలేదు. కాని నిర్బంధంలోకి తీసుకున్న తరువాత ప్రిజనర్స్‌కున్న హక్కులన్నీ వారికుండాలి.

(3) పౌరహక్కుల సంస్థలు రాజ్యహింసను ఖండించాలి. కాని ఉగ్రవాదుల హింసను ఖండించకుండావుండరాదు.

(4) ఉగ్రవాదుల, పోలీసుల హింసాత్మక చర్యల్ని సమానంగా ఖండించాలి. (1987 నుండి PUCL (A.P.) (ఎం.వి.ఆర్) అలా చేస్తోందట)

(5) రాజ్యహింసను ఖండించటంతోపాటు ఉగ్రవాదులు చేసే హత్యాకాండను అపహరణలను ఖండించటం. ఆలిండియా పి.యు.సి.ఎల్. (కన్నాబిరాన్)

(6) రాజ్యానికి వ్యతిరేకంగా చేసే సాయుధ చర్యలన్నీ సమర్థనీయాలే. విప్లవకారుల హింసా చర్యలు కేవలం ఆత్మరక్షణ చర్యలు కనుక వాటిని పట్టించుకోనవసరం లేదు. (Assn of Democratic Rights A.P. and All India) చివరకు ఇది సాధారణంగా ప్రజలకు అర్థంగాని పండిత చర్చలుగా మారాయి. నిన్నమొన్నటి వరకూ నక్సల్స్ చర్యలన్నింటినీ చాలా గట్టిగా, అన్ని సందర్భాలలో సమర్థిస్తూ వచ్చిన శ్రీ బాలగోపాల్ కూడా తమ అభిప్రాయాన్ని మార్చుకున్నట్లున్నది. 15 జూన్ ప్రసంగంలో "అవసరం కాని, అర్థంపర్థంలేని హింసాత్మక చర్యల్ని నిర్ద్వంద్వంగా సమ్మతించాలని (ఎ.పి.సి.ఎల్.సి.) నాయకులపై బలమైన ఒత్తిడి వస్తున్నట్లు"గా చెప్పుకున్నారు. శ్రీ ఎం.టి. ఖాన్ కూడా పునరాలోచనలో పడినట్లు కనిపిస్తోంది.

ప్రజలచే ఎన్నుకోబడిన రాజకీయ నాయకుల్ని, కార్యకర్తల్ని చంపితీరుతామని నిస్సిగ్గుగా ప్రకటనలు చేస్తున్న అరాచక వాదుల్ని సమర్థించటం ఆలోచనాపరులకూ, ముఖ్యంగా మేధావులకూ మతి తప్పితే తప్ప - ఎలా సాధ్యమో ఊహించలేము. రైలు బోగీలో కిరోసిన్ పోసి, అందులోవున్న దాదాపు 40 మంది ప్రయాణీకుల్ని, అమాయకుల్ని చంపిన ఉన్మాదుల్ని, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు పడగొట్టి వందలాది మంది ఏ పాపం ఎరుగని బిడ్డాపాపల్ని చంపజూసిన రాక్షసమూకల్ని సమర్థించటం హృదయం వున్న ఎవరికైనా ఎలా సాధ్యం ? బస్సులో ప్రయాణిస్తున్న 23 మంది సాధారణ పౌరుల్ని అకారణంగా కిరోసిన్ పోసి, సజీవ దహనం చేసిన పైశాచికాన్ని సమర్థించటాన్ని, వారిపై జాలి ఒలకబోయడాన్ని, పైగా వారు దళితులు గనుక శిక్ష తగ్గించాలనటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? వర్ణాన్ని, కులాన్ని, బట్టి శిక్షలలో వివక్ష చూపించమని చెప్పిన మనువును నిత్యం విమర్శించే వారే ఈ "ఆధునిక మనువుల్లా" వాదించటమే విడ్డూరం.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నియమించిన న్యాయవాదుల కమిటీ శ్రీ ప్రతాప్ రెడ్డి నాయకత్వాన - రాష్ట్ర పర్యటన జరిపి నక్సల్స్ హింసాకాండపై సమర్పించిన నివేదికలోని అంశాలు - గమనించదగ్గవి. సారాంశమేమంటే - మానవహక్కుల్ని పౌరహక్కుల్ని - కేవలం ఉగ్రవాద కిరాతక కార్యక్రమాన్ని సమర్థించే కార్యక్రమంగా కుదించటం వల్లనే యిలాంటి అర్థరహితమైన సభ్యసమాజం అసహ్యించుకునే వాదనలు చేయవలసివస్తోంది. కనుక మానవ - పౌర హక్కుల పరిధిని పెంచి మరింత విశాల దృక్పథంతో ఆలోచించవలసివుంది. అదుపులేని రాజ్యహింసను, ప్రభుత్వ యంత్రాంగపు, పోలీస్ దమన కాండను, చిత్రహింసల్ని, లాకప్ చావుల్ని, వివక్షారహితమైన కాల్పుల్ని (ఉదా: ఇటీవలి మహారాష్ట్ర ఉదంతం) తప్పనిసరిగా ఖండించవలసిందే, ఆందోళన చేయవలసిందే.

అదే సమయంలో నిత్యం స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, వరకట్న వేధింపులు, హత్యలు, ఆత్మహత్యలు, భ్రూణ హత్యలు, లింగ వివక్షత బాల్యవివాహాలు, సతీసహగమనాలు, మానభంగాలు, అరబ్ షేక్‌లకు, వేశ్యాగృహాలకు అమ్ముకోవడాలు, సినిమాలకు వెళ్ళడంపై నిషేధాలు, పనికి సమానవేతనం యివ్వకపోవడం - అసంఖ్యాకమైన మహిళా సమస్యలు పౌరహక్కుల పరిధిలోకి రావాలి. హరిజన, గిరిజన, బలహీన వర్గాలపై దాడులు, వారి ఆస్తులపై, భూములపై చట్టవిరుద్ధమైన ఆక్రమణలు, భూస్వాముల అండతో పోలీసుల దమనకాండ (ఉదా: ప॥గో॥జిల్లాలో ఇటీవల ఘటన)పౌర హక్కుల ఉద్యమం పరిధిలోకి రావాలి. కేవలం రాజకీయ పార్టీల కార్యక్రమంగా వుంటే సరిపోదు. మన రాష్ట్రాలలోని, దేశంలోని అనేక చోట్ల భూస్వామ్య గుండాలు, ప్రయివేటు సైన్యాలు, దళితులపై పైశాచిక హింసాకాండ జరపటం, ప్రభుత్వాలు చూసీచూడనట్లుండడం - ఈ ఉద్యమం పట్టించుకోవాలి.

బాల కార్మికుల సమస్య తీవ్రమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఈ సమస్యపై తీవ్రంగా స్పందించింది. లక్షలాది బాలలు అతి ప్రమాదకరమైన పరిశ్రమల్లో - పనిచేస్తున్నారు. ఇతరత్రా పట్టణాలలో, పల్లెల్లో పసితనం అంతా పనిలోనే గడిచిపోయే వారు ప్రభుత్వ లెక్కల ప్రకారం 12 కోట్లు, ఇతర సర్వేలలో తేలింది సుమారు పది కోట్లు. అత్యంత హీనమైన దోపిడీకి గురికాబడున్న ఈ కోట్లాది అభాగ్యులు కనీస మానవ హక్కులకు నోచుకోవటం లేదు.

అందుకనే ఐ.రా.స. కోవెనెంట్స్‌లో పేర్కొన్నట్లు రాజకీయ, పౌరహక్కులు ఒక తరగతికి చెందితే, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు మరో తరగతివి. ఈ రెండూ సమాన ప్రాధాన్యత కలిగినవే. ఆమ్నెస్టీ ఇంటర్ నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్ (అమెరికా), పశ్చిమ దేశాలు మన దేశంలోని మానవహక్కుల పరిస్థితి గురించి తీవ్రమైన విమర్శలతో ప్రకటనలు చేస్తున్నాయి. వీటిల్లో అతిశయోక్తులు ఎక్కువగా వున్నా కొంత వాస్తవం లేకపోలేదు.

ఈ పరిస్థితినే పాశ్చాత్యదేశాలు తమ వాణిజ్య అవసరాలకు ఉపయోగించుకుంటున్నాయి కూడా. "సోషల్ క్లాజ్‌ల" పేరుతో మనదేశం నుండి ఉత్పత్తులను దిగుమతి చేసుకోవటానికి అభ్యంతరాలు తెలుపుతున్నాయి.

ఈ విషయంపై ఇటీవల కౌలాలంపూర్‌లో జరిగిన 9 ఆగ్నేయా సియా దేశాల సభలో - మన కంటే గట్టిగా మలేషియా ప్రధాని మెహతీర్ మహమ్మద్ (29/7/97) మాట్లాడారు. "మానవహక్కులు మనదేశాల పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. అమెరికా ఇతర దేశాల మానవహక్కుల్ని గురించి పదే పదే రిపోర్టులు పెడుతుంది. కాని తన సంగతి మాత్రం చెప్పుకోదు."

వాస్తవానికి పాశ్చాత్యదేశాల మానవ హక్కుల ఉల్లంఘనపై, వాటి బండారం బయటపడటానికి ప్రత్యేక వ్యాసం అవసరమవుతుంది. అవి గురివింద గింజ సామెతగా వ్యవహరిస్తున్నమాటవాస్తవం. కాని మన దేశంలో మనంవ్యవహరిస్తున్న తీరుపై ఆత్మ పరిశీలన చేసుకోవాలి గదా!

మన "జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్.హెచ్.ఆర్.సి.) కొంత మంచిపని చేస్తోందనే చెప్పాలి. కాని దీనికితోడు ప్రజా చైతన్యాన్ని పెంచడానికి బహుముఖమైన ఈ సమస్యను నిత్య జాగరూకతతో పరిశీలించి ప్రభుత్వాన్ని, ప్రజల్ని మేల్కొల్పటానికి సమర్థవంతమైన -విశాల దృక్పథంతోపనిచేసేపౌరహక్కుల ఉద్యమఅవసరంఎంతైనాఉంది. ○

స్వేచ్ఛాభారతి స్వర్ణోత్సవాల సందర్భంగా...

గిరిజన జీవితాల్లో వెలుగు రేఖలు

ఆం.ప్ర.షెడ్యూల్డ్ తెగల సేవా సహకార సంస్థ - చిత్తూరు (ట్రైకారు)

1976 సంవత్సరంలో స్థాపించబడి షెడ్యూల్డ్ తెగల (ఎస్.టి.) కుటుంబాల వారి ఆర్థిక ప్రగతికై ప్రతి సంవత్సరం అనేక పథకాలను అమలు చేస్తున్నది

1. శాశ్వత సహాయం కింద ఇంటి జాగాలేని ఎస్.టి.లకు మండలంలోని మిగులు భూములకు ఇంటి జాగా పట్టాలు గాని ఇప్పించి 'లే' ప్రోగ్రం కింద కాలనీలు కట్టుటకును
2. వ్యవసాయమునకు భూములు లేని వారికి మండల రెవెన్యూ ఆఫీసర్లతో సంప్రదించి సర్కారు బంజరు భూములను, మిగుల భూములను డి.కె.టి. పట్టాలు ఇప్పించుటతో కృషి చేస్తున్నాము.
3. పై రెండింటికీ వీలుకాని పరిస్థితుల్లో భూములు కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసి, భూములు లేని వ్యవసాయ కూలీల కుటుంబాల వారికి ఆయా ఇంటి మహిళ పేరు మీద రెండెకరాలు వ్యవసాయ భూములు ఇవ్వబడును.

2. చిన్నతరహా నీటిపారుదల పథకం : షెడ్యూల్డ్ తెగల వారికి చెందిన లేక డి.కెటి. పట్టా భూములను సాగుకింద తెచ్చుటకు గొట్టపుబావులు, పైపులు, విద్యుత్ మోటార్లు మంజూరు చేయుచున్నాము.

3. మామిడితోట సాగు : గత సంవత్సరంలో ప్రభుత్వ పథకాల కింద సుమారు 200 ఎకరాలలో తోటల సాగుకు ఆర్థిక సాయం చేయబడినది.

4. పట్టుపరిశ్రమ : ఈ పథకం కింద సుమారు 200 ఎకరాలు మల్బరీ తోటలను పెంచుటకు ఆర్థిక సాయం చేయబడినది.

వివిధ పథకముల కింద 1996-97లో అమలుపరచిన వివరములు మరియు 1997-98లో అమలుపరచుటకు తయారు చేసిన వార్షిక ప్రణాళిక వివరములు ఈ కింద చూపబడినవి.

పథకము	1996-97 లబ్ధిదారులు	1996-97 ఖర్చు	1997-98 లబ్ధిదారులు	1997-98 ఖర్చు
వ్యవసాయరంగం	168	11.01 లక్షలు	102	5.88
పశుగణాభివృద్ధి రంగం	459	68.37 లక్షలు	91	10.96
మైనర్ ఇరిగేషన్	23	4.99 లక్షలు	102	11.64
వాణిజ్య సేవాపరిశ్రమ	117	13.15 లక్షలు	51	4.78
			62(సెరి)	7.99
			102 (హార్టి)	15.30
ఎన్.ఎస్.ఎఫ్.డి.సి	11	15.95 లక్షలు	21	33.46
గిరిజన సామూహిక వ్యవసాయ పశువులు	84	14.42 లక్షలు	41	11.15
ఐ.డి.సి. బోర్స్	26	13.00 లక్షలు	-	-
ఐ.ఎ.వై.	550	550 ఇళ్ళు	-	-
డి.డబ్ల్యు.ఎస్.ఆర్.పి.	220	220	-	-
సి.ఎం.ఇ.వై.	2 గ్రూపులు	0.40	100	5.00

కె. శేషగిరిరావు
జిల్లా గిరిజన సంక్షేమ అధికారి
చిత్తూరు

ఎస్. నర్సింగరావు ఐ.ఎ.ఎస్
జిల్లా కలెక్టర్
చిత్తూరు

నూతన పరిస్థితుల్లో భూ సమస్య ప్రాధాన్యత

నేడు భారత ఆర్థికవ్యవస్థ అందులో వ్యవసాయరంగం కొన్ని కొత్త సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంతకుముందెన్నడూ ఇలాంటి సవాళ్ళను వ్యవసాయరంగం ఎదుర్కొనలేదు. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెట్టే బాధ్యతను ప్రభుత్వం కొంతవరకు విరమించుకొంది. వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ప్రపంచ మార్కెట్‌లోకి విస్తరించడానికి చర్యలు చేపట్టింది. పెద్దఎత్తున వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతికి ప్రోత్సహించటం ప్రభుత్వం విధానంగా చేపట్టింది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతిపై చాలా కాలంగా అమలులో వున్న ఆంక్షలను తొలగించటం ప్రారంభమయింది. విదేశీ గుత్తసంస్థలు-కంపెనీలు అలాగే భారతదేశంలో పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు పెద్ద పెద్ద వ్యవసాయ ఎస్టేట్ల మీద ఉత్సాహం చూపుతున్నాయి. ఈ భూముల్లో ఎగుమతులకు ఉద్దేశించిన ఉత్పత్తులు సాధించటానికి ముందుకొస్తున్నాయి. ఈ పరిణామాలు రైతాంగ జీవనం మీద ప్రత్యేకంగా వ్యవసాయ కార్మికులు, సన్నకారు, చిన్న కారు రైతుల మీద ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. అందువల్ల భూసమస్య పరిష్కారానికి, సమగ్ర భూ సంస్కరణలకు అదనపు ప్రాధాన్యత వచ్చింది. నూతన పరిస్థితుల్లో భూసమస్య ప్రాధాన్యతను గమనించటానికి ముందు, గత 45-50 సంవత్సరాల కాలంలో భూసంస్కరణలు దేశంలో అమలు జరిగిన తీరును స్థూలంగా పరిశీలించాలి.

భూసంస్కరణలు (ఎ): జమీందారీ, జాగీర్దారీ విధానాన్ని రద్దు చేయటంతో భూసంస్కరణల అమలుకు ఆటంకంగా ఉన్న మధ్యంతర వర్గాన్ని తొలగించినట్లయింది. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి కొంతభాగం భూములను వీరి నుండి స్వాధీనం చేసుకుంది. కౌలుదార్లుగా ఉండి కొనగలిగిన వారు ఈభూముల్లో కొంతభాగం, యాజమాన్యపు హక్కులు కొన్నారు. జమీందార్లు, జాగీర్దార్లు చాలా విస్తృతమైన భూముల్ని తమ స్వంత కమతాలుగా వుంచుకోవడానికి అనుమతివ్వబడింది. కౌలుదార్లను బలవంతంగా భూముల నుండి వెళ్ళగొట్టి ఆ భూములన్నీ తమ స్వంత కమతాల్లో భాగమని భూస్వాములు స్వాధీనం చేసుకున్నారు. ఫలితంగా వీరు పెద్ద పెద్ద భూస్వాములుగా మిగిలిపోయారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న భూములకుగాను జమీందార్లు, జాగీర్దార్లకు చాలా ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం చెల్లించబడింది. కొద్దిమందిగా ఉన్న వీరికి అప్పట్లో 670 కోట్ల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించబడింది. మొదటి ప్రణాళికలో ఖర్చు చేసిన దానిలో 7వ వంతు నష్టపరిహారం చెల్లించారంటే ఎంత పెద్ద మొత్తం వీరికి అప్పజెప్పబడిందో స్పష్టం అవుతుంది.

భూస్వాములు తమ ఆదాయాలకు తోడు, నష్టపరిహారంగా పొందిన సొమ్ము వినియోగించి పెట్టుబడిదారీ పద్ధతిలో వ్యవసాయాన్ని సాగించనారంభించారు. ఎక్కువ మందిని కూలీల్ని పెట్టుకొని వ్యవసాయ సాగించి లాభాలు పొందారు. మరికొందరు తిరిగి కౌళ్ళకు ఇచ్చి భూ యజమానులుగా కొనసాగారు. కౌలు రిజిష్టర్ అయితే తప్ప-కౌలుదారుకు భూమి మీద ఎలాంటి హక్కు లేదు గనుక మూజువాణి కౌలు విధానం యథేచ్ఛగా కొనసాగుతూ వస్తోంది ఫలితంగా కౌలుదారుకి రక్షణ కరువైంది. అపరిమితంగా కౌలు చెల్లించకుండా విధించిన ఆంక్షలు దీనివల్ల అమలుగాకుండా పోయాయి. ఈ కౌలుదారీ చట్టం ద్వారా భూస్వామి కౌలుదారుని ఎప్పుడుబడితే అప్పుడు భూమి నుండి తొలగించటానికి అవకాశం కలిగింది. ఉదా: 46 క్లాజులు ఇందుకు పొందుపర్చారు. తాను స్వంతంగా సాగు చేసుకోవటానికి కౌలుదారును భూమి నుండి తొలగించటానికి అవకాశం ఇవ్వటంతోపాటు, కౌలుదారు భూమి మీద తగిన శ్రద్ధ పెట్టడం లేదన్న కారణంతో సైతం తొలగించటానికి అవకాశం ఇచ్చారు. స్వచ్ఛందంగా భూమినుండి తొలగవచ్చన్న క్లాజ్ క్రింద అదిరించి, బెదిరించి చాలా భూములను కౌలుదార్ల నుండి భూస్వాములు స్వాధీనం చేసుకున్నారు. భూములు పోగొట్టుకున్న కౌలుదార్లు వ్యవసాయ కార్మిక సైన్యంలో చేరిపోవాల్సివచ్చింది. స్వంత భూమి కొంత కలిగి కౌలు చేసుకుంటున్న పెద్ద కౌలుదార్లు చట్టాన్ని వినియోగించి కౌలు భూమిని కొంత పొందగలిగారు. కౌలుపై ఆధారపడ్డ వారిలో కొద్ది భాగం మధ్య తరహా రైతులుగానూ, చిన్న రైతులుగానూ ఈ క్రమంలో మిగిలారు.

ఈ రీతిగా జరిగిన తంతులో మొత్తం సాగుభూమిలో 10 శాతం మాత్రమే పున: పంపకం జరిగింది. అది కూడా నిజంగా ఎవరయితే పేద కౌలుదార్లుగా వుండి కనీసం భూమి అవసరంగా ఉన్నారో, వారికి గాకుండా అప్పటికే కొంతభూమి కలిగి వుండి కౌలు భూములు కొనగలిగి వున్నారో వారికే ఎక్కువ భాగం పోయింది. ఈ విధంగా భారతదేశంలో నిజంగా భూసంస్కరణలు ఒక తంతుగా సాగాయి. ఆచరణలో భూపంపకం ప్రాముఖ్యతను గాలికి వదిలినట్లయింది. అదే కొరియా,జపాన్ దేశాల్లో అయితే 50 శాతం సాగుభూమి, చైనాలో అయితే మొత్తం సాగు భూమి 1950 దశకంలోనే పంపకం చేయబడ్డాయి.

(బి): భారతదేశంలో భూసంస్కరణల విషయంలో మరో ముఖ్య అంశం సీలింగ్ పరిమితికి సంబంధించిన అంశం. మిగులు భూములను భూమిలేని నిరుపేదలకు పంచే అంశం. ఒక్క పశ్చిమ బెంగాల్‌లో తప్ప సీలింగ్‌కుపైబడ్డ మిగులుభూములు అన్నీ, అన్ని రాష్ట్రాల్లో, గ్రామాలలో ఉన్నత తరగతుల పరమే అయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో మాత్రమే -25 ఎకరాలు సీలింగ్ విధించి, అంతకుమించిన భూములను భూమిలేని అసలుసిసలైన పేదలకు పంచబడింది. అందువల్ల బెంగాల్‌లో పంచిన భూమి బీహార్, పంజాబ్, హర్యానా, యు.పి. రాష్ట్రాల్లో పంచిన మొత్తం భూమి కంటే ఎక్కువ.

→

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

గూడూరు మునిసిపాలిటీ

గూడూరు- నెల్లూరుజిల్లా.

కీ.శే. శ్రీఎన్.టి.రామారావు



శ్రీఎన్.చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ పి.సునీల్‌కుమార్
చైర్మన్

అభివృద్ధి కార్యక్రమాలు:

* 28 వార్డులలో 31బోర్‌ల నిర్మాణం.
మరుగు దొడ్ల నిర్మాణం
* ప్రతివార్డుకు రు. 15వేలతో అభివృద్ధి పనులు
* లక్ష రూపాయలతో డ్రైనేజ్ నిర్మాణం
* అన్ని స్కూల్స్‌కు ఫ్లోరింగ్ నిర్మాణం
* 72వేల రూపాయలతో ట్రాక్టర్ల మరమ్మతులు
* 35 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం

ఇట్లు

ఎన్.రామయ్య

ఇన్‌ఛార్జి కమీషనర్

ఇతర రాష్ట్రాల్లో సీలింగ్‌కు విధించిన పరిమితి బెంగాల్ కంటే ఎక్కువ అలాగే మిగులు భూములను భూమిలేని పేదలకు పంచింది తక్కువ. తొలుత సీలింగ్ పరిమితి ప్రకటించినా దాన్ని భూస్వాములు అదునుగా తీసుకొని తమలో తమ మధ్య కాగితాల మీద పంపకాలు చేసుకున్నారు. 1972లోనూ, తరువాత సీలింగ్‌లు తగ్గించినా పెద్ద భూస్వాములు చట్టానికి దొరకకుండా తప్పించుకోగలిగారు. 30 మిలియన్ల ఎకరాల నుండి 12 మిలియన్ల వరకు మిగులు భూములు పంపకానికి లభ్యమవుతాయని వివిధ సంస్థలు, నిపుణులు అంచనాలు వేసినా-8 మిలియన్ల ఎకరాలు మాత్రమే మిగులు భూములుగా ప్రకటించారు. కేవలం 5 మిలియన్ల ఎకరాల కంటే తక్కువ మాత్రమే పంచారు.

మిగులుభూమిగా ప్రకటించింది సాగుభూమిలో కేవలం 2 శాతం కాగా, పంచింది 1.1 శాతం మాత్రమే. ఆ విధంగా పంచింది మొత్తం సాగుభూమిలో అన్ని రకాల చర్యల ద్వారా గడిచిన 50 సంవత్సరాల్లో కేవలం 11 శాతం కంటే తక్కువ మాత్రమే. ప్రస్తుతం అందరికంటే ఎక్కువ భూములు కలిగిన 15 శాతం కమతాల వద్ద 60 శాతం భూమి కేంద్రీకరించబడి ఉంది. అలాగే చిన్న కమతాల చేతుల్లో కేవలం 15 శాతం భూమి కంటే తక్కువ మాత్రమే వుంది. అంతేకాదు గతంలో భూములపై అధిపత్యం కలిగిన భూస్వాములు నేటికీ భూములు కలిగి వుండటమేగాక, రెక్కల కష్టం అమ్ముకొని జీవించే వ్యవసాయ కార్మికుల సంఖ్య ఈ కాలంలో గణనీయంగా పెరుగుతూ వచ్చింది. నేడది దేశంలో 45 శాతంగా వుంది.



1972 సంవత్సరం నుండి నేటికి ఉత్పాదకత (ఒక ఎకరంలో ఉత్పత్తి) పెరిగింది. రెట్టింపు కంటే ఎక్కువ అయ్యింది. దానర్థం ఆనాటి ఒక ఎకరం ఈనాడు రెండెకరాలతో సమానం. అదే ధనిక రైతులు, భూస్వాముల విషయానికి వస్తే వీరి ఆదాయం, ఉత్పాదకత చిన్న రైతులతో పోలిస్తే మరింత ఎక్కువగానే వుంటుంది. కనుక ఈనాడు సీలింగ్ పరిమితి అంతకుఅంత తగ్గించాలి. కానీ ఈ విషయంలో ఒక వర్గం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఉత్పత్తి పెరిగినందున, ఎప్పుడో నిర్ణయించిన సీలింగు పరిమితి తగ్గించాలన్న డిమాండ్‌ను కాదనడానికి సహేతుకమైన కారణం కానరాదు. భూస్వాములు లేదా పెట్టుబడిదారీ భూస్వాములు, ధనిక రైతులు భూసంస్కరణల వల్ల ఎంతో కాలంగా బాగా లాభాలు పొంది ఇప్పుడు ఎక్కువ కూలీలను పెట్టుకొని లాభాలు గుంజుతూ భూపంపకాన్ని బాగా వ్యతిరేకిస్తున్నారు. ఎందుకంటే భూముల పంపకం జరిగితే లేదా కౌలుదారుకు భూమి మీద హక్కువస్తే వ్యవసాయ కార్మికులు, పేద రైతులకు వేతనాలు సాధించుకునే శక్తి వస్తుంది. అరకొర వేతనాలపై ఆధారపడకుండా తిరగబడే అవకాశం వుంది. భూమి పంపకం జరిగితే భూమి చిన్నచిన్న ఖండాలుగా అవుతున్నందువల్ల ఉత్పత్తి తగ్గుతుందని కొందరుమేధావులనబడేవారు భూస్వాముల వైఖరినే బలపరుస్తున్నారు. ఎంత భూమి సాగు చేయదలచుకుంటే అంత సాగు చేసుకోవడానికి వీలుగా వారికి స్వతంత్రం వుండాలని వాదిస్తున్నారు. అన్నిటికంటే మరింత నీచంగా వున్న సీలింగ్ చట్టాలను సవరించి పెద్ద పెద్ద భూఖండాలను సాగు చేయడానికి వీలుగా వందల, వేల ఎకరాలు గుత్త సంస్థలు కలిగి వుండటానికి వీలుగా సీలింగ్ నిబంధనలు సవరించాలని ప్రచారం చేస్తున్నారు. తోటలు, ప్లాంటేషన్లు, అలాగే అగ్రిబిజినెస్ సాగించడానికి వీలుగా భూసంస్కరణలను పెట్టుబడిదారులకు అనుకూలంగా తిరగదోడాలని వాదిస్తున్నారు.

గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక రంగంలో సంభవిస్తున్న పరిణామాల్ని మనం అర్థం చేసుకోవాలి.వ్యవసాయ రంగం, దానికి సంబంధించిన సెక్టార్లలో, ప్రభుత్వరంగ పెట్టుబడులు తగ్గించబడుతున్నాయి. నిరుద్యోగం పెరుగుతోంది. భూమి మీద కష్టించి జీవించే పేద రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనాన్ని కాపాడటానికి భూసంస్కరణల ప్రాధాన్యత - భూసమస్యల పరిష్కారం త్వరగా జరగవల్సిన అవసరం ఈ సందర్భంగా అర్థం చేసుకోవాలి.

(ఎ) ప్రభుత్వరంగ పెట్టుబడుల తగ్గుదల: వ్యవసాయ రంగంలో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి ప్రాజెక్టులు, కాలువలు, చిన్న చిన్న కట్టడాలు నిర్మించడం మూలంగానూ, అలాగే వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయడం మూలంగానూ సన్నకారు, చిన్న కారు రైతులు, మధ్యతరగతి రైతులు కూడా ఈ ప్రాజెక్టులు విద్యుత్ సదుపాయాల్ని వినియోగించి ఉత్పత్తిని పెంచుకోగలుగుతున్నారు. ప్రజల నిధులతో ప్రభుత్వం నిర్మించిన పై సదుపాయాలు తక్కువ ఖర్చుతో పూర్తి చేయబడినందున వీరికి అందుబాటులో ఉండి ప్రయోజనాకారి అవుతున్నాయి. గత పది సంవత్సరాలుగా నూతన విధానాల్లో భాగంగా ప్రభుత్వ రంగ నిధులు వ్యవసాయ రంగానికి తగ్గించినందున ప్రైవేట్ పెట్టుబడులు కూడా →

50 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతిపథంలో అమరావతి గ్రామ పంచాయతీ

గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సిబ్బందికి, వార్డు మెంబర్లకు కృతజ్ఞతలు

షేక్ మాబు సుభాని,
సర్పంచ్

ఎస్.భద్రాచలం,
కార్యనిర్వహణాధికారి

చేసిన అభివృద్ధిపనులు

- 33 రోడ్లు జె.ఆర్.వై. నిధులతో నిర్మాణం -3.10లక్షలు
-1 జె.ఎ.వై. నిధులతో గ్రామ పంచాయతీ ప్రహరీగోడ నిర్మాణం - 0.36లక్షలు
- 5 జె.ఎ.వై. నిధులతో పక్కాసైడు కాలువల నిర్మాణం - 0.98లక్షలు
- 6 గ్రామ పంచాయతీ నిధులతో పైపులైనులు విస్తరణ - 0.23 లక్షలు
-ఎస్.సి. కాలనీలో రూరల్ శానిటేషన్‌లో పక్కాసైడు కాలువ నిర్మాణం -2.00లక్షలు
- బి.సి. కాలనీలో రూరల్ శానిటేషన్‌లో పక్కాసైడు కాలువ నిర్మాణం - 0.50 లక్షలు
-అమరావతి గ్రామంలో ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు తారుతో వేయుట -7.50లక్షలు
-బి.సి. కాలనీలో ఎం.పి. గ్రాంటు కింద పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ పైపులైన్ పొడిగింపు - 0.50లక్షలు
-మైనారిటీ కాలనీలో ఎం.ఎల్.ఎ. గ్రాంటు క్రింద పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ పైపులైను పొడిగింపు -0.50లక్షలు
- వైజయంతి ట్యాంకుకు ఫిల్టరు వాటరు సప్లై చేయుట -1.00 లక్ష

చేపట్టనున్న అభివృద్ధి పనులు

- పి.డబ్ల్యు.ఎస్. స్కీమునకు కొత్తపంపు హౌస్ నిర్మాణము చేపట్టుట - 2.75లక్షలు
- ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీము కింద ఫిల్టర్ వాటర్‌ను చేపట్టుట -1.00 లక్ష
- జన్మభూమిలో ఎస్.సి. కాలనీలో పి.డబ్ల్యు.ఎస్. స్కీము పైపులైను పొడిగింపు -2.00 లక్షలు

గవర్నమెంట్ విరాళం -70%
ప్రజల విరాళం -30%

- దోభీఘాట్స్ నిర్మాణం చేపట్టుట -2.00లక్షలు

షేక్ మాబు సుభాని, సర్పంచ్
ఫోన్: 395258

చింకా వీరాస్వామి,
ఉపసర్పంచ్

వార్డు మెంబర్లు

కుంచాల వెంకటస్వామి	బాలనాగు శ్రీనివాసరావు	మండూరి శోభారాణి
ముసలమడుగు సామ్రాజ్యం	గుడిశె పాలు	దారా ప్రసాద్
లంకా చినకోటయ్య	పేరుబోయిన కుమారి	చిలకా వెంకటరత్నం
షేక్ మస్తాన్	షేక్ కమలహాసన్	రాయి శివరామకృష్ణయ్య
రాఘవాపురపు రంగమ్మ	విన్నకోట సాంబశివరావు	షేక్ నాయబ్ మహ్మద్ ఆలీ

తగ్గించబడుతున్నాయి. ఆ విధంగా మొత్తం వ్యవసాయరంగంలో పెట్టుబడులే తగ్గి వ్యవసాయంలో కొత్త సమస్యలకు, తీవ్రమైన సమస్యలకు కారణం అవుతోంది. (ప్రభుత్వం తన వనరుల సమీకరణలో ధనవంతుల మీద తగినంతగా పన్నులు విధించటానికి సిద్ధంగానందున ఐ.ఎం.ఎఫ్. వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వం తన పెట్టుబడులను తగ్గించడానికి అంగీకరించినందున ఈ పరిస్థితి నెలకొన్నది)

పెట్టుబడుల సమీకరణలో వ్యవసాయ రంగం వాటా 1970-80 దశకంలో 17.3 శాతం వుండగా అది 1980-90 దశకం వచ్చేసరికి 11.6శాతానికి తగ్గింది. అలాగే 1990 నుండి 95 మధ్య 5 సంవత్సరాల్లో అది మరింత తగ్గి 9శాతానికి చేరింది. విద్యుత్ రంగంలో కేటాయింపులు 6వ ప్రణాళికా కాలంలో 20 శాతం కాగా, 7వ ప్రణాళికా కాలంలో 19 శాతంకి, 8వ ప్రణాళికా కాలంలో (1992-97) 18.3 శాతానికి పడిపోయింది. వాస్తవంగా ఖర్చు చేసిన నిధులు ఈ కేటాయింపుల కంటే తక్కువగానే వున్నాయి. దీనివల్ల చిన్న రైతులు విద్యుత్ సదుపాయం పొందలేకపోతున్నారు. ప్రైవేట్ విద్యుత్ కంపెనీలు వారి లాభాలు చూసుకొని నిర్ణయించే రేటుతో వ్యవసాయం సాగించలేరు. విద్యుత్‌పై వస్తున్న సబ్సిడీ రైతాంగం పొందలేదు. పెద్ద పెద్ద రైతులు సబ్సిడీలు రద్దయినా వారికి వస్తున్న లాభాల్తో తట్టుకోగలుగుతారు. సబ్సిడీ కోత, పెరిగిన విద్యుత్ రేటుతో చిన్న చిన్న రైతులకు బ్రతుకుతెరువే ప్రమాదంలో పడుతుంది.

(బి) నిరుద్యోగం పెరుగుదల: వ్యవసాయ రంగంలో ప్రభుత్వ రంగ పెట్టుబడులు కోతకు గురైనందున గ్రామీణ ఉపాధిపై చాలా పెద్ద ప్రభావం కలిగిస్తుంది. దీనివల్ల వ్యవసాయేతర రంగాల ద్వారా గ్రామీణ వాసులకు దొరికే ఉపాధి మొత్తం గల్లంతు అవుతుంది. 80వ దశకంలో వ్యవసాయేతర రంగాల ద్వారా ఉదా:పబ్లిక్‌వర్క్స్, నిర్మాణ రంగం, ఇటుకలు, పెంకులు, సిమెంట్, క్వారీరంగం, రవాణా రంగాలు - గ్రామీణ ఉపాధి పెరగటానికి కారణం కాగా నేడు అంటే 90వ దశకం మొదటి 5 సంవత్సరాల కాలంలో రుతుపవనాలు, వర్షాలు అనుకూలించినా గ్రామీణ నిరుద్యోగం, గ్రామీణ దారిద్ర్యం పెరిగింది. దీనికి కారణం తగ్గిన ప్రభుత్వరంగ పెట్టుబడులే. 1993లో ప్లానింగ్ కమిషన్ వారి Export Group అంచనాల ప్రకారమే చూసినా దారిద్ర్యరేఖ క్రింద వున్న జనాభా 36 శాతానికి పెరిగింది. దారిద్ర్య రేఖకి క్రిందకి వచ్చే వారిని గుర్తించటానికి అనుసరించిన పద్ధతిలో తేడాలు ఉన్నా దారిద్ర్యం పెరుగుతుందన్న నిర్ధారణ విషయంలో అందరూ అంగీకరించారు. ప్రభుత్వరంగ పెట్టుబడులు కోతకు గురైతే మొత్తం అభివృద్ధే కుంటుబడటమే కాదు నిరుద్యోగం పెరిగి దారిద్ర్యానికి కారణం అవుతుంది.

ఈ పరిణామాల పూర్వరంగంలో అసలే చితికిపోతున్న చిన్న చిన్న కౌలు రైతుల, పేద రైతుల మౌలిక సమస్య తమ జీవనాధారమైన భూమిమీద హక్కు పొందటం.ఇదే నేటి సమస్యలకు పరిష్కారం. అందువల్ల వున్న చట్టాలను కట్టుదిట్టం చేసి అమలు చేయాలన్నది మొదటి డిమాండ్ కాగా, రెండవ డిమాండ్ ఎక్కువ భూముల్ని పంచటానికి వీలుగా సీలింగ్ పరిమితిని కుదించాలని కోరాలి. ఈ రీతిగా నేడు భూసమస్య అదనపు ప్రాధాన్యత సంతరించుకొంది.

(ఎ)ఉన్న చట్టాలు కట్టుదిట్టం చేసి అమలు: కౌలు రైతులు యజమానికి చెల్లించవల్సిన పరిమిత కౌలు గురించి, అలాగే భూస్వామి వ్యవసాయ కార్మికునికి చెల్లించవల్సిన వేతనం లాంటి వాటి గురించి ప్రతి రాష్ట్రంలోనూ కొన్ని చట్టాలు వున్నాయి. కౌలు రైతులను కౌలుదారులుగా ప్రభుత్వం గుర్తించటం పకడ్బందీగా జరిగినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం వస్తుంది. ఒక ఉద్యమంగా పశ్చిమబెంగాల్‌లో కౌలుదార్లను గుర్తించినట్లు గుర్తించినప్పుడే ఈ సమస్యతోపాటు ఇతర అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. పశ్చిమబెంగాల్‌లో భూస్వాములు కౌలుదార్లను ఎప్పుడుబడితే అప్పుడు భూముల నుండి వెళ్ళగొట్టటానికి వీలులేకుండా "ఆపరేషన్ బర్గా" ద్వారా రక్షణ కల్పించటం గ్రామ జీవనంలో గొప్ప ప్రభావాన్ని కల్గించింది. భూమి మీద సాగు చేస్తున్న రైతుకు రక్షణ కల్గడంతో వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టి ఉత్పత్తిని సాధిస్తే అందులో తన వాటా తనకు గ్యారంటీ అన్న నమ్మకం కలిగి వ్యవసాయాభివృద్ధికి మార్గం ఏర్పడింది. పేద కౌలు రైతుల జీవనాధారం దీనితో గ్యారంటీ చేయబడింది. భూములు దున్నే విస్తారమైన కౌలు రైతుల్ని పెట్టుబడుల్లో భాగస్వాముల్ని చేయటం ద్వారా వ్యవసాయాభివృద్ధిలో అంగలు వేయటానికి మార్గం కలిగింది. వ్యవసాయాభివృద్ధికి రేటు సాధించటంలో బెంగాల్ ఇతర అన్ని రాష్ట్రాలను అధిగమించింది.

కౌలు రైతులకు -భూమిని దున్నేవారికి భూమి రక్షణ కల్పించటంతో వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని స్థిరపరచటానికి వీలు కల్గింది. భూముల నుండి వెళ్ళగొట్టబడిన కౌలు రైతులు లేదా చాలీచాలని కౌలు రైతులు వేతనాల కొరకు, పనికొరకు, వ్యవసాయ కార్మికులతో పోటీపడే పరిస్థితి నివారించబడింది. అందువల్ల కౌలు రైతులకు భూమి హక్కులు సాధించటం నేటి వ్యవసాయ కార్మికోద్యమానికి ముఖ్యమైన డిమాండ్ అయ్యింది.

(బి) సీలింగ్ పరిమితిని తగ్గించటం: నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పాదకతను పెంచగలిగినందున సీలింగ్ పరిమితిని తగ్గించటానికి వీలు వున్నది. తద్వారా భూమిలేని వ్యవసాయ కార్మికులకు కొంతభూమి పంచటానికి అవకాశం లభిస్తుంది. భూస్వాములు భూముల్లో ఉత్పాదకత పెరగటంతో పాటు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పరపతి పొందుతున్నారు. అలాగే మద్దతు ధర యిచ్చి ప్రభుత్వం ఉత్పత్తులు కొంటున్నది. కనుక నైతికంగా చూసినా సీలింగ్ తగ్గించటం న్యాయం అవుతుంది.

(సి) పెరుగుతున్న ప్రైవేట్ ఎస్టేట్లు: పెద్ద పెద్ద కంపెనీలు విస్తారమైన భూముల్ని కొని ప్రైవేట్ ఎస్టేట్లను నెలకొల్పటం ఇటీవల కాలంలో ఎక్కువ అవుతోంది. చిన్న చిన్న రైతులు అప్పుల్లో చిక్కుకొని ఉన్న స్థితిని ఆధారం చేసుకొని వారి భూముల్ని చవకగా కొని ఎస్టేట్లు చేస్తున్నారు. గ్రామాల్లో ఉమ్మడి భూములు, ప్రభుత్వ భూములు కూడా పలుకుబడితో ఆక్రమించి రొయ్యల చెరువులు, పండ్లు, కూరగాయలు, టీ తోటలు, అధిక లాభాలు ఆశించి టేకు మొక్కలు, ప్లాంటేషన్లు లాంటివి పెంచుతున్నారు. విదేశాలకు వీటిని ఎగుమతి చేసి త్వరత్వరగా అధిక లాభాలు గుంజుకోవాలన్న పోకడ అధికం అయ్యింది.

ఈ స్థితిలో భూసంస్కరణల ద్వారా భూపంపిణీ జరగాలన్న డిమాండ్‌పై ఉద్యమించటం ఆలస్యం అయితే పేదలకు పంచటానికి కొద్ది రోజుల అనంతరం భూమి దొరకదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం గ్రామీణ పేదలపై ఎక్కుపెట్టిన దాడిని ఎదుర్కోవటానికి, అలాగే దిగజారుతున్న వేతనాలను నిలబెట్టటానికి భూ సమస్యపై కృషి అత్యంత కీలకం అని చెప్పకతప్పదు.

'స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు'

GDCC BANK

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం : 1911

పరిపాలనా కార్యాలయం : గుంటూరు,

కేంద్ర కార్యాలయం, తెనాలి, ఫోన్ : 230728

* మీకు అనువైన పథకములో డిపాజిట్ చేయండి అత్యధిక వడ్డీ పొందండి.
* రు. 10,000లు డిపాజిట్ చేయండి. 60 మాసముల తదుపరి రు. 20,882లు పొందండి.
* 30 రోజుల నుండి 90 రోజుల వరకు 11.0%.
* రెండు సం॥లు ఆపై 3 సం॥లోపు 13.5%
* 91 రోజుల నుండి 1 సం॥లోపు 11.5%
* 3 సం॥లు ఆపై 5 సం॥లులోపు 14.5%
* 1 సం॥ ఆపై 2 సం॥లు లోపు 12.5%
* 5 సం॥ ఆపైన 15.0%
* బంగారు నగలపై రుణ సౌకర్యం
* సేఫ్ డిపాజిట్ లాకర్ల సౌకర్యం
* సేవింగ్స్ ఎకౌంట్లు : 6.0%
* కరెంట్ అకౌంట్లు : 0.50%

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంలో 3వ వంతు రుణాలు మా బ్యాంక్ ద్వారానే రైతులకు అందచేయబడుతున్నాయి.

ఎం.బాలకిషోర్
జనరల్ మేనేజర్

మానం వెంకటేశ్వర్లు
అధ్యక్షులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

విజేత విద్యావిహార్

బోస్ రోడ్, తెనాలి

స్థాపితం 1986 ఫోన్ : 28895

ఇంగ్లీషు & తెలుగుమీడియం
స్కూల్ మరియు కాలేజీ

* L.K.G. నుండి INTER వరకు
* బస్సు & హాస్టల్ వసతి కలదు

EAMCETను దృష్టిలో ఉంచుకుని
INTENSIVE కోచింగ్ యివ్వబడును

డైరెక్టర్ : **ఎన్.ఎస్.ఎన్. రావు**, బి.టెక్.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాభినందనలతో

మంగళగిరి మండల పరిషత్

మంగళగిరి, గుంటూరు.

నిమ్మగడ్డ రామమోహనరావు, ఎం.ఎల్.ఎ.

ఆకుల కోటేశ్వరరావు
మండలాధ్యక్షులు (ఇన్‌ఛార్జి)

బెజ్జల సాంబయ్య
మండల పరిషత్ అభివృద్ధి అధికారి

మరియు

ఎం.పి.టి.సి.సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు
మంగళగిరి మండల పరిషత్

పై వారి సహకారంతో ప్రగతిపథంలో మంగళగిరి మండలం
మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్, మంగళగిరి.

కెప్టెన్ లక్ష్మీసెహగల్‌తో ఇంటర్వ్యూ

నేతాజీ సుభాష్‌చంద్రబోస్, భారత జాతీయసైన్యం (ఐ.ఎన్.ఎ.) గురించి తెలిపిన వారికి కెప్టెన్ లక్ష్మి సెహగల్ గురించి కూడా తెలిసే వుంటుంది. నేతాజీ సైన్యంలో ఆమె మహిళా రెజిమెంట్‌కు కెప్టెన్‌గా పనిచేశారు. స్వాతంత్ర్యాంతరం కమ్యూనిస్టుపార్టీలోనూ, ఆ తర్వాత సి.పి.ఎం. పార్టీలోను చేరి పనిచేశారు. ఆంగ్లంలో ఆమె ఆత్మకథను "ఎ రివల్యూషనరీ లైఫ్" పేరుతో కాళిఫర్‌విమన్ వారు త్వరలో ప్రచురిస్తున్నారు. కమలాభాసిన్, రీతూ మీనన్‌లు ఇటీవల ఆమెను ఇంటర్వ్యూ చేశారు. 'హిందూ' పత్రిక ప్రచురించిన ఆ ఇంటర్వ్యూలో ఐ.ఎన్.ఎ., రాణీ ఝాన్సి రెజిమెంట్‌కు సంబంధించి ఆమె చెప్పిన భాగాన్ని ఈ సందర్భంగా ఇస్తున్నాము.

ప్ర॥ ఐ.ఎన్.ఎ. పట్ల అంత ఉత్సుకత ఎలా కలిగింది? రెండు నెలల్లోపే 30 వేల మంది వలంటీర్లు చేరారని మీరు చెప్పారు కదా ! వివరించండి.

జ॥ మేము శిబిరాలు నిర్వహించిన ప్రతిచోట ఐ.ఎన్.ఎ. పట్టణ వీధుల్లో ప్రదర్శనలు నిర్వహించింది. మువ్వన్నెల జెండాలు పట్టుకొని ప్రదర్శనలు జరిపాము. భారతీయులు అంతకుముందు ఏనాడూ పొందని ఆత్మగౌరవం, హోదా భావనలు పొందటానికి ఇవి దోహదం చేశాయి. దీనితో మన శక్తిని (హమారా ఫౌజ్) వారు గుర్తించారు. వీరు రక్షకులుగా వుంటారని, తమకు-జపాన్‌కు మధ్య వారధిగా పని చేస్తారని ప్రజలు భావించారు. తమకు స్వతంత్ర శక్తి ఉన్నందున ఏమి జరిగినా జపాన్ వారు మోసగించలేరని కూడా భావించారు.

ఒక రోజు గడిచాక జనరల్ టోజో వచ్చి ఐ.ఎన్.ఎ.ని పరిశీలించాడు. ఇది విస్తరించి రెట్టింపు అవుతుందని ఆయన చెప్పాడు. అప్పుడు బ్రహ్మాండమైన ర్యాలీని నిర్వహించటం జరిగింది. ఇది జరిగాక భారతదేశానికి సంబంధించిన ఇండిపెండెన్స్‌లీగ్ వారినుద్దేశించి ఇలా అన్నారు, " మీకు తెలుసు నేను సంతృప్తి చెందటం చాలా కష్టం, ఇప్పటికీ నేను సంతృప్తి చెందలేదు. ఇది ఇప్పటికీ ఒక విప్లవకర సైన్యంగా రూపొందలేదు." అప్పుడు వారు ఇలా అన్నారు, "మేము మీకోసం మరింత విప్లవకరంగా తయారవుతాము" అన్నారు. అందుకు ఆయన, " మీరు కొత్తగా విప్లవకారులను తయారు చేయనవసరం లేదు. మన జనాభాలోని ఒక సెక్షన్ మొత్తాన్ని మీరు విస్మరించారు." ఈ మాట వారికి అర్థం కాలేదు, అప్పుడాయనన్నారు " మహిళలను మీరు విస్మరించారు."

ఆయన ఇలా అన్నారు " మహిళలను భాగస్వాములను చేయకుండా మీరు విప్లవకర సైన్యాన్ని ఎలా తయారు చేయగలరు ? విప్లవోద్యమాన్ని ఎలా నిర్మించగలరు? మన దేశానికి స్వాతంత్ర్యాన్ని ఎలా సాధించగలరు?' అని ఆయన ప్రశ్నించారు. సైన్యంలో చేరటానికి శిక్షణ పొందటానికి మనదేశం కోసం పోరాడేందుకు మహిళలకు కూడా అవకాశం ఇచ్చి తీరాలి. అప్పుడు వారంతా అవాక్కయి పోయారు. ముఖాల్లో నవ్వులతో, మహిళలను ఎక్కడి నుంచి తీసుకురావాలని వారంతా ఆశ్చర్యపడిపోయారు. వారికి తెలిసిన మహిళలు-కార్మిక వర్గానికి చెందిన వారు, రబ్బరు తోటలలో పనిచేసేవారు-ఇంకా అలాంటి వారు-వారికి విద్య వుండటం కష్టం. వారు చివరికి బజారు వెళ్ళటానికి కూడా భయపడతారు.

అప్పుడాయన వారి ముఖాలవైపు చూసి, "ఇది చాలా అసాధ్యమైన ఆలోచన అని మీరు అనుకుంటున్నారు. ఇది అన్యాయమైన చర్య ఏదీ కాదు. మన స్వాతంత్ర్య పోరాటంలో ఎల్లప్పుడూ మహిళలు పాల్గొంటూనే ఉన్నారు. అయితే వారికి తగిన గుర్తింపు ఇవ్వలేదు. అయినప్పటికీ వేలాదిమంది మహిళలు ముందుకు వచ్చారు. అందువల్ల మీకు వారిని సమీకరించడమేమీ కష్టం కాదు. అయితే ముందుగా అలాంటి సైన్యాన్ని నిర్మించి అందుకు బాధ్యత తీసుకునేవాళ్ళు ఒకరు కావాలి.' అన్నారు.

సింగపూర్ ఇండియన్ ఇండిపెండెన్స్‌లీగ్ ప్రెసిడెంట్ వుండేవాడు. ఆయన నాకు మంచి స్నేహితుడు. అయనతో ఎప్పుడూ అంటూ ఉండేదాన్ని."దయచేసి నేతాజీని నాకు పరిచయం చేయండి, ఆయనతో మాట్లాడాలని వుంది" అనేదాన్ని. అప్పుడు ఆయన నేతాజీతో "మీకు నేను ఒకరిని అప్పగించ గలననుకుంటున్నాను. ఆ మరునాడే నన్ను పిలిపించారు. నాతో నేతాజీ ఐదారుగంటలపాటు మాట్లాడారు.'

ఆయన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, ఇతర దేశాలలో పోరాటాలని, వాటిలోనూ ఆ తర్వాత మహిళల పాత్రను ఆయన వివరించేవారు. మనదేశంలోని మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎంతగానో అవమానతలకు గురవుతున్నారని నాకు తెలుసు. వీటన్నింటినీ అధిగమించటానికి స్వాతంత్ర్యం అనేది తప్పనిసరి. అంతేకాదు, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా మహిళలు తమ హక్కుల కోసం, సమాజంలో తగిన స్థానం కోసం మహిళలు పోరాడవలసిందే. ఎందుకంటే పురుషులు అంత సులువుగా వాటిని మహిళలకివ్వరు. అనేక శతాబ్దాలుగా వారు తమ దారిన తాము వున్నారు. విదేశీ దండయాత్రలు తదితరాలు ఇందుకు సాకుగా చూపుతూ వచ్చారు. వారికిది ఏమాత్రం తగనిది.

→

తమహక్కులకోసం పోరాడేందుకు మహిళలకిదొక మంచి అవకాశాన్ని ఇస్తుంది అని అన్నారు. అప్పుడు నేను అన్నాను, " మీరు కేవలం ఒకరిని రిక్రూట్ చేసుకున్నంత మాత్రాన సరిపోదు. ఎందుకంటే ఇక్కడ నేను చాలా కాలం నుంచి ఉన్నాను. ఇక్కడ అనేకమంది విద్యావంతులు, ప్రగతిశీలురైన కుటుంబాల వారు వెళ్ళిపోయారు. ఇప్పుడు ఈ కుటుంబాలు మాత్రమే వున్నాయి" అని అన్నాను. అప్పుడాయన అన్నారు, " అలా కాదు మనకు ఉన్నదాంతోనే మన దేశం నిర్మాణం అయింది. ఇక్కడున్న మహిళలు ఉద్యమంలో భాగస్వాములవుతారు. రేపటినుంచి మీరు పని ప్రారంభించండి. మొదట మీకు ఒక ఆఫీస్ ఏర్పాటుచేస్తాను. అది ప్రధాన కార్యాలయంగా వుంటుంది. మీకు సొంత ఆఫీస్ సిబ్బంది ఏర్పాటవుతారు. అలానే మీకు రవాణాకు ఏర్పాటుచేస్తాను. వివిధ వర్గాల ప్రజలను వివిధ ప్రదేశాలలో కలుసుకొని మహిళలను ఇంటర్వ్యూ చేసి వారిలో ఎన్నుకోండి " అని చెప్పారు. ఆ మరునాటి నుంచే నేను పని ప్రారంభించాను.

ప్ర॥ ఆ సమావేశంతో నేతాజీపై మీకుఎలాంటిఅభిప్రాయంకలిగింది

జ॥ ఆయన చూపిన అత్యంత చిత్తశుద్ధి నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. ఆయన చెప్పినదంతా పూర్తిగా విశ్వసించే చెపుతారు. తాను చేయలేని పనిని ఎవరినీ చేయమని ఆయన కోరరు. అలాగే పనికి సంబంధించి హద్దులు లేవు.

ఆయన ఇలా అన్నారు, " నాకు తెలుసు, మీకు చెపుతున్న పని సాధారణమైంది కాదు, అది చాలా ప్రమాదకరమైంది, మీ అందరినీ గొప్ప త్యాగాలు చేయమని కోరుతున్నాను. ఒక విషయం హెచ్చరించదలచు కున్నాను. ఇందుకు సిద్ధపడినవారు మాత్రమే ఇందులోకి రావాలి. సందేహాలు, ప్రతిష్ట కోసం ప్రాకులాడే వారు చేరవద్దు" అని అన్నారు.

పని ప్రారంభించే ముందు మనం ముందుగా మహిళలను మాత్రమే కలుసుకుందాము. వాళ్ళతో పిచ్చాపాటీగా మాట్లాడి విషయాలు వివరించండి. అప్పుడు వారినుంచి స్పందన చూడండి.

కెప్టెన్ లక్ష్మీసెహగల్

ఆ తర్వాత మనం ముందుకు సాగవచ్చు. ఆ తర్వాత కొద్ది రోజులకు మేము కేవలం మహిళలతో ఒక సమావేశం ఏర్పాటు చేశాము. ఆ సమావేశానికి కనీసం ఐదువేలమంది మహిళలు వచ్చారు.

ప్ర॥ ఐదు వేలమంది మహిళలు వచ్చారా ?

జ॥ అవును.

ప్ర॥ మూడు రోజులలో ఐదు వేలమందిని సమీకరించారా ?

జ॥ అవును, అంతా సింగపూర్‌లో వున్న భారతీయులే. నేతాజీ ఇంగ్లీష్‌లో మాట్లాడారు. నేను దాన్ని ప్రత్యేకంగా వుండే తమిళంలో తర్జుమా చేసి చెప్పాను. అంటే ఎక్కువ సాహిత్యపరమైన పదజాలంతో గాకుండా ఇప్పుడు తమిళనాడులో మామూలు ప్రజలు మాట్లాడుకునే వాడుక భాషలో తర్జుమా చేసి చెప్పాను. ఇళ్ళలో అక్కలు, చెల్లెళ్ళతో, తల్లిదండ్రులు తమ పిల్లలతో మాట్లాడే వాడుక భాషలో చెప్పేసరికి అంతా నవ్వుతూ చప్పట్లు కొట్టారు. అప్పుడు నేతాజీ అన్నారు, " మీరు వాళ్ళకు ఏం చెప్పారు, అయితే మొత్తం వ్యవహారం ఆయనకు చెప్పలేదు. "మీకు తెలుసా మీ ప్రసంగాన్ని మరింత ఆకర్షించేట్లుగా మాట్లాడాలి. నేను వారికి ఆయా ప్రాంతాల మాండలికాలతో చెప్పాను, ఉదాహరణకు మనల్ని బ్రిటిష్ వాళ్ళు పాలిస్తున్నారు. మనం బానిసలుగా బ్రతుకుతున్నాము. మనం బానిసత్వం నుంచి విముక్తి పొందటానికి వారిని నెట్టివేయవలసిన సమయం ఆసన్నమైంది. అందుకోసమే ఐ.ఎన్.ఎ. ఏర్పడింది. మహిళలు కూడా ముందుకురావాలి, బండికి రెండు చక్రాలుండాలి, ఒకే చక్రంతో బండి నడవలేదు" అలా చెప్పాను (నవ్వులు).

అప్పుడాయన చెప్పారు "మహిళలుచాలా పెద్ద పాత్ర నిర్వహించవలసి వుండి, కేవలం భార్యలుగానో, తల్లులుగానో వుంటే సరిపోదు'అని సుభాష్ చెప్పారు. నేను అదంతా వారికి వివరించాను. మీరు కేవలం వంటింటికి పరిమితమై పిల్లలను చూసుకుంటూ మీ భర్తలకు వండి పెట్టడంతోనే సరిపోదు. మీరు సైన్యంలో చేరితే మీ భర్త చేరడు, అప్పుడాయనికి వంట అంటే ఏమిటో తెలుసుకుంటాడు, పిల్లలను చూస్తాడు"అని నేతాజీ అన్నారు. అయితే సైన్యంలో చేరటం అంటే విహార యాత్ర కాదని, అందులో అన్నీ కష్టాలే వుంటాయని వివరించారు.

మీరు చేరాలనుకుంటున్నారా అని ఆయన అడిగారు. అప్పుడు →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అధిక దిగుబడులు! అత్యధిక లాభాలకు నాణ్యమైన

విత్తనములు వాడండి

సుబ్బారెడ్డి అండ్ కో

బస్టాండ్‌రోడ్, గుంటూరు, ఫోన్: 320560

సుబ్బారెడ్డి అండ్ సన్స్

టి.టి.డి. కళ్యాణమండపం పైన, రాజాగారి తోట,

గుంటూరు, ఫోన్: 321 125

ప్రఖ్యాతి గాంచిన అన్ని రకముల కంపెనీ విత్తనములు లభించును

డిస్ట్రిబ్యూటర్స్: అంకూర్ సీడ్స్, అజిత్ సీడ్స్,

పయనీర్ సీడ్స్, సీడ్ టెక్ మరియు సీమా

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

గుంటూరు నగరానికి అతి దగ్గరగా విలువైన ఇండ్ల స్థలాలు

సక్రమమైన ధరలలో నమ్మకంగా అందించే సంస్థ.

సుమిత్రా నగర్

ఆదర్శనగర్

సులభ వాయిదాల పద్ధతిలో బుకింగ్

జరుగుచున్నవి.

శ్రీ జయలక్ష్మి హౌసింగ్ ఎంటర్‌ప్రైజెస్

9/1 అరండల్ పేట, గుంటూరు-2

ఫోన్ : 355949

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ముదిగొండ మండల ప్రజా పరిషత్

ఎం.పి.పి. ముదిగొండ, ఖమ్మం జిల్లా ఎం.డి.ఒ.

అభివృద్ధి కార్యక్రమాల వివరాలు

1. ముదిగొండ మండలంలో 661 మందికి 3వ విడత జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారునికి రు.75 చొప్పన 2నెలలకు రు.150 (మార్చి, ఏప్రిల్ కలిపి) 99,150 రూపాయలు పంచినారు.

2. 1997-98 ఆర్థిక సంవత్సరంలో ముదిగొండ మండల పరిషత్ పరిధిలో వల్లభిలో 100మంది, ముదిగొండలో 100మంది, సువర్ణాపురంలో 79మంది, ఖానాపురం 17, అమ్మపేట 49లబ్ధిదారులకు ఐ.ఆర్.డి.పి. క్రింద క్లస్టర్ గ్రామాలుగా డి.ఆర్.డి.ఎ.వారిచే ఎంపిక చేయుట జరిగింది.

3. 1997-98 ఆర్థిక సంవత్సరంలో షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ వారిచే గ్రామ సభలు నిర్వహించడమైనది.

4. 3వ దఫా జన్మభూమి కార్యక్రమంలో మండలంలోని సుమారు 20,370 అన్నిరకాల మొక్కలు పంచనున్నారు

5. మండలంలో ప్రస్తుతం డ్వాక్రా పొదుపు 13లక్షలు ఉండగా రివాలింగ్ ఫండ్స్ 8లక్షల 45వేలు ఉంది.

6. డ్వాక్రా క్రింద 1995-96సం॥లో ఐ.ఆర్.డి.పి. క్రింద గేదెలను కొనుగోలు చేయటమైనది.

7. మండలంలో 2వ విడత జన్మభూమి కార్యక్రమం క్రింద 23పనులకురు.28.65లక్షల విలువగల పనులకుగాను రు. 22.30లక్షల రూపాయల విలువగల పనులు పూర్తి చేయనైనది. మిగిలిన పనులు శరవేగంతో పూర్తి గావించబడుచున్నవి.

మహిళలు కొంతమంది చంటి బిడ్డలతో సహా వేదికవైపుకి చొచ్చుకొని వచ్చి "అవును మేము చేరతాము, మేము చేరతాము' ' అని అన్నారు. అద్భుతం, ఆ దృశ్యాన్ని ఎవరూ ఊహించలేదు. వారు చూపిన ఉత్సాహం అంతా ఇంతా కాదు. ఆ ఉత్సాహం అలాగే కొనసాగింది. ఎక్కడ భూమి మీద నిలవలేదు. సైన్యంలో చేరడానికి తండోపతండాలుగా వచ్చారు. వయస్సు రీత్యా కొంత మందిని మేము తిరస్కరించాము. దాదాపు 40 ఏళ్ళు సమీపిస్తున్న పదిమంది మహిళలు వచ్చి సైన్యంలో చేరవలసిందేనని పట్టుబట్టారు. వద్దన్నావినలేదు. మీరు యుద్ధం చేస్తుంటే మీకు వంట ఎవరు చేస్తారు? ఆపని మేము చేస్తాము అంటూ చివరకు సైన్యంలో చేరారు. అంతేకాదు వారు కూడా ఖాకీ దుస్తులు ధరించి ఉదయాన్నే వంటకున వెళ్ళే ముందు పెరేడ్‌కు వచ్చేవాళ్ళు. వారు తుపాకులు పేల్చడం నేర్చుకున్నారు. మాతో పాటు అడవులకు వచ్చారు. అక్కడ కూడా వీలైన విధంగా వారు మాకు వంటచేసి పెట్టారు. ఏమీ వండలేకపోతే నీళ్ళు కాచి అందులో కొంచెం ఉప్పు, కొంచెం టీ పొడి వేసి ఇచ్చేవాళ్ళు. నిజంగా వాళ్ళు చాలా అద్భుతంగా పనిచేశారు. ఎలాంటి ఆటంకాలు చెప్పకుండా మాతో ఉన్నారు. వాళ్ళంతా ఇప్పుడు చనిపోయారు. ఐదారేళ్ళ క్రితం నేను తమిళనాడు వెళ్ళినప్పుడు, తంజావూరుజిల్లాలో వారిలో ఐదారుగురిని నేను చూశాను. అంతా బాగా పెద్దవాళ్ళయ్యారు. కాటరాక్ట్ మూలంగా చూపులేక, ఆర్థరైటిస్‌తోనూ, పేదరికంతోనూ బాధపడుతున్నారు. అప్పుడు వాళ్ళు జైలుకి వెళ్ళారు కూడా. ఇప్పుడు వాళ్ళకు పెన్షన్ రావటంలేదు. నేను సంబంధిత బాధ్యులకు అనేక ఉత్తరాలు వ్రాశాను, పోట్లాడాను. అయినా ఫలితం దక్కలేదు. వాస్తవంగా అప్పట్లో ఐ.ఎన్.ఎ.లో చేరిన వారికి కొంతమంది పెరిగిన పిల్లలు కూడా వున్నారు. వారిలో కొంతమంది భర్తలు కూడా ఐ.ఎన్.ఎ.లో చేరారు.

ప్ర॥ ఆ మహిళలు దేనికోసం పోరాడారు? స్వాతంత్ర్యంకోసమా, మాతృదేశం కోసమా?

జ॥ చూడండి ప్రధానంగా తాము మనుషులమేనన్న భావన వారిలో కల్పించటం జరిగింది. ఇక్కడ చేరక ముందు వారు పశువుల్లాగా చూడబడ్డారు. నేను ఇంతకుముందే చెప్పాను, భారతదేశం నుంచి ఆకర్షణీయంగా మహిళలను తీసుకువెళ్ళారు. టీ ఎస్టేట్లలో వాటి యజమానులను అంటే 'తెల్లదొరలనే' కాదు, అక్కడ పని చేసే సూపర్‌వైజర్లను సంతృప్తి పరచటానికి వీరిని ఉపయోగించుకునేవాళ్ళు. ఇందులో చేరాకనే మొదటిసారిగా వారినీ వ్యక్తులుగా గుర్తించారు. యజమాని డబ్బు సంపాదన కోసమే పని చేయటంగాకుండా దేశానికి ఉపయోగపడే మనుషులుగా ఉండాలని భావించారు. ఇది వాళ్ళ మనసులపై అద్భుతమైన ప్రభావాన్ని చూపింది.

ప్ర॥ ఐ.ఎన్.ఎ. లో అత్యంత అధికంగా వున్న మహిళల సంఖ్య ఎంత ?

జ॥ దాదాపు పదివేలమంది మహిళలున్నారు. అదనంగా మరో 200 మంది సభ్యులున్నారు.

ప్ర॥ ఉచ్ఛదశలో వున్నప్పుడు 60 వేలమంది పురుషులున్నారా ?

జ॥ అవును.

ప్ర॥ వచ్చిన మహిళలంతా ఎక్కువగా నిరక్షరాస్యులేనా ?

జ॥ దాదాపు ఎక్కువ మంది నిరక్షరాస్యులే.

ప్ర॥ వాస్తవంగా వారిని చేర్చుకోవటానికి ఎలా తిరిగారు ?

జ॥ చూడండి. అప్పటికీ ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ చాలా బలంగా ఉండింది. ప్రతి పేట, ప్రతి వీధిలో ఆఫీస్ ఉంది. మహిళలను సమావేశాలకు పురుషులు తీసుకువచ్చేవారు. ఒక్కొక్కసారి స్త్రీ, పురుషులతో కలిసి పెరేడ్‌లు నిర్వహించేవాళ్ళం. అప్పుడు వాళ్ళు ఆసక్తిగా పాల్గొనేవారు. తమ సంస్థ కూడా మొత్తం జరుగుతున్న కార్యక్రమంలో భాగమేనని వారు భావించేవారు. మొదట ఇంటింటికీ తిరిగాము. మొదట నేను అలాగే తిరిగాను. ఆ తర్వాత నేను మలయా, కౌలాలంపూర్, పెనాంగ్ తదితర ప్రాంతాలన్నీ పర్యటించాను.

ప్ర॥ అన్ని వేలమందిని ఐ.ఎన్.ఎ.లో చేర్చుకోవటానికి ఎంత కాలం పట్టింది ?

జ॥ ముందుగా అందరినీ రిక్రూట్ చేసుకొని మూడు నెలలపాటు ప్రాథమిక శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత శిక్షణా శిబిరం విడిచి ముందు శ్రేణికి వెళ్ళేవారు. ఇప్పుడు పదాతి దళాలు తీసుకునేలాంటి శిక్షణనే వారు తీసుకొనేవారు. ఆయుధాలు వినియోగించటం, పటాలను చూడటం, చిన్న చిన్న యుద్ధతంత్రాలు తెలుసుకోవటం నేర్చుకున్నారు.



నేతాజీ తాత్కాలిక ప్రభుత్వం

స్త్రీ పురుషులతో కలిసిన సైనిక బెటాలియన్ ఏర్పాటు చేయలేదు. ఎందుకంటే మరిన్ని సమస్యలు తేవచ్చునని భావించి అలా చేయలేదు. అయితే యుద్ధరంగానికి వెళ్ళినప్పుడు అంతా కలిసే పని చేసేవారు. అనుమతించినప్పునప్పుడు మాత్రమే మహిళలు ఇళ్ళకు వెళ్ళేవారు. అదీ ఒక్కరోజు మాత్రమే అనుమతించేవారు. వారికి ఇళ్ళు కూడా పూర్తిగా సరైన ఇళ్ళు వుండేవి కాదు. చాలా మంది కుటుంబ సభ్యులు ఐ.ఎన్.ఎ.లోనే వుండేవారు.

ప్ర॥ ఇదంతా చూసి జపాన్ వారు ఏంచేశారు ?

జ॥ జపాన్ వారు దీన్ని గట్టిగా వ్యతిరేకించారు. వారికి ఇదంతా కొత్త విషయంగా ఉండేది. ప్రధానంగా వారు తమ విలువైన వస్తువులను వేటినీ మహిళలకు ఇవ్వడానికి అంగీకరించేవారు కారు. చివరకు వారితో పోట్లాడి మేము ప్రత్యేకంగా మహిళా రెజిమెంట్‌ను ఏర్పాటు చేసుకున్నాము. మాకు కావలసినవన్నీ కొనుగోలు చేశాము. చివరకు ఆయుధాలు కూడా. డచ్‌కి చెందిన తుపాకులు బోలెడన్ని తెచ్చుకున్నాము. వాటిలో చిన్నవి వున్నాయి. వాటిని జపాన్ వారు వినియోగించలేరు. ఐ.ఎన్.ఎ.లో చేరిన పురుషులు మాకు ఎంతో సహాయంగా వుండేవారు. మా ఇన్‌స్ట్రక్టర్లందరినీ నేతాజీ స్వయంగా ఇంటర్వ్యూ చేశారు. నేతాజీ వారికి ఇలా చెప్పారు, "వారికి తగిన విధంగా క్రమశిక్షణ నేర్పండి, అయితే ఎలాంటి అనభ్యపదజాలం ఉపయోగించరాదు. వాళ్ళను మీ సోదరీమణుల్లాగా, కుమార్తెలుగా భావించండి" అని చెప్పారు. వాస్తవంగా ఇన్‌స్ట్రక్టర్లు అలాగే వ్యవహరించారు. ఎంతో చక్కటి ప్రవర్తన ప్రదర్శించేవారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు లేవు. నిజంగా ఇదంతా ఊహించలేము. కుటుంబాల నుంచి ఏళ్ళ తరబడి దూరంగా ఉన్న సైనికులున్నారు. మమ్మల్ని జపాన్ వారినుంచి రక్షించాలని సైనికులకు నేతాజీ చెప్పేవారు. మాకు ఎలాంటి అగౌరవం లేకుండా చూశారు.

ప్ర॥ సైన్యంలో పని చేసినందువల్ల మహిళల జీవనంలో ఏమైనా మార్పు ఉందా ?

జ॥ అవును, ఉంది. అది వారిని మరింత స్వతంత్రులుగా తయారుచేసింది. పిరికివాళ్ళలాగా ఉండకుండా తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేయటానికి తోడ్పడింది. సైనిక శిక్షణ ఎంతో ఆత్మవిశ్వాసాన్ని వారిలో పెంపొందించింది.

ప్ర॥ వారికి వేతనాలు చెల్లించారా ?

జ॥ అవును అయితే నామమాత్రంగా దానితో మీరు గట్టిగా ఒక సబ్బును కొనుగోలు చేయవచ్చు. స్త్రీ, పురుషులకు ఒకే విధమైన వేతనాలు ఉండేవి. ఐ.ఎన్.ఎ.లో అన్నదమ్ములు, తండ్రులు ఉన్నట్లయితే ఆదివారాలలో వారు వచ్చి చూడటానికి అనుమతించేవారు. అక్కడే అందరికీ భోజనం. స్థానిక ప్రజలమీద ఐ.ఎన్.ఎ., రాణీ ఝాన్సీ రెజిమెంట్ల ప్రభావం చాలా గొప్పగా వుండేది.

ప్ర॥ మీ రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాలు మందకొడిగా ఉండేవని ఎందుకు అన్నారు ?

జ॥ ఆ సమయంలో ఏ మాత్రం క్రియాశీలంగా ఉండేవికాదు. 1936 నాటి చరిత్రను అంగీకరించారు. దానిపట్ల గౌరవం ఉంది. సగానికి పైగా అంటే 75 శాతం మన స్వరాజ్య ది డిమాండ్‌ను సాధించాము. మరో 25 శాతం సాధించాల్సి ఉంది. నెమ్మనెమ్మదిగా అదే సాధించుకుందాము అని ఆనాడు కాంగ్రెస్ భావించింది.

రాణీఝాన్సీ రెజిమెంట్: ఇన్‌సెట్‌లో కెప్టెన్ లక్ష్మి

నిజంగా అప్పటికి రాజకీయాలలో వు తగ్గిపోయింది. ఫాసిస్ట వ్యతిరేక ఫ్రంట్ నిధుల సేకరణ, స్పెయిన్, చైనాలకు వెళ్ళటానికి వలంటీర్లను సమీకరించటం చేశాము. నేను కూడా వైద్య బృందంతో చైనా వెళ్ళాను.

ప్ర॥ అప్పుడు ఇక్కడ ఫాసిస్టు వ్యతిరేక కార్యకలాపాలున్నాయా ?

జ॥ అవును, మీకు తెలుసా? జవహర్‌లాల్ నెహ్రూయే ఆ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారు. అధికారాన్ని అంగీకరించం ఆయనకు ఇష్టం లేదు. ఎంతో అసంతృప్తి వ్యక్తం చేసేవారు. కాంగ్రెస్ మంత్రులు వివిధ రాష్ట్రాలలో పనిచేసేవారు. అందువల్ల అలాంటి రాజకీయ కార్యకలాపాలు అంతగా లేవు. అప్పటికే కమ్యూనిస్టులు చురుకుగా ముందుకు వచ్చారు. మొదట వారు కాంగ్రెస్‌లోనే సోషలిస్ట్ బ్లాక్‌గా వుండి పనిచేశారు. ఎ.కె.గోపాలన్ తదితరులు పార్టీలో చేరారు. మొదట వారిపైన విపరీతమైన ఒత్తిడి వుండేది. సేలం జైలులో కాల్పులు జరిగాయి. అనంతరం కేరళ, ట్రావన్కూరులో జరిగాయి. మేము యువతరంగ్రూపుగా చర్చలు సాగిస్తుండేవాళ్ళము. వాస్తవంగా →

అప్పటికి మేము కాంగ్రెస్ లేదా రాజకీయ పార్టీ సభ్యులం కాదు. అయినప్పటికీ కాంగ్రెస్‌తోనే ఉన్నాము. వారంతా మంత్రులై బ్యూరోక్రసీ పంథాను అనుసరిస్తూ మమ్మల్ని తీసివేశారని మేము భావించాము. అనంతరం ఫాసిజం ప్రమాదంపై మేము చర్చలు జరిపేవాళ్ళము. మేము కొంత నిధిని కూడా సేకరించాము. అది ఎంతోలేదు.

ప్ర॥ మీరు కొంచెం వెనక్కు వెళ్ళగలరా! అదే మీరట్ కుట్ర కేసు మొత్తం గాంధీ సిద్ధాంతమైన అహింసా వాదాన్ని మార్చి వేసిందని, అప్పటి మీ వ్యక్తిగత రాజకీయాలలో ఊపు తగ్గిందని చెప్పారు. అయినప్పటికీ ఏదో ఒకటి మీ మనసులలో స్థిరపడిపోయింది. అంటే అప్పటి రాజకీయాలకు అనుగుణంగా స్పందించారు. ఈ పరిస్థితి మిమ్మల్ని దేశం విడిచి వెళ్ళటానికి ప్రోత్సహించిందా ? మీరు రాజకీయంగా ఎక్కువగా శ్రద్ధ వహించారా ? అలాంటప్పుడు దేశం వదిలి సింగపూర్ వెళ్ళటం మరింత కష్టం కాలేదా ?

జ॥ నేను ప్రత్యక్షంగా రాజకీయాలలో పాల్గొని వుంటే (కొంచెం ఆగి) బహుశా వెళ్ళేదాన్ని కాదేమో. అప్పటికే రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. ఆసమయంలో నాకు అవకాశం వచ్చింది. ఇక్కడ ఏదో ఒకటి జరుగుతుంది, మనం ఎదురుచూస్తున్న అవకాశం ఏదో వచ్చిందనుకున్నాను... అయినా యిక్కడేమీ జరుగదు... వ్యక్తిగత సత్యాగ్రహాలు, నాయకులను జైళ్ళలో పెట్టారు... ఇక్కడ ఏమీలేదు... ఎక్కడికైనా వెళ్ళి నేను నాకు నచ్చిన జీవితం జీవించవచ్చునని భావించాను.

ప్ర॥ మీరు జాతీయ రాజకీయాలలో పెద్దగా పాల్గొనలేదని అప్పటికే స్పష్టమైంది ?

జ॥ అవునవును.

ప్ర॥ జరుగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొనలేనని ఎక్కడ మీకు అనిపించింది ?

జ॥ ఎప్పుడూ అవకాశం వుందనే నేను భావించాను. అయితే ఏదీ స్పష్టంగా నిర్ణయించుకోలేదు. ప్రధానమైనదేమంటే ఆనాడు భారత దేశంలోని కమ్యూనిస్టులు ఎవరితోనూ సన్నిహితంగా మెలిగే అవకాశం కలగలేదు.

ప్ర॥ మీరు ఎప్పుడూ ఎ.ఐ.డబ్ల్యు.సి. లో చురుకుగా వుండి 'ఏజ్ ఆఫ్ కాన్సెంట్' బిల్లుపై ప్రసంగించేవారు కదా. ఈ మహిళా సమస్యపై ఇంకా ఏమైనా ఆలోచించేవారా ?

జ॥ జాతీయ సమస్య నుంచి మహిళల సమస్యను నేను వేరుగా ఏనాడూ చూడలేదు. ఎప్పుడూ ఒకటి పరిష్కారమయితే మరొకటి పరిష్కారం అవుతుందని, ఒక దానితో మరొకటి ముడుపడివుందని నేను భావించాను. ఇప్పటికే నేను మన సమాజంలోని సాంఘిక, ఆర్థిక వ్యవస్థతోనే సమస్య ముడిపడి ఉందని భావిస్తున్నాను.

ప్ర॥ లింగ సమస్యను మీరు వేరుగా చూడటంలేదా ?

జ॥ నేను అలా భావించటంలేదు.

ప్ర॥ మరిమీరు అందుకోసం పని చేశారు. అయితే రెంటికోసం పనిచేశారు కదా?

జ॥ అవును, అయినప్పటికీ నేను రెంటినీ వేరుగా చూడటంలేదు. ఒకదాని కోసమే పని చేస్తాను.

ప్ర॥ మీరు విప్లవం కోసం తదితర పరిణామాలకోసం చూడటం లేదా ?

జ॥ కాదు, కాదు. మహిళలకు సంబంధించిన సమస్యలపై పని చేయాలి, ఎల్లకాలం మహిళలను గురించి మాట్లాడుతూనే ఉన్నాము. ఇతర సమస్యలపైన ఇప్పుడు పని చేయాలి. ఇప్పుడున్న తరహా ప్రభుత్వం, జాతీయ విధానం పోవాలి.

ప్ర॥ మీరు 1945లో కల్నల్ సెహగల్ నుంచి దూరంగా వెళుతున్నా మళ్ళీ కలిసి జీవించగలమని భావించారా ?

జ॥ దాదాపు అలాగే భావించాను. నాకంటే ఆయన ఎక్కువగా స్పందించి నిర్ణయం తీసుకున్నారు (నవ్వులు). మహిళలకు గౌరవంఇదంతా పనికిమాలినదే, మనం నిలకడలేని మనస్తత్వం గల వాళ్ళము. కనీసం నేను (నవ్వులు) ఆయన పురుషాధిపత్య కాదు. లేకపోతే నేను అలాంటి వ్యక్తిని వివాహం చేసుకొని వుండేదాన్ని కాదు. జీవితం పట్ల ఆయన అభిప్రాయం చాలా భిన్నంగా వుంటుంది. ఆయన అందరిలాంటి సైనిక అధికారి కాదు.

ప్ర॥ ఆయన రాణీ ఝాన్సీ రెజిమెంట్ కోసం పని చేశారా ?

జ॥ అవును. అన్నీ ఆయన ద్వారానే మేము నిర్వహించాము. ఆయన సైనిక సెక్రటరీగా ఉన్నందున మేము అలా చేశాము. ఆయనకంటే కొంచెం తక్కువ ర్యాంక్‌లో వుండాలని ఆయన కోరేవారు (నవ్వులు). ఆయన ర్యాంక్‌లను నిర్ణయించారు. ఏర్యాంక్ ఇవ్వాలని నేతాజీ అడిగారు. కెప్టెన్ అయితే మంచిది అన్నారు. అప్పుడాయన మేజర్‌గా ఉండేవారు. నేను ఎక్కువ అనుభవం పొందాలన్నదే ఆయన సూచనకు కారణం. ఆయన ఇంకా ఇలా చెప్పారు. ఇండియాలో కెప్టెన్ అంటే ఎక్కువ ర్యాంక్ అని భావిస్తారని చెప్పాను.

ప్ర॥ గృహ నిర్బంధం ఉన్న 9 నెలల కాలంలో ఏం చేశారు ?

జ॥ నిజంగా అది విషాదమే. నేను ఎన్నో వ్రాశాను. అయితే ప్రతి పేపరు తీసుకు వెళ్ళిపోయారు. నా అనుభవాలను చిత్తు కాగితాలపైనే వ్రాశాను. అదంతా పట్టుకు పోయారు.

ప్ర॥ ఇప్పుడు మీ జీవితంలో నిజంగా మిమ్మల్ని మీరు నష్టపరుచుకోవాలంటే ఏం చేస్తారు?

జ॥ నేను నిద్రపోతాను (నవ్వులు) లేదా నిజంగా ఇప్పుడు నేను అనుభవించాలనుకునే సౌఖ్యం ప్రతిరోజు ఐదారుగంటల పాటు చదవాలన్నది. అది నాకు సాధ్యం కావటం లేదు. అందువల్ల నేను ఎక్కువ విషయాలను తెలుసుకోలేకపోతున్నాను. చదవవలసింది ఎంతో ఉంది. రాజకీయాలు, మహిళలు. ఇంకా అనేక అంశాలపై చదవవలసిన పుస్తకాలున్నాయి. కానీ నాకు చదవటానికి సమయం లభించటం లేదు. ○

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

ఘనమైన విద్యార్థులను చేర్చుకొని ఇంటర్మీడియట్‌లోను, **EAMCET** లోను స్టేట్‌ర్యాంకులు, అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న అగ్రగామి విద్యా సంస్థ

సిద్ధార్థ గుంటూరు

1997 ఇంటర్‌లో స్టేట్ 2nd, 19th, 22nd, 24th ర్యాంకులు, బిట్స్ పిలానీలో అత్యధిక సీట్లు సాధించిన మా విద్యార్థులకు శుభాకాంక్షలు

స్టేట్ 2nd ర్యాంక్ (M.E.C.) **సిహెచ్. వేణుమాధవి**	స్టేట్ 19th ర్యాంక్ (M.P.C.) **వి. విజయ్‌కుమార్**
స్టేట్ 22nd ర్యాంక్ (Bi.P.C.) **ఎం. సునీల్**	స్టేట్ 24th ర్యాంక్ (Bi.P.C.) **హెచ్. విద్య**

1996 ఇంటర్‌లో

జి. రాజ్‌కుమార్ — స్టేట్ 15th ర్యాంక్ (Bi.P.C.)

వి. మాధవ్ — స్టేట్ 29th ర్యాంక్ (M.P.C.)

1995 ఇంటర్‌లో

కె. సుజన్‌రెడ్డి స్టేట్ 5th ర్యాంక్ (Bi.P.C.)	**జి. మోహన్ కృష్ణ** స్టేట్ 6th ర్యాంక్ (Bi.P.C.)	**ఎన్. రామకృష్ణ** స్టేట్ 7th ర్యాంక్ (M.P.C.)	**టి. సంపత్‌కుమార్** స్టేట్ 10th ర్యాంక్ (Bi.P.C.)

డైరెక్టర్ **ఎం. రామారావు** M.Sc.

అత్యాధునిక సొంత హాస్టల్ భవనాలు గల అగ్రగామి విద్యా సంస్థ

సిద్ధార్థ గుంటూరు

బాలుర రెసిడెన్షియల్ కళాశాల
చినకొండ్రుపాడు, గుంటూరు
ఫోన్స్: 288238, 288364.

బాలికల రెసిడెన్షియల్ కళాశాల
రింగ్‌రోడ్, గుంటూరు.
ఫోన్స్ : 350025, 350428.

ప్రగతిపథంలో అవనిగడ్డ గ్రామపంచాయతీ

అవనిగడ్డ, కృష్ణాజిల్లా.

కేసన యానాది రావు, సర్పంచ్

సర్పంచ్: కేసన యానాది రావు

టి.వాసుదేవ కుమార్, ఇ.ఒ.

మెంబర్లు

శ్రీమతి కంచర్ల కృపావరం	1వ వార్డు
శ్రీమతి రేపల్లె లక్ష్మి బాలమ్మ	2వ వార్డు
శ్రీమతి మంత్రాల లక్ష్మీ వరసమ్మ	3వ వార్డు
శ్రీ మెగావతు గోపి	4వ వార్డు
శ్రీ మైలా నాగేశ్వరరావు	5వ వార్డు
శ్రీకోటగిరి సత్యనారాయణ	6వ వార్డు
శ్రీమతి చెన్ను నాంచారమ్మ	7వ వార్డు
శ్రీరేపల్లె రామారావు	8వ వార్డు
శ్రీమతి దివి ఝాన్సీ	9వ వార్డు
శ్రీ ఆది శ్రీనివాసరావు	10వ వార్డు
శ్రీచింతలపూడి వెంకటేశ్వరరావు	11వ వార్డు
శ్రీపాకెర్లపూడి నాగేశ్వరరావు	12వ వార్డు
శ్రీషేక్ అబ్దుల్లా	13వ వార్డు
శ్రీ నలకుర్తి రాజమోహనరావు	14వ వార్డు
శ్రీమతి కొౌతరపు అచ్చమ్మ	15వ వార్డు
శ్రీ సైకం పరమేశ్వరరావు	17వ వార్డు
శ్రీపెడసన గంటి మల్లిఖార్జునరావు	18వ వార్డు
శ్రీదాసి భిక్షం	19వ వార్డు
శ్రీబడే మధుసూదనరావు	20వ వార్డు

నూతన పాలక వర్గం ఏర్పడిన తర్వాత ఇంతకు ముందు పంచాయతీవారితో వసూలు చేసే ఆశీలు పాట గత 2సంవత్సరముల నుండి పబ్లిక్ ఆక్షన్ ద్వారా రు. 2లక్షలు గ్రామపంచాయతీకి సంవత్సర ఆదాయాన్ని పెంచడం జరిగినది.

8లక్షల రూపాయలతో పార్కు వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయటం జరిగింది.

పార్కు వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా సంవత్సరానికి సుమారు 2లక్షల ఆదాయాన్ని పంచాయతీ ఏర్పాటు చేసుకొనటం జరిగినది.

జె.ఆర్.వై. నిధుల క్రింద నాలుగు ఫర్లాంగుల తారు రోడ్డుకి సుమారుగా 3,50,000/- ఎస్టిమేట్‌తో మూడు వంతులు వర్క్ పూర్తి అయినది.

జన్మభూమి కార్యక్రమం క్రింద పంచాయతీ నిధులతో సుమారుగా లక్షరూపాలయతో రోడ్డు నిర్మాణం.

గ్రామపంచాయతీ జనరల్ ఫండ్స్‌తో పంచాయతీ పరిధిలో సుమారు 10లక్షల రూపాయలతో యాభై రోడ్ల నిర్మాణం చేయడం జరిగింది.

సుమారు 35 మంచినీటి పంపు సెట్లు పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఆశయాలు:

పంచాయతీ ఆఫీసు ఎదురుగా సుమారు 6లక్షల రూ॥లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి.

గ్రామపంచాయతీ పార్కుని అభివృద్ధి పరచాలి.

పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్ నందు పక్కాడ్రెయిన్ నిర్మాణం చేపట్టాలి.

1997-98నుండి పంచాయతీ పరిధిలో వివిధ పనులు 6లక్షల 50వేల విలువతో టెండర్లు పిలిచి ఖరారుచేయడం జరిగింది.

1997-98 జె.ఆర్.వై. నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయ భవనం పై అంతస్తు నిర్మాణం చేయాలి.

పంచాయతీలో పారిశుధ్యాన్ని త్వరిత గతిన తరలించడానికి ట్రాక్టర్ కొనుగోలు చేయాలి.

శ్రీ కె. సురేష్ బాబు	జూనియర్ అసిస్టెంట్ A1
శ్రీ టి. శ్రీనివాసరావు	జూనియర్ అసిస్టెంట్ A2
శ్రీమతి పి. శైలజ కుమారి	జూనియర్ అసిస్టెంట్ A3
శ్రీ కె. వెంకటరత్నం	శానిటరీ ఇన్‌స్పెక్టర్

శ్రీ టి. వాసుదేవ కుమార్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

మరియు సిబ్బంది

ESTD : 1992 | ✆ 541769

EXCEL

OPP. T.S.R. COMPLEX, DWARAKANAGAR, VISAKHAPATNAM - 16

STATE 17th RANK
HT. NO. 1809250
(ENGINEERING)

STATE RANKER K. VAMSI KRISHNA & PARENTS WITH DIRECTOR

STUDENT : I , K. Vamsi Krishna Student of EXCEL Classes am thankful to the Faculty and Director for imparting good coaching in achieving my 17th Rank. I have taken EAMCET Coaching at EXCEL and no where else.

PARENTS : My Son Mr. K. Vamsi Krishna has taken EAMCET coaching in EXCEL Classes. For securing his remarkable 17th Rank in Engineering, the efforts put in by the Faculty of the institution along with motivation and personal attention paid to my son are responsible. Entire credit goes to EXCEL institution and no other institution can claim regarding his EAMCET success.

K.V.S. Krishna Appa Rao
Scientist, NSTL, VSP

The Institute which created History of sorts by achieving 17th Rank (EAMCET '97-Engg.) on its own

DOES IT ONCE AGAIN AT C.M.C. (VELLORE) & KCET'97

Selected at CMC (Vellore) — MEDICAL

C. JOLLY

KCET (ENGG.) — ALL INDIA 99th RANK

S. TIRUMAL MADHAV

All India 181 Rank — KCET (ENGG.)

A. SHYAM KRISHNA

All India 230 Rank

V. PADMANABHA RAJU

OUR EAMCET - 97 RANKERS

Name	H.T. No.	Rank
G.V. Rao	2822038	243
S. Tirumala Madav	1237322	353
M.V.S. Subrahmanyam	1804193	396
R.A. Gurunadha Rao (BC.D)	1802051	454
Geetu Ambwani	1805222	608
Md. Ahmad	2822144	706
P.L. Srinivasa Kumar (BC.B)	1806026	856
M.Ramesh	1801067	891
A. Amareshwar	2827142	1112
V. Jagadesh	1807123	1131
B. Ravi Kiran Kumar	1805190	1175
P. Kiran	1805138	1198
K. Vedavathi	2825133	1306
J.V.R.N. Ravindra	1809036	1324
V. Padmanabha Raju	1811465	1504
M.I. Sharif	1817127	1786
K.V.R. Prasanth (CAP)	1811012	1793
V.S. Chakravathy	1804045	1795
K. Rama Devi (BC .D&W)	2824116	1813
P.S. Raghavendra	1811020	1829
A. Siddharth	2825254	1876
C.K. Sachdev	1819144	1912
A. Shyam Krishna	1811228	1930
T.S.R. Perumall (BC.D)	2828012	1985
N. Tulasi Kumar (BC.B)	1801268	2194
V.V. Sunitha	2824097	2205
V.B.V.A. Rama Raju (BC.D)	2820050	2521
S. Pradeep Kumar (BC.D)	2822120	2527
L. Murali Krishna	1809122	2581
T. Sreedhar (BC.A)	2824019	2610
T. Srinivas (BC.A)	2827153	2620
A.R.S. Varma	1810186	2700
P. Nirupama	1814118	2715
C.V.V. Padmaja (BC.A & W)	2826002	2721
Uday Banerjee	1802084	2803
S. Gautam (BC.A)	1812196	2908
K. Murali Krishna	1808130	2914
G. Sivarama Krishna (BC.D)	1221442	2980
R. Diwakar (BC.D)	3811009	3124
Y. Maruti Shankar	1810260	3451
P. Vamsi Krishna	1813234	3629
I.V.R. Srinivas	1801420	3783
G. Praveen (BC.B)	1811232	3839
P. Dharma Raju	1804067	3855
Ch. Meena Bhavani	1810201	4157
M.K. Lavanya	1801276	4169
B.S.K. Raja (BC.D)	2827106	4225
M.S.S.S.S.N. Murthy	2811301	4423
M. Kalpana Rani (BC.A & W)	1816222	4596
S. Satyanarayana Murthy (BC.B)	2824048	4588
K. Naresh	1806067	4741
S. Ravi Kumar (SC)	2825024	4852
B. Vamsi Krishna	1805223	5152
Ch. Saritha (BC.D & W)	1804327	5235
K. Vekata Shivacharan	1811562	5294
J. Gautam (BC.D)	2827188	5304
N. Muralidhar (BC.A)	2823033	5324
D. Madhu Vivekanand (BC.C)	1808044	5389
V.V.S.N. Kishore (BC.B)	1805039	5456
T. Kranthi Kumar	1806162	5566
N.V. Suresh Chandra	1812365	5569
G. Somasekhar (BC.D)	1801495	5597
Devindra Pal Singh (CAP)	1805091	5724
U. Anand (CAP)	1806035	5891
C. Jolly (W)	2827034	5948
V. Girish Ram	1811335	6016
Y.S. Srikar	1811133	6241
P. Ravi	1804113	6546
P. Ram Kumar	1815008	6568
B. Sunandha (BC.D & W)	2821212	6591
O. Vidyavathy (W)	1808030	7224
T. Santhi (SC & W)	2825113	7246
A. Uday Kumar	1214564	7249
Y. Kalyani (W)	1811252	7539
T. Sai Krishna	1801039	7852
K. Surekha (BC.B & W)	1805132	7887
Ch. Aravinda (BC.B&W)	2828178	7990
S.M. Rehman	1817487	8017
B.V.S. Padmaja (W)	1819083	8187
R. Pratap (BC.A)	2821265	8572
A.L. Jhostna (W)	2811093	8958
P. Sreedhar (BC.A)	1801208	9030
M.V. Ramesh Naidu(Staff)	1811064	9150
T. Sreedhari (BC.A & W)	2828014	9198
D. Lavanya (BC.D & W)	1806247	9440
K. Sree (W)	1814156	10343
R. Diwakar(BC.D)	3811009	10475
K. Sarat Kumar	1806119	10554
K. Kireeti	1809106	10557
C. Sree Kamal	1804050	10587
Y. Srikanth	1805113	10791
P.K. Elisha	2826192	11020
G. Indira (Staff)	1801361	11297
Syam Sundar Karunakaram	1811389	11494
M.Kiran Kumar	2822119	11853
P.S. Vijay Anand (BC.A)	1811350	11886
D.N.S.S. Pramod (SC)	2826303	12608
V. Ranjani (SC & W)	2811007	13174
S. Rajesh Kumar (SC)	2823083	13175
M. Nagaraju (SC)	1810049	13269
M. Jagan (SC)	1804009	13393
Y. Kusuma (SC & W)	1809004	13798
Meghana Mohana (SC)	2824136	13913
G. Prathima (SC & W)	1805076	14502
N. Srujana (SC &W)	1804429	14573
T. Praveen Kumar(SC)	1806120	14901

ADMISSIONS OPEN FOR I INTER + EAMCET'99 | II INTER + EAMCET'98 | LONG TERM EAMCET '98

IIT '99 | AIIMS '99 | IIT '98 | AIIMS '98

కదులుదాం రండి మనం...
సాక్షర సమాజాన్ని నిర్మించేందుకు

చదువరులకు, చదువుకోగోరే వారికి అక్షర ప్రకాశం విజ్ఞప్తి!

సాక్షరతా సమాజాన్ని నిర్మించే కృషిలో భాగంగా "చదువుకున్న వ్యక్తి- దేశానికి శక్తి" అంటూ "ఇల్లాలు చదువు - ఇంటికి వెలుగు" అన్న సందేశంతో " అందరికీ విద్య- అందరిదీ బాధ్యత" అన్న నినాదంతో ప్రజా ఉద్యమంగా సాగిన "అక్షర ప్రకాశం" తన తొలి మజిలీలో ముచ్చటగా 3వాచకాలను సంపూర్తి చేసింది.

దరిమిలా 36 శాతంగా వున్న జిల్లా అక్షరాస్యత 42శాతానికి పెరిగింది. గ్రామీణ అక్షరాస్యత 20నుండి 27 శాతానికి పట్టణ అక్షరాస్యత 45నుండి 57 శాతానికి చేరింది. నిరక్ష రాస్యులలో మనో ధైర్యం పెంచడమే గాక, చదువుకోవాలన్న తృష్ణను ఎల్లెడలా ప్రోది చేయగలిగింది.

"తిరిగి అక్షరాస్యతే అభివృద్ధి" అన్న నినాదంతోనూ అక్షరాస్యులలో శ్రద్ధ, దృఢ దీక్షను పెంపొందించేందుకు మరింత నిర్మాణాత్మకంగా అక్షరాస్యత అనంతర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది.

జన చైతన్య కేంద్రాల ద్వారా, జన శిక్షణ నిలయాల ద్వారా ఈ క్రార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతోంది.

ఈ చివరి మజిలీలో చదువుకోని వారందరిలో చదువుపట్ల ఆసక్తి పెంచేందుకు, చదువుకోవాలని వచ్చే వారినందరినీ అక్షరాస్యతా ఉద్యమం తన అక్కున చేర్చుకుంటుంది.

చదువుకో గోరు వయోజనులంతా ఆగస్టు 15లోపు జన చైతన్య కేంద్రాలలో చేరాలి. చదువరులు ముందుకొచ్చి అక్షరాలు చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

అక్షరాస్యతపట్ల ఇనుమడించిన అంకిత భావంతో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీదాసరి శ్రీనివాసులు ఐ.ఎ.ఎస్. గారి నేతృత్వంలో జిల్లాలో అక్షరాలు పండించేందుకు చేయిచేయి కలుపుదాం.

జన్మభూమి మహోద్యమంలో చేపట్టిన అక్షర ప్రకాశంతో నిరక్షరాస్యుల హృదయాలను కదిలిద్దాం!

"విద్యా దానం- మహాదానం" అన్న సూక్తితో అక్షర ప్రకాశంలో అక్షర శిల్పులను తయారు చేద్దాం.

మరి జన చైతన్య కేంద్రాలకు కదులుదామా!

కదిలిరండి కలసిరండి
సాక్షర సమాజాన్ని నిర్మించేందుకు

శ్రీమతి భూదేవమ్మ కన్వీనర్

జిల్లా సాక్షరతా సమితి

ఒంగోలు

శ్రీదాసరి శ్రీనివాసులు ఐ.ఎ.ఎస్.

జిల్లా కలెక్టర్ మరియు సాక్షరతా సమితి చైర్మన్

ప్రకాశంజిల్లా, ఒంగోలు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

PRAMODA

మెగా యూనిట్స్

ప్రమోద

హౌసింగ్ & ఎస్టేట్స్ (ప్రై) లిమిటెడ్

మెగా యూనిట్స్

హోటల్ రాజ్‌టవర్స్ ఎదురుగా, ఏలూరురోడ్, విజయవాడ-520 002.

ఫోన్: 67077

Mohan

శుభాకాంక్షలతో.........

Ph: 68151

మల్టీ కలర్ ప్రింటింగ్, స్కానింగ్, బుక్‌వర్క్ ఫిలిం ప్రాసెసింగ్, ప్లేట్ మేకింగ్, బైండింగ్, మొదలగు అన్ని రకముల ఆఫ్‌సెట్ పనులను సెంట్ పర్సెంట్ క్వాలిటీనిచ్చి సకాలములో అందించుటకు సంప్రదించండి.

యుగంధర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

డోర్ నెం.26-23-31, సుందరమ్మ వీధి, జయరామ్ థియేటర్ దగ్గర,

గాంధీనగర్, విజయవాడ- 3.

77

1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం

-వి. శ్రీహరి

1857. ఎండలు మండే మేనెల. రెండవ శనివారం. 9వ తేదీ.

మీరట్ నగరంలో యూరోపియన్ పదాతి దళాల పెరేడ్ గ్రౌండ్.

ఉదయపువేళ. ఆకాశం నల్లనిమేఘాలతో నిండివుంది. ఏ క్షణంలోనైనా వర్షం రావచ్చుని అనుమానం. అతి కొద్ది వెలుతురే వుంది.

నలుచదరంగా వున్న పదాతిదళం పెరేడ్‌గ్రౌండ్ మూడుప్రక్కలా సైన్యాలు పహారా కాస్తున్నాయి. 11, 20 నేటివ్ పదాతి దళాలు, అరవయ్యవ రైఫిల్ దళంకు చెందిన మొదటి బెటాలియన్ అశ్వికదళం ఒక ట్రూపు. మరో పదాతిదళం ఒక కంపెనీ. డ్రాగూన్ గార్డ్సు లైట్ ఫీల్డు బ్యాటరీ దళం పహారా చేస్తున్న సైన్యాలు. వారిచేతుల్లో ఆయుధాలు తళతళ లాడుతున్నాయి. అవి కాల్పులకు సిద్ధంగా లోడ్ చేయబడి వున్నాయి.

ఈ సైన్యాల మధ్యగా మరోదళం 'మార్చ్' చేసుకుంటూ వచ్చింది. దళం నాల్గవ అంచును చేరగానే 'హాల్ట్' చెప్పబడింది. ఆ దళం 85 మంది వారు మూడవలైట్ కావలరీకి చెందినవారు.

పెరేడ్ గ్రౌండ్ మధ్యలో కొత్తగా వచ్చిన దళానికి ఎదురుగా. మిగతా దళాల తుపాకీనీడల్లో బ్రిటిష్ అధికారులంతా నిలబడివున్నారు. ఇంతలో 'అటెన్షన్' అన్న "కాషన్" వినిపించింది.

1,200 సైన్యం సావధానమయింది. అన్ని భారతీయ దళాల ముఖాల్లో ఆతృత తొణికిసలాడుతుంది.

బ్రిటిష్ అధికారి గొంతువిప్పాడు. ఎన్‌ఫీల్డ్ రైఫిల్స్‌లో వాడవలసిన తుపాకీ గుండ్లను వాడేందుకు నిరాకరించిన మూడవ లైట్ కావలరీకి చెందిన 85 మంది సైనికులకు 10 సంవత్సరాల కఠినశిక్ష విధించింది కోర్టుమార్షల్.

ఎదురు చూసిన తీర్పు వినిపించినది. భారతీయ సైనికులు ఈ శిక్షకు విభ్రాంతి పొందారు. ఆవేశం కట్టలు తెంచుకుంది.

కానీ... చుట్టూతా యూరోపియన్ సైన్యం, వారిచేతిలో ఎక్కుపెట్టిన ఆయుధాలు, వివేచన, విచక్షణ క్షణంలో వారిలో చోటు చేసుకున్నాయి. తాము వంటరిగా ఏమిచేసినా యూరోపియన్ దళాల చేతుల్లోని కరకు తుపాకులకు బలికావడం తప్ప మరొకటి లేదు. ఆలోచన ఆవేశాన్ని జయించింది. డ్రెస్ వదిలేయమని ఆజ్ఞ. వదిలేశారు అశ్రుపూరిత నయనాలతో.

బూట్లు విప్పమన్నారు. మౌనంగా వాటిని చేతికి తీసుకున్నారు.

ప్రతి వారి కాలికి సంకెళ్ళు బిగిశాయి. ఎర్రబారిన కండ్లతో వాటివంకే చూసుకున్నారు. "నడవ"మని ఆజ్ఞ కొత్త జైలుకు అభిముఖంగా ప్రయాణం ప్రారంభమయింది. కాళ్ళ సంకెళ్ళు ఖణేల్‌మంటున్నాయ్. వెనుక కావలాకు బయలుదేరిన యూరోపియన్ సైన్యాల బూట్ల విన్యాస శబ్దాలు.

అట్టుడుకుతున్న క్రోధం. ఏమీ చేయలేని అశక్తత. క్షణం క్రితం వరకు వాళ్ళు సైనికులు, ప్రభుత్వ ఉద్యోగులు. ఈక్షణంలో ఖైదీలు. పదేళ్ళ జీవితం జైలులో గడపాల్సిన సాదాఖైదీలు.

తెల్లవారింది. నిన్న మబ్బులచాటున దాగిన సూర్యుడు ఈ రోజు తన ప్రతాపం చూపుతున్నాడు. సూర్యునిలాగే మండిపడుతున్నాయి భారత సైనికుల గుండెలు. మీరట్‌లో సాధారణ ప్రజలందరిలో జరిగిన ఘటనపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి.

శిక్షలు వేశారు. దుస్తులు తొలగించారు. సంకెళ్ళు వేశారు. జైలు కొట్లకు గొర్రెల మందలా తోలారు. ఇవే... ఇవే మాటల మధ్య దొర్లుతున్న సంగతులన్నీ ఇవే. భారతీయ సిపాయిలు చూస్తూ ఊరుకున్నారా? ప్రజల్లో ఆశ్చర్యం. ఏమీ చేయలేకపోయారా? ఏమీ చేయని సిపాయిలపై అసహ్యం. ఏమీ చేయలేదట ! వెటకారం.

ఏదో జరగాలని ఆకాంక్ష.

మతాన్ని మంట గలుపుతున్నారు. దానిని అడ్డుకున్న వారిని జైలుకొట్లలో నెట్టారు. మీరట్ కుతకుత లాడుతున్నది. సిపాయిలైన్లలో నిశ్శబ్దం. జరగరాని ఘోరం జరిగిపోయింది. ఏమి చేయాలి? సాయంకాలం దాకా ఏమీ జరగలేదు. ఏదో జరిగితీరుతుందనేది అందరి విశ్వాసం. జరగబోయే దానికై ఎదురు చూస్తున్నారు. అందులో తమ పాత్ర ఏమిటని ఆలోచిస్తున్నారు.

సాయంకాలం అయింది.

యూరోపియన్లు ప్రార్థనలకు చర్చ్ వైపు సాగారు. ఆరోజు ఏదో జరుగుతుందని వారికి హెచ్చరికలు అందాయి. కాని గూడుకట్టుకున్న జాత్యహంకారం హెచ్చరికలను ఖాతరు చేయనీ లేదు. "నిగ్గర్స్", "వెధవలు", "నల్లజాతి పిరికి పందలు" - వీరేం చేయగలరు? అనే ప్రమత్తతలో మునిగిపోయారు.

చర్చ్ గంటలు మోగుతున్నాయి. అవి ప్రార్థనలకు పిలుపు యూరోపియన్లకు.

ఆ శబ్దాల మధ్యనే భారత సిపాయిల నివాసాల మధ్యకు ఉరికాడొక రౌతు. "మనలను నిరాయుధులను చేయబోతున్నారు" కేకపెట్టాడు. "ఎందుకు? మనమేం చేశాం" అడగని ఈ ప్రశ్న ప్రతివారి ముఖంలో కనిపించింది. "తిరుగుబాటు చేస్తామట!" ఆ రౌతు సమాధానం.

"తిరుగుబాటు" దిక్కు తెలియని సిపాయిలకు మార్గం దొరికింది.

"తిరుగుబాటు" నిర్లిప్తంగా వున్న సైనికులకు తిరుమంత్రం పలికింది.

"తిరుగుబాటు" అందరి గుండెలకూ ఊపిరైనిలిచిందా పదం. →

50 Years of Bharat's Independence

5 Years of Bharati's Seva

SRI SARADA ACADEMY

(A College for C.A., I.C.W.A.,C.S. & M.Com.,)
Benz Circle, Vijayawada - 10
Ph : 471263

కలిసి సాధించాం స్వాతంత్ర్యాన్ని
కలిసి నిర్మిద్దాం నవభారతాన్ని

50 వసంతాల యశోరంజిత స్వతంత్ర భారతం

భారతదేశం ప్రపంచానికి మోడల్
ఆంధ్రప్రదేశ్ భారతదేశానికి మోడల్
కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్‌కి మోడల్
విజయవాడ కృష్ణాజిల్లాకి మోడల్
విజయవాడ కామర్స్ కాలేజీల మోడల్

మోడల్ కాలేజి

(For M.E.C, C.E.C & B.Com.,)

బెంజిసర్కిల్, విజయవాడ - 10
ఫోన్ : 471263

భారతదేశ స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

యస్.కె. కంటి హాస్పిటల్

సూపర్ స్పెషాలిటి కంటి హాస్పిటల్

డా. బి. సుబ్బారావు యం. డి., A.I.I.M.S
నేత్ర వైద్య నిపుణులు



న్యూఢిల్లీలోను జపాన్‌లోను ప్రత్యేక శిక్షణ పొందారు!

- ★ అంతర్జాతీయ స్థాయి కంటి లేజర్ సెంటర్
- ★ డయోబెటిక్ రెటినోఫతికి లేజర్ చికిత్స
- ★ కంటిలోపల అద్దము అమర్చు సెంటర్
- ★ సాఫ్ట్ కాంటాక్ట్ లెన్సు అమర్చు సెంటర్
- ★ కంటి స్కానింగ్ సెంటర్
- ★ మెల్లకన్ను సరిచేయు సెంటర్
- ★ గ్లాకోమాకు ఆపరేషన్ లేకుండా లేజర్ చికిత్స
- ★ చిన్న పిల్లలకు ప్రత్యేక కంటి చికిత్స
- ★ కంటి అద్దాలకు అత్యాధునిక రిఫ్రాక్షన్ సెంటర్
- ★ తల నొప్పికి కంటి సంబంధమైన ప్రత్యేక పరీక్షలు
- ★ మైక్రో సర్జరీ సెంటర్
- ★ కంటి రెటీనా పొరల జబ్బులకు లేజర్ చికిత్స
- ★ మైనస్ పవర్ తగ్గించు సెంటర్ గత
  10 సంవత్సరముల నుండి
  ఈ ఆపరేషన్ చేయుచున్న కంటి హాస్పిటల్

డోర్ నెం. 29-13-87, కాళేశ్వరరావు రోడ్,
వాణీ నికేతన్ హాస్టల్ ఎదురుగా,
సూర్యారావుపేట, విజయవాడ - 520 002.

"కదలండి" ఆఫీసర్లు యిచ్చిన కాషన్‌కాదు. సమిష్టిగా వచ్చిన నిర్ణయం. అంతే, కదిలారు. అందిన ఆయుధం చేతపుచ్చు కున్నారు. కదిలారు. ఆయుధాగారం ముట్టడించి స్వాధీనం చేసుకున్నారు.

బారెక్స్‌లో కలకలం నగరంలో ప్రతిధ్వనించింది. బజారు మూతపడింది. బ్రిటిష్ ప్రభుత్వంపై పగ సెగలు రేగింది. పట్టణ ప్రజలు భారతీయ సిపాయిలతో చేరారు. దొరికిన ఆయుధం పట్టుకువచ్చారు.

"మారో ఫిరంగీకో" మారు మోగింది నినాదం.

"తరమండి అప్రాచ్యులను" కదానానికి పిలుపు వచ్చింది.

పాతజైలు కూలింది. 7 వందల మంది ఖైదీలు స్వేచ్ఛా వాయువులు పీల్చారు.

"తెల్ల పాలన నశించాలి"

"తెల్ల దొరలు నశించాలి"

వేల గొంతుల నినాదం. మీరట్ సైనిక ప్రాంతం విధ్వంసమైంది. కనబడిన తెల్లవారిని కడతేర్చింది తిరుగుబడ్డ జనవాహిని. తెల్ల జాతి పాలనకు చిహ్నమైన ప్రతిదీ ఆ తిరుగుబాటు పదఘట్టనలకు ముక్కలై పోయింది.

కాని కరుణకన్నుల కురిసిన సమయం కూడా అదే స్త్రీలను దాచిన భారతీయ సేవకులున్నారు. పిల్లలను రక్షించిన కరుణామయులున్నారు. వారి మూలంగానే గర్జించిన హరీంద్రముల వాతబడకుండా కొందరైనా మిగిలారు.

మీరట్‌లో ఎగరిన జయకేతనం ఢిల్లీకి పయనం కట్టింది. ఢిల్లీలోని భారత సిపాయిలు విప్లవకారులకు స్వాగతం పలికారు.



బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై పడగ విప్పిన ద్వేషం బుసకొట్టింది. కాటేసింది.

చర్చ్‌లో గంటలు మృత్యురావాలైనాయి. యూరోపియన్ బారెక్స్ అగ్నికి ఆహుతైనాయి. దొరికిన తెల్లవారు తిరుగుబాటుదార్ల ద్వేషానికి ఆహుతి అయినారు.

మింటికెగసే మంటలు, గోలగోలగా కేకలు, స్త్రీల, పిల్లల ఆర్తనాదాలు, మరణిస్తున్న బ్రిటిష్ అధికారుల గొంతుల్లో గరగరలు. ప్రాణాలు దక్కించమని వేడికోళ్ళు.

అది మీరట్ నగరం. భారతీయ సిపాయిల తిరగబడ్డ దినం. సిపాయిల నాయకత్వాన పట్టణ ప్రజలు చేరిన దినం. పల్లె పట్టులు, కాగడాలు వెలిగించి తిరుగుబాటుకు బాటచూపిన దినం. ఏళ్ళతరబడి గూడుకట్టుకున్న ద్వేషం సెగలు కక్కిన దినం.

కొత్త జైలు తలుపులు పగిలాయి. సైనికులకు నిన్న తొడిగిన గొలుసులు తెగి రాలిపోయాయి.

ఢిల్లీ తిరుగుబాటు కేంద్రమైంది. ఢిల్లీతో భారతదేశమే తమకు చిక్కినట్లు భావించారు సైనికులు. కంపెనీ పాలనకు అదే చరమగీతం అనుకున్నారు. ఎర్రకోటను స్వాధీనం చేసుకున్నారు.

పదవిపోయి, అధికారం కూలి. కంపెనీయిచ్చే పింఛన్‌తో కాలం గడుపుతున్న రెండవ బహదూర్‌షాను మరోసారి చక్రవర్తిగా ప్రకటించారు. ఆయన ద్వారా ప్రజలకు ఒక విజ్ఞప్తిని ప్రకటించారు. పరిపాలనా వ్యవస్థ రేఖామాత్రంగా ఏర్పడింది.

ముస్లిం మతగురువులు తెల్లదొరలపై పవిత్రయుద్ధం ప్రకటిస్తూ "ఫత్వా" ప్రకటించారు.

పరిపాలనా సౌలభ్యానికి ఒక 'జాల్సా'ను (కౌన్సిల్) ఏర్పాటుచేశారు. ఆరుగురు సిపాయి ప్రతినిధులు, నలుగురు పట్టణ ప్రజల ప్రతినిధులు అందులో సభ్యులు.

మీరట్ తిరుగుబాటు వార్త దేశం నలుమూలలా పాకింది. ఢిల్లీ స్వాధీనమైన సంగతి తెలిసింది. బహదూర్‌షా చక్రవర్తిత్వం స్వేచ్ఛ భారత పునరావిర్భావంగా దేశం తలచింది. →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా మా శుభాకాంక్షలు

మంచి రుచి గల అన్నిరకాల
బేకరి ఉత్పత్తులకు దర్శించండి

నవరంగ్ బేకరి



కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 2
ఫోన్: 76908

న్యాయమైన ధరలు
నాణ్యమైన సరకులు
పేరెన్నికగల అరుణ్ ఐస్‌క్రీములు మరియు
నవరంగ్ బేకరీ వారి ఉత్పత్తులు లభించును
పరిశుభ్రమైన పచారి సరుకులకు

మోడరన్ సూపర్ మార్కెట్

బిసెంట్‌రోడ్డు, ప్రకాశంరోడ్డు
గవర్నర్‌పేట, విజయవాడ - 2
ఫోన్: 77296
మేము కమీషన్ లేకుండా క్రెడిట్ కార్డుతో అంగీకరిస్తాము.

With Best Compliments From

Manufacturers of
Quality Printing Inks
Use
Kanthi
Printing Inks (P) Ltd

Ph: 471751

Kanthi
PRINTING INKS PRIVATE LIMITED
LABBIPET, VIJAYAWADA - 520 010 (A.P.)

ఎక్కడికక్కడే సిపాయిలు తిరగబడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రజలు వారికి అండగా నిలిచారు. కొన్ని చోట్ల ప్రజలే ముందు కదిలారు.

గంగా యమునా నదీ ప్రాంతం మధ్య భారతదేశం తిరగబడింది. బెంగాల్‌లో శత్రువుముందు మేల్కొన్నాడు. భారత సైన్యాన్ని నిరాయుధం చేశాడు. చెదురు మదురుగా చిన్న పటాలాలు తిరగబడ్డాయి. అణచివేశాడు. పంజాబ్‌లో డోలాయమానం. దానిని ఆధారంగా చేసుకొని తిరుగుబాటు రాకుండా తెల్లదొరలు నిలువరించారు. తిరగబడ్డ పటాలాలను అణచివేశారు.

మధ్యభారతానికి, దక్షిణ భారతానికి హైదారాబాద్ అడ్డుగోడై నిలిచింది నైజాం ఆధ్వర్యాన వార్తా ప్రసారాలు ఆపివేశారు. మద్రాసులో కదలిక శత్రువుకు అనుకూలమైన కదలిక అయింది ఫలితంగా.

ప్రజలు ఉవ్వెత్తున కదిలారు. ప్రజా పరిపాలనా ఏర్పాటు చేశారు. అలీఘర్, బెరెల్లీ, లక్నో, కాన్పూర్, అలహాబాద్‌లలో నగర పరిపాలన ప్రజల పరమైంది.

కాని శత్రువు కదిలాడు. కలకత్తా నుండి బయలుదేరిన జెనరల్ నైలీ కనబడిన ప్రతి సిపాయిని ఖతం చేశాడు. పౌరులను మానవ మారణహోమంలో ముంచెత్తాడు. గ్రామాలను, నగరాలను కొల్లగొట్టి తగులబెట్టాడు.

నైలీ సాగించిన మృత్యు నృత్యం గవర్నర్ జనరల్ కానింగ్‌కి అసహ్యం కలిగించింది. నైలీ స్థానంలో వచ్చిన హావలిక్ అతనికి మించిన ఘనుడనిపించాడు.

1857 మే 10న ప్రారంభమైన ఈ తిరుగుబాటును 1859 చివరకుగాని ప్రభుత్వం అణచివేయలేకపోయింది. ఈ రెండేళ్ళూ పోరాటం కొనసాగుతూనే వుంది. ఏదో ఒక ప్రాంతంలో- ఏదో ఒక మేరకు.

ఈ తిరుగుబాటును సిపాయిల పితూరీ అని బ్రిటిష్‌వారు ప్రకటించారు.

ఇది ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామమని భారత జాతి నివాళులర్పించింది.

కొత్తగా ప్రవేశపెట్టిన రాయల్ ఎన్‌ఫీల్డు రైఫిళ్ళు, వాటిలో నోటితో పెరికి వుపయోగించాల్సిన గుండ్లు, వాటికి ఆవుకొవ్వు, పందికొవ్వుపూసి వున్నాయనే అపోహ తిరుగుబాటుకు కారణంగా బ్రిటన్ ప్రచారం చేసింది. ఆవుకొవ్వు, పందికొవ్వులను నోటకరిపించడం ద్వారా తమ మతాలను విధ్వంసం చేసేందుకు బ్రిటన్ పూనుకున్నదని సిపాయిలు భావించారు. అందువల్ల మత సంరక్షణకోసమే వారు ఈ తిరుగుబాటుకు పూనుకున్నారని కూడా బ్రిటిష్‌వారి వాదన. ఆ ప్రచారంద్వారా తిరుగుబాటులోని స్వాతంత్ర్యపిపాసను వెలుపలికి రానీయకుండా అణచివేయడం అందులోని ఆలోచన.

తిరుగుబాటుకు పురిగొల్పిన తక్షణ కారణం తుపాకీ గుండ్లు వాటిపై పూత అనే విషయం నిస్సందేహం. అయితే అదే కీలకమైన కారణంకాదు. సిపాయిలలో అసంతృప్తికి అదొక్కటే కారణం కాదు.

అలాగే మతం ప్రమాదంలో పడిదనే ప్రచారం జరిగినమాట నిజం. మతం ప్రమాదంలో పడిందనే నినాదం అన్ని మతాల వారిని కలిపి కదిలించిన మాటా వాస్తవమే. కాని మతం ప్రమాదంలో పడిందనేందుకు బ్రిటన్ తీసుకున్న అనేక చర్యలు ఉదాహరణలుగా నిలిచాయి. ఆర్థిక కారణాల మూలంగానే తిరుగుబాటు జరిగినా, ఆధునిక రాజకీయ విజ్ఞానంలేని సందర్భంలో మతాచ్ఛాదనలోనే పోరాటాలు జరగడం చరిత్ర చెప్పిన సత్యం. కాని ఆ ముసుగును ఛేదించుకొని నిజమైన కారణాలను మనం పరిశీలించాల్సి వుంటుంది.

1757 జూన్‌లో జరిగిన ప్లాసీ యుద్ధంతో ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం ఏర్పాటు అయిందని చెప్పవచ్చు. 1848లో పంజాబ్‌ను ఆక్రమించుకోవడంతో దాదాపు దేశమంతా బ్రిటిష్ ఆక్రమణ క్రిందకి వచ్చింది.

భారతదేశం అనేక దండయాత్రలకు గురైంది. కాని అంతకుముందు దండయాత్ర చేసిన వారిలో కొందరు దేశాన్ని ఒకసారి కొల్లగొట్టి వెళ్ళిపోయేవారు. మరికొందరు ఇక్కడే స్థిరపడి దేశంలో భాగమైనారు. కాని బ్రిటిష్ ఆక్రమణ ఈ రెండు రకాల దండయాత్రలకు భిన్నమైనది. బ్రిటన్ రాకతో దేశాన్ని ఏ ఒకసారో కొల్లగొట్టడమో గాక, దోపిడీ శాశ్వతమైంది. నిరంతరం ఇది సాగింది. వారు ఈ దేశానికి పాలకులైనారు గాని, ఎల్లప్పుడూ పరాయి వారుగానే వుండిపోయారు.

అంతవరకు భారతదేశ స్వభావంగా వుండిన నిస్తబ్ధ గ్రామీణ జీవితంలో బాధాకరంగా పరిణమించిన కలకలం లేపారు. నిర్లిప్తతతో కూడిందే అయినా స్వయం పోషకత్వం ధ్వంసమైంది. వ్యవసాయానికి, గ్రామీణ పరిశ్రమకు గల అనుసంధానం తెంపేశారు. అయితే వీటిస్థానంలో ప్రజలను ఉత్సాహపరచి చైతన్యవంతం చేసే ప్రగతిశీల ప్రత్యామ్నాయం ఏర్పర్చలేదు.

భూమి యాజమాన్యంలో మార్పులు తెచ్చారు. పర్మినెంట్ సెటిల్‌మెంట్, రైత్వారీ విధానాలు కొత్త తరహా భూస్వాములను సృష్టించాయి. కొత్త పన్నుల విధానం మూలంగా భూమి వాంఛలు తీర్చే గనిగాగాక చేతులు మారే సరకుగా తయారైంది. డబ్బురూపంలో పన్నుతో భూమి రైతుల చేతినుండి వ్యాపారుల చేతికి మారింది.రైతు కౌలుదారు అయినాడు. అతని ఆదాయం మరింత కురచబడింది. తన అవసరాలు పండించుకోవడం గాక, వ్యాపార దినుసుల ఉత్పత్తి చేయవలసిన స్థితికి నెట్టబడ్డాడు. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యాపార చక్రంలో ఒక భాగమైపోయారు.

1837-38లలో కోటి 18 లక్షల పౌన్లుగా ఉన్న భూమి పన్ను 1856-57 నాటికి కోటి 78 లక్షల పౌన్లకు పెరిగింది. మొత్తం ప్రభుత్వ ఆదాయం 2 కోట్ల నుండి 3 కోట్ల 16 లక్షలు అయింది. 1838-39లో 3 కోట్ల 19 లక్షలుగా వున్న దేశం అప్పు 1856-57 నాటికి సుమారు 6 కోట్లకు పెరిగింది.

ఈ పన్నులు, ఇతర ఆర్థిక భారాలు ప్రజలు మోయలేకపోయేవారు. ఇవి వసూలు చేసేందుకు చిత్రహింసలకు పూనుకొనేవారు అధికారులు. ఈ దుర్మార్గాల నుండి రైతాంగానికి నిష్కృతి లేకుండా వుండింది.

రైతాంగమే కాదు, బ్రిటన్ సృష్టించిన భూస్వామిక వర్గం సహితం పాత జవహరీని అమ్మి పన్నులు చెల్లించాల్సివచ్చేది. అందువల్లనే తిరుగుబాటు కాలంలో తమకు కొంత ఊపిరి పీల్చుకునే తరుణం లభ్యమైందని అనేకులు భావించారు.

నీటిపారుదల వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు భారతదేశంలో అనాదిగా ప్రభుత్వ కీలక విధుల్లో ఒకటిగా వుండేది కాని బ్రిటిష్ ప్రభుత్వ హాయంలో నీటిపారుదల సౌకర్యాల ఖర్చు

శ్రీమతి చెన్నుపాటి విద్య
Ex– M.P.

50వ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు. భారతదేశ స్వాతంత్ర్య ఆశయాలకు అనుగుణంగా సాంఘిక సమానత్వం వైపు మనదేశాన్ని నడిపించాలని కాంక్షిస్తూ

శ్రీమతి చెన్నుపాటి విద్య Ex– M.P.

డైరెక్టర్
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
మెంబర్ : ఎ.ఐ.సి.సి. ఆఫ్ CAPART
ప్రెసిడెంట్ : వాసవ్య మహిళా మండలి

62-2-22, పటమట లంక
విజయవాడ -520014
ఫోన్స్ : 474910, 470966 (ఆ)
472762, 472366 (ఆర్)

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ
శుభాకాంక్షలతో

ప్రెసిడెంట్ :
చలువాది సత్యనారాయణ
M.A.,B.Ed.,
ఒకటవ వైస్ ప్రెసిడెంట్:
కోట వెంకట సుబ్బారావు
రెండవ వైస్ ప్రెసిడెంట్:
రుట్టాల అప్పలస్వామి
జనరల్ సెక్రటరి:
కొత్తమాసు వెంకట పిచ్చయ్య
సెక్రటరి:
J.V.D. శుభాష్ ప్రసాద్
జాయింట్ సెక్రటరి:
కోట భానుప్రసాద్ B.Com.,

స్థాపితం:1959

విజయవాడ ఐరన్ & హార్డ్‌వేర్ మర్చంట్స్ అసోసియేషన్

XXI 1860 చట్టపరిధిలో రిజిష్టరు కాబడినది.
(రిజిష్టరు నెం. 58-1959)
"స్టీల్ ప్యాలెస్" మెయిన్‌బజారు, విజయవాడ-520001
ఫోన్స్ : 561907, 564300

మొత్తం వ్యయంలో 1850-51లో 0.8 శాతానికి అంటే నూటికి ఒక రూపాయికన్నా తక్కువకు తగ్గింది. ఆ విధంగా వ్యవసాయం వెన్ను విరిగింది. వ్యవసాయం తరువాత దేశంలో ఎక్కువమంది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్న రంగం చేతివృత్తులు. అందులోనూ ముఖ్యమైంది చేనేత పరిశ్రమ.

కంపెనీ పరిపాలన ఏర్పడటంతో రాజరికాలు దెబ్బలుతిన్నాయి. వాటిమీద ఆధారపడి సైన్యం వంటివాటికి కావలసిన సరఫరాలు ఉత్పత్తి చేసే చేతి పరిశ్రమలు దెబ్బతిన్నాయి.

కాగా బ్రిటిష్ అధికారం స్థిరపడగానే ఎగుమతి వ్యాపారం మాత్రమే గాక, దేశంలో అంతర్గత వ్యాపారం సహితం వారి వశమైంది. అందువల్ల ధరలు, కూలీలను ఏకపక్షంగా నిర్ణయించ సాగాయి. చివరకు మాంచెస్టర్ పరిశ్రమ పోటీతో చేనేత కార్మికులు వృత్తులనే కోల్పోయారు.

1818-36ల మధ్య బ్రిటన్ నుండి దిగుమతి అయ్యే నూలు 5,200 రెట్లు పెరిగింది. 1824లో బ్రిటన్ బట్టలు 60 లక్షల గజాలు ఇండియాకు దిగుమతి కాగా, 1837 నాటికి 6 కోట్ల 40 లక్షల గజాలకు పెరిగింది. అదే సమయంలో చేనేత పరిశ్రమకు ప్రఖ్యాతిగాంచిన ఢాకా పట్టణ జనాభా లక్షా 40 వేలనుండి 20 వేలకు పడిపోయింది. సూరత్, ముర్షిదాబాద్ వంటి పట్టణాల స్థితి ఇంతే.

మొత్తం ప్రజలు కొనుగోలుశక్తి ఎంత తరిగిపోయిందంటే 1825-50ల మధ్య 4 లక్షల మంది ప్రజలు కరువు వాతబడి మరణించారు.

ఇలా వృత్తులు కోల్పోయిన పట్టణ జనాభా గ్రామీణ ప్రాంతాలకు వలస వెళ్ళింది. వ్యవసాయంపై ఒత్తిడి పెరిగింది. తలసరి లభ్యమయ్యే భూమి తరిగింది. కౌలురేట్లు విపరీతంగా పెరిగాయి.

ఇలా అస్తవ్యస్తమైన గ్రామీణ కుటుంబాలనుండి వచ్చిన వారే సైన్యంలో చేరసాగారు. గ్రామీణ జీవితంలో వస్తున్న దుర్భరమైన మార్పులు వారిలో సహజంగానే ప్రతిస్పందన కలిగించసాగాయి.

సైనిక జీవితంలో జాతి వివక్షత కొట్టవచ్చినట్లు కనిపించేది. బ్రిటిష్ అధికారులకు విశాలమైన బంగ్లాలు యిచ్చేవారు. భారతీయ సిపాయిలకు గుడిసెలు వేసుకునేందుకు స్థలంఇచ్చి, గుడిసె వేసుకునేందుకు ఒక రూపాయి అలవెన్స్ యిచ్చేవారు. భారతీయులు తగినంత సర్వీస్ చేసిన తరువాత సుబేదారు పదవి వరకు మాత్రమే ప్రమోషన్ పొందేవారు. కాగా యూరోపియన్లు తర్ఫీదు పొందగానే అనుభవం గల భారతీయ సిపాయిలకు అధికార్లు అయ్యేవారు.

బ్రిటిష్ అధికారులు భారతీయులను అతి అసహ్యకరమైన పేర్లతో "నిగ్గర్స్" "సువ్వర్స్" అని పిలిచి అవమానించేవారు. డ్యూటీలలో సహితం తేడా వుండేది.

ఇక జీతాలు, అలవెన్స్‌లలో తేడా కొట్టవచ్చినట్లు కనిపించేది. యూరోపియన్ అధికార్లకు. ఎన్‌సైన్‌కు 10.800. లెఫ్టినెంట్‌కు 13.440, కెప్టెన్‌కు 2,250, మేజర్‌కు 38,100, లెఫ్టినెంట్ కల్నల్‌కు 55,200, కల్నల్‌కు 76,800 రూపాయలు సాంవత్సరిక జీతం వచ్చేది. యుద్ధ సమయాల్లో వారికి మరింత జీతం వచ్చేది.

బ్రిటిష్‌వారికి లొంగిపోతున్న బహదూర్‌షా

కాగా భారతీయ సిపాయికి నెలకు ఏడు రూపాయలు యిచ్చేవారు. భారతీయులలో బాగా ఎక్కువ జీతం తీసుకునే సిపాయికి 200లకు మించి వుండేదికాదు.

ఒక అంచనా ప్రకారం 3,15,520 మంది సైనికులకు 98 లక్షల పౌన్లు వ్యయమవుతుంటే అందులో 51,316 మంది యూరోపియన్‌ల ఖర్చు 56 లక్షలకు పైగా వుండేది. అంటే 2 1/2 లక్షలకు పైగా వుండే భారతీయుల ఖర్చు 42 లక్షలు.

అలాగే అలవెన్స్‌ల విషయంలోనూ అనేక ఘర్షణలు వచ్చాయి. తన కంటోన్మెంట్ దాటి వెళ్తే తనకు ప్రత్యేక అలవెన్స్ →



స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

సయ్యద్ అప్పలస్వామి

జూనియర్ & డిగ్రీ కళాశాల

విజయవాడ- 520 009, ఫోన్ : 567919, 567193

ఇంటర్మీడియట్ నందు బోధించు తరగతులు

C.E.C. (T) మరియు C.E.C. (E)
H.E.C. (T) మరియు M.E.C. (T)
M.P.C. (T) మరియు M.P.C. (E)
Bi.P.C. (T)

డిగ్రీ కళాశాల నందు బోధించు తరగతులు

B.Com. (T)
B.Com. (E)
B.A. (T)
B.Sc. (M.P.C.) Tel. & Eng.

సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణ
ప్రెసిడెంట్

గడ్డం సుబ్బారావు
(K.D.P.M. Board)
సెక్రటరీ & కరస్పాండెంట్

తమ్మిన సత్యనారాయణ
ట్రెజరర్

ఎ.ఎల్.రామయ్య, ఎం.ఎ.
ప్రిన్సిపాల్
డిగ్రీకాలేజి

పి.వి.ఎస్. శర్మ, ఎం.కాం.,
ప్రిన్సిపాల్, I/C
జూనియర్ కాలేజి

యివ్వాలని భారతీయ సిపాయి కోరేవాడు. అలా కొన్ని సందర్భాలలో ఇచ్చారు కూడా. కాని ఒక్కొక్క ప్రాంతాన్నే బ్రిటిష్‌వారు స్వాధీనం చేసుకుంటుండగా ఆ ప్రాంతాలలో అంతకుముందు ఇచ్చే అలవెన్స్ రద్దు చేయసాగారు అంతకుముందు అది విదేశంలో డ్యూటీ ఇప్పుడు కంపెనీ భూభాగం కనుక అలవెన్స్ రద్దు చేసేవారు.

అలాగే నదుల వంటివి దాటేందుకు "ఇండస్ అలవెన్స్' వంటివి క్రమేపీ రద్దు అయినాయి. అలవెన్స్ లేకున్నా నదులు దాటి డ్యూటీ చేయమనేవారు.

తుదకు ఎలాంటి ఆంక్ష లేకుండా ప్రపంచంలో ఎక్కడయినా పనిచేసే వారికే ఉద్యోగాలు అనే నిబంధన ప్రవేశపెట్టారు.

ఇవన్నీ కలిసి సిపాయిలలో తీవ్రమయిన అసంతృప్తిని కలిగించాయి. పాత విద్యా విధానం రద్దయింది. ప్రభుత్వ ఆదరణ పూజ్యమైంది. ఇంగ్లీషు విద్యావిధానం వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగానికి ఇంగ్లీషు చదువు ప్రాథమిక అర్హత అయ్యింది. ఈ మార్పు ఫలితంగా సనాతన సంస్కృత, పారసీక పండితులు నిరుద్యోగులైనారు. ఇంగ్లీషు చదువుకున్న వారికి సహితం ఉన్నత పదవులు వచ్చేవి కాదు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు సహితం అతి నెమ్మదిగా మాత్రమే పెరగసాగాయి. 1828లో 1,197 మంది భారతీయులు ప్రభుత్వోద్యోగులు కాగా 1849 నాటికి 2,819కు మాత్రమే ఆ సంఖ్య పెరిగింది.

అందువల్ల అటు సనాతన పండితులలోనూ, ఇటు అధునాతన విద్యావంతులలోనూ అసంతృప్తి పెరిగిపోసాగింది.

పాత న్యాయవ్యవస్థస్థానే వ్యాపార లావాదేవీలను, కొత్త భూయాజమాన్యం విధానాన్ని కాపాడేందుకు అనువుగా కొత్త సివిల్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లు, వాటి నిర్వహణకు న్యాయస్థానాలను ఏర్పాటుచేశారు. ఈ న్యాయవ్యవస్థ ఖర్చుతోకూడింది. ఎంతో క్లిష్టతరమైంది. కాలహరణానికి హేతువైంది. సాధారణ ప్రజలకేగాక, సంపన్నులకు సహితం తలబరువుగా తయారైంది. ఈ వ్యవస్థలోని లంచగొండితనం అసహ్యానికి గురైంది.

మత విషయంలో ప్రభుత్వం తీసుకున్న అనేకచర్యలు ఈ అసంతృప్తికి ఆజ్యం పోశాయి.

క్రైస్తవ మతాన్ని గురించిన ప్రచారం ఎక్కువైంది. ఆ మతం పుచ్చుకున్న వారికి అవకాశాలు పెరిగాయి. అంతవరకు క్రైస్తవమత ప్రచారకుల కార్యకలాపాలపై గల విధి నిషేధాలు రద్దయినాయి. వారు మార్కెట్లలో, కోర్టుల్లో, సైన్యంలో, ప్రభుత్వోద్యోగుల్లో సహితం ఇతర మతాలను అవమానించే రీతిలో ప్రచారం సాగించసాగారు. మతం మార్చుకున్నా తన కుటుంబ ఆస్తికి వారసత్వం వుంటుందని కొత్త చట్టం వచ్చింది. జైళ్ళలో ఎవరి భోజనం వారు తయారు చేసుకునే పద్ధతి మార్చి సమిష్టి వంట ఏర్పాటు చేశారు. ఇవన్నీ మతంపై దాడిగా హిందూ, ముస్లింలు ఇరువురూ భావించసాగారు.

ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో ప్రవేశపెట్టిన ప్రతి సంస్కరణ సహితం తనపై దాడిగానే ప్రచారం జరిగింది.' సతీ సహగమన నిషేధం మత విషయంలో జోక్యంగా భావించసాగారు. రైల్లో సమిష్టి ప్రయాణాలను అదే అనుమానంతో చూశారు. ఆసుపత్రులలో ఏర్పడిన సమిష్టి వార్డులు స్త్రీ ఘోషా వంటి పద్ధతుల నిర్మూలనకు ఏర్పడిన కూపాలుగా భావించసాగారు.

ఈ విధమైన అనుమానాలకు దోహదపడుతున్న చర్యల మధ్యనే దత్త స్వీకార అధికారం రద్దుకు ప్రభుత్వం పూనుకొంది. బ్రిటన్ ఈ పద్ధతిని తన రాజ్య విస్తరణకు ఎత్తుగడగా ప్రయోగించింది. తమ రాజ్యాలు పోయినందుకే రాజ్యాధిపతులు పోట్లాడారు. కాని ఇది కూడా మతంపైన దాడిగా ప్రచారం జరిగింది.

సతారా, సంబల్‌పూర్, నాగపూర్, బీరార్, ఝాన్సీలను స్వాధీనం చేసుకున్నారు. అయోధ్యను కలుపుకొనడంతో పరిస్థితి భగ్గుమన్నది.

ఆనాటి భారత సామాజిక పరిస్థితులలో నిర్మాణయుతంగా వున్న శక్తి సైన్యం. ఆ సైన్యంలోని బెంగాల్ సైన్యంలో అత్యధికులు అయోధ్య నుండి వచ్చారు. భూమి యజమాన్యంలో ఏదో ఒకవిధమైన సంబంధం కలిసి కులీన కుటుంబాల నుండి వచ్చిన వారే వీరిలో అత్యధికులు. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలో వచ్చే మార్పులకు చాలా త్వరగా స్పందించే వారు. తుదకు రాజ్యాన్ని కాజేయడం వారు భగ్గుమని మండేలాగా, తిరగబడేలాగా తయారుచేసింది.

రాజులనుండి, భూ యజమానులు, విద్యావంతులు, చేతివృత్తుల వారు, వ్యాపారవర్గాల్లో గూడుకట్టుకుని వున్న అసంతృప్తికి సైనికులలో అసంతృప్తి నిర్మాణయుత నాయకత్వాన్ని సమకూర్చి తిరుగుబాటుకు దారితీసింది.

ఏ తుపాకీ గుండ్లను కాల్చడం మత భ్రష్టత్వమని సిపాయిలు భావించారో ఆ తుపాకీ గుండ్లనే శత్రువుపై తిరుగుబాటు సమయంలో ప్రయోగించారు.

మతం వారికి చోదకశక్తి అనేవారు అన్ని మతాల సిపాయిలు భుజం భుజం కలిపి పోట్లాడారనే విషయం, తిరుగుబాటు సమయంలో ఏర్పడిన పాలకవ్యవస్థలో రెండు మతాలవారు కలిసి పనిచేశారనే విషయం అన్నింటినీ మించి బహదూర్‌షాను చక్రవర్తి చేశారనే విషయం గమనిస్తే మతం కీలకమైన అంశం కాదని అంగీకరిస్తారు.

విభిన్న రీతులలో ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఏర్పడిన అస్తవ్యస్తత, తీవ్రతరమయిన దోపిడీ దాదాపు అన్ని వర్గాలలో అసంతృప్తికి కారణమైంది. ఆ అసంతృప్తికి గురైన సిపాయిలు నిర్మాణయుత శక్తి కావడంవల్ల సిపాయిల తిరుగుబాటుగా వెల్లువ ప్రారంభమై దేశంలో అత్యధిక భాగాన్ని కుదిపివేసింది.

అందువల్లనే అంతకుముందు జరిగిన అనేక స్థానిక పోరాటాలలో ఓడిపోయిన శక్తులన్నీ ఈ పోరాటంలో కలిశాయి. ఇందుకు ఉదాహరణ నంతాలీల వంటి గిరిజనులు, అణచివేయబడ్డారని భావించిన పహాబిలు ఉద్యమంలో చేరడం.

అందువల్ల ఇది దేశ వ్యాపితంగా బ్రిటిష్ దాస్య శృంఖలాలను తెంచుకునేందుకు జరిగిన మొదటి దేశవ్యాపిత ప్రయత్నం. కనుకనే దానిని ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంగా పరిగణించుతున్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో

అధిక
దిగుబడులకు
రైతుల నేస్తం
వానపాముల సీడ్స్

ప్రత్తి : MCV.5, LK-861, L389 NHH 44, సవిత, H8 సిరి, ప్రతాప్
మిర్చి : K6, K11, G4
కంది : ICPL - 85063,ICPL- 332, LRG-30
వరి: : MTU-2067, 2077, 5293 BPT - 5204
కూరగాయలు, పెసలు, మినుములు, నువ్వులు మొదలగునవి.....

అల్లూరి విశ్వేశ్వరరావు B.Sc.; (A.G.)

వానపాముల సీడ్స్

Shop:
D.No.6-8-27
8/1, అరండల్‌పేట
గుంటూరు,
Ph: 354733

Residence:
D.No. 4-22-11/1
చైతన్యపురి
గుంటూరు
Ph: 351258

Unit:
రాజీవ్ గాంధీనగర్
రెడ్డిపాలెంరోడ్
గుంటూరు
Ph: 234129

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమానికి ప్రజలలో మంచి స్పందన వచ్చినది. గుంటూరు - 2 నియోజక వర్గంలో ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని ఈ క్రింది పనులు జన్మభూమి కార్యక్రమములో చేర్చి పనులు పూర్తి చేయటమైనది.



చల్లా వెంకట కృష్ణారెడ్డి
ఎం.ఎల్.ఎ
గుంటూరు - 2

ఎ.జి.ఆర్.ఎల్ మార్కెట్ కమిటీ :

1. ఏటుకూరు పాత మద్రాస్ రోడ్ నుండి అనంతవరపాడు (వయా)పాత మద్రాస్ రోడ్ వరకు లింక్ రోడ్ వేయుటకు రు.9.75 లక్షలు మంజూరు చేయటమైనది.
2. ఏటుకూరు పాత మద్రాస్ రోడ్ నుండి అనంతవరపాడు (వయా) కొత్త హరిజన వాడ వరకు లింక్ రోడ్ వేయటకు రూ. 8 లక్షలు మంజూరైనవి.
3. ఏటుకూరు లైబ్రరి స్పీడ్ రోడ్ నుండి లాల్‌పురం వరకు లింక్ రోడ్ వేయుటకు రు. 8 లక్షలు మంజూరైనవి.
4. ఏటుకూరు మద్రాస్ సైడ్ రోడ్ నుండి లాల్‌పురం వాటర్ టాంక్‌ల వరకు లింక్ రోడ్ వేయుటకు రు. 6 లక్షలు మంజూరైనవి.
5. ఏటుకూరు మద్రాస్ రోడ్ నుండి వింజనంపాడు వరకు లింక్ రోడ్డు వేయుటకు రు. 6 లక్షలు మంజూరైనవి.

పై ఐదు పనులు మొత్తం రు. 37.75 లక్షల విలువకలవి.

జనరల్ వర్క్సు :

1. జన్మభూమి పథకంలో-కొండవీటి వాగు మరమ్మత్తులకు రు. 8 లక్షలు విలువ గల పనిని పూర్తి చేయడమైనది.
2. పెదవలకలూరి నుండి తురకపాలెం, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం, లింగాయపాలెం, కొర్నెపాడు గ్రామాల మీదుగా పుల్లడగుండ వరకు రోడ్డు నిర్మాణానికి నాబార్డు నుండి 60 లక్షలు మంజూరు చేయించాము.
3. సి.ఎమ్ రిలీఫ్ ఫండ్ నుండి నలుగురికి కొరిటిపాడు, నల్లపాడు, గుజ్జనగుండ్ల, ప్రత్తిపాడు గ్రామాల వారికి ఒక్కొక్కరికి రు. 30 వేలు చొప్పున యిప్పించితిమి.

సదా మీ సేవలో

చల్లా వెంకట కృష్ణారెడ్డి.

గుంటూరు - 2: ఎమ్.ఎల్.ఎ

జలియన్‌వాలాబాగ్ ఘోర దురంతాలు

"కత్తితో జయించిన సామ్రాజ్యాన్ని, కత్తి బలంతోనే నిలబెట్టుకుంటాం" అని సామ్రాజ్య వాదుల ప్రతిజ్ఞలు వినపడుతున్న రోజులు.

"కత్తిబలంతో ఏలుతున్న పరాయి పాలనను, కత్తి బలంతోనే కూల్చాలి" అనేది భారతదేశంలో గత శతాబ్ద ప్రారంభంలో తలెత్తిన జాతీయ విప్లవకారుల నినాదం.

ఆ నినాదంతోనే భారత దేశంలో అనేక ప్రాంతాల్లో విప్లవ సమితులు ఏర్పడ్డాయి.

వాటిని "రాజద్రోహ ప్రబోధా కేంద్రాలు"గా ప్రభుత్వ కిరాయి రచయితలు వర్ణించసాగారు.

రౌలత్ కమిటీ రిపోర్టు ప్రకారం దీనిలో చేరినవారు అనుశీలన సమితి అనే దానిని ఏర్పాటు చేశారు. దాని అర్థం 'సాంస్కృతిక, వ్యాయామ రంగాల అభివృద్ధి సమాజం' అని. ఇందులో ఒకటి త్వరలోనే కలకత్తాలో పకడ్బందీగా పనిచేయసాగింది. మరొకటి తూర్పు బెంగాల్‌లోని ఢాకాలో పనిచేస్తున్నది. తమ కార్యకలాపాలను ఈ సమితులు అన్ని వైపులకు విస్తరించాయి. ఒక సమయంలో ఢాకా సమితికి గ్రామాలలో, పట్టణాలలో 500 పైగా శాఖలు వున్నాయి. ఇవేగాక ఇంకా చిన్న చిన్న సమితులు అనేకం ఏర్పడ్డాయి. కాని అన్నిటిని ఉద్విగ్నపరచే లక్ష్యం రాజద్రోహమే. తమ సంఖ్యా బలం పెంచుకునేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు అనువైన వాతావరణం ఏర్పర్చడంలో ఇవన్నీ సమైక్యంగానే కృషి చేస్తున్నాయి. వార్తా పత్రికల ద్వారా పాటలు, సాహిత్యం ప్రచురించడం, ప్రబోధాలు' చేయడం, రహస్య సమావేశాలు, సంఘాలు ఏర్పర్చడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని ఏర్పరచి తద్వారా తమ లక్ష్యసాధనకు అవసరమైన వాతావరణం సృష్టించడం వాటి కార్యక్రమం. "ఆందోళనకు స్వాగతం చెప్పండి, దాని చారిత్రక నామమే తిరుగుబాటు" అని యీ సంఘాలు ప్రబోధిస్తున్నాయి.

విప్లవ సంఘాల కార్యకలాపాలు

ఈ సంఘాల కార్యకలాపాలను గురించి 1907 నవంబర్‌లో శాసనసభలో వైశ్రాయి ఈ క్రింది విధంగా చెప్పాడు :

తూర్పు బెంగాల్ నుండి "దాడులు, దోపిడీ, బహిష్కరణ, సార్వత్రిక చట్టరాహిత్యాన్ని గురించిన వార్తలు ప్రతి రోజూవస్తున్నాయి. వీటన్నిటినీ ఆందోళన కారులు ప్రోత్సహిస్తున్నారు. ఫలితాలు ఏమిటో వారికి అసలు పట్టడం లేదు. అవెంత భయానక విషయాలలో వారు తలపోయడంలేదు. బహిరంగసభలలో ఉపన్యాసాలద్వారా, కరపత్రాల ద్వారా వారీ చర్యలను ప్రబోధిస్తున్నారు. అనేకమంది రహస్యంగా పనిచేస్తున్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతిభేదాన్ని రెచ్చగొట్టేందుకు వచ్చే ఏ చిన్న అవకాశాన్ని వారు జారవిడువడంలేదు.

1907లోనే లెఫ్టినెంట్ గవర్నర్‌పై హత్యా ప్రయత్నం జరిగింది. ఢాకా జిల్లా మేజిస్ట్రేట్‌ను వెనుకనుండి కాల్చివేశారు. చంద్రనాగోర్ మేయర్‌పై 1908లో హత్యా ప్రయత్నం జరిగింది. రాజద్రోహనేరం ఆరోపించిన వారికి శిక్షలు విధించినందుకు ప్రతీకారంగా కలకత్తా జిల్లా జడ్జిపై హత్యాప్రయత్నం జరగగా ఆయన తప్పించుకొనటంతో పొరపాటున ఇద్దరు ఇంగ్లీషు వనితలు మరణించారు. కలకత్తా శివార్లలో బాంబులు, మందుగుండు తయారుచేసే ఫ్యాక్టరీ కనుక్కున్నారు. బెంగాల్ విప్లవకారులకు మహారాష్ట్ర, పంజాబ్ విప్లవకారులకు మధ్య సంబంధాలు ఏర్పడినట్లు అనుమానాలు తలెత్తాయి. అలీపూర్ కుట్రకేసు పేరిట అనేకమందిని విచారణకు పెట్టారు. ఒక విప్లవకారుడు అప్రూవర్‌గా మారినందుకు మిగతా విప్లవకారులు అతనిని జైల్లోనే చంపివేశారు. విప్లవకారులపై దమనకాండ సాగించే పోలీసు అధికారులపై చర్యలు విస్తృతమైనాయి.

"1906 నుండి విప్లవకారులు 210 చర్యలకు పూనుకున్నారు. మరో 101 సందర్భాలలో అలాంటి చర్యలకు పూనుకున్నారు. ఈ చర్యలలో, వాటికి సంబంధం చిన కుట్రలలో 1,038 మంది పాల్గొన్నట్లు ఖచ్చితమైన సమాచారం వుంది' ' అని రౌలత్ కమిటీ పేర్కొన్నది.

1906 నుండి 1909 వరకు ఒక్క బెంగాల్‌లోనే 550 రాజకీయ కేసులు విచారణకు వచ్చాయి. వేలాది ప్రజలు బహిరంగసభల్లో పాల్గొనసాగారు. బ్రిటిష్ వ్యతిరేక ఉపన్యాసాలు ప్రతిధ్వనించసాగాయి. "యుగాంతర్", "సంధ్య", "వందేమాతరం" వంటి పత్రికలు అనునిత్యం జాతీయ భావాలను వ్యాప్తి చేయసాగాయి.

1907 రాజద్రోహ బహిరంగసభల నిషేధచట్టం వచ్చింది. 1908, 1910 సంవత్సరాలలో దేశ భాషాపత్రికలపై ఆంక్షలు విధిస్తూ చట్టాలు వచ్చాయి. 1913 క్రిమినల్‌లా అమెంట్‌మెంట్ యాక్ట్ వచ్చింది. 1908లో ప్రేలుడు పదార్థాల చట్టం ఏర్పడింది.

అయినా విప్లవకారుల కార్యకలాపాలను అణచలేకపోయింది.

అనేకమంది విప్లవకారులు విదేశాలకు వెళ్ళారు. భారత స్వాతంత్ర్యాన్ని గురించి ప్రచారం చేయసాగారు. విదేశాలలో పత్రికలు ప్రకటించసాగారు.

శ్యాంజీకృష్ణవర్మ, వి. డి. సావర్కర్, లాలా హరిదయాల్, మేడం కామా, అజిత్‌సింగ్, చటోపాధ్యాయ వంటి వారు వీరిలో ముఖ్యులు.

అలాగే అమెరికా, కెనడాలలో

→

రాష్ట్రస్థాయిలో మా సంస్థ కీర్తి ప్రతిష్టలు సాధించిన మా సాయి శాంతినికేతన్ ఆణిముత్యాలు

A.P.R.J.C. 97

State 4th Rank



జి. మురళీధర్
C.G.M.R.No.0360009

సాయి శాంతినికేత్

S.B.I. దగ్గర, కైలాసపురం రోడ్, విశాఖపట్నం 24 ఫోన్: 543076

విశాఖలోనే కాక ఉత్తరాంధ్రలో అత్యుత్తమ స్టేట్ ర్యాంకుల సాధనకు కృషిచేసిన మా విద్యార్థులకు, అధ్యాపక బృందానికి మా హార్ధిక శుభాకాంక్షలు,

కరస్పాండెంట కాద భాస్కరరావు

State 8th Rank



కె. నాగరాజు
C.G.M.R.No. 0360008

RSL HOTELS & RESORTS

DOSA **MELA** Rs.10/-
BIRYANI Rs.35/-

PAVITRA A/C
Veg-restaurant

AMRUTHA A/C
Non veg-Restaurant



Kabab, Moghalai Hyderabad special

Enjoy the dishes with Orchestra Buffet Lunch for only Rs.100/-

UNDER NEW MANAGEMENT

Hotel Sarovar, Dwarakangar, visakhapatnam -16

Marriages and Birthday Parties
Contact Ph: 555260, 555995,551758

అడ్మిషన్ నోటీస్ (1997-98)

బెతస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్

(బెతస్థ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి అనుబంధ సంస్థ)

డోర్ నెం. 55-2-26, రామాలయం వద్ద, పాతవెంకోజీపాలెం,
హెచ్.బి.కాలనీ (పోస్టు), విశాఖపట్నం-22,
Phones : 532727(Off), 567516(R)

శానిటరీ ఇన్‌స్పెక్టర్ /M.P.H.W./ హెల్తు అసిస్టెంట్ (మేల్ అండ్ ఫిమేల్) ట్రైనింగ్ కోర్స్

పై మా శిక్షణ సంస్థ అందిస్తున్న ప్రభుత్వంచే గుర్తించబడిన జాబ్ ఓరియంటెడ్ కోర్స్ G.o.m.s.No.35/95 తే 30-1-95 ది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ వారిచే గుర్తించబడి (Recognised) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి W.P.M.P.No.3736/96 in W.P.No. 3102/96 తే 22-2-96 ది లో గల ఆదేశములు మేరకు కొనసాగింపబడుచున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ హైజిన్, న్యూఢిల్లీ (Institute of Public Health & Hygiene, New Delhi) వారి (D.P.H. & S. Technology)

నాల్గవ బ్యాచ్ అడ్మిషన్లు ప్రారంభం

శిక్షణా కాలం: ఒక సంవత్సరము మాత్రమే

విద్యార్హతలు: ఎస్.ఎస్.సి ఇంటర్ డిగ్రీ లేదా తత్సమాన ఉత్తీర్ణత, పురుష మరియు మహిళా అభ్యర్థులు ప్రవేశానికి అర్హులు.

Ph: 552530

SRI SUDHA HOTEL (A.C.)

VEG & NON VEG RESTURENT
OPP: R.T.C. COMPLEX
DWARAKANAGAR,
VISAKHAPATNAM.

RDR

Ph:(O) 568332
(R) 546369
Pager: 9698 121905

A to Z SUPPLIERS



FLOWER& LIGHTING DECORATORS
CATERING & SERVING
VIDEO FILMING
GENERATORS FOR HIRE 5 KVA TO 380 KVA

RDR MUSICAL BAND PARTY AND ORKISTRA

PROPRIETOR
R.DURGA RAO

D.No. 28-2-1, Upstairs ,
PrakasaRao Pet Jn. Visakhapatnam-20

GOUTHAM BOOKS & STATIONERY

Apsara Road, Jagadamba Junction,
Visakhapatnam-530 002. ©: 576242

Suppliers of High class Stationery Material

Note books
Paper and Paper Products
School Books
College Text Books
Guides &
Computer Stationery.

బ్రతుకుతెరువు కోసం వెళ్ళిన భారతీయులు ముఖ్యంగా సిక్కులతో 'గదర్' పార్టీ ఏర్పడి సాయుధ తిరుగు బాటుకు సన్నాహాలు చేయ సాగింది.

ఇటువంటి స్థితిలో ప్రథమ ప్రపంచయుద్ధం వచ్చింది.

భారత బూర్జువా వర్గం యుద్ధ ప్రయత్నాలను బలపరచింది. యుద్ధ సన్నాహాలలో భాగం పంచుకొంది.

కాని జాతీయ విప్లవకారుల ఆలోచన ఇందుకు భిన్నంగా సాగింది.

బ్రిటన్ ఇబ్బందులలో ఉన్నప్పుడే తిరుగుబాటుచేసి స్వాతంత్ర్యం సంపాదించుకోవాలని వారు పథకాలు వేశారు. ఇందులో భాగంగానే బ్రిటన్‌తో యుద్ధంలో వున్న రాజ్యాలన్నిటితో సంబంధాలు పెట్టుకున్నారు.

అందులో భాగంగా టర్కీ-జర్మన్ మిషన్ ఏర్పాటు చేశారు. దాని ఆధ్వర్యాన రాజా మహేంద్రప్రతాప్ అధ్యక్షుడుగా ప్రథమ భారత ప్రవాస ప్రభుత్వం ఏర్పాటైంది.

బెంగాల్‌కు ఆయుధాలు చేరవేసేందుకు అమెరికాలో ప్రయత్నాలు జరిగాయి. బ్రిటిష్ ప్రభుత్వ వత్తిడితో అమెరికా ప్రభుత్వం శాన్‌ఫ్రాన్సిస్కోలో 'హిందూ కుట్రకేసు'ను బనాయించింది. యుద్ధ సమయంలో విదేశాలలో వున్న భారతీయ సిపాయిల్లో అసంతృప్తిని రెచ్చగొట్టేందుకు తిరుగుబాట్లు సృష్టించేందుకు ప్రయత్నాలు చేసేవారు. విదేశాల సహకారంతో భారతదేశంలో తిరుగుబాటుకు, ముఖ్యంగా సైన్యంలో తిరుగుబాటుకు పెద్ద ప్రయత్నం జరిగింది.

వాహాబీ ఉద్యమం తిరిగి తలెత్తి వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో తిరుగు బాటును ప్రోత్సహించింది. సరిహద్దులలో బ్రిటిష్ ప్రభుత్వంపై దాడి చేయాలని, అదే సందర్భంలో దేశంలోని ముస్లింలంతా తిరగబడాలని ఒక ప్రయత్నం జరిగినట్లు 'సిల్కులెటర్' కేసు ద్వారా బయటపడింది.

'కామగాటమారు', 'మారు' ఉదంతం ప్రఖ్యాతమైంది.

''చట్టధిక్కారము, చట్టబద్ధ అధికార ధిక్కారాన్ని ప్రచారం చేయడానికి అనువైన వాతావరణం యుద్ధం మూలంగా ఏర్పడిందని ప్రభుత్వ శత్రువులు భావిస్తున్నారు. ఈ ప్రభావం ఇలా ఉండగా కరువు పరిస్థితులు తాండవిస్తున్నాయి. వీటి ఫలితంగా భద్రతా రాహిత్యతాభావం, భయానకస్థితి ఏర్పడే విధంగా పెద్దఎత్తున ఆస్తులపై నిర్మాణయుతమైన దాడులు జరిగే ప్రమాదం ఉంది.... అని ఆనాటి పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ పేర్కొన్నాడు.

రౌలత్ నాయకత్వాన కమిటీ ఏర్పాటు

ఈ పరిస్థితినంతా పరిశీలించి, నివారణకు ఏ చర్యలు తీసుకోవాలో నివేదించేందుకు జస్టిస్ రౌలత్ నాయకత్వాన బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. దాని పేరే రాజద్రోహ నేరాల కమిటీ. ఆ కమిటీ విచారించి చేసిన సిఫార్సుల మేరకు ఒక చట్టం చేశారు. దానినే రౌలత్ చట్టం అంటారు.

యుద్ధకాలంలో భారత రక్షణచట్టం, దానిక్రింద నిబంధనలు రూపొందించారు. రక్షణకు ఆటంకాలు కలిగిస్తున్నారనే పేరిట ఎవరైనా ఎలాంటి ఆరోపణ, విచారణ లేకుండానే జైలులో వుంచే అధికారం వుండేది. యుద్ధానంతరం ఆ చట్టం రద్దవుతుంది.

శాంతికాలంలో సహితం అలాంటి అధికారాలు తమకు వుండాలని భారత ప్రభుత్వం భావించింది. రౌలత్ కమిటీ సూచనలు అందుకు ఎంతో అనువుగా వున్నాయి.

పౌరహక్కులను కాలరాచే చట్టం రౌలత్ చట్టం. ఎవరినైనా నేరారోపణ లేకుండా, న్యాయ విచారణ జరగ కుండానే రెండు సంవత్సరాలపాటు నిర్బంధంలో వుంచే అధికారం ప్రభుత్వానికి ఈ చట్టం మూలంగా ఏర్పడుతుంది. రాజద్రోహ నేరానికి పాల్పడిన వారిని ప్రత్యేక కోర్టుల ద్వారా విచారించేందుకు అధికారం వుండేది. రాజద్రోహకరమైనవిగా ప్రకటించిన కరపత్రాలు కలిగివుండడం కూడా రాజద్రోహం క్రిందనే భావించేంత కఠినమైన నిబంధనలు వున్నాయి. ఆ చట్టంలో సాధారణ సబ్ ఇన్‌స్పెక్టర్ అయినా అనుమానం ఏర్పడితే ఏ వ్యక్తినైనా వారంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు.

1919 ఫిబ్రవరి 6వ తేదీన ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. నామినేటెడ్ సభ్యులతోసహా అనధికార సభ్యులంతా దీనిని వ్యతిరేకించారు. అయినా కౌన్సిల్‌గల అధికారులైన సభ్యుల మెజారిటీతో 1919 మార్చి 18 నాటికి ఆ చట్టం ఆమోదింపబడింది.

రౌలెట్ చట్టానికి నిరసనగా ఉద్యమం

ప్రధానంగా ఈ చట్టం విప్లవకారులకు వ్యతిరేకంగా వుద్దేశింపబడింది. కాని జాతీయోద్యమం మొత్తం దానిని ఒక సవాలుగా తీసుకున్నారు.

ఈ చట్టానికి నిరసనగా నిషిద్ధ సాహిత్యం అమ్మి అరెస్టులు కావాలని ముందు నిర్ణయించారు. కాని గాంధీజీ ఈ పోరాటానికి మరో రూపం ఇచ్చారు.

ఏప్రిల్ 6న దేశ వ్యాపితంగా హర్తాళ్ జరపాలనేది ఆ నిర్ణయం. ఏప్రిల్ 6 ఆదివారం. అందువల్ల హర్తాళ్ జయప్రదం అయ్యేందుకు వీలు ఏర్పడింది. "ముందుగా తమ యజమానుల నుండి సెలవు మంజూరు చేయించుకొని హర్తాళ్‌లో పాల్గొనాలని ఉద్యోగులకు విషమ షరతు విధించారు.

పన్నుల నిరాకరణకు పూనుకోవాలని స్వామి శ్రద్ధానంద ప్రతిపాదించారు. గాంధీజీ ఈ సూచన నిరాకరించారు. సత్యాగ్రహ వ్యవహారంలో నేను సిద్ధహస్తుడిని నా మాటను అనుకరించండి అని గాంధీజీ ఆయనకు సమాధానం చెప్పారు. ప్రజలను కదిలించడం పట్ల వ్యతిరేకతను వెలిబుచ్చిన "మోడరేట్" నాయకులు దిన్‌షావాచాకు ఒక పుస్తకం రాస్తూ 'కేవలం విజ్ఞప్తులవంటి వాటితో భవిష్యత్ తరాలు సంతృప్తిపడవు... విప్లవ కార్యకలాపాలను ఆపేందుకు సత్యాగ్రహం ఒకటే మార్గంగా నాకు కనిపిస్తున్నది" అని రాశారు.

కాంగ్రెస్ ప్రజలను కదిలించే స్థితిలో లేదు. హోంరూల్‌లీగ్ ఒక విభాగానికి నాయకురాలైన అనిబిసెంట్ ఈ దశకు వచ్చే సరికి "మోడరేట్" భావాలు సంతరించుకుంది. రెండవ విభాగానికి నాయకుడైన తిలక్ 1918 సెప్టెంబర్ నుండి లండన్‌లోనే వున్నారు. ఆవిధంగా ఆ రెండు విభాగాలకు నాయకత్వం కొరవడివుంది. →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

లక్ష్మీపురం గ్రామ పంచాయతీ

ముదిగొండమండలం, ఖమ్మంజిల్లా

పొల్సంచి రామారావు,
సర్పంచ్

సర్పంచ్: పొల్సంచి రామారావు

ఉపసర్పంచ్: మామిళ్ళపల్లి రాజమ్మ
(5వ వార్డు)

వార్డు మెంబర్లు:

నక్కని కోటయ్య	1వ వార్డు
గండు బిక్షం	2వ వార్డు
సయ్యద్ సర్వర్‌భీ	3వ వార్డు
షేక్ నబీసాహెబ్	4వ వార్డు
పల్లెపొంగు సరోజిని	6వ వార్డు
పెద్దపొంగు వీరాస్వామి	7వ వార్డు
పల్లెపొంగు శ్రీనివాస్	8వ వార్డు

గ్రామాభివృద్ధికి తోడ్పాటు నిచ్చే మంత్రిగారికి
ఎం.పి., ఎం.ఎల్.ఎ. గార్లకు కృతజ్ఞతలు తెలుపుతూ
ప్రత్యేక శ్రద్ధతో పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు నిస్తున్న
డి.పి.ఒ. డా॥ యం. సుధాకర్‌రావుగారికి కృతజ్ఞతలు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

మల్లారం గ్రామ పంచాయతీ

ముదిగొండ మండలం, ఖమ్మంజిల్లా

కారుమంచి రోషయ్య,
ప్రెసిడెంట్.

ప్రెసిడెంట్:
శ్రీ కారుమంచి రోషయ్య

వైస్ ప్రెసిడెంట్:
ముద్రబోయ్ని వెంకటేశ్వర్లు

వార్డు సభ్యులు: నాగారపు పార్వతమ్మ
లక్క శ్రీను
కాశిమళ్ళ చెన్నయ్య
అన్నెపోగు మాణిక్యం
పిడతల పుల్లయ్య
నాదెళ్ళ నాగేశ్వరరావు
దాసర కృష్ణ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

చిరుమర్రి గ్రామ పంచాయతీ

ముదిగొండ మండలం, ఖమ్మంజిల్లా

కోసూరు లక్ష్మయ్య,
ప్రెసిడెంట్

ప్రెసిడెంట్:
కోసూరు లక్ష్మయ్య

వైస్ ప్రెసిడెంట్:
చింతకాయల సామ్రాజ్యం

వార్డు సభ్యులు:
ఇసుప లక్ష్మి
కోరట్ల వెంకట్రావమ్మ
మండల రామనాథం
వేముల వెంకట్రావమ్మ
మోర రాజోలు
షేక్ వలీ సాహెబ్
సామినేని జగన్నాథం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

పండ్రేగుపల్లి గ్రామ పంచాయతీ

ముదిగొండమండలం, ఖమ్మం జిల్లా

షేకు దస్తగీర్ ప్రెసిడెంట్

ప్రెసిడెంట్:
షేకు దస్తగీర్

వైస్ ప్రెసిడెంట్:
సూరంపల్లి కోటేశ్వరరావు

వార్డు సభ్యులు : ఓనగోటి పుల్లయ్య
: బాజ నారాయణ
: ఓబన బోయ్ని ముత్తయ్య
: పసుపులేటి వెంకటేశ్వర్లు
: కామాల వెంకటేశ్వర్లు
: ధారావతు రామకోటి
: నాకబాల పుష్పావతి
: కొత్తా మంగమ్మ
: బలవంతు జయమ్మ

గుమస్తా: : యస్.కె. పాషా

92

ఈ కొరతను గాంధీజీ పూరించారు. బొంబాయిలో సత్యాగ్రహ సభను ప్రారంభించారు. ఆయనకు అప్పటికే ముస్లిం నాయకులతో సన్నిహితమయిన చక్కని సంబంధాలు వున్నాయి.

సత్యాగ్రహ సభ ఆధ్వర్యాన ఒక సత్యాగ్రహ ప్రతిజ్ఞను రూపొందించి సంతకాలు సేకరించసాగారు. ఈ ప్రతిజ్ఞపై సంతకాలు ప్రధానంగా బొంబాయి రాష్ట్రంలో జరిగాయి. బొంబాయి నగరంలో 397. గుజరాత్‌లో 400, సింధులో 101 సంతకాలు జరుగగా, బొంబాయి రాష్ట్రం వెలుపలినుండి 84 సంతకాలు మాత్రమే వచ్చాయి.

కాని ఈ సంతకాలు ప్రజలలో వుండే అసంతృప్తికి చిహ్నంకాదు.

దుర్భరమైన ఆర్థిక పరిస్థితులు

యుద్ధకాలంలో పరిశ్రమలు, ఉద్యోగ వసతులు పెరిగాయి కాని యుద్ధం పూర్తికాగానే యుద్ధావసరాలు లేనందున పారిశ్రామిక వుత్పత్తి తగ్గడం ప్రారంభమైంది. దానితో రిట్రెంచ్‌మెంట్లు ప్రారంభమైనాయి. యుద్ధకాలంలో యిచ్చిన "యుద్ధ అలవెన్స్"ను యుద్ధానంతరం మానివేసేందుకు యజమానులు ప్రయత్నించారు.

దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం సమ్మెలకు పూనుకుంది. 1918 చివర, 1919 ప్రారంభంలో జరిగిన సమ్మెలలో 1,25,000 మంది కార్మికులు (బొంబాయిలోనే) పాల్గొన్నారు. జౌళి కార్మికులతో ప్రారంభమైన ఈ సమ్మె వ్యాపారసంస్థలకు, డాక్ వర్కర్లకు, పరేల్ రైల్వే వర్క్‌షాప్‌కు కూడా వర్తించింది.

యుద్ధకాలంలో ధరలు విపరీతంగా పెరిగాయి. పారిశ్రామిక వస్తువుల ధరలు పెరగగా, వాణిజ్య పంటల ధరలు విపరీతంగా పడిపోయాయి. కాగా ఆహారధాన్యాల ఎగుమతి ఫలితంగా ఆహార ధాన్యాలు విపరీతంగా పెరిగాయి.

1913లో 143 (1873=100) పాయింట్లుగా వున్న ధరలు 1918 నాటికి 225 పాయింట్లకు, 1919కి 276కు పెరిగాయి.

1914లో గోధుమ ధర 166 పాయింట్లుకాగా, 1918 నాటికి 259కి పెరిగింది. పేదలు తినే ఆహారధాన్యాలు మరీ విపరీతంగా పెరిగాయి.

ఆ విధంగా గ్రామీణ పేదల జీవితం పస్తులబ్రతుకు అయింది.

చేతివృత్తులు, ముఖ్యంగా చేనేత పరిశ్రమ బాగా దెబ్బతిన్నది. దిగుమతి చేసుకునే నూలు ధర విపరీతంగా పెరిగింది. అదేవిధంగా మిల్లుల ఉత్పత్తి సహితం పెరిగిపోటీ తీవ్రతరమైంది. ఉదాహరణకు 1913-14లో నూట ఒక్కకోటి 88 లక్షల గజాల చేనేత బట్ట ఉత్పత్తి కాగా, 1919-20 నాటికి 50 కోట్ల 60 లక్షల గజాలకు పడిపోయింది. సగానికిపైగా తగ్గింది. కాగా అదేకాలంలో మిల్లు బట్ట ఉత్పత్తి 117 కోట్ల గజాలనుండి 163 కోట్ల గజాలకు పెరిగింది.

యుద్ధకాలంలో పన్నులు పెరిగాయి. ఆ పన్నులలో సహితం కస్టమ్స్ పన్నుల వంటివి ఎక్కువగా పెరిగాయి. ప్రజల బ్రతుకులను దుర్భరం చేశాయి.

అగ్నిపర్వతంలా వున్న పంజాబ్

భారతదేశం పరిస్థితి ఇది కాగా, పంజాబ్‌లో పరిస్థితి మరింత దారుణంగా వుంది. పంజాబ్ నుండి మూడు లక్షల మంది సైనికులను యుద్ధంలో పాల్గొనేందుకు చేర్చుకున్నారు. వీరిలో అత్యధికులు బలవంతంగా రిక్రూట్ చేయబడ్డవారే. కాగా యుద్ధ నిధుల వసూళ్ళలో సహితం ఎంతో బలాత్కారం కనిపించింది. ఆహార ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్‌నూ నిర్బంధంగా సాగించారు. ఫలితంగా సాధారణ ప్రజలకు తిండిగింజలు కరువయినాయి. పంజాబ్ గవర్నర్ ఓడయ్యార్ పరిపాలన అన్ని వర్గాలలోనూ ద్వేషానికి గురై వుంది.

అగ్నిపర్వతంలాగా వున్న పరిస్థితి.



జలియన్‌వాలాబాగ్ మారణకాండ జరిగిన ప్రదేశం, మృతుల స్మృతిచిహ్నం

ఇలాంటి పరిస్థితిలో సత్యాగ్రహం పిలుపు వచ్చింది.

అణచివుంచిన ఆగ్రహం చెలియలికట్ట దాటింది. ప్రభుత్వ దుర్మార్గులు సహితం అవధులు లేకుండా సాగాయి.

సత్యాగ్రహానికి ముందే ప్రజల నోళ్ళు మూయాలని ఓడయ్యార్ ఉత్తర్వులు. ప్రజలలో మంచి వక్తలుగా పేరున్న వారెవరూ బహిరంగసభల్లో పాల్గొనడానికి వీలులేకుండా నిషేధ ఉత్తర్వులు ఇచ్చారు. పత్రికలపై విధి నిషేధం విధించారు. మార్చి 29న డాక్టర్ సత్యపాల్ బహిరంగసభల్లో మాట్లాడడం నిషేధించారు.

సత్యాగ్రహానికి మొదటి ముహూర్తం మార్చి 30. తగినంత వ్యవధిలేదని దానిని ఏప్రిల్ 6కు మార్చారు. మార్పు తెలియని

→

అమృతసర్ మార్చి 30నే హర్తాళ్‌కు పూనుకుంది. ఆనాడు అమృతసర్ బోసిపోయింది. అంగళ్ళు మూత పడ్డాయి. వ్యాపారం నిలిచిపోయింది. ప్రజాజీవితం స్తంభించింది. సాయంకాలం జలియన్ వాలాబాగ్‌లో బహిరంగసభ జరిగింది. డాక్టర్ కిచ్లూ అధ్యక్షత వహించారు. ప్రశాంతంగా ఉద్యమం నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆనాడు ప్రశాంతంగా సాగిపోయింది. మార్చి 30వ తేదీన మరలా హర్తాళ్ జరపాలని రాజకీయ కార్యకర్తలు నిర్ణయించారు.

మైల్స్ ఇర్వింగ్ అమృతసర్‌కు డిప్యూటీ కమిషనర్. నగరంలో ప్రముఖులు సమావేశం ఏర్పరిచారు. మార్చి 20న హర్తాళ్ జయప్రదమైన దృష్ట్యా ఏప్రిల్ 6న జరగనున్న హర్తాళ్‌ను మానవలసిందిగా కోరాడు. డాక్టర్ కిచ్లూ, డాక్టర్ సత్యపాల్‌లు ఈ ప్రతిపాదనను ప్రతిఘటించారు. ఇది ఏప్రిల్ 5న జరిగింది.

ఏప్రిల్ 6న అమృతసర్ మరోసారి హర్తాళ్ జరిపింది. బజార్లు నిర్మానుష్య మైనాయి. వ్యాపారం మూలబడింది. నగరంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌ని ప్రజలు ఆపివేశారు. బహిరంగ సభ జరిగింది. 50 వేల మంది ప్రజలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 9న శ్రీరామనవమి. అమృతసర్‌లో ఆ పండుగను అపురూపంగా చేసుకుంటారు. చుట్టూ గ్రామాలనుండి వేలాది రైతాంగం ఆ మహోత్సవంలో పాల్గొంటారు.

అలాంటి శ్రీరామనవమి 1919లో కొత్తరూపం సంతరించుకుంది. అంతవరకు అది హిందువుల పండుగ. ఆ ఏడు భారతీయులందరి పండుగ అయింది. హిందువులు, ముస్లింలు ఒకరి చేతి నీరు ఒకరు తాగసాగారు. ప్రజలు గుమిగూడిన ప్రతిచోటా "హిందూ- ముస్లింకీ జై", "మహాత్మాగాంధీకీ జై" అని నినాదాలు ప్రతిధ్వనించసాగాయి.

ప్రభుత్వం బెంబేలెత్తింది.

కిచ్లూ, సత్యపాల్‌లను మరొకచోటికి తరలించమని లెఫ్టినెంట్ గవర్నర్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించాడు.

కిచ్లూ, సత్యపాల్ గారలను తన బంగళాలో కలుసుకో వలసిందిగా ఇర్వింగ్ ఆహ్వానించాడు. బంగళాకు వెళ్ళిన తరువాత తరలింపు ఉత్తర్వు యిచ్చాడు. అమృతసర్ నుండి ధర్మశాల నూట అరవై కిలోమీటర్లు. ఇద్దరినీ చెరొక కారులో ఎక్కించి, వెనుక మిలిటరీ ఎస్‌కార్ట్ అనుసరించింది.

కిచ్లూ, సత్యపాల్‌లను తరలించిన వార్త అమృతసర్ నగరమంతా వ్యాపించింది. ప్రజలు ఎక్కడికక్కడ గుమిగూడటం సాగించారు. "నాయకులను ఎక్కడకు తరలించారు?" ఇదే ప్రశ్న ఎవరినోటవిన్నా అదే ప్రశ్న.

రైల్వే బ్రిడ్జి వద్ద ప్రజలు గుమిగూడారు. అక్కడి సైనికులు యిద్దరు కాల్పులకు పూనుకున్నారు. ఆరు, ఏడు గుండ్లు పేల్చారు. గుంపులో నలుగురు నేలకూలారు.

ప్రజల ఉద్రేకం కట్టలు తెంచుకుంది. కాల్పులకు కారకుడైన ఇర్వింగ్ ప్రజల ముందుకొచ్చి ప్రజలను వెళ్ళిపొమ్మని కోరాడు. "నాయకులెక్కడ" ప్రజావాహిని నిలదీసింది. సమాధానంలేదు. ప్రజలు రెచ్చిపోయారు. రాళ్ళ వర్షం.

సైన్యం కాల్పులు

సైన్యం తుపాకులు పేల్చింది. 25 మంది అక్కడికక్కడే మరణించారు. అనేకమంది గాయపడ్డారు. బాధలు, మూల్గులతో ఆ ప్రదేశం ప్రతిధ్వనించింది.

బ్రిడ్జి దగ్గర కాల్పుల వార్తదానంలాగా వ్యాపించింది. వేలాది ప్రజలు రోడ్లకెక్కారు. దాగివున్న బ్రిటిష్ వ్యతిరేకత భగ్గుమన్నది.

"మన సోదరులను కాల్చి వేశారు. యూరోపియన్లను తగుల బెట్టండి" అనే నినాదంతో కార్యరూపం ధరించింది.

టెలిగ్రాఫ్ ఆఫీసు ధ్వంసమైంది. టెలిగ్రాఫ్ మాష్టర్‌ను ఒక జవేందారు దాటవేశాడు.

ప్రజలు రైల్వే గూడ్స్ షెడ్‌ను ఆక్రమించుకున్నారు. అక్కడి యూరోపియన్ గార్డ్‌ను చంపివేశారు.

టెలిఫోన్ తీగలు తెగిపోయాయి. రైల్వే లైను విధ్వంసమైంది.

ఇంగ్లీషు బ్యాంకులన్నిటినీ దోచేశారు.

మార్సెల్లా షేర్‌వుడ్ మిషనరీ. అనేక పాఠశాలలు నడుపుతున్నది. ఆమె గుంపు కంటపడింది. దాడిచేశారు. ఆమెను ఒక ఇంటివారు దాచి రక్షించారు.

రెండు గంటలలో బ్రిటిష్ పాలనకు చిహ్నమైన ప్రతి భవనం తగులబడింది.

అమృత్‌సర్‌కు వెలుపలి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

యూరోపియన్‌ల నందరనూ గోవిందఘర్ కోటకు తరలించింది ప్రభుత్వం. అలా పారిపోతున్న యూరోపియన్లను ప్రజలు పారిపోనిచ్చారు.

లాహోర్‌లో రైల్వే టెలిఫోన్ ద్వారా మాత్రమే సంబంధాలు మిగిలాయి. ఇర్వింగ్ రాష్ట్ర కేంద్రానికి పరిస్థితి వివరించగలిగారు.

ప్రభుత్వం జనరల్ డయ్యర్‌ను అమృతసర్ పంపింది. ఇర్వింగ్, పోలీస్ సూపరింటెండెంట్‌లతో అతను సమావేశమయ్యాడు. అమృతసర్‌ను డయ్యర్‌కు అంటే సైన్యానికి అప్పజెప్పారు.

ఏప్రిల్ 12 డయ్యర్ తన పాశవిక బలాన్ని ప్రదర్శించదలిచాడు. 445 మంది సైన్యంతో అమృతసర్ నగరంలో కవాత్ చేయించాడు. రెండు సాయుధ శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి.

"హిందూ- ముస్లింకీ జై"

ప్రజలు సైన్యాలను చూచారు. హేళన చేశారు. "హిందూ- ముస్లింకీ జై" అంటూ నినాదాలు యిచ్చారు.

డయ్యర్ అతి క్రూరుడు. భారతీయ వ్యతిరేకత అతని నరనరాన జీర్ణించి వుంది. 'తమ జాతి మహోన్నత జాతి' అని అతని తత్వం. భారతీయుల వంటి హీనజాతిని ఏలడానికే భగవంతుడు తమను సృష్టించాడనే అతని భావం. నీచులను శిక్షించేందుకే సైన్యం అని అతని ఆలోచన.

ఏప్రిల్ 13 బైసకీ పండుగ దినం పంజాబ్ అంతటా దానిని అతి పవిత్రంగా ఆచరిస్తారు. స్వర్ణదేవాలయ పవిత్ర జలాలలో స్నానమాడి జన్మ తరింపచేసుకోవడం అందరి ఆచారం. ఆ పండుగకోసం వేలాది ప్రజలు తరలివస్తున్నారు అమృతసర్‌కు.

ప్రజా సమూహాలను చూడగానే డయ్యర్‌కు చిరాకువేసింది. మరోసారి తన ప్రతాపం ప్రదర్శించాలనుకున్నాడు. సైన్యాలను వీధుల్లో నడిపించాడు. రెండు సాయుధ శకటాలు సైన్యం వెంట →

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో

విశ్వవిఖ్యాతి గాంచిన విమల్ వస్త్ర సంపద
కుటుంబ మందరికీ అలరించే ప్రఖ్యాత షోరూంలు!

ONLY VIMAL

From India's most modern textile plant — ONLY VIMAL

సూటింగ్స్
షర్టింగ్స్
చీరలు
డ్రస్ మెటీరియల్

విమల్ - భారతదేశంలో అత్యధికంగా
అమ్ముడుపోయే ఉత్కృష్ట వస్త్ర సంపద

VIMAL మిల్స్ షోరూం

లార్సెన్ ప్లాజా, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.
ఫోన్స్: 545562, 545324, ఫ్యాక్స్: 545946

Ph: 540830

SRI VAMSI FURNISHINGS
BOUTIQUE
Harmony
INTERIOR FASHION TEXTILES BY VIMAL

D.No. 30-15-123 Potluri Mansions, Dabagardens, VISAKHAPATNAM-20

శ్రావణ మాసపు సరిక్రొత్త శ్రేణి ....

ఫర్నిషింగ్స్	డ్రస్‌మెటీరియల్స్
చుడీదార్ సెట్స్	రడీమేడ్స్
పట్టుచీరలు	ఫ్యాన్సీచీరలు
సూటింగ్స్	షర్టింగ్స్

కంచిపట్టుచీరల మహోత్సవం

చందన బ్రదర్స్

లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్
జగదాంబ సెంటర్
విశాఖపట్నం

నవ్య శోభల నాణ్యత... చందన వస్త్రాల ప్రత్యేకత !

హోల్ సేల్ రేట్లకే రిటైల్‌గా అమ్మే ఏకైక షోరూం.

శుభాకాంక్షలతో — ఫోన్: (ఆర్) 555545

ప్రభుత్వ ఉద్యోగ అవకాశము గల కోర్సు

బ్యూల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్

బాజీ జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం-27

ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ హైజీన్, న్యూఢిల్లీ
వారి కోచింగ్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య,
ఆరోగ్యశాఖ వారి జి.ఒ.ఎం.ఎస్.నెం. 35/95,
తేదీ: 30-1-95న గుర్తించబడినది.

డిప్లొమా ఇన్ పబ్లిక్ హెల్త్ అండ్ శానిటేషన్ టెక్నాలజీ
శానిటరీ ఇన్‌స్పెక్టర్ హెల్త్ అసిస్టెంట్ (పు/ స్త్రీలు)

ఒక సంవత్సరం కోర్సు- వయోపరిమితి లేదు
విద్యార్హతలు: ఎస్.ఎస్.సి./ ఇంటర్/ డిగ్రీ లేదా తత్సమానము

ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేసి విశేషానుభవం కలిగిన
అధ్యాపకులతో నడిపించబడుచున్నది.

బి.జె.క్లెమెంట్ ఎం.ఎ., డి.హెచ్.ఇ.
కరస్పాండెంట్

శుభాకాంక్షలతో

ప్రశాంత వాతావరణంలో వెలసిన ప్రగతి తోరణం

ఫోన్: 820489, 825454

ప్రశాంతి బాలికల జూనియర్ కళాశాల

ప్రహ్లాదపురం, సింహాచలం రోడ్, విశాఖపట్నం

నడిచాయి. మరో బండిలో "టాంటాం" వేసే మనిషి బయలుదేరాడు.

"నలుగురు మించి గుమిగూడిన, ప్రదర్శనలు చేసినా నేరం. అలాంటివి జరిగితే అవసరమైతే సైన్యాన్ని ఉపయోగించి తరిమివేస్తాం".

ఇది దండోరా సారాంశం. ఉర్దూ, పంజాబీ భాషల్లో అమృతసర్ నగరంలో ముఖ్య కేంద్రాలన్నింటా కవాతూ, దండోరా వేయడం జరిగాయి.

అయినా ప్రజలు సాయంకాలం బహిరంగసభకు వేలాదిగా రాసాగారు. జలియన్‌వాలాబాగ్ ప్రజలతో కిటకిట లాడింది.

ఇది తెలిసిన డయ్యర్ ఉగ్రు డైనాడు. సైన్యంగా బాగ్ వద్దకు చేరాడు.

బాగ్‌కు వుండేది ఒకే ద్వారం. అదీ సన్నంగా వుంటుంది. చుట్టూ ఎత్తయిన గోడలు.

ప్రజలు ఉపన్యాసాలు వింటు న్నారు. సైన్యం రాకనే గమనించలేదు. ఇంతలో సైన్యం కాల్పులు ప్రారంభిం చింది. ప్రజలు నివ్వెరపోయారు. తేరుకొని పారిపోదామంటే ఉన్న ఒక ద్వారం సైన్యం చేతిలో వుంది. గోడలు దూకి పారిపోబో యారు. గోడలు ఎక్కుతున్న వారినే ఎక్కుపెట్టి కాల్చమని ఆదేశించాడు డయ్యర్.

1650 గుండ్లు పేల్చారు. వందలాది మంది చనిపోయారు, వేలాది మంది గాయపడ్డారు.

గాయపడిన వారిని తొలగించేం దుకు సహితం ప్రభుత్వం అనుమతించ లేదు. కాల్పులలో మరణించిన వారికన్నా ఎక్కువమంది వైద్య సహాయం అందక మరణించారు.

అమృతసర్‌లో "మార్షల్ లా"

అమృతసర్‌లో అధికార యుతంగా మార్షల్ లా ప్రకటించారు.

అప్పటి నుండి సైనిక శక్తి విశృంఖలంగా ప్రవర్తించింది.

అమానుషమైన ఉత్తర్వులు జారీ చేసింది. ఏ భారతీయుడైనా ఒక యూరోపియన్‌కు ఎదురైతే వెంటనే సలాం చేయాలి. అలా చేయకపోతే కొరడాలతో కొట్టేవారు. అదమాయించేవారు. రైల్వేలలో ఇంటర్మీడియట్ థర్డ్‌క్లాస్ రద్దు చేశారు. ఆచరణలో యిది భారతీయులకు రైల్వే ప్రయాణ సౌకర్యం నిరాకరించడమే.

- ఇద్దరు మించి కలసి మనుషులు బజారులో నడవడం నిషేధించారు.

- భారతీయుల ఇండ్లకు విద్యుత్ సరఫరా ఆపేశారు. నీటిగొట్టాలు బద్దలు కొట్టారు. ఇండ్లలోని విద్యుత్ స్తంభాలు కొల్లగొట్టి యూరోపియన్లకు ఇచ్చారు.

- కాంగ్రెస్‌తో సంబంధం వుందని తోచిన ఏ భారతీయుడైనా సైన్యాల పైశాచికానికి గురైనాడు.

- మార్షల్ లా క్రింద విచారణలు ప్రారంభమైనాయి. అమృతసర్ ఘటనలకు కుట్రరంగు పులిమారు. కుట్రను రుజువు చేసేందుకు సాక్షుల కోసం వేటాడారు. తాము కోరిన విధంగా సాక్ష్యాలు చెప్పేందుకు నిరాకరించే వారిని చిత్రహింసలకు గురి చేశారు.

- బ్రిటిష్ పతాకకు వందనం చేయాలని వేలాదిమంది విద్యార్థులను నిర్బంధించారు. అందుకోసం ప్రతిదినం 16 మైళ్ళు ముక్కవచ్చలారని బిడ్డలను నడిపించేవారు.

- ఇస్లామియా స్కూల్‌లోని విద్యార్థుల్ని ఆర్గురిని శిక్షించారు. వారి నేరమేమిటి ? విద్యార్థుల్లో కెల్ల పెద్ద వారు, వారే విద్యార్థి ఆందోళనకు నాయకత్వం వహించి వుండాలని కొన్నారు. మార్షల్ లా అధికార్లు తామే ఏకపక్షంగా నిర్ణయించు ఘటనలలో పాల్గొన వారని. అనుమానించిన వారినందరినీ ఎర్రటెండలో గంటల తరబడి నిలబెట్టేవారు. నోరు ఎండినా నీరు ఇచ్చేవారు కాదు.

- హిందువులకు, ముస్లింలకు కలిపి చేతులకు బేడీలు వేసేవారు. ఒకే గిన్నెలో నీరు త్రాగమనేవారు. హిందూ - ముస్లిం ఐక్యతకు ఇది ఫలితమని హేళన చేసేవారు.

- నేరాలకు శిక్షలుగా ప్రజలను బహిరంగంగా కొరడాలతో బాదేవారు. యూరోపియన్ల సమక్షంలో జరిగే ఈ కొరడా దెబ్బల శిక్ష అతి సాధారణ శిక్షగా రూపొందింది.

- మార్షల్ లా ప్రకటన ఇండ్లకు అంటించేవారు. అది సురక్షితంగా వుండాలి అలా వుంచే బాధ్యత ఇంటి యజమానిది.

ఆ ప్రకటన చించి వేయబడితే యజమానిని శిక్షించేవారు.

- ప్రజలను ఒకచోట చేర్చి తాడుపై ఎగరమనేవారు. ఎగిరే సమయంలో తాడుకాలికి అడ్డం వేసి పడేసే వారు. ఎగరకపోతే బాదేవారు.

- అక్షరాలు గూడా తెలియని వారిని కవిత్వం రాయమనేవారు. రాయలేక పోతే బాదేవారు. బోర్లాపడ ద్రోసేవారు. మట్టియుక్కుకు అంటే లాగా వాసన చూడమనేవారు. ముఖాలు నేల కానించమనేవారు.

- బ్రిటిష్ వనిత షేర్ వుడ్‌ను తరిమిన ప్రదేశం కూచావారిన్. అదొక చిన్న గొంది. ఆ గొందిలో వెళ్ళే ప్రతివారూ పాకుతూ పోవాలి తప్ప నడవరాదని ఆదేశించారు. గొందికి రెండువైపులా సైన్యం కాపలా వుంచారు. నగరంలో రొట్టె కొనాలన్నా, కూరలు తెచ్చుకోవాలన్నా, ప్రార్థనకు వెళ్ళాలన్నా ప్రజలు ఆ గొంది దాటాల్సి వచ్చేది.

ఇలా రకరకాల శిక్షలతో అమృత సర్ ప్రజలను వేధించారు. అమృత్‌సర్‌లో జరుగుతున్న ఘటనలు వెలుపలి ప్రపంచా నికి తెలియకుండా ఎనిమిదినెలలు దాచారు.

పంజాబ్ ఘాతుకాలు ప్రపంచానికి వెల్లడైనాయి. కాంగ్రెస్ అనధికార విచారణ జరిపింది. అధికారయుతంగా హంటర్ కమిటీ విచారించింది.

ఘాతుకాలు నిర్ధారణ అయి నాయి. డయ్యర్ చేత ఉద్యోగం నుండి రాజీ నామాఇప్పించారు.కాని బ్రిటిష్‌వారు అతనిని భారతదేశ రక్షకుడుగా సన్మానించారు.

ప్రభుత్వం డాక్టర్ కిచ్లూ, డాక్టర్ సత్యపాల్ గార్ల వంటి ప్రముఖులను సాధా రణ ప్రజలను కలిపి కుట్ర కేసు బనాయిం చారు. 581 మందిపై కేసు జరిగింది.

రాజుగారిపై యుద్ధం చేశారని ఆరోపించారు. జూలై 5న తీర్పు చెప్పాడు జస్టిస్ బ్రాడ్వే.

108 మందికి మరణశిక్ష
265 మందికి యావజ్జీవం
ఇద్దరికి దీర్ఘకాల ప్రవాసం
ఐదుగురికి 10 ఏండ్ల జైలు
85 మందికి ఏడేండ్ల శిక్ష

విధించారు.

ఈ శిక్షలపై ప్రీవి కౌన్సిల్‌కు అప్పీలు చేశారు.

ఈలోగా పంజాబ్ అక్రమాలను ఎదిరించేందుకు దేశంలో సత్యాగ్రహోద్యమం ప్రారంభమైంది. హంటర్ నివేదిక తరువాత ప్రపంచమంతా ఈ అమానుషకాండను ఖండించింది.

ప్రభుత్వం లొంగక తప్పలేదు. శిక్షలన్నిటినీ పునర్ విమర్శ చేశారు. రద్దు చేశారు.

అమానుషత్వంపై ప్రజాభిప్రా యం విజయం సాధించింది.

- సుమతి ప్రియ.

LEARN THE LATEST
IN COMPUTERS
FAST TRACK
Oracle 7.1 Dev. 2000
Vis c++, Vis.Basic
Power Builder, C++
C & Unix, Auto CAD
DTP, MS Office

MEGA MERIT AWARD
For Inter, Degree (any year)
Show your Mark sheet and grab
upto 70% Fee Waiver
forAdvanced Diploma
Recognised by A.P.
Electronics Dev.Corporate
Ltd., Govt. of A.P.

ICC
APEL
47-7-15, Opp. Venkatarama Nursing Home,
Near Diamond Park, Dwarkanagar IV Lane, VIZAG-16.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు
☎ 25341
విజ్ఞాన్‌సాగర్ గైడెన్స్ సెంటర్
8-16-14, శ్రీ వెంకటేశ్వరాలయం వెనుక, బాలాజీనగర్, విజయనగరం - 535003
యు.పి.ఎస్.సి., ఎస్.ఎస్.సి., బి.ఎస్.ఆర్.బి., ఆర్.ఆర్.బి., ఎ.పి.పి.ఎస్.సి., ఇ.డి.సెట్, డి.టి.సి. సెట్ వంటి విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల శిక్షణా సంస్థ
మా ఫలితాలే మా ప్రచార సాధనాలు 1994-95లలో ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-1లో ఆకర్షణీయమైన
ఫలితాలు.ఎస్.ఎస్.సి. క్లర్క్స్, టీచర్ (డి.ఎస్.సి.) బి.ఎస్.ఆర్.బి.లలో మా విద్యార్థులు విజయాలు సాధించారు.
మా శిక్షణ కార్యక్రమ వివరాలు: * సమగ్ర స్టడీ మెటీరియల్, * రెగ్యులర్ ప్రాక్టీస్ టెస్టులు, * అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, * గ్రంథాలయ సౌకర్యం కలదు, * నమూనా పరీక్షలు నిర్వహణ, * సముచిత ఫీజులు

AUCTION
At 5, Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam - 530 016.
Every Sunday by 10-30 AM House Hold, Hotel, Office, Shop Furniture
By
R.S. MASETTY
Auctioner
Ph:540416, 563759,535367

✆ : 595561
FOR LADIES AND GENTS
AEROBICS
BODY BUILDING
WEIGHT REDUCTION
FIGURE CONTROL
STEAM BATH
SAUNA BATH
DITE COUNSELLING

TIMINGS
GENTS:
5-00AM to 8-30 AM
6-00 PM to 9-00 PM
LADIES:
10-30 AM to 12-00 Noon
4-30 PM to 6-00 PM

Vayuputra Health Club
Opp: Wood Land, Ramatalkies Road,
Visakhapatnam - 3
Chief Coach K. Ganesh
Mr. Andra (మిస్టర్ ఆంధ్ర)

With Best Comliments from
M.R. COLLEGE
R.T.C Complex
Outgate to Rama Ralkies Road,
Visakhapatnam - 530 016
☎ 554962

ఉచిత కంప్యూటర్ శిక్షణ

Course	Duration	Qualification
1. A.P.G.D.C.A.	16 Months	Degree
2. P.G.D.C.A.	14 Months	Inter
3. A.D.C.A.	12 Months	Xth Class
4. R & T.V.	4 Months	X th Class

S.C., S.T., B.C., వారికి ఉచితంగాను O.C. వారికి నామమాత్రపు రుసుముతో శిక్షణ
దరఖాస్తు చేయువారు
దరఖాస్తు వివరములకు రూ॥25/-లు నేరుగా చెల్లించి ఈ దిగువ అడ్రసు వందు పొందగలరు.
A WELFARE SOCIETY OF
M.I.C.E.
(REGD BY A.P. GOVT)
50-81-59/B, II nd Floor,
Seethammapet Bazar,
Side of Vinayaka Temple,
Visakhapatnam - 16.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

తోటపాలెం గ్రామ పంచాయితీ

శ్రీ బిల్లాడ అప్పలరామయ్య
సర్పంచ్

ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళంజిల్లా

శ్రీనివాసరావు
వి.డి.ఒ.

ఎం.పి.టి.సి.: శ్రీ చీపుర చెల్లయ్య

వార్డు మెంబర్లు

శేషరామారావు	రేగాన రాము
లబ్బ గణేశ్వరరావు	సీర పెంటయ్య
బొడ్డి ఎర్రయ్య	కోల రమణ
కల్లేపల్లి శ్రీరాములు	బొమ్మాళి సరస్వతి
దారపు నరశింగరావు	తామర అప్పలమ్మ
పెయ్యల రామారావు	బోర రంగన్న

అభివృద్ధి కార్యక్రమాలు

1. కల్లేపల్లి వీధిలో మంచినీటి బావి	రు. 40,000
2. అభింఖాన్‌పేటలో గ్రేవల్ రోడ్డు	రు. 15,000
3. పెయ్యలవానిపేటలో సి.సి.రోడ్డు	రు. 40,000
4.బొమ్మాళి వీధిలో మంచినీటి బావి	రు. 40,000
5. దుప్పలవలసలో గ్రేవల్ రోడ్డు	రు. 15,000
6. తోటపాలెంలో డ్రైన్	రు. 40,000
7. తోటపాలెంలో సి.సి. రోడ్డు	రు. 40,000
8. అభింఖాన్‌పేటలో స్లాబ్ కల్వర్టు	రు.28,000

ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం.

కంప్యూటర్ లో ఉచిత శిక్షణ!!!

విశాఖనగరంలో వేలకు వేలు ఫీజులు కట్టలేని విద్యార్థినీ విధ్యార్థుల కోసమే స్థాపించ బడిన సంస్థ "NICE", సంస్థ SC,ST,BC. లవారికి మరియు వికలాంగులకు Computer Diploma & PGDCA కోర్సులలో మరియు రేడియో, టి.వి. మెడికల్ లేభ్ టక్నాలజీ కోర్సులకు ఉచిత శిక్షణను ఇస్తున్నట్లుగాన్లు "NICE" డైరెక్టర్ M. Murali Krishna గారు తెలియజెసారు. ఆశక్తి ఉన్నవారు రామాటాకీసు నుంచి కాంప్లెక్సుకు వచ్చె డౌన్‌బస్టాప్‌కు ఎదురుగా 2వ అంతస్థులో నున్న తమ "NICE" ఆఫీసులో ధరఖాస్తు చేసుకోవలెనని మరియు ఉద్యోగస్థులకు, ఆదివారం రోజులలో కూడా నేర్చుకునే అవకాశం ఉందని డైరెక్టర్ M. Muralikrishna గారు తెలియజేసారు.

NICE

A.P. GOVT., REGD NO. 1241
COMPUTER TECHNICAL & SOCIAL SERVICE CENTRE

COURSE	DURATION	ELIGIBILITY
1. Master diploma in computer in programming and application (M.D.C.P.A)	16 months	Inter (or) ITI (or) D.C.A
2. Post Graduate Diploma in computer application (P.G.D.C.A)	12 months	Any Degree
3. Advance Diploma in Computer application (A.D.C.A)	9 months	10th pass
4. Diploma in Desk top Publishing (D.T.P)	4 months	10th pass (or) above
5. Diploma in PC operation (D.C.O)	4 months	10th Pass(or)above
6. Diploma in PC applications (D.P.C.A)	6 months	10th pass (or) above
7. Certificate in finacial Accounting (C.F.A)	3 months	10th pass (or) above
8. Diploma in Medical Lab Technology (D.M.L.T)	12 months	10th pass
9. Diploma in Audio & video Technology (D.A.V.T)	12 months	10th pass

10) we offer all short term coursess & all competetive exams cocahing here done.

ఈ దిగువ కోర్సులకు S.C., S.T., B.C., ల వారికి ఉచిత శిక్షణకు & O.C., వారికి నామమాత్ర రుసుముతో శిక్షణకు ధరఖాస్తులు కోరబడుచున్నవి

Address:-
M. MURALI KRISHNA (Director)
NICE Computer, Technical & social Service Centre
D.No. 48-14-61/B IInd floor, Opp. Rama talkies Down Bus Stop, Srinagar, Visakhapatnam-16.

అల్లూరి సీతారామరాజుతో ఇంటర్వ్యూ

-చెరుకూరి నరసింహమూర్తి

(1923 ఏప్రియల్ 17వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు అన్నవరం వచ్చిన సందర్భంలో ఆయనకి, గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా దంగేరు వాస్తవ్యులు చెరుకూరి నరసింహమూర్తిగారికి మధ్య జరిగిన సంభాషణ ఇది. ఈ సంభాషణ 1923 ఏప్రిల్ 21 శనివారం "ఆంధ్రపత్రిక"లో ప్రచురించబడినది.)

రాజుగారికి అద్భుత శక్తులు కలవను వదంతులధికముగా నుండుటచే ఆ వదంతులను విని ప్రజలు విస్తారముగా నచటికి వచ్చి ఆయనకు దండములు పెట్టుచుండిరి. సత్యనారాయణమూర్తి వారికి మ్రొక్కులు చెల్లించుటకు, వ్రతము చేయుటకు యితర గ్రామములనుండి వచ్చిన యాత్రవరులు కూడా రాజుగారికి నమస్కరించుటకు వచ్చిరి. పిమ్మట నాకును రాజుగారికిని ఇట్టు సంభాషణ జరిగింది.

(రాజు, మూర్తిగార్ల సంభాషణ)

నర : మీరిచట నెంత సేపుండెదరు?

రాజు : రెండుగంటల సేపుండెదను. 10 గంటలగుసరికి బయలు దేరి వెళ్ళెదము. పోలీసు సబ్ ఇన్స్పెక్టరు నర్సీపట్నమునకును కాకినాడకును తంతి వార్తలనంపుటకొరకు అరగంట ఆలస్యము కాక మానదు. పిమ్మట అటనుండి పోలీసువారు మోటారు బండ్లలో బయలుదేరి వచ్చెదరు. వారు గూడా పదిగంటల ప్రాంతముననేం యా గ్రామము చేరగలుగుదురు.

నర : మీరెక్కడకు వెళ్ళదలచితిరి?

రాజు : నేనట్లు ముందు మకాములను నిర్ణయించుకొనలేదు.

నర : ఇక్కడకు మీరేల వచ్చితిరి?

రాజు : నా అనుచరులు నా ఉత్తరువులను సరిగా గ్రహింపజాలక దారిలో తుపాకులను కాల్చిరి గాన నా జాడ తెలిసిపోవునేమోయని నేను నా ప్రయాణమును మార్చి తటాలున నిచ్చటికి వచ్చితిని.

నర : మీ రే సంకల్పంతో నీ పితూరీని నడుపుచున్నారు?

రాజు : ప్రజలకు స్వాతంత్ర్యం లభించుటకే.

నర : ఏ సాధనము వలన?

రాజు : దౌర్జన్యము వలననే యుద్ధము చేసిన గాని మనకు స్వరాజ్యము రాదు.

నర : స్వాతంత్ర్యమును బడయ గలుగుదునను నమ్మకము మీకు కలదా?

రాజు : రెండేండ్లలో స్వరాజ్యము తప్పక లభించునను నమ్మకము నాకు కలదు.

నర : రెండేండ్లలో స్వరాజ్యమెట్లు లభించును. మీ రవలంబించుచున్న పద్ధతి వలననే స్వరాజ్యము వచ్చునా?

రాజు : వచ్చును. తప్పక వచ్చును. నాకు అనుచరుల సంఖ్య అత్యధికముగా నున్నది. జనము లోటేమియును లేదు. గాని తుపాకులును మందుగుండ్లును కావలెను. వాని కొరకే సంచారము చేయుచున్నాను.

నర : దౌర్జన్యముతో కూడిన యుద్ధముల వలనను, జన నష్టము వలనను ప్రపంచము విసుగు చెందియున్నది. దౌర్జన్యము కూడదను సిద్ధాంతమునే ఇపుడు ప్రపంచములోని అన్ని దేశములవారును ఆదరించుచున్నారు. జర్మనీవారు కూడా సాత్విక నిరోధమునే ప్రారంభించిరి. గాంధీ మహాత్ముడు బోధించిన దౌర్జన్యరాహిత్య శాంతి సాధనలందు మాత్రమే మాకు నమ్మకము కలదు. సకల ప్రపంచమునకు శాంతి మార్గమును బోధించుటకు దేవదూత గాంధీ మహాత్ముని రూపమున వచ్చెనని ప్రపంచము వారందరును నమ్ముచున్నారు.

రాజు : నాకు దౌర్జన్య రాహిత్యము నందు నమ్మకము లేదు. దౌర్జన్యము వలననే స్వరాజ్యమును బడయ గలుగుద మని నేను గట్టిగా నమ్ముతున్నాను.

నర : దౌర్జన్యము వలన ప్రాణనష్టమును, వినాశనమును కలుగును. శాంతి సాధనముల వలననే స్వరాజ్యము

(మిగతా 107వ పేజీలో)

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో

బలిఘట్టం మేజర్ గ్రామ పంచాయతీ

నర్సీపట్నం మండలం - విశాఖపట్టణం జిల్లా

శ్రీ గవిరెడ్డి చెన్నయ్యనాయుడు
సర్పంచ్

శ్రీ ఎస్. అప్పలనాయుడు
కార్యనిర్వహణాధికారి

శ్రీ [illegible] సత్యనారాయణమూర్తి,
ఉపసర్పంచ్

పాలకవర్గం

శ్రీ ఆళ్ల వెంకట సత్యనారాయణ

శ్రీమతి శింగంపల్లి శ్రీరాములమ్మ

శ్రీ అల్లంపల్లి జోగులు

శ్రీ మొండెం భావనా ఋషి

శ్రీమతి వానపల్లి సత్యవతి

శ్రీమతి గవిరెడ్డి సరస్వతి

శ్రీమతిశెట్టి చిట్టెమ్మ

శ్రీ మంజులూరి సత్యనారాయణ

శ్రీ భీమవరపు సత్యనారాయణ

శ్రీ బైయపురెడ్డి సత్యనారాయణ

శ్రీ మురుకుర్తి రాజుబాబు

శ్రీ గోవిందరావు అయ్యంగల

శ్రీ బైయపురెడ్డి రమణబాబు

చేసిన అభివృద్ధి పనులు - అయ్యన్నపాత్రుడు కృషితో

(1) శారదానగర్‌లో 4 లక్షల ఖర్చుతో రక్షిత మంచినీటి సరఫరా పథకం ఆర్.డబ్ల్యు.ఎస్. ద్వారా నిర్మాణం లక్షరూపాయలు బలిఘట్టం పంచాయతీ ఇచ్చింది

(2) బి.సి. కాలనీలో రెండు లక్షలు ఖర్చుతో పైప్‌లైన్ విస్తరణ

(3) బయపురెడ్డిపాలెంలో లక్ష ఖర్చుతో అదనపు పైప్‌లైన్ నిర్మాణం

(4) పంచాయతీ పరిధిలో 1.80 లక్షల వ్యయంతో 6 బోర్ వెల్స్ నిర్మించుట

(5) 1.50 లక్షల ఖర్చుతో లింగాపురంలో మినీ వాటర్ స్కీమ్ నిర్మాణం

(6) రెండు లక్షలతో శారదా నగరం నుండి బైపాస్‌కు రోడ్డు కాలువ నిర్మాణం చేయుట

(7) 7 లక్షల వ్యయంతో శారదానగరం నుండి బలిఘట్టం వరకూ తారు రోడ్డు నిర్మించడం జరిగింది

(8) బలిఘట్టంలో లక్షరూపాయలు వ్యయంతో దేవస్థానం రోడ్డు నిర్మాణం చేయుట

(9) 2 లక్షలతో ఉత్తర వాహినీ నుండి లింగాపురం వరకూ రోడ్డు నిర్మించుట జరిగింది

(10) రెండు లక్షల వ్యయంతో బైయపురెడ్డిపాలెం బ్రిడ్జి నుండి కశిమి గ్రామం వరకూ రోడ్డు నిర్మాణం

(11) మండల సాధారణ నిధులతో 30వేలు ఖర్చుతో బైయపురెడ్డిపాలెం పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం

(12) పాత బైయపురెడ్డిపాలెంలో 50వేలు మండల సాధారణ నిధులతో ఎస్.సి. కాలనీ రోడ్డు కర్బువాల్ నిర్మాణం

(13) సాధారణ నిధులతో కృష్ణాపురంలో 70వేలు వ్యయంతో కమ్యూనిటీ భవనం రోడ్డు నిర్మించుట జరిగింది

(14) 65వేలు సాధారణ నిధులతో బలిఘట్టం యు.పి. స్కూల్ భవనం, ప్రహరీగోడ నిర్మాణం చేయడం జరిగింది.

(15) లక్ష రూపాయలు ఖర్చుతో బలిఘట్టం నుండి ధర్మసాగరం వెళ్ళే రోడ్డుకు రెండు మదుములు నిర్మించుట

(16) జె.ఆర్.వై. నిధులతో 1995-96 సంవత్సరంలో బలిఘట్టం గ్రామ పంచాయతీ ఏరియాలో 2,02,756 రూపాయలు 1996-97లో 1,80,284 రూపాయలు ఖర్చుతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది.

చేసే అభివృద్ధి పనులు :

(1) 1997-98 సంవత్సరానికి రెండు లక్షల ఖర్చుతో రోడ్లు, మరుగుదొడ్లు, కల్వర్టులు తదితర 21 పనులు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

బలిఘట్టం గ్రామ పంచాయతీ,
విశాఖజిల్లా.

ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఆనాటి అన్వేషణ

బిపన్ చంద్ర

ప్రధానంగా భారత ప్రజల ప్రయోజనాలకూ, బ్రిటిష్ వలస పాలకుల ప్రయోజనాలకూ మధ్య గల వైరుధ్యాల ఫలితమే స్వాతంత్ర్య పోరాటం. భారతీయ ఆర్థిక వ్యవస్థను తమ అధీనంలో ఉంచుకోవటానికి, దాన్ని తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మలచుకోవటానికీ బ్రిటిష్‌వారు తమ రాజకీయ అధికారాన్ని వినియోగించారు.

తమ దేశంలో పారిశ్రామిక విప్లవం జరుగుతున్న కాలంలో బ్రిటన్ భారతదేశాన్ని తన వలస ప్రాంతంగా మార్చుకొంది. ఆ తొలి రోజుల్లో చాలా మంది భారతీయులు తమ దేశాన్ని కూడా బ్రిటన్ తన పారిశ్రామిక పద్ధతిలోకి మార్చుతుందని అనుకొనేవారు, ఆశించేవారు. కానీ అలా జరగలేదు. అందుకు విరుద్ధంగా బ్రిటన్ ప్రపంచంలోనే అగ్రగణ్య పారిశ్రామిక దేశంగా ఎదిగి, భారతదేశం మాత్రం లేశమైనా అభివృద్ధి చెందని వలస రాజ్యంగా, వెనుకబడిన దేశానికి అసలు సిసలైన మచ్చుతునకగా మారిపోయింది.

ఐరోపాలో కూడా చేతి వృత్తుల పరిశ్రమలు నాశనమయ్యాయి. కానీ వెంటనే వాటి స్థానాన్ని ఆధునిక పరిశ్రమలు భర్తీ చేసేశాయి. కాగా, భారతదేశంలో మాత్రం అందుకు భిన్నంగా, ఆధునిక పరిశ్రమ పురోగతి మందకొడి కావటంతో దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. నిధులు లేకపోవటంవల్ల కాదు, ప్రారంభదశలో ఉన్న భారతీయ పరిశ్రమలకు సుంకాలనుంచి రక్షణ కల్పించకపోవటంతోబాటు విదేశీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేయటమే. ఇందుకు కారణం, ప్రజలు తరచుగా విజ్ఞప్తులు చేసుకొన్నప్పటికీ సాంకేతిక విద్యను భారతీయులకు నేర్పే ఏర్పాటును ప్రభుత్వం చేయలేదు. 1939వ సంవత్సరంలో దేశం మొత్తంలో 7 ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా, దానిలో 2,200 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు.

అంతేగాక, అభివృద్ధి చెందిన ఆధునిక పరిశ్రమల్లో కూడా విశేష ప్రాధాన్యత గల పెద్ద విభాగాలు విదేశీ పెట్టుబడికి గానీ లేదా విదేశీ యాజమాన్యానికి గానీ లోబడి, వాటి అదుపులో ఉన్నవే. తమ పరిశ్రమలకు అనుగుణమైన, ఒక విలక్షణమైన అంతర్జాతీయ శ్రమ విభజన విధానాన్ని భారతదేశంపై బలవంతంగా రుద్దింది. ఫలితంగా భారతదేశం వ్యవసాయిక ఉత్పత్తులనూ, ఆహార ధాన్యాలనూ, ముడి వస్తువులనూ ఎగుమతి చేయటానికే పరిమితమయ్యి, బ్రిటిష్ పరిశ్రమలు యంత్ర సహాయంతో చేసిన నాసిరకం వస్తువులను దిగుమతి చేసుకోవటం అనే పద్ధతికి నాంది పలికింది. దానివల్ల భారతదేశంలో ఉన్నత స్థాయిలో వర్ధిల్లుతున్న చాలా పరిశ్రమలు, ఉదాహరణకు జౌళి ఉత్పత్తులు, నౌకానిర్మాణం, ఉక్కు, ఇతర లోహాలు, చక్కెర, కాగితం, మందుగుండు సామగ్రి మొదలైనవన్నీ క్రమక్రమంగా మూతపడ్డాయి.

లక్షలాది కార్మికులు, వివిధ వృత్తుల్లోని పనివాళ్ళు, కళా నిపుణులు ఉపాధి కోల్పోయారు. వారు మరోదారి లేక వ్యవసాయ రంగంపై ఆధారపడవలసి వచ్చింది. దానివల్ల సేద్యంపై ఒత్తిడి ఎక్కువై, భూమిపై ఆధారపడ్డవారి సంఖ్య, అవసరమైన దానికంటే అధికంగా పెరిగింది. వ్యవసాయంపై ఆధారపడ్డ జనాభా 1891లో 61.1 శాతం కాగా, 1931 నాటికి అది 75 శాతానికి పెరిగింది.

వ్యవసాయం పై ఆధారపడ్డ	భారతీయ జనాభా
సంవత్సరం	జనాభా
1891	61.1%
1901	65.5%
1911	72.2%
1921	73.0%
1931	75.0%

. రైతాంగంలో అధిక సంఖ్యాకులు అమితమైన వడ్డీ వసూలు చేసే వ్యాపారస్తులకు బాకీపడి అప్పులో మునిగిపోయారు. అంతేగాక, ప్రభుత్వం అధికమైన భూమిసన్ను చెల్లించవలసిందిగా ఒత్తిడి చేసేది. జమీందార్లు, పెద్ద కామందులు విపరీతమైన శిస్తులు, చట్టవిరుద్ధమైన బకాయిలు వసూలు చేసేవారు. దీనికితోడు వ్యవసాయ ఉత్పత్తులు క్షీణించిపోవటంతో రైతులు కుంగిపోయారు. 1931 నాటికి భూస్వాముల్లో 75 శాతం మంది కౌలుదారులుగానూ లేదా వ్యవసాయ కూలీలుగానూ దిగజారిపోయారు.

ఇరవైయ్యవ శతాబ్ది ప్రారంభం నుంచి వ్యవసాయ ఉత్పత్తి ఎటువంటి అభివృద్ధి లేకుండా నిశ్చలస్థితిలో పడటం మొదలయింది. 1901-1941 సంవత్సరాల మధ్యలో తలసరి ఆహార ఉత్పత్తి 24 శాతానికి తగ్గిపోయింది. ఈ ధోరణి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మాత్రమే మారింది.

భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి 1901 - 1941	
వ్యవసాయోత్పత్తిలో తలసరి తగ్గుదల	14%
ఆహారోత్పత్తిలో తలసరి తగ్గుదల	24%

→

VISAKHAPATNAM DOCK LABOUR BOARD

"KARMIK JYOTHI" PORT AREA
VISAKHAPATNAM -530 035
GRAMS: DOCK BOARD Tel. Ph.: 69461-65 STD: 0891

50

DOCK LABOUR BOARD
VISAKHAPATNAM

* Efficient performance of Dock Work.
* Cordial relations with Labour.
* Nominal levy for handling export cargoes.
* Operation of Interchangeability schemes thereby assurance of supply of workers in full

ఆహారధాన్యాల అందుబాటులో తలసరి తగ్గుదల 29% దారిద్ర్యం, రోగాలు, అర్థాకలి అనేవి వలస విధానం వల్ల వచ్చిన ఫలితాలు. భారత ప్రజల్లో అత్యధికులు ఏటా నెలల తరబడి క్షుద్బాధతో అలమటించేవారు. కరువు కాటకాలు, వరద బీభత్సాలు దేశంలో విలయ తాండవం చేసినప్పుడు లక్షలాది మంది ప్రజలు చనిపోయేవారు.

**

పందొమ్మిదవ శతాబ్ది మధ్యలో క్రమక్రమంగా తలెత్తుతున్న భారత మేధావి వర్గం తమ దేశంలో మొత్తం మీద అభివృద్ధి కుంటుపడుతోందని, వెనుకంజ వేస్తోందని గమనించడం ప్రారంభించింది.

పందొమ్మిదవ శతాబ్దం చివరలో మితవాద జాతీయ నాయకులు వలస పాలన విధానంపై స్పష్టమైన, శాస్త్రీయమైన. దృఢమైన, విశ్లేషణాత్మకమైన అవగాహన ఏర్పరుచుకోగలిగారు. నిజానికి సమకాలీన ప్రపంచంలో వలస విధానంలోని ఆర్థిక వ్యవస్థపై విశ్లేషణాత్మక విమర్శ చేసి, దాని క్లిష్ట స్వరూపాన్ని బహిర్గతం చేసిన వారిలో ప్రథములు వీరే.

దాదాభాయ్ నౌరోజీ

పందొమ్మిదవ శతాబ్దం చివరి చతుర్థ భాగంలో వలస విధాన ఆర్థిక వ్యవస్థను విశ్లేషణ చేసిన చాలా మందిలో నలుగురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తాయి. ఈ నలుగురిలోనూ "భారత దేశపు మహోన్నత వృద్ధ నాయకుడు"గా పేరుపొందిన దాదాభాయి నౌరోజీ అగ్రగణ్యుడు. ఈయన భారత ప్రజల పేదరిక నిర్మూలన కోసం నిర్విరామంగా ఆందోళన చేశారు. భారతదేశ ఆర్థికశాస్త్రవేత్త, న్యాయమూర్తి మహదేవగోవిందరనడే, "ఆధునిక పారిశ్రామికాభివృద్ధి- దాని విలువలు" గురించి ఒక తరం భారతీయులకు బోధించారు. ఐ.ఎ.ఎస్ ఉద్యోగిగా పదవీ విరమణ చేసిన రమేష్‌చంద్రదత్ ఇరవైయ్యవ శతాబ్ది ప్రారంభంలో "భారతదేశ ఆర్థిక చరిత్ర" (Economic History of India) ను రెండు సంపుటాలుగా ముద్రించారు. ఆ గ్రంథంలో 1757 నుంచి అమలులో ఉన్న ప్రభుత్వ ఆర్థిక విధాన చరిత్రను ప్రతి చిన్న విషయంతో సహా పరిణతి చెందిన పాండిత్య ప్రకర్షతో క్షుణ్ణంగా విశ్లేషించారు. తరువాత పేర్కొనదగినవారు జస్టిస్ రనడేకు సన్నిహితుడూ; గోపాలకృష్ణ గోఖలేకు గురువూ అయిన పాఠశాల ఉపాధ్యాయుడు జి.వి. జోషి. ఆయనకు ఆర్థిక సిద్ధాంతాలపైనా, దానిలోని ప్రతి చిన్న విషయంపైనా అసమాన పాండిత్యం ఉండేది. ఆయనకు ఆయనే సాటి.

జాతీయోద్యమానికి ఆద్యులు, మూలపురుషులు అనదగిన వీరు వలస విధానంలో దేశాన్ని కొల్లగొట్టడం మూడు విధాలుగా సాగినట్లు అతి స్పష్టంగా తెలియజేశారు. అవి: (1) దారుణమైన దోపిడీ (2) కఠినమైన పన్నుల విధానం, (3) భారతదేశంలో ఇంగ్లీషు దేశస్థుల ఉద్యోగ నియామకాలు. ఇవన్నీ స్వేచ్ఛా, సమానత్వం లేని వర్తకం ద్వారానూ, బ్రిటన్ పెట్టుబడుల ద్వారానూ జరిగాయి.

భారతదేశం నుంచి వనరుల సంపద ప్రవాహంలాగా బ్రిటన్ తరలిపోయిందనేది వారి సిద్ధాంతంలోని ప్రధానాంశం. అందరికంటే ఎక్కువగా దాదాభాయి నౌరోజీ ఈ 'వనరసంపద తరలింపు' (Drain Theory) సిద్ధాంతాన్ని అతి సున్నితంగానూ, కాదనలేని తర్కచాతుర్యంతోనూ సమర్థనీయంగా తీర్చిదిద్దారు. ఈ జాతీయ నాయకులందరూ వాస్తవాలతోనూ, సంఖ్యలతోనూ భారతదేశంనుంచి బ్రిటన్‌కు ఎంత మూలధనం, ఎంత సంపద తరలింపబడుతోందో స్పష్టంగా రుజువుచేశారు.

ఎగుమతులు ఎక్కువ, దిగుమతులు తక్కువగా ఉండే విధానాల ద్వారా ఈ దేశంలోని వనరులను క్షీణింపజేయడం జరిగింది. దీనికి ప్రత్యామ్నాయంగా భారతదేశానికి ధనరూపేణాగానీ, వస్తు రూపేణా గానీ ప్రయోజనం జరగలేదు. ఈ అధిక ఎగుమతుల వల్ల వచ్చే లాభమంతా శాశ్వతంగా బ్రిటన్‌కు బదిలీ చెయ్యబడేది. జాతీయ నాయకుల లెక్కల ప్రకారం ఈ నష్టం ప్రభుత్వ ఆదాయంలో సగం వంతుగానూ, భారతదేశం మొత్తం మీద పొదుపు చేసిన ధనంలో మూడవవంతుకు మించినదిగానూ, భారతదేశ జాతీయ ఆదాయంలో దాదాపు 6 శాతం గానూ ఉండేది.

ఈ సంపద తరలింపు సిద్ధాంతానికి గల విశిష్టమైన గుణమేమిటంటే ఎన్నెన్ని రూపాల్లో వలస ప్రభుత్వం దేశాన్ని దోపిడీ చేస్తున్నదో అన్నింటినీ కళ్ళకు కట్టినట్లుగా చూపించటమే. సామాన్య ప్రజలు కూడా దీన్ని తేలికగా అర్థం చేసుకునేటట్లు చేయటమే. ఉదాహరణకు ఆర్.సి.దత్ ఈవిషయాన్నివెలావివరించారో చూద్దాం :

"ఒక భారతీయ కవి ఏమని చెప్పాడంటే, రాజు వసూలు చేసే పన్నులు సూర్యుడు

భూమినుంచి తీసుకునే తేమవంటిది. సూర్యుడు ఆ తేమను వర్ష రూపంలో తిరిగి

భూమికి ఇచ్చేసి, దానిని సారవంతం చేస్తాడు అని. కాని విశేషమేమంటే భారత భూమినుంచి ఎత్తుకొని పోయే తేమ; ఇప్పుడు భారత భూమిపైగాక, ఇతర దేశాల నేలలపై వర్షించి, వాటిని సారవంతం చేస్తోంది."

అలాగే దాదాభాయి నౌరోజీ అనాటి పరిస్థితులను ఎంత స్పష్టంగా వ్యక్తపరిచారో ఈ క్రింది అంశాన్నిబట్టి తెలుసుకోవచ్చు.

→

'ప్రగతి పథంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ'

శ్రీకాకుళం



ఎం.సుధాకర్, ఐ.ఎఫ్.ఎస్.,
పథక సంచాలకులు,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,
శ్రీకాకుళం.

వి.ఎం.మనోహర్ ప్రసాద్, ఐ.ఎ.ఎస్.,
కలెక్టర్ మరియు చైర్మన్,
శ్రీకాకుళం

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, శ్రీకాకుళం వారిచే చేపట్టుతున్న వివిధ కార్యక్రమాలు :

1. గ్రామీణ నిరుపేదల జీవన అభ్యున్నతికై అమలు చేయుచున్న సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు (ఐ.ఆర్.డి.పి)

ఎ. రు. 11,000/-లు లోపు ఆదాయము కలిగిన గ్రామీణ కుటుంబాలకు వివిధ పథకములలో సబ్సిడీతో కూడిన రుణములు మంజూరు.

బి. రు. 11,000/-లు లోపు ఆదాయము కలిగిన గ్రామీణ రైతు కుటుంబాల వారికి ఇద్దరు లేక ముగ్గురు రైతులకు శ్రమదానము క్రింద సేద్యపు నూతులు మంజూరు.

సి. రు. 11,000/- లులోపు ఆదాయము కలిగిన గ్రామీణ యువతీ యువకులకు రు. 1,25,000/-లు సబ్సిడీతో కూడిన 'గ్రూపులోనింగ్' మంజూరు.

2. గ్రామీణ స్త్రీ మరియు శిశు అభివృద్ధి పథకం (డ్వాక్రా) :

గ్రామీణ స్త్రీలలో స్వయం శక్తి రూపొందించుటకై 15 నుండి 20 మంది స్త్రీలు గ్రూపుగా ఏర్పడి, సంఘటితముగా నిర్వహించు 'స్వయం శక్తి మహిళా సంఘాలు' ప్రత్యేకముగా గ్రామీణ నిరుపేద స్త్రీలకై రూపొందించబడినవి.

3. గ్రామీణ యువతీ యువకులకు వృత్తి శిక్షణ (ట్రైజమ్) :

4. ఉపాధి హామీ పథకము (ఇ.ఎ.ఎస్) :

గ్రామీణ ప్రాంతములలో వలసపోవుటకు సిద్ధంగా వున్న వ్యవసాయ కూలీలను గుర్తించి, సంవత్సరములో కనీసం నూరు రోజులు పని కల్పించి తద్వారా గ్రామములో అందరి అవసరాలకు ఉపయోగపడే మంచి కార్యక్రమములు చేపట్టి శాశ్వత సౌకర్యము కల్పించుట.

5. కరువు నివారణ పథకము (డి.పి.ఎ.పి) :

జిల్లాలోని కరువు ప్రాంతాలుగా గుర్తించిన పూర్వపు సమితులు (1) ఇచ్ఛాపురం (2) కాశీబుగ్గ (3) మందస (4) రణస్థలంలలో నీటి పరివాహక ప్రాంత అభివృద్ధి కార్యక్రమములు (వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) అమలు.

"కొడితే దయచేసి వీపుమీద కొట్టండి గాని, కడుపు మీద మాత్రం కొట్టకండి" అనే భారతీయ సామెత ఉంది. స్థానిక నియంత రాజుల పాలనలో ఒక్కొక్కప్పుడు ప్రజల వీపు మీద దెబ్బలు తిన్నప్పటికీ, వారు ఉత్పత్తి చేసిన దాన్ని వారు తినగలిగేవారు, అనుభవించగలిగేవారు. కానీ, బ్రిటిష్ నియంతృత్వపాలనలో మాత్రం మనిషి శాంతంగానే జీవిస్తున్నాడు. ఎక్కడా హింసలేదు. కానీ అతని బ్రతుకు తెరువు మాత్రం సమూలంగా కబళించబడుతోంది. ఈ పని పైకి కనపడకుండా సున్నితంగా, శాంతియుతంగా, నేర్పుగా చేయబడుతోంది. ప్రశాంత వాతావరణంలో శాంతి భద్రతల పరిరక్షణలో అతడు పస్తులుంటున్నాడు. చివరికి ప్రశాంతంగానే శాశ్వత నిద్రలోకి జారుకుంటున్నాడు.

ప్రారంభదశలోని జాతీయ ఆందోళన ఆర్థిక అంశాలపైనే సాగి, భారత ప్రజల మనస్సుల్లోని వలసరాజ్యపు పునాదులను కదిలించింది. భారతీయులను ఉద్ధరించడంకోసమే తాము పరిపాలిస్తున్నామంటూ ఎంతో జాగ్రత్తగా బ్రిటిష్ వారు నాటిన నమ్మకాన్ని కేవలం భ్రమ అని అది నిరూపించింది.

గాంధీయుగం వచ్చాక యువ ఆందోళనకారులు ఈ మితవాదుల వలస విధాన విమర్శ (Critique of Colonialism) ను గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ, నగరాల్లోనూ, పేదలపేటల్లోనూ, సామాన్య ప్రజల్లోనూ ప్రచారం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులతో మేం జరిపిన సమావేశాల్లో తెలిసినదేమిటంటే బ్రిటన్‌కు సంపద తరలింపు, బ్రిటన్ వస్తువులకు భారతదేశాన్ని మార్కెట్‌గా చేయటం, ఫలితంగా భారతదేశంలో పారిశ్రామికీకరణ జరగకపోవటం. ఈ విషయాలను ప్రజలకు వివరించటానికి అనేక ఆందోళనా రూపాలైన ఉపన్యాసాలు, కరపత్రాలు, నాటకాలు, పాటలు, ఉదయ సంకీర్తనలు, వార్తా పత్రికల్లో వ్యాసాలు చేపట్టామని వివరించారు. కవి రవీంద్రనాథ్ టాగూర్ కూడా ఈ విధంగా వాపోయేవారు - " భారతదేశాన్ని వదిలిపొమ్మని ఏదో ఒక రోజున కాలచక్రం బ్రిటిష్ వారిని ఆదేశిస్తుంది. సరే కానీ, వారు వదిలివెళ్ళే భారతదేశం ఏ విధంగా ఉంటుందన్నదే సమస్య. బహుశా! ఉపశమనమేలేని దుస్థితిలో ఉంటుందేమో! శతాబ్దాల నాటి వారి పాలనా ప్రవాహం స్తంభించిపోయి, ఆవిరైపోయినప్పుడు; ఎందుకూ పనికిరాని బురద, మురికి, చెత్తాచెదారం ఎంతగా మేటలు వేసి ఉంటుందో కదా!'

* *

ఆధునిక పారిశ్రామికాభివృద్ధిపై ఆధారపడే ఆర్థిక విధానం కావాలనే ధ్యేయాన్ని భారత జాతీయోద్యమం దాదాపు ఏకగ్రీవంగా అంగీకరించింది. పేదరికాన్ని అధిగమించడానికి పారిశ్రామికీకరణ ఒక్కటే సాధనమని జస్టిస్ రనడే నుంచి రాజకీయ చైతన్యం పొందిన భారతీయులందరూ అంగీకరించారు.

శీఘ్రగతిన పారిశ్రామికీకరణ జరగాలనే సూత్రానికి జవహర్‌లాల్ నెహ్రూ దీక్షా కంకణుడని అందరికీ తెలిసిందే. గాంధీజీ దీనికి వ్యతిరేకి అని ప్రజాభిప్రాయం. కాని నిజానికి, అన్ని యంత్రపరిశ్రమలనూ గాంధీజీ వ్యతిరేకించలేదు. ఎప్పుడైతే యంత్రాలు ఉపయోగించటం వల్ల ఎక్కువమంది పని నుంచి తొలగిపోవలసివస్తుందో, ఎప్పుడైతే యంత్రాలు అనేకుల పొట్టలు కొట్టి, కొద్దిమందిని మాత్రమే ధనవంతులుగా మారుస్తాయో అప్పుడే ఆయన యంత్రాలకు శత్రువు. ఆయన తరచూ ఇలా అంటుండేవారు. "అందరికీ ప్రయోజనకారి అయ్యే ప్రతి విజ్ఞాన శాస్త్ర పరిశోధనా ఫలితమూ విలువయినదే! అయితే, ఆయన ఒక షరతు విధించారు. అదేమిటంటే, అన్ని భారీ పరిశ్రమలూ ప్రభుత్వానివే అయి వుండాలి. అవి ప్రభుత్వ యాజమాన్యం లోనూ, అదుపులోనూ ఉండాలన్న"దే ఆ నిబంధన.

ఈ పారిశ్రామికీకరణ అనేది సుదీర్ఘ లక్ష్యమైన, స్వతంత్రమైన, స్వశక్తిపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలో ఒక భాగంగా ఉండాలని జాతీయవాదులందరూ అభిప్రాయపడ్డారు. స్థానికంగా దొరికే ముడిసరకులపైనా, యంత్ర సామగ్రి తయారుచేసే సంస్థలపైనా, స్వతంత్రమైన విజ్ఞాన, సాంకేతిక శాస్త్రంపైనా ఆర్థికవ్యవస్థ ఆధారపడి ఉండాలి. స్వతంత్రమైన ఆర్థిక వ్యవస్థ అన్నిటికంటే ముఖ్యంగా చేయవలసింది ఏమిటంటే, విదేశీ మూలధన పెట్టుబడి భారత సంస్థల్లో చొరబడి, ఆధిక్యతను పొందకుండా నిరోధించగలగాలి.

1840 నాటి నుంచి జాన్ స్టూవర్ట్‌మిల్, ఆల్‌ఫ్రెడ్ మార్షల్ మొదలైన బ్రిటిష్ ఆర్థికవేత్తలు, లార్డ్ డఫరిన్, లార్డ్‌కర్జన్ వంటి బ్రిటిష్ పరిపాలనా దక్షులు; భారతదేశం త్వరితంగా అభివృద్ధి సాధించాలంటే విదేశీ పెట్టుబడులు ముఖ్య ఉపకరణాలని వాదించేవారు. భారత జాతీయవాదులందరూ అంటే నౌరోజీ, తిలక్, గోఖలేల నుంచి గాంధీ, నెహ్రూ, పటేల్‌ల వరకూ అందరూ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. విదేశీ పెట్టుబడి ఏ దేశాన్నీ అభివృద్ధి చేయకపోగా అభివృద్ధిని నిరోధిస్తుందని, వారు వాదించేవారు. స్థానిక పెట్టుబడిని విదేశీ పెట్టుబడి అణచివేస్తుంది. దాని పురోభివృద్ధిని కూడా కుంటుపరుస్తుంది. ఇది రాజకీయంగా కూడా హానికరం. ఎందుకంటే విదేశీ పెట్టుబడులు ఇవాళ కాకుంటే రేపయినా సరే తమ స్వార్థ ప్రయోజనాలను ఈ దేశంపై రుద్ది క్రమంగా పరిపాలనపై ప్రభావాన్ని చూపించి, అంతకంతకూ తమ ఆధిక్యాన్ని విస్తరింపజేసుకుంటాయి.

స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో ప్రభుత్వరంగానికి ప్రముఖపాత్రగలదని జాతీయవాదులు ఊహించగలిగారు. ప్రభుత్వరంగం ప్రాధాన్యత గురించీ, ముఖ్యంగా భారీ పరిశ్రమల, కీలక పరిశ్రమల్లోనూ దాని పాత్రను గురించీ 1930 దశకంలో గాంధీ, నెహ్రూలతో బాటు వామపక్ష నాయకులు నొక్కి వక్కాణించారు.

ఈ సంవత్సరాల్లోనే ఆర్థిక ప్రణాళికా విధానానికి జాతీయోద్యమం శ్రీకారం చుట్టింది. స్వతంత్ర భారతావని అభివృద్ధికై ప్రణాళికలు తయారు చేయడంకోసం సుభాష్ చంద్రబోస్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడే అంటే 1938 లోనే కాంగ్రెస్ జాతీయ ప్రణాళికా సంఘాన్ని (National Planning Committee) ఏర్పాటు చేసింది. దీనికి నెహ్రూ అధ్యక్షుడు. ఈ సంఘంలో విస్తృత ప్రాతిపదికపై సభ్యుల నియామకం జరిగింది. ఆర్థికవేత్తలు, విజ్ఞాన శాస్త్రజ్ఞులు, పారిశ్రామిక వేత్తలు, కార్మిక సంఘ నాయక [illegible] కార్యకర్తలు సభ్యులుగా ఉండేవారు.

3rd Batch
అడ్మిషన్లు జరుగుచున్నవి

ఉషోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్
D.No. 2-1-96/3 అంబేద్కర్ జంక్షన్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, శ్రీకాకుళం

Course: DIPLOMA IN PUBLIC HEALTH & SANITATION TECHNOLOGY
A Coaching center of I.P.H.& H.New Delhi (Go.M.S.No.:35) H.M.& F.W. Dated 30-1-95 A.P., Govt.,
విద్యార్హత: ఎస్.ఎస్.సి., అధిక విద్యకు ప్రాధాన్యత
మీడియం: తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలో శిక్షణ ఇవ్వబడును.
కాలపరిమితి: 12నెలలు, స్త్రీ, పురుషులు అర్హులు
ఉద్యోగ అవకాశములు: D.P.H.& S.Tech Diploma పొందినవారు M.P.H.W. (Male) ఉద్యోగమునకు అర్హులు.

అప్లికేషన్ ప్రాస్పెక్టస్ కొరకు స్వయంగా గాని, రు.25 ఎం.ఒ. ద్వారాగాని పొందవచ్చును

హాస్టల్ వసతి కలదు | పి.వి.రమణ, జనరల్ సెక్రటరీ | సి.సుబ్బారావు, అడ్మినిస్ట్రేటర్ | సీట్లు పరిమితం

NADEEM ™

© :22938
A.K. TRADERS
G.T.ROAD,SRIKAKULAM - 532001.
M.ARSHAD Mg.Partner

Distributors for : Centuary Rubberised Coir Mattresses
National Maniyar, Moderna Moulded Furnitures.
Dealers in: Steel & Wooden Furniture, Kabsons Auto Gas Lights, Usha Fans, Khaitan Fans, Cinni Fans, Usha, Maharaja, Booty Mixies, Singer Merritt Sewing Machines, Electrical Appliances, Butterfly, prestige,Hawkins Coockers, Modern Equipment, Latest Cots, Dyning Tables, Sofa Sets, Plastic Moulded Chairs,Kitchen Wares, and Novelty Items etc.,

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా
భారత ప్రజానీకానికివే మా శుభాకాంక్షలు

అధ్యక్షులు : శ్రీ పి. రాధాకృష్ణమూర్తి
కార్యదర్శి : శ్రీ ఆర్. కన్నబాబు
అసోసియేట్ అధ్యక్షులు : శ్రీ సిహెచ్. శ్రీనివాసరావు
సహాయ కార్యదర్శులు : శ్రీ పి.వి. రమణ, శ్రీ ఆర్. సత్యనారాయణ, శ్రీ ఎల్. సత్యనారాయణ
ఉపాధ్యక్షులు : శ్రీ పి.వి. కృష్ణారావు, శ్రీ వి. లక్ష్మణరావు,
కోశాధికారి: శ్రీ డి. సత్యనారాయణ

తాలూకా ఎన్.జి.ఓస్. అసోసియేషన్
నర్సీపట్నం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
అందరికీ అందుబాటులో గుండె చికిత్స
ఉషా
కార్డియాక్ సెంటర్ లి.



మా ప్రత్యేకతలు: మోడరన్ ఐ.సి.సి.యు.తో 125 బెడ్స్ హాస్పటల్, డిజిటల్ యాంజియోకేత్ లాబ్, బెలూన్ ట్రీట్‌మెంట్ ఓపెన్ హార్టు సర్జరీ, వాల్వ్ రీప్లేస్‌మెంట్ సర్జరీ, కరోనరీ బైపాస్ సర్జరీ, పేస్ మేకర్ అమరిక

ఉషాకార్డియాక్ హెల్త్ కార్డ్: రు. 5,000 నాన్ రిఫండబుల్ డిపాజిట్ చెల్లించి యు.సి.హెచ్. కార్డు పొందండి. హృద్రోగ చికిత్స విషయంలో జీవితకాలం నిశ్చింతగా ఉండండి
వైద్యసేవలు: యాంజియోగ్రాఫీ : రు. 2,000మాత్రమే, బైపాస్ సర్జరీ : రు.50,000/-మాత్రమే, హార్ట్ ఎటాక్ : హార్ట్ ఎటాక్ వైద్యసేవలు ఉచితం ("యూరోకైనేజ్" ధర మినహా), కార్డియాక్ చెకప్ ఇ.సి.హెచ్.ఒ., టి.ఎం.టి.అండ్ ఇ.సి.జి. 50 శాతం ఛార్జీలతో జీవిత కాలమంతా ఉచితం

వివరాలకు:
డా॥ వై.వి. రావు ఎం.డి.డి.ఎం. (కార్డియాక్)
చెన్నుపాటి పెట్రోల్ బంక్ వద్ద, లబ్బీపేట, బందర్‌రోడ్డు, విజయవాడ-10 ఫోన్స్ : 484944, 483744

106

యుద్ధకాలంలో అనేక ప్రణాళికలకు రూపకల్పన జరిగింది. వీటిలో అన్నింటికన్నా బాంబేప్లాన్ (Bombay plan) ప్రముఖమైంది. దీన్ని భారతదేశంలోని ముగ్గురు భారీపెట్టుబడిదారులైన జె.ఆర్.డి. టాటా, ఘనశ్యామ్ దాస్ బిర్లా, శ్రీరామ్‌లు రచించారు. ఈ వ్యూహరచనలో భారీఎత్తున భూసంస్కరణలు, విస్తృత ప్రభుత్వరంగ భారీ పరిశ్రమలు చోటుచేసుకున్నాయి.

* *

రైతుల సాంఘిక పరిస్థితే భారతదేశంలో ముఖ్యమైన సమస్య. రైతు ఉద్యమాలు, కిసాన్ సభలు చేసిన ప్రేరేపణల వల్ల 1936 నాటి ఫైజాపూర్ సభలో కాంగ్రెస్ కొన్ని సంస్కరణలకు వకాల్తా పడింది. అవి: శిస్తులు, సుంకాలలో తగ్గింపు; భూస్వాములకు చెల్లించవలసిన బకాయిలు పూర్తిగా రద్దుచేయడం, నిర్బంధ శ్రామిక పద్ధతిని ఎత్తివేయడం, స్థిరమైన కౌలుదారీని నిర్ణయించటం, వ్యవసాయ కూలీలకు కనీస జీవన వేతనం కల్పించటం మొదలైనవి.

తీవ్రమైన వ్యవసాయ మార్పుల దిశగా గాంధీజీ కూడా పయనించారు. ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని పూర్తిగా ప్రక్కనపెట్టి 1942లో ఆయన ఈ విధంగా ప్రకటించారు: "ఎవరైతే భూమిపై కృషి చేస్తారో వారికి తప్ప ఇతరులెవరికీ భూమి చెందదు. భూమిపై హక్కు కృషీవలునిదే."

అమెరికా జర్నలిస్ట్ లూయీస్ ఫిషర్‌తో 1942లో జరిగిన సమావేశంలో గాంధీజీ "భూస్వాములు గనుక తమ భూములను తాము స్వచ్ఛందంగా రైతులకు అప్పగించనట్లయితే, ఆ భూములను ఆక్రమించవలసిందిగా రైతులకు నేను సలహా ఇస్తాను "అని అన్నారు.

చివరగా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1945లో భూస్వామ్య విధాన రద్దును, దున్నేవాడిదే భూమి అనే సిద్ధాంతాన్ని "రైతుకూ, ప్రభుత్వానికీ మధ్య గల వ్యక్తులను (దళారీలను) తొలగించటం భూసంస్కరణల్లో ఇమిడివుంది" అనే ప్రకటన ద్వారా అంగీకరించింది.

ఈ విధంగా జాతీయోద్యమం స్వతంత్రమైన, స్వశక్తిపై ఆధారపడిన, సర్వసమానత్వ విధానయుతమైన భారతదేశ దృశ్యాన్ని మనకు వారసత్వంగా ఇచ్చింది.

అల్లూరి సీతారామరాజుతో ఇంటర్వ్యూ

(99వ పేజీ తరువాయి)

లభించును. ఇంతకు పూర్వము మీకును పోలీసు వారికిని జరిగిన యుద్ధములందు మీ స్థితి ఎటు లుండెను?

రాజు: మొదటి 5 యుద్ధములలోను నేను సులభముగానే జయమును బడసితినిగాని ఆ ఁ వ యుద్ధమునకు కడవటి యుద్ధమునకు మేము నిద్రపోవుచుండగా పోలీసువారు హఠాత్తుగా తలపడిరి. వారు దూరముగా నుండి మర తుపాకులను కాల్చసాగిరి. అరగంట సేపటుల విడువకుండ వారు కాల్చిన పిమ్మట మా జట్టులోని వారికి మెలకువ వచ్చెను. మరి రెండు నిమిషములకు నాకు కూడా మెలకువ వచ్చెను. నేను లేచి చూచు సరికి పోలీసుల సంఖ్య విస్తారముగా నుండెను. మావారి సంఖ్య చాలా తక్కువగా నుండెను. తుపాకి రవ్వలు తగిలి నా పరుపంతయు చిల్లులు పడి యుండెను. గాని నా కొక్కటియును తగులలేదు. నేనంతట మా వారితో గూడ తప్పించుకొని పోతిని.

నర : ఈ నాలుగు నెలలును మీరేమి చేయుచుంటిరి?

రాజు: నేను తపము చేయుచుంటిని.

నర : గయలో జరిగిన కాంగ్రెసు మహాసభకు మీరు వెళ్ళినారని ప్రజలు విస్తారము చెప్పుకొనుచుందురు. ఇది నిజమేనా?

రాజు: నా స్థూల శరీరము గయకుపోలేదు. కాని నాయాత్మ అచటికి పోయినది.

నర : అచట జరిగిన విషయములన్నియు మీకు తెలియునన్న మాటయేనా?

రాజు: నేనంతయును స్వయముగా చూడగలిగితిని. రెండు కక్ష లేర్పడెను. కొందరు శాసనసభలను బహిష్కరింపవలెననగా మరికొందరు సభలకు వెళ్ళవలెనని; వెళ్ళవలెనను వారికి చిత్తరంజన్‌దాసు గారు నాయకుడు. వారి సంఖ్య అల్పము. ఉవ్వవన్నును హెచ్చించి నందులకును,ధర్మాదాయముల చట్టం నామోదించినందులకు భారత శాసన ఁ ం ఎ.ఁ ం సభ్యులలోను చెన్నపురి రాష్ట్రీయ శాసన సంఘ సభ్యులలోను ఎవరైనా రాజీనామాలనిచ్చిరా?

నర : ఎవరును రాజీనామాలనీయలేదు గాని మీకీ రాజకీయ విషయములన్నియు నెటుల తెలియుచున్నవి?

రాజు: నేనందుకు తగిన ఏర్పాటులను చేసితిని.

నర : ఈ రీతిగా మాకిరువురకును సంభాషణ జరిగిన పిమ్మట రాజుగారులేచి వెళ్ళి స్నానము చేసిరి. రాజుగారు ఇంగ్లీషు భాషలో చకచక మాటలాడిరి. తెలుగులో కూడా కొన్నిటికి జవాబు చెప్పిరి. సత్రము నూతి వద్ద అరగంటసేపు చన్నీళ్ళే స్నానము చేసిరి. తరువాత నొక పావుగంట సేపు ప్రక్కనున్న వసారాలో జపము చేసిరి. అంతట నేను గూడ ఇంటికిపోయి స్నానము చేసి మరల సత్రము వద్దకు వెళ్ళితిని. అప్పటి కప్పుడే రాజుగారును, అనుచరులును సత్రము నుండి బయలుదేరి అచటికి 5 మైళ్ళ దూరమున నున్న శంఖవరము వంకకు వెళ్ళినారని తెలిసినది.

-'మన్యంవీరుని పోరుదారి' నుండి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

పురపాలకసంఘ కార్యాలయం, గాజువాక

అంటువ్యాధుల వ్యాప్తి నివారణ పద్ధతులు

కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు

మొదలైన అంటువ్యాధులు కలుషితమైన నీరు, ఆహారము సేవించుట వలన వ్యాప్తిచెందును. టైఫాయిడ్, బోదకాలు వంటి వ్యాధులు దోమలవలన ఒకరి నుండి మరియొకరికి సోకును. కండ్లకలకలు, క్షయ, దగ్గు, గాలి వలన వ్యాప్తి చెందును. వీటిని నివారించుటకు ఈ క్రింది పద్ధతులు అవలంభించబడును.

నీరు, ఆహారం ద్వారావ్యాప్తి చెందు జబ్బులు - కలరా, టైఫాయిడ్ మొదలగునవి.

నివారించుటకు పద్ధతులు:

(1) స్వచ్ఛమైన నీరు కాగబెట్టి, మరగబెట్టి, చల్లార్చి త్రాగవలెను.

(2) బ్లీచింగ్ పొడరు కలిపిన నీటిని త్రాగవలెను.

(3) పరిసర ప్రాంతములు పారిశుధ్యంగా వుంచుకొనుటకు శ్రద్ధ వహించి ఇంటిలోని చెత్తా, చెదారం నిర్దేశించబడిన చెత్తకుండీలలో వేయవలెను.

(4) తాజాగా వేడిగా వుండు ఆహార పదార్థములు భుజింపవలెను

(5) ఎ. కుళ్ళిపోయిన, చెడిపోయిన పదార్థంపై నువాన్ చల్లించవలెను.

బి. పిల్లలకు అందుబాటులో లేకుండా దూరంగా పారవేయవలెను.

(6) బావుల పరిసరములలో గుడ్డలు వుతకడం, మలమూత్ర విసర్జన మానివేయవలెను. చెరువులను, గుంటలను కలుషితం చేయరాదు.

మలేరియా, బోదకాలు నివారణ:

ఈ వ్యాధులు దోమల వలన వ్యాప్తి చెందును, దోమ గ్రుడ్లు నిల్వ వుంచబడిన నీటియందు పెట్టబడును. అక్కడ నుండి దోమలు ఉత్పత్తియగును. అందుకై నీరు నిల్వ వుండు ప్రదేశములు, గుంటలు లేకుండా పూడ్చించవలెను. చెత్త, చెదారమును తీసుకొని వచ్చి కాలువలో వేసి కాలువ ప్రవాహమునకు అడ్డువేయరాదు.

3. పగిలిపోయిన టైర్లు, కుండలు, టెంకాయ బొచ్చెలను ఎప్పటికప్పుడు శుభ్రము పరచవలెను. ఎయిర్ కూలరులో నీరు 2,3 రోజులకు ఒకసారి మార్చవలెను. వ్యక్తిగతముగా దోమతెరలు వాడి దోమల బాధనుండి నివారించుకొనవచ్చును. కండ్ల కలకలు, క్షయ వ్యాధులు నివారించుటకు స్వచ్ఛమైన గాలి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పోషకాహారం భుజించి పరిసర పారిశుధ్యంను పెంపొందించుకొని నివారించు కొనవచ్చును.

ముఖ్యమైన కొన్ని ఈ క్రింది అలవాట్లను పెంపొందించుకొని అంటువ్యాధుల బారి నుండి తప్పించుకొనవచ్చును. ప్రతి ఒక్క ఇల్లాలు తన ఇంటి చుట్టు పరిసరాలు శుభ్రముగా పెట్టుకుంటే ఆ వీధి బాగుపడుతుంది. అన్నివీధులు బాగుపడితే ఊరు కూడా బాగుంటుంది. అన్ని ఊర్లు బాగుంటే దేశం బాగుంటుంది. ప్రజలు ఎవరో చేస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తమ వంతు బాధ్యతగా అంటువ్యాధి నివారణలో తమ వంతు బాధ్యతగా స్వీకరించి సహకరించవలెను. ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు చేపట్టే పనులు కేవలం సరిపడ నందున స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆరోగ్య నిత్యను ప్రజా రోగ్యమును పెంపొందించుటకు సహకరించదగును.

డి. రామారావు	**టి. గురుమూర్తి రెడ్డి**
కమిషనర్,	ఛైర్ పర్సన్
గాజువాక పురపాలక సంఘం,	గాజువాక పురపాలక సంఘం.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

కనులు మిరుమిట్లు గొలిపే వేలాది రకాలు

కంచిపట్టు చీరలు, వెంకటగిరి - గద్వాల్
కొత్తకోట - ఆరణి, ధర్మవరం - బెంగుళూరు
బెనారస్ పట్టు, ఫ్యాన్సీ కలకత్తా కాటన్ చీరలు
మేచింగ్స్ - చుడీదార్స్ డ్రస్ మెటీరియల్స్
సూటింగ్, షర్టింగ్స్

అతివల అద్భుత వస్త్ర ప్రపంచం

సకుటుంబ వస్త్ర నందనం

చందన

లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్

M.C. రోడ్ విజయనగరం

హోల్ సేల్ రేట్లకే రిటైల్‌గా అమ్మే ఏకైక షోరూం

With Best Compliments From :

✆ 483279

PERFECT DOT

QUALITY COLOUR SCANNING HOUSE

40-16-8, Opp. Kandhari Hotel, Siddhartha Women's College Road,
Labbipet, VIJAYAWADA - 520 010.

స్వాతంత్ర్యం సిద్ధించి 50 సంవత్సరములు అయ్యి స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలతో

స్వర్ణోత్సవాలకు (50 సంవత్సరములు) పరుగులు తీస్తున్న తొలి రెసిడెన్షియల్ సంస్థ



ఫౌండర్

శ్రీ కొలసాని వెంకట సుబ్బయ్య చౌదరి

* సువిశాలమైన ఏడు ఎకరముల ప్రదేశంలో, చుట్టు ప్రక్కల పచ్చనిపైరులతో, తోట భూములతో ఆహ్లాదం కల్గించే ప్రశాంత వాతావరణంలో, ఆధునిక వసతులతో, సుందరవనంగా శాంతినికేతనంగా భాసిస్తున్న సుప్రసిద్ధ విద్యా సంస్థ * తప్పనిసరి కంప్యూటర్ విద్యాబోధన * ప్రతి ఆదివారం క్విజ్, వ్రాత పరీక్షలు, జనరల్ నాలెడ్జి * సువిశాలమైన క్రీడాప్రాంగణం * పూర్తిస్థాయి లాబొరేటరీలు లైబ్రరీ * రుచికరమైన, శుచికరమైన శాఖాహార, మాంసాహార భోజనం

శ్రీ కె.యం.మధుసూదనరావు

స్థాపితం: 6-6-1949

శ్రీ రామా రూరల్ కళాశాల

(గురుకులం)

లాల్ బహదూర్‌గార్డెన్స్, చిలుమూరు

(PO) తెనాలి (ఆర్.ఎం.ఎస్.), గుంటూరు జిల్లా-522 301

ఫోన్:08644-71239, 71271(ఒ) 71231 (ఆర్)



శ్రీ కె.టి.వి. తులసీ విష్ణు ప్రసాద్

డైరెక్టర్:

ప్రగతిపథంలో చిల్లకల్లు గ్రామపంచాయతీ

జగ్గయ్యపేట మండలం

కృష్ణాజిల్లా

శ్రీ నెట్టెం రఘురామ్

రాష్ట్ర ప్రొహిబిషన్ శాఖ మంత్రి

శ్రీ తొండపు దశరథ జనార్దన్

ఆప్కాబ్ ఛైర్మన్

శ్రీ సోమా వెంకటరెడ్డి (సంజీవరెడ్డి)

ఎం.పి.టి.సి.సభ్యులు నెం.2

శ్రీ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు

పంచాయతీ ప్రత్యేక అధికారి

రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ నెట్టెం రఘురామ్‌గారి అండదండలతో ఆప్కాబ్ ఛైర్మన్ శ్రీ తొండపు దశరథ జనార్దన్‌గారి సహాయ సహకారములతో మరియు జిల్లా పంచాయతీ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి సహకారములతో చిల్లకల్లు గ్రామ పంచాయతీ సాధించిన పురోగతి

1. పంచాయతీ పరిధిలో ప్రజలకు మంచినీరు అందించేందుకు 12.20 లక్షలతో రక్షిత మంచినీటి పథకం, 2. 250 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా 16లక్షలతో ఎత్తిపోతల నిర్మాణం చేపట్టినారు., 3. 1 లక్షా 10వేల రూపాయలతో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం , 4. పేదవర్గాలకు 150 పక్కా గృహాల నిర్మాణం, 5. వ్యక్తిగత మరుగుదొడ్లు 300 నిర్మాణం, 6. ప్రజలకు ప్రత్యేకంగా కె.డి.సి.సి. బ్యాంకింగ్ కౌంటర్ ఏర్పాటు చేశారు., 7. ఉర్దూ పాఠశాల ఏర్పాటు చేశారు., 8. తిరుమలగిరి దేవస్థానం వద్ద నూతనంగా వీధి దీపాల సౌకర్యాన్ని కల్పించారు., 9. ప్రధానమంత్రి మిలియన్ బావుల స్కీమ్ క్రింద 5లక్షల 40వేల రూపాయలతో 20 బావులు త్రవ్వి ఇవ్వటం జరిగింది., 10. డి.ఆర్.డి.ఎ. పథకం క్రింద 40 యూనిట్‌లకు 4లక్షల రూపాయలు ఇప్పించినారు., 11. 46వేల రూపాయలతో చేతివృత్తుల వారికి పనిముట్లు ఉచితంగా ఇచ్చుట, 12. పేద కార్మికులకు 31 రిక్షాలు పంపిణీ, 13. కుటీర పరిశ్రమ క్రింద 86వేల రూపాయలు పేదవర్గాలకు మంజూరు చేయించుట, 14. పేద రైతులకు పవర్ స్ప్రేర్‌లు, సైకిళ్ళు పంపిణీ చేయుట, 15. ప్రజల వద్దకు పాలన, జన్మభూమి క్రింద సుమారు 2లక్షల రూపాయలతో పనులు చేయించుట., 16. 70లక్షల రూపాయలతో చిల్లకల్లు పంచాయతీలో ధర్మవరప్పాడు తండా, తొర్రగుంటపాలెం, చిల్లకల్లు, తిరుమలగిరి, గ్రామ ప్రజలకు మంచినీరందించేందుకు మంత్రి శ్రీ నెట్టెం రఘురామ్ కృషి., 17. పంచాయతీ కాంప్లెక్స్ 2.5లక్షల రూపాయలతో నిర్మాణం చేయుట, 18. చిల్లకల్లు గ్రామంలో 220కె.వి.సబ్‌స్టేషన్ 16కోట్లతో నిర్మాణం జరిగింది., 19. జగ్గయ్యపేట మార్కెట్ యార్డు వారితో చిల్లకల్లు గ్రామంలో పశువుల సంత ఏర్పాటు చేయడం జరిగింది., 20. 5లక్షల 41వేల రూపాయలతో జె.ఆర్.వై.పనులు 22 చేపట్టి పూర్తిచేయడం జరిగింది.

ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు గ్రామ పెద్దలైన రావూరి కృష్ణయ్య, రావూరి శ్రీనివాసరావు, గుడారి మంగారావు, ముత్తినేని విజయశేఖర్ గార్ల సహాయ సహకారములతో జన్మభూమి, ప్రజల వద్దకు పాలన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఇట్లు

ఐ.వెంకటరామారావు
జూనియర్ అసిస్టెంట్

చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు
ప్రత్యేక అధికారి, చిల్లకల్లు

110

వారేవా!!
రుచిలో అద్భుతం....
ఎల్లవేళలా అద్భుతం
మనసు దోచుకునే మహత్యం
క్రేన్ వక్కపొడి
దేనికి సాటి మరొకటి లేదు
CRANE
SWEET SUPARI
Rs.2/-
CRANE
BETEL NUT POWDER
Rs. 2/-
రుచిలో నెం:1

VISAKHAPATNAM PORT TRUST

VISAKHAPATNAM

Anchor at Visakhapatnam Port for most Cost- effective and efficient services Paramount Criteria for your choice

* A natural, safe, deep water all weather Port with round- the- clock operations.
* A Port paving the way for Global Technology
* A Port with glorious past and promising future potential.
* First preferred Port for service quality
* First and best option for trading through Suez Max Tankers.
* A Port with minimum turn around time.
* A Port with highest capacity utilisation.
* A Hub Port for rapid industrialization of the region.
* Serves vast and rich service area.
* First Port to promote Eximpark for the Port based industries.
* A Port renowned for industrial harmony.
* A Port offering wide range of investment opportunities for privatisation.
* A Port with state-of-the - art terminal facility for LPG discharge.
* Scaling new heights of excellence to meet the challenges of 21st century.

VISAKHAPATNAM PORT TRUST

Visakhapatnam-530 035, Phones (0891) 564841, 564847, Grams: PORT TRUST
Telex: 0495-235, Fax: (0891) 565023

Your first and best option

112

With best compliments from:

KCP SUGAR AND INDUSTRIES CORPORATION LIMITED



RAMAKRISHNA BUILDINGS,
183, ANNASALI,
MADKAS - 600 006.

Manufacturers of:

Premium Grade Sugar at Vuyyuru and Lakshmipuram, Krishna District, Andhra Pradesh Industrial Alcohol and Denatured Spirits etc. at Vuyyuru, Krishna District, Andhra Pradesh,

Quality Fabricators of Heavy Industrial Machineries at Vuyyuru

Telephones:	Regd. Office	8555171
	Sugar Factory, Vuyyuru	32001 to 4
	Sugar Factory, Lakshmipuram	22046
	Branch Office Vijayawada	438133
Telex::	Regd. Office	041-7310
	Sugar Factory, Vuyyuru	0475-6289 KCP IN
Fax::	Regd. Office	044-8555863
	Sugar Factory, Vuyyuru	08673-32640
	Sugar Factory, Lakshmipuram	08671-22640



మహాత్ముని హత్య

గాంధీజీ హత్యకు ముందురోజు సాయంత్రం ఆర్.ఎస్.ఎస్. ర్యాలీని మైలాపూర్‌లో చూశాను. నేను వారి ర్యాలీని చూడడం అదే మొదటిసారి. తిరునాళ్ళకు వచ్చేట్లు స్త్రీలు, పురుషులు, పిల్లలు గుంపులు గుంపులుగా వచ్చారు; ముఖ్యంగా విద్యావంతుల కుటుంబాల వారు- తెలుగు. తమిళ, మళయాళ, కన్నడ, హిందూస్థానీయులు అందరూ వచ్చారు. హైందవేతరులు మాత్రం రాలేదు. బహుశా ఆహ్వానింపబడలేదేమో! ఏర్పాట్లు చాలా బాగా చేశారు. వేలాది మంది వలంటీర్లు పాల్గొన్నారు. క్రమశిక్షణ, వ్యాయామాలు చాలా నైపుణ్యంగా ప్రదర్శించారు.

ప్రజలేగాక, చాలామంది విద్యార్థులు, ధనాఢ్యులు, అధికారులు కూడా వచ్చారు. కాంగ్రెసు అగ్రనాయకులు రాలేదు. కాని. చిల్లరనాయకులు కూడా కొద్దిమంది వచ్చారు. కాంగ్రెసు ఉద్యమంతో గాని, ఏ జాతీయోద్యమముతో గాని సంబంధంలేని పెద్దలు చాలా మంది వచ్చారు. అలాంటివారి నందరిని మరొక మీటింగులో నేను చూచియుండలేదు. ఇంతమంది ఆర్.ఎస్.ఎస్. ఉద్యమాన్ని ఆదరించడం చూడగా నాకు ఆశ్చర్యం వేసింది. నా ఆశ్చర్యాన్ని చూసి కాబోలు, యుద్ధకాలంలో ఐ.ఎం.ఎస్. ఆఫీసర్‌గా వున్న ఒక యువకుడు సగర్వంగా నాతో "ఆర్.ఎస్.ఎస్. ఉద్యమంలో చేరండి" అన్నాడు. నాకు నవ్వు వచ్చింది. తర్వాత చాలక్ గోల్వాల్కర్‌గారి ఉపన్యాసం కొంత విన్నాను. జాతీయోద్యమాన్ని జాతీయ యోధులను తీవ్రంగా ఖండించారు. నాకు అసహ్యం వేసింది. మధ్యలో లేచి వెళ్ళిపోయాను. కాని, హిందూ విద్యార్థులలో ఆ కమ్యూనల్ ఉద్యమము యొక్క బలం మున్నగువాటి వ్యాప్తిని కళ్ళారా చూసి నాకు భయం కలిగింది. వీరి కోరిక ప్రభుత్వయంత్రాల్ని పట్టుకోవాలని, తద్వారా జాతిమత ద్వేషాలతో కూడిన నియంతృత్వాన్ని స్థాపించుతారు. మన జాతీయోద్యమానికి, ప్రజాస్వామ్యమునకూ అన్ని విధాలైన అభ్యుదయోద్యమాలకు ఈ జాతి మత దురభిమాన పూరితమైన ఉద్యమం వల్ల తీరనిహాని సంభవిస్తుందేమోనని చాలా విచారపడ్డాను.

మరునాడు ఉదయం ఒక మిత్రుని వెంటతీసుకొని శ్రీ వీరేశలింగంగారి శతవార్షికోత్సవ సందర్భంలో పనిచేయుటకు బయలుదేరాను. ఆ మిత్రుడు ఆంధ్రదేశంలో ప్రఖ్యాతిచెందిన ఒక హైస్కూల్ హెడ్‌మాస్టర్‌గా వుండేవారు. వారు అభ్యుదయ భావములు కలవారనీ, గొప్ప సంస్కార ప్రియులు ప్రఖ్యాతిగలవారు. నేను చూసిన ర్యాలీని గురించి ప్రస్తావించాను. "అది దేశభక్తుల సంస్థ. ఢిల్లీలో వారుచేసిన సేవ అమోఘం. ముస్లింలీగ్ కుట్రలను బయటపెట్టి, కాంగ్రెసు నాయకులు ప్రాణాలను రక్షించారు" అని చెప్పి, తమ పట్టణంలో జరిగిన ర్యాలీకి తానే అధ్యక్షత వహించినట్టు కూడా సగర్వంగా చెప్పారు; రెండు రోజులలో జరగబోయే ఆంధ్రరాష్ట్ర ర్యాలీలో చాలక్ గోల్వాల్కర్‌గారు ప్రసంగించుతారనీ, ఆ ప్రదర్శనంలో తానే ప్రారంభోపన్యాసకుడననీ చెప్పారు. నాకు ఈ విషయాలు చాలా ఆశ్చర్యం కలిగించాయి. ఇలాంటి గొప్ప వ్యక్తి ఆర్.ఎస్.ఎస్. ఉద్యమాన్ని అభిమానించి గర్వపడ్డారంటే, జాతీయోద్యమం గతి ఏమవుతుందోనని విచారపడ్డాను.

ఆ సాయంత్రం కలకత్తా మెయిల్‌లో గోల్వాల్కర్‌గారు బెజవాడకు బయల్దేరుతారు. ఆర్.ఎస్.ఎస్. వలంటీర్ల వీడ్కోలు ప్రదర్శనాలుంటాయి, చూద్దామని నేను సెంట్రల్ స్టేషన్‌కు వెళ్ళాను. వేలాదిమంది వలంటీర్లు వచ్చారు. ట్రెయిన్ పొడవునా ప్లాటుఫారం మీద అయిదారు వరసలుగా బారులు తీరి కూర్చున్నారు. ఎంత క్రమశిక్షణ!

ఇంతలో గాంధీగారిని హత్య చేశారనే వార్త పిడుగులాగున వచ్చిపడింది. ఒక్క క్షణం అలాగే స్తంభించిపోయాను. హృదయంలో భరించరాని బాధ కలిగింది. నాకు తెలియకుండానే కళ్ళ నుండి నీరు కారిపోతుంది. జాతీయపితనే చంపేశారు. అందరం తండ్రిలేని పిల్లలమైపోయాము. మరేవో దుఃఖకరమైన భావాలు రాసాగాయి. మరి నిలువలేకపోయాను.

ఇంతలో ఆర్.ఎస్.ఎస్. వారివైపుకు నా దృష్టి మళ్ళింది. వలంటీర్లలో ఎంతమాత్రం అలజడి కనిపించలేదు. పైగా కొందరి ముఖాల్లో చిరునవ్వు కనిపించింది. ఈ దృశ్యం నన్ను మరింత బాధపెట్టింది. ఇక నేనక్కడ

దర్శి చెంచయ్య

ఉండలేక బయటికి వచ్చివేశాను.

ప్రజలలో మాత్రం ఈ వార్త ప్రళయంగా బయలుదేరింది. హాహాకారాలు మిన్నుముట్టాయి. "మహాత్ముని చంపడమే?' ' "ఎవరు చంపారు?" "ఇండియా గతి ఏమవుతుంది?" "అంతర్యుద్ధానికీ, రక్తపాతానికీ దారితీస్తుందా?" అని ప్రజలనుకోవడం విన్నాను. నీరసంగా వుండటంతో ఇంటికి చేరుకున్నాను.

ఇక ఇంటివద్ద నాభార్య, బిడ్డలు దుఃఖంలో మునిగివున్నారు. రేడియోవద్ద కూర్చొని విషాద గీతాలు, ఏడ్పులు వింటూ, తామూ ఏడుస్తూ కూర్చున్నారు. ఎవరూ భోంచెయ్యలేదు; పడుకోలేదు; నిద్రలేదు. ఇంటిలో నౌకర్లు నిర్ఘాంతపడిపోయారు. అందులో ఒకరు నాభార్యను ఇలా అడిగారు: "ఏమండి అమ్మగారూ! మీ తండ్రి చనిపోయినప్పుడు కూడా మీరిలా దుఃఖించలేదుకదా? మరి యిప్పుడింత దుఃఖిస్తారేమిటి?"

"అప్పుడు నాకు మాత్రమే తండ్రి పోయాడు? ఇప్పుడు నాకేకాదు; అందరి తండ్రి పోయాడు; మనమందరం దిక్కులేని పిల్లలమైపోయాం" అన్నారు సుభద్రమ్మగారు.

ముస్లిమే హత్యచేసి వుంటాడని మొదట్లో నేననుకున్నాను. కొంతసేపటికి ముస్లిం చేసివుండడని తోచింది. చేస్తే ముస్లిములకు చాలా హానికలుగుతుందని వారికి తెలుసును. మతపిచ్చిగల హిందువే చంపి ముస్లిముల మీద నింద వేసివుంటాడు : బహుశా ఆర్.ఎస్.ఎస్. లోనే యిలాంటిరాక్షసుడు, జాతీయవాదద్వేషి వుండాలనుకొంటూ మరునాడు బజారులో →

ప్రజాశక్తి

స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతిపథంలో
మానికొండ గ్రామపంచాయతీ

శ్రీమతి గోగినేని అమ్మాజి
సర్పంచ్

ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా.

సర్పంచ్: శ్రీమతి గోగినేని అమ్మాజి

ఉపసర్పంచ్: శ్రీ షేక్ మధార్

ఇ.ఓ.: శ్రీ తుమ్మల జనార్థనరావు

మెంబర్లు

శ్రీ ఎస్.సాంబశివరావు
శ్రీమతి జి.బాలాకుమారి
శ్రీ తోట వెంకటేశ్వరరావు
శ్రీ ఎన్. ఏసు
శ్రీ వెంకటేశ్వరరావు
శ్రీమతి ఎమ్. శారద
శ్రీమతి ఎ.కమల
శ్రీ అబ్బుతరావు
శ్రీమతి ఇందుపల్లి లిల్లీ మేరి
శ్రీమతి మట్టా నవమి
శ్రీమతి పొదిలి పుష్పరాజ్యం
శ్రీ కలపాల శివ
శ్రీ పి.హరిచంద్రయ్య

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

దయాల
రాజేశ్వరరావు
అధ్యక్షులు

వెనుకబడినవర్గాలు
ఐక్యమత్యంతో
తమ హక్కులు
సాధించుకోవాలని
కోరుతూ

దయాల రాజేశ్వరరావు
అధ్యక్షులు, కృష్ణాజిల్లా
బి.సి. సెల్ (కాంగ్రెస్)
బాపులపాడు.

శుభాకాంక్షలతో

బాపులపాడు గ్రామపంచాయతీ



లక్ష్మీనారాయణరావు
సర్పంచ్

బాపులపాడు మండలం,
కృష్ణాజిల్లా

అవిర్నేని లక్ష్మీనారాయణరావు (సర్పంచ్)
ఉపసర్పంచ్: నక్కా గాంధీ

సభ్యులు

తూమాటి ప్రసాదరావు, శ్రీమతి కనికరం కుమారి, దాసరి వెంకటకృష్ణారావు, గొట్టాపు రామకృష్ణారావు, శ్రీమతి లేగుంట ఉషామణి, శ్రీమతి ననకా శేషారత్నం, వి.డి.ఎల్. శ్యాంప్రసాద్, మేడేపూడి ఆంజనేయులు, శ్రీమతి సకలాపురపు భవానీ, రాయల భద్రయ్య, గుళ్ళపల్లి నాగేంద్రబాబు, చిమ్మి రామారావు, శ్రీమతి తోడి గీత, ఏలూరు ధనుంజయరావు, కొల్లి చంద్రశేఖర్‌రావు

స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అంపాపురం గ్రామపంచాయతీ

— బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా —

శ్రీమతి గొట్టిముక్కల
రంగనాయకమ్మ సర్పంచ్

సర్పంచ్:
శ్రీమతి గొట్టిముక్కల రంగనాయకమ్మ

ఉపసర్పంచ్:
చిల్లకంటి హరిబాబు

సభ్యులు

చిల్లకంటి శ్రీనివాసరావు, దండిబోయిన వెంకటేశ్వరమ్మ, చిల్లకంటి వెంకటప్పయ్య, శ్రీమతి చిల్లకంటి మాణిక్యమ్మ, కొలును జయబాబు, చిల్లకంటి సుబ్బారావు, శ్రీమతి అల్లంశెట్టి భానుమతి, గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్: రమణారావు మరియు సిబ్బంది

ప్రగతి: 1. మండలంలో ఉత్తమ పంచాయతీ. 2. శ్రమదానంలో మొదటిస్థానం. 3. అంపాపురం-బండారిగూడెం రోడ్డు రు.4 లక్షలతో నిర్మాణం 4. బి.సి. కాలనీలో విద్యుద్దీకరణ 5. గ్రామంలో మురుగుదొడ్లు, రోడ్ల అభివృద్ధి

నడుస్తున్నాను. ఐ.ఎం.ఎస్‌లో వున్న ఆర్.ఎస్.ఎస్. యువకుడు ఎదురు పడ్డాడు. ఆర్.ఎస్.ఎస్. వారే హత్యచేసి వుంటారని నా సంశయాన్ని ఆయనతో చెప్పాను. "అలాగా?" అని సగర్వంగా చిరునవ్వు నవ్వి వెళ్ళిపోయాడు. నాకు ఆశ్చర్యం కలిగి నిలబడిపోయాను. ఆయన వెళ్తుంటే ఆయనవైపే చూస్తూ వుండిపోయాను. రొమ్ము విరిచి నడిచిపోతున్నాడు.

హత్యను గురించి వివరాలు తెలిసిపోయాయి. కొందరు ఆర్.ఎస్.ఎస్. భక్తులు మిఠాయిలను పంచి పెట్టారనీ విన్నాను. వారికి వ్యతిరేకంగా చాలా ప్రదేశాలలో ప్రజలు ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆ ప్రదర్శనలను అణచివేస్తూ ఆర్.ఎస్.ఎస్. వారికి హాని కలుగచేయకుండా కాపాడుతున్నారు. రెండు మూడు రోజులు గడిచాయి. ఒక మాజీ ప్రిన్సిపాల్ గారిని వారి యింటిలో కలుసుకున్నాను.

"హత్యలతో మనదేశ సమస్యలు ఎలా పరిష్కారం కాగలవు? డెమోక్రటిక్ పద్ధతులు మాత్రమే మనకు శరణ్యమండి!" అన్నారు వారు.

ఆయన కుమారుడు అందుకున్నాడు - "గాంధీ గారిని చంపడం మంచిదేనండి; లక్షల మంది ప్రజలు చనిపోయే దానికంటే ఒకరు మాత్రమే చావటం మంచిది కదా? ఇంకా ఒకరిద్దరు నాయకులను చంపేస్తే మనదేశం బాగువడుతుంది" అన్నాడు ఆ యువకుడు.

తండ్రికీ, నాకూ ఆశ్చర్యం వేసింది. "ఒక మహాత్ముడు చాలడట్రా! ఇంకా ఇద్దరిని చంపాలనా?" అని తండ్రి మందలించాడు.

"అవును! అప్పటికిగాని దేశం బాగువడదు!" అన్నాడు కొడుకు. తండ్రిగారికి భయం కలిగింది.

"మామాటల్లో నీకెందుకు జోక్యం? నోరుమూసుకొని ఇక్కడి నుండి వెళ్ళిపో" అన్నారు తండ్రిగారు.

కొడుకు కాశీ హిందూ విశ్వ విద్యాలయ గ్రాడ్యుయేట్. అక్కడ ఆర్.ఎస్.ఎస్. పిచ్చిపట్టిందని చెప్పి తండ్రి విచారం వెల్లడించారు. విద్యార్థులు ఈ లాగున రాక్షసులవడం నా కంతవరకూ తెలియదు.

వెనుక చెప్పిన మాజీ హెడ్‌మాస్టర్ గారు కనిపించారు. "ఆర్.ఎస్.ఎస్. వారు దేశభక్తులనుకున్నాను. మాహైస్కూల్ కాంపౌండ్‌లో వారి మీటింగ్‌లను జరుపుకోనిచ్చారు. వారు హత్య ఎందుకు చెయ్యాలి?" అన్నారు.

"అయితే, వారి మీద అభిమానం యింకా ఉన్నట్టుందే!" అని నా సంశయాన్ని తెలియపరిచాను.

"అవునండి, ఎలాంటి ఉత్తమ సంస్థలో కూడా దుర్మార్గులైన వ్యక్తులు కొందరుంటారండి" అన్నారు హెడ్ మాస్టర్‌గారు. ఆయన అజ్ఞానానికి జాలివేసింది.

బొంబాయికి సంబంధించిన గొప్ప బ్యాంక్‌కు మద్రాసులో బ్రాంచి వున్నది. దాని మేనేజర్‌గారిని కలుసుకోవాల్సివచ్చింది. అదే సమయంలో ఒక దినపత్రిక యజమాని వచ్చాడు. ఆ రోజుల్లో ఎవరింటికి వెళ్ళినా మహాత్ముని హత్యను గూర్చిన బాతాఖానీ సర్వసామాన్యమైనది.

"మహాత్ముని అవతారం అంతరించడం దేశానికి ప్రస్తుతం మంచిదేనండి! ఆయన చేయగలిగిన దేదో చేశారు. స్వరాజ్యం సంపాదించిపెట్టారు. ఇక కావలసింది ఆర్థికాభివృద్ధి. మిల్లులూ, బ్యాంకులూ వగైరా వృద్ధిలో తేవాలి. ఇక ఆయన చేయగలిగిన దేమీ లేదండి! అన్ని విషయాల్లోను ఆయన జోక్యం కలుగ చేసుకొంటూ వచ్చారు: ఆయన చెయ్యలేడు, ఇతరులను చెయ్యనివ్వడు. ఇక మీదట దేశ సౌభాగ్యరథం సాఫీగా పోగల"దని బ్యాంకు ఏజంట్‌గారు చిన్న ఉపన్యాసమిచ్చి ఎంతో సంతోషంగా కనిపించారు. చెప్పుతో కొట్టాలన్నంత కోపంవచ్చింది నాకు. ఎలాగో కంట్రోల్ చేసుకొన్నాను.

వార్తాపత్రిక యజమాని సినికల్‌గా నవ్వుతూ "హీ! హీహీ!" అంటూ బ్యాంకు మేనేజర్ మాటలకు తాళం వేస్తున్నారు.

"అవతార పురుషులెందరో అలాగే హత్య చెయ్యబడ్డారండి. కృష్ణావతారం కూడా అలాగే అంతమయింది" అని చెప్పి తృప్తి పడ్డారు.

గాంధీగారి హత్యకు దేశంలో ఎంత సానుభూతి వున్నదో తెలిసిపోయింది. కాల్చివేసింది ఒక్కడే అయినా వానికి వెనుక నైతిక మద్దతుగా ధనాఢ్యులు, విద్యా వంతులు, మతోన్మాదులు, "దేశ భక్తులు' వేలూ లక్షలుగా వున్నారని గ్రహించాను. నలభై సంవత్సరాలుగా రాజకీయోద్యమాలలో పాల్గొంటూ వచ్చిన నేను మన మధ్యతరగతి వారిని కూడా అర్థం చేసుకోలేకపోయానని సిగ్గు పడ్డాను. గాంధీజీని భారతీయుడే హత్య చేసినప్పటినుండి రొమ్ము విరుచుకొని, తలెత్తి నడవడం నాకెంతో కష్టంగా వున్నది.

గాంధీజీ జీవించియుండగా జీవించే భాగ్యం నాకు లభించినందుకు గర్వపడిన సమయాలు ఎన్నో వున్నాయి. ఆయనను హత్యచేసిన యీ హంతకులకు నైతికంగా సహాయం చేసినవారు "దేశాభ్యుదయం కోసం" చేశామని విర్రవీగడం నా హృదయాన్ని కత్తితో పొడిచినట్టు బాధపడుతూనే వున్నాను.

గాంధీగారి హత్యతో కొందరు సంతోషపడుతున్నారనే విషయంనాకెంత విషాదాన్ని కలిగించిందో వ్రాయలేను.

-'నేనూ-నాదేశం' నుండి

అభివృద్ధిపథంలో నందిగామ గ్రామ పంచాయతీ

కృష్ణాజిల్లా

భారతదేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా స్వతంత్ర్యంకోసం

పోరాడిన త్యాగజీవులకు, అమరజీవులకు నందిగామ గ్రామ పంచాయతీ నివాళులు

1997-98 సంవత్సరం అభివృద్ధి పనులు

వై.వి. నరసింహం
సర్పంచ్, నందిగామ

1వ వార్డు
శ్రీమతి మాదుగుల నాగరత్నం



2వ వార్డు
కోటా యుగంధర్‌బాబు

3వ వార్డు
షేక్ జాన్‌బీ

4వ వార్డు
గుంటుపల్లి శ్రీహర్ష

5వ వార్డు
మహమ్మద్ మస్తాన్



6వ వార్డు
సయ్యద్ మూర్తీజ
(దాదాబుడి)



7వ వార్డు
షేక్ సైదా (ఉపసర్పంచ్)

8వ వార్డు
పులిపాటి సంధ్యారాణి

9వ వార్డు
బెల్లంకొండ విజయలక్ష్మి



10వ వార్డు
బండారు నరసింహారావు

1. గాంధీ సెంటర్‌నందు 19 లక్షల రూ॥ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు
2. రైతుపేటలో 5 లక్షల రూ॥ల వ్యయంతో 90,000 లీటర్లు కెపాసిటీగల వాటర్ ట్యాంక్ శంకుస్థాపన
3. 4,88,000 రూ॥ల వ్యయంతో రక్షిత మంచినీటి సరఫరా పైపులైనుల విస్తరణ
4. 1,35,000రూ॥లతో పక్కాడ్రైనుల నిర్మాణం
5. 6,05,000 రూ॥లతో మూడు తారురోడ్ల నిర్మాణం
6. జె.ఆర్.వై. నిధులతో రెండు కల్వర్టుల నిర్మాణం (1 లక్ష రూ॥లు)
7. జె.ఆర్.వై. నిధులతో ఒక సిమెంట్ రోడ్డు నిర్మాణం (50,000 రూ॥లు)

పంచాయతీ సిబ్బంది

1. ఎం. వెంకటేశ్వరరావు జె.ఎ.
2. ఎం. వాసుదేవరావు జె.ఎ.
3. ఎ. బొజ్జి జె.ఎ.
4. ఎం.డి. ఖాసీం జె.ఎ.
5. కొండపల్లి వెంకటేశ్వరరావు, బిల్ కలెక్టర్
6. బి. నన్నేశ్వరరావు, బిల్ కలెక్టర్
7. షేక్ మహ్మద్‌షా బిల్ కలెక్టర్
8. పి. కృష్ణారావు, రికార్డు అసిస్టెంట్
9. ఎస్. నాగేశ్వరరావు, ఎలక్ట్రీషియన్.
10. కె. మోజెస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్
11. షేక్ షంషుద్దీన్, అటెండర్

మరియు ఇతర సిబ్బంది

కొడాలి పున్నయ్య చౌదరి
కార్యనిర్వహణాధికారి, నందిగామ

11వ వార్డు
కంసాని కృష్ణమూర్తి



12వ వార్డు
బాపట్ల సాంబయ్య

13వ వార్డు
వల్లెపు సీతమ్మ

14వ వార్డు
షేక్ సయ్యద్‌బి

15వ వార్డు
పఠాన్ గఫూర్‌ఖాన్

16వ వార్డు
దొడ్డ ఏసుదాస్

17వ వార్డు
బొమ్మిన రామారావు

18వ వార్డు
సరికొండ జగదీశ్వరరాజు

19వ వార్డు
యండ్రపల్లి శ్రీనివాసరావు

20వ వార్డు
ఓర్సు శ్రీనివాసరావు

స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ

-జి. భారతీమోహన్

నాడు పశ్చిమబెంగాల్‌లో కలసి వున్న కటక్ నగరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 సంవత్సరం జనవరి 23న జన్మించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప దేశభక్తుడు, విప్లవనాయకు నేతాజీ శత జయంతి ఉత్సవాలు నేడు మనం జరువుకుంటున్నాం. ఆయన జీవితం నిస్వార్థమైన త్యాగాలతో, అంకితభావంతో గడిచిపోయింది. దేశం వట్ల ఆయనకున్న అపారమైన అభిమానమే ఆయన్ను అతి ముఖ్యమైన కొద్దిమంది జాతీయ నాయకుల సరసనజేర్చింది. స్వాతంత్ర్యం సంపాదించడమే ఆయన ఏకైక లక్ష్యంగా వుండేది. అందుకు అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన ఆశించేవారు. స్వాతంత్ర్యం సాధించడం కోసం రెండవ ప్రపంచ సంగ్రామం సమయంలో ఆయన చూపిన ధైర్య సాహసాలు మరువలేనివి. ఆనాటి పరిస్థితులను మన దేశ స్వాతంత్ర్య సముపార్జన కుపయోగించుకోవాలని ఆయన అంటుండేవారు. సాధించవలసిన లక్ష్యాన్ని చేరటానికి ఆయన అన్ని విధాలైన మార్గాలను, యుక్తులను అవలంబించారు. ఆయనే స్వయంగా అన్ని నిర్ణఆలు తీసుకునేవారు. ఆయన తీసుకున్న ఆనాటి నిర్ణయాలు ఇప్పుడు మనకు ముఖ్యమైన పాఠాలుగా ఉన్నాయి.

నేతాజీ గురించి, ఆయన సాహసకృత్యాల గురించి ఇప్పటికే అనేక పుస్తకాలు ప్రచురించబడ్డాయి. అనేక భావనలు, అనుమానాలు మనమధ్య చోటు చేసుకున్నాయి. "ఇప్పటికీ ఆయన బ్రతికే వున్నారా?", "జపాన్‌లో నేతాజీ మరణించారా? లేదా?" అన్న ప్రశ్నలు దేశాభిమానులనేకమంది వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాల గూర్చి తెలుసుకోవాలంటే ఆనాటి అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల్ని, ముఖ్యంగా ఆగ్నేయాసియాలోని పరిస్థితులను అధ్యయనం చేయవలసివుంది. అప్పుడే మనకు పూర్తి విషయాలు బోధపడతాయి. నేతాజీ అవలంబించిన మార్గాలలోని వాస్తవికత కూడా మనకు అవగతమవుతుంది.

రెండవ ప్రపంచయుద్ధం

1939లో జర్మనీ అధికార వాంఛ మూలంగా రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. యూరప్, ఆసియా, ఆఫ్రికా దేశాలన్నీ కూడా యుద్ధ రంగంలో అడుగుపెట్టాయి. ఆ యుద్ధం వలన దాదాపు 70 దేశాలకు నష్టం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా రెండున్నర లక్షల చదరపు మైళ్ళ విస్తీర్ణం యుద్ధభూమిగా మారింది. భయంకరమైన యుద్ధ వాతావరణం అలుముకుంది. దాంతో ఒక్కసారిగా ఆనాటి పరిస్థితులు మారిపోయాయి. "బార్బారోప్లాన్' ' ప్రకారం జర్మన్ నాజీ సైన్యాలు, ఇటాలియన్ ఫాసిస్ట్ సైన్యాలు ఒక్కసారిగా యూరోపియన్ దేశాల మీద దాడులకు దిగాయి. జపాన్‌కి చెందిన సైన్యాలు ఆగ్నేయాసియా దేశాలన్నింటిమీద దాడి చేశాయి. అన్నిచోట్ల అపారమైన ప్రాణనష్టం సంభవించింది. కోట్లాది రూపాయల ఆస్తులు ధ్వంసమయ్యాయి. లక్షలాదిమంది ప్రజలు ఈ ఫాసిస్ట్ మూకల అకృత్యాలకు బలయ్యారు.

యూరోపియన్ ప్రజలకు నాగరికత నేర్పుతామని జర్మన్లు పెద్దఎత్తున ప్రచారం చేశారు. ఆసియా ప్రజల్లో నాగరికత వ్యాప్తికి తాము ప్రయత్నిస్తామంటూ జపనీయులు ఢంకా మోగించారు. వారి జాతి అభివృద్ధికి సంబంధించిన అంశాలను వారు ప్రచారం చేయ నిశ్చయించారు. లక్షలాదిమంది సామాన్య ప్రజలు జర్మన్, ఇటాలియన్, జపాన్ మూకలు సృష్టించిన మారణకాండకు బలయ్యారు. చనిపోయిన వారిలో ముక్కుపచ్చలారని పసిపిల్లలు, స్త్రీలు, వృద్ధులు వున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో అనేక ఆసియా దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. చైనా జాతీయ ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ చైనాలు జపనీయుల సైన్యాలను ఎదుర్కొవడంలో వీరోచితంగా పోరాటం సల్పాయి. ఈ పోరాటానికి మంచూరియా కేంద్రస్థానంగా వుంది. ఫ్రెంచ్, డచ్ పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఇండో - చైనా ప్రజలు పోరాటానికి నడుం బిగించారు. బర్మా, మలయా, సింగపూర్‌లలో బ్రిటిష్ వరాయి పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటాలు తీవ్రమయ్యాయి. డచ్, బ్రిటన్ పాలక వర్గాలపై పోరాటానికి ఇండోనేషియన్లు వీరోచితమైన ఉద్యమాలను తీవ్రతరం చేశారు. కొరియాలో కూడా స్వాతంత్ర్య సంగ్రామాలు ఆరంభమయ్యాయి. ఆగ్నేయాసియా దేశాలన్నింటా స్వాతంత్ర్య ఉద్యమాలు సాగుతున్నాయి. ఫాసిస్టుల సైన్యాలపై పోరాటం చేయడానికి తమ మధ్య వున్న విభేదాలన్నీ ప్రక్కనపెట్టి బ్రిటన్, అమెరికా, రష్యా తదితర దేశాలు 'అలైడ్ నేషన్స్' (మిత్ర రాజ్యాలు) పేర సంఘటితమయ్యాయి. "యాక్సెస్ పవర్" (అక్షరాజ్య కూటమి) అన్న పేరుతో జర్మన్, ఇటలీ, జపాన్ దేశాలు ఒక్కటయ్యాయి. ఈ విధంగా అన్ని దేశాలు రెండు ప్రధాన గ్రూపులుగా విడిపోయాయి. దాంతో రెండవ ప్రపంచయుద్ధ స్వరూపమే మారిపోయింది. ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని అభిమానించే దేశాలకు నియంతృత్వ పోకడలతో ఫాసిజాన్ని సమర్థించే దేశాలకు మధ్య భయంకర యుద్ధం →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ
శుభాకాంక్షలు

నంచర్ల వెంకటేశ్వరరావు
సర్పంచ్

పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ

చింతల వెంకట సీతారామయ్య
ఉపసర్పంచ్

పెనుగంచిప్రోలు మండలం, కృష్ణాజిల్లా

1996-97 సం॥నకు పూర్తి అయిన జె.ఆర్.వై. పనులు

సైడు కాలువలు

1. లగడపాటి వెంకటేశ్వరరావు ఇంటివద్దనుండి వేగినేటి వెంకయ్య ఇంటివరకు డ్రైను
2. నలపూడి నాగేశ్వరరావు ఇంటివద్దనుండి పెద్ది నరసింహారావు ఇంటివరకు డ్రైను
3. బత్తుల నంబాళ్ళు ఇంటివద్దనుండి పెనుగొండ వెంకటేశ్వర్లు ఇంటివరకు డ్రైను
4. తురకా వెంకటేశ్వర్లు ఇంటివద్దనుండి రామాలయం వరకు డ్రైను
5. రేగండ్ల మోహనరావు ఇంటివద్దనుండి ఉయ్యాలగోపి ఇంటివరకు డ్రైను
6. పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో డ్రైను మరియు రోడ్డు
7. స్కవరు వాల్వువద్ద డ్రైను నిర్మాణం
8. కుమ్మరి లొకాలిటీ మండల పరిషత్ స్కూల్‌వద్ద డ్రైను నిర్మాణం

పాలకవర్గము

శ్రీ నంచర్ల వెంకటేశ్వరరావు సర్పంచ్

1. శ్రీ చింతల వెంకట సీతారామయ్య ఉపసర్పంచ్
2. శ్రీ ఏరియాల సత్యనారాయణ
3. శ్రీకారం తిరుపతిరావు
4. శ్రీ చల్లా భాస్కరరావు
5. శ్రీమతి రేగండ్ల అక్కమ్మ
6. శ్రీ బలుగోని పుల్లయ్య
7. శ్రీ ముండ్లపాటి మైసయ్య
8. శ్రీమతి సజ్జర్లపూడి రాంబాయి
9. శ్రీమతి పెద్ది జయలక్ష్మి
10. శ్రీమతి ముసిబోయిన పద్మ
11. శ్రీ గుంటి తిరుపతయ్య
12. శ్రీమతి నూతలపాటి సుగుణ
13. శ్రీ కర్ల కోటేశ్వరరావు
14. శ్రీ బాడిగ ఉద్దండు
15. శ్రీ తురక కొండలు
16. దారా నాగేశ్వరరావు

స్పెషల్ ఆఫీసర్
ముత్తవరపు నరసింహారావు

స్థాపితం: 1927 పి.నెం. 572439

శ్రీ చంద్రశేఖరస్వామి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.నెం.హెచ్.825.,

వీరపనేనిగూడెం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ది: 31-7-97 నాటికి సంఘ ఆర్థిక వివరములు:

1. సంఘం స్థాపించబడిన తేదీ: 30.4.1927
2. సంఘ వ్యవహారిక విస్తీర్ణం: (1) వీరపనేనిగూడెం, (2) కొత్తగూడెం, (3) తెంపల్లి, (4) బల్లిపర్రు, (5) మెట్లపల్లి
3. సంఘ సభ్యులు: 4636 మంది
4. సభ్యుల షేరుధనం: 12.27లక్షలు., ఐ.సి.డి.పి. షేరుధనం: 0.99
5. కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వారికి చెల్లించవలసిన (సంఘం) రుణాలు:
   ఎ) స్వల్పకాలిక రుణాలు: 60.22లక్షలు
   బి) దీర్ఘకాలిక రుణాలు: 45.14 లక్షలు మొత్తం:105.36 లక్షలు
6. సభ్యుల నుండి సంఘమునకు రావలసిన రుణములు వివరములు:
   ఎ) స్వల్పకాలిక రుణాలు: రు.63.53లక్షలు బి) మధ్యకాలిక రుణాలు: రు.0.20లక్షలు
   సి) దీర్ఘకాలిక రుణాలు: రు.50.01లక్షలు డి) ఇతర రుణాలు రు.0.45లక్షలు
   మొత్తం: రు.114.19 లక్షలు
7. సభ్యులకు చెందిన డివిడెండ్ రు.2.49లక్షలు పంచవలసి యున్నది. ప్రస్తుత సం॥రం సభ్యులకు చెల్లించాలని పాలకవర్గం నిర్ణయించియున్నారు.
8. 1996-97 సంవత్సరంనకు సంఘ లాభము రు.1.75లక్షలు

1992 సంవత్సరంలో సంఘమునందు క్యాష్ కౌంటర్‌ను ఏర్పాటు చేయుట జరిగినది. ప్రతి సంవత్సరము రైతులకు కావలసిన రుణాలతోపాటు సంఘం వారు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు ప్రజలకు కావలసిన నిత్యావసర వస్తువులు వ్యాపారం చేయుచూ రైతాంగానికి కావలసిన యితర సేవలను అందించుట జరుగుచున్నది. ప్రతి సం॥రం సభ్యుల నుండి రావలసిన రుణాలను 90% వసూలు చేయుట. కె.డి.సి.సి. బ్యాంక్ చెల్లించాల్సిన రుణాలను 100% చెల్లించుచున్నాము.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో



ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు

ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు

B.Tech. (Mech.)

కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ సంయుక్త కార్యదర్శి
రంగన్నగూడెం, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలు

ప్రగతి పథంలో సూరంపల్లి గ్రామ పంచాయతీ

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా

పి. తిరుపతిరావు,
సర్పంచ్

సర్పంచ్: పామర్తి తిరుపతిరావు
వైస్ ప్రెసిడెంట్:
పిన్నిబోయిన వెంకటేశ్వరరావు
వి.డి.ఒ: బి. సాంబశివరావు
సభ్యులు: ఈలప్రోలు పార్వతి
గుర్రం గంగమ్మ
లోకం వీరబ్రహ్మం
నున్నా ఏడుకొండలు
పులపాక బాబురావు
వి. శ్రీనివాసరావు
చిమటా వెంకయ్య
బి. కోటేశ్వరరావు
కాజా సుబ్బారావు
దేవరపల్లి సుశీల
టి. నాగమల్లేశ్వరమ్మ
"మరియు" సిబ్బంది.

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

అనంతవరం గ్రామపంచాయితీ

క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా.



కాల్వపల్లి భాస్కరరెడ్డి
సర్పంచ్

సర్పంచ్ : కాల్వపల్లి భాస్కరరెడ్డి

ఉపసర్పంచ్: తేళ్ళూరి ముసలారెడ్డి

తేళ్ళూరి ముసలారెడ్డి
ఉపసర్పంచ్

అభివృద్ధి:

ఆర్అండ్ బి రోడ్డునుండి ఎలిమెంటరీ స్కూల్ వరకు రోడ్డు వేయించుట
కోనంగి కోటేశ్వరరావు ఇంటి వద్దనుండి ఎస్.సి. కాలనీ వరకు రోడ్డు వేయుట జరిగినది.
రామాలయం నుంచి ఎస్.సి., బి.సి., ఎస్.టి. కాలనీల మీదగా మిట్టపాలెం రోడ్డు వరకు రోడ్డు వేయుట జరిగినది.
గ్రామంలో చాలా వరకు విద్యుద్దీకరణ జరిగినది
శ్రమదానం కార్యక్రమం క్రింద మాబు ఇంటి వద్దనుంచి ఊటుకూరు కోటయ్య ఇంటి వద్దకు రోడ్డు, వీణా ఇంటి వద్దనుంచి ఏసోబు ఇంటి వద్దకు రోడ్డు, బి. నారాయణ ఇంటి వద్దనుండి అంకమ్మగుడి వరకు రోడ్డు, ఇంకా కొన్ని రోడ్లు వేశాం
కల్వర్టులు నిర్మించాము
నీళ్ళట్యాంకు కొరకు ప్రపోజల్ పెట్టినాము
ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కట్టించుతాము
క్రోసూరు సబ్ మైనర్ కాల్వ జన్మభూమి కార్యక్రమంలో రిపేరు చేయించాము.

కాల్వపల్లి భాస్కరరెడ్డి
సర్పంచ్
అనంతవరం.

స్వతంత్ర స్వర్ణోత్సవాల శుభాకాంక్షలు

జి. కొండూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హెచ్. నెం. 8157

జి. కొండూరు మండలం-సంఘం, కృష్ణాజిల్లా



టి.వి.కృష్ణారావు అధ్యక్షులు

సభ్యులు :965
ఇచ్చిన రుణాలు:700

షెడ్యూల్ తెగల వారికి లోనులు ఇచ్చినవి (ఎస్.టి)	రు.45లక్షలు
దీర్ఘకాలిక లోనులు ఇచ్చినవి (ఎల్.టి.)	రు. 36 లక్షలు

జి. కొండూరు, పినపాక, కడిమిపోతవరం -మూడు గ్రామాలు

సభ్యులు :

శ్రీ తాడికొండ వెంకట కృష్ణారావు	-అధ్యక్షులు
శ్రీ వేములకొండ లక్ష్మీనారాయణ	-ఉపాధ్యక్షులు
శ్రీ పోలిశెట్టి వెంకటేశ్వరరావు	-డైరెక్టర్
శ్రీ పజ్జూరి వెంకటస్వామి	"
శ్రీ శగం వెంకటేశ్వరరెడ్డి	"
పజ్జూరి మంగమ్మ	
శ్రీ పజ్జూరి శ్రీహరి	"
శ్రీ పోతురాజు నరసింహారావు	"
శ్రీ గుడిశ వెంకటేశ్వరరెడ్డి	"
శ్రీ సద ఏడుకొండలు	"
శ్రీ పోలీ వెంకటేశ్వరరావు	"
మాదు మాణిక్యమ్మ	"

మరియు సిబ్బంది
సెక్రటరీ : గుంటుపల్లి బసవయ్య

120

జరుగుతోంది. ఫాసిస్టు దేశాల సైన్యంలో జరుగుతున్న పోరాటంలో ఐక్య రాజ్యాలలో స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజలు చురుకైన పాత్ర పోషించారు.

జర్మనీలో నేతాజీ

ఆనాటి పరిస్థితులు ఇలా వుండగా, 26-1-41న నేతాజీ రహస్య స్థావరంకు వెళ్ళిపోయారు. ఆయన జర్మన్, జపాన్ తదితర దేశాలలో పర్యటించారు. యుద్ధంలో పట్టుబడిన భారతీయ సైనికులు, బ్రిటన్ అధికారి ఒకరు జర్మనీ కారాగారంలో బంధించబడి వున్నారు. భారతదేశంలో స్వాతంత్ర్య సాధించడానికి సహాయపడతామంటూ ఆనాటి జర్మన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ముందుగా బ్రిటన్‌కు వ్యతిరేకంగా పోరాడమని జైళ్ళలో వున్న భారతీయ ఖైదీలను అది కోరింది. అక్కడ జైళ్ళలో వున్న భారతీయ సైనికులందరూ "ఫ్రీ ఇండియన్" పేర ఒక సంఘంగా ఏర్పడ్డారు. ఆ సంస్థకు "దూకుతున్న పులి" గుర్తుగా వుండేది. హుస్సేన్, జబల్ ఖాన్‌లు ఈ సంస్థకు నాయకత్వం వహించేవారు నేతాజీ జర్మనీ వచ్చిన సందర్భంలో ఆయ నకు గౌరవ స్వాగతం పలుకుతూ ఫ్రీ ఇండియన్ దళాలు ఒక కవాతుకు జరిపాయి. ముందుగా ఎటువంటి ప్రకటన లేకుండానే అడాల్ఫ్ హిట్లర్ ఈ ప్రదర్శన వద్దకు సాధారణ దుస్తులలో వచ్చి పన్నెండు నిమిషాలపాటు నేతాజీ ప్రభృతులతో సమావేశమయ్యారు. ఆ తరువాత భారతీయ సైనికులనుద్దేశించి నేతాజీ ఉపన్యసించారు. బ్రిటన్, అమెరికన్ సైన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సల్పవలసిన అవసరాన్ని ఆయన వారికి వివరించారు. "మనం ఎవరికీ వ్యతిరేకంగా పోరాడటం లేదు. మనదేశం మనకి కావాలని మాత్రం కోరుతున్నాం" అని ఆయన సైనిక వర్గాలకు తెలియజెప్పారు. ఆ తరువాత సుమత్ర మార్గం గుండా ఆయన 1943 జూలైలో జపాన్ వెళ్ళారు. అప్పటి జపాన్ ప్రధానమంత్రి టోజో, సి-ఇన్-సి ఆషైమాలను నేతాజీ కలిశారు. ఆగ్నేయాసియా దేశాలలో ముఖ్యంగా బర్మా, మలయాలో వేలాదిమంది భారతీయులు నివసిస్తున్నారని నేతాజీ వారికి వివరించారు.

రసబిహారీ బోస్ సేవలు

ఈ విధంగా ఆనాటి పరిస్థితులు వుండగా, జపాన్ ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భారత్‌లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పనిచేసి ఆ తరువాత భారత్ నుండి జపాన్ వచ్చిన శ్రీ రాస్ విహారి ఘోష్‌ను భారత స్వాతంత్ర్య ఉద్యమం చురుకైన పాత్ర పోషించవలసిందిగా జపాన్ ప్రభుత్వం కోరింది. జపాన్ ప్రభుత్వ అభ్యర్థనను రసబిహారి బోస్ ఉపయోగించుకోవడానికి నిశ్చయించుకున్నారు. 1941లో టోక్యోలో ఆయన ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో భారత స్వాతంత్ర్య పోరాటానికి రసబిహారి బోస్‌నాయకత్వం వహించాలని నిర్ణయించారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా ఆయన అనేక బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. మొట్టమొదటి సమావేశం 1941 డిసెంబర్ 26న టోక్యోలోని రైల్వే రెస్టారెంట్‌లో జరిగింది. అనేక విషయాల మీద ఆ సమావేశంలో చర్చ జరిగింది. చివరికి ఒక తీర్మానాన్ని అందరూ ఆమోదించారు. బ్రిటిష్ కబంధ హస్తాల నుండి భారత్‌ను విముక్తి చేయటానికి పోరాటాలు ఉధృతం చేయాలని ఆ తీర్మానం యొక్క ముఖ్య సారాంశం. షాంఘైలో 1942 జనవరి 26న జరిగిన భారత్ యువకుల సమావేశం పై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా టోక్యోలో ఓ పెద్ద ప్రదర్శన జరిగింది. భారత స్వాతంత్ర్య పోరాటానికి పూర్తి మద్దతు కోరుతూ రసబిహారి ఘోష్ జపాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఆ అభ్యర్థనకు జపాన్ ప్రధాని టోజో స్పందించి, తమ పూర్తి సహకారం ఎల్లవేళలా వుంటుందని ఆయనకు హామీ ఇచ్చారు.

భారతీమోహన్ ఆనాడు మలయా కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా ఉన్నారు. నేతాజీ నాయకత్వంలోని భారత జాతీయ సైన్యంలో పనిచేసి ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌తో సంబంధాలు కలిగి వున్నారు. ఆనాటి తన అనుభవాలు, పత్రాలు ఆధారంగా ఈ వ్యాసాన్ని వ్రాశారు. భారతీమోహన్ ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని తూర్పు తంజావూరు సి.పి.ఎం. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా వున్నారు.

టోక్యోలోని హోటల్ సాం-నోను ప్రధాన కేంద్రంగా చేసుకుని రసబిహారి బోస్ తన కార్యకలాపాలు కొనసాగించారు. [illegible] ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేయ డానికి పూనుకున్నారు. ఆగ్నేయాసియా దేశాలలో నివసించే అనేక మంది భారతీయులకు ఈ సమావేశంలో పాల్గొన వలసిందిగా ఆహ్వానాలు పంపారు. స్వామి సత్యానందబురి, జ్ఞాని ప్రీతమ్‌సింగ్, కెప్టెన్ అగరామ్, మలయ నీలకంఠ అయ్యర్ తదితరులు సమావేశంలో పాల్గొనడానికి థాయ్‌లాండ్ నుండి వస్తున్న సందర్భంలో వారు ప్రయాణిస్తున్న విమానం ప్రేలి అందరూ దుర్మరణం చెందారు. అత్యంత విషాదకరమైన ఈ సంఘటన స్వాతంత్ర్యాభిమానులను తీవ్రంగా కలచివేసింది. ఆగ్నేయాసియా దేశాలలో భారత్ స్వాతంత్ర్యం కోసం ప్రారంభించిన పోరాటంలో అసువులు బాసిన మొట్టమొదటి త్యాగధనులు వీరే. →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలు

ప్రగతి పథంలో

పొందుగల గ్రామ పంచాయతి

మైలవరం మండలం, కృష్ణాజిల్లా

శ్రీ బాణావతు చాంప్ల
సర్పంచ్

శ్రీ జె. రమేష్‌బాబు
ఎం.ఎల్.ఎ.



శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

శ్రీమతి మేడిది తిరుపతమ్మ	ఉపసర్పంచ్
శ్రీ అనాప వెంకటకోటేశ్వరరావు	సభ్యులు
శ్రీమతి సంకట శారమ్మ	"
శ్రీమతి పుట్లూరు వెంకటేశ్వరమ్మ	"
శ్రీ మాల్ల సాంబయ్య	"
శ్రీ గుగులోతు సేటియా	"
శ్రీ షేక్ సుభాని	"
శ్రీ డోంక్కిన దుర్గారావు	"
శ్రీమతి గుగులోయ తులసి	"
శ్రీ గోగినేని వెంకట్రావు	"
శ్రీ చాందవత్ సాంబశివరావు	"
శ్రీ గోర్రె సుదర్శనరావు	"



పొందుగల గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు
1988నుండి 97వరకు

* పక్కా డ్రైనేజీలు -5 సుమారు రు.3లక్షలు
* పక్కా గృహ నిర్మాణములు -90మందికి
* రోడ్లు నిర్మాణములు -రు.5లక్షలు వరకు
* మెటల్ రోడ్లు -1.65లక్షలు రూపాయలు
* మంచినీటి టాంకు రు. 7 లక్షలు
* అనంతవరం నుండి అడవిలోకి పోవుటకు రహదారి రు.2.5లక్షలు
* పగిండి చెరువు కాల్వ -రు.2లక్షల 5వేలు
* కల్వర్ట్ రు.65వేలు
* విద్యుత్ స్థంభాలు, వీధి లైట్లు-80
* మంచినీటి బోర్లు-5
* అనంతవరం రేడియో రూమ్-35వేలు
* పొందుగల తండా నుంచి పంగిడి చెరువుకు రిజర్వాయర్ -రు. 7లక్షలు
* పంచాయతీ స్థలము విరాళముగా పాలకేంద్రము కొరకు ఇచ్చినది
* ఎస్.టి. స్కూల్ భవనంనకు చుట్టూ ప్రహరీ -రు. 40వేలు
* అనంతవరం స్మశాన వాటిక నిర్మాణంలో ఉన్నది.

రసబిహారి బోస్ అధ్యక్షతన 1942 జూన్ 6న ఒక సమావేశం జరిగింది. ఆగ్నేయాసియా దేశాలలో నివసించే భారతీయులంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనవలసిందిగా బోస్ తన అధ్యక్షోపన్యాసంలో పిలుపిచ్చారు. మనకు కావలసిన అన్ని విధాలైన సహాయం చేయడానికి జపాన్ ప్రభుత్వం ముందుకు వచ్చిన విషయాన్ని ఆయన బహిరంగపరిచారు. జపాన్ ప్రధాని టోజో, థాయ్‌లాండ్ ప్రధాని, భారతీయ ప్రతినిధులు ఎన్. రాఘవన్, కల్నల్ ఎన్.ఎస్. గిల్, కెప్టెన్ మోహన్‌సింగ్ ఏ.ఎం. వాహబ్ తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

భారత స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతం చేయడానికి మరో సంస్థను ఏర్పాటు చేయాలని అందులో నిర్ణయించారు. "ఇండియన్ ఫ్రీడం లీగ్" పేర ఈ సంస్థ ప్రారంభమైంది. భారత సంతతికి చెందిన స్త్రీ, పురుషులనేకమంది ఈ సంస్థలో సభ్యులుగా చేరారు. రెండు రకాల సభ్యత్వ కార్డులు జారీ చేశారు. పెద్దవారి కోసం ఆకుపచ్చ కార్డులు, చిన్నవారికి లేత ఆకుపచ్చ కార్డులు ఇచ్చేవారు. వేలాదిమంది స్త్రీ, పురుషులు ఈ సంస్థలో సభ్యులుగా చేరి కార్డులు పొందారు. భారత స్వాతంత్ర్య సముపార్జనే తమ ఏకైక లక్ష్యమంటూ, అందుకు ఎటువంటి త్యాగాలు చేయడానికైనా తాము సిద్ధమేనంటూ వారు భారతదేశ చిత్రపటం ముందు ప్రతిజ్ఞ చేసి, రక్తాక్షరాలతో సంతకాలు చేశారు. లీగ్‌లో సభ్యులుగా చేరడానికి స్త్రీ, పురుషులు పెద్ద సంఖ్యలో క్యూలలో నుంచునేవారు. బర్మా మలయాలలో కూడా ఇదేవిధంగా ప్రతిజ్ఞలు చేయించి లీగ్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. లీగ్‌లో సభ్యులుగా చేరినవారు ఖాకీ దుస్తులు ధరించేవారు. ఆ దుస్తుల మీద మువ్వన్నెల భారతీయ జెండా కుట్టించేవారు. ఆగ్నేయాసియా దేశాలలో ఉన్న స్వదేశీ అభిమానులందర్నీ కూడగట్టడానికి రసబిహారిబోస్ వివిధ దేశాలు తిరిగేవారు. ఆయా దేశాలలోని కార్మిక సంఘాలను, యువజన సంఘాలను, అక్షరవ్యాప్తి సంఘాలను, చివరికి మత సంఘాలను కూడా కలసి భారత్ స్వాతంత్ర్య సముపార్జనకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేసేవారు. కార్మిక సంఘాలు, యువజన సంఘాలు ఎంతో ఉత్తేజంతో ఆ అభ్యర్థనను స్వీకరించేవి.

మార్పు తెచ్చిన నేతాజీ

1943లో సుభాష్ చంద్రబోస్ టోక్యో నుంచి సింగపూర్ వచ్చారు. తాను అప్పటివరకు చేపట్టిన ఇండియన్ ఫ్రీడం లీగ్ బాధ్యతలను రసబిహారి బోస్ 1943 జులై 4న సుభాష్ చంద్రబోస్‌కు అప్పగించారు. ఎంతో గౌరవభావంతో నేతాజీ ఆ బాధ్యతలను స్వీకరించారు. ఆ తరువాత ఆయన జపాన్ జైళ్ళలో మగ్గుతున్న భారతీయ ఖైదీలను కలుసుకున్నారు. భారత స్వాతంత్ర్య సాధన కోసం పూర్తి సహకార మందిస్తామని వారు నేతాజీకి హామీ ఇచ్చారు. ఆగ్నేయాసియా దేశాలలోని వ్యాపారస్తులు, డాక్టర్లు, లాయర్లు తదితర ప్రముఖ వ్యక్తులను నేతాజీ కలిసి వారి పూర్తి సహకారాన్ని అభ్యర్థించారు. ఈ కాలంలో ఆగ్నేయాసియా దేశాలలో నివసించే భారతీయులలో అనేకమైన అపోహలు వ్యాపించాయి. మలయాలో నివసించే భారతీయులు అనేక అనుమానాలు వ్యక్తపరిచారు. "అధికార దాహంతో చైనా మీదకు దండెత్తిన జపాన్ భారత్‌కు స్వాతంత్ర్యమివ్వడానికి అంగీకరిస్తుందా? జపనీయులు భారతీయులను బానిసలుగా చూడరని గ్యారంటీ ఏమిటి? అన్న ప్రశ్నలు వారి నుంచి వచ్చేవి. వారి ప్రశ్నలకు నేతాజీ సూటిగా సమాధానాలు చెప్పి వారి అనుమానాలు తీర్చేవారు." "బానిస సంకెళ్ళ నుంచి మన దేశాన్ని బంధ విముక్తం చేయడం తక్షణం మన ముందు వున్న కర్తవ్యం. ఒకసారి భారత్ పూర్తి స్వాతంత్ర్య దేశంగా అవతరిస్తే తిరిగి పరాయి పాలన క్రిందకెళ్ళడం జరగని పని. స్వదేశం పట్ల మనకున్న అభిమానమే ఆ లక్ష్య సాధన దిశగా మన అందర్నీ నడిపిస్తుంది. పరాయిపాలనకు అంతం పలుకుతుందని బోస్ సమాధానమిచ్చారు. సుభాష్ చంద్రబోస్ సమాధానం పట్ల మలయా భారతీయులు సంతృప్తి చెంది వారి మద్దతు ప్రకటించారు. నేతాజీ మాటల్ని ఆయన చేపట్టిన కార్యక్రమాలను వారు నమ్మారు. నేతాజీ నాయకత్వం క్రింద స్వాతంత్ర్య పోరాటం జరపడానికి వారు ముందుకువచ్చారు. ఆయన నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. మలయా ప్రజలు (భారతీయులు, చైనీయులు, మలలీయులు) ఫాసిస్ట్ వ్యతిరేక సైన్యంగా రూపొంది, జపనీయుల ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటం జరిపారు. మూడు నక్షత్రాలున్న ఎర్ర జెండా వారి పోరాటానికి చిహ్నంగా ఉండేది. ఆ ప్రజా పోరాటంలో అనేక మంది మలయా కార్మికులు పాల్గొన్నారు. వేలాది మంది భారతీయులు ఆ ప్రజా పోరాటంలో పనిచేశారు. అయితే ఫాసిస్ట్ పోరాట వ్యతిరేక దళాలలో అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. వారి అనుమానాలు తీర్చడం కోసం ఒక ప్లీనంను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో జరిగిన చర్చలనంతరం ఒక నిర్ణయానికి వచ్చారు. →



మహాత్మాగాంధీతో సుభాష్ చంద్రబోస్

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ది ఊటుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా. ఫోన్: 46514 నెం. 2485

తుమ్మపూడి
ప్రభాకరరెడ్డి

అధ్యక్షులు: శ్రీ తుమ్మపూడి ప్రభాకరరెడ్డి

ఉపాధ్యక్షులు: శ్రీ చిలకా ప్రభాకరరావు

స్థాపితం: 31-7-1987

సభ్యులు: 5,791

షేర్ ధనం: 5,22,000/-

స్వల్పకాలిక ఋణాలు: 52,18,000/-

దీర్ఘకాలిక ఋణాలు: 4,21,000/-

ఋణాలు పొందేవారి సంఖ్య: 1262

సభ్యులు

షేక్ అల్లాభక్షు	డైరెక్టర్
బొగ్గవరపు వెంకట గురుపుల్లారావు	"
షేక్ ఉద్దండు షైదా	"
ఆళ్ళ కోయ బాబు	"
కోరుకొండ పెద్దబ్బాయి	"
దేవండ్ల లక్ష్మికోటి	"
గంజి మాల సంగీతరావు	"
బొల్లిపల్లి బేబి	"
బండి ముత్యాలమ్మ	"
బస్సు కోటేశ్వరరావు	"
కటికల హనుమయ్య	"

	రికవరి
1994-95	69%
1995-96	58%
1996-97	66%

వ్యవహారిక విస్తీర్ణము:
ఊటుకూరు, బయ్యవరం,
బాలెమర్రు

ప్రభుత్వ షేర్ ధనం 18,000/-

సభ్యుల డిపాజిట్స్ 19,200/-

సిబ్బంది:

వై.వెంకయ్య	సెక్రటరీ
టి.వి. నాగిరెడ్డి	క్లర్కు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో పోటుమీద గ్రామ పంచాయతీ

కోడూరు మండలం, కృష్ణాజిల్లా

శ్రీ వుప్పాల వెంకటకోటేశ్వరరావు
సర్పంచ్

శ్రీ సింహాద్రి సత్యనారాయణ
(రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి)

సైకం అర్జునరావు,

టి.డి.పి. కృష్ణాజిల్లా అధ్యక్షుడు

వార్డు మెంబర్లు

శ్రీ బి వెంకటరత్నం ఉపసర్పంచ్
శ్రీ వుప్పాల యిమసల్య
శ్రీ వుప్పాల వసంతకుమారి
శ్రీ వడ్డి నాంచారయ్య
శ్రీ మొగల్తూరి చంద్రశేఖరరావు
శ్రీ వేములవాడ వెంకటసుబ్బారావు
శ్రీ కడవకొల్లు పూర్ణచంద్రరావు
శ్రీ నంద్యాల వెంకటేశ్వర్లు
శ్రీ దాసరి రాజారావు
శ్రీ గుఱ్ఱం సుబ్బారావు
శ్రీ దాసరి జోజి ఎం.పి.టి.సి.
శ్రీ బి.బాబూరావు, ట్యాంక్ వాచర్

అభివృద్ధి

* 1996-97 సం॥రంలో జె.ఆర్.వై.నిధులతో పంచాయతీ పరిధిలో రోడ్ల నిర్మాణం చేయుట జరిగింది.
* 1995-96 సం॥రంలో యాభైవేల రూపాయలతో రబ్బీసు రోడ్ల నిర్మాణం జరిగింది.
* 2 లక్షల రూపాయలతో (జన్మభూమి నిధులు) స్కూలు భవనం నిర్మాణం.

ఆశయాలు

* రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణగారి సహకారంతో గ్రామ పంచాయతీ నూతన కార్యాలయం ఏర్పాటు చేయాలి.
* పంచాయతీ పరిధిలోని జార్జీపేట హరిజన వాడలో 14 లక్షల రూపాయలతో మంచి నీటి పథకం ఏర్పాటు చేయాలి.
* లింగయ్యగారి దిబ్బ వద్ద పుట్‌పాత్ వంతెనకు నిర్మాణం చేపట్టాలి.
* గ్రామంలో విద్యుత్ సౌకర్యం మెరుగుపరచుటకు చర్యలు తీసుకోవాలి.
* పోటు మీద గ్రామంలో వున్న పాఠశాలలో 5వ తరగతి నుండి 6, 7 తరగతులు పెంచాలి.

ఎ.వెంకటేశ్వరరావు
గ్రూప్ ఎగ్జిక్యూటివ్ అధికారి

భారతగడ్డపైన బ్రిటీషీయులకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడే సందర్భంలో మలయా భారతీయులు భారత జాతీయ సైన్యంలో చేరతారని ఆ చర్చ సారాంశం. ఆ నిర్ణయానికి ప్లీనం పూర్తి మద్దతు తెలిపింది. ఈ తీర్మానం అనేక విమర్శలు, ప్రతి విమర్శలకు దారితీసింది. అప్పటికే మలయాలో నివసిస్తున్న భారత ప్రజలనేకమంది ఇండియన్ ఫ్రీడమ్ లీగ్, ఇండియన్ నేషనల్ ఆర్మీలలో చేరి తమ పనిని సమర్థవంతంగా, వీరోచితంగా నిర్వహిస్తున్నారు.

యుద్ధ ప్రకటన

సింగపూర్‌లో 1943 అక్టోబర్ 21న సుభాష్‌చంద్రబోస్ నేతృత్వంలో ఆగ్నేయాసియా దేశాలలో నివసిస్తున్న భారతీయుల సమావేశం ఏర్పాటు చేశారు. కె.ఎం. రామచంద్రన్ ఈ సమావేశంలో స్వాగతోపన్యాసం చేశారు. సంస్థ కార్యకలాపాలపై ప్రధాన కార్యదర్శి ఛటర్జీ ఒక నివేదిక సమర్పించారు. ఆ నివేదికను అనేక భాషలలో రూపొందించి సభికులకు పంచిపెట్టారు. జపాన్, బర్మా, ఫిలిప్పీన్స్ ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ శుభాకాంక్షలందించారు. ఆ రోజు సరిగ్గా సాయంత్రం 4.15 గంటలకు తాత్కాలిక భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఏర్పరిచారు. మంత్రుల పేర్లు కూడా ప్రకటించారు. వారు ప్రమాణ స్వీకారం కూడా చేశారు. బ్రిటన్, అమెరికన్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా యుద్ధం చేయాలని 1943 అక్టోబర్ 23న నేతాజీ ప్రకటించారు. ఆ తరువాత రోజున ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నేతాజీ ఉత్తేజకరంగా ఉపన్యసించారు. ఇది చారిత్రకమైన ఉపన్యాసం. బోస్ ప్రకటించిన యుద్ధ ప్రకటనకు అక్కడ హాజరైన 50 వేల మంది సైనికులు పూర్తి మద్దతు ప్రకటించారు. తుపాకులెత్తి నినదించారు. "జై అజాద్ హింద్ ఫౌజ్", "ఢిల్లీ చలో" అన్న నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. యుద్ధ ప్రకటనను నేతాజీ ఇంగ్లీష్‌లో చదవగా ఎ.ఎం. సకాయ్ హిందీలోనూ, ఎం.కె. చిదంబరం తమిళంలోనూ చదివి వినిపించారు. ఆ ప్రకటనపై భారత్ తాత్కాలిక ప్రభుత్వ మంత్రులు సంతకాలు చేశారు. క్రింది వారు క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.

1. సుభాష్ చంద్రబోస్ : ప్రభుత్వాధినేత, యుద్ధం మరియు విదేశీ వ్యవహారాల మంత్రి
2. కెప్టెన్ లక్ష్మి : స్త్రీల విభాగం మంత్రి
3. లెఫ్టినెంట్ కల్నల్ ఎ.సి. ఛటర్జీ : ఆర్థిక మంత్రి
4. అజెల్లి అహ్మద్ :
5. ఎన్.ఎస్.భగత్ :
6. జె.కె.భాంస్లే :
7. ఎ.జడ్. జ్ఞాని : సైనిక ప్రతినిధులు
8. ఎ.టి.లోకనాధన్ :
9. ఎస్.ఎన్. ఖాదర్ :
10. షానవాజ్ ఖాన్ :
11. రసబిహారిబోస్ : ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు
12. ఖాసీంగామ్ :
13. టి.ఎం.ఖాన్ :
14. జె.దివి : సలహాదారులు
15. దేవనాధ్‌దాస్ :
16. ఎ.ఎల్లప్ప :
17. సర్దార్ విశ్వసింగ్ :
18. ఎ.ఎన్.సర్కార్ : న్యాయ సలహాదారు

తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా 1943 నవంబర్ 6న టోక్యోలో ఆగ్నేయాసియా దేశాల ప్రతినిధులతో పెద్ద సమావేశం జరిగింది. భారత తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా నేతాజీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేశారు. అండమాన్-నికోబార్ దీవులను స్వతంత్ర భారత్‌కు ఇచ్చివేస్తున్నట్లు ఈ సందర్భంగా జపాన్ ప్రధాని టోజో ప్రకటించారు.

ఫిలిప్పీన్స్, షాంఘై, సుమత్రా జావా, బోర్నియో తదితర దేశాలలో నేతాజీ పర్యటించారు. తమ ప్రభుత్వానికి మద్దతివ్వవలసిందిగా ఆయా దేశాధినేతలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్‌లో 1943 డిసెంబర్ 29న నేతాజీ రాజ్యసభ ఏర్పాటు చేశారు. ఇది చారిత్రాత్మకమైన విషయం. అండమాన్, నికోబార్ ద్వీపాలకు చీఫ్ కమిషనర్‌గా జనరల్ లోకనాథన్ నియమించబడ్డారు.

ఆనాటి కాలంలో ఆగ్నేయాసియా దేశాల జనాభా 30 లక్షలుగా వుంది. వీరిలో తమిళులు, కేరళీయుల సంఖ్య అధికంగా ఉండేది. పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రా, బెంగాల్, శ్రీలంక నుంచి వచ్చిన వారు కూడా నివసించేవారు. భారత జాతీయ సైన్యంలో సుమారు 90 వేల మంది చేరారు. స్వతంత్ర భారత్ ప్రకటన, యుద్ధ ప్రకటన, ఢిల్లీ చలో అన్న పిలుపు ఆయా దేశాలలో నివసిస్తున్న భారతీయ సంతతిలో ఉత్తేజాన్ని పెంచాయి. సైన్యంలో చేరాలంటూ స్వతంత్ర భారత్ ఇచ్చిన పిలుపుతో వేలాది మంది యువకులు ముందుకు వచ్చారు. ఇండియన్ నేషనల్ ఆర్మీలో ఝాన్సీరాణి విభాగానికి చెందిన సభ్యులు అనేక మందిని సైన్యంలో చేర్పించడానికి ఎక్కువ చొరవ చూపారు. సైన్యంలో చేరిన వారంతా వివిధ సెక్షన్ల నుంచి వచ్చారు. నర్సులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మహిళలు తదితరులు వారిలో ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆత్మ బలిదానానికి సైతం తాము సిద్ధమంటూ వారంతా ప్రమాణాలు చేశారు. రక్తంతో ప్రమాణ పత్రాలపై సంతకాలు చేయడం వారి దేశాభిమానాన్ని చాటి చెప్తోంది. స్త్రీలకు సైతం సైనిక శిక్షణ ఇచ్చి, తుపాకులిచ్చారు. స్త్రీల విభాగానికి కెప్టెన్ లక్ష్మి నాయకురాలిగా వ్యవహరించారు. చిదంబరం, జానకీదేవి, సరస్వతి, సెల్వి లక్ష్మీ నాయర్, సరోజినీ ఛటర్జీ, కాంతాలక్ష్మీ రెడ్డి, పుష్పలీలా నంబియార్, వప్పా గణపతి తదితరులు సైనిక కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. చక్రవర్తి, బెనర్జీలు డాక్టర్లుగా తమ సేవలందించారు. భారత జాతీయ సైన్యానికి చెందిన "బాలసేన" అన్న విభాగంలో 10-16 సంవత్సరాల మధ్య వయస్కులైన పిల్లలు చేరారు. వారి వారి పాఠశాలల్లో బహిరంగ ప్రదేశాలలో ఈ పిల్లలు డ్రామాలు, నాటికలు ప్రదర్శించి సైనిక నిర్వహణకు నిధులు స్వీకరించేవారు. స్వాతంత్ర్యోద్యమ ప్రచారాన్ని చేసేవారు. వారికి కూడా సైనిక శిక్షణ

ఇవ్వబడింది. విదేశాల్లో నివసించే భారత సంతతికి చెందిన ప్రజలంతా స్వాతంత్ర్యం కోసం ఆయుధాలు చేబూనడం, ప్రాణాలర్పించడానికి సిద్ధపడటం వారి దేశాభిమానాన్ని చాటిచెప్తోంది.

తమ కార్య కలాపాలను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్వతంత్ర భారత తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాన కేంద్ర కార్యాలయాన్ని సింగపూర్ నుంచి బర్మాకు మార్చారు. "ఆజాద్ హింద్ నేషనల్ బ్యాంక్" పేర ఒక బ్యాంక్‌ను రంగూన్‌లో ప్రారంభించారు. ఆగ్నేయాసియా దేశాలకు చెందిన ప్రజల నుంచి సేకరించిన విరాళాలను ఈ బ్యాంక్‌లో భద్రపరిచేవారు. ఈ విరాళాలను యుద్ధ కార్యక్రమాలకు వినియోగించేవారు.

స్వతంత్ర భారత్ సాధన కోసం ఫ్రీడమ్ లీగ్ తమ కార్యకలాపాల్ని కొనసాగించేది. భారతీయ ప్రజలలో జాతీయ భావాలను వ్యాప్తి గావించడానికి అది ప్రయత్నించేది. నేతాజీ రచించిన "ఇండియన్ వార్", సర్వాకర్ వ్రాసిన "వాల్కనోయ్", నారిమన్ యొక్క "పంజాబ్ మాష్యూ", భగత్ సింగ్ ఉరికి వ్యతిరేకంగా వ్రాసిన పాటలు అనేక భాషలలో వేలాది ప్రతులు ముద్రితమయ్యాయి. నేతాజీ వీరోచిత ఉత్తేజకర ఉపన్యాసాలు ప్రజల్లో స్వదేశీ అభిమానాన్ని పెంపొందించాయి. ఇవన్నీ కూడా ప్రజలు, యువకులు ఇళ్ళ నుంచి వీధుల్లోకొచ్చి పోరాటం సల్పేటట్లు చేశాయి. సైనిక శిక్షణ క్యాంప్‌లు నిర్వహించారు. "స్వతంత్ర ఇండియా" అన్న పేర తమిళ పత్రిక ప్రచురించబడింది. యువభారతం, స్వతంత్ర్యోద్యమం అన్నే పేర్లతో ఇంగ్లీషు, తమిళ భాషలలో పత్రికలు వచ్చేవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం గుర్చి ప్రఖ్యాత కవులు, నాయకులు ఈ పత్రికలలో వ్యాసాలు, గేయాలు వ్రాసేవారు.

జపాన్‌కు చెందిన గూఢచారి సంస్థ "ఇక్కరిక్కం" తన కార్యకలాపాల్ని విస్తృతపర్చింది. ఇండియన్ నేషనల్ ఆర్మీ యొక్క అన్ని కార్యకలాపాలను నియంత్రించాలని, వాటిపై నిఘా వేయాలని అది నిర్ణయించింది. ఐ.ఎన్.ఎ, ఫ్రీడమ్ లీగ్‌లు నిర్వహిస్తున్న అన్ని సమావేశాలకు "ఇక్కరిక్కం"కు చెందిన గూఢచారులు హాజరయ్యేవారు. పత్రికావార్తల ప్రచురణలో జపాన్ గూఢచార సంస్థ అధికారులు జోక్యం చేసుకునేవారు. వార్తలు ప్రచురించేముందు తమకు చూపాలంటూ వారు పత్రికా ఎడిటర్లను ఆజ్ఞాపించారు. ఇక్కరిక్కంలోని సభ్యులంతా జపాన్‌దేశీయులే. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభించడానికి ముందు కొంత మంది జపనీయుల్ని గూఢచర్య కార్యకలాపాల నిమిత్తం మలయా పంపించారు. వారికి తమిళ్, హిందీ, మలయాళం, ఇంగ్లీష్ వంటి భాషలన్నింటిలోనూ ప్రవేశం వుంది. భారతీయ ప్రజల అలవాట్లు, సంప్రదాయాల గుర్చి వారికి బాగా తెలును. ఐ.ఎన్.ఎ కార్యకలాపాలకు ఇక్కరిక్కం గూఢచారులు అడ్డు తగులు తుండేవారు.

యూరపు పర్యటననుండి కలకత్తాకు తిరిగివస్తూ

ఇక్కరిక్కం అధికారుల ఈ విధమైన ప్రవర్తన భారతీయులకు కోపాన్ని తెప్పించింది. అయినా వారు సహించారు.

భారత భూభాగంపై జాతీయ జెండా ఆవిష్కరణ

భారత జాతీయ సైన్యం 1944 ఫిబ్రవరి 4న అరక్కన్ ఫ్రంట్ నుంచి యుద్ధం ప్రారంభించి కవాతు జరిపింది. అనేక చిన్నచిన్న నగరాలు, గ్రామాలు స్వతంత్ర భారత్‌లోకి వచ్చాయి. అదే సంవత్సరం మార్చి 18కల్లా అనేక పట్టణాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. "ఢిల్లీ చలో", "జై సుభాష్ చంద్రబోస్" అన్న నినాదాలు మారుమోగాయి. భారత జాతీయ సైన్యాలు భారత భూభాగంపై కదం తొక్కుతున్నాయి. ఎనలేని దేశాభిమానం ఆ సైన్యాలను దిగ్విజయంగా ముందుకు సాగిపోవడానికి తోడ్పడుతుంది. స్వతంత్ర భారత్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రాంతాల గుర్చి 1944 ఏప్రిల్ 2న నేతాజీ ప్రకటించారు. ఆ స్వతంత్ర ప్రాంతాలకు లెఫ్టినెంట్ కల్నల్ ఎ.సి. ఛటర్జీని గవర్నర్‌గా నియమించారు. ఇంఫాల్ కేవలం మూడున్నర కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంది. హఠాత్తుగా వచ్చిన వరదలు సైన్యాన్ని ముందుకు సాగనివ్వలేదు. సైన్యానికి అవసరమైన ఆహార పదార్థాలు కూడా వరదల వల్ల సరఫరా కాకుండా ఆగిపోయాయి. ఈ ప్రతిబంధకాలను తట్టుకొని మన సైన్యం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో కోడూరు గ్రామ పంచాయతీ

కోడూరు మండలం, కృష్ణాజిల్లా

శ్రీ పరిశె వెంకటసుబ్బారావు
సర్పంచ్

శ్రీ బడే వెంకటస్వామి
ఉప సర్పంచ్

పాలకవర్గం

శ్రీ పరిశె వెంకటసుబ్బారావు సర్పంచ్

శ్రీ బడే వెంకటస్వామి ఉపసర్పంచ్

వార్డు మెంబర్లు:

శ్రీమతి పూతబోయిన లక్ష్మీసరోజిని
శ్రీమతి బండే లక్ష్మీదేవి
శ్రీ బత్తుల కృష్ణ
శ్రీ అమ్మిశెట్టి బసవపున్నయ్య
శ్రీ బెల్లంకొండ తాతారావు
శ్రీ పెద్ది బాబూరావు
శ్రీ అంబటి నాగేశ్వరరావు
శ్రీ బొప్పన వెంకటేశ్వరరావు
శ్రీమతి షేక్ ఖాన్‌భీ
శ్రీ చింతా తాతయ్య
శ్రీమతి కొండవీటి లంకేశ్వరి
శ్రీ పోలాబత్తిన రాంబాబు
శ్రీమతి యన్నా లక్ష్మీకాంతం
శ్రీమతి బడే పాండురంగమ్మ
శ్రీ ముద్దినేని చంద్రరావు

శ్రీ బి.పి.రామారావు
కార్యనిర్వాహణాధికారి

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు

* 1996-97 సం॥రంలో 65 అభివృద్ధి పనులు సుమారు ఏడులక్షల రూపాయలతో పూర్తి చేయటం జరిగింది.
* 1997-98 సంవత్సరంలో మూడు లక్షల రూపాయలతో పది పనులు పూర్తి చేయబడినాయి.
* 1997-98 జె.ఆర్.వై. నిధులలో లక్ష రూపాయలతో పి.డబ్ల్యు.ఎస్.వాటర్ వర్క్స్ పనులు చేపట్టడమైనది.
* గ్రామ పంచాయతీ శివారైన నరసింహపురంలో లక్షా పదిహేను వేల రు॥లతో రోడ్లు మరియు అభివృద్ధి పనులుచేశాము.
* దింటి మెరకకు అరవైవేల రు॥లతో మట్టి రోడ్ల నిర్మాణం జరిగింది.
* కృష్ణాపురంలో లక్ష రూపాయలతో రోడ్లు-నీటిసరఫరా పనులుచేయట జరిగింది.
* యిస్మాయిల్ బేగ్‌పేట మరియు ఎర్రారెడ్డి పాలెంనకు పైపుల విస్తరణ మరియు రోడ్ల విస్తరణ పనులు చేయటం జరిగింది.
* పంచాయతీ కార్యాలయంతో జతపరచి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలి.
* పంచాయతీ మార్కెట్ యార్డ్‌లో షెడ్డులు నిర్మించాలి.
* కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగినది.

ముందుకు సాగిపోవడానికి ప్రయత్నించింది. అయినా వారి ప్రయత్నాలు సాగలేదు. దాంతో సైన్యం వెనుకకు మళ్ళడం తప్పనిసరైంది. షానవాజ్ ఖాన్, మేజర్ జనరల్ ధిల్లాన్, కల్నల్ సైగల్ నాయకత్వంలో ఐ.ఎన్.ఎ. లోని ఒక విభాగం రెండవ దండయాత్ర ప్రారంభించింది. వరదలు, బురదనేల, అధునాతన ఆయుధాలతో దాడికి దిగిన బ్రిటిష్ సైన్యం, ఆయుధాలు అందకపోవడం తదితర కారణాలు మరలా ఈ సైన్యాన్ని వెనుకకు మళ్ళింపజేశాయి. 1944 ఆగస్టు 14న పోరాటం ఆపవలసిందిగా నేతాజీ తమ సైన్యానికి ఆజ్ఞలు జారీ చేశారు.

మార్క్సిస్ట్ మేధావులకు - నేతాజీకి మధ్య సమావేశం

ఆగ్నేయాసియా దేశాలలో జపాన్ గుఢచార కార్యకలాపాలు పెరిగిపోయాయి. మలయాలో ఇండియన్ నేషనల్ ఆర్మీ, ఇండియన్ ఫ్రీడమ్ లీగ్, రేడియో స్టేషన్, పత్రికలలో పనిచేస్తున్న దాదాపు 300 మంది అధికారుల్ని రాత్రికి రాత్రి అరెస్ట్ చేసి సైనిక క్యాంపుల్లో నిర్బంధించారు. వారిని అరెస్ట్ చేయడానికి గల కారణాలను మాత్రం జపాన్ అధికారులు తెలుపలేదు. దీనికి మలయాలో నివసించే భారతీయులనేకమంది తీవ్రంగా స్పందించారు. వారిని వెంటనే విడుదల చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్వతంత్ర భారత్‌కు చెందిన ప్రతినిధులు జపాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఐ.ఎన్.ఎ, ఫ్రీడమ్ లీగ్ కార్యకలాపాల్లో వేరేవారి జోక్యం ఉండరాదని జపాన్ ప్రభుత్వానికి నాయకులు విజ్ఞప్తి చేశారు. మలయా, సింగపూర్‌లలో బ్రిటిష్ పాలకవర్గాలకు వ్యతిరేకంగా స్వదేశాభిమానంతో అక్కడి ప్రజలు చేపట్టిన కార్యకలాపాలు జపాన్ గూఢచారి వర్గాలను భయపెట్టాయి. దాంతో వారు భారతీయుల్ని అరెస్ట్ చేసి జైళ్ళలో పెట్టారు. జోహురుబరు, పాన్ క్లాంగ్ సైనిక శిబిరాలను హఠాత్తుగా నేతాజీ సందర్శించారు. చర్చలకు రమ్మంటూ జపాన్ గూఢచారి అధికార వర్గాల నుండి ఆయనకు పిలుపొచ్చింది. అయితే దానిని నేతాజీ తిరస్కరించారు. చివరికి తప్పనిసరి పరిస్థితులలో జపాన్ గూఢచారి వర్గాలు ఆ ప్రాంతం వదిలి వెళ్ళిపోవలసివచ్చింది. ఆ తరువాత అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ నేతాజీతో చర్చలు జరపడానికి ఏర్పాటైంది. అందులో ఎస్.ఎ.గణపతి, నరేంద్రసింగ్, ఎం.ఎ. హమీద్, పుష్పరాజ్, దొరైస్వామి సభ్యులుగా ఉన్నారు. అందరూ కూడా నేతాజీతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సమావేశానికి విశేష ప్రాధాన్యత వుంది.

అయిదుగురు సభ్యుల కమిటీ అభిప్రాయం

జపాన్ గూఢచార అధికారులు ఈ విధంగా మమ్మల్ని అరెస్ట్ చేస్తుంటే స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనడానికి ఎవరు ముందుకు వస్తారు? స్వతంత్ర భారత్ అనుమతితోనే జపాన్ ప్రభుత్వం తమను అరెస్ట్ చేసిందా? ఇది భారతీయులకు, తాత్కాలిక స్వతంత్ర్య భారత్‌కు అవమానకరమైంది కాదా? ఇటువంటి ప్రశ్నలు ఆ సమావేశంలో నేతాజీని చుట్టుముట్టాయి.

నేతాజీ సమాధానం

ఐ.ఎన్.ఎ. ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగానే జపాన్ గూఢచారి వర్గాలు ఈ అరెస్టుకు పాల్పడ్డాయి. మార్క్సిస్ట్ సిద్ధాంతాల గూర్చి తెలుసుకోవాలంటూ తాను జపనీయులకు చెప్పాను. ఇదే అన్ని సమస్యలకు దారి చూపుతుంది. స్వాతంత్ర్యం కోసం మనం సాగిస్తున్న యుద్ధంపై మీ అభిప్రాయం ఏమిటి? అంటూ ఆయన తిరిగి ప్రశ్నించారు.

అయిదుగురు సభ్యుల కమిటీ సమాధానం

బానిస సంకెళ్ళ నుంచి విముక్తి పొందటం కోసం తామంతా మీ మార్గంలో తప్పక నడుస్తాం. ఈ విషయంలో మిమ్మల్ని మేమెంతగానో గౌరవిస్తాము. ఢిల్లీ ఎర్రకోట మీద మన జాతీయ జెండా ఎగిరే రోజు కోసం మేము ఆతృతగా ఎదురు చూస్తున్నాము. బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా తాము వీరోచితంగా పోరాడుతున్న విషయాన్ని మీకు మరోమారు గుర్తుకు తెస్తున్నాము. మన లక్ష్య సాధన కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధమేనని మరోసారి విన్నవించుకుంటున్నాము. అంటూ వారు సమాధానమిచ్చారు.

నేతాజీ సమాధానం

ప్రస్తుతానికి మీరు మౌనం వహించండి. ఇండియన్ నేషనల్ ఆర్మీ కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతున్నాయి. వీలైనంత త్వరగా నేను మరోసారి మిమ్మల్ని కలుస్తాను. అప్పుడు అన్ని విషయాలగూర్చి ఆలోచిద్దాం. జైహింద్ అంటూ నేతాజీ వారి వద్ద నుంచి సెలవు తీసుకొని వెళ్ళిపోయారు.

అటంబాంబు ప్రయోగం

ప్రపంచ యుద్ధంలో అనేక మార్పులు సంభవించాయి. సోవియట్ ఎర్ర సైన్యాన్ని ఎదుర్కోవడం జర్మన్ నాజీ సైన్యాలకు సాధ్యంకావడంలేదు. జర్మన్‌లు వెనుకకు తిరిగారు. ఐక్యరాజ్యాలు విజయపథంలో నడుస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య జపాన్ సైన్యానికి సైతం ఎదురుదెబ్బలు తగలడం మొదలయ్యాయి. ఆగ్నేయాసియా దేశాలలో వున్న సైన్యాలను తిరిగి స్వదేశానికి రమ్మంటూ జపాన్ ప్రభుత్వం తమ సైన్యానికి ఉత్తర్వులు జారీ చేసింది. తమ స్వదేశ రక్షణార్థం వివిధ దేశాలలో వున్న జపాన్ సైనిక పటాలాలు టోక్యోకు తిరిగివచ్చాయి. ఇటువంటి దశలో అమెరికన్ దళాలు జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి పట్టణాలపై అటంబాబు ప్రయోగానికి పాల్పడి దుర్మార్గానికి ఒడిగట్టాయి. క్రూరమైన అమెరికా చర్యను ప్రపంచ మానవాళి తీవ్రంగా ఖండించింది. దాంతో 1945 ఆగస్ట్ 15న జపాన్ మిత్రరాజ్యాలకు లొంగిపోయింది.

నేతాజీ పర్యటన

1945 ఆగస్టు 17నుంచి నేతాజీ తన పర్యటనను సింగపూర్‌నుంచి ప్రారంభించారు. కల్నల్ హబీబ్ రహమాన్, ప్రీతంసింగ్, మేజర్

అబిద్ హసన్, దేవనాథ్‌దాస్, మేజర్ స్వామి, ఎస్.ఎ. అయ్యర్ తదితరులు కూడా నేతాజీ వెంట వున్నారు. నారాయణ్‌దాస్ గృహాన్ని ఆయన కేంద్ర స్థానంగా చేసుకున్నారు. తన కాలం ఒకటి ఎప్పుడు విమానంలో ఉండేదని ఆయన చెబుతుంటారు. టోక్యోకు కల్నల్ హబీబ్ రహమాన్‌తో కలసి వెళ్ళడానికి నిశ్చయించారు. 1945 ఆగస్టు 17న 5.15గంటలకు ఆయనకు వీడ్కోలు పలికారు. ఇండో-చైనా సరిహద్దు నగరమైన దురన్‌లో విమానం ఆ రాత్రి ఆగివుంది. మరునటిరోజు ఉదయం తిరిగి బయలుదేరింది. ఫార్మోసాలోని తైవాన్‌లో ఆ విమానం 18వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు ఆగింది. తిరిగి 35 నిమిషాల తరువాత అక్కడి నుండి విమానం బయలుదేరింది. 300అడుగులు కూడా ఆ విమానం వెళ్ళకుండానే దాని ఇంజన్‌లో నిప్పురవ్వలు కన్పించాయి. క్రిందకు దించడానికి ఆ విమాన పైలెట్లు ప్రయత్నించేలోపే విమానం ప్రేలిపోయింది. దాదాపు అందరూ మరణించారు. దగ్గరలో వున్న ఆసుపత్రికి నేతాజీ, రహమాన్‌లను తీసుకువెళ్ళారు. అయితే వైద్య బృందాలు ఆయన్ని బ్రతికించలేకపోయాయి. ఎట్టకేలకు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ తన తుదిశ్వాసను ఆనాటి రాత్రి 9గంటలకు (అంటే 18.8.45 రాత్రి 9గంటలకు) విడిచారు. ఈ విషాద వార్తను బి.బి.సి. ప్రపంచానికి తెలిపింది.

భారత జాతీయ సైన్యానికి చెందిన కొంతమందిని బ్రిటిష్ సైనికులు అరెస్ట్ చేశారు. కొంతమంది ఐ.ఎన్.ఎ. సభ్యులు తమ ప్రధాన జీవనాధారమైన వృత్తుల్లో తిరిగి చేరిపోయారు. శిక్షణపొందిన కొంతమంది ఐ.ఎన్.ఎ. సైనికులు మలయా కార్మిక సంఘాల్లో చేరి మలయా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. మలయాలోని బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా వారు పోరాడారు. ఐ.ఎన్.ఎ.కి చెందిన కామ్రేడ్ ఎస్.ఎ. గణపతి బ్రిటిష్ సైనికుల కాల్పుల్లో మరణించారు. ఐ.ఎన్.ఎ.లో పనిచేసి తరువాత సింగపూర్ కార్మిక సంఘంలో చేరిన కామ్రేడ్ వీరసేనన్ బ్రిటిష్ క్రూరత్వానికి బలయ్యాడు. అదేవిధంగా ఐ.ఎన్.ఎ. సైనికుడు, ఆ తరువాత హార్బర్ కార్మిక సంఘంలో పనిచేసిన కామ్రేడ్ ముగుంటన్ నంబియార్ కూడా సైనిక కాల్పుల్లో తలవాల్చాడు. భారత్ తిరిగి వచ్చిన ఐ.ఎన్.ఎ. సైనికుడు కామ్రేడ్ ఇంబియన్ తమిళనాడులోని తంజావూర్‌లో జరిగిన కాల్పుల్లో కాంగ్రెస్ పాలకులచేతిలో మరణించాడు. తమిళనాడు వ్యవసాయ కార్మిక ఉద్యమంలో మొదటిగా బలైంది ఈయనే. ఆనాడు భారత జాతీయ సైన్యంలో వీరోచితంగా పోరాడిన అనేక మంది సైనికులు ఆ తరువాత వామపక్ష ఉద్యమాల్లో చేరి ప్రజలకు సేవచేశారు. ఐ.ఎన్.ఎ. కెప్టెన్లలో ఒకరైన లక్ష్మీ సైగల్ మార్క్సిస్ట్ పార్టీలో చేరి ప్రజా సమస్యలపై పనిచేయడం మనందరికీ గర్వకారణం.

బ్రిటిష్ సైనికులు అరెస్ట్ చేసిన ఐ.ఎన్.ఎ. కమాండర్స్‌పై రాజద్రోహ నేరారోపణ మోపి శిక్షలు విధించారు. వీరి తరపున కోర్టుల్లో వాదించడానికి జాతీయ నాయకులనేకమంది ముందుకువచ్చారు. భారతదేశ ప్రజలంతా ఒక్కత్రాటిపై నిలిచి బ్రిటిష్ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకువచ్చారు. ప్రజలందరి నినాదం ఒక్కటే. జైళ్ళలో కుక్కబడిన ఐ.ఎన్.ఎ. సభ్యుల్ని వదిలిపెట్టమనే నినాదం దేశమంతటా మారుమోగింది. నావికాదళాలు తిరుగుబాటు చేశాయి. పున్నప్ర-వాయలార్‌లోని రైతులు తిరుగుబాటు, సాయుధ రైతాంగం తెలంగాణా పోరాటాలు ప్రజల కోపాగ్నికి చిహ్నాలు మాత్రమే. దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు వెల్లువలా ప్రారంభమయ్యాయి. వీటి ఫలితంగా ఎట్టకేలకు గత్యంతరంలేక బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించక తప్పలేదు. ఎన్నో లక్షలమంది త్యాగధనులు తమ జీవితాన్ని, ఆస్తుల్ని అర్పించి సాధించుకున్న స్వాతంత్ర్యానికి ఈనాడు అపాయమేర్పడింది. కుల, మత, జాతిపరమైన తగాదాలు దేశమంతా వ్యాపిస్తున్నాయి. మరోసారి మనదేశాన్ని స్వాధీనం చేసుకోవాలని కొన్ని విదేశీ శక్తులు కుట్ర పన్నుతున్నాయి. ఇటువంటి శక్తుల కుయుక్తులకు వ్యతిరేకంగా మనం పోరాటం సల్పవల్సివుంది. వామపక్ష లౌకికశక్తులు సాగించే ఉద్యమంలో భాగస్వాములు కావడమే దీనికి ఏకైక పరిష్కారం.

నేతాజీ చివరి సందేశం

"ప్రస్తుతం మనమెదుర్కొంటున్న పరిస్థితి పూర్తికాలం కొనసాగేదికాదు. ఇది కేవలం కొద్దికాలం మాత్రమే కొనసాగుతుంది. మన దేశ స్వాతంత్ర్యం కోసం మన పోరాటాన్ని ఉధృతం చేయవల్సివుంది. మన జాతి స్వేచ్ఛాగాలులు పీల్చే రోజు ఎప్పటికైనా వస్తుంది. మీ మనస్సుల్లో 'జైహింద్' అన్న పదం నిక్షిప్తమై పోవాలి. ఎనలేని ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలతో స్వాతంత్ర్య లక్ష్యసాధనకు మీరంతా దీక్షతో కృషి చేయాలి.'

మనదేశానికి, జాతికి నేతాజీ చేసిన సేవలు ఎనలేనివి. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించి వుంటుంది. ఆయన పేరు తరతరాలు గుర్తుంచుకుంటాయి. ఎన్ని సంవత్సరాలు, యుగాలు గడిచినా 'నేతాజీ అన్న పేరు భారతీయుల హృదయాల నుంచి చెరిగిపోదు. భవిష్యత్ తరాలు ఆయన్ చూపిన మార్గం వెంటే పయనిస్తాయి.'

విముక్తి పథంలో అర్ధశతాబ్ది పయనం తరువాత



ఏడాది క్రితం జూలై నెలలో మార్క్సిస్టుపార్టీ పాత్రికేయ బృందంలో భాగంగా నేను చైనాలో ఉన్నాను. పదిరోజులపాటు ఆదేశంలోని నాలుగు ముఖ్యమైన నగరాలు, పలు గ్రామీణ ప్రాంతాలు పర్యటించాం. ఎక్కడికి పోయినా ప్రజలలో తమదేశ అభివృద్ధిపట్ల అచలచలమైన నమ్మకం కనిపించింది. భవిష్యత్తుపట్ల పూర్తి ఆత్మవిశ్వాసంతో, జరుగుతున్న ప్రతి పరిణామం తమ మేలుకేనన్న భావనతో ఉత్సాహంగా ముందుకు పోతున్న స్త్రీ, పురుషులు ఎక్కడ చూసినా కనిపించారు. దేశాన్ని నడిపిస్తున్న నాయకత్వంపట్ల విశ్వాసం, గౌరవం ప్రతి ఒక్క పౌరునిలో స్పష్టంగా కనిపించింది. హాంగ్‌కాంగ్ 150ఏళ్ళ తరువాత తిరిగి ఇటీవల చైనాలో విలీనమైన సందర్భంగా ఆ దేశ ప్రజల్లో ప్రదర్శితమైన దేశభక్తి, జాతీయతా భావన మనందరం గమనించిందే.

మరి మనం! ప్రస్తుతం దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్నాం. దేశంలో సామాన్య ప్రజల్లో ఎక్కడ చూసినా నైరాశ్యమే కనిపిస్తోంది. ప్రభుత్వ నూతన ఆర్థిక విధానాల ఫలితాల పట్ల నిరసన, భవిష్యత్తు పట్ల అపనమ్మకం కనిపిస్తోంది. దేశాన్ని పాలిస్తున్న వారిపట్ల ప్రజలలో నేడున్నంత ఏహ్యభావం గతంలో ఏనాడూ లేదు.

భారత్-చైనా దేశాలలో ప్రజల మానసిక స్థితి ప్రస్తుతం ఇది. ఎందుకు భారత్‌ను చైనాతోనే పోల్చాలి? ఇతర దేశాలతో ఎందుకు పోల్చకూడదు?

ఎందుకంటే,

రెండూ ఆసియా దేశాలే.

రెండూ ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశాలు.

రెండేళ్ళ తేడాతో రెండూ ఒకే సారి విదేశీ పాలన నుండి స్వాతంత్ర్యం పొందాయి.

స్వాతంత్ర్యం పొందే నాటికి రెండు దేశాల అభివృద్ధి దాదాపు ఒకే మాదిరిగా ఉంది.

రెండు దేశాలూ ప్రాచీన నాగరికత, సంస్కృతి, →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో నడుస్తున్న

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ

అవనిగడ్డ, కృష్ణాజిల్లా

టి.కోటేశ్వరరావు,
అధ్యక్షులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో రైతు సోదరులకు విజ్ఞప్తి

* నాగాయలంక మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకొనండి. గిట్టుబాటు ధర పొందండి.
* గిట్టుబాటు ధర రానప్పుడు మార్కెట్ యార్డుల ద్వారా ఉత్పత్తులను విక్రయించే రైతులకు రైతు బంధు పరపతి కార్డులు ఇవ్వబడును.
* సరుకు హామీపై రు.20,000 వరకు నామమాత్రపు వడ్డీతో ఋణ సౌకర్యం పొందండి.
* ఇన్స్యూరెన్స్ చేయబడిన గోదాములలో మీ సరుకునకు పూర్తి భద్రత కలదు.

తుంగల కోటేశ్వరరావు, అధ్యక్షులు
దివి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, అవనిగడ్డ, కృష్ణాజిల్లా

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

వ్యవసాయ మార్కెట్ కమిటీ

మచిలీపట్నం, కృష్ణాజిల్లా

రైతు సోదరులకు విజ్ఞప్తి

* పెడన మరియు మచిలీపట్నం క్రమబద్ధమైన మార్కెట్ యార్డులలో వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకొనండి. గిట్టుబాటు ధర పొందండి.
* గిట్టుబాటు ధర రానప్పుడు మార్కెట్ యార్డుల ద్వారా ఉత్పత్తులను విక్రయించే రైతులకు రైతు బంధు పరపతి కార్డులు ఇవ్వబడును.
* సరుకు హామీపై రు.20,000 వరకు నామమాత్రపు వడ్డీతో ఋణ సౌకర్యం పొందండి.

ఇన్స్యూరెన్స్ చేయబడిన గోదాములలో మీ సరుకునకు పూర్తి భద్రత కలదు.

కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా

బి. పున్నయ్య
అధ్యక్షులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

"లార్డ్" స్వచ్ఛంద సేవాసంస్థ

మోదుమూడి, అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా., రిజిస్టర్ నెం.695/92

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మా సంస్థ పనిచేస్తుంది.
మరుగుదొడ్లను నిర్మించుట
స్త్రీలకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను నెలకొల్పినాము.

సదా మీ సేవలో
బచ్చు పున్నయ్య, అధ్యక్షులు
లార్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ

సంప్రదాయాలు గల దేశాలు.

రెండూ ఇరుగుపొరుగు దేశాలు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఈనాడు మనదేశంలో నైరాశ్యానికి కారణమేమిటో, చైనా ప్రజల్లో ఈ ఆత్మవిశ్వాసానికి హేతువేమిటో తెలుసుకోవాలి. ముఖ్యంగా కమ్యూనిజం, సోషలిజం ప్రజలకు తిండిపెట్టదని, అందులో అభివృద్ధి వుండదని సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారీ ప్రచారకులు ఊదరగొడుతున్న ప్రస్తుత తరుణంలో సోషలిస్టు చైనాలోని పరిస్థితినీ, పెట్టుబడిదారీ మార్గం పట్టిన మనదేశ దుస్థితినీ తరచి చూడడం, ప్రచారం చేయడం మరింత అవసరం.

స్వాతంత్ర్య పథంలో అర్ధ శతాబ్ద పయనం తరువాత ఈనాడు మనదేశంలో నైరాశ్యానికీ, చైనా ప్రజల్లో ఈ ఆత్మవిశ్వాసానికీ కారణమేమిటి?

చైనా స్వాతంత్ర్యాభివృద్ధి క్రమం మనకన్నా రెండేళ్ళు ఆలస్యంగా ప్రారంభమైంది. మనకు 1947లో బ్రిటిష్ పాలన నుండి విముక్తి లభిస్తే చైనా 1949లో విముక్తి సాధించింది. విముక్తి చెందే నాటికి మనదేశంకన్నా చైనా దాదాపు అన్ని రంగాల్లోనూ ఎంతో కొంత వెనుకబడే ఉంది. అప్పట్లో మనదేశంలో రైల్వే వ్యవస్థ విస్తరించి వుంది. మంచి పోర్టులు ఏర్పడ్డాయి. చైనాతో పోలిస్తే పారిశ్రామిక పునాది వుంది. ప్రాథమిక సదుపాయాలు కూడా ఆ దేశం కన్నా ఎక్కువ. ఇక ప్రకృతి వనరుల విషయంలో కూడా చైనా కన్నా మనదేశమే సుసంపన్నంగా వుండింది. చైనా భూభాగం మన భూభాగం కన్నా పెద్దదే అయినా అక్కడ మాత్రం భూమిలో సాగుకు లాయకైన భూమి 10శాతం మాత్రమే. కాని మనదేశంలో సాగుకు లాయకైన భూమి 57 శాతం. ఇంకో విధంగా చెప్పాలంటే చైనా సాగు భూమి కన్నా మనదేశంలో సాగుభూమి రెండురెట్ల కన్నా ఎక్కువ. చైనాలో వున్న రెండు పెద్దనదుల్లో ఒకటైన హోయాంగ్‌హో నిత్యం వరదలతో చైనా దుఃఖదాయనిగా పేరుగాంచింది. మనదేశంలో అప్పుడప్పుడు వరదలు సంభవించినా గంగా, యమునా, కృష్ణా, గోదావరి వంటి జీవనదులనేకం పంట భూములను సస్యశ్యామలం చేసే విధంగా వున్నాయి. ఇతర ప్రకృతి వనరుల్లో కూడా మనం దేనిలోనూ చైనాను తీసిపోము. జనాభా విషయంలో మనం రెండోస్థానంలో వున్నా ఆనాడు శాస్త్ర, సాంకేతిక నిపుణుల సంఖ్యలోగాని, ఆధునిక సైన్స్ అభివృద్ధి దృష్ట్యాగాని భారతదేశం చైనాను మించే ఉండేది.

ఆ పరిస్థితి ఈనాడేమైంది?

మన సాగుభూమిలో సగంకన్నా తక్కువ మాత్రమే ఉన్న చైనా ఈనాడు ఏడాదికి 49కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు పండిస్తూ ఉంటే మనదేశంలో 19.5కోట్ల టన్నులు పండిస్తున్నాం. మన ప్రజల వార్షిక తలసరి జాతీయోత్పత్తి డాలర్ల లెక్కలో 333 కాగా, చైనీయులది 696డాలర్లు. ఈనాడు చైనా ప్రజల సగటు ఆయుఃప్రమాణం 70.8 సంవత్సరాలు కాగా భారతీయుల సగటు ఆయుఃప్రమాణం 61సంవత్సరాలు. చైనాలో పిల్లలంతా పాఠశాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. చైనా విముక్తి నాటికి వయోజన నిరక్షరాస్యత 80శాతం ఉండేది. అది ఈనాడు 19శాతానికి తగ్గిపోయింది. కాని మనదేశంలో వయోజన నిరక్షరాస్యత నేటికీ 49శాతం ఉంది. అంటే నేటికీ మన జనాభాలో నగం మంది నిరక్షరకుక్షులేనన్నమాట. బడుల్లో చదివే పిల్లలు అధికభాగం మానేస్తున్నారు. 7ఏళ్ళు దాటిన భారతీయ బాలికల్లో 61శాతం నేటికీ నిరక్షరాస్యులు. మొత్తం పిల్లల్లో 45శాతం మంది అయిదో తరగతికి లోపులే బడి మానేస్తున్నారు.

చైనా విముక్తి చెందేనాటికి అంటే 1949లో వైద్య సహాయంలేక ప్రతి వంద కాన్పులలో 20మంది బిడ్డలు పుట్టగానే మృతి చెందేవారు. ఈనాడు అక్కడ శిశు మరణాల సంఖ్య 4.2శాతానికి తగ్గిపోయింది. అక్కడ ఈనాడు 84శాతం కాన్పులు వైద్యుల సహాయంతో జరుగుతున్నాయి. కాని భారతదేశంలో నేటికీ శిశుమరణాల సంఖ్య 7.4శాతంగా వుంది. ప్రతి ఏటా 22లక్షల మంది పిల్లలు పుట్టగానే మరణిస్తున్నారు. వాటిలో అనేక మరణాలు అరికట్టదగ్గవే. ఈ నాటికీ దేశంలో 66శాతం కాన్పులు వైద్య సహాయం లేకుండా జరుగుతున్నాయి. ప్రతిలక్ష ప్రసవాలలో వైద్య సహాయం కొరవడి 570మంది తల్లులు మరణిస్తున్నారు. చైనాలో వీరి సంఖ్య 95మాత్రమే. ఇవే కాదు మానవాభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాల్లోనూ చైనా భారత్ కన్నా మెరుగైన స్థితిలో ఉంది. ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధి నంన్ధ నివేదిక ప్రకారం మానవాభివృద్ధిలో భారత్ 138వ స్థానంలో ఉండగా,

మానవాభివృద్ధి-భారతదేశం ఇతర సోషలిస్టు దేశాల

	భారత్	చైనా	వియత్నాం	క్యూబా	ఉ.కొరియా
మానవాభివృద్ధి ర్యాంక్	138	108	121	86	75
ఆయుఃప్రమాణం (సం॥)	.61	70.8	66	76	71
వయోజన విద్య (శాతం)	51	81	93	95.4	95
తలసరి జాతీయోత్పత్తి (డాలర్లు)	333	696	200	3000	3965
శిశుమరణాలు (శాతం)	7.4	4.3	4.1	0.9	2.3
అయిదేళ్ళలోపు పిల్లల మరణాలు (శాతం)	11.5	4.7	4.5	1.0	3.0
బరువు తక్కువగా పుట్టే శిశువులు(శాతం)	33	9	17	9	-
వైద్యసహాయంతో జరిగేకాన్పులు (శాతం)	34	84	95	90	100
ప్రతి లక్ష ప్రసవాలకు తల్లుల మరణం	570	95	160	95	70
ఒక్కో నర్సుకు జనాభా	3,333	1200	1149	180	-
ఒక్కో డాక్టరుకు జనాభా	2,439	86	247	332	-
తలసరి కాలరీల వినియోగం	2395	2729	2250	2833	2834

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతిపథంలో తిరువూరు మండలం

తిరువూరు మండల పరిషత్ కార్యాలయం, కృష్ణాజిల్లా.

ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబునాయుడు



తిరువూరు శాసనసభ్యులు
శ్రీ నల్లగట్ల స్వామిదాసు



తిరువూరు మండల పరిషత్ అధ్యక్షులు
శ్రీ పర్సా బాబూరావు

తిరువూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి
శ్రీ బత్తిన వెంకటేశ్వరరావు

తిరువూరు మండల పరిషత్ అధ్యక్షులు: శ్రీ పర్సా బాబూరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు: శ్రీ గడిపర్తి హనుమంతరావు

మండల అభివృద్ధి అధికారి: శ్రీ బత్తిన వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి: శ్రీ ఎం.వెంకటరెడ్డి

మండల విద్యాశాఖాధికారి: శ్రీ పోలవరపు సీతారామయ్య జడ్.పి.టి.సి. సభ్యులు: శ్రీ పెరుమాళ్ళ ఏసురత్నం

మండలంలోని ప్రాదేశిక నియోజకవర్గాల సంఖ్య: 18, గ్రామపంచాయతీల సంఖ్య: 21

అభివృద్ధి కార్యక్రమములు (1995 నుండి '97 వరకుచేపట్టినవి)

1. జన్మభూమి కార్యక్రమం క్రింద 16 పనులకు రు.11.24 లక్షల మంజూరు. 2. ప్రజలవద్దకుపాలన కార్యక్రమంలో రు.21.05 లక్షలతో 49 పనులు పూర్తి.
3. జన్మభూమి మూడోదశలో భాగంగా మండలంలో 65 వేల మొక్కలు నాటుట.
4. మండల పరిషత్ సాధారణ నిధుల నుండి 67 అభివృద్ధి పనులకు రు.11,91,000 ఖర్చుచేయుట జరిగినది.
5. జవహర్ రోజ్‌గార్ నిధులతో 136 పనులకు రు.18,99,700 ఖర్చు. 6. రు.17,53,600 ఖర్చుతో 1,116 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం.
7. స్వయం ఉపాధి హామీ పథకం క్రింద 716 పనులకై రు.37,61,100 ఖర్చు. 8. ఎరుకోపాడు వద్ద ఎత్తిపోతల పథకానికి రు.5 లక్షల మంజూరు.
9. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళామండళ్ళకు కుట్టుమిషన్లు, లైబ్రరీ పుస్తకాలకు రు.95,800 మంజూరు.
10. ఐ.ఆర్.డి.పి., డి.ఆర్.డి.ఎ. పథకం క్రింద 211 యూనిట్లకు రు.25,95,900 రుణాల మంజూరు.
11. మండలంలోని 83 డ్వాక్రా గ్రూపులకు రు.12,12,000 రుణాల మంజూరు.
12. 1996-97 విద్యాసంవత్సరంలో నూతనంగా తిరువూరు ఇందిరానగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల నిర్మాణం.
13. మండలంలో 1994లో నిర్వహించిన సర్వే ప్రకారం గుర్తించిన 11,756 మంది నిరక్షరాస్యులలో 7,138 మందిని అక్షరాస్యులుగా మార్చుట.
14. జాతీయ కుటుంబ సంక్షేమ పథకం క్రింద 29 కుటుంబాలకు రు.1,45,000 చెల్లింపు.
15. జాతీయ వృద్ధాప్యపు పింఛన్ పథకం క్రింద 486 మందికి రు.5,16,988 చెల్లింపు.
16. గృహనిర్మాణ శాఖ ద్వారా 850 పక్కా గృహాల నిర్మాణం పూర్తికాగా, 1997-98 సం॥కు మరో వెయ్యి ఇండ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. తిరువూరు పట్టణానికి 705 గృహాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడమైనది.
17. ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా రు.8,78,000 విలువైన రిక్షాలు, డప్పులు, కుట్టుమిషన్లు వగైరా పంపిణీ. మండలంలోని అన్నిప్రాంతాల గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి జరుగుతోంది.

సభ్యుల పేర్లు:

శ్రీ శీలం వెంకటరెడ్డి
శ్రీ పులిపాటి రాజారావు
శ్రీ సగ్గుర్తి వెంకటేశ్వరరావు
శ్రీ మామిడి బాలరాజు
శ్రీ యండ్రాతి కనకదుర్గా ప్రసాద్
శ్రీ కోట ప్రసాదరావు
శ్రీ చెన్ను కృష్ణప్రసాద్
శ్రీ కిలారు రమేష్
శ్రీ గంధం చెన్నారావు
శ్రీ గొల్లమందల కోటయ్య
శ్రీమతి పలగాని సావిత్రి
శ్రీమతి శీలం వెంకటరావమ్మ
శ్రీమతి కోట నర్సమ్మ
శ్రీమతి మల్లెం విద్యావతి
శ్రీమతి పైడిమల్లి కస్తూరి
శ్రీమతి చిత్తలూరి కుమారి
శ్రీ షేక్ ఖాసింబాబు (కో-ఆప్టెడ్ సభ్యులు)

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అభివృద్ధిపథంలో

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడివాడ

ప్రకటిత ప్రాంతాలు:

1. గుడివాడ (ముఖ్యకేంద్రము)
2. గుడ్లవల్లేరు (ఉపకేంద్రము)

మార్కెట్ యార్డు ఏర్పాటుకై సేకరింపబడిన స్థల విస్తీర్ణము

1. గుడివాడ-9.29 ఎకరములు
2. గుడ్లవల్లేరు-12.62 ఎకరములు

అభివృద్ధి పనులు

ఎ. గుడివాడ యార్డ్‌నందు:

1. కార్యాలయ భవనము
2. రైతుల విశ్రాంతి భవనము
3. వ్యవసాయ గిడ్డంగులు 5 ఒక్కొక్క కెపాసిటీ 600 ఎం.టి.
4. తూకం షెడ్లు-3
5. కాంపౌండ్ గోడ

బి. గుడ్లవల్లేరు

1. కార్యాలయ భవనము
2. 3 తూకం షెడ్లు
3. 3 వ్యవసాయ గోదాములు
4. కాంపౌండ్ (ప్రహరీ)గోడ

ఆదాయము

1.	1994-95	124.63 లక్షలు
2.	1995-96	174.80 „
3.	1996-97	142.38 „
4.	1997-98	53.00 „

జూలై మాసము వరకు

రైతుబంధు పథకము

గిట్టుబాటు ధర రానప్పుడు, రైతు పండించిన పంటను కుదవ పెట్టుకొని స్వల్ప కాలిక రుణ సౌకర్యము కల్పించుట. ఇట్టి సౌకర్యము ఈ కమిటీలో 1994-95 సంవత్సరం నుండి చేపట్టబడి, 1996-97 జూలై మాసాంతము వరకు 157 రైతుబంధు కార్డులను జమచేసి, ఇప్పటివరకు దాదాపుగా 200 మంది రైతులకు రు.50.00 లక్షల వరకు రుణ సౌకర్యము నామమాత్రపు వడ్డీపై కల్పించనైనది.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడివాడ

134

చైనా మనకన్నా పైన 108వ స్దానంలో ఉంది.

ఆరోగ్యం, విద్య, ఆహారం విషయాలలోనే కాదు పారిశ్రామికోత్పత్తి, శాస్త్ర, సాంకేతిక పురోభివృద్ధి, సైనికపాటం, ఆర్దికబలం, విదేశీ వాణిజ్యం, దౌత్య పరమైన ఎత్తుగడలు, అంతర్జాతీయ రాజకీయాలలో, పలుకుబడి మొదలైన అన్ని అంశాలలోనూ ఈరోజున చైనా భారత్‌ను మించి ముందుకు పోయిందని, ఇంకోమాటలో చెప్పాలంటే మరో నాలుగైదేళ్ళలో అభివృద్ధి చెందిన పశ్చిమదేశాలను అందుకోడానికి, తరువాత మరో 25 ఏళ్ళలో వాటిని మించిపోవడానికి చైనా పరుగులు తీస్తోందన్న విషయం ఈనాడు అందరూ అంగీకరిస్తున్నారు.

ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య రంగాలకు సంబంధించి భారత్-చైనాలను పోలుస్తూ గణాంక వివరాలు పట్టికలలో ఇవ్వడం జరిగింది. ఆ వివరాలే వాస్తవం చెబుతాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలిస్తే దాదాపు అన్ని రంగాలలోనూ మన దేశాన్ని మించిన చైనా పురోగమనం మనకు అర్థం అవుతుంది. అంతేకాదు గత పదేళ్ళుగా మన తలసరి జాతీయోత్పత్తి పెరుగుదల 5శాతం ఉండగా, చైనా అభివృద్ధి 9.5శాతం మించి ఉంది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రపంచంలో ఏ దేశంలోను లేని విధంగా అది పదిశాతానికి మించి ఆర్థికాభివృద్ధి సాధిస్తోంది.

ఈ రోజున భారత్‌ను చైనాతోగాని ఇతర సోషలిస్టు దేశాలతోగాని పోల్చి చూపించి ఇక్కడి పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించుకోవడం ఇంకెంత మాత్రం సాధ్యం కాదని తేలిపోయిన తరువాత వ్యాఖ్యాతలు చైనాలో అభివృద్ధి అంతా అక్కడ పెట్టుబడిదారీ సంస్కరణల మూలంగానే జరుగుతోందని, మనదేశం అటువంటి సంస్కరణలు అమలు జరపడం లేదు గనుకనే వెనుకబడి పోయిందని దబాయిస్తున్నారు. ఇంకొందరైతే చైనాలో 'నియంతృత్వం' వుంది కాబట్టి అక్కడ అభివృద్ధి జరిగిందని మన దేశంలో ఉన్న "ప్రజాస్వామ్యం' అభివృద్ధికి ఆటంకంగా వుందని ప్రచారం చేస్తున్నారు.

పదేళ్ళ క్రితం వరకు కూడా పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు, వ్యాఖ్యాతలు చైనాలో పేదరికాన్ని, కొన్ని రంగాలలో వెనుకబాటుతనాన్ని చూపించి సోషలిజం అంటే పేదరికం అని చెప్పేవారు. భారతదేశ అభివృద్ధిని కీర్తిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థించేవారు. అలాగే ఈ దశాబ్దారంభంలో సోవియట్‌తో సహా పలుదేశాలలో సోషలిజం కూలిపోయినప్పుడు కమ్యూనిజానికి, సోషలిజానికి భవిష్యత్తులేదని సామ్రాజ్యవాదతొత్తులు చేసే ప్రచారంతో మన పెట్టుబడిదారీ వ్యాఖ్యాతలు కూడా గొంతుకలిపి ప్రచారం చేశారు. సోషలిజం పేదరికాన్ని పంచుతుందని, ప్రజలు దాన్ని తిరస్కరిస్తున్నారని ప్రచారం చేశారు. కాని ఈ రోజున సోషలిస్టు చైనా తన దేశంలో పేదరికాన్ని దాదాపు నిర్మూలించింది. 120కోట్ల జనాభాగల ఆదేశంలో పేదల సంఖ్య ప్రస్తుతం 5.5 కోట్లు, అంటే దేశ జనాభాలో సుమారు నాలుగుశాతం. 90కోట్ల ప్రజలున్న మనదేశంలో సరికొత్త అధికారిక లెక్కల ప్రకారమే పేదల సంఖ్య 33.3కోట్లు. అంటే చైనా జనాభాలో 4శాతం మంది పేదలైతే మన జనాభాలో 37శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువ జీవిస్తున్నారు. చైనాలో ఆ ఉన్న పేదరికం కూడా అధిక భాగం దేశంలో బాగా మారుమూల పర్వత ప్రాంత ప్రజలలోనూ, భౌగోళికంగా అభివృద్ధి చెందని పీఠభూముల్లో నివసించే ప్రజల్లోనూ ఉంది. మరో మూడేళ్ళలో అంటే 2000 సంవత్సరం నాటికి దేశంలో మొత్తంగా పేదరికం నిర్మూలించడానికి చైనా బృహత్తర పథకం ప్రవేశపెట్టి గట్టిగా అమలు జరుగుతోంది. కాని మనదేశంలో పేదరికం తగ్గకపోగా 1990కి ముందటితో పోలిస్తే ఈనాడు పేదల సంఖ్య పెరిగిందని ఇండియా అభివృద్ధి నివేదికలో ప్రభుత్వ లెక్కలే తెలిపాయి. ఒక్క చైనాయే కాదు నేడు మిగిలివున్న సోషలిస్టు దేశాలైన క్యూబా, వియత్నాం, ఉత్తర కొరియాలన్ని కూడా మానవాభివృద్ధిలో మనదేశం కన్నా మెరుగైన స్థితిలో వున్న విషయాన్ని పట్టికలలో ఇచ్చిన గణాంక వివరాలను చూసి తెలుసుకోవచ్చు.

అందువల్ల ఈ రోజున భారత్‌ను చైనాతోగాని ఇతర సోషలిస్టు దేశాలతోగాని పోల్చి చూపించి ఇక్కడి పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించుకోవడం ఇంకెంత మాత్రం సాధ్యం కాదని తేలిపోయిన తరువాత వ్యాఖ్యాతలు చైనాలో అభివృద్ధి అంతా అక్కడ పెట్టుబడిదారీ సంస్కరణల మూలంగానే జరుగుతోందని, మనదేశం అటువంటి సంస్కరణలు అమలు జరపడం లేదు గనుకనే వెనుకబడి పోయిందని దబాయిస్తున్నారు. డెంగ్ సియావో పింగ్ నాయకత్వంలో 1979లో ప్రారంభించి చైనా అమలు జరుపుతున్న సంస్కరణలను, ఈనాడు మనదేశంలో అమలు జరుపుతున్న నూతన ఆర్థిక విధానాలతో అంటే ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణలతో పోలుస్తున్నారు. నూతన ఆర్థిక విధానాలను త్వరత్వరగా అమలు జరిపితే చైనా మాదిరిగా మనదేశం కూడా శీఘ్రఅభివృద్ధి మార్గంలో పడుతుందని, ఈ ఆర్థికాభివృద్ధే దేశ ప్రజల జీవన ప్రమాణాలను ఆటోమ్యాటిక్‌గా పెంచుతుందని వాదిస్తున్నారు. ఆ విధంగా చైనా అభివృద్ధిని ఆ మాటకొస్తే చైనాయే కాదు, ప్రస్తుతం వియత్నాం, క్యూబాలలో జరుగుతున్న అభివృద్ధిని కూడా సోషలిజానికి ఆపాదించకుండా పెట్టుబడిదారీ సంస్కరణలకు ఆపాదించడం ద్వారా మన దేశాలలో పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించుకోజూస్తున్నారు. ఇంకొందరైతే చైనాలో 'నియంతృత్వం' వుంది కాబట్టి అక్కడ అభివృద్ధి జరిగిందని →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

శ్రీమతి కె.రాధాకుమారి
ఎం. పి.పి.

అభివృద్ధిపథంలో

ఉంగుటూరు మండల పరిషత్

గన్నవరం నియోజకవర్గం, కృష్ణాజిల్లా

శ్రీమతి డి.ఎం. లక్ష్మీకుమారి
ఎం.డి.ఒ.

ప్రెసిడెంట్ : కట్టా రాధాకుమారి
వైస్ ప్రెసిడెంట్ శ్రీ. పి.వి.ఎస్. చటర్జీ
ఎం.డి.ఒ.: శ్రీమతి డి.ఎం. లక్ష్మీకుమారి

మెంబర్లు

గోగినేని కృష్ణబాబు
కోలవరపు కృష్ణమూర్తి
డి. సాంబశివరావు
లాము తిరుపతిరావు
సొంగా విమల
చౌటపల్లి బేబి సరోజని
బాలసౌరి
ప్రమీలారాణి
పడమట వెంకటేశ్వరరావు

అంబటి అచ్చయ్య
బండి ప్రేమ్‌కుమార్
టి. రామకృష్ణ
కె. బేబి సరోజని
జడ్.పి.టి.సి. :
సుంకర విశాలాక్షి

కో-ఆప్షన్ సభ్యులు:
ముక్తం సాహెబ్

సాధించిన ప్రగతి

1. 1996-97 సం॥ డి.ఆర్.డి.ఎ. 108 యూనిట్లు రు. 13,37,500
2. 1996-97 సం॥ ఎస్.సి. -99 యూనిట్లు రు. 5,05, 500
3. 1996-97సం॥ డ్వాక్రా -14 టి.వి. సెట్లు రు. 42,500
4. 1996-97సం॥ లో రోడ్లకు రు. 3,20,000
5. 1996-97సం॥లో స్కూల్ భవనాలకు రు. 40,000 జనరల్ ఫండ్స్ నుండి
6. 1996-97సం॥ 17 డ్వాక్రా గ్రూపులకు ఇచ్చింది. రు. 2,10,800
7. 1996-97సం॥ ప్రజల వద్దకు పాలన నిధులు రు. 1.9లక్షలు
8. 1996-97సం॥ ఎస్.టి. ఋణము 28మందికి రు. 1,07,850
9. 1996-97సం॥ జన్మభూమి మొక్కల పెంపకం 6వేలు మొక్కలు
10. 1996-97సం॥లో చేతి వృత్తుల పనివారలకు 65మందికి టూలు, కిట్స్ రు. 1,28,000
11. 1996-97సం॥ జన్మభూమిలో 24పనులకు రు.2.99లక్షలపని పూర్తి అయింది.
12. ఇందుపల్లి స్కూలు భవనం నిర్మాణంలో వున్నది. కాగా ఉంగుటూరు మండలంలో 11లక్షల రూపాయలతో రోడ్లు, భవనాలు తదితరకార్యక్రమాలు చేశాము. మూడవ విడత జన్మభూమిలో ఉత్సాహంగా మొక్కలు నాటాము.

మన దేశంలో ఉన్న "ప్రజాస్వామ్యం" అభివృద్ధికి ఆటంకంగా వుందని ప్రచారం చేస్తున్నారు. అంటే ఆ పేరున ఇక్కడున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను కూడా నాశం చేసి నియంతృత్వ పాలన రుద్దాలనేది వారి ఆలోచన.

చైనాలో సంస్కరణలు అమలుజరుగుతున్నాయి. మనదేశంలోనూ సంస్కరణల పేరుతో నూతన ఆర్థిక విధానాలు అమలు జరుపుతున్న మాట వాస్తవమే. అయితే ఈ రెండు దేశాలలోని సంస్కరణలలో మౌలికమైన ఒక తేడాను - అలాగే రెండు దేశాల ప్రభుత్వాల వర్గ స్వభావాన్ని మాత్రం వీరు మరుగునపరుస్తున్నారు. 1949లో చైనాలో రాజ్యాధికారం కష్టజీవుల చేతుల్లోకి వచ్చింది. అక్కడ అధికారంలో ఉంది కష్టజీవుల పార్టీ అయిన కమ్యూనిస్టుపార్టీ. అభివృద్ధి ఫలాలను కష్టజీవులందరికీ అందుబాటులో తేవడానికి ఇన్నాళ్ళు ఆ ప్రభుత్వం ప్రయత్నించింది. ఈ క్రమంలో కొన్ని తప్పులు చేసి ఉండవచ్చు, లేక అంచనాలలో, చేపట్టిన విధానాలలోనూ లోపాలు ఉండవచ్చు కాని మొత్తంగా ఆ ప్రభుత్వం కష్టజీవుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొంది. అందుకే అక్కడ అభివృద్ధి అంటే ప్రజలందరి అభివృద్ధి. ఈనాడు చైనాలో అనుసరిస్తున్న సంస్కరణలు కూడా ఆ సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అమలుజరుపుతున్నవే. వాటిలో కూడా కొన్ని లోటుపాట్లు, కొన్నిచోట్ల తప్పిదాలు వుండవచ్చు. కాని మొత్తంగా చూసినప్పుడు సంస్కరణలు అన్ని ప్రాంతాలకు చెందిన మొత్తం ప్రజానీకం యొక్క అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని జరుగుతున్నాయి. అందుకే సంస్కరణల వల్ల అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయి. ప్రజలు వాటిని ఆహ్వానిస్తున్నారు, ఆదరిస్తున్నారు. భవిష్యత్తుపై మరింత విశ్వాసంతో ముందుకు పోతున్నారు. కాని, ఈ పరిస్థితికీ, మనదేశంలోని పరిస్థితికీ పోలికే లేదు. 1947లో స్వాతంత్ర్యం పొందినప్పుడు మనదేశంలో అధికారం కొద్దిమందిగాగల పెట్టుబడిదారులు, భూస్వాముల చేతుల్లోకి వెళ్ళింది. ఈ రాజ్యాధికారాన్ని ఉపయోగించుకొని ఈ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణానికి పాలకవర్గాలు పూనుకున్నాయి. అందుకే ఇన్నాళ్ళూ ప్రభుత్వం అనుసరించిన విధానాలన్నీ కొద్దిమంది పెట్టుబడిదారులు, భూస్వాములకు లాభం చేకూర్చడమేగాని, సామాన్య ప్రజలకు, కష్టజీవులకు ఒకనగూడిందేమీ లేదు. కాకపోతే, అభివృద్ధి ఫలాలలో కొంతభాగం పొందిన ఒక ధనిక, మధ్యతరగతి వర్గం ఈ దేశంలో ఏర్పడింది. ఇన్నాళ్ళూ జరిగిన అభివృద్ధి ఫలితం ఇదికాగా, ఈనాడు పాలకవర్గాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలు కూడా ఈ పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గాల ప్రయోజనాలకోసం ఉద్దేశించినవే. శ్రమపై ఆధారపడే విస్తారమైన, కార్మిక, కర్షకులకు, మధ్యతరగతి ఉద్యోగులకు ఈ విధానాలు కడగండ్లను పెంచుతున్నాయి.

ఆర్థికరంగం (1996 లెక్కలు)

	భారత్	చైనా
స్థూల జాతీయోత్పత్తి (కోట్ల డాలర్లు)	30,600	84,744
తలసరి జాతీయోత్పత్తి (డాలర్లు)	333	696
స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల శాతం	6.6	9.7
విదేశీ వాణిజ్యం (కోట్ల డాలర్లు)	6,819	28,990
ఎగుమతులు (కోట్ల డాలర్లు)	3,636.7	13,880
విదేశీ వాణిజ్య లోటు/మిగులు (కోట్ల డాలర్లలో)	548.7 (లోటు)	1,230 (మిగులు)
విదేశీ మారక నిల్వలు (కోట్ల డాలర్లలో)	1,790	10,500
విదేశీరుణం (కోట్ల డాలర్లలో)	10,000	10,000
స్థూల జాతీయోత్పత్తిలో విదేశీ రుణం శాతం (1994)	34	19
ఎగుమతులలో రుణాలపై వడ్డీ. అసలు పాయిదాల శాతం (1994)	27	9
స్థూల జాతీయోత్పత్తిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (1994)	0.2	4
దిగుమతులలో పోలిస్తే ఎగుమతుల శాతం (1994)	90	105

పేదరికం పెరుగుతోంది. నిరుద్యోగం పెరుగుతోంది. జీవన ప్రమాణాలు స్థంభించిపోయాయి. అందుకే మనదేశంలో పాత విధానాలపట్ల అసంతృప్తికాస్త నూతన ఆర్థిక విధానాలపట్ల నిరసనగా మారింది. ఈ విధానాల ఫలితాలు ప్రజలలో నైరాశ్యాన్ని పెంచాయి. భవిష్యత్తుపట్ల అపనమ్మకాన్ని తెచ్చాయి. పాలకులపట్ల ఏహ్య భావాన్ని ఏర్పరిచాయి.

వ్యవసాయరంగం

భారత్-చైనాల అభివృద్ధి గాథల్లో ఈ తేడాలను అన్నిరంగాలలోనూ మనం చూడవచ్చు. ఉదాహరణకు భూమి సమస్యను చూద్దాం. భూస్వామ్య విధానాన్ని పూర్తిగా రద్దుచేసి దున్నేవారికి భూమి పంచకుండా ప్రపంచంలో ఏ దేశమూ అభివృద్ధి సాధించలేదు. ఈనాడు పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాలలో బూర్జువా విప్లవాలు భూస్వామ్య విధానాన్ని రద్దుచేశాయి. అభివృద్ధికి మారుపేరుగా ప్రస్తుతం కీర్తించబడుతున్న జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలలో కూడా భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసి భూమి పేద ప్రజలకు పంచడం వల్ల వారి కొనుగోలు శక్తి పెరిగింది. ఆవిధంగా ఆయాదేశాల్లో మార్కెట్లు విస్తరించడానికి దోహదపడింది. దేశాభివృద్ధికి అంతర్గత మార్కెట్ విస్తరణ చాలా ముఖ్యమైన విషయం.

చైనాకథ : - చైనా విప్లవం భూస్వామ్య విధానాన్ని రద్దుచేసింది. భూమి మొత్తం గ్రామీణుల సమిష్టి యాజమాన్యం క్రిందకి వచ్చింది. నవ చైనా రిపబ్లిక్ వ్యవసాయం మీద భారీ పెట్టుబడులు పెట్టింది. చైనా దుఃఖదాయనిగా వున్న ఎల్లోనదిని చైనా శ్రామికులు సుజల స్రవంతిగా గా మార్చారు. చాలా కొరతగా వున్న భూమిని, జలవనరులను, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్ఠంగా ఉపయోగించుకొని ఆహారంలో స్వయంసమృద్ధి సాధించారు. అయితే 1966 నుండి పదేళ్ళపాటు సాంస్కృతిక విప్లవం పేరుతో సాగిన

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

అభివృద్ధి పథంలో కోడూరు కో ఆపరేటివ్ రూరల్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్

ఎన్.ఒ.హెచ్.642, కోడూరు, కోడూరు మండలం, కృష్ణాజిల్లా

మొత్తం సభ్యుల సంఖ్య 925

శ్రీ ఆవుల బసవయ్య
అధ్యక్షులు

పాలకవర్గం

శ్రీ ఆవుల బసవయ్య	అధ్యక్షులు
శ్రీ పోలా బత్తిన చిన్నప్ప	ఉపాధ్యక్షులు
శ్రీ బెల్లంకొండ పోతురాజు	కార్యదర్శి
శ్రీ బడే మధుసూదనరావు	డైరెక్టర్
శ్రీ జొన్నలగడ్డ రాజగోపాలరావు	డైరెక్టర్
శ్రీ జరుగు వెంకటేశ్వరరావు	డైరెక్టర్
శ్రీ యనమదల శ్రీకృష్ణా	డైరెక్టర్
శ్రీ అర్జా వెంకటనగేరాయులు	మేనేజర్
శ్రీ చేబోయిన వెంకట శ్రీనివాసరావు	అటెండర్

శ్రీ పోలా బత్తిన చిన్నప్ప
ఉపాధ్యక్షులు

సొసైటీ ద్వారా కోటి అయిదు లక్షలు ఋణాలు యిచ్చారు. అవనిగడ్డ, మోపిదేవి, కోడూరు మండలాలు ఈ సంఘం పరిధిలోనివి ఎప్పటి నుండో నిల్వలో వున్న ఋణాలను 1997 జనవరి నుంచి జూలై 31 వరకు పది లక్షలు ఋణాలు వసూలు చేయటం జరిగినది. సముద్ర తీర ప్రాంతాల గ్రామాలకు ఇళ్ళు నిర్మించుటకు మా సొసైటీ సహకరిస్తుంది. దాని ద్వారా గృహాలకు భద్రత

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

బన్నువాడ నీటి సంఘం, శ్రీకాకుళంజిల్లా

శ్రీ తాడి దుర్గారావు
అధ్యక్షులు

శ్రీ కె. ఎర్రం నాయుడు
కేంద్రమంత్రివర్యులు

శ్రీ కె. అచ్చంనాయుడు
ఎం.ఎల్.ఎ.

సభ్యులు

- శ్రీ మోదుగువలస ఆదినారాయణ
- శ్రీ నంబాళ్ళ భాస్కరరావు
- శ్రీ మెట్ట లక్ష్మణదాస్
- శ్రీ బాగాని బాబూరావు
- శ్రీ పోలంకి కామేశ్వరరావు
- శ్రీ డొంకాన రాజారావు
- శ్రీ కోనారి లచ్చయ్య
- శ్రీ వెంకటి తవిటినాయుడు

అభివృద్ధి చేయవలిసిన పనులు

* మోదిగవలస వద్ద ఎర్రగడ్డ ఊటి నిర్మాణం
* బన్నువాడ పొట్లబట్టివద్ద వంశధార ఊటి నిర్మాణం
* టెక్కలి 49 ఆర్ నుండి ఎస్.ఆర్.కె. పురం చెరువు వరకు గల కాలువ పూడిక తీత గూర్బిఅయోద్యపురం ఈదల చెరువు వద్ద ఊటి నిర్మాణం
* అయోధ్యపురం ఈదల చెరువు నుండి సోంపాపురం వరకు కాలువ నిర్మాణం
* జల్లపెల్లి నుండి పెద్దరోకుళ్ళపల్లి వరకు ఉడిక తీత
* బన్నువాడ ఎస్.ఆర్.కె. పురం మధ్యలో రెండు ఊటీల నిర్మాణం

బన్నువాడ సర్పంచ్, అయోధ్యపురం సర్పంచ్, పెద్దరోకళ్ళపల్లి సర్పంచ్, శాసనం సర్పంచ్, ఎం.పి.టి.సి., సి.పి.ఎం. కార్యకర్తలు, సంపతిరావు మోహనరావు, కేంద్రమంత్రివర్యులు ఎర్రంనాయుడుగారు, ఎం.ఎల్.ఎ. అచ్చం నాయుడు, హెచ్. రామకృష్ణ, డి. రమేష్‌కుమార్, జడ్.పి.టి.సి. ఎల్.ఎల్. నాయుడు, మరియు ప్రాదేశిక రైతాంగానికి నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

తాడి దుర్గారావు అధ్యక్షులు, బన్నువాడ నీటి సంఘం.

138

వ్యవసాయ రంగం (1996 లెక్కలు)

	భారత్	చైనా
మొత్తం భూమి (లక్షల చ.కి.మీ.)	32.88	95.61
మొత్తం భూమిలో సాగుభూమి శాతం	57	10
సాగుభూమి విస్తీర్ణం (లక్షల చ.కి.మీ.లు)	18.74	9.56
హెక్టార్లలో సాగుభూమి (కోట్ల హెక్టార్లు)	4.63	2.4
ఆహారధాన్యాల ఉత్పత్తి (కోట్ల టన్నులు)	19.1	49.0
నూనె గింజలు (కోట్ల టన్నులు)	2.14	2.2
పత్తి (కోట్ల బేళ్ళు)	1.21	0.42
సాగునీటి సదుపాయంగల భూమి శాతం	28.9	53.6
మొత్తం భూమిలో అడవుల శాతం	20.8	13.5

అతివాద తప్పుడు విధానం వ్యవసాయ రంగంలోకూడా ఉత్పత్తిని కుంటుపరిచింది. దాంతో 1979లో వ్యవసాయంలో కమ్యూన్ వ్యవస్థను రద్దు చేశారు. సమిష్టి యాజమాన్యం, వ్యక్తిగత యాజమాన్యం రెండింటినీ కలగలుపుతూ "వ్యక్తిగత కాంట్రాక్టు లేబర్ పద్ధతి" ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ఒక గ్రామంలో భూమి మొత్తాన్ని (సాగుభూమి, అటవీభూమి) గ్రామంలోని వయోజనులందరిచేత భాగించి ఒక్కొక్కరికి వచ్చే వాటాను వారికి అప్పగిస్తారు. భూమిని వారు సాగుచేసుకోవాలి. బీడుపెడతామంటే కుదరదు. కాని ఆ భూమిని అమ్మడానికి లేదు. అలాగే సేద్యంలో కొంతభాగం ప్రభుత్వానికి అమ్మాలి. మిగిలిన భాగాన్ని స్వేచ్ఛా మార్కెట్‌లో అమ్ముకోవచ్చు. సాగునీటి వనరులు, వ్యవసాయ పెట్టుబడులు సమకూర్చడం, విద్య, వైద్యం, సామాజిక సేవారంగాలను గ్రామ పాలనామండలి చూస్తుంది. ఈవిధంగా దున్నేవానికి భూమి పంచడం, గ్రామీణ స్వపరిపాలన చైనా గ్రామీణ ప్రాంతాలలో ఉత్పత్తి బ్రహ్మాండంగా పెరగడానికి దోహదపడింది. విస్తారమైన గ్రామీణ ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. వారి కొనుగోలుశక్తి పెరిగింది. దీంతో గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు కూడా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. గ్రామీణ చేతి వృత్తులతోబాటు ఈనాడు టౌన్‌షిప్ పరిశ్రమల పేరుతో చైనా గ్రామీణ ప్రాంతాలు పారిశ్రామికవంతమవుతున్నాయి. వ్యవసాయదారులకు ఈ పరిశ్రమలు అదనపు ఆదాయం సమకూర్చుతున్నాయి. దాంతో వారి జీవనప్రమాణాలు గణనీయంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ఆధునిక యంత్రాలు ప్రవేశపెట్టి, ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నకొద్దీ వ్యవసాయం చేయడానికి కొద్ది చేతులే సరిపోతున్నాయి. ఆవిధంగా మిగిలిపోతున్న గ్రామీణ శ్రామికులు నగరాలలోని భారీ పరిశ్రమలతోబాటు ఈ గ్రామీణ పరిశ్రమల్లో చేరి పారిశ్రామిక కార్మికులుగా మారుతున్నారు. ఈవిధంగా చైనా నేడు వ్యవసాయక దేశంనుండి పారిశ్రామిక దేశంగా పరివర్తన చెందుతోంది.

తలసరి వినియోగం (1996 లెక్కలు)

	భారత్	చైనా
తలసరి కేలరీల వినియోగం	2395	2729
తలసరి విద్యుత్ వినియోగం (కిలోవాట్ గంటలలో)	420	780
ప్రతివందమంది ప్రజలకు వున్న రేడియోలు	8.1	18.4
ప్రతి వందమంది ప్రజలకున్న టి.వి.లు	6	23
ప్రతి లక్షమంది ప్రజలకు ప్రచురితమయ్యే పుస్తకాల టైటిల్స్	8	1
కాగితం వినియోగం (వెయ్యిమందికి టన్నులలో)	1.8	7.8
ప్రతి వందమందికి టెలిఫోన్‌లు	1.3	6.33

భారత్ కథ : – మన దేశం స్వాతంత్ర్యం పొందేనాటికి భూస్వాముల వద్ద 6 కోట్ల ఎకరాల మిగులు భూమి వుందని ప్రభుత్వ లెక్కలే తేల్చిచెప్పాయి. స్వాతంత్ర్య పోరాటంలో భూమికోసం, భుక్తికోసం జరిగిన రైతాంగ పోరాటాల ఒత్తిడి మూలంగా ప్రభుత్వం భూసంస్కరణల చట్టాన్నైతే చేసింది కాని వాటిని అమలుచేయడం మాత్రం జరగలేదు. భూస్వాములు కూడా ప్రభుత్వంలో భాగం పంచుకోవటమే దీనికి కారణం. దీనివల్ల ఈనాటికి కూడా దేశవ్యాపితంగా 40 లక్షల ఎకరాలకు మించి భూమి పంచలేదు. దీనిలో కూడా 19 లక్షల ఎకరాలు బెంగాల్‌లోని వామపక్ష ప్రభుత్వమే పంచింది. దేశంలోని చాలా రాష్ట్రాలలో చట్టాలలో లొసుగులు ఉపయోగించుకొని భూస్వాములే భూమిని అనుభవిస్తున్నారు. కమతాల సంఖ్య కొంతమేరకు పెరిగి ఒక ధనిక రైతు వర్గం ఏర్పడినప్పటికీ చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి నేటికీ దుర్భరంగానే వుంది. వ్యవసాయం గిట్టుబాటు కాక, రుణాల ఊబిలో కూరుకుపోయారు. నేటికి పేదరైతులు వ్యవసాయ కార్మికులుగా మారే క్రమం కొనసాగుతోంది. ఈనాడు గ్రామీణ భారతంలో నూటికి 40 మంది సెంటుభూమి కూడా లేని నిరుపేదలు. వారి కొనుగోలుశక్తి చాలా తక్కువ. ఆదాయంలో 90 శాతం ఆహారానికే సరిపోతుంది. ప్రజల కొనుగోలు శక్తి పెరగకపోవడంవల్ల దేశంలో మార్కెట్ విస్తరించటంలేదు. పారిశ్రామికాభివృద్ధికి ఇది పెద్ద ఆటంకమైంది. మన దేశ మార్కెట్ మొత్తం పైస్థాయిలోని 20 శాతం ప్రజలకే పరిమితమైంది. నూటికి 80 మంది ప్రజల కొనుగోలు శక్తి పెరగనిదే ఈ దేశం పారిశ్రామికవంతం కావడం జరగదు. పరిస్థితి ఇలా వుండగా నూతన ఆర్థిక విధానాలలో భాగంగా ఎరువులు, విద్యుత్, సాగునీరుపై సబ్సిడీలు ఎత్తివేయడం, జలవనరులపై శిస్తులు, సుంకాలు పెంచడం వల్ల, వ్యవసాయంపై ప్రభుత్వ ఖర్చు తగ్గడంవల్ల చిన్న రైతులు సేద్యం వదిలిపెట్టి వెళ్ళిపోవలసిన పరిస్థితులు నేడు ఏర్పడుతున్నాయి. ఇదంతా గ్రామీణ దారిద్ర్యాన్ని మరింత పెంచుతోంది. ఫలితంగా పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులు

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

ప్రగతిపథంలో కోడూరు మండల పరిషత్

కోడూరు మండలం, కృష్ణాజిల్లా



పూతబోయిన చిన వెంకటేశ్వరరావు, ఎం.పి.పి.

శ్రీమతి ఎం.పి. లలితబాయి, ఎం.డి.ఒ.

ఈ రెండు సంవత్సరములలో 66 కొత్త రోడ్ల నిర్మాణమునకుగాను రు.9,35,000/-లు ఖర్చు చేయుట జరిగినది. 19 రోడ్ల రిపేరుకుగాను రు.1,84,000లు ఖర్చు చేయుట జరిగినది. 11 ఒ.బి.బి. పథకం క్రింద పాఠశాలల భవనము నిర్మాణము జరిగినది. రు.16,50,000లు పాఠశాలల భవనములు రిపేరు చేయుట జరిగినది. మండల పరిధిలో మంచినీటి వసతి కలుగజేయుటకుగాను 15 బావులు రు.60,000లతోను మరియు 30 చేతి పంపులు రు.90,000లతో నిర్మాణము చేయుట జరిగినది. ఐ.ఆర్.డి.పి. యాక్షన్ ప్లాన్ క్రింద 168 లబ్ధిదారులకు రు.21,85,400లు లోన్స్ మంజూరు చేయుట జరిగినది. ఎస్.సి. సొసైటీ ద్వారా 68 మంది లబ్ధిదారులకు రు.4,07,500లు లోన్స్ మంజూరు చేయుట జరిగినది. ఎస్.సి. సొసైటీ ద్వారా సొంత రిక్షా పథకం క్రింద 10 రిక్షాలు రిక్షా కార్మికులకు రు.50,000లు ఖర్చు చేసి అందచేయుట జరిగినది.

మండల పరిధిలో మహిళలకు 163 డ్వాక్రా గ్రూపుల వారికి రు.23,50,000లు మ్యాచింగ్ గ్రాంట్‌గా డి.ఆర్.డి.ఎ. పథక సంచాలకుల వారు మంజూరు చేసియున్నారు. 4 డ్వాక్రా గ్రూపులు (45 మందికి) వారికి రు.2,28,000లు లోన్స్ మంజూరు చేసియున్నారు. 30 డ్వాక్రా వారికి 30 టి.వి. ఇచ్చారు. మహిళా మండలులకు 30 శాతం కంట్రిబ్యూషన్ పద్ధతిపై 25 మహిళా మండలులకు రు.68,150లతో 25 కుట్టు మిషన్లు సరఫరా చేసియున్నాము. 5 మహిళా మండలులకు రు.2,500లు నిలువ చేయు గ్రంథాలయ పుస్తకములు 30 శాతం కంట్రిబ్యూషన్ పద్ధతిపై సరఫరా చేసియున్నాము. మరియు 28 మహిళా మండలులకు రు.7,000లు 30 శాతం కంట్రిబ్యూషన్ పద్ధతిపై ఆర్థిక సహాయం అందజేయుట జరిగినది. రెండు డ్రస్ మేకింగ్ సెంటర్లు రు.21,000లు ఖర్చు చేసి నిర్వహించడమైనది. ఐదు మహిళా మండలుల నందు ఆరు నెలల పాటు నిర్వహించు పార్టు టైం కుట్టు సెంటర్లు నడిపించుట జరిగినది. సదరు మొత్తములను కోడూరు మండల పరిషత్ స్త్రీ మరియు శిశు సంక్షేమ నిధుల నుండి ఖర్చు చేయుట జరిగినది.

మండల పరిధిలో 684 మంది వృద్ధాప్య పెన్షన్ దారులకు నెల 1కి రు.75లు వంతున రు.7,85,295లు మొత్తం మరియు 30 మంది లబ్ధిదారులకు కుటుంబ సంక్షేమ పథకం క్రింద రు.1,50,000లు బందరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారు మంజూరు చేసిన మొత్తంను పంపిణీ చేయుట జరిగినది.

మండలపరిధిలో గలప్రాథమికోన్నత పాఠశాలలు 6, ప్రాథమిక పాఠశాలలు 31 కలవు. అందు బి.ఇడి ఉపాధ్యాయులు నలుగురు, సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు 102 మంది, తెలుగు పండితులు ఇరువురు, హిందీ పండితులు ఒకరు పనిచేయుచున్నారనియూ ఇంకనూ 25 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా యున్నవి.

ది 1.4.97 నుండి ది 31.7.97వరకు వివిధ రకముల అభివృద్ధి పనులపై రు.5,58,000లు ఖర్చు చేయుట జరిగినది. జన్మభూమి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని రు.24,60,000లతో 22 పనులు మండలం చేపట్టుట జరిగినది. 15% జె.ఆర్.వై. ఫండ్స్‌తో రు.57847ల ప్రతిపాదనలు తయారుచేసి పనులు చేపట్టడమైనది.

కోడూరు మండల పరిషత్ పాలకవర్గం

శ్రీ పూతబోయిన చినవెంకటేశ్వరరావు అధ్యక్షులు
శ్రీ తోట నాంచారయ్య ఉపాధ్యక్షులు
శ్రీమతి కొడాలి ఝాన్సీరాణి ఎం.పి.టి.సి. సభ్యురాలు
శ్రీ పాగోలు వెంకట శేషగిరిరావు ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీ దాసరి జోజి ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీ చిముటూరి శివనాగులు ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీ అప్పికట్ల వెంకటసుబ్బారావు ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీ కోట లక్ష్మీనారాయణ ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీ కాగితాల రాధాకృష్ణ ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీమతి పటమట వెంకటేశ్వరమ్మ ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీ మద్దాల బాలయ్య ఎం.పి.టి.సి. సభ్యులు
శ్రీమతి బడే రాజకల్యాణి ఎం.పి.టి.సి. సభ్యురాలు
శ్రీ అంద్రాజు శ్రీనివాసరావు ఎం.పి.టి.సి. సభ్యులు

ఇట్లు
పి.సిహెచ్. వెంకటేశ్వరరావు,
అధ్యక్షులు, కోడూరుమండలం

140

నూతన ఆర్థిక విధానాలకు నిరసన తెలుపుతున్నారు. కూలిరేట్ల కోసం, గిట్టుబాటు ధరలు, సబ్సిడీలకోసం పోరాడుతున్నారు.

పారిశ్రామిక రంగం

పారిశ్రామిక రంగం (1996 లెక్కలు)

	భారత్	చైనా
పారిశ్రామికాభివృద్ధి రేటు	8.6	12.76
విద్యుదుత్పత్తి (కోట్ల కిలోవాట్లు)	37,668	1,07,500
చమురు (కోట్ల టన్నులు)	5.5	.15.8
బొగ్గు (కోట్ల టన్నులు)	27	138
రైల్వే సరకుల రవాణా (కోట్ల జనాభా/కి మీ)	25,300	1,28,950
రైల్వే ప్రయాణీకుల రవాణా (కోట్ల జనాభా/కి.మీ.)	31,940 (1995)	33,570 (1996)
నౌకా రవాణా (లక్షల టన్నులు)	215.26	8,350
రోడ్డు రవాణా (సరుకులు) కోట్ల టన్నులు/కి మీ.)	35,000	50,000
రోడ్డు రవాణా(ప్రయాణీకులు)(కోట్లు జనాభ 1కి మీ)	1,50,000	50,600

పారిశ్రామికరంగంలో కూడా ఇటువంటి పరిస్థితే మనకు కనిపిస్తుంది. విదేశీ ప్రైవేటు పెట్టుబడులవల్లనే చైనా ఈనాడు ఈ అభివృద్ధి సాధిస్తోందని, భారతదేశంలోనూ, పశ్చిమదేశాల్లోనూ పలువురు వ్యాఖ్యాతలు వాదిస్తున్నారు. మన దేశం కూడా అలాగే విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరవాలని కోరుతున్నారు. కాని చైనా పారిశ్రామికరంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణలకు, విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచే విధానానికి మన దేశంలో ఈనాడు అమలుజరుపుతున్న నూతన ఆర్థిక విధానాలకు పోలికే లేదు. ఈ విషయంలో కూడా రెండు దేశాల మార్గాలు వేరు.

<u>చైనామార్గం</u> :- విప్లవం వచ్చేనాటికి చైనాలో షాంఘైవంటి తీర నగరాలు కొంతమేరకు పారిశ్రామికవంతమై వున్నాయి. మావో నాయకత్వంలో నవ చైనా ప్రభుత్వం ప్రభుత్వరంగంలో భారీ, కీలక పరిశ్రమలు నెలకొల్పింది. వాటిని కూడా వెనుకబడిన ప్రాంతాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ నెలకొల్పింది. గ్రామ స్వపరిపాలన వల్ల గ్రామీణ పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, గృహ నిర్మాణం పెద్దఎత్తున జరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రాథమిక సదుపాయాలు బాగా అభివృద్ధి చెందాయి. స్వావలంబన, స్వయం సమృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చింది. ప్రాథమిక దశలో సోవియట్ సాంకేతిక సహాయం చైనాకు తోడ్పడింది. 1980వ దశకం వచ్చేసరికి పరిస్థితి మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు సామ్రాజ్యవాదుల చేతుల్లో పోగుపడ్డాయి. మారిన పరిస్థితులకనుగుణంగా 1979లో డెంగ్‌సియావోపింగ్ నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక, పారిశ్రామికరంగాలలో సంస్కరణలు ప్రవేశపెట్టింది. విదేశాలకు తలుపులు తెరిచేవిధానం ప్రవేశపెట్టింది. చైనాలో సోషలిజం ప్రాథమిక దశలో వుంది కాబట్టి కొంతమేరకు ముఖ్యంగా ఉత్పత్తి పంపిణీ రంగంలో ప్రైవేటురంగం అభివృద్ధికి అవకాశం కల్పించడం, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులను ఉపయోగించుకొని ఆర్థిక వ్యవస్థను ఆధునికీకరించి ప్రజలందరి జీవనప్రమాణాలు పెంచడం, ఆవిధంగా వచ్చే శతాబ్దం మధ్య నాటికి చైనాను అభివృద్ధి చెందిన సోషలిస్టు దేశంగా తీర్చిదిద్దడం అంతిమలక్ష్యమని చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. దానికి అనుగుణంగానే అది చర్యలు చేపట్టింది. 1979-91 మధ్య తొలి దశలో చైనా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని తన షరతులమేరకు దక్షిణాది రాష్ట్రాలైన గువాంగ్‌డాంగ్, ఫ్యుజియాన్‌లలోకి అనుమతిచ్చింది. ఈ ప్రాంతాలకు ప్రతేక ఆర్థిక ప్రాంతాలు అని పేరుపెట్టింది. ఈ ప్రాంతాలలో విదేశీ సంస్థలకు కొంత భూమి 15 లేదా 20 ఏళ్ళకు లీజుకు ఇచ్చి విద్యుత్, రోడ్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలు సమకూర్చింది. ఆదాయాలపై పన్నులు మినహాయించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే పరిశ్రమలకు, కాలుష్యం కలిగించని పరిశ్రమలకు మాత్రమే ఇటువంటి సదుపాయాలు కల్పించింది. ఇక్కడ జరిగే ఉత్పత్తిలో 60 నుండి 100 శాతం వరకు విదేశాలకు ఎగుమతులు చేయాలన్న షరతుపైన, నిర్దిష్టకాలంలో ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు బదిలీచేసే షరతుపైన వాటికి అనుమతులు మంజూరుచేసింది.

ఇలా ప్రత్యేక ఆర్థిక మండలాలుగా ప్రకటించిన గువాంగ్‌డాంగ్, పుజియన్ రాష్ట్రాలు మకావో, తైవాన్, హాంగ్‌కాంగ్‌లకు చేరువలో వున్నాయి. ఇవన్నీ ఒకనాటి చైనా అంతర్భాగాలే. సోషలిస్టు చైనాను ఇబ్బందిపెట్టేందుకు సామ్రాజ్యవాదులు ఈ ప్రాంతాలకు పూర్తి సహాయ సహకారాలు అందించి పెట్టుబడిదారీ వ్యవస్థలను అభివృద్ధి చేశారు. ఈ ప్రాంతాలలోని పెట్టు బడిదారులంతా ప్రధానంగా చైనీయులే. 1979 నుండి 1991 వరకు ఈ ప్రాంతాలలో ఈ <u>పెట్టుబడిదారులైన చైనీయులనుండి పెట్టు బడులు ఆకర్షించేందుకు</u> చైనా ప్రభుత్వం కేంద్రీకరించింది. రెండో దశలో 1992 నుండి 1996 వరకు పెట్టుబడులను, విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని షాంఘై, షాంగ్‌డాంగ్, ఇతర తూర్పు కోస్తా పట్టణాలలోకి, రాజధాని బీజింగ్‌లోకి ఆహ్వానించింది. ప్రస్తుతం మూడోదశలో, వెనుకబడివున్న పశ్చిమప్రాంతాలకు, కేంద్రప్రాంతాలకు విదేశీ పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం వెళ్ళేందుకు ఏర్పాట్లుచేసింది. ఈ ఏడాది పెద్దఎత్తున ఆ ప్రాంతాలకు పెట్టుబడులు వెళుతున్నాయని వార్తలు వస్తున్నాయి.

మొదటి దశలో (1979-91 మధ్య) ప్రధానంగా ఎగుమతి ప్రాసెసింగ్ పరిశ్రమల్లోకి మాత్రమే పెట్టుబడులు ఆకర్షించింది. ఈ ఉత్పత్తులన్నీ ఎగుమతులకు ఉద్దేశించినవి మాత్రమే. ఈ ఎగుమతి ప్రాసెసింగ్ పరిశ్రమల కోసం ఉద్దేశించబడిన పరికరాలు, కార్యాలయాలు, ముడి పదార్థాలకు పన్నులు మినహాయించింది. దీన్ని అనుకూలంగా తీసుకొని హాంగ్‌కాంగ్, తైవాన్, మకావోలోని

పెట్టుబడి దారులు తమ వినియోగ వస్తు పరిశ్రమలను-ముఖ్యంగా జౌళి, చర్మ వస్తువులు, బొమ్మలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వినోదవస్తువుల పరిశ్రమలను గువాంగ్‌డాంగ్, ఫుజియన్‌లకు తరలించి అక్కడ జరిగే ఉత్పత్తులను ఎగుమతులు చేయడం ఆరంభించారు. ఈ కాలంలో అంటే 1979 నుండి 1991 వరకు 13 ఏళ్ళలో ఏడాదికి సగటున 250 కోట్ల డాలర్ల చొప్పున చైనాలోకి విదేశీ పెట్టుబడులు ప్రవేశించాయి. ఇవి డబ్బురూపంలో కాకుండా ప్రధానంగా యంత్ర పరికరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానం రూపంలో చైనాలోకి చేరాయి. దీనివల్ల చైనా విదేశీ వాణిజ్యం ముఖ్యంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. 1949లో చైనా విముక్తి నాటికి స్థూల జాతీయోత్పత్తిలో 9.89 శాతం ఉన్న విదేశీ వాణిజ్యం 1991 నాటికి 25.4 శాతానికి పెరిగింది.

1992 నుండి చైనాలోకి విదేశీ ఆధునిక పరిజ్ఞానం, పెట్టుబడుల రాక మరింత ఉధృతమైంది. 1992-96 మధ్య ఆరేళ్ళ కాలంలో ఏడాదికి 3000 కోట్ల డాలర్ల చొప్పున విదేశీ పెట్టుబడులు వచ్చి చేరాయి. ఒక్క 1996లోనే 4,000 కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. ఈ విదేశీ పెట్టుబడులతో చైనాలో ఆధునిక పరిశ్రమలు నెలకొల్పగా మరో వైపు ఇవి ఉత్పత్తి చేసే సరకులలో అత్యధిక భాగం ఎగుమతి చేయాలని చైనా షరతులు పెట్టినందున ఒకవైపు చైనా అంతర్గత మార్కెట్ రక్షింపబడుతూనే మరోవైపు దాని ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. 1996లో చైనా విదేశీ వాణిజ్యం 28,990 కోట్ల డాలర్లకు పెరిగింది. మన దేశ విదేశీ వాణిజ్యం కన్నా ఇది నాలుగురెట్ల కంటే ఎక్కువ. చైనా దిగుమతులు కన్నా ఎగుమతులు 1,230 కోట్ల డాలర్లు ఎక్కువ. మన దేశంలోనైతే చాలా కాలంగా ఎగుమతుల కన్నా దిగుమతులే ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుత మన విదేశీ వాణిజ్యలోటు 548 కోట్ల డాలర్లు.

చైనా సోషలిస్టు దేశం గనుక ఈ శీఘ్ర అభివృద్ధి ఫలితాలు ప్రజలందరికీ అందు బాటులోకి వస్తున్నాయి. చైనా కమ్యూనిస్టు పార్టీ ఈ దిశలో చర్యలు తీసుకుంటోంది. అయితే అక్కడ కూడా సంస్కరణలు కొన్ని అసమానతలను సృష్టించక పోలేదు. ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో చైనా ప్రజలందరూ ఒకేసారి అభివృద్ధి చెందడం సాధ్యం కాదని, తొలుత కొన్ని ప్రాంతాలు, కొంతమంది ప్రజలు అభివృద్ధి సాధించి తరువాత మిగిలిన ప్రాంతాల్లో, మిగిలిన ప్రజలు అభివృద్ధి సాధించడం జరుగుతుందని 1994లో చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభ పేర్కొంది. ప్రాథమిక సదుపాయాలు పుష్కలంగా ఉన్న కోస్తా ప్రాంతాలు తొలి దశలో అభివృద్ధి చెందిన తరువాత చైనా ప్రభుత్వం ఇప్పుడు ఒక క్రమ పద్ధతి ప్రకారం దేశ లోతట్టు ప్రాంతాలలోనూ, పశ్చిమ ప్రాంతాలలోనూ ప్రాథమిక సదుపాయాలు సమకూర్చుతోంది. అక్కడికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం అందేటట్లు చూస్తోంది. ఆ విధంగా ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించి దేశమంతా ఒకే మాదిరి అభివృద్ధి జరిగేందుకు ప్రభుత్వం ప్రస్తుతం చర్యలు తీసుకుంటోంది. అలాగే శీఘ్ర అభివృద్ధి మూలంగా చైనాలో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం అయిదున్నర కోట్ల మంది అంటే జనాభాలో 4.5 శాతం మంది పేదలున్నారు. వీరిలో అధికశాతం దుర్గమమైన మారుమూల ప్రాంతాల ప్రజలు. మూడేళ్ళలో వారందరినీ దారిద్ర్యరేఖ పైకి తెచ్చేందుకు చైనా ప్రభుత్వం నిధులు కుమ్మరిస్తోంది.

జనాభా (1994 లెక్కలు)

	భారత్	చైనా
1994లో జనాభా (కోట్లలో)	91.35	120.83
వార్షిక జనాభా పెరుగుదల రేటు 1960-94	2.2శాతం	1.8 శాతం
" 1994-2000	1.6	0.9
2000 సం॥నాటికి జనాభా అంచనా (కోట్లలో)	100.68	127.63
జననాల రేటు	26.3	17.2
మరణాల రేటు	8.7	7.4
సంతానోత్పత్తి రేటు	3.2	1.8
గర్భనిరోధక సాధనాల వాడకం (శాతం)	41	83
జనాభాలో శ్రామికుల శాతం	43	59
వయోజన శ్రామికులలో మహిళల శాతం	31	45
రోజుకు ఒక డాలరుకన్నా (సుమారు 36 రూపాయలు) కన్నా తక్కువ వేతనంతో నివసిస్తున్న పౌరుల (శాతం)	52.5	29.4
నిరక్షరాస్యుల శాతం	48	19
పేద ప్రజల సంఖ్య (కోట్లలో)	33.3	6.5
జనాభాలో పేదల శాతం	37	5.4
పట్టణ రిజిష్టర్డు నిరుద్యోగులు (కోట్లలో)	3.6	0.55
రిజిష్టర్డు నిరుద్యోగుల శాతం	10	3

చైనా గ్రామీణ ప్రజలందరికీ భూమి ఉండటం, గ్రామీణ పరిశ్రమలు విలసిల్లడం వల్ల ఒక వైపు భూమి మీద వచ్చే తిండిగింజలు, ఇతర ఆహార పదార్థాలు వారి ప్రాథమిక అవసరాలు తీరుస్తున్నాయి. మరోవైపు గ్రామీణ (టౌన్‌షిప్) పరిశ్రమలలో పనిచేయడం వల్ల వచ్చే అదనపు ఆదాయాలను ప్రజలు ఆధునిక వస్తువులు, సర్వీసుల కొనుగోలుకు వినియోగిస్తున్నారు. ఫలితంగా 120 కోట్ల జనాభాగల చైనా ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయింది. ఇంత పెద్ద మార్కెట్‌ను ఏ అంతర్జాతీయ పెట్టుబడిదారుడు వదులుకోడు గనుక చైనా ఎన్ని షరతులు విధించినా వాటిని అంగీకరించి విదేశీ పెట్టుబడిదారులు వస్తున్నారు. అందువల్ల చైనా అభివృద్ధికి విదేశీ పెట్టుబడులు తోడ్పడు తున్నాయన్న మాట వాస్తవమేగాని మౌలికంగా చైనా అంతర్గత మార్కెట్ లేదా ప్రజల కొనుగోలు శక్తి పెరగడం అతి కీలకమైన విషయమని మనం గమనంలో ఉంచుకోవాలి. గ్రామీణ పేదలకు భూమి పంచడం అనేది ఈ మార్కెట్ విస్తరణకు కీలకమైన అంశం.

ఇదీ చైనా అభివృద్ధి కథ. కానీ మనదేశంలో పరిస్థితి దీనికి భిన్నమైనది. ఎందుకంటే మన పాలక వర్గాలు మనదేశాన్ని మరో

శ్రీ చిర్లంచెర్ల చెంచయ్య
చైర్ పర్సన్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

మార్కాపురం మున్సిపాలిటీ

మార్కాపురం, ప్రకాశంజిల్లా

టి. మురళీ కృష్ణ గౌడ్ కమిషనర్
మార్కాపురం మున్సిపాలిటీ

1వ బ్లాకు	శ్రీ గాలం పుల్లయ్య
2వ బ్లాకు	శ్రీ బి.రామయ్య
3వ బ్లాకు	శ్రీ ఎ. కొండయ్య
4వ బ్లాకు	శ్రీ జి. పెద్దచెన్నారెడ్డి
5వ బ్లాకు	శ్రీమతి జి. లక్ష్మీదేవి
6వ బ్లాకు	శ్రీ ఎస్.ఎం. ఖుర్షీద్ అహమ్మద్‌గారు వైస్ ఛైర్మన్
7వ బ్లాకు	శ్రీ బి. వెంకటేశ్వర్లు
8వ బ్లాకు	శ్రీ ఆర్. మహబూబ్ సాహెబ
9వ బ్లాకు	శ్రీ కె. అల్లూరయ్య
10వ బ్లాకు	శ్రీమతి ఎస్.కె. జహరాబీ
11వ బ్లాకు	శ్రీ కె. బాలకోటేశ్వరరావు
12వ బ్లాకు	శ్రీమతి బి. గోవిందమ్మ
13వ బ్లాకు	శ్రీ ఎ. చెన్నయ్య
14వ బ్లాకు	శ్రీమతి వి. కామేశ్వరిదేవి
15వ బ్లాకు	శ్రీమతి ఎం. లక్ష్మీదేవి
16వ బ్లాకు	శ్రీమతి జి. సరోజిని దేవి
17వ బ్లాకు	శ్రీ సిహెచ్. చెన్నకేశవులు
18వ బ్లాకు	శ్రీ ఆరె రమణ
19వ బ్లాకు	శ్రీమతి బి. రాజ్యం
20వ బ్లాకు	శ్రీ బి.వి.సత్యనారాయణ
21వ బ్లాకు	శ్రీ సి.హెచ్. గాలెయ్య
22వ బ్లాకు	శ్రీ బి. చెన్నారెడ్డి
23వ బ్లాకు	శ్రీమతి ఎస్.కె. షాజాబీ
24వ బ్లాకు	శ్రీమతి పి. లక్ష్మీదేవి
కో-ఆప్షన్ మెంబరు	డాక్టర్ సంగా రంగనాయకులు
కో-ఆప్షన్ మెంబరు	శ్రీ ఐ. సోమశేఖరశెట్టి
	శ్రీ బూదాల ఆదాం మైనార్టీల కో-ఆప్షన్ మెంబరు

50వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలతో

జంకే వెంకటరెడ్డి, ఎం.ఎల్.ఎ.,

మార్కాపురం, ప్రకాశంజిల్లా.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

మార్కాపురం యూత్ సర్వీసు సొసైటీ

రి.నెం. 6/91, మార్కాపురం, ప్రకాశంజిల్లా



పెరుమాళ్ళ కాశీరావు
అధ్యక్షులు



డా॥ చెప్పల్లి కిషోర్‌శేఖర్‌రెడ్డి

గౌ॥ అధ్యక్షులు: సూరె వెంకటేశ్వర్లు   అధ్యక్షులు: పెరుమాళ్ళ కాశీరావు
ఉపాధ్యక్షులు: ఎం.వి.ఎస్. బాలయ్య, బోదనపు విజయరాఘవరెడ్డి
వ్యవస్థాపక కార్యదర్శి: డా॥ చెప్పల్లి కిషోర్‌శేఖర్‌రెడ్డి
సంయుక్త కార్యదర్శి: ఎస్.వి.ఎస్. శాస్త్రి సహాయ కార్యదర్శి: జి.కె.ఎల్. దాసరయ్య
కార్యనిర్వాహక కార్యదర్శి: ఆర్.కె.జె. నరశింహం
ప్రచార కార్యదర్శి: జి. ఈశ్వరరాజు,   కోశాధికారి: జి. నాగేశ్వరరెడ్డి

కన్వీనర్లు:	డైరెక్టర్లు:
కంచర్ల సాంబశివరావు	ఇమ్మడిశెట్టి సాంబశివరావు
సయ్యద్ సుభాని	సయ్యద్ బాషా హుస్సేన్
పి.వి. కృష్ణారావు	యక్కలి శ్రీనివాసరావు
కె.వి. నరసింహారావు	చల్లా ప్రసాద్
జి. రంగప్రసాద్	పరుచూరి రమేష్
పయిడిమర్రి వెంకటసుబ్బారావు	డి. శేషాచలం

గౌ॥ సలహాదారులు: శ్రీ సి.హెచ్. పి. వెంకటరెడ్డి.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

థెరిస్సా పబ్లిక్ స్కూల్

గొల్లపాలెం గట్టు క్వారి, వించిపేట,
విజయవాడ - 1, ఫోన్: 561197.

థెరిస్సా కాన్వెంట్ అండ్ హైస్కూల్

ఫైర్ స్టేషన్ ఎదురుగా, అల్లీనగర్, లంబాడీపేట
విజయవాడ - 9, ఫోన్: 561 166

థెరిస్సా ట్యుటోరియల్స్

ఫైర్ స్టేషన్ ఎదురుగా, అల్లీనగర్,
లంబాడీపేట, విజయవాడ - 9.

ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు
మరియు తెలుగు మీడియంలలో బోధన.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథంగా స్థాపించిన ఆయుర్వేదం నందు కేరళీయ పంచకర్మ చికిత్సలు చేయు వైద్యశాల ముఖ్యంగా షుగర్ వ్యాధి వుండి కాలియందు మానని పుండ్లకు, కీళ్ల నొప్పులు, సొరియాసిస్, తెల్లమచ్చలు, పక్షవాతం మరియు ఇతర దీర్ఘవ్యాధులకు పంచకర్మ చికిత్సల ద్వారా చికిత్స చేయబడును.
వ్యాధి పూర్తి వివరములతో ఉత్తరం ద్వారా తెలిపిన మందులు పోస్టు ద్వారా పంపగలవారము.

వివరాలకు:

చీఫ్ ఫిజిషియన్

పతంజలి యోగ ఆయుర్వేద హాస్పటల్ అండ్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్,

36-6-2, శిఖామణి సెంటర్ దగ్గర,
ప్రజాశక్తి నగర్, విజయవాడ - 520 010.
ఫోన్: 475532.

నేటి పొదుపు - రేపటి మదుపు
చిన్నమొత్తాల పొదుపు, ఆంధ్రప్రదేశ్

"విలువైన కాలం అంతకన్నా విలువైన మీ ఆదాయం" మీ అమూల్యమైన సమయంలో కొంత కేటాయించి, నేడు మీరు చేసే పొదుపు భవిష్యత్తులో ఆనందకరమైన జీవనానికి, అదనపు రాబడిలో ఇస్తుందో కొత్తమలుపు.

కిసాన్ వికాస్ పత్రం

- మీ పెట్టుబడి 5 1/2 సంవత్సరములలో రెట్టింపు అవుతుంది
- 2 1/2 ఏళ్ళ తర్వాత డబ్బు తీసుకొనే సౌకర్యం
- ఈ పత్రాలు రూ 100/- ,500/- ,1000/- , 5000/- , 10,000/- , 50,000/- ,విలువలలో లభిస్తాయి.
- పెట్టుబడిపై గరిష్ఠ పరిమితిలేదు
- ఋణసౌకర్యము
- నామినేషన్ సౌకర్యము కలదు.
- పన్ను మదింపు కోసం పన్ను నిర్ధారణ సంవత్సరము చివర, వడ్డీ లభించినట్లుగా పరిగణనలోనికి తీసుకొనబడును.

15 సంవత్సరంల ప్రజాభవిష్యనిధిఖాతా

- సంవత్సరానికి 12 శాతం వడ్డీ
- సంవత్సరంలో కనీస డిపాజిటు రు 100, గరిష్ఠ డిపాజిట్ రూ. 60,000/-
- 3 వ ఆర్థిక సంవత్సరం నుండి ఋణసౌకర్యం.
- 7 వ ఆర్థిక సంవత్సరం నుండి డబ్బు తీసుకొనే సౌకర్యం
- పెట్టుబడిపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 88 ప్రకారం పన్నురాయితీ.
- ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 10 ప్రకారం వడ్డీ పై పూర్తి పన్నురాయితీ.
- ఈ ఖాతాలోని నగదు జప్తు చేయబడదు.

జాతీయ పొదుపు పథకం - 1992.

- సాలుకు 11 శాతం వడ్డీ
- కనీస పెట్టుబడి 100/- గరిష్ఠ పరిమితి లేదు.
- ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 88 ప్రకారం డిపాజిట్ల పై పన్ను రాయితీ.
- వడ్డీ పైనకూడా ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 ఎల్ ప్రకారం రాయితీ కలదు

ఇందిరా వికాస్ పత్రం

- పెట్టుబడి 5 1/2 సంవత్సరములలో రెట్టింపు
- ఈ పత్రాలు రూ 200/- ,500/- ,1000/- , 5000/- , విలువలలో లభిస్తాయి. సగం ధరకే కొనవచ్చు.
- ధరఖాస్తు అవసరం లేదు
- బదిలీ సులభం
- ఋణసౌకర్యం కలదు.
- పన్ను మదింపు కోసం పన్ను నిర్ధారణ సంవత్సరము చివర, వడ్డీ లభించినట్లుగా పరిగణనలోనికి తీసుకొనబడును.

5 సంవత్సరముల పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్టు పథకం.

- కనీస డిపాజిట్ రూ.10/-
- 12.5 శాతం చక్రవడ్డీ
- నామినేషన్ సౌకర్యం
- రక్షిత పొదుపు సౌకర్యం
- వడ్డీ పై ఆదాయం పన్నుచట్టం సెక్షన్ 80 ఎల్.ప్రకారం పన్ను రాయితీ.
- మహిళ ఏజెంట్లు (ఎం.పి.కె.బి.వై.) మీ ఇంటి వద్దనే డిపాజిట్లు సేకరించి మీ ఖాతాలో జమచేస్తారు.

పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు:

- 1 సంవత్సరము 10.5 శాతం వడ్డీ
- 2 సంవత్సరము 11 శాతం వడ్డీ
- 3 సంవత్సరము 12 శాతం వడ్డీ
- 5 సంవత్సరము 12.5 శాతం వడ్డీ
- 3 నెలలకు ఒక సారి లెక్కకట్టి ప్రతి సంవత్సరము వడ్డీ చెల్లించబడుతుంది.
- వడ్డీపై సె 80 ఎల్ ప్రకారం ఆదాయపు పన్ను రాయితీ

జాతీయపొదుపు సర్టిఫికెటు (8వ విడుదల)

- 12 శాతం చక్రవడ్డీ
- కనీస డిపాజిట్ రూ. 100/-, గరిష్ఠ పరిమితిలేదు
- ఈ సర్టిఫికెట్లు రూ. 100/-, 500/- ,1000/- , 5000/-, 10,000/-, విలువలతో లభిస్తాయి.
- ఋణసౌకర్యం కలదు
- పెట్టుబడిపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 88 ప్రకారం పన్నురాయితీ.
- వడ్డీపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80ఎల్ ప్రకారం పన్ను రాయితీ.

పోస్టాఫీసు నెలసరి ఆదాయపథకం

- సంవత్సరం 13 శాతం వడ్డీ ప్రతి నెల చెల్లించబడును.
- 6 సంవత్సరముల తర్వాత 10 శాతం బోనస్.
- ఒక్కరే అయితే రూ.6000/-నుండి రూ. 2-04 లక్షల వరకు సంయుక్తంగా అయితే రూ. 4-08 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చును.
- పరిణితికి ముందుగానే డబ్బు తీసుకొనె సౌకర్యం.
- వడ్డీ పై ఆదాయం పన్ను చట్టం సెక్షన్ 80 ఎల్ ప్రకారం పన్ను రాయితీ.

దాసరి శ్రీనివాసులు ఐ.ఎ.ఎస్.
జిల్లా కలెక్టర్,
ప్రకాశంజిల్లా, ఒంగోలు.

80ఎల్ ప్రకారం

50th year of Independence
L.I.C.'s Contribution to Nation's Progress

It is a happy coincidence that L.I.C. is celebrating its 40th Anniversary along with our Nation's 50th year of Independence. L.I.C. came into existance for a purpose and during these four decades it displayed the expected concern for the social causes of the Nation.

L.I.C. invested 84.63% in public Sector, ensuring high security to the Policyholders' monies coupled with purposeful investments in Water Supply & Sewerage, Electricity generation and distribution, Road Transport and Public Housing apart from administering Social Security Schemes like LALGI, IRDP and RGLIS meant exclusively for the benefit of weaker sections of the society and rural masses.

L.I.C., over the years accumulated a mammoth Life Fund of Rs.72,780 crores. It contributed Rs.7,140 crores to the Government of India's 6th Five Year Plan, Rs.12,969 crores to 7th Five Year Plan and Rs.40,302 crores in the first four years of the 8th Five Years Plan.

L.I.C.'s penetration into classes and masses is fantastic and it is striving to give its best to the Nation.

Life Insurance Corporation of India

Divisional Office, Visakhapatnam.

50వ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో...

శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం, శ్రీకాళహస్తి

కాటేజీల నిర్మాణానికి సహకరించండి	నిత్యాన్నదాన పథకం
* దక్షిణ కాశిగా పేరు ప్రఖ్యాతలుగాంచిన శ్రీకాళహస్తిలోని కైలాసపర్వతాల్లో కాటేజీల నిర్మాణానికి సహకరించండి వంద కాటేజీల నిర్మాణంలో భాగస్తులై ఆధ్యాత్మికంగా పుణ్యం సంపాదించండి * లక్ష రూపాయల విరాళం అందించిన వారికి ఆలయంలో 30 రోజులు ఉచిత దర్శనం, అర్చనలు * 2.5 లక్షల విరాళం అందించిన వారికి వారి పేర కాటేజీ 60 రోజులు ఉచిత దర్శనం కాటేజీ సదుపాయాలు కల్పించబడుతుంది.	* శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు పరచబడుతున్న నిత్యాన్నదాన పథకానికి విరాళాలు పంపండి. 1116 నుండి భక్తులు ఎంతైనా ఇవ్వవచ్చు. * భక్తులు సొమ్ము బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై వచ్చు వడ్డీతో భక్తుల కోరిక మేరకు నిర్వహించి ఆ రోజు అర్చనలు జరిపి తీర్థప్రసాదాలు పంపబడుతుంది.

శ్రీ శివాజి

శ్రీకాళహస్తి ఆలయ ఇ.ఒ.

ధర్మకర్తల మండలి

కాండుగారి శ్రీరామమూర్తి

శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్

రైతు సోదరులారా!

ఉన్నతమైన ప్రత్తి దిగుబడుల కోసం
ఇవిగో ! రెండు ఉన్నతశ్రేణి ఉత్పాదనలు!

ఆగ్రోశక్తి
(యన్- ట్రయాకాంటనాల్)

మెటావిన్
(సూక్ష్మపోషక పదార్థం)

నిజమైన 'ఎన్' ట్రయాకాంటనాల్‌ను
అందించేది ఒక్క "ఆగ్రోశక్తి" మాత్రమే

ప్రత్తిపంటలో లోపించే సూక్ష్మపోషకాల
లోపాన్ని సరిదిద్ది, దిగుబడులను
పెంచుటకు "మెటావిన్" వాడండి.

తయారుచేయువారు : గ్రీన్‌మోర్ లాబొరేటరీస్
ప్లాట్ నెం. 8,9 సి.ఐ.ఇ. (గాంధీనగర్) బాలానగర్, హైద్రాబాద్ - 37.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అన్నారుగూడెం గ్రామపంచాయతీ, తల్లాడ మండలం

అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు

కీ॥ శే॥ దొడ్డా కృష్ణయ్య

శ్రీమతి దొడ్డా సరస్వతి
సర్పంచ్

శ్రీమతి సుంకర ధనమ్మ
ఉపసర్పంచ్

శ్రీమతి దొడ్డా సరస్వతి : సర్పంచ్
శ్రీమతి సుంకర ధనమ్మ : ఉపసర్పంచ్
వార్డు మెంబర్లు:
శ్రీ గోనా శ్రీనివాసరావు
శ్రీ బొంతు కృష్ణయ్య (లేటు)
శ్రీ గోవింద శ్రీనివాసరావు
శ్రీ కొత్తపల్లి బుచ్చాలు
శ్రీ పూర్ణకంటి కృష్ణయ్య
శ్రీ కోవెల కృష్ణయ్య
శ్రీమతి కొమ్మినేని సరోజిని
శ్రీమతి యుచ్చింతాల తిరుపతమ్మ
శ్రీమతి కటుకూరి నాగరత్నమ్మ
శ్రీ గొడ్ల చిన్న నర్సింహారావు
శ్రీ పాలెపు కృష్ణయ్య
శ్రీ బీరెల్లి రాములు (గుమస్తా)

50

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

శ్రీ నారాచంద్రబాబునాయుడు

ముఖ్యమంత్రి



జేష్ట రమేష్ బాబు

ఎం.ఎల్.ఎ.మైలవరం

జననీజన్మభూమిశ్చ - స్వర్గాదపి గరీయసి

మనకు స్వాతంత్ర్యం వచ్చి ఆగష్టు 15కు 50 సంవత్సరములు పూర్తి అయినవి. స్వాతంత్ర్య సముపార్జన కోసం ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. అయితే స్వాతంత్ర్యం కోసం మహోన్నత త్యాగాలను చేసిన ఆ మహానుభావుల ఆశయాలను మాత్రం ఈనాటికి మనము సాధించలేకపోయాము. నాటినుండి ,నేటి వరకు పాలకులు కేవలం రాజకీయ కాలక్షేపం, జరుపుతుండగా ఈసమయంలో దేశ సమగ్రతకు, లౌకికతత్వానికి ముప్పువచ్చే ప్రమాదం ఏర్పడింది. ఈ సందర్భంగా దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నేటి యువతరం రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలిచేందుకు "జననీ జన్మభూమిశ్చ" అన్న సూక్తిని సార్థకం చేస్తూ తెలుగునేల మీద పుట్టిన ప్రతిమనిషి తన జన్మభూమి రుణం తీర్చుకొనే విధంగా యువ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు గారి సారథ్యంలో ఆహోరాత్రులు శ్రమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రయత్నంలో భాగంగా జన్మభూమి మహోద్యమంలో భాగస్వాములు కండి.

కలసిశ్రమిద్దాం..... ప్రగతి సాధిద్దాం

పేదరికం, నిరుద్యోగం సమస్యలను రూపుమాపి సుఖ సంతోషాలతో విరజిల్లాలనికోరుతూ

సదా మీ సేవలో....

జేష్ట రమేష్ బాబు,

శాసన సభ్యులు, మైలవరం,

కృష్ణాజిల్లా.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతిపథంలో భీమవరం పురపాలక సంఘము

భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా



శ్రీ గ్రంథి వెంకటేశ్వరరావు
చైర్ పర్సన్,
భీమవరం పురపాలక సంఘము

శ్రీ సి.హెచ్.ఎల్. నరసింహరాజు
వైస్ చైర్‌పర్సన్
భీమవరం పురపాలక సంఘము

1991 సంవత్సరము జనా౹ా లెక్కల ప్రకారము 1,21,314 జనాభా కలిగి 25.67 చ॥కి.మీటర్ల వైశాల్యముతో స్పెషల్ గ్రేడు పురపాలక సంఘముగా భీమవరం పట్టణము అభివృద్ధి చెందియున్నది.

(1) మంచినీటి సరఫరా : - ఈ పురపాలక సంఘములో రక్షిత నీటి సరఫరా పథకము 1974 సం॥లో ప్రారంభించబడి రోజుకు 15 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయబడినది పెరుగుతున్న జనాభా అవసరములను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమువారు 185.16 లక్షల అంచనాగల మంచినీటి సరఫరా మాస్టర్‌ప్లాన్ పథకము 1990 సంవత్సరమునకు మంజూరు చేసియున్నారు. ఈ పథకము క్రింద నిర్మాణముకాబడిన రెండవ ఫిల్టరేషన్‌ప్లాంటు పనిచేయుచున్నందున ప్రస్తుతము పట్టణమునకు 2.5 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయబడుచున్నది. ప్రస్తుతము పట్టణమందు 6288 యిం. కుళాయిలు 535 పబ్లిక్ కుళాయిలు కలవు.

(2) రోడ్లు నిర్వహణ : - 1993-94 సంవత్సరము నుండి 1996-97 సంవత్సరము వరకు గల కాలములో రు. 74.70 లక్షలు ఖర్చుచేసి 10.275 కిలో మీటర్ల పొడవుగల రోడ్లను అప్‌గ్రేడు చేయుట, కొత్త రోడ్లు నిర్మించుట జరిగినది.

(3) మురుగునీటి పారుదల : - 1993-94 సంవత్సరమునుండి 1996-97 ల వరకుగల కాలములో రు. 14.54 లక్షలు ఖర్చుచేసి 7.751 కిలో మీటర్ల పొడవుగల పట్టణములోని వివిధ డ్రెయిన్ల నిర్మాణము, రిపేర్లు చేయించుటయేగాక పట్టణ నడిబొడ్డులో వున్న పాత యనమదుర్రు మురుగు మిగిలిన మురుగు కాలువల పూడిక తీయు పనిని చేపట్టి పూర్తి చేయడమైనది.

(4) విద్యుద్దీపములు : - పట్టణములో 2290 ట్యూబులైట్లు, 496 మెర్క్యూరీ దీపములు 206 సోడియం దీపములు నిర్వహించబడుచున్నవి.

(5) పాఠశాల భవన నిర్మాణము : - 1996-97 సంవత్సరములో సుమారు 10 లక్షల రూపాయల అంచనా ఖర్చుతో 3 పాఠశాల భవనములు అనగా అబ్దుల్‌కలామ్ అజాద్ పాఠశాల, ఎ.బి.అం. ఎం. పాఠశాల అదనపు గదులు నిర్మాణము అంబేద్కర్ నగర్‌లో పాఠశాల భవనము నిర్మించుట జరిగినది.

(6) నియోజకవర్గ అభివృద్ధి పనులు : - 1995-96 మరియు 1996-97 సంవత్సరములకుగాను 6.75 లక్షల రూపాయలు అంచనా ఖర్చుతో వివిధ ప్రదేశములలో రోడ్లు, నీటి సరఫరా పైపులైన్లు, మరుగుదొడ్లు, ముస్లిం కమ్యూనిటీహాలు మొదలగు పనులు చేపట్టబడినవి.

(7) మార్కెట్లు అభివృద్ధి : - 1996-97 సంవత్సరములో సుమారు 8 లక్షల రూపాయల ఖర్చుతో బుధవారం మార్కెట్టు అభివృద్ధి చేయుట జరిగినది.

(8) నెహ్రూ రోజ్‌గార్ యోజన యితర ఋణపథకములు (సుమీ) :-

నెహ్రూ రోజ్‌గార్ యోజనా, సుమీ పథకము క్రింద యిప్పటివరకు 958 యూనిట్లు మంజూరుకాబడినవి యింకనూ సుమారు 200 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఋణ సదుపాయము చేయుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.

ట్రైనింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం క్రింద కుట్టుమిషన్లు మంజూరు చేయబడినవి 1996-97 సంవత్సరమునకు కంప్యూటర్ శిక్షణ యిచ్చుటకుగాను 40 లబ్ధిదారులను ఎంపికచేసి, మంజూరు నిమిత్తం జిల్లా కలెక్టర్ వారికి పంపుట జరిగినది. ఇంకనూ 120 వరకు కంప్యూటర్ శిక్షణ యిచ్చుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి.

(9) ప్రజలవద్దకుపాలన : - అన్ని దశలలోనూ ప్రజలవద్దకు పాలన కార్యక్రమము నిర్వహించబడినది. సదరు కార్యక్రమము 9488 విజ్ఞాపన పత్రములు ప్రజల వద్దనుండి అందగా 3459 విజ్ఞాపన పత్రములు పరిష్కరించడమైనది. మిగిలిన వాటిపై సత్వర చర్యలు గైకొనబడుచున్నవి. ఈ కార్యక్రమము క్రింద 1250 మొక్కలు వివిధ ప్రదేశములలో నాటుట ది. 7.8.97 తేదీనాటికి జరిగినది.

(10) జాతీయ వృద్ధాప్యపు పింఛను : - ఈ పురపాలక సంఘము ద్వారా పట్టణములోని 500 మందికి వృద్ధాప్యపు పింఛను దారులకు ప్రభుత్వము వారి మంజూరు ప్రకారము నెల 1కి రు. 75/-లు చొ॥న ది. 15.8.95 నుండి చెల్లించుట జరుగుచున్నది.

(11) జాతీయ కుటుంబ ప్రయోజనము : - ఈ పథకములో 1996-97 సంవత్సరములో ప్రమాదవశాత్తు చనిపోయినవారికి రు. 10 వేల రూపాయలు చెల్లించుట జరిగినది.

(12) మెటరిటీ బెనిఫిట్ స్కీము :- ఈ పథకము క్రింద ది. 15.8.95వ తేదీ నుండి గర్భిణీ స్త్రీలకు ఒక్కొక్కరికి రు. 500/-లు చొ॥న 211 మందికి చెల్లించుట జరిగినది

చైర్‌పర్సన్, మున్సిపల్ కౌన్సిలు
భీమవరం పురపాలక సంఘము.

కమిషనరు, ఇన్‌ఛార్జ్,
భీమవరం పురపాలక సంఘము.

మార్గంలో తీసుకు పోదలచుకున్నారు.

భారత్ మార్గం :- స్వాతంత్ర్యానంతరం మన పాలకులు భూస్వామ్య విధానాన్ని రద్దు చేయకుండానే దానిపై పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించ దలచుకున్నారు. భూ సంస్కరణలు అమలు జరవకపోవడం వల్ల విస్తారమైన గ్రామీణ పేదల పరిస్థితి స్వాతంత్ర్య తరువాత 50 ఏళ్ళకు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. ఈ అర్థశతాబ్ది అభివృద్ధి ఫలాలు మనదేశంలో పై స్థాయిలోని 15 నుండి 20 శాతం ప్రజలకు అందాయి. ధనిక రైతులు, కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు, ఉన్నతాధికార వర్గం, కాంట్రాక్టర్లు, చిన్న చిన్న వ్యాపారులు వీరే మన దేశంలో మార్కెట్. స్వాతంత్ర్యం వచ్చేటప్పుడు టాటా, బిర్లాల ఆస్తులు 100 కోట్ల రూపాయలుండగా 1994 నాటికి అవి 84,000 కోట్లకు పెరిగాయి. గుత్త పెట్టుబడిదారుల ఆస్తులు వందల వేల రెట్లు పెరిగాయి. మరో వైపు నేటికీ దేశంలో దాదాపు 36 కోట్ల మంది వరకు ప్రజలు నిష్ట దారిద్ర్యంలో మ్రగ్గుతున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తు వినియోగానికి దూరంగా ఉండటం వల్ల మనదేశం పారిశ్రామికంగా ముందుకు దూసుకు వెళ్ళలేక పోయింది. మార్కెట్లు విస్తరించక పోవడంతో మన పాలక వర్గాలు స్వాతంత్ర్యనాంతరం అనేక సంక్షోభాల నెదుర్కొన్నాయి. ప్రతి పదేళ్ళకొకసారి వచ్చే సంక్షోభాలను ప్రజల మీదికి నెట్టివేయడానికి వారు ప్రయత్నించిన ప్రతిసారీ ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ప్రజా ఉద్యమాలు ఉధృతమవుతున్నాయి.

మహిళాభివృద్ధి (1994 లెక్కలు)

	భారత్	చైనా
శ్రామికుల్లో మహిళల శాతం	31	45
మహిళల ఆయుఃప్రమాణం (సం॥)	61.4	71
వయోజన మహిళల్లో అక్షరాస్యత	36	71
ఆదాయంలో మహిళల వాటా	26	38
వైద్య సహాయంతో జరిగే కాన్పులు (శాతం)	34	84
ప్రతి లక్ష ప్రసవాలకు తల్లుల మరణం	570	95
మహిళా అధికారులు మేనేజర్లలో (శాతం)	2	12
వృత్తి నిపుణులలో (శాతం)	21	45
క్లర్కులు (శాతం)	-	39
సర్వీసు రంగాల ఉద్యోగాలలో (శాతం)	-	52
మహిళల సంతానోత్పత్తి రేటు (సగటున మహిళకు జన్మించే సంతానం)	3	1

ఈ సంక్షోభం మూలంగానే మన ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. ఈ అప్పుల ఊబి విదేశీ మారక ద్రవ్య నిల్వల సంక్షోభం సృష్టించింది. ఈ సంక్షోభం నుండి బయట పడటం కోసం మన ప్రభుత్వం ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకులను ఆశ్రయించాల్సి వచ్చింది. ఫలితంగా వారి షరతులకు తలవొగ్గి, వారి ప్రయోజనాలమేరకు దేశాన్ని విదేశీ సంస్థలకు విదేశీ పెట్టుబడులకు తెరవాల్సిన దుర్గతి పట్టింది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు వందల కోట్ల ఆస్తి పరులుగా ఉన్న గుత్త పెట్టుబడిదారులకు పెద్ద పెద్ద పరిశ్రమలు నెలకొల్పడానికి శక్తిలేక పోయింది. కీలక రంగాలలో ప్రభుత్వ (ప్రజల) ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ప్రభుత్వ రంగ సంస్థలు స్థాపించారు. ఈ సంస్థలను ఆలంబనగా చేసుకొని తమ వ్యాపారాలను, వాణిజ్యాలను పెంచుకొని ఈనాడు వేలాది కోట్ల రూపాయలకు పడగలెత్తారు. ఆ ధన రాశులతో నేడు ప్రభుత్వ రంగాన్ని కొనేయదలచుకున్నారు. అందుకే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించడానికి వారి ప్రభుత్వం తహతహలాడుతోంది. విదేశీ బహుళజాతి సంస్థలతో మన గుత్త పెట్టుబడిదారులు మిలాఖత్ అయి ఈ దేశ ప్రజలను నిరాఘాటంగా మరింత నగ్నంగా దోచుకునేందుకూ, విదేశీ మార్కెట్లలోకి ఎగబడేందుకూ ప్రయత్నిస్తున్నారు. నూతన ఆర్థిక విధానాల పేరుతో ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలన్నీ కూడా ఈ స్వదేశీ, విదేశీ గుత్త సంస్థల ప్రయోజనాలు నెరవేర్చేందుకే. ఇవి విస్తారమైన ప్రజలను మరింత నిరుద్యోగానికీ, దారిద్ర్యానికీ, మానసిక వేదనకూ గురి చేస్తున్నాయి. వారి జీవన ప్రమాణాలను కుదించివేస్తున్నాయి. ఈ దిశలో ఆరేళ్ళ నూతన ఆర్థిక విధానాల ఫలితాలు మనం చూశాం. ఇవి ఇలాగే సాగితే పరిస్థితి ముందు ముందు మరింత దుర్భరమవుతుంది.

చైనాలో సంస్కరణలకూ, భారత్‌లో నూతన ఆర్థిక విధానాలకూ తేడా ఇదీ.

విద్య - వైద్యం (1994 లెక్కలు)

	భారత్	చైనా
నిరక్షరాస్యులు	48	19
వెయ్యిమందికి శాస్త్రవేత్తలు-సాంకేతిక నిపుణులు	0.1	0.3
స్థూల జాతీయోత్పత్తిలోవిద్యపై ఖర్చు (శాతం)	3.8	2.6
స్థూల జాతీయోత్పత్తిలో ఆరోగ్యంపై ఖర్చు (శాతం)	1.3	2.1
ఒక్కో నర్సుకు జనాభా	3,333	1200
ఒక్కో డాక్టరుకు జనాభా	2,436	86
ప్రతి లక్షమందిలో మలేరియా వ్యాధిగ్రస్తులు	241.6	57
ప్రతి లక్ష మందిలో క్షయవ్యాధిగ్రస్తులు	122	30.1
శిశుమరణాలు (శాతం)	7.4	4.3
ఆయుఃప్రమాణం (సం॥)	61	70.8

చైనాలో ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని కష్టజీవుల ప్రభుత్వం. అందుకే అక్కడ ప్రజలందరి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సంస్కరణలు అమలు జరుపుతున్నారు. సంస్కరణల వల్ల జరిగే అభివృద్ధి ఫలితాలు ప్రజలందరికీ అందుతున్నాయి. అందుకే అక్కడ ప్రజలు వాటిని ఆమోదిస్తున్నారు, ఆహ్వానిస్తున్నారు. →

50

With Best Compliments From

THE ANDHRA PRADESH PAPER MILLS LTD

Corporate Office:
501-509, V FLOOR,
SWAPNALOK COMPLEX
92/93, S.D. ROAD,
SECUNDERABAD:500 003.

Regd. Office & Factory:
RAJAHMUNDRY : 533 105
East Godavari District
Andhra Pradesh.

Telephones:
813715/813625/812671
Telex: 0425-6519 APMH IN
Grams: APIMILL
Fax: 91-842-822717

Telephones:
71831 to 38
74380, 74389
Telex: 0474 202 APPM IN
Grams: PAPERMILL
Fax: 91-883-61764.

మనదేశంలో ఉన్నది పెట్టుబడిదారులు, భూస్వాముల ప్రభుత్వం. ఇక్కడ నూతన ఆర్థిక విధానాలు ఈ పాలక వర్గాల ప్రయోజనాలకు ఉద్దేశించినవి. విస్తారమైన ప్రజానీకానికి హానికరమైనవి. అందుకే ఇక్కడ ప్రజలు వీటిని నిరసిస్తున్నారు, తిరస్కరిస్తున్నారు. నూతన ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చాక మనదేశంలో నాలుగుసార్లు సార్వత్రిక సమ్మెలు జరిగాయి. నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన పార్టీని ప్రజలు ఘోరంగా ఓడించారు. ఆ విధానాలను ప్రతిపాదించిన నాయకులను చెత్తబుట్టలోకి నెట్టేశారు.

చైనాలో నేటికీ 90 శాతం పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో లేదా సమష్టి రంగంలో ఉన్నాయి.అక్కడ సంస్కరణలను దేశ ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతస్థాయికి పెంచడానికి ప్రభుత్వం వినియోగించుకుంది. కాని మనదేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడులు ఎక్కడా ఆధునిక పరిశ్రమలను నెలకొల్పలేదు. ఇక్కడ సంస్కరణలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా తగ్గించి వేస్తున్నాయి. అందుకే 1990కి ముందు నాటితో పోలిస్తే మన దేశంలో దారిద్ర్య రేఖకు దిగువనున్నవారి సంఖ్య నేడు పెరిగింది. చైనాలో 1990 నాటికి, ఈనాటికి ప్రజల జీవన ప్రమాణాలు అనూహ్యమైన వేగంతో పెరిగాయి.

చైనాలో నేటికీ 90 శాతం పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో లేదా సమిష్టి రంగంలో ఉన్నాయి. చైనా ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచిన మేరకు ఆ దేశంలోకి విదేశీ పెట్టుబడులు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం వచ్చాయి. దేశాన్ని పారిశ్రామికవంతం చేయడానికి, వాటిని ఆధునీకరించడానికి తద్వారా దేశ ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతస్థాయికి పెంచడానికి ప్రభుత్వం వినియోగించుకుంది. కాని మనదేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడులు ఎక్కడా ఆధునిక పరిశ్రమలను నెలకొల్పలేదు. అత్యధిక విదేశీ పెట్టుబడులు ఈదేశంలో పెద్ద జూదగృహమైన స్టాక్ మార్కెట్‌లో షేర్లు కొనే రూపంలో వస్తున్నాయి. అంటే ఈ పెట్టుబడుల వల్ల దేశానికి దమ్మిడీ ప్రయోజనం లేదన్నమాట. దేశంలోకి వచ్చే కొద్దిపాటి పెట్టుబడులు కూడా ఈ దేశంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి కాకుండా ఉన్న స్వదేశీ పరిశ్రమలను స్వాధీనం చేసుకోవడానికి వస్తున్నాయి. కోకోకోలా వచ్చి మనదేశంలోని పార్లే కంపెనీని మింగేసిన ఉదంతం దీనికి ఒక మంచి ఉదాహరణ. ఇక్కడకు వస్తున్న కొద్దిపాటి విదేశీ పెట్టుబడులు ఉన్న మార్కెట్లను మింగేయడం మినహా కొత్త మార్కెట్‌ను సృష్టించడం లేదు. మారుతీల స్థానంలో 'సీలో' కార్లు దిగుమతి అయినంత మాత్రాన ఇక్కడ ప్రజలకు ఒనగూడే ప్రయోజనం ఏమీలేదు. అదనంగా వచ్చే అభివృద్ధి, ఉపాధి ఏమీలేదు. అంకుల్ చిప్స్ వచ్చి మన దేశవాళీ బంగాళాదుంపల చిప్స్‌కంపెనీలను దివాళా తీయిస్తే మనకు మిగిలేది నిరుద్యోగం, దారిద్ర్యమే మినహా వచ్చే లాభమేమీలేదు. ఆ విధంగా విదేశీ పెట్టుబడులు ఇక్కడ కొద్ది మంది గుత్త సంస్థలతో మిలాఖత్ అయి వారి లాభాలను మరి కొంత పెంచవచ్చునేమోగాని దేశవాళీ పరిశ్రమల మూతవల్ల విస్తారమైన ప్రజలను నిరుద్యోగానికి గురిచేస్తున్నాయి. అలాగే సంస్కరణల పేరుతో మన ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను దెబ్బతీసి లక్షల సంఖ్యలో కొత్త నిరుద్యోగ సైన్యాన్ని సృష్టిస్తోంది. విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. మొత్తంగా ఈ విధానాలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా తగ్గించి వేస్తున్నాయి. అందుకే 1990కి ముందు నాటితో పోలిస్తే మన దేశంలో దారిద్ర్య రేఖకు దిగువనున్నవారి సంఖ్య నేడు పెరిగింది. అదే చైనాలో 1990 నాటికి, ఈనాటికి ప్రజల జీవన ప్రమాణాలు అనూహ్యమైన వేగంతో పెరిగాయి.

చైనా అభివృద్ధి మార్గానికీ, భారత్ అభివృద్ధి మార్గానికీ- చైనా సంస్కరణలకూ, భారత్ సంస్కరణలకూ తేడా ఇది. ఈ తేడాలను చెప్పకుండా భారతదేశంలో సంస్కరణలు అమలు జరిపితే చైనా మాదిరిగా అభివృద్ధి చెందుతామని చెప్పడమంటే ప్రజలను వంచించడం, పెట్టుబడిదారుల కొమ్ముకాయడం తప్ప మరొకటి కాదు. సోషలిజం యొక్క గొప్పతనాన్ని ప్రజలు అర్థం చేసుకోకుండా గందరగోళ పరిచే కుట్ర ఈ ప్రచారం వెనుక దాగి వుంది. అయితే వీరెన్ని కుట్రలు చేసినా, ఎంతగా వక్రీకరణలు సాగించినా నూతన ఆర్థిక విధానాల పట్ల ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తినీ, నిరసననూ అడ్డుకోలేరు. నూతన ఆర్థిక విధానాలను తుదకంటా తిప్పికొట్టి దేశాభివృద్ధిని ప్రజాహిత మార్గంలో పెట్టడమే స్వర్ణోత్సవాల సందర్భంగా దేశభక్తులందరి కర్తవ్యంగావాలి.

- ఎస్. వెంకట్రావు

With Best Complements From

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ
సంబరాల్లో భాగంగా రండి!
ఆయిల్‌ఫామ్ పెంచండి
అధిక దిగుబడులు పొందండి!!

రీజనల్ మేనేజర్

PALMTECH
INDIA LIMITED

ఇతర వివరములకు :

పామ్‌టెక్ ఇండియా లిమిటెడ్

14-133, ఎస్.ఆర్.కె.టి. బిల్డింగ్స్
ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా
మోరంపూడి రోడ్
రాజమండ్రి - 533103
ఫోన్ : 68212
ఫ్యాక్స్ : 0883 - 68150

50 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

శ్రీ కలకపల్లి సూర్యారావు
పెద్దాపురం, తూ॥గో॥జిల్లా

హోటల్ శ్రీ వెంకటేశ్వర

మరియు

శ్రీ వెంకటేశ్వర లాడ్జి

మెయిన్ రోడ్, పెద్దాపురం - 533 437, తూ॥గో॥జిల్లా

ప్రో॥ శ్రీ కలకపల్లి సూర్యారావు

స్వాతంత్ర్యస్వర్ణోత్సవ శుభాకాంక్షలు

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో రైతాంగం పాల్గొని రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా రైతు సోదరులందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

చల్లా వెంకట్రామయ్య, ఉపాధ్యక్షులు
తెలుగు రైతు (తూ॥గో॥ జిల్లా),
మాజీ సభ్యులు
నేచురల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
ఫోన్ : 78887 - రాజమండ్రి

ఓవైపు ఘర్షణ-మరోవైపు రాజీ

భారత బూర్జువావర్గం-విదేశీ పెట్టుబడులు

-గుడిపూడి విజయరావు

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి ఐదు దశాబ్దాలు పూర్తయ్యాయి. బ్రిటిష్‌వారి పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశమంతా ఒక్కటయి సాధించుకున్నది ఈ స్వాతంత్ర్యం. పరాయి పాలన అంతం అయితే మనల్ని మనమే పరిపాలించుకుంటామని తమ స్థితిగతులు మెరుగవుతాయని, ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, నీడలేమి లాంటివి అదృశ్యమవుతాయని ప్రజలందరూ, ముఖ్యంగా సాధారణ ప్రజలు ఆశపడ్డారు. ఆ ఆశతోనే స్వాతంత్ర్యోద్యమంలో ఉవ్వెత్తున పాల్గొన్నారు.

కాని స్వాతంత్ర్యానంతర పరిస్థితి ఏమిటి? సాధారణ ప్రజనీకపు ఆశలు అడియాసలుగానే మిగిలిపోయాయి. ఈ ఐదు దశాబ్దాల కాలంలో సంపన్నులుగా వున్న కొద్దిమంది అతి సంపన్నులుగా మారిపోయారు తప్ప పేద ప్రజల స్థితిగతులలో చెప్పుకోదగిన మార్పు మాత్రం రాలేదు. దీనికి కారణమేమిటి? భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది గాని, ఆ తర్వాత అధికారాన్ని చేపట్టిందిగాని భారత బూర్జువా వర్గమే. స్వాతంత్ర్య భారతదేశంలో రాజ్యాధికారం భారత బూర్జువావర్గం చేతుల్లోకి వెళ్ళింది. అంతేకాదు భారత గుత్త పెట్టుబడిదారీ వర్గం నాయకత్వస్థానంలో వున్నది. స్వాతంత్ర్యానంతరం పెట్టుబడిదారీ పంథాలో సాగిన అభివృద్ధి పెట్టుబడిదారుల, ముఖ్యంగా గుత్త పెట్టుబడిదారుల ఆస్తులను రెట్లకు రెట్లు పెంచింది. ఉదాహరణకు భారతదేశంలో అతిపెద్ద గుత్తసంస్థ తాతాల ఆస్తులు 1951లో రు.150 కోట్లు వుండగా 1990 నాటికి అది రు.8,500 కోట్లకు పెరిగాయి. ఆ తర్వాత బిర్లాల ఆస్తులు ఇదే కాలంలో రు.50 కోట్ల నుండి రు.8,350 కోట్లకు పెరిగాయి. అలాగే థాపర్లు, సింఘానియాలు, మఫత్‌లాల్‌లు, బజాజ్‌లు, ఇటీవలికాలంలో రిలయన్స్‌లు తమ ఆస్తులను వేలకోట్లకు పెంచుకున్నారు.

జవహర్‌లాల్‌నెహ్రూ సోషలిజం పేరు చెప్పినా, ఇందిరాగాంధీ గరీబీ హఠావో అన్నా, రాజీవ్‌గాంధీ బేకారీ హఠావో అన్నా వీరంతా బూర్జువావర్గపు ముఖ్యంగా బడా బూర్జువా వర్గపు ప్రతినిధులుగానే పరిపాలన సాగించారు. ఈ వర్గ సారూప్యతతోనే వారు బూర్జువా వర్గంతో ఎంతో సన్నిహిత సంబంధాలు కలిగివుండేవారు.

ఉదాహరణకు నెహ్రూ, బజాజ్ కుటుంబాలు ఎంతో సన్నిహితంగా వుండేవి. కమలనాయన్ బజాజ్, ఇందిరాగాంధీలు కొద్దిపాలంపాటు ఒకే స్కూల్లో చదువుకున్నారు కూడా. కమలానాయక్ బజాజ్‌కు కుమారుడు పుడితే నెహ్రూగారిని పేరు పెట్టమని అడిగారట. ఆయన రాహుల్ అని పేరు పెట్టారు. ఈ పేరు తనబిడ్డకు పెట్టుకోవాలని అనుకున్నాంగదా అని ఇందిరాగాంధీకి కొంచెం కోపం వచ్చింది. ఇందిరా గాంధీ కుమారుడికి రాజీవ్ అని పేరుపెట్టారు. కానీ ఆ తర్వాత రాజీవ్‌గాంధీ కుమారునికి రాహుల్ అని, రాహుల్ బజాజ్ కుమారుడికి రాజీవ్ అని పేర్లు పెట్టుకున్నారు. వ్యక్తిగతంగా సైతం బూర్జువా వర్గానికి, ప్రభుత్వాధినేతలకు మధ్య ఎంతటి సన్నిహిత సంబంధాలుండేవో ఈ ఉదంతం తెలియచేస్తున్నది.

అలాగే ఆర్.పి. గోయంకా ఇందిరాగాంధీకి వీరభక్తుడు. ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ ఓడిపోతుందని ఖచ్చితంగా తెలిసినప్పటికీ, ఓడినా గెలిచినా తాను ఇందిరాగాంధీతోనే వుంటానని విలేకరుల ముందు సైతం మొండిగా ప్రకటించాడు. నీవు ఒక పక్షాన్నే వున్నట్లు కనిపించడం మంచిదికాదని స్వయంగా ఇందిరాగాంధీయే సలహా ఇచ్చినప్పటికీ ఆయన పట్టించుకోలేదు. జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోయంకా గృహాలపైన, కార్యాలయాలపైన అధికారుల దాడులు సహజంగానే పెద్దసంఖ్యలో జరిగాయి. అయినప్పటికీ ఆయన తన పార్టీని మార్చలేదు. మళ్ళీ ఇందిరాగాంధీ, ఆ తర్వాత రాజీవ్‌గాంధీ పాలనలో ఆయన పాతస్థానంలోకి వచ్చాడు.

తాతాల గురించిన మరొక ఉదాహరణను కూడా ఈ సందర్భంగా చెప్పుకోవచ్చు. జె.ఆర్.డి. తాతాకు జవహర్‌లాల్ నెహ్రూతో సన్నిహిత సంబంధాలే వుండేవి. కాని ఇందిరాగాంధీతో అంతటి దగ్గర సంబంధాలు లేవు. జె.ఆర్.డి. తాతా తన జీవితపు చివరిరోజుల్లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'వాట్ మిస్టర్ జె' మీరేమనుకుంటున్నారు' అని తనను ఒక్కసారి కూడా ఇందిరాగాంధీ అడగలేదని వాపోయాడు. ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన తీరు ఆత్మీయుల మధ్య స్వల్పమైన స్పర్థలేర్పడినప్పుడు బాధపడినట్లుగా వుందితప్ప వారిద్దరి మధ్య వ్యతిరేకతను వ్యక్తం చేయడం లేదు. రాజీవ్‌గాంధీ హయాంలో తాతాలకు మంచి ప్రాధాన్యతే లభించింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఇంకా ఇతర ప్రభుత్వరంగసంస్థల్లో తాతాలు డైరెక్టర్లుగా నియమించబడ్డారు. రతన్‌తాతా కేంద్ర ప్రణాళికాసంఘం సభ్యునిగా సైతం నియమితులయ్యారు.

రాజ్యవ్యవస్థపై ఇటువంటి నాయకత్వ పాత్ర కల్గిన బడా

With Best Complements from

DELTA PAPER MILLS LIMITED

(Joint Venture with APIDC)

Manufacturers of Quality

Super Deluxe Creamwove, Creamwove, Azurewove, Azurelaid Duplicating, Colurwove, Delta Hasti Note Books, Duplicating Paper Packets, etc.

Regd. Office & Mills :
Vendra - 534 210
W.G. Dist. (A.P.)
Phones : 66335 to 66338, 66344,
66347 & 66208

Administrative Office :
Juvvalapalem Road,
BHIMAVARAM - 534 202
W.G. Dist. (A.P.)
Phones : 24135 to 24139
Telex : 04703 - 202 DPM IN
Telefax : 08816 - 24140
Grams : DELTPAPER

Branches :

101, Ramakrishna Towers,
Ameerpet,
Hyderabad - 500 873
Phone : 3742539
Telefax : 040 - 3742727

11A, Yamuna Apartments,
Maharaja Suryarao Road,
MADRAS- 600 018
Phone : 4347043

శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం

వి.నెం. 7316, ద్వారకా తిరుమల

ఎ. రామచంద్రరావు
అధ్యక్షులు

పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమల మండలము ద్వారకా తిరుమల గ్రామములో 1922వ సంవత్సరములో స్థాపించబడి 1957వ సంవత్సరములో విశాల సహకార సంఘముగా మార్పు చెంది (ఆరు) 6 గ్రామాలు వ్యవహారిక విస్తీర్ణము కలిగి 4600 మంది సంఘ సభ్యులతో రు. 35 లక్షలు షేరు ధనముతో రు. 55 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ల తోను, మరియు రు. 3.50కోట్లు పరపతి వ్యాపారముతోను, రు. 3.25 కోట్లు పరపతేతర వ్యాపారముతోను పనిచేయుచున్నది. స్వచ్ఛమైన పెట్రోలు, డీజిలు, ఎరువులు, పురుగు మందులు, విత్తనములు సరఫరా చేయుటయే గాకుండా మొబైల్ వ్యాను ద్వారా నిత్యావసరవస్తువులను మండల గ్రామములకు సరఫరా చేయుచు దినదినాభివృద్ధి చెందుచున్నది.

కార్యదర్శి,
శ్రీ గారపాటి వీర రాఘవులు

అధ్యక్షులు.
ఆచంట రామచంద్రరావు బి.ఎ.

బూర్జువావర్గం భారతదేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకొన్నది. పెట్టుబడిదారీ పంథా వేగంగా ముందుకెళ్ళాలంటే భూస్వామ్య వ్యవస్థ రద్దు కావలసి వుంది. రాజకీయ కారణాలరీత్యా బూర్జువావర్గం రాజ్యాధికారాన్ని భూస్వామ్యవర్గంతో పంచుకోవలసి వచ్చింది. ఫలితంగా మౌలికమైన భూసంస్కరణలు అమలు జరగలేదు. ప్రభుత్వం చేపట్టిన పరిమిత సంస్కరణలు ఫ్యూడల్ భూస్వాములు, పెట్టుబడిదారీ భూస్వాములుగా మారడానికి మాత్రమే ఉపయోగపడేవిగా వున్నాయి. గ్రామీణ జనాభాలో అత్యధికులు పేదరికంలోనే

ఆధారపడటం అనే ఒక తరహా ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాన్ని అమలు జరిపింది. ఇటువంటి ప్రభుత్వరంగం ఏర్పాటుకు అపారమైన నిధులు కావాలి. భూస్వామ్యవిధానాన్ని బ్రద్దలు కొట్టలేని ప్రభుత్వం, సంపన్నులపై పన్నులు విధించలేని ప్రభుత్వం ఈ నిధులకోసం సాధారణ ప్రజలపై అత్యధిక భారంమోపే పరోక్షపన్నుల విధింపుకు, లోటు బడ్జెట్ విధానం (ద్రవ్యోల్బణం పెరగటం అంటే ధరలు పెరగటం ద్వారా దీని భారమూ సాధారణ ప్రజలపైనే అధికంగా పడుతుంది), విదేశీ అప్పులమీద (ఈ అప్పులు తీర్చే భారం కూడా పడేది ప్రజలపైనే) ఆధారపడే విధానాన్ని చేపట్టింది.

భారత బూర్జువావర్గం అనుసరించిన ఈ విధానం తమ ఉత్పత్తులకు దేశీయ మార్కెట్‌ను తగినంతగా పెంచలేదు. ఫలితంగా పెట్టుబడిదారీ వర్గానికి ఆశించినంత లాభాలు రాలేదు. ఫలితంగా



మిగిలిపోయారు. ఈ అంశం స్వతంత్ర పెట్టుబడిదారీ అభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించే దేశీయ మార్కెట్ విస్తరణకు పెద్ద అవరోధంగా మారింది. మరొకవైపున భారత బూర్జువావర్గం ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం కోసం, ఆధునిక యంత్రసామగ్రికోసం విదేశీ పెట్టుబడిదారులపై ఆధారపడవలసి వచ్చింది. అదే సమయంలో భారత బూర్జువావర్గం తన స్వతంత్ర ప్రతిపత్తిని నిలుపుకోవడానికి విదేశీ పెట్టుబడిదారులతో తలపడవలసి కూడా వచ్చింది. ఈ విధంగా భారత బూర్జువావర్గం ద్వంద్వ స్వభావాన్ని కలిగివుంది. ఆ స్వభావం ఇప్పటికీ కొనసాగుతూనే వుంది.

భారత బూర్జువావర్గం మౌలిక సదుపాయాల కల్పనకోసం, భారీమొత్తంలో పెట్టుబడులు అవసరమయి లాభాలు రావడానికి వ్యవధి అధికంగా వుండే పరిశ్రమలలో ప్రభుత్వరంగంపై

ఈ పెట్టుబడిదారీ పంథా సంక్షోభంలో పడిపోయింది. ఈ సంక్షోభంనుండి బయటపడటానికి భారత బూర్జువా వర్గం పెనుగులాడుతున్నది. ఏ ప్రభుత్వరంగం సహాయంతో తమ ఆస్తులను అపారంగా పెంచుకున్నారో ఆ ప్రభుత్వరంగాన్నే కబళించడానికి భారత బూర్జువావర్గం పూనుకున్నది. దేశంలోని సంపన్నులకు అవసరమయిన సరకులను ఉత్పత్తి చేయడంద్వారాను, ఎగుమతులను పెంచుకోవడం ద్వారాను ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నది. కాని ఈ రకమయిన ఉత్పత్తికి నూతన పరిజ్ఞానం, ఆధునిక యంత్రసామగ్రి పెద్దమొత్తంలో దిగుమతి చేసుకోవాలి. ఈ దిగుమతులకోసం అప్పులే శరణ్యం. ఈ అప్పులు పెరిగిపోయి అసలు ఫాయిదాలు చెల్లించలేక భారతదేశం 'డిఫాల్టర్' బిరుదు పొందటానికి సిద్ధమయిన పరిస్థితి 1980వ దశకం చివరిలో ఏర్పడింది. ఈ స్థితి →

50 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

శ్రీ డి.వి. ఎన్. రాజు
అధ్యక్షులు
జిల్లా వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం
పెద్దాపురం 533 437
తూ॥గో॥జిల్లా

శ్రీ ఆకుల బూరయ్య
17వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్
పెద్దాపురం - 533437
తూ॥గో॥జిల్లా

శ్రీ జంగారెడ్డి అయ్యస్వామి జమేదార్
ప్రెసిడెంట్
మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్
పెద్దాపురం - 533 437
తూ॥గో॥జిల్లా

50వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో

అభివృద్ధి పథంలో

ఎం.నాగులపల్లి గ్రామ పంచాయతీ

ఎం.నాగులపల్లి, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరిజిల్లా



తూంపాటి రాధాకృష్ణ
సర్పంచ్

సర్పంచ్ : తూంపాటి రాధాకృష్ణ

ఎం.పి.టి.సి : ఎ. సుబ్బారావు

మరియు పంచాయతీ సభ్యులు

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), పశ్చిమగోదావరిజిల్లా-534 426, ఫోన్స్: ఎస్.టి.డి. 08829, కార్యనిర్వహణాధికారి కార్యాలయము - 7436, ఆఫీస్: 7427

శ్రీ స్వామివారి నిత్యాన్నదాన పథకము : అన్నం పరబ్రహ్మేతి వ్యజనాత్ అన్నమే పరిబ్రహ్మ స్వరూపమని పెద్దల నానుడి. అన్నదాన సమం దానం నాస్తి నాస్తి. దానములలో అన్నదానము కంటే మించిన దానము లేదని వేదములలో చెప్పబడినది. భక్తుల అన్నార్తిని తీర్చి వారిని తరింపచేయుటకు ది. 8.12.94 నుండి శాశ్వత నిత్యాన్నదాన పథకము ప్రవేశపెట్టబడినది. అన్నదాన పథకములో చేరగోరు భక్తులు వారి గోత్ర నామములతో అన్నదానము చేయించుకొను మహద్భాగ్యము పొంది శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. భక్తులు చెల్లించిన విరాళములు శ్రీ స్వామి వారి పేరున డిపాజిట్ చేయబడి అందుపై వచ్చే వడ్డీతో సంవత్సరములో ఒక రోజున వారు కోరిన రోజున భక్తులకు అన్నదానము చేయబడును.

అన్నదాన పథకమునకు విరాళము చెల్లించు దాతలు రు. 1,116/-లు మరియు అంతకు రెట్టింపు చెల్లించవచ్చును. 1. రు. 3,65,000/-లు చెల్లించిన వారిని మహాన్నదాతగా గుర్తించి, రెండు వారములు ఉచిత వసతి, శ్రీ స్వామివారి కళ్యాణము, పూజలు మరియు వారి పేరుతో ప్రతి రోజు 10 మందికి అన్నదానము జరుపబడును. 2. రు. 1,00,000/-లు ఆపైన చెల్లించు దాతలు మహారాజ పోషకులుగానూ, 3. రు. 50,000/-లు మించి చెల్లించిన దాతలను రాజపోషకులుగానూ, 4. రు. 10,000/-లు చెల్లించిన దాతలను పోషకులుగానూ, 5. రు. 1,116 నుంచి చెల్లించిన వారిని దాతలు గాను గుర్తించి సంవత్సరంలో దాతలు కోరిన ఒక రోజున శ్రీ స్వామివారి దర్శనార్థము వచ్చు యాత్రికులకు అన్నదానము జరుపబడును. దాతలు అన్నదానమును స్వయంగా గాని, పరోక్షముగా గాని జరిపించుకోవచ్చును. దాతలు చెల్లించు సొమ్ము డి.డి. ద్వారా గాని, చెక్కు ద్వారా గాని కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, ద్వారకా తిరుమల అను పేరును పంపవలెను. ఆర్జిత సేవలు వివరములు : 1. శాశ్వత అన్నదానము రు. 3,500/-లు సంవత్సరమునకు ఒక రోజు శ్రీ స్వామి వారి కళ్యాణము జరుపబడును. 2. నిత్య ఆర్జిత కళ్యాణము : రు. 301/-లు మరియు 500/- లు, 3. శాశ్వత సహస్ర నామార్చన : రు. 150/-లు సంవత్సరములో కోరిన రోజున శ్రీ స్వామి వారికి పూజ జరిపించబడును. 4. శాశ్వత అష్టోత్తర నామార్చన రు. 116/-లు సంవత్సరములో కోరిన రోజున శ్రీ స్వామివారికి పూజ జరిపించబడును.

శ్రీ ఎస్.వి. సుధాకరరావు, ఫౌండర్ ట్రస్టీ,
అధ్యక్షులు స్పెసిఫైడ్ అథారిటీ

శ్రీ ఎస్. ఇంద్రేష్‌రావు, ఫౌండర్ ట్రస్టీ,
స్పెసిఫైడ్ అథారిటీ సభ్యులు

ఎన్. సోమశేఖర్, బి.కాం., బి.ఎల్.,
ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

భారీ నిర్మాణము చేపట్టబడినది - భూరి విరాళములు ఇవ్వ ప్రార్థన

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గృహిణులకు శుభవార్త

కిరోసిన్ గ్యాస్‌స్టావ్ చరిత్రలో సంచలనం.....
గ్యాస్‌లేదని ఆందోళన చెందే మహిళలకు
ఆశాకిరణం.....

కిచిన్ మాస్టర్

కిరోగ్యాస్ గ్రావిటీ స్టౌ



ఒక లీటర్ కిరోసిన్‌తో 8గంటలపాటు వంట

కిచిన్ మాస్టర్ స్టౌ ప్రత్యేకతలు :

* వత్తులుండవు ; గాలికొట్టనవసరంలేదు.
* ఇంచుమించు గ్యాస్‌తో సరిసమానమైన వేడి.
* అతి తక్కువ ఖర్చుతో చక్కని వంట.
* పాత్రలకు మసి అంటదు.
* సంవత్సర కాలము గ్యారంటీ కలదు.

ప్రాంతాల వారీగా డీలర్‌షిప్‌ల కొరకై
సంప్రదించండి

వివరములకు :-
పేకేటి మురళీకృష్ణ
GLE గృహాలక్ష్మీ ఎంటర్ ప్రైజస్
వెంకట్రామా పవర్ ప్రెస్,
రైల్వేగేట్ ఎదురుగా;
ఆర్.ఆర్.పేట, ఏలూరు-2
Phone : Off: 34182
Res: 32709

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

శ్రీ టి. భాస్కరరావు
మున్సిపల్ కమిషనర్
ఏలూరు పురపాలక సంఘం

శ్రీ ఉప్పాల జగదీష్‌బాబు
ఛైర్మన్, పురపాలక సంఘం

శ్రీ బడేటికోటరామారావు
వైస్ ఛైర్మన్
ఏలూరు పురపాలక సంఘం



మరియు కౌన్సిలర్లు : కో-ఆప్షన్ సభ్యులు
ఏలూరు పట్టణ పురపాలక సంఘం
పశ్చిమగోదావరి జిల్లా

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

చంద్రమాంపల్లి గ్రామ పంచాయతీ

పెద్దాపురం మండలం, తూ.గో.జిల్లా

శ్రీ కంటిబోయిన
వెంకటేశ్వరరావు, సర్పంచ్

సర్పంచ్: శ్రీ కంటిబోయిన వెంకటేశ్వరరావు
ఉప సర్పంచ్: శ్రీ కురుమెళ్ళ వీరభద్రరావు
జి.ఇ.ఓ: శ్రీ కండవిల్లి సూర్యనారాయణ
గుమస్తా: శ్రీ సుదర్శనరావు

సభ్యులు:
శ్రీమతి కురుమెళ్ళ అనంతలక్ష్మి
శ్రీమతి పేడాల చక్రమ్మ
శ్రీమతి పెంకే నాగలక్ష్మి
శ్రీమతి రాసంశెట్టి సుబ్బలక్ష్మి
శ్రీ బొబ్బా నాగ వెంకట
సత్యనారాయణ
శ్రీ రేలంగి వీర్రాఘువ
శ్రీ గాలుతు త్రిమూర్తులు
శ్రీ కంటిబోయిన వెంకట్రావు
శ్రీ సుదాబత్తుల త్రాసు

అభివృద్ధి కార్యక్రమాలు:
డ్రైన్లు నిర్మాణం
జడ్.పి. హైస్కూలు రిపేర్లు
కళావేదిక పైకప్పు నిర్మాణం
మంచినీటి బోరు నిర్మాణం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

తాటిపర్తి గ్రామ పంచాయతీ

పెద్దాపురం మండలం, తూ.గో.జిల్లా

దేవాడ వెంకటేశ్వరరావు,
సర్పంచ్

సర్పంచ్:
శ్రీ దేవాడ వెంకటేశ్వరరావు
ఉప సర్పంచ్: శ్రీ గోపు వల్లయ్య
జి.ఇ.ఓ: శ్రీ కండవిల్లి సూర్యనారాయణ
గుమస్తా: పోకల సత్యనారాయణ



గోపు వల్లయ్య,
ఉప సర్పంచ్

సభ్యులు:
శ్రీమతి పోకల కాంతం
శ్రీమతి పోతాబత్తుల ఆదిలక్ష్మి
శ్రీమతి సమ్మెట చక్రలక్ష్మి
శ్రీమతి యాదాల కుమారి
శ్రీ జువ్వల సూరిబాబు
శ్రీ బత్తుల పద్మారావు
శ్రీ మోర్త నూకరాజు
శ్రీ బండి కృష్ణం బూర్రాజు
శ్రీ పీతా అప్పన్న

అభివృద్ధి కార్యక్రమాలు
మంచినీటి బోరు నిర్మాణం, డ్రైన్లు నిర్మాణం
క్రాస్ రోడ్లు వద్ద, డ్రైన్లపై సిమెంట్ కప్పులు
విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం.

నుండి తక్షణం తప్పించుకోవడానికే విపరీతమయిన షరతులను అంగీకరించి ఐ.ఎం.ఎఫ్. వద్ద భారతదేశం అప్పులు తీసుకోవలసివచ్చింది.

ఈ సంక్షోభానికి అసలు కారణం స్వాతంత్ర్యానంతరం భారతదేశం అనుసరించిన పెట్టుబడిదారీ పంథాయే. భారత్ బడా బూర్జువావర్గం మాత్రం ప్రతిసందర్భంలోనూ తన వర్గ పాలనను పటిష్టం చేసుకోవడం కోసమే ప్రయత్నం చేస్తున్నది. ఒకప్పుడు ప్రభుత్వరంగాన్ని నిర్మించడం, ఇప్పుడు అదే ప్రభుత్వరంగాన్ని స్వాహా చెయ్యాలనుకోవటం ఆయా సమయాల్లోని సంక్షోభ పరిస్థితులను తట్టుకోవటానికి బడా బూర్జువావర్గం అనుసరించిన మార్గాలే. అలాగే విదేశీ పెట్టుబడిదారులతో సంబంధాలు పెంచుకోవటం కూడా దీనిలో భాగమే. ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంక్‌లు విధించే షరతుల భారాన్ని ప్రజలపై మోపి, ప్రయోజనాలను తాను పొందాలని బడా బూర్జువావర్గం ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో భారత బడా బూర్జువావర్గం తన ద్వంద్వ స్వభావాన్ని కూడా కొనసాగిస్తున్నది. విదేశీ పెట్టుబడిదారులకు 'దళారీ'గా మారకుండా జూనియర్ భాగస్వామిగా వుండి తన ప్రయోజనాలను కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నది. డంకెల్ ముసాయిదా, పేటెంట్స్ చట్టం, సూపర్ 301 లాంటి విషయాలలో కొంత పెనుగులాడటం, ఇప్పుడు దిగుమతులపై పరిమాణాత్మక ఆంక్షల తొలగింపుకోసం సామ్రాజ్యవాదులనుండి వచ్చే వత్తిడికి సైతం ఎంతో కొంత ఎదురు తిరగటం ఈ ద్వంద్వ స్వభావం వల్లనే. ఇదే అంశం వివిధ బహుళజాతి సంస్థలతో భారత్ బడా పెట్టుబడిదారులు కుదుర్చుకున్న పలు ఒప్పందాల విషయంలో ఘర్షణ పడటంలో కూడా కనిపిస్తుంది. ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంక్‌ల ఒత్తిడి మేరకు భారత ప్రభుత్వం విదేశీ బహుళజాతి సంస్థలకు అదనపు రాయితీలివ్వడానికి, ముఖ్యంగా బహుళజాతి సంస్థలు, భారతదేశంలోని తమ అనుబంధ సంస్థల షేర్లను కారుచౌకగా కొనుగోలుచేసి తమ ఆధిపత్యాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడానికి వ్యతిరేకంగా భారత బడా పెట్టుబడిదారులు 'బొంబాయి క్లబ్' పేరుతో ప్రతిఘటించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. విదేశీ సంస్థలకు ఇచ్చిన రాయితీలను తమకూ ఇవ్వాలని, వాటితోపాటు సమాన ప్రాతిపదికన పోటీపడే 'లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్' కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదేసమయంలో బహుళజాతి సంస్థలతో భారత బడా పెట్టుబడిదారులు పొత్తుపెట్టుకొని అభివృద్ధి చెందవచ్చుననే ప్రయత్నాలు కూడా అధికమయ్యాయి.

సరళీకృత విధానాలు ప్రవేశపెట్టబడిన తర్వాత విదేశీ మిలాఖత్ ఒప్పందాలసంఖ్య విపరీతంగా పెరిగింది. 1991-95 మధ్యకాలంలో భారతదేశ కంపెనీలు విదేశీ కంపెనీలతో మొత్తం 7,700 మిలాఖత్ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. 1991 ఆగస్టు 1నుండి 1997 మార్చి 3 మధ్యకాలంలో చమురు, చమురు శుద్ధి రంగంలో రు.27,446.6కోట్ల విలువైన 313 విదేశీ పెట్టుబడుల అనుమతులను, టెలికం రంగంలో రు.26,034.5కోట్ల విలువైన 338 విదేశీ పెట్టుబడుల అనుమతులను, సర్వీసురంగంలో రు.8,836.2కోట్ల విలువైన 408 అనుమతులను, రసాయనాల రంగంలో రు.7,956కోట్ల విలువైన 1,107 అనుమతులను, రవాణారంగంలో రు.7,188.7కోట్ల విలువైన 566 అనుమతులను, టెక్స్‌టైల్స్‌రంగంలో రు.2,145.5 కోట్ల విలువైన 398 అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇలాగే ఇతరరంగాలలో కూడా పెద్దసంఖ్యలో విదేశీ పెట్టుబడుల ఒప్పందాలు అనుమతించబడ్డాయి.

అయితే అనుమతించబడిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు, వాస్తవంగా వచ్చిన విదేశీ పెట్టుబడులకు మధ్య వ్యత్యాసం కూడా చాలాఎక్కువగా వుంటున్నది. ఉదాహరణకు 1995లో రు.32,070కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తే, వాస్తవంగా వచ్చింది రు.6,370 కోట్లు మాత్రమే. 1996లో రు.36,150కోట్లకు అనుమతిస్తే, వాస్తవంగా వచ్చింది రు.8,440కోట్లు మాత్రమే. 1996 ఆగస్టునుండి 1997ఏప్రిల్ మధ్యకాలంలో అనుమతించబడిన ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల్లో వాస్తవంగా వచ్చిన పెట్టుబడులు ఇంధనరంగంలో 23.93శాతం, టెలికం రంగంలో 22.53శాతం, సర్వీసురంగంలో 7.68శాతం, రసాయనాలరంగంలో 6.76శాతం, రవాణా పరిశ్రమలరంగంలో 6.21శాతం, ఎలక్ట్రికల్ సామగ్రి రంగంలో 5.89శాతం, మెటలర్జికల్ రంగంలో 5.64శాతం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 5.02 శాతం, హోటల్, టూరిజం రంగంలో 2.22శాతం, ఇతర రంగాలలో 14.22శాతం మాత్రమే.

సరళీకృత విధానాలు కల్పించిన స్వేచ్ఛతో ఎంతో హడావిడిగా, ఆర్భాటంగా అధికసంఖ్యలో ఒప్పందాలు కుదుర్చుకున్నప్పటికీ వాటిలో వాస్తవరూపం ధరించినవి స్వల్పమేనని తెలుస్తోంది. ఏదోవిధంగా ఆరంభమైన భారత్, విదేశీ పెట్టుబడిదారుల ఉమ్మడి సంస్థల్లో సైతం అనేకం తొలిదశలోనే అనేక ఇబ్బందులకు, భేదాభిప్రాయాలకు, ఘర్షణలకు గురయ్యాయి.

భారతదేశంలోకి పెప్సీ రాకను తీవ్రంగా ప్రతిఘటించిన పార్లే కంపెనీ యజమాని రమేష్‌చౌహాన్ ఎంతో లాభసాటిగా నడుస్తున్న తన గోల్డ్‌స్పాట్, థంప్సప్, లిమ్కా తదితర శీతల పానీయాల బ్రాండ్లను, ఫ్యాక్టరీలను మరొక బహుళజాతి సంస్థ కోకోకోలాకు అమ్ముకున్నారు. కాని, ఆయనే తర్వాత కోకోకోలా ఒప్పందాన్ని సక్రమంగా అమలుజరపడంలేదని ఆరోపిస్తూ కోర్టులకు సైతం ఆశ్రయించవలసి వచ్చింది. మారుతి-సుజుకి విషయం కూడా ఇంతే. భారత ప్రభుత్వరంగంలోని మారుతి, జపాన్‌కు చెందిన సుజుకి కంపెనీలకు చెరి సమానమైన వాటాలు ఈకంపెనీలో వున్నాయి. కాని కంపెనీని విస్తరించాలని ప్రతిపాదించినప్పుడు కంపెనీలో మారుతికన్నా తనకే ఎక్కువ వాటా వుండాలని సుజుకి పట్టుబట్టింది.

ఇంతకంటే విపరీతమయినది మోడి-లుఫ్తాన్సాల ఉదంతం. ఎస్.కె.మోడి గ్రూప్, జర్మన్ అంతర్జాతీయ విమానయాన సంస్థ లుఫ్తాన్సాతో ఒప్పందం కుదుర్చుకున్నది. అయితే ఏ విధమైన వర్తమానం లేకుండానే లుఫ్తాన్సా సంస్థ ఈ ఒప్పందాన్ని అర్ధాంతరంగా రద్దు చేసుకున్నది. దీనిపై ఆగ్రహించిన మోడి, ఫ్రాంక్‌ఫర్ట్‌లోని లుఫ్తాన్సా ప్రధానకార్యాలయానికి ఫోన్ చేస్తే ఆయనకు కనీసం సమాధానం కూడా లభించలేదు. మూడు తరాలుగా భారత వాణిజ్యరంగంలో →

మురళీ చిట్‌ఫండ్స్

శాంతినగర్, తుని

టి. రామారావు, బి.కాం.,
మేనేజింగ్ డైరెక్టర్

మురళీ చిట్‌ఫండ్స్, తుని ఫోన్స్ : 54334, 54674, 54004 (షాప్)

మీ ఆర్థిక సమస్యల పరిష్కార నిలయం

శ్రీ రాజా సూరిబాబు రాజు

రాజా సూరిబాబురాజు

జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు
పెద్దాపురం -533437
తూ॥గో॥ జిల్లా

శ్రీ సిమ్మ గోవిందు

శ్రీ సిమ్మ గోవిందు
శ్రీ కనకదుర్గా సామిల్లు
దుర్గా సెంటర్, పెద్దాపురం-533437, తూ॥గో॥ జిల్లా

ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) డైరెక్టర్

శుభాకాంక్షలతో
శ్రీ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి)
జిల్లా కేంద్ర సహకారబ్యాంకు (డి.సి.సి.బి.) డైరెక్టర్
మరియు
రాయభూపాలపట్నం వ్యవసాయ సహకార పరపతిసంఘం అధ్యక్షులు
రాయభూపాలపట్నం, పెద్దాపురం మండలం, తూ॥ గో॥ జిల్లా.

శుభాకాంక్షలతో
శ్రీమతి వనమాల సత్యవేణి
15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్
పెద్దాపురం-533437, తూ॥గో॥ జిల్లా.

వనమాల సత్యవేణి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ది పెద్దాపురం కాటన్ అండ్ సిల్కు చేనేత సహకార సంఘం నెం. బి. 255
పెద్దాపురం - 533 437, తూ.గో.జిల్లా

శ్రీ పడాల కృష్ణారావు, సొసైటీ ప్రెసిడెంట్, పెద్దాపురం

అధ్యక్షులు: శ్రీ పడాల కృష్ణారావు
సభ్యుల సంఖ్య: 419
షేరు ధనం: 4,98,000.00
నగదు పరపతి: 24,34,000.00
సాలుసరి ఉత్పత్తి: 25,00,000.00

ప్యూర్ శిల్కు షర్టింగ్ మరియు దోవతులు, 80S x 100S జరీబుటా చీరలు గ్యారంటీ రంగులతో ఉత్పత్తి చేయబడును.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

శ్రీ కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు
వైస్ చైర్మన్,
పెద్దాపురం మున్సిపాలిటీ
పెద్దాపురం 533437, తూ.గో.జిల్లా.

శ్రీ కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, పెద్దాపురం

శ్రీ యాసలపు సూర్యారావు
12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్,
పెద్దాపురం - 533 437

శ్రీ భూసారి తాతారావు
22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్
పెద్దాపురం - 533 437

శ్రీ చల్లా పాపారావు
మాజీ మున్సిపల్ కౌన్సిలర్
పెద్దాపురం - 533 437.

స్వాతంత్ర్యదిన స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ

దిరుసుమర్రు రోడ్, భీమవరం-1. ఫోన్ : 34438

మా సొసైటీ ఆధ్వర్యములోని కళాశాలలు, భీమవరం పట్టణ విద్యార్థులకు, పరిసర ప్రాంత విద్యార్థులకు తులనాత్మకమైన, వృత్తివిద్యాపరమైన ఉన్నత విద్యను అందించుచున్నవి.

గ్రూపులు

K.G.R.L. కళాశాల
B.A., B.Sc.,B.Com., B.A., Vocational (Computer Applications), 4th Year B.Sc., Special (Comp. Science), B.B.M.
P.G. COURSES :
Master of Business management , Master of Computer Applications
M.A.,(Eng), M.Sc., / M.A.,(Maths), Master of Human Resources Management
M.Sc., (Physics) M.Sc., (Computer Applications) 2 Years Course

K.G.R.L. జూనియర్ కళాశాల
M.P.C.,(E.M.&T.M.), Bi.P.C.,(E.M.&T.M.), C.E.G., C.E.C., H.E.G., H.E.C., H.C.L.,

G.T.P. మహిళా విద్యాకళాశాల
Science & Social Studies

G.T.P. మహిళా కళాశాల

ప్రాథమిక స్థాయి నుండి హైస్కూలు స్థాయివరకు అత్యుత్తమ విద్యాబోధన

కె.జి.ఆర్.యల్. కళాశాల ప్రధాన దాత	శ్రీ కొటికలపూడి గోవిందరావు
జి.టి.పి.మహిళా విద్యాకళాశాల ప్రధానదాత	శ్రీ గన్నాబత్తుల పెదతాత
అధ్యక్షులు	శ్రీ యర్రా నారాయణస్వామి
ఉపాధ్యక్షులు	శ్రీ మంతెన జానకీరామరాజు
కార్యదర్శి మరియు కరస్పాండెంట్	శ్రీ మెంటే పద్మనాభం
సంయుక్త కార్యదర్శులు	శ్రీ మాకల రామానుజరావు, శ్రీ సుంకర సూర్యనారాయణ
కోశాధికారి	శ్రీ గన్నాబత్తుల నాగేశ్వరరావు

డా॥ శ్రీ మెంటే లక్ష్మణరావు	(ప్రిన్సిపాల్, కె.జి.ఆర్.యల్. కళాశాల
డా॥ శ్రీమతి కె. లక్ష్మీనర్సమ్మ	(ప్రిన్సిపాల్, జి.టి.పి. విద్యా కళాశాల)
శ్రీ ఎస్.టి.కె.వి.ఆర్. అయ్యవార్లు	(ప్రిన్సిపాల్, కె.జి.ఆర్.యల్. జూనియర్ కళాశాల)
శ్రీ జి.కె. నరసింహరావు	(హెడ్ మాస్టర్, జి.టి.పి. మోడల్ స్కూల్)

160

అనుభవం కలిగిన మోడి కుటుంబానికి ఒక బహుళ జాతి సంస్థ చేతిలో జరిగిన సత్కారం ఇది.

అయితే విదేశీ మిలాఖత్ ఒప్పందాలతో మెరుగుపడిన కంపెనీలు కూడా ఒకటి, అరా లేకపోలేదు. ఉదాహరణకు చిన్న జనరేటర్ సెట్లను ఉత్పత్తి చేసే బిర్లా-యమహా కంపెనీని చెప్పుకోవచ్చు. 13 ఏళ్ళుగా ఇబ్బందుల్లో వున్న ఈ కంపెనీ రు.20.49 కోట్ల నష్టంతో వున్నప్పుడు యమహా భాగస్వామిగా చేరింది. 40:26 షేర్లతో ఏర్పడిన బిర్లా-యమహా కంపెనీ లాభాల బాటలో పడింది.

ఏదేమైనప్పటికీ విదేశీ బహుళజాతి సంస్థలతో పెట్టుకున్న మిలాఖత్ ఒప్పందాలు అనతికాలంలోనే ఇబ్బందుల్లో పడినవే అధికం. అదే ఈ బహుళ జాతి సంస్థల ధోరణిగా కనిపిస్తున్నది. భారతకంపెనీలు, బహుళజాతి కంపెనీలతో సమానస్థాయిని కాపాడుకోగల్గడం చాలా కష్టం. ఉదాహరణకు మహీంద్ర అండ్ మహీంద్ర కంపెనీ ఫోర్డు కంపెనీతో 50:50 వాటాతో సంయుక్త సంస్థను స్థాపించింది. 30 కోట్ల డాలర్ల పెట్టుబడి పెట్టిన ఫోర్డు భారతదేశపు కార్ల మార్కెట్ పుంజుకునేంతవరకూ కనీసం పదేళ్ళయినా తాను పెట్టిన పెట్టుబడుల గురించి ఆలోచించకుండా వుండగలదు. కాని మహీంద్ర అండ్ మహీంద్రకు అది సాధ్యమవుతుందా? అలాగే బిర్లాలకు చెందిన హిందూస్థాన్ మోటార్స్ జనరల్ మోటార్స్‌తో ఉమ్మడి సంస్థను స్థాపించింది. టాటాలకు చెందిన టెల్కో బెంజ్‌తో కలిసి ఉమ్మడి సంస్థను స్థాపించింది. ఆ బహుళజాతిసంస్థలతో పోల్చుకున్నప్పుడు మన గుత్త సంస్థలు పిగ్మీలలాంటివి మాత్రమే.

అయినప్పటికీ ఈ బహుళజాతి సంస్థలు భారత్ కంపెనీలతో ఒప్పందాలు ఎందుకు కుదుర్చుకుంటున్నాయి. ఇప్పటివరకు భారత్ మార్కెట్‌లో విదేశీ కంపెనీలకు అంతగా ప్రవేశం లేదు. ఇప్పుడు సరళీకృత విధానాల ఫలితంగా ద్వారాలు బార్లా తెరువబడ్డాయి. ఈ పరిచయం లేని మార్కెట్‌లోకి ప్రవేశించాలంటే ముందుగా దారిచూపేవాడు కావాలి. అందుకోసమే బహుళ జాతి సంస్థలు భారత కంపెనీలతో పొత్తు పెట్టుకుంటున్నాయి. భారత మార్కెట్ ఆనుపానులను గ్రహించిన తర్వాత భారత భాగస్వాములను బయటకు వెళ్ళగొట్టడమో లేదంటే తామే స్వంతంగా నూటికి నూరుపాళ్ళు తమ అధీనంలో వుండే కంపెనీలను స్థాపించడమో బహుళ జాతి కంపెనీలు చేస్తున్నాయి. ప్రాక్టర్ అండ్ గాంబుల్ ఇండియా, ప్రాక్టర్ అండ్ గాంబుల్ హోం ప్రాడక్ట్స్ అనే పూర్తి స్వంత సంస్థను; హిందూస్థాన్ లివర్ లిమిటెడ్, యూని లివర్ ఇండియా అనే పూర్తి స్వంత సంస్థను; బ్రిటానియా ఇండస్ట్రీస్, డానోన్ అనే పూర్తి స్వంత సంస్థను; హిందూస్థాన్ సీబాగెయిగీ, సీబా ఇండియా అనే పూర్తి స్వంత సంస్థను; బేయర్ ఇండియా, బేయర్ ఇండస్ట్రీస్ అనే పూర్తి స్వంత సంస్థను; హెచ్.సి.ఎల్-హెచ్.పి., హెచ్.పి. ఇండియా అనే పూర్తి స్వంత సంస్థను; ఇండియన్ షేవింగ్స్ ప్రాడక్ట్స్, గిల్లెట్ ఇండియా పూర్తి స్వంత సంస్థను; క్యాడ్‌బరీ ఇండియా, క్యాడ్‌బరీ షాప్స్, అనే పూర్తి స్వంత సంస్థను ఇటీవల కాలంలో స్థాపించాయి.

ఇలా పూర్తి స్వంత సంస్థలను స్థాపించిన బహుళజాతికంపెనీలు తమ కార్యకలాపాలను కూడా వీటికే బదిలీచేస్తున్నాయి. ఉదాహరణకు పి అండ్ జి తన ఏరియల్ బ్రాండ్‌ను పి అండ్ జి హోం ప్రాడక్ట్‌కు మార్చింది. ఏరియల్ నూతన ఉత్పత్తి కాబట్టి వాణిజ్య ప్రకటనలకు అధిక వ్యయమవుతుంది కాబట్టి దాన్ని పూర్తిగా తన ఆధీనంలోని పి.జి.హోం ప్రాడక్ట్సుకు మారుస్తున్నట్లు మొదట చెప్పారు. కానీ ఏరియల్ మార్కెట్‌లో నిలదొక్కుకొని అధిక ఆదాయాన్ని ఆర్జిస్తున్నప్పుడు మళ్ళీ పాత కంపెనీకి బదలాయించే ప్రయత్నమే పి అండ్ జి చేయలేదు. పైగా తర్వాత రెండు నూతన ఉత్పత్తులను కూడా పి అండ్ జి హోం ప్రాడక్ట్స్ ద్వారానే ప్రవేశపెట్టింది. ఫార్మాస్యూటికల్ రంగంలోని జర్మన్ బహుళ జాతి సంస్థ బేయర్స్ ఎ.జి., భారతదేశంలో లాభాలార్జిస్తున్న ఎ.బి.ఎస్. కంపెనీని తీసుకునే ప్రయత్నాన్ని పూర్తి స్వంత కంపెనీ అయిన బేయర్స్ ఇండస్ట్రీస్ ద్వారానే చేసింది. ఈ విధంగా బహుళ జాతి సంస్థలు ఇతర మార్కెట్‌ను కబళించడానికి భారత పెట్టుబడిదారులను సాధనాలుగా మాత్రమే వినియోగించుకుంటాయి.

ఇటువంటి పరిస్థితికి అవకాశం కల్పించిన సరళీకృత విధానాలను భారత గుత్తపెట్టుబడిదారులు తమ స్వీయ ప్రయోజనాలను ఆశించే సమర్థిస్తున్నారు. తమ ఉత్పత్తులకు మార్కెట్ కుదించుకుపోయి సంక్షోభంలో పడిన భారత గుత్తపెట్టుబడిదారులు విదేశీ బహుళ జాతి కంపెనీలతో పొత్తు పెట్టుకొని వాటి ఆధారంగా విదేశీ మార్కెట్‌లోకి ప్రవేశించవచ్చునన్నది ఒక ఆశ. సంపన్నుల అధునాతన విలాస వినియోగ వస్తువులను తయారు చేయాలంటే ఆధునిక పరిజ్ఞానం వారి దానిని బహుళ జాతి సంస్థలతో పొత్తు ద్వారా సంపాదించుకోవచ్చునని కూడా ఓ ఆశ. భారతదేశంలోని కొన్ని రంగాలలో కొందరికే ఉన్న గుత్తాధిపత్యాన్ని బహుళ జాతి సంస్థలతో పొత్తు పెట్టుకోవడం ద్వారా బ్రద్దలు కొట్టాలని కూడా భారత గుత్త పెట్టుబడిదారులు కొందరు ఆశ పడుతున్నారు. కాని బహుళజాతి సంస్థలు భారత గుత్త పెట్టుబడిదారులతో పొత్తు పెట్టుకోవటంలో ఏకైక లక్ష్యం భారత్ మార్కెట్‌ను కబళించటమే.

భారతదేశంలో పెట్టుబడిదారీ వంధా అభివృద్ధి సంక్షోభంలో పడటానికి ప్రధానకారణం ప్రజల కొనుగోలుశక్తి పెరగకపోవటమే. అందువల్లనే పెట్టుబడిదారులు ఉత్పత్తి చేసిన సరకులకు గిరాకీ లేకుండాపోయింది. దీనికి పరిష్కారమార్గం మౌలిక భూసంస్కరణలను అమలు చేసి విస్తారమైన గ్రామీణ జనాభా కొనుగోలు శక్తిని పెంచాలి. పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. సంపన్నులపై పన్నులు వేసి పెట్టుబడులను సేకరించాలి. దీనికి బదులుగా విదేశీ బహుళ జాతి సంస్థలతో మరింతగా కుమ్మక్కయితే ఆర్థిక పరాధీనత ఇంకా పెరుగుతుంది. ఈ పరిస్థితి ఆచరణలో ఇప్పటికే కనిపిస్తున్నది కూడా.

స్త్రీ జనావళికందని స్వాతంత్ర్య ఫలాలు

అత్యంత వైభవంతో స్వతంత్ర భారతి స్వర్ణోత్సవాలను జరుపుకొంటున్న ఈ తరుణంలో మనమొక ప్రశ్న వేసుకోవలసి వుంది. జాతీయ విముక్తి ఉద్యమానికీ, స్వతంత్ర భారత నిర్మాణానికీ తాము అందించిన సేవలకు సరితూగగలిగే ఫలితాన్ని భారతీయ మహిళలు పొందగలిగారా అన్నదే ఆ ప్రశ్న.

బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పురుషులతోపాటు స్త్రీలు కూడా అసంఖ్యాకంగా పాల్గొన్నారు. లాఠీ దెబ్బలను, చెరసాల క్లేశాలను యేమాత్రం లెక్కచేయకుండా స్వాతంత్ర్యోద్యమానికి తమ సర్వస్వాన్నీ త్యాగం చేసిన స్త్రీలు ఎందరో వున్నారు. వలస పాలకులకు వ్యతిరేకంగా సాగే పోరాటంలోనే కాకుండా ప్రజా పీడకులైన సంస్థానాధీశులకు, జమీందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలలో కూడా స్త్రీలు మహత్తర పాత్ర నిర్వహించారు. తెలంగాణా, తెభాగా, పున్నప్ర వాయలార్ పోరాటాలు ఇందుకు తిరుగులేని సాక్ష్యాలుగా నిలిచివున్నాయి. అదేవిధంగా యుద్ధకాలంలోనూ, కరువు కాలంలోనూ దొంగ వ్యాపారులకు వ్యతిరేకంగా ఆందోళనలు సాగించి గిడ్డంగులలో దాచిన నిత్యావసర సరకులను వెలికి తెప్పించడంలో సైతం స్త్రీలు చురుకైన పాత్ర నిర్వహించారు.

పందొమ్మిదవ శతాబ్దిలో పతాకస్థాయికి చేరిన సంస్కరణవాద ఉద్యమాల ఫలితంగా అనేకమంది స్త్రీలు ఆధునిక విద్యనభ్యసించగలిగారు. ఈకారణంగా సంకుచిత సనాతన భావజాలాన్నుండి బయటపడేందుకు స్త్రీలకు అవకాశం లభించింది. రాజకీయవాదులుగా, కళాకారులుగా, మేధావులుగా రాణింపుకొచ్చారు. "మా తల్లి లక్ష్మీబాయి, మా అమ్మ దుర్గావతి, మేము కర్మ దేవి పద్మినుల బిడ్డలము" అంటూ ఒరియా కవయిత్రి కుంతలాకుమారి సాబతా స్త్రీ జాతి తరపున ప్రకటించారు. ఒరియా భాషలో ఈమె రచించిన దేశభక్తి గేయాలు ప్రజలకు కర్తవ్య నిర్దేశం చేసేవిగా వున్నాయంటే అతిశయోక్తికాదు.

వాస్తవానికి 19వ శతాబ్దం చివరిలోనే స్త్రీలు రాజకీయాలలోకి అడుగుపెట్టారు. 1889లో జరిగిన బొంబాయి కాంగ్రెస్ సభలలో పదిమంది మహిళలు పాల్గొన్నారు. రవీంద్రుని సోదరి స్వర్ణకుమారిదేవి వీరిలో ఒకరు. అప్పటికే ఆమె సనాతన సంప్రదాయాలను ధిక్కరించి పరదా వేసుకోవడం మానివేశారు. భారతి అనే బెంగాలీ పత్రికకు సంపాదకురాలిగా వుండేవారు. మనదేశంలో మొట్టమొదటగా సంపాదకత్వ బాధ్యతలు చేపట్టిన మహిళ ఈమె. అదేవిధంగా బెంగాల్‌లో మొట్టమొదటిగా వైద్యపట్టా పుచ్చుకున్న కాదంబిని కూడా యీ సభలకు హాజరయ్యారు.

ఇరవయ్యవ శతాబ్దం వచ్చేసరికి రాజకీయాలలో పాల్గొన్న మహిళల సంఖ్య వేలకు పెరిగింది. భారత కోకిల సరోజినీనాయుడు 1925లో కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ బాధ్యతలను స్వీకరించిన మహిళలలో ఈమె రెండవవారు. 1917లో అనిబీసెంట్ ఈ పదవిని చేపట్టారు.

[illegible]

నేతాజీ అడుగుజాడలను అనుసరించిన కెప్టెన్ లక్ష్మి, 1931లో స్టీవెన్స్‌ను కాల్చి చంపిన శాంతి, సునీత, 1932లో స్టాన్లీ జాక్సన్‌పై కాల్పులు జరిపిన బీనాదాస్, చిటగాంగ్ కేసులో ప్రసిద్ధురాలైన కల్పనాజోషి, లోహియాతో కలసి 'ఇంక్విలాబ్' పత్రికను నడిపిన అరుణా అసఫ్ ఆలి తదితరులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు.

1931లో శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభిస్తూ మహాత్మాగాంధీ దండియాత్ర ప్రారంభించారు. సబర్మతి ఆశ్రమంనుండి ఆరంభమైన యీ యాత్రలో గాంధీతోపాటు 78మంది కార్యకర్తలు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలకు, మతాలకు ప్రాతినిధ్యం వహించేవారు వీరిలో వున్నారు. కాని స్త్రీలు మాత్రం లేరు. దండియాత్రా దళంలో మహాత్ముడు స్త్రీలను చేర్చకపోయినప్పటికీ ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో స్త్రీలు కూడా పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 80వేలమంది అరెస్టయితే వారిలో స్త్రీలు 17వేలమంది వున్నారు.

1943లో బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని అరెస్టు చేసింది. ఆయన విడుదలను కోరుతూ దేశమంతటా హర్తాళ్ళు జరిగాయి. ఈ ఆందోళనల్లో స్త్రీలు కూడా వేలాదిగా పాల్గొన్నారు. యువ కమ్యూనిస్టు అయిన నజమున్నీసా అహమ్మద్ నేతృత్వంలోని ముస్లిం మహిళల ఆత్మరక్షణ సమితి ఆధ్వర్యంలో దాదాపు అయిదువందల మంది మహిళలు గాంధీజీ విడుదలను కోరుతూ కలకత్తాలో ప్రదర్శనలు నిర్వహించారు.

రెండవ ప్రపంచ యుద్ధసమయంలో బెంగాల్‌లో తీవ్రమైన కరువు ఏర్పడింది. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని లాభార్జనాపరులైన వ్యాపారులు నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్‌లోకి తరలించారు. దీనితో బియ్యం ధర విపరీతంగా పెరిగిపోయింది. ప్రభుత్వం తన →

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ

ఖమ్మం.



నిరాశ్రయులకు ఆశ్రయం - గృహనిర్మాణ సంస్థ ఆశయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద, బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా చేపట్టిన బలహీన వర్గాల గృహనిర్మాణ పథకము ఖమ్మం జిల్లాలో ఒక మహోత్తర కార్యంగా రూపుదిద్దుకుంటూ ప్రగతి పథం వైపు పయనిస్తున్నది. 1979 సం.నుండి 1995-96 వరకు 1,01,619 గృహములు చేపట్టి (98,397) గృహములు పూర్తిచేయుట జరిగినది.

1996-97 సం.లో ఈ క్రింద చూపిన గృహములు జిల్లాకు కేటాయించబడినవి.

	కేటాయించ బడినవి	జిల్లాలో మంజూరీ ఇచ్చినవి
1. గ్రామీణ పాక్షిక పక్కా గృహనిర్మాణ పథకము	4240	3993
2. గ్రామీణ శాశ్వత గృహనిర్మాణ పథకము	8586	4127
3. ఇందిరా ఆవాస యోజన	4924	3877
	17,750	11,997

1-4-96 నాటికి పూర్తి చేయవలసిన (3,222) గృహములతో కలిపి 1996-97 వ సం.లో (15,219) గృహములు చేపట్టగా అందు (11,442) గృహములు పూర్తి అయినవి. ఇంకనూ (3,777) గృహములు వివిధ నిర్మాణ దశలలో కలవు.

పట్టణ గృహ నిర్మాణ పథకము :

1991 నుండి పట్టణ ప్రాంతములలో నివసించు పేదవారికి గృహనిర్మాణమునకు ఆర్థిక సహాయము అందించబడుతున్నది.

1991 నుండి 1995-96 వరకు (12,696) గృహములు చేపట్టి (9593) గృహములు పూర్తిచేయుట జరిగినది.

1996-97 సం.లో (1000)గృహములు జిల్లాకు కేటాయించగా (200) గృహములకు పరిపాలనా పరమైన ఉత్తర్వులు ఇవ్వనైనది.

1-4-96 నాటికి పూర్తి చేయవలసిన (6157) గృహములతో కలిపి (1996-97) సం.లో (6357) గృహములు చేపట్టగా, (3035) గృహములు పూర్తి అయినవి

నిర్మాణ కేంద్రములు : రోజురోజుకూ పెరుగుతున్న గృహనిర్మాణ వ్యయమును తగ్గించుటకు నిర్మాణ కేంద్రములలో సిమెంట్ దర్వాజాలు, కిటికీలు, జాలీలు మరియు ఇటుకలు తయారు చేయబడుచున్నవి. నిర్మాణ కేంద్రములలో తయారైన వస్తువులను గృహనిర్మాణములో వినియోగించిన ఎడల 15నుండి 20 శాతము వ్యయము తగ్గును.

1996-97 సం.లో ఖమ్మం జిల్లా రాష్ట్ర స్థాయిలో గృహములు నిర్మించుటలో అగ్రగామిగా నిలిచింది.

జిల్లా మేనేజర్
ఎ.పి. స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ లిమిటెడ్,
ఖమ్మం

గృహనిర్మాణంలో కలప వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించండి.

Sai

అశక్తతను వెల్లడించుకున్నదే తప్ప ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. ఈ సమయంలో వేలాదిమంది స్త్రీలు వీధుల్లోకొచ్చి ప్రదర్శనలు నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. దొంగ నిల్వలను కూడా బయటకు తీశారు.

బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలలోనేగాక భూసమస్యపై సాగిన తెలంగాణా, తెభాగా పోరాటాలలోకూడా స్త్రీలు

అసంఖ్యాకంగా పాల్గొన్నారు. కేవలం శాంతియుత ప్రదర్శనలకేగాక బంధూఖులు పట్టి జమీందారులను ఎదిరించి సాహసోపేతమైన పోరాటాన్ని సాగించారు. బ్రిటిష్ వలస పాలకులను దేశంనుండి పారద్రోలడంలో ఈ పోరాటాలు కూడా ఎంతగానో వుపయోగపడ్డాయి.

తెలంగాణా పోరాటంలో పురుషులకేమాత్రం తీసిపోనిరీతిలో సాహసాన్ని చూపిన అయిలమ్మ, లచ్చుమ్మ, జైనాబి, రాములమ్మ, స్వరాజ్యంవంటివారు చరిత్రలో నిలిచిపోయారు. వీరి మార్గాన్ని అనుసరించిన మహిళలు యింకా అనేకులు వున్నారు.

అయితే యీ సాహసాలకూ, త్యాగాలకూ సరియైన ఫలితం స్వాతంత్ర్యానంతరం స్త్రీలకు సమకూరలేదు. పాలకుల మార్పే తప్ప పాలితులైన పేదల బ్రతుకుల్లో ముఖ్యంగా స్త్రీల బతుకుల్లో మార్పు పెద్దగా రాలేదు. అల్పసంఖ్యాకులుగావున్న ధనికవర్గాల ప్రయోజనాలు నెరవేరినప్పటికీ తరతరాలుగా అణచివేతకూ, దోపిడీకి గురౌతున్న పేదల ప్రయోజనాలు మాత్రం నెరవేరలేదు. స్వాతంత్ర్యానంతరం అధికారాన్ని చేపట్టిన పాలకవర్గాల వర్గ స్వభావమే ఇందుకు కారణం. వలసపాలకులు దేశాన్ని విడచివెళితే తమ కడగండ్లు తీరతాయని పలువురు భావించారు, కాని వారికి నిరాశే మిగిలింది.

పరదాస్య శృంఖలాలనుండి విముక్తి చెందిన యేజాతియైనా పలు విధములైన పీడనల నుండీ, అణచివేతలనుండి విముక్తి చెంది స్వీయమార్గంలో సర్వతోముఖాభివృద్ధి చెందగలదని ఎవరైనా భావిస్తారు. నిజానికి స్వీయమార్గంలో సర్వతోముఖాభివృద్ధి అన్న నినాదంతోనే పారతంత్ర్యంపై పోరాటానికి ప్రజలను సమీకరించడం జరుగుతుంది. ప్రజలెదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరాయి పాలననే కారణంగా చూపడం జరుగుతుంది. 1947 ఆగస్టు 15కు ముందు మనదేశంలో కూడా యీరకమైన పరిస్థితే వుండేది.

జాతీయోద్యమంలో ప్రధానపాత్ర నిర్వహించిన కాంగ్రెస్ స్వాతంత్ర్యానంతరం అధికారపార్టీగా మారి పాలకవర్గ ప్రయోజనాల పరిరక్షణకే కట్టుబడింది. స్వాతంత్ర్యోద్యమంలో అశేషత్యాగాలు నల్పిన సాధారణ ప్రజల ప్రయోజనాలను విస్మరించింది. తత్కారణంగా కార్మిక-కర్షకవర్గాలకు చెందిన పురుషులతోపాటు స్త్రీలు →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ

ఖమ్మం డివిజన్

ఖమ్మంజిల్లాలో మా సంస్థ కార్యకలాపాలు 1976 నుంచి మొదలయ్యాయి. చిన్న, సన్నకారు రైతులు, షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులవారికి చెందిన మెట్టభూములకు సాగునీటి సౌకర్యం కల్పించడం మన ముఖ్యోద్దేశ్యం. వాగులపైనుండి, నదులపైనుండి లేక సాగర్ కెనాల్ పైనుండి ఎత్తిపోతల పథకములు నిర్మంచడం, వాగులు, నదులు లేనిచోట గొట్టపు బావులు, బోరు బావులు నిర్మించడంద్వారా సాగునీటి సౌకర్యం కల్పించబడుతుంది.

మా సంస్థద్వారా 1976 నుండి క్రిందటి సంవత్సరం వరకు (1997 మార్చి వరకు) 185 ఎత్తిపోతల పథకములు మరియు 419 గొట్టపుబావులు నిర్మించి 26,476 ఎకరాలు మెట్టభూములు సస్యశ్యామలం చేశాము. తద్వారా 17,200 మంది చిన్న, సన్నకారు రైతులు, 5,166 షెడ్యూల్డ్ తెగల రైతులు, 5,872 షెడ్యూల్డు కులముల రైతులు లబ్ధిపొందారు. వీటి నిర్మాణానికి , మా సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం మరియు షెడ్యూల్డ్ కులముల సహకారసంస్థ, వెనుకబడిన తరగతుల సేవాసహకార సంస్థలు ఆర్థిక సహాయము అందించాయి.

1997-98 సంవత్సర ప్రణాళిక

ఖమ్మంజిల్లాలో ఈ సంవత్సరం, మున్నెన్నడూ లేనివిధంగా రు.950 లక్షల వ్యయంతో సాగునీటి సౌకర్యము లేని 10 ,000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యము కల్పించేలా ప్రణాళిక రూపొందించాము. ఇందులో 20 ఎత్తిపోతల పథకాలు (ఆన్‌గోయింగ్ స్కీములు), 14 ఎత్తిపోతల పథకాలు (కొత్తవి) నిర్మాణంలో వున్నాయి. లిఫ్ట్ ఇరిగేషన్ సెల్‌ద్వారా వివిధ మండలాలలో 22 ఎత్తిపోతల పథకాలు నిర్మించుటకు ప్రతిపాదించడమైనది. పై పథకములకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సమగ్ర గిరిజనాభివృద్ధిసంస్థ, భద్రాచలం, షెడ్యూల్డ్ కులముల సహకార సేవాసంస్థ, వెనుకబడిన తరగతుల సహకార సేవాసంస్థ మరియు శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల, పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా ఆర్థిక సహాయము కల్పించబడింది. ఇవికాక 4 ఎత్తిపోతల పథకములు నాబార్డు నిధులతో చేపట్టడం జరిగింది. ఈ పథకములన్ని ఈ సంవత్సరాంతానికి పూర్తిచేసి, నీరు విడుదల చేయడం జరుగుతుంది.

కార్యనిర్వాహక ఇంజనీరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ, ఖమ్మం.

సైతం దోపిడీకి, పీడనలకు గురవుతూనే వున్నారు. పురుషాధిపత్యం, సనాతన సంప్రదాయాలు, నిరక్షరాస్యతవంటివి ప్రత్యేకించి స్త్రీలను అథమస్థితిలోనే వుంచాయి.

ఈవిధమైన దుస్థితిలో వున్నప్పటికీ స్వతంత్ర భారత నిర్మాణానికి స్త్రీలు ఎన్నో విధాలుగా సేవలందించారు. దేశాభివృద్ధికై పలురకాలుగా సాగుతున్న కృషిలో పాల్గొంటున్న స్త్రీపురుషులలో స్త్రీలు 1951లో 39శాతం వుండగా, 1971లో 34శాతం, 1991లో 37.5శాతంగా వున్నారు. స్త్రీల శాతం కొద్దిపాటిగా తగ్గినప్పటికీ మూడింట ఒక వంతుకుపైగా కృషి స్త్రీలద్వారానే జరుగుతున్నదని యీ వివరాల ద్వారా అర్థమవుతున్నది.

స్త్రీలు ప్రధానంగా అసంఘటితరంగంలో పనిచేస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమూ, ఉపాధి కార్యక్రమాల తగ్గుదల కారణంగా స్త్రీల సంఖ్య తగ్గిపోతున్నది.

మనదేశానికి ప్రధానాధారంగా వున్న వ్యవసాయరంగంలో సైతం స్త్రీలు గణనీయమైన పాత్ర వహిస్తున్నారు. 1981నుండి 1991వరకు గల దశాబ్దకాలంలో వ్యవసాయ కార్మిక మహిళల సంఖ్య 2.83 కోట్లకు చేరినట్లు గణాంక వివరాలు తెలుపుతున్నాయి. ఈ దశాబ్దకాలంలో పురుష కార్మికులు 31.8శాతం పెరగ్గా స్త్రీ కార్మికులు 36.15శాతం పెరిగారు. అంటే వ్యవసాయరంగంలో వెచ్చించబడుతున్న స్త్రీల శ్రమ అంతకంతకూ పెరుగుతున్నదన్నమాట. కాని సమాన పనికి సమాన వేతనమన్న చట్టం అమలుకాకపోవడంతో స్త్రీలు తమ శ్రమకు తగిన ప్రతిఫలాన్ని పొందలేకపోతున్నారు. పురుషులతో పోల్చినప్పుడు 50నుండి 75శాతం తక్కువ ప్రతిఫలాన్ని స్త్రీలు పొందుతున్నారు. కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు సైతం స్త్రీలకు లభ్యంకావడంలేదు. పంజాబ్‌లోని మాల్వా ప్రాంతాన్ని తీసుకుంటే పత్తి తీసే మహిళా కార్మికులకు ఐదుకిలోలకు అయిదు రూపాయలు మాత్రమే ముడుతున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం కిలో పత్తికి రు.1.62 పైసలు యివ్వాలి. కాని ప్రభుత్వం నిర్ణయించిన కూలి అమలు జరగడంలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో సైతం వ్యవసాయ కార్మిక మహిళలకు చాలా తక్కువ వేతనమే లభిస్తున్నది. పురుష కార్మికులకు రోజుకూలి రు.50లు వున్నచోట స్త్రీలకు రు.30లు మాత్రమే వుంటున్నది. గిట్టుబాటు కూలి లభించకపోవడమేగాక భూస్వాముల దౌర్జన్యాలు రోజురోజుకూ ఎక్కువవుతున్నాయి. వాస్తవానికి దేశం మొత్తంమీదనే స్త్రీలపై అత్యాచారాలు ఏడాదికేడాది పెరుగుతున్నాయని యీ క్రింది పట్టిక చూస్తే తెలుస్తుంది.

మహిళలపై అత్యాచారాలు (నమోదైనవి)

సంవత్సరం	మానభంగాలు	దౌర్జన్యాలు	వేధింపులు
1990	196	177	2,061
1991	214	203	2,376
1992	276	226	2,301
1993	306	260	2,108
1994	309	290	1,668
1995	357	481	2,639

కేవలం నమోదైన కేసులను ఆధారం చేసుకొని మాత్రమే యీ గణాంక వివరాలను తయారుచేయడం జరిగిందన్న విషయాన్ని గమనంలో వుంచుకోవాలి. వెలుగులోకి రాని సంఘటనలు ఇంతకు కొన్నిరెట్లు అదనంగా వుంటాయి. సుమారుగా ప్రతి 70 నిమిషాలకొక మానభంగం జరుగుతున్నట్లు గతంలో ప్రభుత్వమే ప్రకటించింది.

స్వాతంత్ర్యానంతరం స్త్రీలకు సరైన విద్య, ఉద్యోగ సౌకర్యాలు లేకపోవడమేగాక వారి మాన ప్రాణాలకు కూడా రక్షణలేదని యీ వివరాలవల్ల అర్థమవుతున్నది. వీటికితోడు వరకట్న హత్యలు, వేధింపులు కూడా వుంటున్నాయి.

స్త్రీల శ్రమ ఎక్కువగా అసంఘటితరంగంలోనే వుపయోగపడుతున్నది. చట్టసభలలోగానీ, వున్నతాధికార ఉద్యోగాలలోగానీ స్త్రీల సంఖ్య చాలా తక్కువగా వుంటున్నది. స్వాతంత్ర్యం లభించి అర్థ శతాబ్ది అయినప్పటికీ పర్సనల్ చట్టాలలో స్త్రీ పురుష వివక్షతలు యిప్పటికీ సాగుతూనే వున్నాయి. దాదాపు మూడువంతులమంది స్త్రీలు నిరక్షరాస్యులుగా వున్నారు. గ్రామీణ స్త్రీలపై భూస్వాముల దౌర్జన్యాలు యిప్పటికీ కొనసాగుతూనే వున్నాయి. షెడ్యూల్ తెగలకు చెందిన స్త్రీలు నామమాత్రంగానే అభివృద్ధి చెందారు. ఆకలిచావులు, పెత్తందారుల అణచివేత వారి విషయంలో దైనందిన సమస్యలుగా మారాయి.

ఈ రకమైన పరిస్థితులు వున్నప్పుడు భారతీయ మహిళలకు స్వాతంత్ర్యం కారణంగా జరిగిన లాభమేమిటనే ప్రశ్న వేసుకుంటే సమాధానం చాలా అసంతృప్తిగా వుంటుంది. జాతీయ విముక్తి ఉద్యమానికీ, స్వతంత్ర భారత నిర్మాణానికీ వారందించిన సేవలు ధనిక వర్గాలకు మాత్రమే వుపయోగపడ్డాయి. తమ శ్రేయస్సునూ, ప్రయోజనాలనూ విస్మరించిన యీ స్వాతంత్ర్యంతో సంతృప్తిపడకుండా స్త్రీపురుష సమానతకు దారితీసే నిజమైన విముక్తి పోరాటాన్ని స్త్రీలు సాగించవలసివుంది. స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందుబాటులోకి రావాలంటే ఇంతకుమించి మరోమార్గం లేదు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

చుంచుపల్లి గ్రామ పంచాయతీ

కొత్తగూడెం మండలం, ఖమ్మంజిల్లా

ప్రగతిపథంలో చుంచుపల్లి గ్రామ పంచాయతీ

అభివృద్ధి కార్యక్రమాలు

* 1996-97 సంవత్సరంలో 2,65,161 రూపాయలతో 21 మొరంరోడ్లు నిర్మాణం పూర్తి చేయబడినవి.
* 35,000 రూపాయలతో రెండుబోర్లు వేయించడమైనది.
* చుంచుపల్లి పంచాయతీ ఏరియాలో మొత్తం 452 ట్యూబ్‌లైట్లు వెలుగుచున్నవి. యింకా అదనపు లైట్ల కొరకు 1996-97 సంవత్సరంలో 1.03 లక్షలు 36 పోల్సు కొరకు ఎ.పి.ఎస్.ఇ.బి. వారికి డి.డి. ద్వారా పైకం చెల్లించబడినవి.
* 1997-98 సంవత్సరంలో జె.ఆర్.వై. నిధుల నుండి రు.1,35,000లతో మూడు మెటల్ రోడ్ల నిర్మాణం చేపట్టబడినది.
* 1997-98 సంవత్సరంలో మెటల్ రోడ్లు 10, కల్వర్టులు రెండు మరియు ఒక బిల్డింగ్ నిర్మాణం కొరకు 5.50లక్షలతో యాక్షన్ ప్లాన్ మంజూరు చేయబడినది.
* 1997-98 సంవత్సరంలో గ్రామ పంచాయతీ ఏరియాలో సుమారు మూడు లక్షల రూపాయలతో 25 మొరం రోడ్లు నిర్మాణం కోసం ఎస్టిమేట్లు తయారు చేయబడుచున్నవి.
* 15 మంది సిబ్బందితో పంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించబడుచున్నవి.
* 1996-97 సంవత్సరంలో 85% ఇండ్ల పన్నులు వసూలు చేయబడినవి.
* 1997-98 సంవత్సరంలో ఇండ్ల పన్నుల రివిజన్ జరుగుచున్నది.

పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించవలసిందిగా చుంచుపల్లి గ్రామ పంచాయతీ ప్రజలను కోరడమైనది.

ఎం.సుధాకర్‌రావు	మోత్కూరి జనార్దన్	వాసిరెడ్డి ఉష
జిల్లా పంచాయతీ అధికారి	స్పెషల్ ఆఫీసర్	కార్యనిర్వహణాధికారి
ఖమ్మం	గ్రామ పంచాయతీ	గ్రామపంచాయతీ
	చుంచుపల్లి	చుంచుపల్లి

మరియు
గ్రామపంచాయతీ సిబ్బంది

పల్నాటి పుల్లరి తిరుగుబాటు

దేశం అట్టుడికిపోతున్నది. రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా ప్రదర్శనలకు పిలుపు వచ్చింది. ఈ రాక్షస చట్టానికి నిరసనగా ప్రదర్శన జరిపిన ప్రజలపై అమానుషంగా కాల్పులు జరిగాయి. ఆ అమానుషానికి నిరసనగా జరిగిన జలియన్‌వాలాబాగ్ సభపై రాక్షసదాడి సాగి, అపూర్వమైన హత్యాకాండకు దారితీసింది.

భారత సింహం గర్జించింది. అహింసాయుత, సహాయ నిరాకరణకు కాంగ్రెస్ పిలుపు యిచ్చింది. కలకత్తా కాంగ్రెస్ పన్నుల నిరాకరణ నినాదం, నాగపూర్ కాంగ్రెస్‌లో బలంపుంచుకొని, బెజవాడవర్కింగ్ కమిటీతో కార్యాచరణ రూపం సంతరించుకుంది.

అఖిల భారతం ఇచ్చిన ఆ పిలుపుకు పెదనందిపాడు స్పందించింది. అద్దంకి, సంతనూతలపాడు, దుద్దుకూరులు సహాయ నిరాకరణ శ్రేణుల్లో చేరాయి.

ప్రతిధ్వనించిన పల్నాడు

దేశం పిలుపు పల్నాట ప్రతిధ్వనించింది. పుల్లరి నిరాకరణ రూపం తీసుకుంది.

"పల్నాడు వెలలేని మాగాణి రా' అని అన్నా అది బాగా వెనుకబడిన ప్రాంతం.

బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో ఆ తాలూకా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచేందుకు ఎలాంటి ప్రయత్నం జరగలేదు. వార్తా సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు అతి హీనంగా ఉండేవి. వర్షాధారపు పంటలు, చెరువుల క్రింద, అవీ వర్షాధారపు చెరువులే. అక్కడక్కడా జరిగే సాగుతప్ప, తాలూకా అంతా సాగుభూమి లేదు. కొండలు, రాళ్ళతో నిండిన తాలూకా. పరిశ్రమలు లేవు. వాణిజ్యానికి అవకాశాలు తక్కువ.

అందువల్ల పశుపోషణ ఆ తాలూకాలో ఒక ప్రధానమైన వృత్తిగా రూపొందింది.

తాలూకా అంతటా చెప్పుకోదగిన అడవులు వున్నాయి. పచ్చటి భూములు, పెరుగుతున్న మొక్కలు పశువులకు, మేకలకు ఆకర్షణ. తరతరాలుగా పశువుల ఆటవిడుపుగా, ప్రజల బ్రతుకుదెరువుగా ఉండిన ఈ అడవులు 1878లో అటవీ చట్టాలతో ప్రభుత్వ గుప్పెటలోకి వెళ్ళాయి. అధికారుల జులుముకు, అక్రమార్జనకు నిలయాలుగా మారాయి.

ఫారెస్ట్ చట్టం తర్వాత పుల్లరి ప్రవేశించింది. పుల్లరి సాధారణ కుటుంబీకులకు తలబరువుగా తయారైంది.

1919, 1920, 1921 లలో తాలూకాలో కరువు తాండవించింది. ఆకులు, అలములు తిని బ్రతుకుతున్నారు.

అటువంటి స్థితిలో ఫారెస్ట్ చట్టాలు ప్రజలను దయ్యాలై పీక్కుతినసాగేయి. ఆవుకు మువ్పావలా, గేదెకు రూపాయిన్నర పుల్లరి చెల్లించాలి. ప్రతి ఆరు నెలలకు. మేకలు అడవికి శత్రువులు. అవి అందులో అడుగుపెట్టరాదు. పెడితే అధికారులు బందెకు తోల్తారు. బందె, మేత మామూలు విరుచుకుపడేవి. అది చెల్లించలేకుంటే ఫారెస్ట్ చట్టం క్రింద పోలీసులు పెట్టేకేసులు, అవి తప్పించుకునేందుకు లాయర్ల ఫీజులు, ప్రయాణాల ఖర్చులు, జరిమానాలు.



కన్నెగంటి హనుమంతు

పుల్లరి చెల్లించలేక జూలకల్లు కల్లగుంట రైతాంగం పశువులను తెగనమ్ముకున్నారు. పట్‌చర్ల ప్రజల ఆదాయం అధికారుల లంచాలకు చాలడంలేదు.

దిక్కుతోచని పల్నాటి రైతాంగానికి పన్నుల నిరాకరణ దివ్యమంత్రంగా తోచింది.

శ్రీ గోలి మల్లికార్జునశాస్త్రి సహాయ నిరాకరణ నినాదాన్ని పల్నాడు తాలూకా అంతా పరిచారు. ముత్తుకూరులో "చిన్న గాంధీ" అనబడేవారి నాయకత్వాన ప్రజలు సమీకృతులయినారు. ప్రభుత్వాధికారులను బహిష్కరించాలనే ఉద్యమం బలపడింది. రెంటచింతల కేంద్రంగా నాళం మట్టుపల్లి శ్రేష్ఠి కాంగ్రెస్ ప్రచారం సాగించాడు.

పల్నాడులో రేగుతున్న సెగలను గుంటూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ విన్నది. అటవీ శాసనోల్లంఘనకు తానే నాయకత్వం వహించాలని భావించింది. కాంగ్రెస్ ప్రచారానికి ముప్పై మంది కార్యకర్తలను పల్నాడు పంపాలని నిర్ణయించింది. పల్నాట సహాయనిరాకరణోద్యమ పంచాయతీలను ఏర్పరచాలని భావించి, పూనుకుంది. కారంపూడిలో పల్నాటి మహాసభ జరిగింది. విసిగిన ప్రజ వేలాదిగా హాజరైనారు.

పుల్లరి నిరాకరణకు, ప్రభుత్వాధికారుల బహిష్కరణకు సభ జయ జయధ్వానాల మధ్య తీర్మానించింది.

రుతువు భగ్నమైంది. మేతకు, నీటికి

→

స్వాతంత్ర్యస్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

తరలివచ్చిన కృష్ణవేణి సిరులు
పండుతున్న పుణ్యభూమి

50 వసంతాల స్వతంత్ర భారతావని అభివృద్ధి పథంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలు



నాగార్జున సాగర్ డ్యామ్

50 వసంతాల స్వతంత్ర భారతావని అభివృద్ధి పథంలో నాగార్జున సాగర్ ఎడమకాలువలు

-295కి.మీ. ప్రధాన కాలువతో 7000కి.మీ.ల పొడవైన మైనర్ కాలువలతో, 800 గ్రామములకు సాగునీటి ప్రయోజనము కలుగజేయుచున్న ఆధునిక దేవాలయము.

-ఆంధ్రదేశపు అన్నదాత

- నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలలో 10లక్షల ఎకరాలలో పంటల అభివృద్ధి

- 1030 మెగావాట్ల విద్యుదుత్పాదన సామర్థ్యము

-వివిధ ఎత్తిపోతల పథకముల ద్వారా మెట్ట ప్రాంతముల అభివృద్ధి ప్రదాయిని

- వేసవి కాలములో నీటి ఎద్దడి గ్రామాలకు గంగా ప్రసాదిని

- సాగునీటి నిర్వహణ, యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యానికై నూతన చట్టం అమలు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ NSP, టేకులపల్లి, ఖమ్మం జిల్లా.

కరువొచ్చింది. అటవీ చట్టాలు అమలు కారంపూసింది భగ భగమండే పల్నాటి గుండెకు సహాయ నిరాకరణ పిలుపు గాలిలా తోడైంది.

అది 1922 ఫిబ్రవరి నెల 16. ఆ వూళ్ళ పేర్లు రామావురం, జంగమేశ్వరపురం. మూడు వాయిదాల పుల్లరి కిస్తీకి మందీ మార్భలంతో రెవెన్యూ అధికారులు ముంగిట కూర్చున్నారు. పన్నెండు గంటల వ్యవధి యిచ్చారు. ఎదిరిస్తే వెనుకనున్న పోలీసును చూపారు.



వ్యవధి యిమ్మన్న కోరికను కఠినంగా నిరాకరించారు.

జెట్లిపాలెం, మంచాలపాడు అదేస్థితి.

చెల్లించని పన్నులకోసం కలెక్టర్ దొర వేంచేశాడు. పశువులను స్వాధీనం చేసుకున్నారు పన్నుకుమారుగా.

అటవీ అధికారులు రాక్షసులు. వారిని బహిష్కరించాలని ప్రజల పిలుపు. వారికి రెవెన్యూ కోరలు తోడైనాయి. వారినే బహిష్కరించడం తప్ప మార్గం లేకపోయింది జనానికి.

మాచెర్ల డిప్యూటీ తహసీల్దా రుకు పాలు దొరకలేదు. కలెక్టర్‌గారికి గుడ్లు కరువైనాయి. "నా మాటలు వినిపించండ"న్న కలెక్టర్ హుకుంకు డవ్పులు తిరస్కరించాయి. కాఫీ దొరకని కలెక్టర్ కారాలు, మిరియాలు నూరారు.

ఉన్నవ కమిటీ

పల్నాటి పరిస్థితుల పరిశీలనకు కాంగ్రెస్ శ్రీయుతులు ఉన్నవ లక్ష్మీనారాయణ, మాడభూషి వేదాంతం నరసింహాచార్యులు గారలను ఒక కమిటీగా నియమించింది. కమిటీ పల్నాడు పర్యటించి రైతాంగ పరిస్థితులు పరిశీలించారు. కలెక్టర్‌కు కనీస కోర్కెలను సమర్పించారు. సమస్య సామరస్య పరిష్కారానికి తీవ్రంగా కృషి చేశారు.

ప్రభుత్వ తలబిరుసుతనంతో ఈ ప్రయత్నం విఫలమైంది.

నాయకులకు శిక్షలు

కొత్తపల్లిలో బహిష్కరణ కార్యక్రమానికి భిన్నంగా ఒక యింట అటవీ అధికారులకు భోజనం పెడుతున్నారు. నబీసాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జాన్ అహమ్మద్ త్రయం ఈ ప్రయత్నాన్ని అరికట్టించి, అధికారులను కొట్టారని ఇంటి ప్రాంగణంలో అధికారం లేకుండానే ప్రవేశించారనే నేరాల క్రింద వారికి రెండు నెలలు, ఆరునెలలు శిక్షవేశారు.

ఉన్నవ లక్ష్మీనారాయణగారిపై 107 సెక్షన్ క్రింద సత్ప్రవర్తనకు బాండు యివ్వమని నోటీసు యిచ్చారు. శ్రీ నరసింహాచార్యులకు మరికొద్ది రోజులకు అలాంటి ఆదేశమే వచ్చింది.

పూచీ యిచ్చేందుకు ఇద్దరూ నిరాకరించడంతో పల్నాడు ప్రజలను రెచ్చగొడుతున్నారనీ, ప్రభుత్వోద్యోగులను సాంఘికంగా బహిష్కరిస్తున్నారని నేరాలు ఆరోపించారు. అరెస్ట్ చేశారు.

మేజిస్ట్రేట్ కోర్టుకు ఉన్నవకు వూరేగింపుగా తీసుకెళ్ళారు ప్రజలు.

కలెక్టర్ ఆజ్ఞకు నోరు తెరవని తప్పులు వందల సంఖ్యలో ఉన్నవకు వీరగీతాలు ఆలాపించాయి ఆవేశంగా.

అయిదు నిమిషాలలో విచారణ తతంగం పూర్తిఅయింది. ఉన్నవకు, మాడభూషికి చెరో ఏడాది శిక్షవేశారు.

గుంటూరుజిల్లా గళం విప్పింది. "మా నాయకులను విడుదల చేయండ"ని →

ప్రజాశక్తి 50వ స్వాతంత్ర్య స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక
శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘం

చింతూరు, ఖమ్మంజిల్లా

ఎం.డి. జహంగీర్
ప్రెసిడెంట్

గత 2 1/2 సంవత్సరాలుగా 9 లక్షల నుండి 24 లక్షల రూపాయల టర్నోవర్‌తో ఎల్లప్పుడూ రైతుల అభివృద్ధిపథంతో ముందుకు సాగుతూ 14 లక్షల రూపాయలు వ్యవసాయ రుణాలు అందించి చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యతనిస్తూ...

అభినందనలతో

ప్రెసిడెంట్: ఎం.డి. జహంగీర్
వైస్ ప్రెసిడెంట్: ఆకోజు నూకాచారి
సెక్రటరీ మరియు పాలకవర్గం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

APTECH

COMPUTER EDUCATION

We Change lives

CONTACT:

APTECH

COMPUTER EDUCATION

NEAR GANESH TEMPLE,
KOTHAGUDEM-507 101.
☎ 45535

వ్యవసాయ మార్కెట్ కమిటీ - కొత్తగూడెం

ఖమ్మంజిల్లా రైతు సేవలో మార్కెటింగ్ శాఖ

రైతు బంధు పథకం-రైతుల పాలిట వరం

- మార్కెట్ యార్డుల ద్వారా ఉత్పత్తులను విక్రయించే రైతులకు రైతు బంధు పరపతి కార్డుల జారీ
- గిట్టుబాటు ధర రాని యెడల పంటను గోదాములో నిల్వచేసి రు.50,000/- వరకు రుణం పొందే సౌకర్యం
- సరుకు విలువలో 75% వరకు రుణం మంజూరు
- రుణం మొత్తంపై నామమాత్రపు వడ్డీ
- ఒకసారి జారీ చేసిన రైతు బంధు కార్డు మూడేళ్ళపాటు అమలు
- నిల్వ చేసిన సరుకుకు భీమా సౌకర్యం
- రుణం చెల్లించేందుకు 90 రోజుల వ్యవధి.

రైతు బంధు కార్డుకై నేడే మీ పేరు నమోదు చేసుకోండి
వివరాలకు మార్కెట్ కమిటీ కార్యదర్శిని సంప్రదించండి

అన్నదాత సుఖీభవ

వ్యవసాయ మార్కెట్ కమిటీ - కొత్తగూడెం.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గిరిజనులే నాయకులుగా నిర్వహించుచున్న స్వచ్ఛంద సేవా సంస్థ

"గిరిజన ప్రజల సంఘం"

చట్టిగ్రామం, చింతూరు మండలం

గిరిజన ప్రజల సంఘం, ఇది ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. ఈసంస్థ ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లో గల మారుమూల గిరిజన రెవెన్యూ మండలాలు అయిన చింతూరు, కూనవరం మరియు వరరామచంద్రపురం మండలాలలో చురుకుగా అభివృద్ధి కార్యక్రమాలతో పనిచేస్తోంది. ముందు, ముందు ఈ జిల్లాలో గల అన్ని మండలాలలో పనిచేయాలన్నదే లక్ష్యం

ఈ సంస్థ 1984సంవత్సరంలో గిరిజన యువతీ,యువకులతో, గిరిజనులే కమిటీ సభ్యులుగా ఏర్పడి పనిచేస్తోంది. ఈ సంస్థ ఏర్పడకముందు మా మాతృ సంస్థ అయిన గిరిజన సీమ సంక్షేమసంఘం నందుకార్యకర్తలుగా మరియు నిర్వాహకులుగా అనుభవం గడించిన మేము మా సమస్యలపై మేమే ఎందుకు ఒక సంస్థగా ఏర్పడి పనిచేయకూడదు అనే తలంపుతో గిరిజన ప్రజల సంఘం అనే సంస్థను స్థాపించి కొన్ని ఆశయాలతో, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నిర్వహిస్తున్నాము.

ఈ సంస్థ ముఖ్య ఆశయాలు

గిరిజన ప్రాంతంలో గిరిజన యువతీ, యువకులను నాయకులుగా తయారు చేస్తూ, నాయకత్వపు లక్షణాలను పెంపొందింపచేయుట.

ముఖ్యంగా గిరిజన మహిళలను సామాజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా అన్నిరంగాలలో చైతన్యం పొంది, నాయకత్వం వహించేటట్లు ప్రోత్సహించుట.

గిరిజనులకు చట్టపరంగా ఉన్న అన్ని హక్కులనుకాపాడుట.

ప్రకృతి వనరులు అన్నిటిపైన యాజమాన్యపు హక్కును కలిగి ఉండేటట్లుపెంపొందింపచేయుట.

గిరిజనులలో ఉన్నకులవ్యవస్థను బలపర్చుట.

ప్రకృతి వైపరీత్యాలకు గురైన అన్ని వర్గాల ప్రజలకు తగినసహకారాన్ని అందించుట

మేము చేపట్టి నిర్వహించుచున్న కార్యక్రమాలు:

విద్యా కార్యక్రమం

ఉమ్మడి అటవీ యాజమాన్య పథకం (జె.ఎఫ్.ఎం.)

మహిళా పొదుపు సంఘాలు

మహిళా ఆర్థిక కార్యక్రమాలు

భూమి అభివృద్ధి, మరియు నీటి వనరులు

ఆరోగ్య కార్యక్రమాలు

గిరిజన హక్కులపై సెమినార్స్ మరియు వర్క్‌షాప్స్ ర్యాలీలు నిర్వహించడం

సిబ్బంది స్వయం అభివృద్ధికార్యక్రమాలు

విద్యాకార్యక్రమం : ఖమ్మం జిల్లాలో మేము పని చేయుచున్న మూడు మండలాలలో అధిక సంఖ్య నిరక్షరాస్యులు ఉన్నారు. (వి.ఆర్. పురం, కూనవరం, చింతూరు) "అందరికీ విద్య" అనే నినాదంతో ఇటు స్వచ్ఛంద సంస్థలు అటు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఇందులో భాగంగా పై మూడు మండలాల నుండి, అక్షరాస్యతకని 90మంది యువతీ, యువకులను ఎంపిక చేసి, సంవత్సరానికి 30మంది చొప్పన గత 3 సంవత్సరముల నుండి సంస్థ క్యాంపస్‌నందు సంవత్సరానికి 3నెలల పాటు, నివాస విద్యతో వీరిని అక్షరాస్యులుగా తయారుచేసి. వీరు వారి వారి గ్రామాలలో తాము నేర్చుకున్న విద్యను తమ తోటి వారికి అందించే విధంగా పాఠశాలలు నిర్వహిస్తూ, గ్రామ అభివృద్ధికార్యక్రమాలలో చురుకుగా పాల్గొనింపచేయుచున్నాము.

ఉమ్మడి అటవీ యాజమాన్య పథకం (జె.ఎఫ్.ఎం) పర్యావరణ సమతుల్యాన్ని దృష్టిలో ఉంచుకొని, నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ క్యాంప్స్ ప్రతి గ్రామాలలో నిర్వహించి, త్రాగునీటి ప్రాధాన్యతను, మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి నిర్వహించుచున్నాము. అదే విధంగా కేంద్రప్రభుత్వ 1988 అటవీ సంరక్షణ చట్టాన్ని ఆధారంగా చేసుకొని, రాష్ట్రప్రభుత్వం ఉమ్మడి అటవీ యాజమాన్య కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేయుచున్నది. అందులో భాగంగా మా సంస్థ ద్వారా నేటి వరకు భద్రాచలం, పాల్వంచ డివిజన్‌లలో సుమారు 16వ సంరక్షణ సమితులను చట్టపరంగా నమోదుచేసి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామస్థులు చురుకుగా పాల్గొనేటట్లు ప్రోత్సహిస్తూ, జె.ఎఫ్.ఎం. కార్యక్రమ జీ.ఓ.ను దాని యొక్క ఆవస్యకతను సభ్యులకు మరియు గ్రామస్థులకు తెలియచేయుచున్నాము.

మహిళా పొదుపు సంఘాలు : గతంలో గిరిజనులు తాము సంపాదించిన సొమ్మును గోతాలలోను, మరియు వెదురు గొట్టాలలో, ఇంటి చూర్లలోను గంపలలోను దాచేవారు. ఈ విధంగాదాచడం వల్ల చెదలు పట్టడం, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు కాలిపోవడం మూలంగా గిరిజనులు నష్టపోయి, అత్యవసరాలు వచ్చినప్పుడు షావుకారువద్దకు పోయి, అత్యధిక వడ్డీ తెచ్చుకొని, ఆసొమ్మును తీర్చలేక భూమిని, ఇతర ఆస్తులను వారికి అప్పగించి వీరు పాలేర్లు మరియు కూలీలుగా మారిపోయేవారు. దీనిని గుర్తించి మా సంస్థ ద్వారా 1990నుండి గ్రామాలలో పొదుపు సంఘాలను ఏర్పాటుచేసి, వారికి పొదుపు ఎడల ఆసక్తిని పెంపొందింప చేసినాము. వారి గ్రామాలలో మహిళలు పొదుపు ఎడల ఆకర్షితులై గ్రామగ్రామానగ్రూపులు ఏర్పడి,పొదుపు కల్గి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకొన్నారు. మాసంస్థ ద్వారా నేటికి పొదుపు సభ్యుల సంఖ్య 1020 మంది కాగా వచ్చే సంవత్సరం అంతానికి 2.000 మంది సభ్యులను ఏర్పాటు చేసి మహిళా పొదుపు బ్యాంక్ నిర్వహించాలనే లక్ష్యంతో ఉన్నాము.

భూమి అభివృద్ధి కార్యక్రమం : మా సంస్థ పనిచేయుచున్న మూడు మండలాలలో (వి.ఆర్. పురం, కూనవరం, చింతూరు) అడవుల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, పోడు వ్యవసాయాన్ని తగ్గించి, పల్లపు భూమిని అభివృద్ధి చేసి, గట్లు వేయుట, మోళ్ళు తీయుట, చదును చేయుట మొదలైన కార్యక్రమాన్ని చేపట్టి, అధిక దిగుబడివచ్చు విధంగా 9గ్రామాలలో సుమారు 200 ఎకరాలను సాగులోనికి తీసుకురావడం జరిగింది. వీటికి నీటి వసతి కొరకు ఐ.టి.డి.ఎ. వారికి గ్రామకమిటీల ద్వారా దరఖాస్తు చేయించగా, నీటి వసతికి తగిన ప్రాధాన్యతను ఇస్తామని తెలియజేశారు. మాకు ఈ కార్యక్రమం నిర్వహించుటకు ఆక్స్‌ఫామ్ (ఇండియా) ట్రస్ట్ సికింద్రాబాద్ వారు ఆర్థిక సహకారాన్ని అందించినారు.

ఆరోగ్యకార్యక్రమం : సంస్థ పనిచేయుచున్న మారుమూల గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రమే. ఏటువంటిజబ్బుకైనా ఈ గ్రామానికి 65 కి.మీ. దూరంలో గల భద్రాచలం పట్టణానికి వెళ్ళి వైద్యం చేయించుకోవలసిందే. చికిత్స చేయించుకోవాలంటే ఖర్చుతో కూడిన పని గిరిజనులు జబ్బుకు అయ్యే ఖర్చును భరించలేక మరియు మూఢనమ్మకాలపై ఎక్కువ ఆధారపడి ఉన్నందున ఎంతో మంది ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. మా సంస్థ దృష్టికి వచ్చిన అత్యవసర దీర్ఘకాలిక వ్యాధులకు, మరియు ప్రమాదాలకు గురి అయినప్పుడు మేము మాకు ఉన్న వాహనం ద్వారా వారిని తరలించితగిన చికిత్స చేయించడం జరుగుతోంది. ఇటువంటి ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి ఆక్స్‌ఫామ్ (ఇండియా) ట్రస్ట్ వారు ఆర్థిక సహాయాన్ని అందించుచుండగా, ఈ ప్రాంత ప్రజలు, ప్రభుత్వ అధికారులు, తగిన తోడ్పాటును ఇచ్చుచున్నారు.

గిరిజన హక్కులపై సెమినార్స్ మరియు వర్క్‌షాప్స్, ర్యాలీలు నిర్వహించడం :మన రాష్ట్రంలో గిరిజన (కోయ) అత్యధిక జనాభా కలిగిన జిల్లా ఖమ్మం. ముఖ్యంగా నూటికి నూరు శాతం గిరిజన తెగ ఉన్న ప్రాంతం భద్రాచలం డివిజన్ ఇప్పటికి వీరికి హక్కులను తెలుసుకోక వ్యాపారులు, దళారులు, ఇతరుల ద్వారా మోసపోతూనే ఉన్నారు. సంస్థ పని చేయుచున్న ప్రాంతంలో గ్రామస్థాయి, మండలస్థాయి, డివిజన్ స్థాయిలో సమావేశాలు, శిక్షణా తరగతులు, ర్యాలీలు నిర్వహించి, తమకు ఉన్న హక్కుల గురించి, మేధావులతో, గిరిజన నాయకులతో విపులంగా తెలియజెప్పడం జరుగుతోంది. గతంలో 1/70 చట్టాన్ని మార్పు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పుడు మేము స్పందించి, మాసంస్థ ద్వారా ఈ ప్రాంత ప్రజలతో చట్టాన్ని మార్పు చెయ్యి వద్దని, సైకిల్‌ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించడం జరిగింది. అలానే గిరిజనులకు ఆమోదయోగ్యమైన భూరియా కమిటీ నివేదికను వెంటనే చట్టం చెయ్యాలని మండలస్థాయిలో, జిల్లాస్థాయిలో భారీ ప్రదర్శనలు, బహిరంగసభలు నిర్వహించడం జరిగింది.



ఎ. రామారావు
ప్రాజెక్టు డైరెక్టర్

గర్జించింది. గుంటూరు ఆరు రోజులు హర్తాళ్‌తో బోసిపోయింది. బాపట్ల, గుంటూరు, ఒంగోలు కోర్టులు మూత పడ్డాయి. బజార్లనిండా జనం. వ్యాపారాలు బంద్.

విద్యార్థులపై 'వీర' విహారం చేస్తున్న పోలీసులను అడ్డగించ వెళ్ళిన కొండా వెంకటప్పయ్యతో సహా నాయకులను అరెస్ట్ చేశారు.

జిల్లా భగ్గుమన్నది. శాసనోల్లంఘన ఊపునందుకుంది. లాయర్లు ప్రాక్టీస్ వదిలారు. విద్యార్థులు స్కూళ్ళు వదిలారు.

ఈ ప్రభంజనం పల్నాటిలో శిస్తు నిరాకరణకు మరింత వేగమిచ్చింది.

పశువులను అడవికి తోలారు. పుల్లరి ఇచ్చేందుకు నిరాకరించారు. పోలీస్‌తో ఘర్షణ పడ్డారు. వందలాదిగా పట్టుకున్న పశువులను విడిపించుకున్నారు స్వంతంగా. అరెస్ట్ చేసిన వ్యక్తులను వదిలించుకున్నారు స్వయంగా.

కన్నెగంటి హనుమంతు అమరత్వం

పల్నాడు తాలూకా కోలగుంట్ల మజారా మించలపాడు పశుపోషణ ప్రధానవృత్తి గ్రామంలో. కన్నెగంటి హనుమంతు స్వగ్రామం.

పశువులను తోలుకుని అడవికి వెళ్ళిన అల్లుడు పసుపులేటి చెన్నయ్యను పోలీసులు తుపాకి మడమతో కొడుతున్నారని పశువుల కాపరి యువతి ఊర్లోకి ఉప్పు అందించింది. హనుమంతు ఘటన చోటుకు పరుగులెత్తాడు.

తూటా పేలింది.

"అమ్మా" అన్న కేక.

హనుమంతు కూలిన శబ్దం...

ఇదీ కాంగ్రెస్ విచారణ కమిటీ నివేదిక.

మించలపాడు ప్రజలు ''స్వరాజ్యం'' స్థాపించుకున్నారు. పశువులను మూకుమ్మడిగా విడిపించుకుపోతున్నారు. వార్త అందిన కలెక్టర్ జి.వి. రాఘవయ్య నాయకత్వాన రిజర్వ్ పోలీసును పంపారు. మించలపాడులో పశువులను పట్టుకున్నారు. మూటుకూరు బందెకు తోలాలని వారి ప్రయత్నం. అలా బందీవద్ద 120 గేదెలు, 50 మేకలను తరుముతూ బయలుదేరారు. ఇద్దరు పశువుల కాపరులను, ఒక పశువుల కాపరి వనితను అరెస్టు చేశారు.

ప్రజలు చుట్టుముట్టారు. మేకలను తరిమేశారు. ఒక వ్యక్తిని విడిపించుకున్నారు. కరణం తప్పుకోమని సలహా ఇచ్చాడు. కాని తప్పుకున్న ప్రజలు మరలా చుట్టుముట్టారు. నేలమీది రాళ్ళు పోలీసులపై కురికాయి. పరిస్థితి చేయిదాటిపోతోంది. రిజర్వ్‌ను నిలబెట్టి తుపాకులకు బాయినెట్‌లు బిగించమన్నాడు. తప్పుకోమని ప్రజలను హెచ్చరించాడు. అయినా జనం తప్పుకోలేదు. రాళ్ళవర్షం ఆగలేదు. ఒక వరుస కాల్పించాడు. ఒక మనిషి పడిపోయాడు. అయినా జనం జంకలేదు. తూటాలు బిగించమన్నాడు. కాల్చమన్నాడు. మరో యిద్దరు నేలకూలారు. జనం పారిపోయారు.

- ఇదీ ప్రభుత్వ కథనం.

మొదట కూలింది కన్నెగంటి హనుమంతు. రెండవ అమరుడు ఎల్లంపల్లి శేషుడు. మూడవ వ్యక్తి ఇన్‌స్పెక్టర్ బంట్రోతు.

తెల్లవారే సరికి - 1922 ఫిబ్రవరి 27 కలెక్టర్ సాయుధ శక్తులతో కుంచాలపాడు చేరాడు. ఊరందరినీ మందవేశారు. ఘర్షణలో పాల్గొన్న వారనే పేరిట ఇరవై ఎనిమిది మంది పురుషులను, తొమ్మిది మంది మహిళలను అరెస్ట్ చేశారు.

వారిపై కేసు విచారించిన సబ్ కలెక్టర్ జంబునాథయ్యర్ తీవ్రమైన శిక్షలు వేశాడు. శ్రీయుతులు కన్నెగంటి నాగయ్య, నల్లమోతుల వెంకయ్య, ఏనుగుల చిననరసయ్య, మిర్యాల నర్సయ్య, ఏనుగుల వీరయ్య, మిర్యాల చినకృష్ణమ్మ, మిర్యాల పిచ్చయ్య, నల్లమోతుల ఎల్లకొండయ్య, కన్నెగంటి వెంకటయ్య, ఒడ్డి వెంకటస్వామి, కోనని కోటయ్య, కండారపు వెంకటేశు, మొదలైన వారికి జైలు శిక్షలు వేశారు.

శ్రీమతులు పోలవరపు కోటమ్మ, మిర్యాల మంగమ్మ, ఎర్రగొర్ల బాలమ్మ, కోట ఆదెమ్మ, ఏనుగుల రామమ్మ, మిర్యాల కోటమ్మ, కొండా వెంకమ్మలకు తలా రు.75లు జరిమానా వేశారు.

మిర్యాల చిన్నయ్య 16 ఏండ్లవాడు. మిర్యాల బంగారయ్య వయస్సు 18 ఏండ్లు. ఇద్దరికీ జరిమానా వేశారు.

మరో కుర్రవాడు చిన అమ్మిగానికి ఒకటిన్నర నెలల శిక్ష వేశారు.

కోలకుంట్లలో హనుమంతు శవాన్ని ప్రభుత్వం పూడ్చి పెట్టింది. 4 రోజుల తర్వాత దంతలవాగు గట్టున సమాధి కట్టారు. దానిపై ఘటనను వివరిస్తూ ఒక శిలాఫలకం పెట్టారు.

శిలాఫలకంపై యుద్ధం

తక్షణమే శిలాఫలకాన్ని తొలగించాలని ప్రభుత్వం ఆదేశించింది. కరణం దానిని వారి ఇంటికి చేర్చాడు. ఉద్యమం తగ్గుముఖం పట్టిన తరువాత 1923 జనవరి 22న రెవెన్యూ అధికారులు యింటిపై దాడిచేసి ఆ శిలాఫలకాన్ని పగులగొట్టి ప్రక్కనున్న గుట్టలలో ముక్కలు ముక్కలుచేసి విసిరేశారు.

గాంధీగారు దెబ్బతీసారు

చౌరీచౌరాలో రైతాంగం తిరుగబడ్డారు. పోలీస్‌స్టేషన్ తగులబెట్టారు. ఇది ఫిబ్రవరి 5న జరిగింది. 12న ఉద్యమాన్ని ఆపివేయాలని తీర్పు చెప్పారు గాంధీగారు.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ దానిని ఆమోదించింది.

భారతదేశం ఆశ్చర్యపడింది!

పోరాడే ప్రజలు బాధపడ్డారు!!

ఆ తరువాతే రామాపురం ఘటన. జరిగింది. ఆ తరువాతే కన్నెగంటి హనుమంతు, శేషుడు అమరులైనారు.

అయినా అండలేని ఉద్యమం క్రమేపి కృశించిపోయింది.

మార్చి 22 నాటికే "రైతులు పుల్లరి చెల్లిస్తున్నారు" అని ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్రలో లేచిన ఒక తిరుగుబాటు కెరటం, ఆలిండియా నిర్ణయానికి దుల్లిపోయింది.

(డాక్టర్ వి. శేషగిరిరావు "గుంటూరు జిల్లాలో స్వాతంత్ర్యోద్యమం" అన్న పుస్తకం ఆధారంగా)

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో

వెంకటాపురం గ్రామ పంచాయతీ

వెంకటాపురం, ఖమ్మంజిల్లా

శ్రీ బందా కృష్ణ, ఇ.ఒ.

అభివృద్ధి పనులు:

1996-97 సంవత్సరం ఆడిట్ అయిన జె.ఆర్.వై. నిధులు
* వెంకటాపురంలో ఎడ్ల ఏలియా వీధిలో * ఎర్రావుల ముత్తయ్య వీధిలో * బిడెం వెంకట్రావ్ వీధిలో * మడుగూరి రమణయ్యవీధిలో * దర్శి భాగ్యలక్ష్మిగారి వీధిలో, * జాపతి వెంకన్న వీధి, * పి.డబ్ల్యు.డి. రోడ్డు నుండి సడాలమ్మవీధి *ఎన్. పుల్లయ్య ఇంటి నుండి వరహాస్వామిగారి ఇంటి వరకు
* రంగరాజపురం కాలనీ, * శంకరరావుగారి ఇంటి నుండి ఆంజనేయులు రోడ్ల నిర్మాణం చేయటం జరిగింది.
* కోనూరి ముత్తయ్య ఇంటి ఎదురుగా మంచినీటి బావి నిర్మాణం *మర్రిగూడెం, రంగరాజుపురం గ్రామాల్లో మంచినీటి బావుల మరమ్మతులు, ప్లాట్ ఫారాల నిర్మాణం
* రక్షిత మంచినీటి పథకం ద్వారా 50 ఇండ్లకు కుళాయిల కనెక్షన్ ఇవ్వటం జరిగింది. 2 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో పైపు లైన్ల నిర్మాణం పనులు, విస్తర్ణ పనులు మంజూరి చేయటం జరిగింది.

సిబ్బంది:

కార్యనిర్వాహణాధికారి: బందాకృష్ణ
జూనియర్ అసిస్టెంట్: పి. పుల్లయ్య
అటెండర్: కాశి, స్వీపర్: కె. రమణయ్య,బందే వాచ్‌మెన్: ఎం. జానిబాబు
6 గురు కాంట్రాక్టు లేబరు పని చేస్తున్నారు.

ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ

చింతూరు మండలం, ఖమ్మంజిల్లా

మోతుగూడెం (మోతుగూడెం పరిసర మారుమూల 15 గ్రామాలలో గిరిజన అభివృద్ధికి పాటు పడుతుంది)

సహాయ పొదుపు నిధి పథకం ద్వారా 12 గ్రామాలలో 157 మంది సభ్యులను చేర్పించి రు.50,797లు పొదుపు వసూలు చేయడం, సభ్యుల కుటుంబ అవసరాలకు గాను రు.30,000లు తాత్కాలిక రుణాలుగా అందించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుంది. మా సంస్థ ద్వారా భూ, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం చేబట్టి దబ్బగూడెం, వేములరాయి, గ్రామాలలో 50 మంది గిరిజన లబ్దిదారులను గుర్తించి భూమి చదును, గట్లు పోయడం, ఆధునిక వ్యవసాయంలో మెళకువలు, మేలు రకం విత్తనాలు సరఫరా జరుగుతుంది.

ఉమ్మడి అటవీ నిర్వహణలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు, అటవీశాఖ వారికి అనుసంధాన కర్తగా తమ సంస్థ 4 వన సంరక్షణ సమితులలో పాల్గొంటూ మరో రెండు గిరిజన గ్రామాలలో పిల్లల అటవీ నిర్వహణ (సి.ఎఫ్.ఎం) అనే కొత్త పథకాన్ని రూపొందించి పిల్లల ద్వారా విత్తనాలు నాటించి, చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేస్తుంది.

ఛైర్మన్ మరియు సభ్యులు

ఆషా స్వచ్ఛంద సంస్థ, మోతుగూడెం, ఖమ్మంజిల్లా.

శుభాకాంక్షలతో

దంతులూరి కృష్ణమూర్తి రాజు

వాజేడు నాగారం-ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం లి.

నెం. డి.1303 ఖమ్మంజిల్లా

అధ్యక్షులు: **శ్రీ దంతులూరి కృష్ణమూర్తి రాజు**

ఉపాధ్యక్షులు: **శ్రీ బత్తినేని మురహరిరావు**

పాలకవర్గ సభ్యులు:

బి.ఎస్.ఎస్.ఎస్. వి.ఆర్.కె. ప్రసాదవర్మ, అల్లి శ్రీరాములు, చిటమట కిషన్‌బాబు, దుబ్బాకుల కన్నవలి, మడప సత్యం, వత్సవాయి వరప్రసాదవర్మ, గగ్గూరి సత్యం, జగనభి ఈశ్వరరావు, శ్రీమతి కాల్వ దమయంతి, శ్రీమతి షేక్ అమీనాబి

మొత్తం సంఘ సభ్యులు: 2,340; స్వల్పకాలిక రుణములు: 32.03 లక్షలు ; దీర్ఘకాలిక రుణములు: 22.88 లక్షలు; 1997-98 వసూళ్ళు: 21.53 లక్షలు; 1997-98 ఇచ్చిన అప్పులు: 20.59 లక్షలు స్వల్పకాలిక.

కార్యాలయపు సిబ్బంది

1) శ్రీ దలాయి సత్తిరాజు, కార్యదర్శి; 2. శ్రీ సోమ సత్యనారాయణ, ఇన్‌ఛార్జికార్యదర్శి; 3. శ్రీ వద్మూరి వరప్రసాద్, గుమస్తా; 4. శ్రీ వేములవాడ నాగేశ్వరరావు అటెండర్

శుభాకాంక్షలతో

వెంకటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం లి.

నెం.బి.1063 :: ఖమ్మంజిలా

జె. శివాజీ
అధ్యక్షులు

అధ్యక్షులు:
శ్రీ జాగర శివాజీ
ఉపాధ్యక్షురాలు:
శ్రీమతి శీలం కనకదుర్గ

బాలసాని లక్ష్మీనారాయణ
పి.సి.సి.బి. ఛైర్మన్, ఖమ్మం

పాలకవర్గ సభ్యులు:

శ్రీ తాటి బాలచంద్రమూర్తి, శ్రీ బొల్లె రాధాకృష్ణ, శ్రీ మాడుగూరి సత్యనారాయణ, శ్రీ చిట్టెం గురుమల్లయ్య, శ్రీమతి యన్నమల్ల సావిత్రి, శ్రీ బోగట సమ్మయ్య, శ్రీ తంత్రపల్లి తిరుపతి, శ్రీ కొర్స సత్యం, శ్రీ మాటూరి నారాయణ, శ్రీ గద్దల అర్జున, శ్రీ కుర్సం చినమల్లేసు

మొత్తం సంఘ సభ్యులు: 2,450; స్వల్పకాలిక రుణములు: 36.61 లక్షలు దీర్ఘకాలికరుణములు: 16.53లక్షలు; 1996-97 వసూళ్ళశాతం: 79 శాతం

కార్యాలయ సిబ్బంది

1) ఎ.ఎస్. సత్యనారాయణ, కార్యదర్శి; 2) హెచ్. రమేష్, గుమస్తా 3) ఎం. బుజ్జిబాబు , గుమస్తా; 4) కె. రాములు, అటెండరు

174

స్వర్ణోత్సవ భారతంలో బండబారుతున్న బాల్యం

- ఇ.వి.బాలాజీ

జాతి వ్యుంోభివృద్ధికి పట్టుగొమ్మలై, జవసత్వాలందించే బాలలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యకరంగా ఉంటేనే ఏదేశమైనా అభివృద్ధి చెందుతుంది.

ఆకాశంలో మెరిసే ప్రతి మెరుపూ తన కోసమేననుకుంటూ ఆనందంతో కేరింతలు కొట్టే బాలలకు విద్య, వైద్యం సక్రమంగా అందించగలిగిన దేశమే అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. 200 సంవత్సరాల పాటు సాగిన వలస పాలన నుండి విముక్తి చెందిన భారతదేశం స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు ఘనంగా జరుపుకుంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఆగస్టు 15వ తేదీ ఉదయం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు త్రివర్ణ పతాక రెపరెపలతో శోభాయమానంగా కనిపిస్తాయి.

కాని, స్వాతంత్ర్యం కాదు జీవితమంటేనే ఏమిటో తెలియని కోట్లాది బాలల బంగారు బాల్యం బండలవుతుండగా, జానెడు పొట్టనింపుకోవడం కోసం పల్లెల్లో పశువుల కావర్లుగా, భూస్వాముల ఇళ్ళల్లో పాలేర్లుగా, పొలాల్లో కూలీలుగా, పట్నాల్లోని కార్ఖానాల్లో వర్క్‌షాపుల్లో, కాఫీ హోటళ్ళల్లో రెక్కలుముక్కలు చేసుకుంటున్న బాలల దుస్థితి పట్ల ప్రభుత్వాలు మొసలి కన్నీరు మాత్రమే కారుస్తున్నాయి.

కడుపు నింపుకోవడం కోసం బడులకెళ్లాల్సిన వయసులో పనుల కెళుతున్న బాలలు ఒక వైపున, తల్లిదండ్రులు ఆదరణ కరువై లేదా వారిని కోల్పోయి ఇళ్ళ నుండి వెళ్లిపోయి అనాథబాలలుగా వీధుల్లో తిరుగుతూ సమాజానికి సవాల్‌గా తయారవుతున్న బాలలు ఒక వైపున జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నారు.

స్వాతంత్ర్యం లభించి 50 ఏళ్ళు గడిచినా ఇంకా అందరికీ విద్య అందనంత దూరంలో ఉంది. బడి ఎలా ఉంటుందో తెలియని బాలలు కొందరైతే, బడి కెళుతూ మధ్యలో మానేసే బాలలెందరో, చదువుకుందామనుకున్నా చదువుకోనలేని బాలలు ఇంకెందరో ఉన్నారు. ప్రభుత్వాల అశ్రద్ధ, అలక్ష్యం కారణంగా భావిపౌరుల భవిష్యత్ అంధకారమవుతోంది. పేదరికం, నిరుద్యోగం, అవిద్య, అనారోగ్యం, అసాంఘిక శక్తులు, అశాంతి, అభద్రతల నడుమ బాల్యం నలిగిపోతోంది. కేవలం ప్రభుత్వం నిర్లక్ష్యమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించిన 10 ఏళ్ళలో నిరక్షరాస్యత నిర్మూలించాలని జాతి నేతలు విధాన నిర్ణయంగా ప్రకటించారు. రాజ్యాంగంలో లిఖించారు. దాన్ని పదేళ్ళపాటు పొడిగిస్తూ వచ్చారు. 50 ఏళ్ళు గడిచిన తర్వాత కూడా ఇంకా 50 శాతం మందికి అక్షరాలు ఎలా ఉంటాయో తెలీదు. చదువంటే ఏమిటో తెలియదు.

అయితే 2000 సంవత్సరాల నాటికి దేశంలో అందరికి విద్య అందింస్తామని ప్రభుత్వాలు గొప్పాలుకొడుతున్నాయి. ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ చట్టం తీసుకు రానున్నామని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గత కొంత కాలంగా ప్రకటనలు జారీ చేస్తోంది. దేశంలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలించకుండా అందరికీ విద్య ఎలా అందిస్తారో, పసి వయస్సులో బతుకు బండి లాగుతున్న బాలల్ని బడికి ఎలా పంపిస్తారో పాలకులకే ఎరుక. ప్రతిఏటా స్వాతంత్ర్య దినోత్సవంనాడు, అలాగే ప్రతి సారి ఎన్నికల ముందు ఆశల రేపుతూ ఏవో ప్రకటనలు చేయడం ఆ తర్వాత మరిచిపోవడం మామూలే లేదా నామమాత్రపు చట్టాలు తయారుచేసి చేతులు దులుపుకోవడం అలవాటుగా మారింది.

దేశంలోని మొత్తం బాలల్లో మూడవ వంతు మందికి అక్షర జ్ఞానం లేదని, జీవితంలో ఒక్కసారి కూడా బడికి వెళ్ళడం లేదని అధికారిక లెక్కలు తెలియచేస్తున్నాయి. 1995-96 సంవత్సరంనాటికి దేశంలో సుమారు 15 కోట్ల మంది బాలలుండగా, వారిలో 10 కోట్ల మంది మాత్రమే బడికి వెళుతున్నారు. మిగిలిన బాలలంతా బాల కార్మికులుగా లేదా వీధి బాలలుగా బతుకు బండి లాగిస్తున్నారు.

అంతర్జాతీయ కార్మిక సంఘం రూపొందించిన నివేదిక ప్రకారం భారతదేశంలో 1975 నాటికి కోటి 50 లక్షల మంది బాల కార్మికులున్నారు. 1977-78 సంవత్సరంలో నిర్వహించిన నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం కోటి 62 లక్షలు ఉన్నారు. 1983లో ప్రణాళిక సంఘం లెక్కల ప్రకారం కోటి 73లక్షల బాల కార్మికులున్నారు. 1983లోనే బరోడాకు చెందిన ఒక ప్రైవేట్ ఏజెన్సీ నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలో 4కోట్ల 40 లక్షల బాల కార్మికులున్నారు. మనీలాలోని ఒక ఏజెన్సీ భారతదేశంలో సగం మంది ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారని 10 కోట్లకు పైగా బాలలు కార్మికులుగా ఉన్నారని పేర్కొంది.

అయితే 1994 ఆగస్టులో కేంద్ర కార్మిక శాఖ ప్రకటించిన ప్రకారం దేశంలో 2 కోట్ల మంది బాలకార్మికులున్నారు. వారిలో 20 లక్షల మందినైనా కష్టాలచెర నుండి తప్పించి చదువు చెప్పించాలని లక్ష్యంగా →

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

గిరిజన సీమ సంక్షేమ సంఘం

చింతూరు, ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్

గిరిజనులకు, స్త్రీలకు, పిల్లలకు తమ వంతు సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటైన సంస్థే గిరిజనసీమ సంక్షేమ సంఘం. తన ప్రాధాన్యతాక్రమాన్ని మరువకుండా చిన్న చిన్న సంస్థలను గ్రూపులను ప్రోత్సహిస్తూ మొత్తం తూర్పు కనుమలలో పని చేయాలనే సంకల్పంతో "అరణ్యక" అనే నెట్‌వర్క్‌ను ప్రారంభించాము.

అరణ్యిక వేదిక ద్వారా తూర్పు మరియు పశ్చిమ గోదావరి లో 4 సంస్థలకు ఆర్థిక సహకారం తో పాటు తగిన ప్రోత్సాహాన్ని సాంకేతిక సహకారాన్ని అందిస్తుంది. వేరే వేరే జిల్లాల్లోని సంస్థలకు కూడా తమ వంతు సహకారాన్ని సలహాలను అందిస్తుంది.

మానవ మనుగడకు విపత్తు కలగకుండా వుండేందుకు "మన్య ప్రాంత చైతన్య జాతర" అనే కార్యక్రమాన్ని రూపొందించాము. దీని ద్వారా విశాఖ జిల్లాలోని అరకులోయ ప్రాంతములో సంభవించబోయే విపత్తును దృష్టి యందుంచుకుని గనులు త్రవ్వకం, సినీ స్టూడియో నిర్మాణం, రియల్ ఎస్టేటు కట్టడాలు మొదలైనవాటిని నిరోధించే ఉద్దేశ్యంతో ఆ ప్రాంత ప్రజలను చైతన్యవంతులను చేసి, ఒక గిరిజన ప్రాంతానికి మరొక గిరిజన ప్రాంతానికి, గల తేడాలను సమస్యలను తెలుసుకుంటూ, సహజీవనం చేయటానికి ఈ కార్యక్రమాన్ని ప్రధానంగా రూపొందించడం జరిగింది. దీనిలో భాగంగా, పర్యాటక స్థలంగా పేరొందిన "అరకు" ప్రాంతము నేడు పర్యాటకుల ప్రభావం చేత అన్ని సరకులపై రేట్లు పెరిగి ఆ ప్రాంత వాసుల జీవనసరళి దెబ్బతింటుందని గమనించి, ఈ పర్యాటనలను జాతీయ సమగ్రతను కాపాడే పర్యటనలుగా మార్చేందుకు తగిన పథకాలను రూపొందిస్తున్నాము. సాదరంగా ఆహ్వానిస్తున్నాము, ఈ సమాజాభివృద్ధి కార్యక్రమంలో పనిచేయటానికి ముందుకు వచ్చేవారికి భోజనము, బట్టలు, మరియు నివాసము ఏర్పాటు చేయగలము.

వి.బి. చంద్రశేఖరన్
ప్రధాన కార్యనిర్వాహకులు
గిరిజన సీమ సంక్షేమ సంఘం
చింతూరు , ఖమ్మం జిల్లా

అలుబాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

నెం.బి. 1083, బ్రాంచి వెంకటాపురం, ఖమ్మంజిల్లా


టి. మల్లిఖార్జునరావు,

అధ్యక్షులు: **శ్రీ తోట మల్లిఖార్జునరావు**

ఉపాధ్యక్షులు: **శ్రీ రొడ్డా సత్యనారాయణ**

కార్యవర్గ సభ్యులు:
శ్రీ ఎక్కల రామన్న శ్రీ సుంకర ప్రసాద్, శ్రీ బొల్లె నరసింహా రావు, శ్రీ ఎక్కల నరసింహారావు, శ్రీ తేతల రాంబాబు, శ్రీ యడ్ల గోపాలస్వామి, శ్రీ ముమ్మనేని నరసింహారావు, శ్రీ సున్నం నరసింహారావు, శ్రీ పూనెం సమ్మయ్య శ్రీమతి యరమాటి నాగమణి, శ్రీమతి దుర్గం పోశమ్మ

సంఘం సిబ్బంది:
1. డొంకాడ సర్వేశ్వరరావు - కార్యదర్శి **2. గంపా రాంబాబు** - గుమస్తా

సభ్యుల సంఖ్య: 1,805, సంఘం యొక్క వాటా ధనము: రు.1,85,300-లు
రావలసిన స్వల్పకాలిక ఋణములు: రు.11,26,554,4,82,700క్ష16,09,254
రావలసిన దీర్ఘకాలిక ఋణములు: రు.8,50,986లు
మొత్తం లబ్దిదారుల సంఖ్య: 525 మంది
సభ్యులు తమ ఋణములు సకాలములో చెల్లించినట్లయితే సంఘమును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుటకు అవకాశము కలదు. ఇకనైనా చెల్లించని వారు, చెల్లించిన యెడల సంఘ అభివృద్ధికి తోడ్పడగలరు.పాలక వర్గము ఏర్పడి రెండు సంవత్సరములు పూర్తయిన సందర్భముగా సభ్యులందరికి మా శుభాకాంక్షలు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా సభ్యులందరికి మా శుభాకాంక్షలు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకంక్షలతో

యర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ

కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా

సర్పంచ్ : శ్రీమతి కారుమంచి మారుతమ్మ

ఉపసర్పంచ్ : పి. సత్యనారాయణ


శ్రీమతి కారుమంచి మారుతమ్మ
సర్పంచ్

వార్డుమెంబర్లు :

కోటా శారమ్మ
జెట్టి సావిత్రమ్మ
సింగుసాల ప్రసాదు
కొలిగిపోగు ఆనందం
కోవిలా ఆలివేలు
తిగుళ్ళ గోపయ్య
నల్లగట్ల రోశయ్య
బీరవెల్లి పుల్లయ్య

గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ :
ఎన్.ఆర్.కె. శర్మ

అభివృద్ధి కార్యక్రమాలు

1. పాతమరియు కొత్త యర్రబోయినపల్లి ఎస్.సి. కాలనీలో రోడ్ల నిర్మాణం, శ్లాబ్ కల్వర్టు నిర్మాణం
2.పాత యర్రబోయినపల్లిలో మంచినీటి పథకం నిర్మాణం
3. పాత మరియు కొత్త యర్రబోయినపల్లి గ్రామంలో రోడ్లనిర్మాణం, వీధి దీపాలు నిర్వాహణ.

పెట్టుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించుకుంది. అయితే పైన పేర్కొన్న ఏ సంఖ్యకూడా ఖచ్చితమైనదిగా చెప్పలేం. కాని ప్రభుత్వం చెప్పిన విధంగా 2 కోట్ల కంటే రెట్టింపు అంటే 4 కోట్ల మంది బాల కార్మికులు ఈ దేశంలో ఉన్నారని అనేక స్వచ్ఛంద సంస్థలు చెపుతున్నాయి.

11 ప్రమాద కరమైన పనుల్లో బాల కార్మికులను వినియోగించడం నిషేధిస్తూ 1986 డిసెంబర్‌లో భారత ప్రభుత్వం ఒక చట్టంచేసింది. బీడీల తయారీ, కార్పెట్ తయారీ, సిమెంట్ పరిశ్రమ, అద్దకం, ఫైర్ వర్క్స్, సబ్బులు, నిర్మాణ పనులు తదితర వాటల్లో 14 ఏళ్ళ లోపు బాలలను పని చేయించరాదని, అలా చేయిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం "హెచ్చరించింది" ఇతరత్రా పనులు చేస్తున్న బాలల వట్ల కూడా కార్మికశాఖాధికారులు శ్రద్ధ వహించాలని, వారికి రక్షణ కల్పించడంలోను, తగిన వేతనాలు ఇప్పించడంలోనూ కృషిచేయాలని ఆదేశించింది.

బాల కార్మిక వ్యవస్థ "నిర్మూలన"లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 1994లో బాల జ్యోతి' పేరిట ఒక ప్రాజెక్ట్ చేపట్టింది. 2 కోట్ల మంది బాల కార్మికుల్లో కనీసం 20 లక్షల మందిని దాని నుండి విముక్తి చేయాలని సంకల్పించిన కేంద్ర ప్రభుత్వం 1996-97లో కేవలం లక్షన్నర బాలల విముక్తికి మాత్రమే పథకాలు రూపొందించి నిధులు విడుదల చేసింది. పట్టణాలు, నగరాల్లో ప్రమాదకర పనుల్లో ఉన్న బాలలను గుర్తించి వారిని అక్కడి నుండి తొలగించి ప్రభుత్వం ప్రత్యేకంగాఏర్పాటు చేసిన పాఠశాలల్లో వృత్తి విద్య నేర్పుతూ చదువుచెప్పాలి. దేశవ్యాపితంగా 76 జిల్లాల్లో ఈ ప్రాజెక్టులు నెలకొల్పారు. కార్మిక శాఖాధికారులు అన్ని పరిశ్రమలకు తిరిగి, వారు పనులు చేస్తున్న ప్రాంతాల్లో పర్యటించి బాల కార్మికులను తీసుకువచ్చి పునరావాసం కల్పించాలి.

అయితే కనీస వేతనాలు ఇప్పించడంలో, కనీస వసతులు కల్పించడంలో పెద్దలకే సహకరించని, కార్మికుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోని కార్మిక శాఖాధికారులు యధాప్రకారం ఈ ప్రాజెక్టును కూడా వీలున్న మేరకు చెడగొడుతున్నారు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 17 జిల్లాల్లో 460 పాఠశాలలు ప్రారంభించారు. వాటిలో 30,260 మంది బాలలకు అవకాశం కల్పించాలి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 75 పాఠశాలలు ఏర్పాటుకు అవకాశం ఉంది. వాటిల్లో 8 వేల మంది బాలలకు పునరావాసం కల్పించాలి. అయితే ఇంత వరకు కేవలం 2వేల మంది మాత్రమే అధికారులకు కన్పించారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో కేవలం 1360 మందిని మాత్రమే వెతకాలని నిర్ణయించారు. 60 లక్షలకు పైగా ప్రజలు నివసిస్తున్న హైదరాబాద్ మహానగరంలో కేవలం 8వేల మందిని మాత్రమే గుర్తించాలని నిర్ణయించగా అందులో 2వేల మంది బాల కార్మికులు మాత్రమే అధికారులకు కన్పించడం మరీ దారుణం. ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షలకుపైగా బాల కార్మికులున్నట్లు అధికారిక అంచనా కాగా ఈ సంఖ్య అధికారిక లెక్కలకు రెట్టింపు ఉంటుందని అనాధికార అంచనా అందులో 30వేల మందికి పునరావాసం కల్పించాలని ప్రభుత్వం సంకల్పించి రెండేళ్ళయినా సగం మందిని కూడా విముక్తి చేయలేక పోయింది. పరిశ్రమల యజమానులు దగ్గర లంచాలు తింటూ కార్మికులకు ద్రోహం చేసే అధికారులు, కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ ఆచరణలో బాలల శ్రమ దోపిడీని మరింతగా పెంచుతున్న పాలకులు దేశంలో అందరికీ విద్య నేర్పించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం వంటి బృహత్తర కార్యక్రమాలను అమలు వరుస్తారా? పరాయి పాలకుల నుండి దేశ విముక్తి కోసం ఆత్మత్యాగం చేసిన యోధుల కలలు ఈ పాలకుల కారణంగా కల్లలవుతున్నాయి.



ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్య

అక్షర క్రమంలో ద్వితీయ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో దేశంలో 12వ స్థానంలో ఉంది. కాగా బాల కార్మికుల సంఖ్యా పరంగా చూస్తే మన రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటె అగ్రభాగాన ఉంది. దేశంలో 2కోట్ల బాల కార్మికులుంటే మన రాష్ట్రంలోనే 20 లక్షలున్నట్లు అధికారిక అంచనా. దేశంలో

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్.)

పోచవరం, కల్లూరు మండలం, ఖమ్మంజిల్లా

కాటేపల్లి గోపయ్య, అధ్యక్షులు

సొసైటీ స్థాపన: : 10-7-1958

మొత్తం సభ్యులు : 5,055

S.C. of Members	5,28,540
T.D. of Members	19,825.40
Govt. of Share Capital	: 20,000
S.A.O. Loans	: 38,52,508.00
C.T. Loans	: 23,44,271.00

జూన్ నెల మాసాంతానికి వసూళ్ళు 70శాతం

పాలక వర్గం: **కాటేపల్లి గోపయ్య**, అధ్యక్షులు
ఆవుల మోహనరావు, ఉపాధ్యక్షులు

కమిటీ సభ్యులు :
జ్యేష్ఠ సాంబశివరావు, నర్వనేని ప్రసాదరావు, ఆర్. రాజారాములు, ఎస్.కె. హుస్సేన్‌సాబ్, ఎ. ఆంజనేయులు, ఎం. కృష్ణ, కె. సైదమ్మ, వి. రాధమ్మ, ఎస్. వెంకటేశ్వర్లు, బి. నరసింహారావు, ఎ. బీమ్లా, పి. రంగారావు, ఎం. అంజయ్య

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

పోచారం గ్రామ పంచాయతీ

కల్లూరు (మండలం), ఖమ్మం (జిల్లా)

శ్రీమతి కటుకూరి సుగుణమ్మ	సర్పంచ్
గోళ్ళ వెంకటేశ్వర్లు	ఉప సర్పంచ్
చింతలపూడి కళావతి	వార్డుమెంబరు
జువ్వనబోయిన బూదెమ్మ	వార్డు మెంబర్
మెదరమెట్ల కిశోర్	వార్డు మెంబర్
గొర్రెపాటి కృష్ణయ్య	వార్డు మెంబర్
గొర్రెపాటి నగేష్	వార్డు మెంబర్
కంచెపోగు తిరుపతయ్య	వార్డు మెంబర్
గొర్రెపాటి బాబు	వార్డు మెంబర్

శ్రీమతి కటుకూరి సుగుణమ్మ
సర్పంచ్

అభివృద్ధి కార్యక్రమాలు:

1. 2 లక్షలతో చెరువు పంట కాల్వ నిర్మాణం
2. స్మశాన వాటికకు రోడ్డు, బస్ స్టేషన్ నిర్మాణం
3. వాటర్ ట్యాంక్ నుండి హరిజనవాడకు 800 మీటర్లు పైపులైను వేయటం, సైడ్ కాల్వల నిర్మాణం.

గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్: **ఎన్.ఆర్.కె. శర్మ**

శుభాకాంక్షలతో

రేజర్ల గ్రామ పంచాయతీ

సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా

గుర్రాల సరోజిని, సర్పంచ్

అభివృద్ధి కార్యక్రమాలు:

1. లక్షా ఇరవై వేల రూపాయలతో మంచినీటిబోర్లు వేయటం జరిగింది.
2. రు.10 లక్షలతో రక్షిత మంచినీటి పథకం నిర్మాణం
3. రు.6 లక్షలతో జన్మభూమి కార్యక్రమాలు
4. 2 లక్షలతో రోడ్ల నిర్మాణం
5. సుమారు 80 వేలతో బొడ్డు రాయిబజార్‌కు రోడ్డ వేయటం జరిగింది

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యాలయం వైరా
రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యాలయం పల్లిపాడు

(నర్సరీ నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో విద్యా బోధన

రవీంద్రనాథ్ ఠాగూర్ జూనియర్ కళాశాల

వైరా, ఖమ్మంజిల్లా

ఆఫర్ చేస్తున్న గ్రూపులు: M.P.C., Bi.P.C., H.E.C., C.E.C.

స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ

నోట్: స్కూల్ బాలురకు వసతి కలదు

అక్షరాస్యత నగటు 52 శాతం కాగా ఆంధ్రదేశ్‌లో కేవలం 44 శాతం మాత్రమే. మన రాష్ట్రంలో హైదరాబాద్, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు మాత్రమే 71, 53, 53 శాతంతో జాతీయ నగటును అధిగమించాయి. కేవలం 7 జిల్లాలు మాత్రమే రాష్ట్ర నగటు 44 శాతం అధిగమించాయి. మిగిలిన 13 జిల్లాల్లో అక్షరాస్యత శాతం మరింత దారుణంగా ఉంది. రాష్ట్ర రాజధాని పొరుగున గల మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలు నిరక్షరాస్యతలో, మూఢ విశ్వాసాల్లో ముందున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా అక్షరాస్యత 29 శాతం కాగా, మెదక్, నిజామాబాద్, జిల్లాలో 32 శాతం ఉంది. కాగా మహిళలు అక్షరాస్యతా క్రమానికి వస్తే 17 జిల్లాలో 20 నుండి 40 శాతం మధ్యన ఉంది. ఇక షెడ్యూల్డు కులాలు, తెగల విషయానికి వస్తే అక్షరాస్యత మరింత అధోగతిలో ఉన్నాయి. రాష్ట్ర జనాభా 7 కోట్లు దాటగా 1996-97 విద్యా సంవత్సరంలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలల సంఖ్య కోటి 13 లక్షలు మాత్రమే. జనాభాలో మూడవ వంతు వరకు 14 ఏళ్ళలో వు బాలలే ఉంటారు. మొత్తం బాలలు 2 కోట్లుగా అంచనా వేస్తే అందులో పాఠశాలకు వెళ్ళే వయసు రాని బాలలు 50 లక్షల మంది వరకు వుంటారనుకొన్నా మరో 40 లక్షల మంది వరకు పాఠశాలలకు దూరంగానే ఉన్నారు. బాలల్లో 30 శాతం బడులకు వెళ్ళడంలేదని అధికారిక లెక్కలే చెపుతున్నాయి..

కాగా బడికెళుతున్న పిల్లల్లో సగంమంది 5వ తరగతి పూర్తయ్యే నాటికే మానేస్తున్నారు. మరో 30 శాతం మంది 10 వతరగతి లోపు మానేస్తున్నారు. నూటికి ఒక్కరు మాత్రమే యూనివర్శిటీ చదువు వరకు వెళ్ళగలుగుతున్నారు. పల్లెల్లో విద్య పట్ల అవగాహన లేక పోవడం ఒక కారణమైతే, చదువు చెప్పించలేక పోవడం ఏదో ఒక పని చేసుకుంటే పొట్టగడుస్తుందని భావించడం, ఆర్థిక సమస్యలు, అజ్ఞానం, భయాలు, సాంఘిక వెనుకబాటుతనం బాలలను చదువుకు దూరం చేస్తున్నాయి. దీంతోఅనేక రంగాల్లో బాలలు వెట్టి కార్మికులుగా మారిపోయారు. నేడు పట్నాల్లో అయితే మాఫియా ముఠాల చేతుల్లో పావులుగా తయారై సంఘ వ్యతిరేక శక్తులుగా, రౌడీలుగా కూడా తయారవుతున్నారు. తల్లిదండ్రులు ఆలనాపాలనా లేనివారేఎక్కువగా ఇలా తయారవుతున్నారు. నగరాల్లో ఈ రోజున ఏ రోడ్డుపై చూసినా అనాథ బాలలేకనిపిస్తున్నారు. సైకిల్‌షాపుల్లో, మెకానిక్ షెడ్డులో, కాఫీ హోటళ్ళలో, చిన్న చిన్న వర్క్‌షాపుల నుండి ప్రమాదకరమైన పనులు వరకు ఎక్కడ చూసినా బాల కార్మికుల కనిపిస్తూనే ఉన్నారు. పల్లెల్లో సరైన విధంగా పాఠశాలలు లేవు, కాగా పట్టణాల్లో ఏ స్కూల్ చూసినా క్రిక్కిరిసి ఉంటున్నారు. కాని అధిక సంఖ్యలో పిల్లలు వీధిబాలలుగా ఉన్నారు. విద్యకు ఏటా వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పే ప్రభుత్వాలు వాస్తవానికి అనుగుణంగానూ, చిత్తశుద్ధితోనూ వ్యవహరించడంలేదు. మన రాష్ట్రంలో ఇప్పటికే 7210 నివాస ప్రాంతాలకు కిలోమీటర్ దూరంలోవు ప్రాథమిక పాఠశాలలు లేవు. ప్రాథమిక పాఠశాలలు మొత్తం 64,600 ఉన్నాయి. అయితే వాటిల్లో 43,275 పాఠశాలలకు ఎటువంటి బోధన, అభ్యసన సామాగ్రి లేదని ప్రభుత్వం గుర్తించింది 36,495 పాఠశాలలకు ఒక్కగది మాత్రమే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద పైన పేర్కొన్న పాఠశాలలకు అదనపు తరగతి గదులు, బోధన సామాగ్రి, ఉపాధ్యాయుల నియామకం కోసం నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 1993 నుండి పాఠశాలలకు చాక్‌పీస్, హాజరు పుస్తకాలు కొనడానికి కూడా నిధులు ఇవ్వడంలేదు. కాగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను కూడా ప్రాథమిక విద్యకు సక్రమంగా ఉపయోగించలేక పోతున్నది. 1986లో ప్రారంభమైన ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం గత ఏడాదితో ముగియవలసి ఉండగా, ఇంకా సగం కూడా పూర్తికాలేదు. అదనపు గదుల కోసం 36495 పాఠశాలలు గుర్తించి 26358 పాఠశాలలకు కేంద్రం నిధుల విడుదల చేసింది. వాటిలో 24414 అదనపు గదులు నిర్మాణం చేపట్టి 23269 మాత్రం ఇంతవరకు పూర్తి చేశారు. ప్రాథమిక పాఠశాలల అధ్యయన సామాగ్రి కోసం రు.31.42కోట్లు కేంద్రం విడుదల చేయగా, ఇంతవరకు రు.16.07 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. కాగా ప్రాథమికొన్నత పాఠశాలలు భోదనా సామాగ్రికి రు.16.31 కోట్లు ఇవ్వగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. సగానికిపైగా పాఠశాలలకు మంచి నీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేవని ప్రభుత్వానికి తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేక పోయినా కనీసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా వాటికి వినియోగించకపోవడం శోచనీయం. ఇక కనిపించకుండా, వినిపించకుండా పోయిన దృశ్య, శ్రవణ విద్య గురించి అందరికే తెలిసిందే. పదేళ్ళ క్రితం ప్రారంభించిన ఈ పథకం క్రింద ఇంతవరకు 17,850 కలర్ టెలివిజన్‌లు, 17,342 టేప్‌రికార్డర్‌లు పంపిణీ చేశారు. చాలా చోట్ల వీటికి రక్షణలేక అపహరణకు గురయ్యాయి. కొన్ని చోట్ల గ్రామ పెద్దల ఇళ్ళలో భద్రంగా ఉన్నాయి. మరికొన్నిచోట్ల పాఠశాలలకు విద్యుత్‌లేక, విద్యుత్ ఉన్న ఏంటెనా లేక టెలివిజన్‌లన్నీ దాదాపుగా నిరుపయోగంగా ఉన్నాయి. 17,850 టెలివిజన్లకు గాను 2,883 ఏంటెన్నాలు మాత్రమే ఇచ్చిన ప్రభుత్వవైఖరి ఈ పథకం పట్ల చూపిస్తున్న శ్రద్ధకు నిదర్శనం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న, అమలు జరుపుతున్న పథకాలు, పాలకులు చూపుతున్న 'శ్రద్ధ' పరిశీలిస్తే 2000 సంవత్సరంనాటికి 'అందరికీ విద్య' పిల్లలకు అందని ద్రాక్ష పళ్ళు మాదిరిగానే కనిపిస్తున్నది. దేశ స్వాతంత్ర్యానికి స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకుంటున్న ఈ తరుణంలోనైనా భావి భారతపౌరులను స్వస్థతంగా తీర్చిదిద్దాడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం. ○

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

లింగాల గ్రామ పంచాయతీ

కల్లూరు మండలం, ఖమ్మంజిల్లా

సర్పంచ్: **శ్రీమతి మట్టూరి సీతారత్నమ్మ**

ఉపసర్పంచ్: నండూరి సత్యనారాయణ
వార్డు మెంబర్లు: మునగా నాగరత్నమ్మ
ఏళ్ళూరి నాగమ్మ
రాజబంటి సోమయ్య
దేవరపల్లి లక్ష్మయ్య
దేవరపల్లి చిట్టెమ్మ
ఏము అబ్రహాం
తాళ్ళూరి గురవయ్య

శ్రీమతి మట్టూరి సీతారత్నమ్మ
సర్పంచ్

పంచాయితీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్: ఎన్.ఆర్.కె. శర్మ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

తాళ్ళూరు వెంకటాపురం గ్రామ పంచాయతీ

కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా

సర్పంచ్: **శ్రీ జెర్రిపోతుల లాజరు**

సభ్యులు

1. రాజులపాటి లక్ష్మయ్య- ఉపసర్పంచ్
2. వెలగమూడి క్రిష్ణ- వార్డు మెంబర్
3. వినుకొండ కోటేశ్వరరావు-వార్డు మెంబర్
4. రేసు వెంకయ్య-వార్డు మెంబర్
5. కందిమళ్ళ అరుణకుమారి- వార్డు మెంబర్
6. నాయుడు అనసూర్య-వార్డు మెంబర్
7. మోదుగువెంకయ్య-వార్డు మెంబర్
8. అరిగల బాబు -వార్డు మెంబర్
9. ముదిగొండ నరసింహారావు ,,
10. రాజులపాటి లక్ష్మి-వార్డు మెంబర్

శ్రీ జెర్రిపోతుల లాజరు
సర్పంచ్

జి.ఇ.ఓ.:
ఎన్.ఆర్.కె. శర్మ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

శ్రీ పసుమర్తి మోహనరావు
సర్పంచ్

చెన్నూరు గ్రామపంచాయితీ

కల్లూరు (మండలం), ఖమ్మం (జిల్లా)

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు:

1. రు.2 లక్షలతో 2 కిలోమీటర్ల పొడవున వాటర్ పైప్‌లైన్ వేయుటం జరిగింది.
2. రు.30 వేలతో 50 పబ్లిక్ టాపలు వేయుటం జరిగింది
3. ఓవర్ హెడ్ ట్యాంక్ రు.10 లక్షలతో నిర్మించటం జరిగింది.
4. నాలుగు కిలోమీటర్లు పొడవున రోడ్లు మరమ్మతులు

సర్పంచ్: శ్రీ పసుమర్తి మోహనరావు, ఉపసర్పంచ్: తాళ్ళూరి కృష్ణారావు
వార్డు మెంబర్లు: 1. ఎన్. సత్యవతి 2. ఎస్.కె. పెంటుసాబ్ 3. ముత్తమ్మ 4. ఎం. జమలయ్య, 5. ఎస్. వెంకటేశ్వర్లు 6. కె. లక్ష్మయ్య, 7. కె. సావిత్రి 8. జె. సుశీల 9. పి. వెంకటేశ్వర్లు 10. వై. కన్నయ్య, 11. జి. వెంకటేశ్వర్లు జి.ఇ.ఓ: ఎన్.ఆర్.కె. శర్మ

భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ...

బేతుపల్లి గ్రామ పంచాయతీ

సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా

మండలపు సత్యనారాయణ
సర్పంచ్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

చల్లా అప్పారావు

మున్సిపల్ మాజీ ఛైర్మన్, రాజమండ్రి

180

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో (ఖానాపురం) (హ) గ్రామ పంచాయతీ

ఖమ్మం అర్బన్ మండలం - ఖమ్మం జిల్లా



శ్రీ తమ్మినేని వీరభద్రం ఎం.పి.

శ్రీ ఎం. సుధాకరరావు
ఎం.పి.డి.ఒ.

బుగ్గవీటి సరళ,
సర్పంచ్

శ్రీ సండ్ర వెంకట వీరయ్య
ఎం.ఎల్.ఎ.

* మేజర్ గ్రామ పంచాయితీ ఏర్పడిన సంవత్సరము 13-5-1997
* పంచాయితీ జనాభా : పురుషులు : 8,034 స్త్రీలు 7,408
* పంచాయితీ విస్తీర్ణం : 12కి.మీ.
* పంచాయతీ సగటు ఆదాయం రు. 30,18,786=00
* రోడ్ల పొడవు 50కి.మీ.
* మెటల్ రోడ్లు : 8కి.మీ., తారురోడ్లు 2.కి.మీ.
* సైడు కాలువలు పొడవు 18 కి.మీ.,
* వీధిదీపముల సంఖ్య 1106

(ఎ) ట్యూబులైట్లు 974 (బి) ఎం.వి. 25వి ల్యాంపులు 132

* డిగ్రీకళాశాలలు 6, జూనియర్ కళాశాలలు 8, హైస్కూల్స్ 6, ప్రాథమిక పాఠశాలలు 12
* నీటి సరఫరా పథకం 25కి.మీ. పైప్

లైన్ స్కీమ్ -1. మినీ స్కీమ్‌లు-7, పబ్లిక్ టాఫ్‌లు 50, ప్రైవేట్ కొళాయిలు 700, బోరు బావులు 60, ఓపెన్ వెల్స్ 4

1. 1996-97లో చేపట్టిన అభివృద్ధి పనులు :

* రహదారుల నిర్మాణం : 3,48,283
* మురికి కాలువల నిర్మాణం రు. 11,38,308 కల్వర్టులు
* నీటి సరఫరా విస్తీర్ణము రు. 2.02,777
* వీధి దీపముల విస్తరణకు రు. 76,639
* వీధి దీపముల నిర్వహణ రు. 5,73,237

2.. జె.ఆర్.వై. నిధుల ద్వారా

* రోడ్లనిర్మాణం, నిర్వాహణ 1,51,609
* రిటైనింగ్ వాల్ రు. 23,689
* కల్వర్టుల నిర్మాణం రు. 5,023

3: 1997-98నందు చేపట్టు పనులు సాధారణ నిధుల ద్వారా

* సిమెంట్ రోడ్లు రు.50,000
* మెటల్ రోడ్లు రు.10,00,000
* సైడు కాల్వలు రు. 20,00,000
* వీధి దీపముల విస్తరణ: రు.5,00,000
* నీటి సరఫరా 10,50,000

4. జె.ఆర్.వై. ద్వారా చేపట్టు పనులు 1997-98

* గ్రామపంచాయతీ కార్యాలయ భవనం రు. 2,00,000
* రోడ్ల నిర్మాణంనకు రు. 25,000
* కల్వర్టు నిర్మాణం రు. 25,000
* బావి రిపేరు రు.10,000

5. జన్మభూమి ద్వారా చేపట్టిన పనులు

* నీటి సరఫరా రు. 10,00,000
* మెటల్ రోడ్డు రు. 4,00,000
* సైడు కాల్వల నిర్మాణం రు. 16,00,000

ఏలూరి మధుసూదన్‌రావు
కార్యనిర్వహణ అధికారి
మురియు సిబ్బంది గ్రామపంచాయతీ
ఖానాపురం.

శ్రీమతి బుగ్గవీటి సరళ సర్పంచ్
మరియు పాలక వర్గం
గ్రామపంచాయతీ, ఖానాపురం (హ)

స్వతంత్ర భారతి స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) గ్రామ పంచాయతీ

తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా

శ్రీమతి కంచర్ల లక్ష్మీనరసమ్మ
సర్పంచ్

శ్రీ గుర్రాల వెంకటరెడ్డి
ఉప సర్పంచ్

సర్పంచ్ మరియు ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

బిల్లుపాడు గ్రామపంచాయతీ

తల్లాడ మండలం, ఖమ్మంజిల్లా.

సర్పంచ్: శ్రీ దీవ్వెల కృష్ణయ్య

ఉపసర్పంచ్: శ్రీ చింతల నాగభూషణం

వార్డు సభ్యులు:

శ్రీ కంచిపోగు ఆనందరావు
శ్రీ మానుపాటి వెంకటేశ్వర్లు
శ్రీమతి రాయల సుశీల
శ్రీమతి పి. సాయమ్మ
శ్రీపూలబాల శ్రీనివాసరావు
శ్రీబత్తుల రామచంద్రం
శ్రీచింతం వెంకటేశ్వర్లు
శ్రీదీవెల వెంకటేశ్వరరావు (బాబు)
శ్రీమతి ఇనుపనూరి లక్ష్మి

విజయవాడ - గుంటూరు - తెనాలి - మంగళగిరి వాస్తవ్యులకు
స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భముగా సూచనలు

విజయవాడ - గుంటూరు - తెనాలి పట్టణాభివృద్ధి సంస్థ :: విజయవాడ

అనధికార లే - అవుటులోని ప్లాట్లు కొనరాదు

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టములోని సెక్షను 13 ప్రకారము సంస్థ పరిధిలో ఎటువంటి అభివృద్ధి అయినప్పటికిని సంస్థ నుండి ముందుగా లిఖితపూర్వకముగా ఆమోదము పొంది అభివృద్ధి చేయవలసి యున్నది. లేని యెడల అట్టి అభివృద్ధి అనధికారముగా చేయబడినదిగా భావించి, చట్టరిత్యా తగు చర్యలు తీసికొనుటకు అనగా, అభివృద్ధి దారునిపై ప్రాసిక్యూషన్ చేయుటకును మరియు అనధికార అభివృద్ధి నిర్మూలించుటకును సంస్థకు అధికారము కలదు.

అనధికార లేఅవుటులో ప్లాటు కొనుగోలు చేయరాదు. సదరు ప్లాటులో భవన నిర్మాణమునకు అనుమతి మంజూరు చేయబడదు. మాస్టరు ప్లాను కాపీ ఉడా కార్యాలయములో చూడవచ్చును. మాస్టరు ప్లానులో రెసిడెన్షియల్ ఏరియాగా గుర్తించిన స్థలములోనే లే - అవుటు ఆమోదించబడును. లే - అవుటునకు సరియైన దారి కలదా లేదా గ్రహించవలయును. ప్లాటు కొనుగోలు చేయునపుడు సదరు ప్లాటు ఆమోదించబడిన లే - అవుటులోనిదా? కాదా? అని ఉడా కార్యాలయములో సంప్రదించవలయును. ఆమోదించబడిన లే - అవుటు అయినచో, సంస్థవారిచే ఆమోదించబడినట్లుగా లే - అవుటు నెంబరు, తేదీని గమనించవలెను. సదరు లే - అవుటుపై సంస్థ ఉపాధ్యక్షుల వారి సంతకము ఉన్నదీ లేనిదీ గమనించవలెను.

భవన నిర్మాణములు చేయుటకు ముందుగా ప్లానును సంబంధిత అధికారి నుండి ఆమోదము పొంది ప్లాను ప్రకారము నిర్మాణము చేపట్టవలెను. భవన నిబంధనలను తప్పక పాటించవలెను. లేని యెడల చట్టరిత్యా తీసికొనబడు చర్యకు నిర్మాణ దారుడు బాధ్యులగుదురు.

గృహనిర్మాణము, పారిశ్రామిక భవనముల నిర్మాణములు చేయునపుడు కాలుష్య నివారణకు మరియు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన పరిసరాల అభివృద్ధికిగాను చెట్లునాటి పోషించవలెను.

ఉడా వారు చేపట్టిన అమరావతి టౌన్ షిప్ మంగళగిరిలోని ప్లాట్లు ప్రతి బుధవారం వేలం పాట వేయబడును. సర్కారు వారి పాట చ.గ. ఒక్కింటికి రూ॥ **275/-**
ఈ ధరను సెప్టెంబరు **3**వ తేదీ నుండి పెంచబడును

ఉపాధ్యక్షులు
కె. మంగపతి రావు I.A.S.,



ఎన్టీఆర్&లక్ష్మీపార్వతి

శ్రీ తమ్మినేని వీరభద్రం ఎం.పి.

అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు



శ్రీ వజ్రాల ముత్తారెడ్డి
సర్పంచ్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

పినపాక గ్రామపంచాయతీ

తల్లాడ మండలం, ఖమ్మంజిల్లా.

సర్పంచ్ : **వజ్రాల ముత్తారెడ్డి** ఉప సర్పంచ్ : **షేక్ హుస్సేన్ సాహెబ్**

వార్డు మెంబర్లు:

శ్రీ ఈలప్రోలు సీతారాములు
శ్రీ ఇలాసాగరం పెద్దదర్గయ్య
శ్రీమతి తాళ్ళూరి లక్ష్మి
శ్రీమతి రావూరి నాగరత్నమ్మ
శ్రీ తేళ్ళపుట్ట పెద్దనర్సింహా

శ్రీ వజ్రాల వీరారెడ్డి
శ్రీ షేక్ నాగులు మీరా
శ్రీమతి పోలెపల్లి అప్పమ్మ
శ్రీ ఎక్కిరాల నగేష్
శ్రీ బండిదాసు (గుమస్తా)

గ్రూప్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్: శ్రీ మహ్మద్ నవాబ్‌పాషా
మండల పరిషత్ అభివృద్ధి అధికారి :
శ్రీ పి. శ్రీనివాసరావు
జిల్లా పంచాయతీ అధికారి :
శ్రీ ఎం. సుధాకర్ రావు

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అన్ని పాఠశాలల విద్యార్థినీ - విద్యార్థులకు అన్ని సైజులలో మన్నికైన,
నాణ్యత గల షూస్ సరసమైన ధరలలో లభించును.

దక్షిణ భారత దేశంలో
ఏకైక స్పోర్ట్స్ షూ తయారీ సంస్థ

DURABLE FOR **Classic** COMFORTABLE

FOR YOUTH FACNY & SPORT SHOES

Bunty

FOR GIRLS FANCY & CONVENT SHOES

JanaPriya

FOR YOUTH UNI - FORM & SPORT SHOES

BUBLOO

FOR BOYS FANCY & CONVENT SHOES

Mrt. By : JANAPRIYA PLOYMERS PVT. LTD.,
VIJAYAWADA, KRISHNA DT. INDIA.

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ISCO నాణ్యతకు, మన్నికకు పేరుపొందినది ISCO

STOCKISTS FOR ISCO స్ప్రింగ్స్



ప్రొ : ఎస్. వెంకటేశ్వరరావు ఫోన్ : (O) 542369, (R) 554746

పాపులర్ ఏజెన్సీస్

2వ క్రాస్‌రోడ్, జవహార్ ఆటోనగర్, విజయవాడ - 520 007

184

(12వ పేజీ తరువాయి)

ఆమె సిక్కు మతస్థురాలు కాదు. అయినా కూడా ఆమె అకాలీ వాలంటీర్‌గా చేరి మా నాన్నకు సహకరించేది. ఇలాంటి పరిస్థితుల్లో 1916 మార్చి 23న నేను పుట్టాను. నాకు ఏడెనిమిదేళ్ళ వయస్సు వున్నప్పుడు అకాలీ జాతాలలో పాల్గొనేవాళ్ళకి భోజనాలు పెట్టడం కోసం మా అమ్మ తనతో పాటు నన్ను తీసుకొనివెళ్ళేది. అమృతసర్ నుండి ప్రారంభమై జైతోకి సాగే మహా ప్రదర్శనలో పాల్గొనేందుకు చిన్న చిన్న జాతాలు గ్రామ గ్రామాన తిరుగుతూ వెళ్ళేవి. ఈ జాతాలలో పాల్గొనే వారికి మా అమ్మ భోజనం పెట్టేది. జాతాల సభ్యులకు గ్రామస్తులెవరూ భోజనం పెట్టడం కాని, మంచినీరు ఇవ్వటం గాని జరపకూడదని బ్రిటిష్ ప్రభుత్వం నిషేధం విధించింది. అలాంటి పరిస్థితులలో వాలంటీర్లకు దగ్గరలోని గ్రామాల నుండి భోజనం, మంచినీరు సరఫరా చేసేవారు. 1924లో ఒకరోజున నేను పొలంలో ఆడుకుంటుండగా పెద్ద ఎత్తున పోలీసులు వచ్చి మా నాన్నను అరెస్ట్ చేసి తీసుకుపోయారు. మొత్తం గ్రామం గ్రామం అంతా తరలి పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళింది. నేర శిక్షాస్మృతి 124(ఎ) అధికరణం క్రింద ఆయనను విచారించి రెండేళ్ళ కఠిన కారాగారవాస శిక్ష విధించారు. మా అమ్మ ప్రదర్శించిన ధైర్యం, గ్రామస్తులిచ్చిన ప్రోత్సాహం మా నాన్నలో కొత్త పట్టుదలను పెంపొందించింది.

ప్రశ్న : మీ నాన్నగారి అరెస్ట్ కాకుండా మీ చిన్నతనంలో మిమ్మల్ని ప్రభావితం చేసిన ఘటనలు ఇంకేమైనా వున్నాయా?

జవాబు : మా గ్రామానికి మూడు మైళ్ళ దూరంలో వున్న రూర్కా కలన్ గ్రామం స్వతంత్ర్యం ప్రకటించుకుంది. బచ్చింత్ సింగ్ అనే ఆయన సర్పంచ్‌గా ఓ పంచాయతీని కూడా ఆ గ్రామస్తులు ఎన్నుకున్నారు. గ్రామంలోకి పోలీసులు, సైనికదళాలు రాకుండా ఆయన చాలా రోజులు అడ్డుకున్నారు. ఈ ఘటన ఈ ప్రాంతంలో స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చింది. ఆ సర్పంచ్‌ని అతికష్టం మీద పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ప్రజలు మాత్రం అతన్ని రూర్కా రారాజు అని పిలిచేవారు. ఆయన అరెస్టుకు నిరసనగా పెద్ద సభ జరిగింది. సభలో మాస్టర్ మోటాసింగ్ ప్రసంగించారు. ఈయన సైన్యం నుండి బైటకు రావడంతో బ్రిటిష్ వాళ్ళు ఆయనను పరారీ సైనికుడిగా ప్రకటించినప్పటికీ అరెస్ట్ చేయడానికి మాత్రం జంకేవారు. నేను మా అమ్మతో కలిసి ఈ సభకు హాజరయ్యాను. ఆ సభ నన్ను చాలా ప్రభావితం చేసింది. అప్పటికే మా ఇల్లు అకాలీలు, ఖిలాఫత్‌లు, కాంగ్రెస్ వాళ్ళ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారిపోయింది. అనేకమంది రాష్ట్ర స్థాయి నాయకులు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. మా నాన్నను విడుదల చేసి ఒక ఏడాది తర్వాత మళ్ళీ అరెస్ట్ చేసి ఆరుమాసాల తర్వాల మళ్ళీ జైలుశిక్ష వేశారు. రాడికల్ భావాలను ప్రచారం చేసే అనేక పత్రికలు, పుస్తకాలు మా ఇంటికి వస్తూ వుండేవి. మా నాన్న కిర్తి (కార్మికుడు), అకాలీ, సంగిత్ మొదలైన అనేక పత్రికలు చదువుతుండేవాడు. నాకు కూడా వాటిని చదివే అవకాశం లభించింది. "నవజవాన్ భారత సభ" ఏర్పడినప్పుడు నేను అందులో చేరాను. అప్పుడు నా వయస్సు 15 సంవత్సరాలు. మాకు కొద్దిపాటి భూమి మినహా ఇంకే ఆధారం లేకపోవడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. మా నాన్న జైలు నుండి వచ్చాక ఈ ఆర్థిక బాధలను తట్టుకోలేక భూమి తాకట్టు పెట్టి 1929లో రహస్యంగా అమెరికా వెళ్ళిపోయారు. ఐదేళ్ళపాటు ఆయన మాకు ఒక్క పైసా కూడా పంపించలేకపోయారు. మా అమ్మకు అది విషమ సమయం. ఆమె రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబాన్ని పోషించింది. ఆమె తల్లిదండ్రుల నుండి కొంత సహాయం అందేది.

ప్రశ్న : మీ తొలి రాజకీయ కార్యకలాపాల గురించి చెబుతారా?

జవాబు : మీరట్ కుట్ర కేసు ప్రారంభమైంది. వర్కర్స్ అండ్ ప్రెజెంట్ పార్టీ అప్పట్లో నిషేధించబడింది. ఆ పార్టీకి చెందిన పంజాబ్ నాయకులు బాబా కరమ్‌సింగ్ చీమా, భాగ్‌సింగ్ కనాడియన్‌లు మా నాన్నకు చాలా దగ్గరి స్నేహితులు. 1930లో ఒక రోజున నేను బడి నుండి ఇంటికి వచ్చినప్పుడు వాళ్ళు నా కోసం ఇంటి దగ్గర వేచివుండటం కనిపించింది. నిషేధించబడిన పార్టీకి బహిరంగ సభ కోసం ఏర్పాట్లు చేయమని వారు నన్ను కోరారు. గ్రామంలో గంట కొడుతూ ఇంటింటికీ తిరుగుతూ బహిరంగ సభ గురించి నేను ప్రచారం చేశారు. బహిరంగసభకు ఒక టేబుల్, ఒక కుర్చీని తీసుకువచ్చి పెట్టాను. సభకు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు. చాలా జయప్రదంగా జరిగింది. మరుసటి రోజున నేను స్కూలుకి వెళ్ళినపుడు హెడ్మాస్టర్ రూంలో పోలీసులు కూర్చుని వున్నారు. నన్ను అరెస్ట్ చేయడానికే వారు వచ్చారు. హెడ్మాస్టర్ మా నాన్నకి మంచి స్నేహితుడు. నేను మరీ చిన్న పిల్లవాడిని కాబట్టి అరెస్ట్ చేయడానికి వీల్లేదని వారితో వాదించాడు. చివరకు ఆయన పోలీసులకు ఒక రాజీ సూత్రం ప్రతిపాదించారు. నేను క్షమాపణ చెప్పడమే ఆ రాజీ సూత్రం. నిస్సహాయ స్థితిలో హెడ్మాస్టర్ నన్ను పిలిచి "అరే బాబు నీవు క్షమాపణ చెప్పడం మినహా ఇంకో మార్గం లేదు అని" అన్నారు. చదువు సాగించాలంటే క్షమాపణ చెప్పాలని అన్నారు. మా నాన్న విదేశాలకు వెళుతూ నేను ఎటువంటి పరిస్థితులలోను చదువు పూర్తి చేసేట్లు చూడాలని ఆయనకు చెప్పివున్నారు. ఆ విషయాన్ని మా హెడ్మాస్టర్ గుర్తు చేశారు. అయితే నేను మాత్రం క్షమాపణ చెప్పడానికి తిరస్కరించాను. నేనేం తప్పు చేయలేదు. ఎందుకు చెప్పాలి అని ప్రశ్నించాను. చివరకు నన్ను పాఠశాల నుండి బహిష్కరించాలని నిర్ణయించారు. చాలా భారమైన హృదయంతో హెడ్మాస్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. నేనేం బాధపడలేదు. ఈ విషయం మా అమ్మకు చెప్పాను. నన్ను మరో స్కూలులో చేరమని మా అమ్మ సలహా ఇచ్చింది. దగ్గరలో ఇంకో స్కూల్ లేకపోవడం, వున్న స్కూళ్ళలో నన్ను చేర్చుకోవడానికి తిరస్కరించడం వల్ల హరిలీసింగ్ జులందర్ సహకారంతో నన్ను జలంధర్‌లోని ఖల్సా స్కూల్‌లో చేర్పించారు. నెలకి నా స్కూలు ఖర్చులు 10 రూపాయలు అవుతాయని లెక్కవేశారు. అందులో 4 రూపాయలు స్కూల్ ఫీజుకి, భోజనానికి 4 రూపాయలు, 2 రూపాయలు పాలకి. ఇంత డబ్బు ఎక్కడి నుండి సంపాదించాలని మా అమ్మతో సంప్రదించాను. అప్పుడు మాకొక పాడిగేదె వుండేది. దాని పాల నుండి మా అమ్మ నెయ్యి తయారుచేసి అమ్మేది. అంతేగాకుండా ఆమె మంచి నాణ్యత గల నూలు కూడా వడికేది. ఎలాగైనా నెలకి 10 రూపాయలు పంపిస్తానని ఆమె హామీ ఇచ్చింది. ఆ విధంగా మా అమ్మ కష్టార్జితం మీద మరలా నేను స్కూలులో జాయిన్ అయ్యాను.

ప్రశ్న : మీ తండ్రితో పాటు మిమ్మల్ని బాల్యంలో ప్రభావితం చేసిన వారు ఇంకెవరన్నా వున్నారా?

→

జవాబు : 1931లో భగత్‌సింగ్‌ని ఉరితీశారు. ఆయన మరణం యువతలో నూతన చైతన్యాన్ని రగుల్కొల్పింది. చాలామంది యువకులు ప్రాణత్యాగం చేయడానికి ముందుకు వచ్చారు. ఉరితీయడానికి ముందే భగత్‌సింగ్ నాకు ఆదర్శపురుషుడిగా వుండేవారు. భగత్‌సింగ్ స్థాపించి నవజీవన్ భారత్ సభలో నేను సభ్యుడిని. ఆ రోజుల్లో జలంధర్‌లో రాజకీయ కార్యకలాపాలు జోరుగా సాగేవి. 30వ దశకంలో ఆర్థిక సంక్షోభం చాలా తీవ్రంగా వుండేది. ప్రతి చోటా రైతాంగం అశాంతితో అట్టుడికిపోయి పోరాటాల్లోకి వచ్చారు. జాతీయోద్యమంలో అగ్రనాయకులు చాలా మంది జలంధర్ వచ్చి సభల్లో పాల్గొనేవారు. స్కూలు యాజమాన్యం సభల్లో పాల్గొనవద్దని ఎంతగా హెచ్చరించినా నేను మాత్రం ఆ సభలకు హాజరవుతూ వుండేవాడిని. బాబర్ అకాలీస్ నాయకుడు మాస్టర్ మోటా సింగ్, డాక్టర్ సైపుద్దీన్ కిచ్‌లెవ్‌ల అనర్ఘళమైన ఉపన్యాసాలు నన్ను బాగా ఆకర్షించాయి. రాను రాను నేను జాతీయోద్యమంలో మరింత ఎక్కువగా పాల్గొనేవాడిని. ఈ నాయకులలో చాలా మంది మా నాన్నకు స్నేహితులు కాబట్టి నా పట్ల ప్రత్యేక ఆప్యాయత ప్రదర్శించేవారు.

ప్రశ్న : మీరు మొట్టమొదట జైలుకి ఎప్పుడు వెళ్ళారు? ఎందుకు వెళ్ళారు?

జవాబు : బ్రిటిష్ పతాకాన్ని క్రిందకు దించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు 1932లో మొట్టమొదటిసారి నన్ను జైలులో పెట్టారు. అప్పుడు నేను మెట్రిక్యులేషన్‌కు సంబంధించి రాతపరీక్షలు పూర్తిచేశాను. సైన్స్ ప్రాక్టికల్స్ ఇంకా పూర్తి చేయవలసివుంది. ఈలోగా భగత్‌సింగ్ ప్రథమ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలని పథకాలు సిద్ధమైనాయి. ఆ రోజున జలంధర్‌కి 20 మైళ్ళ దూరంలోని హోషియార్‌పూర్‌ను గవర్నర్ సందర్శించనున్నారు. ఆ సందర్భంగా జిల్లా కోర్టుల వద్ద యూనియన్ జాక్‌ను దించి వేసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది. అటువంటి ప్రయత్నాన్ని ఎలాగైనా నివారించాలని కలెక్టర్ పెద్ద ఎత్తున సైన్యాన్ని మోహరించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి ప్రయత్నించే ఎవరినైనా సరే కాల్చివేయమని కలెక్టర్ ఆదేశించారు. నేను హోషియార్‌పూర్ వెళ్ళాను. సైన్యాన్ని చూసి కాంగ్రెస్ వారు తమ పథకాన్ని రద్దు చేసుకున్న విషయం కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి చేరుకోగానే నాకు తెలిసింది. నేను చాలా విస్మయం చెందాను. ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారని కార్యాలయ కార్యదర్శి హనుమాన్‌ను అడిగాను. కలెక్టర్ ప్రకటన విషయం నీకేమీ తెలియదా అని ఆయన కఠినంగా అన్నారు. "కాల్చివేస్తామని బెదిరించినంత మాత్రాన మీ ప్రయత్నమే మానేసుకోవాలా, ఇది జాతికే అవమానం" అని నేను గట్టిగా సమాధానం చెప్పాను. "పోవయ్యా! నీకంత ధైర్యం వుంటే నీవు చేయి ఆ పని" అని ఆయన సవాల్ విసిరారు. అప్పటికే అనుకున్న టైం అయిపోయింది. అయినా నేను ఒక కర్రకు తగిలించిన త్రివర్ణ పతాకాన్ని కార్యాలయం నుండి తీసుకొని కోర్టుల వైపు బయలుదేరాను. ఆ రోజుల్లో జిల్లాలో సామ్రాజ్యవాదుల పాలనకు కోర్టులు ప్రతీకగా వుండేవి. అప్పటికి అనుకున్న సమయం అయిపోయింది కాబట్టి సైనికులు కూడా నిర్లిప్తంగా వున్నారు. నేను గబగబా మెట్లెక్కి బ్రిటిష్ పతాకాన్ని క్రిందకు దించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాను. పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. కాని నాకు ఒక్కటీ తగల్లేదు. మహారాష్ట్రీయన్ అయిన డిప్యూటీ కమిషనర్ బక్లే బైటకు వచ్చారు. ఆ రోజుల్లో డిప్యూటీ కమిషనర్ హోదాలో భారతీయులు చాలా అరుదుగా వుండేవారు. త్రివర్ణ పతాకం ఎగురవేసింది ఒక చిన్న కుర్రాడు అని తెలుసుకున్న ఆయన కాల్పులు ఆపమని ఆదేశించారు. వెంటనే నేను బ్రిటిష్‌వాళ్ళ తిట్టడం ప్రారంభించాను. నాదగ్గర ఎలాంటి ఆయుధాలు లేవని తెలుసుకున్నాక కొంతమంది సైనికులు మెట్లెక్కి నన్ను పట్టుకున్నారు. నన్ను సబ్‌జైల్‌కి తీసుకుపోయి దుర్గంధభ↺యిష్టమైన సెల్‌లో పడేశారు. మరుసటి రోజే కోర్టులో విచారణ జరిగింది. మేజిస్ట్రేట్ నా పేరు అడిగితే నేను నా పేరు లండన్ టోర్ సింగ్ (అంటే లండన్‌ను ముక్కలు చేసే సింగ్) అని చెప్పాను. మేజిస్ట్రేట్ ఎంత ప్రయత్నం చేసినా నా అసలు పేరు మాత్రం రాబట్టలేకపోయాడు. నేను జండా ఎగురవేసిన మాట వాస్తవమేనని అంగీకరించాను. భగత్‌సింగ్‌ను కీర్తిస్తూ మాట్లాడాను. నాకు ఏడాది కఠిన కారాగార శిక్ష విధించారు. "ఒక్క ఏడాదేనా" అని అన్నాను. దాంతో మేజిస్ట్రేట్ నా శిక్షను నాలుగేళ్ళకు పెంచాడు. మళ్ళీ "నాలుగేళ్ళేనా" అని అన్నాను. ఈ అధికరణం క్రింద నాలుగేళ్ళకు మించి జైలు శిక్ష విధించడం సాధ్యంకాదని మేజిస్ట్రేట్ సమాధానం చెప్పాడు. అప్పటికే ఈ వార్త పట్టణమంతా వ్యాపించింది. మా నాన్నకు స్నేహితులైన చాలామంది నాయకులు జైలులో నన్ను సందర్శించడానికి వచ్చారు. వారంతా నన్ను పొగడ్తలలో ముంచెత్తారు. చాలా ధైర్య సాహసాలు ప్రదర్శించావబ్బాయి అని అన్నారు. కొద్దిరోజులలోనే పత్రికల దా↺↺ నేనెవరో పోలీసులకు తెలిసిపోయింది. నేను బాలనేరస్తుడిని కాబట్టి ꠋన్ను ఢిల్లీ రిఫార్మేటరీ జైలుకి తరలించారు. అయితే పది, పదిహేను రోజుల్లోనే నన్ను గొడవలు సృష్టించేవాడిగా ముద్ర వేసి లాహోర్‌లోని బోర్‌స్టల్ జైలుకు తరలించారు. ఈ జైలులో చాలామంది యువకుల్ని, భగత్‌సింగ్ సహచరుల్ని బంధించి వుంచారు. ఈ జైలులో నేను అన్ని నిబంధనలను ఉల్లంఘించాను. దాంతో నామీద అన్ని రకాల శిక్షలు అమలు జరిపారు. ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి తీసుకుపోయేటప్పుడు ఇనుపరాడ్లతో కాళ్ళకు, చేతులకు గొలుసులు కట్టేవారు.

ప్రశ్న : దీనిపై మీ కుటుంబ స్పందన ఎట్లా వుండేది?

జవాబు : సహాయ నిరాకరణ సాగుతున్న రోజులవి. చాలామంది రాజకీయ ఖైదీలు జైలులో వున్నారు. నేను వారిలో చాలామందిని కలిశాను. మా నాన్న నాకు రాసిన ఒక లేఖను ఒక జైలు వార్డెన్ రహస్యంగా నాకందజేశాడు. దేశానికి మెరుగైన సేవలు అందించేందుకు ఉన్నత విద్యనభ్యసించాలని తాను కోరుకున్నప్పటికీ నేను ప్రస్తుతం ఎన్నుకున్న మార్గం నుండి వెనక్కు తగ్గరాదని ఆయన సలహా ఇచ్చారు. ఈ లేఖ నాకు చాలా ప్రోత్సాహాన్నిచ్చింది. జైలులో నన్ను చూడటానికి వచ్చిన మా అమ్మ నా ముందు ఎలాంటి కోపం గాని, బాధ గాని ప్రదర్శించకుండ ధైర్యం చెప్పేది. కఠిన శిక్షలకు వెరవవద్దని, గుండె దిటవు కోల్పోవద్దని చెప్పేది. ఆ జైలు వాతావరణంలో కొద్ది రోజుల్లోనే నన్నందరూ ప్రేమించేవారు. జైలులో వుండే చాలామంది నాయకులకు మా నాన్న తెలుసు కాబట్టి వాళ్ళు నా పట్ల వాత్సల్యం ప్రదర్శించేవారు. మా నాన్న రాసిన ఉత్తరం చదివిన తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం నా జీవితాన్ని అర్పణం చేయాలని నిర్ణయించుకున్నాను. హోషియార్‌పూర్ కోర్టుల మీద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన రోజునే నా జీవితం మారిపోయింది. నా భవిష్యత్ ఆ రోజునే నిర్ణయమైపోయింది. ఆ రోజుల్లో త్రివర్ణ పతాకం కాంగ్రెస్ పతాకం. మధ్యలో చర్కా వుండేది. చర్కా స్థానంలో అశోకచక్రాన్ని పెట్టి దాన్నే జాతీయ పతాకంగా ఎన్నుకున్నారు. చిన్ననాడు నేనెదుర్కొన్న ఆర్థిక బాధలే నన్ను తర్వాత కాలంలో కార్మికవర్గ సిద్ధాంతానికి, సామాజిక విప్లవానికి కట్టుబడేట్లు చేశాయి. ఈ రోజున నేను వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు ఆ రోజు నేను చేసిన పనికి చాలా గర్వపడతాను.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

బల్లేపల్లి గ్రామ పంచాయతీ, ఖమ్మం అర్బన్



యరగర్ల మల్లిఖార్జునరావు
సర్పంచ్

మొక్కపాటి శ్రీనివాసరావు
ఉపసర్పంచ్



గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
బల్లేపల్లి

వార్డుమెంబర్లు

వరకాల కోటమ్మ
వర్దెబోయిన గురవయ్య
పర్వతనేని నాగయ్య
భూక్యా బాషా
ఏనుగు అయిలయ్య
గాజుల మోహనరావు
కుంచపు వెంకటమ్మ
గోనెల మంగమ్మ
బండి కళ్యాణి
పత్రి దుర్గాప్రసాద్
కుర్రా వెంకటేశ్వర్లు

ది ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం లిమిటెడ్

టేకులపల్లి రిజిష్టర్ నెం. 776టి.ఇ.

కార్యాలయం : ఖమ్మం. ఫోన్స్ ఆఫీసు 24809, కౌంటర్ 23938

1.సంఘ వ్యాపార పరిధి	19గ్రామములు
2. సంఘ సభ్యుల సంఖ్య	: 4766
1. వాటా ధనము	రు. 23.01లక్షలు
2. డిపాజిట్లు :	రు. 69.54లక్షలు
పరపతేతర వ్యాపారములు	
1. ఎరువులు	రు. 119.49లక్షలు
2. విత్తనములు	రు. 33.02 లక్షలు
3. యాంత్రిక సామానులు	రు. 9.44లక్షలు
4. పురుగు మందులు	రు. 14.19లక్షలు
మొత్తం	రు.176.14లక్షలు

సంఘరిటేల్ విక్రయ కేంద్రములు :
1.వైరా రోడ్, ఖమ్మం 2. పి.ఎస్.రోడ్, ఖమ్మం 3. గోకినపల్లి గ్రామం

రుణములు వసూలు శాతం:

	1993-94	1994-95	1995-96
1. పంటల రుణములు:	89.28	91.85	88.53
2. మధ్యకాలిక రుణములు:	54.02	64.46	67.98
3. సగటు శాతం:	77.64	86.01	84.62

1.స్వల్ప కాలిక రుణముల పంపిణీ : రు.105.00లక్షలు
2. మధ్యకాలిక రుణముల పంపిణీ : రు. 59.10 లక్షలు

మొత్తం రుణములు రు. 164.10లక్షలు

నల్లపునేని అప్పారావు
అధ్యక్షులు

బోర్డు డైరెక్టర్స్

నూతలపాటి అప్పారావు
కొమ్మినేని విమల
తూమాటి అచ్చమ్మ
మరీదు చంద్రశేఖర్
గోళ్ళ అంజయ్య
బొడ్డు వీరయ్య
చిలివేరు సత్యనారాయణ
మండల కృష్ణయ్య
లకావత్ లచ్చా
నన్నపునేని అప్పారావు
బండి జనార్ధన్‌రావు

పయ్యావుల రంగారావు
ఉపాధ్యక్షులు

క. హనుమంతరావు
మేనేజింగ్ డైరెక్టర్

భారత స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్ర



బి.టి. రణదివె.

ఈ రోజున వ్యాప్తిలోవున్న ఆధునిక భావాలన్నింటికీ ఆద్యులు కమ్యూనిస్టులేనంటే ఆశ్చర్యం కలగవచ్చు. కమ్యూనిస్టులు తొలుత ప్రవేశపెట్టిన భావాలను క్రమేణా జాతీయోద్యమం స్వీకరించింది. సోషలిజం గురించి మొట్టమొదట చెప్పినవారూ, అందుకోసం సంవత్సరాల తరబడి జైళ్ళలో నిర్బంధించబడినవారూ కమ్యూనిస్టులేనన్న సంగతి తెలిసిందే. అయితే జాతీయ కాంగ్రెస్‌కంటే ముందుగానే సంపూర్ణ స్వరాజ్యం నినాదమిచ్చినవారు కమ్యూనిస్టులేనన్న సంగతి అంతగా తెలియదు.

1930కంతా కమ్యూనిస్టులు తమ స్వంత కార్యాచరణ పథకం రూపొందించారు. స్వాతంత్ర్య సాధనకు ఒక సమగ్ర కార్యక్రమమిచ్చారు. 1934లో జరిగిన పార్టీ ప్లీనం దీనినే విస్తృతీకరించి పార్టీ కార్యక్రమంగా రూపొందించింది.

ఆ వేదిక ఇలా ప్రకటించింది: "భారత ప్రజల బానిసత్వాన్ని తుదముట్టించేందుకు, పీల్చి పిప్పిచేసే దారిద్ర్యంనుండి కార్మికవర్గాన్ని, రైతాంగాన్ని విముక్తి చేసేందుకు దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడం అత్యవసరం. మధ్యయుగాలనుండి కొనసాగుతున్న భూస్వామ్య విధానాన్ని ధ్వంసం చేసేందుకై వ్యవసాయక విప్లవ పతాకాన్ని చేపట్టాలి. మధ్యయుగాలనాటి శిథిలాలనుండి భూమినంతటినీ విముక్తి చేయాలి. బ్రిటిష్ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా జరిగే వ్యవసాయక విప్లవమే భారతదేశ విప్లవాత్మక విముక్తికి ప్రాతిపదిక అవుతుంది."

"దాసత్వాన్ని, కులవ్యవస్థను, అన్నిరకాలైన కులమత (సాంఘిక, సాంస్కృతిక వగైరా) అసమానతలను పరిపూర్ణంగా తుడిచిపెట్టేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. కార్మికులు, దేశంలోని పీడిత ప్రజలందరికీ సంపూర్ణమైన సమానత్వం సాధించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది' 'అని ఆ ప్రకటన తెలిపింది.

అయితే అదే సమయంలో ఆ పథకంలో భారత బూర్జువా వర్గ పాత్రకు సంబంధించి కొన్ని తీవ్రమైన పొరపాటు అభిప్రాయాలు ఉన్నాయని చెప్పకతప్పదు.

కమ్యూనిస్టుల కృషి

ఈ కార్యాచరణ పథకం రూపొందడానికి కొన్ని సంవత్సరాల ముందునుండి కమ్యూనిస్టులు జనబాహుళ్యాన్ని సంఘటితపరచేందుకు కృషిచేస్తూ వచ్చారు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఆరవ మహాసభ వలసవాదంపై చేసిన తీర్మానం వారికి విప్లవాత్మక అవగాహననిచ్చింది. ఆ అవగాహనను వారు ప్రజలలో ప్రచారం పెట్టారు. విప్లవాత్మక సిద్ధాంతంతో, విప్లవ పార్టీతో ప్రత్యక్ష సంబంధం వుండేలా స్వతంత్ర ప్రజావునాది నిర్మించడానికి జరిగిన తొలి ప్రయత్నమది. కార్మికులు, కర్షకులు, యువకులలో కమ్యూనిస్టులు వ్యాపించారు. సంక్షోభం పెంపొందుతున్నకాలంలో వారు చురుగ్గా ప్రజా ఉద్యమాలు ప్రారంభించారు. కార్మికవర్గపు సమ్మె పోరాటాలు నడిపారు. బ్రిటిష్ ప్రభుత్వం వారిని ప్రమాదకరమైన శక్తిగా పరిగణించి దాడిచేసింది. అయితే నిర్బంధకాండ సోషలిస్టు భావాల వ్యాప్తిని అడ్డుకోలేకపోయింది. సోషలిస్టు రాజ్యం సోవియట్ యూనియన్ గురించి, విదేశాలలో ఉద్యమాల గురించి, బ్రిటిష్ కార్మికుల సార్వత్రిక సమ్మె (1926) గురించి వార్తలతో రానురాను మరింతగా యువజనులు ఆకర్షించబడ్డారు. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని ఉపసంహరించిన ఫలితంగా ఉన్నట్టుండి గాంధీయిజం పట్ల నిస్పృహకు గురైన ఆ యువతను ఇవి బాగా ఆకర్షించాయి.

ఒక కొత్త తరహా రాజకీయ సంస్థ వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ ఆవిర్భవించింది. కమ్యూనిస్టులను జాతీయ కాంగ్రెస్‌లోని సమరశీల శక్తులతో ఐక్యంచేసింది. ఈ సంఘాలను నిర్మించేందుకు, దానికి ఒక విప్లవాత్మక కార్యక్రమమిచ్చేందుకు అన్నిచోట్లా కమ్యూనిస్టులే చొరవ తీసుకున్నారు. వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ ఒక విశాల సంఘంగా వుంటూ విముక్తి కార్యక్రమాన్ని, వ్యవసాయక విప్లవాన్ని ఆమోదించింది.

సమ్మె పోరాటాలు

పెంపొందుతున్న సమ్మె పోరాటాల మహత్తర ప్రాధాన్యతను కమ్యూనిస్టులు అర్థం చేసుకున్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో దానినొక గట్టి ఆయుధంగా చేశారు. బొంబాయి, కలకత్తా, మద్రాసు, అనేక ఇతర పారిశ్రామిక కేంద్రాల్లో సమ్మెల వెల్లువ పెరిగింది. వామపక్ష జాతీయశక్తులతోపాటు కమ్యూనిస్టులు ఒక గ్రూపుగానో లేక వ్యక్తులుగానో కలసి ఈ పోరాటాలలో చురుగ్గా పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులచే నిర్లక్ష్యం చేయబడిన ఈ ప్రజా వెల్లువ ఎంతటిదో సంఖ్యలు చూస్తే తెలుస్తుంది. 1928 సమ్మెల్లో పాల్గొన్న కార్మికులసంఖ్య అయిదులక్షలు కాగా, 3కోట్ల 10లక్షల పనిదినాలు నష్టమైనాయి. ఆ తర్వాత సంవత్సరం సమ్మెల్లో పాల్గొన్న

తిమ్మినేని పాలెం గ్రామ పంచాయతీ

శుభాకాంక్షలతో

చింతకాని మండలం :: ఖమ్మంజిల్లా

సర్పంచ్: బల్లి చినవీరయ్య

ఉపసర్పంచ్:
కూచిపూడి రామకోటయ్య

మెంబర్లు:

- దమ్మాలపాటి వెంకటేశ్వర్లు
- పురం వెంకటేశ్వర్లు
- కొమ్ము ప్రభు
- కూచిపూడి పుల్లయ్య
- మడిపల్లి నాగేశ్వరరావు
- గోదా సీతారాములు
- శ్రీమతి అయితం పెంటమ్మ
- బద్దిరి భారతమ్మ
- బెల్లంకొండ సంగమ్మ



చేకూరి గురవయ్య
సర్పంచ్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

మండలంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికైన

చెన్నారం గ్రామ పంచాయతీ

నేలకొండపల్లి (మండలం), ఖమ్మంజిల్లా

వైస్ ప్రెసిడెంట్: **గుండా నాగేశ్వరరావు**

వార్డు మెంబర్లు: **మానుకొండ నాగేశ్వరరావు, జి. కోటేశ్వరరావు, సి.హెచ్. రాణి, బి.కోటయ్య, కె. పద్మా, సి.హెచ్. వెంకన్న, షేక్ కాశమ్మ, ఎస్.కె. మీరా, ఎం. భీమయ్య**

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు: 1. స్కూలు రిపేరు చేసి అదనంగా రెండు గదులు నిర్మించాము 2. ఇరుకుగా ఉన్న జక్కేపల్లి రోడ్డును విశాలపరిచి డ్రైనేజీ కట్టించాము. 3. గ్రామంలోని ఇరుకుగా ఉన్న బజారు రోడ్లను జన్మభూమితో విశాలపరిచినాము. 4. ఫ్యాక్టరీకి పోయే రహదారిని డబుల్‌రోడ్డుగా నిర్మించాము.

ఉత్తమ పంచాయతీగా నోడల్ అధికారి చేత బహుమతులను స్వీకరించాము.

సండ్ర వెంకటవీరయ్య
పాలేరు ఎం.ఎల్.ఎ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గుర్రాలపాడు గ్రామ పంచాయతీ

ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా

కొర్నెవెంకయ్య ఉప సర్పంచ్

బుర్రా వెంకటేశ్వర్లు
సర్పంచ్

సభ్యులు

- బొల్లం వెంకన్న
- బొబ్బాల వెంకటేశ్వర్లు
- కర్లపూడి వసంతరాణి
- దాసరి జయమ్మ
- నాగళ్ళ సుక్కుబాయమ్మ
- బాణావతు బాబు
- దుంపల బొందయ్య (లేటు)

అభివృద్ధి కార్యక్రమాలు

1. రు. 24,000లతో రోడ్ల మరమ్మతులు, సైడ్ కాల్వల నిర్మాణం
2. రు. 30.000లతో కల్వర్టు, కొత్త బజారు సైడ్ డ్రైన్స్
3. రు. 8.000లతో వీధిదీపాల ఏర్పాటు
4. రు. 3లక్షల వ్యయంతోస్కూల్ భవన నిర్మాణం (30శాతం జన్మభూమి)
5. రు. 2లక్షలతో 260మీటర్ల సైడ్ డ్రైన్స్ నిర్మాణం
6. ఎం.ఎల్.ఎ. కోటా నుండి 24 ఇండ్లు నిర్మాణం.

కార్మికుల సంఖ్య 5,32,000కు పెరగ్గా నష్టపోయిన పనిదినాల సంఖ్య కోటీ 20లక్షలకు పెరిగింది. ఈరెండు సంవత్సరాలలోనూ కాంగ్రెస్ అధినివేశ ప్రతిపత్తి గురించే మాట్లాడుతూ వచ్చింది. మరో ఏడాదిలో 1930 పోరాటం రాబోతుంది. తక్కిన ప్రజలంతా కార్యాచరణలోకి దిగకముందే కార్మికవర్గాన్ని అణచివేయాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది.

బొంబాయిలో

ఈ పురోగతికి, పోరాటానికి కేంద్రం బొంబాయి. అక్కడ సంఘటిత కమ్యూనిస్టులు మెట్టుమెట్టుగా వేలాదిమంది కార్మికుల గుర్తింపు, ప్రశంస పొందగలిగారు. అదివరకటి సంస్కరణ వాద నాయకత్వానికి ఉద్వాసన చెప్పించారు. శక్తివంతమైన గిర్నీకంగార్ యూనియన్‌ను కమ్యూనిస్టులు కేవలం 324 సభ్యత్వంతో ప్రారంభించారు. డిసెంబర్‌కల్లా దాని సభ్యత్వం 54,000కు చేరింది. 1929వ సంవత్సరం తొలి భాగానికంతా అది 65వేలకు పెరిగింది. ఈ కమ్యూనిస్టు గ్రూపు నాయకులందరినీ ఆ తర్వాత మీరట్ కుట్ర కేసులో ఇరికించారు.

పెద్ద ప్రజా సంఘాలను నిర్మించడంలో కమ్యూనిస్టులు జయప్రదం కాగలిగారు. లెక్కలేనన్ని సమ్మెలు నడిపారు. దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని ప్రచారం చేశారు. రిపబ్లిక్ రావాలని, కార్మిక, కర్షక ప్రభుత్వమేర్పడాలని ప్రచారం చేశారు. వారు సామ్రాజ్యవాద వ్యతిరేకంగా విస్తారమైన నిరసనోద్యమాలు, సమ్మెలు నడిపి సాగుతున్న ప్రజా ఉద్యమాన్ని పరిపుష్టం చేశారు.

బొంబాయి రేవులో రాయల్ సైమన్ కమిషన్ దిగినప్పుడు అక్కడి కార్మికులు జరిపిన సంపూర్ణ సమ్మెలో రైల్వే, జౌళి, మున్సిపల్ కార్మికులు కూడా చేరారు. ఆ కమిషన్ బహిష్కరణ కోసం జాతీయ కాంగ్రెస్ పిలుపుపై సాగుతున్న బ్రహ్మాండమైన జాతీయోద్యమంలో అది భాగమైంది. ఒక వినూత్న సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యం కార్మికులలో ప్రవేశించింది. సిద్ధాంత రీత్యా జాతీయ బూర్జువా నాయకత్వ ప్రమేయంలేని స్వతంత్ర నాయకత్వం క్రింద కార్మికులు సంఘటితమయ్యారు. కలకత్తా పారిశ్రామిక పట్టణంలోనూ, ఇతర చోట్ల ఇలాంటి విజయాలే సాధించబడ్డాయి. బొంబాయిలో వలెనే కలకత్తాలో కూడా కార్మికవర్గ సమ్మె పోరాటాలు నిర్వహించడం ద్వారా కమ్యూనిస్టు నాయకత్వం పెంపొందసాగింది.

బ్రిటిష్ ప్రభుత్వ దాడిమీరట్ కుట్ర కేసు

1929 మార్చిలో కార్మిక, కర్షక, యువజన నాయకులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులతో సహా 31మందిని మీరట్ కుట్రకేసులో అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం దెబ్బకొట్టింది. బ్రిటిష్ రాజు పాలనను కూలద్రోసేందుకు కుట్ర పన్నారని వారిపై ఆరోపించబడింది. కార్మికులు, రైతులు, యువజనులలో వారు చేసిన కృషికి ఇది ఒక నివాళిలాంటిది.

మీరట్ కేసు విచారణ ఎన్నో సంవత్సరాలు కొనసాగింది. చివరకు క్రూర శిక్షలు విధించారు. కామ్రేడ్ ముజఫర్ అహ్మద్‌కు ఆజన్మ కారాగార శిక్ష విధించబడింది. అలాగే అనేకమంది ఇతరులకు 12 సంవత్సరాల జైలుశిక్షలు పడ్డాయి. ఈ శిక్షలను ఆ తర్వాత హైకోర్టు తగ్గించింది.

కోర్టులో కమ్యూనిస్టులు తమ మార్క్సిస్టు- లెనినిస్టు సూత్రాలకూ, దృక్పథానికీ అనుగుణంగానే ప్రవర్తించారు. కమ్యూనిస్టు దృక్పథాన్ని ప్రచారం చేసేందుకు వారు కోర్టు వేదికను ఉపయోగించుకున్నారు. జాతీయ విముక్తి సాధనపట్ల తమకు గల దృఢ దీక్షను ప్రకటించారు. సామ్రాజ్యవాదులు, భారతదేశంలోని స్వార్థపరశక్తులు ప్రారంభించిన కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని బ్రద్దలుకొట్టడానికి ప్రయత్నించారు. ఒకరితర్వాత ఒకరుగా ఆ కమ్యూనిస్టులందరూ దేశ విముక్తికోసం, విప్లవాన్ని నిర్మించేందుకు, దాన్ని సోషలిజం వైపు నడిపించేందుకు తమకు సహజంగానే హక్కుందని చెప్పారు.

కమ్యూనిస్టుల నాయకత్వంలోని స్వతంత్ర కార్మికోద్యమానికి వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం ప్రారంభించిన అతిపెద్ద రాజకీయ దాడే మీరట్ కేసు. '(స్వతంత్ర) కార్మికోద్యమం జాతీయోద్యమ ప్రధాన స్రవంతిలో లీనంగాకుండా నిరోధించేందుకే జరిపిన దాడి అది. అయితే దాడి అంతటితో ముగియలేదు. 1929వ సంవత్సరమంతా సమ్మెలన్నింటినీ వెంటవెంటనే నిర్దాక్షిణ్యంగా కాలరాచారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చెలరేగిన ఒక్కో ప్రతిఘటనను నేలకూలుస్తూ వచ్చారు. 1929లో బొంబాయి జౌళి కార్మికసమ్మెను అణచివేయడం అతి పెద్ద పరాజయం. యూనియన్ల నిజమైన కార్మికవర్గ నాయకత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మిల్లు కమిటీల పట్ల వివక్ష ప్రదర్శించడంతో సమ్మె చేయక తప్పని స్థితి ఏర్పడింది. ఈ సమ్మె అణచివేయబడటంతో గిర్నీకంగార్ యూనియన్ దాదాపుగా నాశనమై దాని నాయకత్వం కమ్యూనిస్టు వ్యతిరేక శక్తుల చేతుల్లోకి పోయింది.

1930లో క్లిష్టపరిస్థితి

1930 పోరాటకాలంలో కమ్యూనిస్టులు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. అది స్థాపించిన ప్రజాసంఘాలలో ఎక్కువభాగం అప్పటికి బలహీనపడిపోయాయి. వారు మళ్ళీ కొత్తసంఘాలు ప్రారంభించాల్సి వచ్చింది. అంతేగాక మీరట్ అరెస్టుల తర్వాత ఇంకా అనేకమందిని అరెస్టు చేయడంతో ఎంతోమంది నాయకులు రంగంలోనుంచి తొలగించబడ్డారు. ఈ అవరోధాలకు తోడు కమ్యూనిస్టులు జాతీయ బూర్జువావర్గం గురించిన అవగాహనలో తప్పటడుగు వేశారు.

బలోపేతమైన సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తిగా కార్మికోద్యమాన్ని నిర్మించేందుకు తాము వీరోచితంగా పోరాడుతున్నప్పటికీ ఈ కారణాల వల్లనే కమ్యూనిస్టులు వేరుపడిపోయారు. ఈ బలహీనతలను, తప్పిదాలను కాంగ్రెస్, రాయిస్టులు, ఇతరులు పూర్తిగా వినియోగించుకున్నారు. కమ్యూనిస్టులు చెప్పే దానికి వక్రభాష్యాలు చేశారు. కమ్యూనిస్టుల తప్పిదాలను గోరంతలు కొండంతలు చేసి ముద్దాయిలుగా నిలబెట్టారు.

అయితే జైలు నుండి కమ్యూనిస్టు నాయకులనేకమంది విడుదలవడం, సరికొత్త కార్మికోద్యమ వెల్లువ ప్రబలడంతో - కమ్యూనిస్టులు ఎంతో కొంత బలహీనపడినా వారి ప్రజాకర్షణశక్తి కొనసాగుతూనే వుందని రుజువైంది. అప్పటికి కాంగ్రెస్ పోరాటం ముగిసింది. కాంగ్రెస్ నాయకులు విడుదలైనప్పటికీ ఎలాంటి కార్యాచరణ పథకం చేయలేదు. 1933లో కార్మికవర్గ వెల్లువ కొనసాగుతూ వచ్చింది. 1934కంతా ఇతర కార్మికసంఘాల సహకారంతో కమ్యూనిస్టులు అఖిల భారత జౌళి కార్మిక సమ్మెను నిర్వహించగలిగారు.

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

గ్రామ పంచాయతీ కొరట్లగూడెం

నేలకొండపల్లి (మం), ఖమ్మంజిల్లా

శ్రీ గొళ్ళ పుల్లయ్య
సర్పంచ్



ఎ. కోటేశ్వరరావు
(కొరట్లగూడెం ఎం.పి.టి.సి.)

వైస్ ప్రెసిడెంట్: **బచ్చలకూర నాగేశ్వరరావు**

వార్డు మెంబర్లు:

వి. వెంకటరాములు, ఎస్.కె. సోందాభి, కె. సుబ్బారావు, ఎం. వెంకాయమ్మ బి. యేసు, బి. వెంకటరావమ్మ ఎస్కె. జాన్‌సాహెబ్

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు:

1) స్కూలు అదనపు గదులు, ప్రహరీగోడ నిర్మాణంచేసి జన్మభూమిలో మొక్కలు నాటాము.
2) రోడ్లు మరమ్మతులుచేసి డ్రైనేజీలు నిర్మించినాము.
3) రక్షిత మంచినీటి నిర్మాణ కార్యక్రమం మొదలయిన కార్యక్రమాలు అందించుతున్నాము.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అమ్మగూడెం గ్రామ పంచాయతీ

ఖమ్మంజిల్లా



ఎ. కోటేశ్వరరావు, ఎం.పి.టి.సి.
కొరట్లగూడెం (అమ్మగూడెం)

పి. రామారావు,
సర్పంచ్, అమ్మగూడెం

వార్డు మెంబర్లు:

వి. భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్
వాసంశెట్టి నాగేశ్వరరావు,
గండు నాగమ్మ
అడపాల యలమందయ్య
వాసంశెట్టి రామారావు
వాసంశెట్టి నర్సమ్మ
వాసంశెట్టి జమునారాణి
కోల సత్యం

శుభాకాంక్షలతో

కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లి.

నేలకొండపల్లి, ఖమ్మం జిల్లా

అధ్యక్షులు: **పెండ్యాల వాసుదేవరావు**

ఉపాధ్యక్షురాలు: **శ్రీమతి దుంపల నిర్మల**

డైరెక్టర్స్:

రాయపూడి నారాయణరావు, మైసా వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, అయితనబోయిన శ్రీనివాసరావు, దేశబోయిన బుచ్చయ్య , పులిమి వీరారెడ్డి, మార్తి సైదులు, గోరింట్ల వీరభద్రయ్య దామాల వెంకటేశ్వర్లు, భూక్యా రామచంద్రం

కార్యదర్శి: **ఆర్. సుధాకరరెడ్డి**

గుమస్తాలు:

కనపర్తి నాగేందర్ రావు, ఖమ్మం వెంకటేశ్వర్లు

అటెండర్: **కుమ్మరికుంట్ల వెంకటేశ్వర్లు**

* ఎస్.టి. లోన్స్ * ఎల్.టి. లోన్స్ * షేరుధనం * మెంబర్ల సంఖ్య

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గ్రామపంచాయతీ కొనాయిగూడెం

నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా

శ్రీమతి కొలికపంగు ముత్తమ్మ
సర్పంచ్

వైస్ ప్రెసిడెంట్:
శ్రీమతి కొమ్మినేని పుష్పావతి

వార్డు మెంబర్లు:
ఎ. అమృతరెడ్డి,
కె. సీతారాములు,
ఎం. సైదయ్య, జె. నాగమణి,
సిహెచ్. సీతారాములు, ఉల్లాజు కోటయ్య,
ఎం. మంగమ్మ, పి. సుశీల,
వి. రాములు

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు:

1) రోడ్ల మరమ్మతులు, కల్వర్టులు, డ్రైనేజీ నిర్మాణాలు, చేసినాము. 2) ఎం.ఎల్.ఎ. నిధుల నుండి రక్షిత మంచినీటి స్కీమ్‌ను నిర్మించాము.

ఇలాంటి అఖిల భారత పారిశ్రామిక కార్యాచరణ జరగడం అదే ప్రథమం. కమ్యూనిస్టు ఉద్యమ ప్రతిష్టను పునరుజ్జీవింప చేసేందుకు అది ఎంతో దోహదం చేసింది. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలన్నది కూడా నమ్మెదారుల డిమాండ్లలో ఒకటి. ప్రధానంగా అండమాన్ జైళ్ళలోనూ, ఇతర చోట్ల గల జాతీయ విప్లవకారుల విడుదల కోరుతూ ఉద్దేశించిన డిమాండ్ ఇది.

మరోసారి కమ్యూనిస్టులపై నిర్బంధకాండ విరుచుకుపడింది. బొంబాయిలోని ముఖ్య నాయకులందరూ నిర్బంధించబడ్డారు. వారిలో అనేకులు ఆ తర్వాత బొంబాయి నుండి పంపివేయబడ్డారు. మరికొందరికి రాజద్రోహనేరంపై రెండేళ్ళ జైలుశిక్ష విధించబడింది. కమ్యూనిస్టు పార్టీ, దాని నాయకత్వంలోని జౌళి కార్మికసంఘం, యువ కార్మికసంఘం, నిరుద్యోగుల సంఘం, మార్క్సిస్టు ప్రచురణల సంస్థ నిషేధించబడ్డాయి. ఈ చర్యలతో మళ్ళీ అనేక నెలలపాటు కమ్యూనిస్టులు రంగంలో లేకుండా చేయబడ్డారు.

తప్పుల సవరణ

అయితే ఉద్యమ పురోగతిని గానీ, కమ్యూనిస్టుపార్టీ పురోగతిని గానీ అడ్డుకోగల స్థితి ఇంకెంతమాత్రం లేదానాడు. కమ్యూనిస్టుపార్టీ అదివరకటి తన తప్పులు దిద్దుకుంది. జాతీయ నాయకత్వపు వర్గస్వభావాన్ని మరిచిపోకుండానే దానిపట్ల సరైన వైఖరిని రూపొందించుకుంది. జాతీయోద్యమంలో చైతన్యవంతమైన విభాగంగా పనిచేసేందుకు అనుగుణమైన ఎత్తుగడలు రూపొందించుకుంది. అంటే గతంలోని దురభిప్రాయాలు తొలగించుకొని సహనంతో పనిచేయడానికి సిద్ధమైంది. కమ్యూనిస్టులు కాంగ్రెస్‌లో ప్రవేశించారు.

కమ్యూనిస్టు నాయకులు ముజఫర్ అహ్మద్, బంకిమ్ ముఖర్జీ, పి.సి, జోషి, సోమనాథ్ లాహిరి

అయితే తమ వర్గ అవగాహనను వదులుకోలేదు. జాతీయ విమోచన పోరాటం పట్ల వారికి గల విప్లవాత్మక అవగాహన చెక్కుచెదరలేదు.

లోగడ కాంగ్రెస్‌లో పనిచేస్తుండిన కాలంలో కమ్యూనిస్టులు జాతీయ కాంగ్రెస్‌కు సరైన వ్యవసాయక దృక్పథం కలిగించేందుకు, జాతీయ పోరాటాన్ని వ్యవసాయక విప్లవంతో ముడిపెట్టేందుకు ప్రయత్నించారు. 1928లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ నాయకత్వం అధినివేశ ప్రతిపత్తి మాత్రమే చాలునంది. అందుకు వ్యతిరేకంగా సవరణ ప్రతిపాదించిన సుభాష్‌చంద్రబోస్‌ను, ఇతరులను కమ్యూనిస్టుపార్టీ గట్టిగా బలపరిచింది. అదే సమయంలో కాంగ్రెస్ తీర్మానాలలో రైతుల తక్షణ కోర్కెలు జతపరచాలంటూ కమ్యూనిస్టులు ప్రత్యేక సవరణ పెట్టారు. ఆ సవరణకు ఏమంతగా ఓట్లు రాక వీగిపోయింది. తీవ్ర జాతీయవాదులకు, రైతాంగానికి మధ్య అంత ఎడం ఏర్పడింది. రైతాంగ విప్లవానికి, స్వాతంత్ర్యానికి మధ్య అంత అగాథమేర్పడింది.

ఇప్పుడు కమ్యూనిస్టులు మళ్ళీ అదివరకటి ధోరణి చేపట్టారు. 1936లో వారు రైతాంగ, యువజన, కార్మిక సంఘాలను కాంగ్రెస్‌కు అనుబంధం చేస్తామని ప్రతిపాదించారు. దేశాన్ని కుదిపివేస్తున్న వివిధ ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్‌ను ఒక విశాల వేదిక చేయాలని ఈ ప్రతిపాదన ఉద్దేశ్యం. అయితే అది తిరస్కరించబడింది. భారత ప్రజలకు తాను మాత్రమే నిజమైన సంస్థ అని కాంగ్రెస్ తలపోసింది. ఆ సమయంలో బూర్జువా వర్గ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ప్రజలపై అపారమైన పట్టు మరే ఇతర ప్రజాసంఘానికి లేనంతగా పెరుగుతున్నమాట నిజమే.

కమ్యూనిస్టుల పెరుగుదల

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఆవిర్భావం ఈ పరిణామ క్రమంలో భాగమే. అయితే వాస్తవానికి తీవ్ర జాతీయవాదులు కమ్యూనిజం వైపు ఆకర్షితులయ్యేందుకు రంగం సిద్ధమవుతుంది. కమ్యూనిస్టులు కాంగ్రెస్ సోషలిస్టులతో కలిసి పనిచేశారు. ఆనాటి కాలంలోనే యువ సోషలిస్టులు తీవ్రవాదులపై చెరగని ముద్ర వేశారు. దాని ఫలితమేమంటే - కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఆవిర్భవించడమే గాక కమ్యూనిస్టుల పలుకుబడి, కమ్యూనిస్టు పార్టీ పెరిగాయి. మీరట్ కామ్రేడ్స్ విడుదల అనంతరం కేంద్రీకృత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడటం ఈ పరిణామక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళింది. మీరట్ కుట్రకేసులోని కాకలు తీరిన నాయకులు విడుదలవడం కమ్యూనిస్టు పార్టీకి బలం చేకూర్చింది. బెంగాల్, ఆంధ్ర, మద్రాసు తిరవాన్కూర్, →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి॥

జల్లేపల్లి, తిరుమలాయపాలెం మం., ఖమ్మం జిల్లా రి.నెం. 94 టి.ఐ.

పి. రామకృష్ణయ్య,
అధ్యక్షులు

అధ్యక్షులు: పోట్ల రామకృష్ణయ్య
ఉపాధ్యక్షులు: అలుదాసు రంగయ్య

డైరెక్టర్లు

శ్రీ పోట్ల నాగేశ్వరరావు, శ్రీమతి పోట్ల అచ్చమాంబ, శ్రీమతి పుల్లూరి దరగమ్మ, శ్రీ పాండవుల వెంకట నారాయణ, శ్రీ కుర్నెల్లి మోహన్‌రావు, శ్రీ భూక్యా బిచ్చు, శ్రీ షేక్ అబ్దుల్ కరీం, శ్రీ దొంతగాని యాకయ్య, శ్రీ బానోత్‌గిరి, శ్రీ సయ్యద్ సయ్యద్, శ్రీ బాడ సంజీవ

సంఘ సభ్యులు: 3121

సంఘ పరిధిలోని గ్రామపంచాయతీలు జల్లేపల్లి, హైదరశాయిపేట, పాతర్లపాడు, గోల్‌తండ మరియు చంద్రుతండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చెల్లించవలసిన ఋణాలు

స్వల్పకాలిక అప్పులు	38.87 లక్షలు
మధ్యకాలిక అప్పు	8.77 లక్షలు
ఎం.టి.ఓ.	4.68 లక్షలు
దీర్ఘకాలిక అప్పులు	26.94 లక్షలు

నిత్యావసర వస్తువుల పంపిణీ (రేషన్‌షాపు)

ఉద్యోగస్థులు: శ్రీ అబ్దుల్ నయీమ్, కార్యదర్శి
శ్రీ అబ్దుల్‌మజీద్, అకౌంటెంట్
శ్రీ నాగండ్ల వీరభద్రయ్య, సేల్స్‌మెన్
శ్రీ తుర్క వెంకటేశ్వర్లు, అటెండర్

మహోజ్వల విజయం మార్గదర్శిని (శ్రీ) సాధ్యం
1997 ఇంటర్మీడియట్ ఫలితాలలో

మార్గదర్శిని మహోజ్వల విజయం

మార్గదర్శిని
జూనియర్ కాలేజి

కొత్తగూడెం-507 101 ఖమ్మంజిల్లా.

హాజరైన వారు: 104
ఉత్తీర్ణతా శాతం: 92%
ప్రథమ శ్రేణి: 50
ద్వితీయ శ్రేణి:45

EAMCET
క్లాసుల నిర్వహణ మొదటి సంవత్సరం నుండే ప్రారంభం

EAMCET
రెగ్యులర్ ఇంజనీరింగ్
సీట్లు :9

శీలం ఆగయ్య కరస్పాండెంట్	గంధం సుధాకర్ డైరక్టర్	అబ్బగాని వెంకటేశ్వర్లు డైరక్టర్

మార్గదర్శిని మహోజ్వల విజయం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

పాతర్లపాడు గ్రామపంచాయతీ

తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా

ఎం. లాలమ్మ, సర్పంచ్

అధ్యక్షులు: శ్రీమతి మల్లారపు లాలమ్మ

ఉపాధ్యక్షులు: శ్రీ పీతంగి వెంకోబ

సభ్యులు:
శ్రీ పనిరెడ్డి రంగారెడ్డి, దొంతగాని శ్రీశైలం, పాసినేని రామయ్య, చేను వెంకటేశ్వర్లు, నేలమర్రి రామనర్సమ్మ, అంకతి సోమమ్మ, సల్లూరి పద్మ, జాగంటి యాకయ్య, పేరం వెంకన్న

కార్యదర్శి: శ్రీ మల్లారపు సురేందర్

అభివృద్ధి కార్యక్రమాలు:

1) గ్రామంలో పంచాయతీ నిధులతో 4 మంచినీటి ట్యాంకులు నిర్మించాము 70 వేల రూపాయలతో
2) ఎస్.సి. కాలనీకి పైప్‌లైన్ వేశాము 16 వేల రూపాయలతో
3) గ్రామ పంచాయతీ భవన కార్యాలయము రిపేరుకు 15 వేల రూపాయలు
4) గ్రామపంచాయతీ కార్యాలయంనుండి జడల రామచంద్రయ్య ఇంటివరకు పైప్‌లైన్, 10 వేల రూపాయలతో
5) వాటర్ పైపులు రిపేర్ చేయించాం 2 సార్లు 4 వేల రూపాయలతో
6) మురుగునీటి కాలువలు 300 గజాలు సుమారు 70 వేల రూపాయలతో
7) గ్రామంలో మొరం పోయించినాం 40 వేల రూపాయలు

సర్పంచ్: **ఎం. లాలమ్మ**

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గోల్‌తండ పంచాయతీ

తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా

బానోతు పంతులునాయక్

సర్పంచ్: బానోతు పంతులునాయక్

ఉపసర్పంచ్: బానోత్ హన్మా

వార్డుసభ్యులు: బానోతు హస్లీ, బానోతు భద్రు, చింతల సుశీలమ్మ పి. గుర్వయ్య ఎస్.డి.మూర్తిజా, ఎస్‌కె. దాదే, బానోత్ సూక్యా

అభివృద్ధి కార్యక్రమాలు:

1) గోపాలో రోడ్డు నిర్మాణం 50 వేల రూపాయలు
2) గోపాయిగూడెం స్కూల్ బిల్డింగ్ 1.25 లక్షలు
3) గోపాయిగూడెం వాటర్ స్కీం 1.50 వేల రూపాయలు
4) గోపాయిగూడెం ఆర్/బి. రోడ్డునుండి గోపాయివూడెం గ్రామంలోకి మెటల్ రోడ్డు 2 లక్షలు రూపాయలు
5) గోల్‌తండ గ్రామంలో వాటర్‌స్కీం 1.50 వేల రూపాయలతో
6) గోల్‌తండ రోడ్డు నిర్మాణం మరమ్మతులు కోసం 20 వేల రూపాయలు
7) జంకలగూడెం గ్రామానికి వెళ్ళు రహదారి కల్వర్టు నిర్మాణం
8) జంకలగూడెం రోడ్డు నిర్మాణం 10 వేలు రూపాయలతో

సర్పంచ్: **బి. పంతులునాయక్**, గోల్‌తండ.

193

కొచ్చిన్ రాష్ట్రాలలో కమ్యూనిస్టు వలు కుబడి, పాత్ర త్వరితంగా పెంపొందసాగాయి. ఈ రెండు రాష్ట్రాలలో కమ్యూనిస్టులు అన్ని రకాలైన ప్రగతిశీల ప్రవాహాల నుంచి తమలోకి రాబట్టుకోగలిగారు. సామ్రాజ్యవాద వ్యతిరేక, కుల వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేకశక్తులు పార్టీ వైపుకు వచ్చాయి. అతి కొద్దికాలంలో పార్టీ బాగా ముందుకు పోగలిగింది.

కమ్యూనిస్టులు కాంగ్రెస్‌లోని వామపక్ష శక్తులతో కలిసి కాంగ్రెస్ లోప, వెలుపల కూడా పనిచేశారు. తద్వారా వారు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నికరంగా నిలబడగలిగే యోధులం తామేనని మరింత గట్టిగా నిరూపించుకోగలిగారు.

కాంగ్రెస్ మంత్రివర్గాలు

జాతీయ కాంగ్రెస్ కొత్త సంస్కరణల చట్టంలో కేంద్రానికి సంబంధించిన భాగాన్ని తిరస్కరిస్తూనే రాష్ట్రాలకు సంబంధించిన భాగంలో పనిచేయాలని నిర్ణయించింది. ఈ చట్టాన్ని మొత్తంగానే రద్దు చేయాలని కమ్యూనిస్టులు, కాంగ్రెస్ సోషలిస్టులు, ఇతర వామపక్ష జాతీయవాదులు తదితరులు డిమాండ్ చేశారు. ఈ చట్టం సంపూర్ణ స్వరాజ్యమే లక్ష్యమని ప్రకటించిన 1930 ఉద్యమానికి తలవంపులు తేవడమేనని, అవమానమని వారు ప్రకటించారు. ప్రజా పోరాటాలతో విసిగిపోయిన బూర్జువా వర్గం రాజీపడటం కోసమే దానిలో పనిచేయాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నది స్పష్టమే. ఒకవైపున జన బాహుళ్యం తీవ్రమైన ఆర్థిక పరిస్థితుల ఒత్తిడి మూలంగా సవాలు స్వీకరించి పోరాటం చేపడుతున్న దశలో పై విధంగా నిర్ణయించడం కాంగ్రెస్‌ను పోరాట పథం నుండి ప్రక్కకు మళ్ళిస్తుందని కమ్యూనిస్టు పార్టీ భయపడటం సముచితమే.

అయితే ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌ను బలపరిచింది. ప్రజలు దానికి అనుకూలంగా తీర్పునివ్వడం, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా జాతీయ శక్తులకు చేకూర్చిన విజయమేనని ప్రశంసించింది. ఈ విజయాన్ని సామ్రాజ్యవాద రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉపయోగించాలని అది కోరింది. అయితే 1937లో కాంగ్రెస్ మంత్రి పదవులను స్వీకరించాలని నిర్ణయించింది. దానికికూడా కమ్యూనిస్టులు, వామపక్ష జాతీయవాదులు అభ్యంతరం తెలిపారు. బ్రిటిష్ పాలనా యంత్రాంగం, బ్యూరోక్రసీల క్రింద పనిచేస్తే కాంగ్రెస్ ప్రజలకు వ్యతిరేకంగా తయారవుతుందని వారు చెప్పారు. చైతన్యవంతులైన శక్తుల తీవ్ర ధోరణికి ఆ చర్య వ్యతిరేకమైంది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల్లో విస్తారమైన సెక్షన్లు ఆ బాటనే పడిపోయారు. అది కాంగ్రెస్‌కు గొప్ప విజయమని కీర్తించారు.

కమ్యూనిస్టులపై కాంగ్రెస్ దాడి

బొంబాయిలో పరిస్థితులు మరింత ఘోరంగా తయారైనాయి. జౌళి మిల్లుల యజమానులకు అనుకూలంగా కాంగ్రెస్ మంత్రివర్గం బాహాటంగా జోక్యం చేసుకుంది. ఒక మిల్లులో సమ్మె జరిగిన సందర్భంగా డాంగేను, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులను అరెస్టు చేసింది. ఎన్నో నెలలపాటు వారిని బెయిల్ మీద విడుదల చేసేందుకు నిరాకరించింది. నేరస్థతెగల చట్టాన్ని ఉపసంహరించాలంటూ ఆందోళన చేసినందుకుగానూ కమ్యూనిస్టు నాయకుడు సర్దేశాయిని, ఇతరులను కూడా ఆ మంత్రివర్గం అరెస్టు చేయించింది. అంతకన్నా ఘోరం - అక్రమ సమ్మెలను అణచివేసేందుకు ఒక బిల్లు ప్రవేశపెట్టింది. యూనియన్ల గుర్తింపుకు షరతులు పెట్టింది. ఈ బిల్లును మొదట్లో జౌళి మిల్లులకు వర్తింపజేశారు. అక్కడ కమ్యూనిస్టులకింకా బలమైన యూనియన్ వుంది.

అది కమ్యూనిస్టులపై దాడి చేసేందుకు, కార్మికులను కుహనా యూనియన్ల క్రింద చేర్చేందుకు ఉద్దేశించిన బిల్లు. సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలో అత్యంత వామపక్షంగా వ్యవహరిస్తున్న కమ్యూనిస్టులపై దాడిచేయడాన్ని బూర్జువా వర్గం మరిచిపోనేలేదు. మీరట్ కుట్ర కేసు విచారణ సందర్భంగా బ్రిటిష్ జైళ్ళలో సుదీర్ఘకాలం వుండి వచ్చిన డాంగేను మళ్ళీ జైల్లో పెట్టేందుకది సిగ్గుపడలేదు. ఈ ఉద్దేశంతోనే చేసిన పై చట్టాన్ని ఉపయోగించుకొని కాంగ్రెస్ యూనియన్‌ను ప్రారంభించారు. అది ఆ తర్వాత రిజిస్టరై, గుర్తింపు పొందింది.

కాంగ్రెస్ ట్రేడ్‌యూనియన్ బిల్లును కమ్యూనిస్టులు, ఇతర ట్రేడ్ యూనియన్లు వ్యతిరేకించాయి. గిరికంగార్ యూనియన్, బొంబాయి ఎ.ఐ.టి.యు.సి., ఇంకా అనేక ఇతర సంస్థలు ఒక రోజు నిరసన సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె జయప్రదంగా జరిగింది. ఇద్దరు కార్మికుల కాల్చివేతకు దారితీసింది. అయితే కార్మికులు ఆ దుర్మార్గ చట్టాన్ని దృఢంగా వ్యతిరేకించారు. ఇరకాటంలో పడిపోయిన ప్రభుత్వం ఘర్షణల విచారణ కమిటీని నియమించింది. ఆ కమిటీ జరిగిన హింసాత్మక ఘటనలన్నింటికీ కమ్యూనిస్టులే బాధ్యులంటూ నిందమోపింది.

ఈకాలంలో కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ మంత్రివర్గాలపట్ల రెండురకాలుగా వ్యవహరించవలసి వచ్చింది. ఒకవైపునవారు నిరంకుశాధికారులకు, కేంద్ర ప్రభుత్వ జోక్యానికి వ్యతిరేకంగా ఆ మంత్రివర్గాలను బలపరచాల్సి వచ్చింది. అవి ఏమాత్రం సహాయక చర్యలను చేబట్టినా హర్షించారు. మరోవంక ఆ మంత్రివర్గాలు ప్రజా ఉద్యమాన్ని, ప్రజల స్వతంత్ర చొరవను నిరోధించేందుకు తీసుకునే చర్యలను ఎదిరించవలసి వచ్చింది. మంత్రివర్గాలపై ఎలాంటి విమర్శ వచ్చినా అది కాంగ్రెస్ వ్యతిరేకతగా తెగనాడే మిత్రుల ప్రయత్నాలను ప్రతిఘటించాల్సి వచ్చింది.

కమ్యూనిస్టుల సముచితపాత్ర

ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొన్న నాటి పరిస్థితులలో, ప్రజల్లో విస్తారమైన సెక్షన్లు భ్రమలకు లోనైన తరుణంలో కమ్యూనిస్టుపార్టీపై కర్తవ్యం నిర్వహించటం చాలా కష్టంతో కూడుకున్న పనే. అయితే పార్టీ తన పాత్రను శక్తివంతంగా నిర్వహించింది. పార్టీ కేంద్రపత్రిక "నేషనల్ ఫ్రంట్" అందుకు ఎంతగానో తోడ్పడింది. పార్టీపైగల రెండు కర్తవ్యాలకనుగుణంగా ప్రజలు అనుసరించవలసిన వైఖరిని గురించి సరైన మార్గదర్శకత్వం వహిస్తూ వారం వారం అది వెలువడేది.

అనేక సందర్భాల్లో కాంగ్రెస్ మంత్రివర్గాలకు, ప్రజలకు న్యాయమైన హక్కులకు మధ్య ఘర్షణ వచ్చేది. గాంధీ చెప్పే వర్గ సామరస్య సిద్ధాంతానికి పెట్టనికోట అయిన అహమ్మదాబాద్‌లో జౌళి కార్మికుల సమ్మె సందర్భంగా జరిగిన ఉదంతం దానికో ఉదాహరణ. ఆ కార్మికులను అణచివేసేందుకై కాంగ్రెస్ ఇండియన్ పీనల్‌కోడ్‌లోని 144వ సెక్షన్‌ను అమలువరిచింది. అయిదుగురు లేదా ఆపైన వ్యక్తులు గుమికూడరాదని నిషేధం విధించింది.

మరోవంక కాన్పూర్ కాంగ్రెస్, దాని మంత్రివర్గాల మరో రూపాన్ని →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

బేతాళపాడు గ్రామపంచాయతీ

జూలూరు పాడు మండలం:: ఖమ్మంజిల్లా

1996-97 సం॥లో జె.ఆర్.వై. క్రింద చేయబడిన పనులు

బేతాళపాడు గ్రామపంచాయతీ కార్యాలయ మిగులు పని
బేతాళపాడు షాపింగ్ కాంప్లెక్స్ మిగులు పని
రాచబండ గ్రామంలో ఎస్.టి.కాలనీలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం
ఆంజనేయగుడి నుండి ఎం. గోపయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మాణం
జడ్.పి. రోడ్‌నుండి చీపురు గూడెం రోడ్ నిర్మాణం
బేతాళపాడు నుండి చీపురుగూడెం రోడ్డు నిర్మాణం
గుండ్ల రేవుపై కల్వర్టు నిర్మాణం
రాచబండ గ్రామంలోమంచినీటి బావి మరమ్మతులు
గుగులోత్ సక్రు ఇంటినుండి బి. అప్ల ఇంటి వరకు రోడ్ నిర్మాణం

1997-98 సం॥లో జె.ఆర్.వై. క్రింద చేయవలసిన పనులు

చీపురు గూడెం గ్రామంలో బట్టుపాపయ్య బజారు నుండి సైడు కాల్వలు
ఎలకలొడ్డు గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం
చీపురుగూడెం ఊరి చివర సోసయ్య బర్రె చప్టానిర్మాణం
గోపు గోపయ్య ఇంటినుండి భూక్య దేవా ఇంటి వరకు రోడ్డు రిపేరు
వేపలవాగు చప్టా నిర్మాణం
చీపురుగూడెం గ్రామంలో చర్చినుండి కోరం కృష్ణయ్య ఇంటి వరకు సైడ్ డ్రెయిన్ నిర్మాణం
జడ్.పి. రోడ్డునుండి రేగళ్ళ తండారోడ్డు

ఎం. సుధాకరరావు
జిల్లా పంచాయతీ అధికారి,
ఖమ్మం

మోత్కూరి జనార్ధన్
డివిజనల్ పంచాయతీ అధికారి
కొత్తగూడెం

వి.కన్యాకుమారి
స్పెషల్ ఆఫీసర్
గ్రామపంచాయతీ, బేతాళపాడు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గుండెపుడి గ్రామపంచాయతీ

జూలూరు పాడు మండలం:: ఖమ్మంజిల్లా

1996-97 సంవత్సరంలో జె.ఆర్.వై. క్రింద చేయబడిన పనులు

సూరారం గ్రామంలో ఎస్.టి.కాలనీలు, ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం
వెంగన్నపాలెం గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం
రామచంద్రాపురం గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం
కొత్తగుంపు గ్రామంలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం
వెంగన్న పాలెం గ్రామంలో విశ్వనాథం గారి బజారు రోడ్డు నిర్మాణం
వెంగన్నపాలెం గ్రామంలో హరిజన వాడ కాలనీలో ఇంటర్నల్ రోడ్డు మరమ్మతులు
సూరారం గ్రామంలో ఎం. లక్ష్మయ్య గారి ఇంటినుండి జి. నాగయ్యగారి ఇంటి వరకు రోడ్డు మరమ్మత్తులు
సూరారం గ్రామంలో జి. నాగయ్యగారి ఇంటినుండి కె.రంగయ్యగారి ఇంటి వరకు ఇంటర్నల్ రోడ్డు మరమ్మతు
గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఎల్లంకి నాగేశ్వరరావు ఇంటి వరకు రోడ్డు మరమ్మతులు

1997-98 సంవత్సరంలో చేయవలసిన అభివృద్ధి పనులు

రామచంద్రాపురం గ్రామంలోజోగయ్య ఇంటి వద్ద పైపు కల్వర్టు నిర్మాణం
వెంగన్న పాలెం గ్రామంలో గోపయ్య ఇంటి వద్దనుండి మేరమ్మ ఇంటి వరకు రోడ్డునిర్మాణం
గోగులవారి బజారు సిహెచ్. వెంకటేశ్వర్లు ఇంటినుండి ఎం. శేషయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మాణం
వెంగన్న పాలెం గ్రామంలో బందెల దొడ్డి నిర్మాణం

ఎం. సుధాకరరావు
జిల్లా పంచాయతీ అధికారి
అధికారి

మోత్కూరిజనార్ధన్
డివిజనల్ పంచాయతీ అధికారి
కొత్తగూడెం

వి.కన్యాకుమారి
స్పెషల్ ఆఫీసర్
గ్రామపంచాయతీ, గుండెపుడి.

బయటపెట్టింది. అక్కడ 1937లో కమ్యూనిస్టులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి అన్ని పరిశ్రమలకు చెందిన నలభైవేలమంది కార్మికులతో సమ్మె నడిపించారు. యజమానులు చాలా కఠినంగా వ్యవహరించారు. వారిలో గణనీయమైన భాగం బ్రిటిష్ యాజమాన్యపు ప్రయోజనాలను సమర్థిస్తుండటమే దానికి కారణం. సంయుక్త రాష్ట్రాలలోని ఈ సమ్మెను బలపరుస్తూ "కాన్పూర్ కార్మికులు తమ కోసమే పోరాడటంలేదు. యావత్ భారత కార్మిక వర్గం కోసం పోరాడుతున్నారు. మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు' ' అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రకటించింది. "కార్మికులు ప్రారంభించిన మహాపోరాటంలో వారికి అన్నివిధాలా సహకారమివ్వవలసిందిగా" ప్రజలను కమిటీ కోరింది. కార్మికులు 55 రోజుల పోరాటం అనంతరం విజయం సాధించారు. ఇక్కడ తీవ్రవాద కాంగ్రెస్ నాయకుల సహాయంతో కమ్యూనిస్టులు కార్మికవర్గ ప్రయోజనాలను కాపాడే మొనగాళ్ళుగా నిలిచి సాధించిన విజయం.

ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసిన పార్టీ మరోసారి సమ్మె పోరాటాలలోకి దూకింది. బెంగాల్‌లో 2,25,000 మంది జూట్ కార్మికులను సమ్మెలో సమీకరించడం అది సాధించిన ప్రధాన విజయాలలో ఒకటి. ఫజులుల్‌హక్ అభివృద్ధి నిరోధక మంత్రివర్గం కమ్యూనిస్టులు సమ్మె పరిస్థితిని "భారతదేశంలో విప్లవానికి మార్గం వేసేందుకై" వినియోగించుకుంటున్నారని ఆరోపించాడు. అయినా కమ్యూనిస్టులు తమ వైఖరి వదిలి లొంగిపోయేందుకు నిరాకరించారు. ఫజులల్ హక్ మంత్రి వర్గానికి వ్యతిరేకంగా వున్న బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమ్మెను బలపరిచింది.

రైతాంగంలో కృషి

అనేకమంది తీవ్రవాదులు కాంగ్రెస్ సోషలిస్టుల సహకారంతో కమ్యూనిస్టులు రైతాంగాన్ని సంఘటిత పరచేందుకు కాంగ్రెస్ మంత్రివర్గాల పరిపాలనాకాలాన్ని వినియోగించుకున్నారు. రైతుల్లో సామ్రాజ్యవాద వ్యతిరేకతను రగిలించేందుకు పూనుకున్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలలో పాల్గొనేందుకు సంసిద్ధులను చేసేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ పోరాట ఉపసంహరణ, కాంగ్రెస్ మంత్రివర్గాల స్థాపన, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో వాటి రాజీనామాల మధ్య సంవత్సరాలలో రైతాంగ ఉద్యమం గొప్ప ముందంజ వేసింది. కమ్యూనిస్టు నాయకుల చురుకైన పాత్ర ఇందుకు కారణం.

జాతీయ కాంగ్రెస్ నాయకత్వ పాత్ర లేకుండా పెంపొందిన స్వతంత్ర ప్రజా ఉద్యమమిది. కాంగ్రెస్ నాయకత్వానికి ఇది గిట్టలేదు. రైతాంగంపై ఏకచ్ఛత్రంగావున్న తమ పలుకుబడికి భంగం కలుగుతున్నట్లు వారు భావించారు. బూర్జువావర్గ నాయకత్వం లేకుండా రైతాంగాన్ని సమీకరించడంలోనే దీని ప్రాధాన్యత ఇమిడివుంది. స్వాతంత్ర్యంకోసం సాగే పోరాటంతోపాటుగానే వ్యవసాయక విప్లవం కోసమూ పోరాడవలసిన అవసరం గురించి ఆ రైతాంగానికి విజ్ఞాన ప్రబోధం గావించడం జరిగింది.

యుద్ధ ప్రకటన జరిగిన కొన్ని సంవత్సరాలలోనే కిసాన్ సభ భయంకర నిర్బంధానికి గురికావలసి వచ్చింది. కిసాన్ సభ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో నిర్బంధించబడ్డారు. ఇంత జరిగినా ఆకాలంలోనే బీహార్, ఆంధ్ర, బెంగాల్, యు.పి., సి.పి., మలబార్, సింథ్, సుర్మా లోయలలో రైతులు నిరంకుశ పన్నులకు, నిర్బంధ బేదఖల్‌కు వ్యతిరేకంగా పోరాడారు.

1940 మార్చిలో పలాసలో జరిగిన అఖిలభారత కిసాన్‌సభ రైతాంగంలో సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్పథం పెరుగుతున్నదని ప్రకటించింది. ఆ తీర్మానం ఇలా పేర్కొంది:

"రైతాంగం కార్మికులతో కలసి స్వాతంత్ర్యంకోసం సాగే పోరాటంలో అగ్రగామిగా నిలుస్తుంది. పర ప్రభుత్వ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తుంది. మన దేశపు వనరులన్నీ కొల్లగొట్టి తరలించుకుపోవడాన్ని ప్రతిఘటిస్తుంది. అందుకోసమై రైతాంగం ఇప్పటినుంచే తమ సంస్థ నాయకత్వాన రోజువారీ పోరాటం ప్రారంభించాలి..."

"సంఖ్యలోనూ, విస్తృతిలోనూ పెంపొందుతున్న పోరాటాలను అతిత్వరలో దేశవ్యాపిత పన్ను నిరాకరణ, కౌలు నిరాకరణ ఉద్యమాలుగా సమన్వయపరచాలి. పరాన్నజీవులైన సామ్రాజ్యవాదుల ఆర్థికశక్తిని ఆ పోరాటాలు అంతమొందిస్తాయి. ఈ గడ్డపై బ్రిటిష్ ప్రభుత్వ బలాన్ని కుదిపివేస్తాయి."

సామ్రాజ్యవాద ప్రపంచయుద్ధం ప్రారంభమైన కాలంలోనే ఈ ప్రకటన వెలువడింది. కిసాన్‌సభలో ఇతరులతో కలసి పనిచేస్తున్న కమ్యూనిస్టులు రైతాంగాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి సమాయత్తం చేయసాగారు. వ్యావసాయక విప్లవ నినాదాన్ని అందుకు తోడు చేసుకున్నారు. మంత్రివర్గాల ఎత్తులు-పైఎత్తులు సాగిన ఆ కాలాన్ని కమ్యూనిస్టులు జనబాహుళ్యంలో స్వతంత్ర సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తిని నిర్మించుకునేందుకు ఉపయోగించుకున్నారు. కాంగ్రెస్ గనక సార్వత్రిక పిలుపునిచ్చివుంటే ఈ స్వతంత్రశక్తి స్వాతంత్రపోరాటాన్ని నిర్ణయాత్మక దశకు తీసుకువెళ్ళగలిగేది.

బలహీనత తెచ్చిన ప్రమాదం

ప్రజలను అఖిలభారత స్థాయిలో కదిలించగల శక్తి కార్మికవర్గ పార్టీలైన కమ్యూనిస్టు పార్టీకిగాని, దాని నాయకత్వంలోగల ప్రజాసంఘాలకు గాని, ఇతర తీవ్ర జాతీయవాదులతో కలసి నడిపిస్తున్న సంఘాలకుగాని లేదు. అలా కదిలించాలంటే అందుకు కాంగ్రెసే తగిన సాధనం. లక్షోపలక్షల ప్రజలను సమీకరించి అపారమైన పలుకుబడి పొందిన సంస్థ అదే. ప్రజల దృష్టిలో దేశ జాతీయాశయాలకు ప్రతినిధిగా అది వుంది.

కార్మిక వర్గం, దాని పార్టీ బలహీనంగా వుండటం ఇప్పుడు మహాప్రమాదకరమని రుజువైంది. తమ ప్రజాసంఘాలతో కలిసి రంగంలోకి దూకేందుకు కమ్యూనిస్టులు సర్వసన్నద్ధంగా వున్నారు. అయితే యుద్ధాన్ని ప్రతిఘటించాలనీ, జనబాహుళ్యం కార్యాచరణలోకి దూకాలనీ కాంగ్రెస్ పిలుపివ్వనేలేదు. ప్రజలలో ప్రధానభాగం ఆ కార్యాచరణకు ప్రక్కనే వుండిపోయింది. కాంగ్రెస్ నాయకత్వ విధానాల మూలంగా నిర్వీర్యులుగా చేయబడ్డారు.

యుద్ధవ్యతిరేక సమ్మె

అయితే కమ్యూనిస్టులు మాత్రం తమ సూత్రాలకు, స్వాతంత్ర్యపోరాటంపట్లగల విధేయతకు అనుగుణంగానే ప్రవర్తించారు. తమకుపట్టుగల చోట్లంతా జనబాహుళ్యాన్ని కదిలించడానికి ప్రయత్నించారు. యుద్ధం ప్రకటించిన కొద్దిరోజులలోనే వారు 1939 అక్టోబర్ 2న యుద్ధ వ్యతిరేక నిరసన సమ్మె →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో వైరా మండలం

1. ఐ.ఆర్.డి.పి క్రింద 116 మందికి ఆర్థిక సహాయము మంజూరి చేయడమైనది (10.00 లక్షలు)
2. ఈ ఆర్థిక సంవత్సరం 203 మందికి సుమారు 30.00 లక్షల విలువగల ఆర్థిక సహాయం అందించాలని లక్ష్యంగా నిర్ణయించడమైనది.
3. 1,000 మందికి వివిధ పింఛనులు రూ.75/-లు నెల (ఒక్కంటికి) చొప్పున రూ.75,000/- లు పంపిణీ చేయడమైనది.
4. గర్భిణి స్త్రీ లకు ఆర్థిక సహాయము (యన్ .యం.బి.యస్) క్రింద రూ. 500/- లు చోప్పన 106 మందికి మంజూరి చేయనైనది.
5. కుటుంబ ప్రయోజన పథకం (యన్.ఎస్.బి.యస్) క్రింద 13 మందికి రూ.95,000/-లు అర్థిక సహాయం చేయనైనది.
6. 77 ధాక్రా మరియు పొదుపు గ్రూపులు 17 వెలసి మొత్తం 94 గ్రూపులలో 1036 మందికి రు.6,99,190/-లు పొదుపు చేసినారు. రివాల్వింగ్ ఫండ్ రూ. 10.36లువారికి మంజూరి చేయనైనది. 0.70 రూపాయలు అదనపు రివాల్వింగ్ ఫండ్ గా మంజూరి చేయనైనది. 10 గ్రూపులలోని 113 మందికి రూ.15.70 లక్షలతో 'ఎనిమిది' ట్రాక్టరులు, 'రెండు' పాడిగేదెలు ఇవ్వనైనది. 27 గ్రూపులకు టి.వి.లు ఇవ్వనైనది.
7. జె.ఆర్.వై. 80% రూ. 13.72 లక్షలు గత సంవత్సరం మంజూరి చేసినారు. మొత్తం 170 పనులలో 137 పనులు పూర్తి అయినవి.
8. 15% జె.ఆర్.వై ఫండ్స్ : 14 పనులు రూ. 1.22 లతో తీసికొని పూర్తిచేయనైనది.
9. 170 మరుగుదొడ్లు 'గ్రామీణ పారిశుధ్యము' క్రింద 340 లక్షలతో మంజూరి చేయనైనది.
10. సాధారణ నిధుల నుండి మరియు ఇయర్ మార్కెడ్ ఫండ్ నుండి
    1. సాధారణ నిధుల నుండి రెండు బోరు బావుల నిర్మాణ ము రు. 0.45 లతోచేపట్టనైనది.
    2. ఇయర్ మార్క్‌డ్ ఫండ్స్ నుండి ఒక బోరు + ఒక రోడ్డు నిర్మాణము చేపట్టనైనది.
11. పి.వి.పి. క్రింద 50 పనులు , 48 రూ. 18.53 లతో పూర్తిచేయనైనది.
12. 50% శ్రమదానం క్రింద 16 పనులలో 14 పనులు రూ. 353 లక్షలతో పూర్తిచేయనైనది.
13. 100% శ్రమదానం క్రింద 212 పనులు 1800 విద్యార్థులు మరియు యువజనులతో రూ. 0.94 లక్షల పనులు చేయనైనది.
14. 32 పాఠశాలలో 6062 విద్యార్థులకు నెలకు 187 క్వింటాళ్ల బియ్యం జాతీయ పౌష్టికాహార పథకం క్రింద ఇవ్వబడుచున్నవి. యస్.టి. పుస్తకాలు 3 నుండి 10తరగతుల వరకు ఈ సంవత్సరం పంపిణీ చేయనైనది.
15. పల్స్ పోలియో కార్యక్రమం క్రింద . 7-12-96 నాడు 5,475 మంది పిల్లలకు ది.18-1-1997 నాడు 6,500 మంది పిల్లలకు డ్రాప్స్ వేయనైనది.
16. జన్మభూమి (జనవరి, 97 మరియు మే, 97) రెండు విడతల క్రింద వచ్చిన ఆర్థిక సామాజిక అవసరాలు/ ఆర్థికేతర అవసరాలు మరియు వ్యక్తిగత / కుటుంబ అవసరాలు దరఖాస్తులలో మొత్తం అందినవి 129 గాను 75 అంగీకరించి మంజూరి చేయనైనది 54 తిరస్కరించబడినవి.
17. రెండవ జన్మభూమిలో మంజూరి చేసిన 43 పనులలో 21 పూర్తి అయినవి. 22 ప్రగతిలో నున్నవి . రూ. 38.98 లక్షల అంచనాలతో 25.26 విలువగల పనులు పూర్తిచేయడమైనది.

స్థలము, వైరా,
ది. 3-8-97.

శ్రీ ఎం. రాజేశ్వర్
మండల పరిషత్ అభివృద్ధి అధికారి.
మండల పరిషత్ వైరా.

శ్రీ లింగాల కమల రాజు
మండల పరిషత్ అధ్యక్షులు

నిర్వహించారు. 90,000 మంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. యుద్ధానికి వ్యతిరేకంగా ఒక సమ్మె జరగడం ప్రపంచ కార్మికోద్యమ చరిత్రలో అదే ప్రథమం. సమ్మెదారుల బహిరంగసభలో ఆమోదించిన ప్రకటన ఇలా వుంది: "సామ్రాజ్యవాద రాజ్యాలచే అత్యంత విధ్వంసకరమైన యుద్ధంలోకి లాగబడిన అంతర్జాతీయ కార్మిక వర్గానికి, ప్రపంచ ప్రజానీకానికి ఈ సభ తన సంఘీభావం ప్రకటిస్తోంది. ప్రస్తుత యుద్ధం అంతర్జాతీయ కార్మికవర్గ సౌహార్ధతకొక సవాలని ఈ సభ భావిస్తోంది. మానవజాతికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు పన్నిన ఈ పన్నాగాన్ని భగ్నం చేయవలసిన బాధ్యత వివిధ దేశాల కార్మికులపైన, ప్రజలపైనా గలదని ప్రకటిస్తోంది."

ప్రజలపై రుద్దబడిన యుద్ధ భావాలను ప్రతిఘటించడం మొదలుపెట్టింది కమ్యూనిస్టులే. 1940 మార్చిలో బొంబాయిలో 1,75,000 కార్మికులు పాల్గొన్న కరువుభత్యం సమ్మెతో వారు తమ ప్రతిఘటనకు నాంది పలికారు.

బొంబాయి సమ్మె దేశంలో సమ్మెల వెల్లువకు ప్రారంభం పలికింది. మరోసారి కమ్యూనిస్టులు కార్మికులను నడిపించారు. కాన్పూర్‌లో 1937 సమ్మె సందర్భంలో జౌళి కార్మికులతో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం దృఢపడింది. అక్కడ 20,000 మంది జౌళి కార్మికులు కమ్యూనిస్టుపార్టీ నాయకుల నేతృత్వాన జరుగుతున్న సమ్మెలో పాల్గొన్నారు. బొంబాయి, కాన్పూర్, కలకత్తా (20వేలమంది మునిసిపల్ కార్మికులు కరువుభత్యంకై కలకత్తాలో సమ్మె చేశారు.)లలో కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన ఈ సమ్మెలు అఖిలభారత స్థాయి కార్యాచరణ వెల్లువకు దారితీశాయి. బెంగాల్, బీహార్‌లలోని జూట్ కార్మికులు, అస్సాంలోని దిగ్బాయ్‌కి చెందిన నూనె కార్మికులు, ధన్‌బాద్, జరియాలలోని బొగ్గు కార్మికులు, జంషెడ్‌పూర్‌లోని ఉక్కు కార్మికులు, అనేక ఇతర పారిశ్రామిక కేంద్రాల, సంస్థలలోని కార్మికులు అందులో పాల్గొన్నారు. యుద్ధభారాలకు వ్యతిరేకంగా ఒక పెద్ద ప్రతిఘటన బయలుదేరింది. అయినా జాతీయ కాంగ్రెస్ కదలలేదు. ఇవన్నీ రాజీ చేసుకుందామన్న దాని ఆశలను పటాపంచలు చేశాయి.

అయితే తర్వాత కమ్యూనిస్టుపార్టీ అనివార్యమైన దెబ్బతిన్నది. పార్టీ కేంద్రపత్రిక 'నేషనల్ ఫ్రంట్', బొంబాయినుండి వెలువడే 'క్రాంతి' వంటి భాషాపత్రికలు నిషేధించబడ్డాయి. కమ్యూనిస్టులను, ఇతర తీవ్రవాద శక్తులను నిర్బంధించేందుకై దేశవ్యాపితమైన గాలింపు సాగింది. పార్టీ పూర్తి నిషేధానికి గురైంది. రహస్యంగా పనిచేయాల్సి వచ్చింది. సుమారు 500 మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు విచారణ లేకుండా నిర్బంధించబడ్డారు. నేరాలు చేశారంటూ 6,456 మంది శిక్షించబడ్డారు. 1,644 మంది ఆంక్షలకు గురవడమో, జైలు పాలవడమో జరిగింది.

యుద్ధస్వభావంలో మార్పు

అయితే 1941 జూన్‌లో హిట్లర్ సోవియట్ యూనియన్‌పై దాడి చేయడంతో అంతర్జాతీయ పరిస్థితులలో పెద్ద మార్పు వచ్చింది. మారిన యుద్ధప్రభావాన్ని కమ్యూనిస్టులు అర్థం చేసుకోటానికి కొంత వ్యవధి పట్టింది. భారతదేశానికి సంబంధించినంతవరకు ఎలాంటి మార్పు రాలేదనే ధోరణిలో పార్టీ కొంతకాలం వుండిపోయింది. అయితే కొన్ని నెలల్లోనే అది తనవైఖరి మార్చుకుంది. సోవియట్ నాయకత్వానగల ఫాసిస్టు వ్యతిరేక కూటమి విజయం సాధిస్తే ప్రపంచ ప్రజలకు, భారతదేశంలో సాగుతున్న జాతీయ విమోచన పోరాటానికి మేలు కలుగుతుందనే సరైన నిర్ణయానికి రాగలిగింది. ఆ విజయం ప్రపంచ సామ్రాజ్యవాద వ్యవస్థను గట్టిదెబ్బ తీసి బలహీనపరచగలుగుతుంది. బ్రిటిష్‌వారు భారతదేశాన్ని బానిసత్వంలో ముంచడం ఇంకేమాత్రం సాధ్యంకాకుండా చేస్తుంది అని అవగాహనకొచ్చింది. ప్రపంచ శక్తుల శ్రేణిలో కలిగిన సరైన అవగాహన ఇది. కాంగ్రెస్ నాయకులు, వామపక్ష జాతీయ వాదులు కూడా ఈ అవగాహనలో భాగం పంచుకొనేందుకు నిరాకరించారు.

కమ్యూనిస్టుల అవగాహనే పూర్తిగా సరైనదని ఆ తర్వాత పరిణామాలు నిరూపించాయి. యుద్ధం ముగింపు ఒక నూతన యుగావిర్భావానికి దారితీసింది. ప్రపంచంలో మూడవవంతు సోషలిజం ఏర్పడింది. సామ్రాజ్యవాద వ్యవస్థ కుప్పకూలింది. బ్రిటిష్‌వారు ఇండియా నుంచి వైదొలగాల్సివచ్చింది. విజయం సాధించిన బ్రిటిష్ సైన్యం భారత ప్రజల్తో సుదీర్ఘకాలం పోరాడగల స్థితిలోనూ లేదు, అందుకు సుముఖంగానూ లేదు.

యుద్ధం ఇంకా సామ్రాజ్యవాద స్వభావంతోనే వున్నప్పుడు కాంగ్రెస్ ఒక అంగుళమైనా కదిలేందుకు నిరాకరించింది. ఆ దశలో భారతదేశం దాన్ని వ్యతిరేకించి వుండవలసింది. ఆ వ్యతిరేకతను చూపి స్వాతంత్ర్యం కావాలని డిమాండ్ చేయాల్సింది. అయితే ఆ దశలో కాంగ్రెస్ అదేమీ చేయలేదు. కాని సోవియట్ యూనియన్‌పై దాడి జరిగిన మరుక్షణంలో కాంగ్రెస్ పెద్ద మిలిటెంట్‌గా తయారైంది. 1942 ఆగస్టులో 'విజయమో', 'వీరస్వర్గమో' అన్న పోరాటం ప్రారంభించింది. వందలాదిమంది ప్రజలు తమ ప్రాణాలు త్యాగం చేశారు. వేలాదిమంది అరెస్టయ్యారు. అయితే ఆ స్వల్పకాలిక తీవ్ర పోరాట స్వభావమే చరిత్ర గమనానికి వ్యతిరేకమైంది. భారత ప్రజలను ప్రక్కదోవ పట్టించిన ఆ పోరాటం విఫలమైంది.

ముస్లింల నుంచి వేర్పాటు

కాంగ్రెస్‌కు గల తీవ్ర బలహీనతలను ఈ పోరాటం అత్యంత నగ్నంగా బయటపెట్టింది. కమ్యూనిస్టులు ఎంతగా విమర్శించినా, ఎన్ని విమర్శలు చేసినా ఈ కాలమంతా కూడా కాంగ్రెస్ ఆ బలహీనతను గుర్తించేందుకు నిరాకరించింది. ఏదో కొన్నికేంద్రాల్లో మినహా అత్యధికచోట్ల ముస్లిం జనబాహుళ్యం నుండి వేరుపడి వుండటమే ఆ బలహీనత. నిజానికి ఆ ఏటా కాఏడు ఈ బలహీనత పెరిగి పూర్తి వేరుబాటుకు దారితీసింది. ఆగస్టు పోరాటంలో పాల్గొనేందుకు ముస్లిం ప్రజానీకం నిరాకరించారు. దాన్ని దాదాపు వ్యతిరేకించారు.

ఈ వాస్తవ పరిస్థితిని కమ్యూనిస్టుపార్టీ అప్పటికే గుర్తించింది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో కాంగ్రెస్ - లీగ్ అవగాహనకు రావాలని అది సూచించింది. ప్రజా యుద్ధకాలంలో యుద్ధాన్ని బలపరుస్తూనే అది జాతీయ ప్రభుత్వం ఏర్పడాలని కోరింది.

కాంగ్రెస్-లీగ్‌లతో కూడిన జాతీయ ప్రభుత్వమేర్పడితే అధికార కేంద్రంలో ప్రజా ప్రతినిధులుంటారు. భారతదేశం తరపున యుద్ధ ప్రయత్నాలు బ్రిటిష్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ది వైరా విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్

వైరా, రి.నెం. 3 టి.ఇ. వైరా మండలం, ఖమ్మం జిల్లా

పాలకవర్గం:

అధ్యక్షులు

శ్రీ మందడపు మధుసూదనరావు,

ఉపాధ్యక్షులు

శ్రీ కిన్నెర రాఘవులు,

కార్యవర్గ సభ్యులు

శ్రీ దుగ్గిరాల బాలస్వామి,

శ్రీ దేశభక్తిని రవీంద్ర

శ్రీ పర్సా రమణయ్య

శ్రీ మూకుమంచల వెంకటేశ్వర్లు

శ్రీమతి అయిలూరి లక్ష్మి

శ్రీ తాళ్ళూరి జీవన్‌కుమార్

శ్రీ చెరుకూరి చలపతిరావు

శ్రీ చింతనిప్పు రాంబాబు

శ్రీమతి రామల విజయకుమారి

శ్రీ షేక్ మస్తాన్

శ్రీ గొల్లపూడి మన్మధరావు

స్వల్పకాలిక అప్పులు: 102.77 లక్షలు

దీర్ఘకాలిక అప్పులు: 30.87 లక్షలు

సభ్యుల సంఖ్య: 7946

వాటా ధనం: 12.19 లక్షలు

పోటపాటి నాగేశ్వరరావు,
కార్యదర్శి

మందడపు మధుసూదనరావు,
అధ్యక్షులు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

ఎం.నరసింహారావు
అధ్యక్షులు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

శిరిపురం (కనకగిరి) 507 165

13 టి.ఇ., వైరా మండలం, ఖమ్మం జిల్లా

టీ. సుబ్రహ్మణ్యేశ్వరరావు
కార్యదర్శి

షేరు ధనం: 7,06,000/-

చౌకదుకాణం: 5,80,400.00 టర్నోవర్

ఫెర్టిలైజర్: 8,20,700.00 టర్నోవర్

లక్షలలో OUT STANDING

స్వల్ప కాలిక ఎస్.ఎ.ఒ.అప్పులు - 62.17
దీర్ఘకాలిక ఎల్.టి.అప్పులు- 13.14

మొత్తం: 75.31
వడ్డీ 19.58

మొత్తం 94.89

No. of Members: 2978

వసూళ్ళు

స్వల్పకాలిక అప్పు: 60%

దీర్ఘకాలిక అప్పు: 72%

కార్యవర్గ సభ్యులు

మచ్చా నరసింహారావు
ప్రెసిడెంట్

దొడ్డా నరసింహారావు
వైస్ ప్రెసిడెంట్

జంగా ప్రసాదరావు

మందడపు ధనలక్ష్మి

నారపాక తిరుమలయ్య

వసంత వెంకటయ్య

ముప్పా సూర్యనారాయణ

బోడేపూడి ప్రసాద్

కట్టా వెంకటేశ్వర్లు

గండేపల్లి వెంకటేశ్వర్లు

ఖమ్మంపాటి మరియమ్మ

జోనెబోయిన వెంకటేశ్వర్లు

గద్దె శ్రీనివాసరావు

సిబ్బంది

టి. సుబ్రహ్మణ్యేశ్వరరావు,
కార్యదర్శి

డి. నాగరాజు, అడిషనల్. కార్యదర్శి

వై. నాగభూషణం, సేల్సుమెన్

నిరంకుశాధికారుల చేతుల్లోగాక ప్రజా ప్రతినిధుల అజమాయిషీలో వుండాలనే ఉద్దేశంతో పార్టీ ఈ ప్రతిపాదన చేసింది. యుద్ధ ప్రయత్నాలను బలపరుస్తూ కాంగ్రెస్ - లీగ్‌లు గనక ఈ డిమాండ్ చేసివుంటే కాదనగల స్థితిలో బ్రిటిష్ ప్రభుత్వముండేదికాదు. అయితే బ్రిటిష్ ప్రభుత్వానికి కోపం తెప్పించే పని చేసేందుకుగానీ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకై కాంగ్రెస్‌కు త్రోడ్పడ్డంలోగానీ లీగ్ నాయకత్వానికి ఏమాత్రం ఆసక్తిలేదు.

పాకిస్తాన్ కావాలన్న నినాదం ఇవ్వబడుతున్న తరుణంలో భారతదేశాన్ని సమైక్యంగా వుంచేందుకు ఏమైనా అవకాశాలు వున్నాయా అన్నది అసలైన ప్రశ్న. ముస్లిం ప్రజానీకంతో కలసి వుంటూనే తమపై హిందువుల ప్రాబల్యం వుంటుందనే వారి భయాలను దూరం చేసేందుకు వీలున్నదా? ఆ దశలో ఒకే ఒక మార్గం ముస్లిం మెజారిటీగల ప్రాంతాలకు స్వయం నిర్ణాయక హక్కునీయటమే. తమనూ సమానంగా చూస్తారని, తమపై ఎవరి పెత్తనం వుండదని వారికి హామీనిచ్చేందుకు ఏకైక మార్గమిదే. ఈ ప్రతిపాదన చేయగల ధైర్యం ఒక్క భారత కమ్యూనిస్టుపార్టీకే వున్నది. అలా సూచన చేసినందుకే అది నిందా ప్రచారాలకు గురికావలసి వచ్చింది. ముస్లింలకు స్వయం నిర్ణాయక హక్కు ఇవ్వాలని కమ్యూనిస్టులు చెప్పారంటే చీలిపోవాలని దాని అర్థంకాదు. సహజీవనానికి అవకాశం కలిగించేందుకే ఈ హక్కు ఇవ్వాలి. సహజీవనం ఆశించిన ఫలితాలనివ్వనప్పుడు మాత్రమే ఆ హక్కును వినియోగించాలి.

పెద్ద భూభాగాలను బలవంతంగా ఇండియన్ యూనియన్‌లో వుంచడం సాధ్యంకాదని కాంగ్రెస్ గుర్తించింది. వర్కింగ్ కమిటీ 1942 ఏప్రిల్ తీర్మానం ఇలా చెప్పింది. "ఏ భూభాగంలో వున్న ప్రజలైనా తమ ప్రకటితమైన, సుస్పష్టమైన లక్ష్యానికి విరుద్ధంగా ఇండియన్ యూనియన్‌లోనే వుండాలని నిర్బంధంగా చెప్పడాన్ని అంగీకరించజాలదని కమిటీ ప్రకటిస్తోంది

కవ్వింపు ధోరణిలో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మాగాంధీతో సహా జాతీయ నాయకులందరినీ అరెస్టుచేసింది. ప్రజల్లో ఇది ఆగ్రహం రగిలించింది. దేశవ్యాపితంగా స్థానిక ఘర్షణలు చెలరేగాయి. వాటిపై పోలీసులు, మిలిటరీ క్రూర నిర్బంధానికి పాల్పడ్డారు. తీవ్రస్థాయిన కాల్పులు జరపడంతో అనేక మంది చనిపోవడం, మరెందరో గాయపడటం జరిగింది.

ఉద్యమం ప్రారంభించలేదని ప్రకటన

ఆ పోరాటం తదుపరి పర్యవసానాలు బ్రిటిష్ ప్రభుత్వ విధానంలో మార్పు తేలేదు. 1944లో గాంధీజీ విడుదలైనారు. అయితే ఆయన విడుదల తర్వాత పోరాటం గురించి ఏమాత్రం మాట్లాడలేదు. యుద్ధం మధ్యలో ప్రారంభించినప్పటికీ 'విజయమో-వీరస్వర్గమో' అన్న పోరాటం ఎందుకని విఫలమైంది? అది రాజీకుదుర్చుకునేందుకై ప్రారంభించిన పోరాటం కావడం మొదటి కారణం. అది గనక నిజంగానే 'విజయమో-వీరస్వర్గమో' అన్న స్థాయిలో సాగివుంటే రైల్వే సమ్మెకు పిలుపునివ్వడం ద్వారా కాంగ్రెస్ మొత్తం పరిపాలనా యంత్రాంగాన్ని స్తంభింపజేయగలిగేది. కార్మికులు కూడా సమ్మె పిలుపును వెంటనే అందుకునేవారు. ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ నాయకులు ఒకరివెంట ఒకరుగా తాము ఎలాంటి కార్యాచరణ సాగించడంలేదని ప్రకటించటంతో ఈ పోరాటం తీవ్రమైనదేమీ కాదనే విషయం తేటతెల్లమైంది. కాంగ్రెస్ తరపున జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయి పటేల్, జి.బి. పంత్‌లు జారీచేసిన అధికార ప్రకటన "అధికారికంగా గానీ, ఎ.ఐ.సి.సి.గానీ గాంధీజీ ఎలాంటి ఉద్యమాన్ని ప్రారంభించలేదు" అని పేర్కొంది. అంతకుముందు 1943లో భారత ప్రభుత్వం హోంశాఖకు గాంధీజీ ఇలా రాశారు : "భారతదేశ వ్యాపితంగా అరెస్టులు సాగించిన ప్రభుత్వచర్య ఎంతో దౌర్జన్యంగా సాగుతున్నది. కనుకనే కాంగ్రెస్‌పట్ల సానుభూతి కలిగివున్న వారు తమ నిగ్రహం కోల్పోతున్నారు. ఆత్మనిగ్రహం కోల్పోయినంతమాత్రాన కాంగ్రెస్ తృణీకార దృష్టిలో వుందని అర్థంకాదు."

జనం కోపం కట్టలు తెగిన ఆ కాలంలో సహజంగానే కమ్యూనిస్టులు చెప్పేదాన్ని ఎవరూ పట్టించుకోలేదు. వారు అదివరలో ఎన్నడూ లేనంతగా ప్రజలనుంచి వేరుపడిపోయారు.

పెరుగుతున్న ప్రజా వెల్లువను కమ్యూనిస్టులు గమనించారు. దానిలో పాల్గొనేందుకై కదిలారు. అయినప్పటికీ వారిస్థానం బలహీనపడి వుండటంతో ఆ వెల్లువను సమన్వయం చేయడానికి ఆటంకమేర్పడింది. దానికొక జాతీయ స్వభావం సంతరింపచేయడం సాధ్యపడలేదు. అయినప్పటికీ ప్రజల ఆగ్రహ వెల్లువలో పాల్గొనాలని, దానికి నాయకత్వం వహించాలని ప్రయత్నపూర్వకంగా కృషిచేసినది ఒక్క కమ్యూనిస్టుపార్టీయే.

ప్రజాకదలిక

కాంగ్రెస్ - ముస్లింలీగ్ నాయకుల మధ్య అభేద్యమైన అడ్డుగోడ ఏర్పడి వున్నప్పటికీ కూడా ఈ యుద్ధానంతర వెల్లువలో హిందూ-ముస్లిం జనబాహుళ్యం భుజం భుజం కలిపి నడవసాగింది. అనేక ప్రాంతాల్లో ప్రదర్శకులు కాంగ్రెస్, లీగ్ రెండింటి పతాకాలు చేబూనారు. ఇంకా అనేకచోట్ల కాంగ్రెస్, లీగ్, కమ్యూనిస్టు పార్టీల పతాకాలను చేపట్టారు. బ్రిటిష్ వారిపట్ల వ్యతిరేకత మతభేదాల అడ్డుగోడలను ఛేదించింది. ప్రజలు పెద్దసంఖ్యలో కదిలారు. కలకత్తా, బొంబాయి తదితర అనేక పెద్దనగరాల్లో జరిగిన ప్రదర్శనల్లో ఎన్నోమార్లు మూడుపార్టీల పతాకాలు రెపరెపలాడాయి.

భారత ప్రజల ఆలోచనా సరళిని బ్రిటిష్ ప్రభుత్వం ముందుగానే పసిగట్టింది. ఐ.ఎన్.ఎ. ప్రముఖులైన షానవాజ్, సెహగల్, ధిల్లాలను విచారించిన సందర్భంలో ఈ సంగతి వారికి తెలిసివచ్చింది. వారిని విడుదల చేయాల్సిందిగా కోరుతూ హిందూ- ముస్లింలు జరిపిన బ్రహ్మాండమైన ప్రదర్శనలు దేశాన్ని కుదిపివేశాయి.

ఇక ఈ దశలో ఉద్యమం పౌరజనాభాలోనేగాక సాయుధ దళాల్లోనూ పురోగమించింది. సాయుధ బలగాలలో-ముఖ్యంగా వైమానిక, నౌకాదళాలలో విస్తృతంగా జరిగిన సమ్మెలు బ్రిటిష్ అధికార పీఠ విచ్ఛిన్నాన్ని సంకేతప్రాయంగా తెలిపాయి. దాని అధికార పీఠానికి మూలస్తంభమే కదిలిపోయిందని తేటతెల్లం చేశాయి. సాయుధ బలగాలకు చెందిన ఈ వ్యక్తులు సమ్మె చేయడమే గాక కాంగ్రెస్, లీగ్, కమ్యూనిస్టు పార్టీల జెండాలు చేబూని బొంబాయి నగరంలోని అనేక ప్రాంతాల్లో ప్రదర్శన జరిపారు.

నౌకాదళం తిరుగుబాటు

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

Fax: 040-394309

Phone: (R) 392107
(Off) 398042

P.L. REDDY & CO.,

6-3-662/6, JAFFAR ALIBAGH,
Somajiguda,
HYDERABAD-500 482.

Executing Works in S.C. Co. Ltd. Yellandu Open Cost II Project, Convertion of Meter gauge to Broad Gauge at Kurnool, Telugu Ganga Canals

ప్రొ॥ లక్ష్మరెడ్డి.

1946లో బొంబాయి-కరాచీ మధ్యలో భారత నౌకాదళం తిరుగుబాటుతో ఈ వెల్లువ తారాస్థాయినందుకుంది. నౌకలపై బ్రిటిష్ పతాకం తొలగింది. కాంగ్రెస్, లీగ్ పతాకాలను ఎగురవేశారు. బొంబాయిలో ప్రదర్శనల సందర్భంగా నావికులు ఆ రెండు పతాకాలతోపాటు కమ్యూనిస్టుపార్టీ పతాకాన్ని కూడా ఎగురవేశారు. జైహింద్, ఇంక్విలాబ్ జిందాబాద్, హిందూ-ముస్లింలు ఏకంకావాలి, ఐ.ఎన్.ఎ. అధికారులను, ఇతర రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి, బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి, మా కోర్కెలు నెరవేర్చాలి అనే నినాదాలివ్వబడ్డాయి.

భారత నౌకాదళం జరిపిన వీరోచిత పోరాటాన్ని ప్రజానీకం బలపర్చారు. బొంబాయిలో కమ్యూనిస్టు పార్టీ సంఘీభావ ఉద్యమం నడిపింది. నౌకాదళ తిరుగుబాటుకు సంఘీభావంగా ఒకరోజు సార్వత్రిక సమ్మె జరపాలని కార్మికులకు పిలుపునిచ్చింది. మూడు రోజులపాటు నగరంలో ప్రజలు బారికేడ్లు నిర్మించారు. బ్రిటిష్ సాయుధ బలాలు కాల్పులు జరిపాయి. ఈ మూడు రోజుల్లో 250 మంది చనిపోయారు. ఇక గాయపడినవారి సంఖ్య ఎంతో ఎవరికీ తెలియదు.

కాంగ్రెస్ నాయకుల ఖండన

నౌకాదళం తిరుగుబాటును సర్దార్ పటేల్ ఖండించారు. క్రమశిక్షణ కావాలన్నారు. ఆ రోజులలో ప్రజల "హింసాచర్యలను" గాంధీజీ కూడా ఖండించారు.

కాంగ్రెస్ బూర్జువావర్గం తన స్వభావానికి తగినట్లే వ్యవహరించింది. జాతీయ స్వాతంత్ర్యంతోపాటు వ్యవసాయక విప్లవం తెస్తానని అది ఎన్నడూ వాగ్దానం చేయలేదు. ఆ రోజుల్లో అది ఎప్పుడూ సోషలిజం గురించి చెప్పనేలేదు. భూస్వాములతో తన పొత్తును విడనాడకుండానే అధికారంలోకి వచ్చే అవకాశం దానికి అప్పుడు కలిగింది: బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని బలహీనపరచిన అంతర్జాతీయ పరిణామాలు కాంగ్రెస్‌కు లాభదాయకమైనాయి. ప్రజలలో తనకుగల నాయకత్వాన్ని ఉపయోగించుకుని తమ ప్రతిఘటనను ఇంకెంతమాత్రం ముందుకు తీసుకెళ్ళమని బ్రిటన్‌కు హామీ యివ్వదలిచారు. వారు ఏ యుద్ధాన్నయితే బలపరచటానికి నిరాకరించారో అదే యుద్ధంలో సిద్ధించిన విజయం ఇప్పుడు వారేమంత కష్టం లేకుండా గద్దెనెక్కేందుకు దోహదం చేసింది. అయితే ప్రజలకు మాత్రం తగిన మూల్యం చెల్లించవలసే వచ్చింది. దేశ విభజన ఫలితంగా వేలాది మంది భ్రాతృ హత్యాకాండలో బలైపోయారు. ఆ తర్వాత దశాబ్దాలలో ప్రజలు కడగండ్లకు - కటిక దారిద్ర్యానికి గురయ్యారు. ఈ ప్రజలను పణం పెట్టేవారు పెద్ద, చిన్న లేకుండా రాజకీయాధికారం పొందారు.

బూర్జువా నాయకులు, సామ్రాజ్యవాదులు ఉభయులూ హడావుడిపడ్డారు. 1946లో నౌకాదళ తిరుగుబాటు జరగటమేకాదు. శక్తివంతమైన పోరాటాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాయి. అనేకచోట్ల ఈ పోరాటాల అగ్రభాగంలో కమ్యూనిస్టుపార్టీ నిలిచింది. తిరువాన్కూర్ రాష్ట్రంలో పున్నప్ర, వాయలార్ పోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ నడిపించింది. బెంగాల్‌లో సమరశీలమైన తెభాగా రైతాంగ పోరాటం నిర్వహించారు. తెలంగాణాలో పోరాటం అప్పుడే పెంపొందుతూ సాయుధరూపం తీసుకుంటున్నది. ఈ తెలంగాణా పోరాటమే ఆ తర్వాత కాలంలో వ్యవసాయక విప్లవ కోర్కెలపై గొప్ప పోరాటంగా పెంపొందింది. కార్మికవర్గ పార్టీ నాయకత్వంలోని రైతాంగ పోరాటం ఎంత ఉన్నత స్థాయికి చేరుతుందో తెలంగాణా తెలియజెప్పింది.

తెలంగాణా పోరాటం సాధించిన విజయాలు

ఆ పోరాటం సాధించిందేమిటి? కామ్రేడ్ సుందరయ్యగారి మాటల్లో చెప్పాలంటే: "ఈ పోరాట కాలంలో ప్రధానంగా నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి ఇంచుమించు 30 లక్షల జనాభాలో సుమారు 11,000 చదరపు మైళ్ళ భూభాగం మేరకు విస్తరించి వున్న దాదాపు 3,000 గ్రామాలలో గ్రామరాజ్యాలు నెలకొల్పబడినాయి. పోరాటంలో వున్న గ్రామ పంచాయతీలు వాటికి ప్రాదిపదిక. ఈ గ్రామాలలో ప్రజలచే అసహ్యించుకోబడిన భూస్వాములు తరిమివేయబడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరంకుశపాలనకు ప్రధానమైన పావుగా వున్న ఈ భూస్వాములను గడీలనబడే కోటలవంటి వారి భవనాలనుంచి వెళ్ళగొట్టారు. వారి భూములను రైతాంగం ఆక్రమించింది. ప్రజా కమిటీల మార్గదర్శకత్వంలో 10 లక్షల ఎకరాల భూమి రైతాంగానికి పంపిణీ చేయబడింది. బేదఖళ్ళు నిలిపివేయబడ్డాయి. వెట్టిచాకిరీ రద్దయింది. దోపిడీని, విపరీతమయిన వడ్డీరేట్లను తగ్గించడమో, మొత్తంగా నిషేధించడమో జరిగింది. వ్యవసాయ కార్మికుల రోజు కూలి పెరిగింది. కనీస వేతనాలు అమలు పరచబడ్డాయి. మొత్తం అటవీప్రాంతాల నుండి క్రూరులైన అటవీశాఖాధికారులు వెళ్ళగొట్టబడ్డారు. గిరిజనులు, అడవుల చుట్టు ప్రక్కప్రాంతాల ప్రజలు తమ శ్రమ ఫలం అనుభవించగలిగారు. 13 లేదా 18 నెలలపాటు ఈ ప్రాంతాల్లో పరిపాలన యావత్తూ గ్రామ రైతుకమిటీల ద్వారానే సాగింది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాట క్రమంలో ప్రజలు 10,000 గ్రామదళ సభ్యులు,2,000 రెగ్యులర్ గెరిల్లా దళాలతో శక్తివంతమైన సైన్యం నిర్మించుకోగలిగారు.

"ఈ మిలీషియా రజాకార్ల, నిజాం పోలీసుల సాయుధ దాడుల నుండి రైతాంగానికి రక్షణ కల్పించింది. లక్షలాదిమంది రైతులు తమ జీవితంలో మొదటిసారిగా రోజుకు రెండుపూటలా భోజనం చేయగలిగారు."

వ్యవసాయక విప్లవానికి, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో కార్మిక, కర్షకుల పటిష్టమైత్రికి ఒక ముందు సూచనలాంటిదిది.

ప్రజా ఉద్యమాన్ని నిరాటంకంగా సాగనిచ్చినట్లయితే అది చేపట్టేదేమిటో అని తెలియవచ్చింది. మౌంట్ బాటన్ పథకం ప్రాతిపదికగా దేశవిభజన గావిస్తూ ఒప్పందం కుదిరిందంటే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు.

కమ్యూనిస్టుపార్టీ జనబాహుళ్యంతో పాటు నికరంగా నిలబడిందని, సామ్రాజ్యవాద వ్యతిరేకపోరాట అవసరాలకు, వ్యవసాయక విప్లవ అవసరాలకు అనుగుణంగా అది వ్యవహరించిందని దీనంతటినిబట్టి స్పష్టమవుతుంది. తద్వారా తరతరాల దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని, వెనుకబాటును నిర్మూలించేందుకై భారత ప్రజలకు ఒక నూతన మార్గం చూపాలనుకున్నారు. కాంగ్రెస్ నాయకత్వం పలుకుబడిని అధిగమించగల స్థాయిన కమ్యూనిస్టుల బలంలేనందునే వారు తమ లక్ష్యాలు సాధించలేకపోయారు.

-'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక
1984 నుండి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఇల్లెందు మండలం గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి యాభై సంవత్సరాలు పూర్తిచేసుకొని, స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్న శుభసందర్భంగా ఇల్లెందు మండలం గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలు

1996-97

1. మర్రిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి ఖర్చుచేసిన మొత్తం 2లక్షల ఐదువేలు
2. సుధిమళ్ళ గ్రామపంచాయతీ అభివృద్ధికి నాలుగు లక్షల ఏడువేల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు
3. రొంపేడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేసినది 8లక్షల 19వేల రూపాయలు
4. చల్లసముద్రం గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు 3లక్షల 81వేలు ఖర్చు చేయడం జరిగింది.
5. కొమరారం గ్రామపంచాయతీ అభివృద్ధికి 2లక్షల 7వేల రూపాయలు
6. రాఘబోయినగూడెం గ్రామపంచాయతీకి 2లక్షల 36వేల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు
7. పోలారం గ్రామపంచాయతీకి 2లక్షల 31వేలతో అభివృద్ధి కార్యక్రమాలు
8. మాణిక్యారం గ్రామ పంచాయతీకి లక్షా 37వేల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు

* 1997-98సంవత్సరానికిగాను సుమారు 10లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుంది.

విల్సన్ బెన్ని
ఇ.ఒ, టేకులపల్లి.

సామ్రాజ్యవాదులతో రాజీ, విభేదాలు వెరసి భారత విదేశాంగ విధానం

- ఎం. కోటేశ్వరరావు

స్వాతంత్ర్య భారత స్వర్ణోత్సవాలు యీ ఏడాది ఆగస్ట్ 15 నుండి ప్రారంభం అవుతున్నాయి. ఈ సందర్భంగా దేశంలో విస్తృతంగా చర్చలు సాగుతున్నాయి. యాభై ఏండ్ల స్వాతంత్ర్య కాలంలో మనం సాధించింది ఏమిటి? స్వాతంత్ర్య లక్ష్యాలు పూర్తయ్యాయా, దానికి అనుగుణ్యంగానే పాలన సాగుతున్నదా అన్న మౌలిక ప్రశ్నలకు పాలకవర్గం దేశ ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది.

యాభై సంవత్సరాలలో అత్యధిక కాలం కాంగ్రెస్ గద్దెపై కూర్చున్నా, కొన్ని సంవత్సరాల పాటు కాంగ్రెసేతర లౌకిక శక్తులు ఢిల్లీ పాలన సాగించడం, పదమూడు రోజులు మతోన్మాద బి.జె.పి. అధికారంలో ఉన్నా అనుసరించిన విధానాలు ఏమిటి? దేశ ప్రజల అభ్యున్నతికి అవి ఏ విధంగా ఉపయోగపడ్డాయన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. మూడు తరహాల ప్రభుత్వాలు మౌలికంగా అనుసరించిన విధానాలు ఒక్కటే. అది భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) చెబుతున్నట్లు బూర్జువా, భూస్వామ్య అనుకూల వైఖరే. బూర్జువావర్గంలో ఉన్న విభేదాలు వారిని మూడు శిబిరాల్లో కూర్చోబెట్టాయి తప్ప మౌలికాంశాలపై ఏకాభిప్రాయమే.

కాంగ్రెస్ (ఐ) అనుసరించిన నూతన విధానాలు తమవేనని, కాపీ చేసిందని బి.జె.పి. చెప్పిన అంశం తెలిసిందే. ఆ కాంగ్రెస్ విధానాలనే ప్రస్తుత యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం స్థూలంగా అమలు జరుపుతున్నది.

బూర్జువా, భూస్వామ్య పాలకవర్గాలు తమ ప్రయోజనాలకనుగుణ్యంగానే దేశ అంతర్గత, విదేశాంగ విధానాలను రూపొందించుకుంటాయి. ఈ విధానాల గురించి బూర్జువా సిద్ధాంత వేత్తలు అసలు విషయాలను మరుగు పరిచి గందరగోళం సృష్టించడం, తప్పుదారి పట్టించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా యాభై ఏండ్ల భారత విదేశాంగ విధానంలోని కొన్ని అంశాల గురించి ప్రస్తావించటానికి ఈ సందర్భంగా పరిమితంగావటం జరుగుతున్నది. కొందరు విదేశాంగ విధానానికి సంబంధించి పరిణామాలు, చరిత్రను నెహ్రూయుగంగాను, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, జనతాపార్టీ, రాజీవ్‌గాంధి యుగాలుగా వర్ణిస్తూ మంచి చెడ్డలను వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి యింత వరకు ఎవరు అధికారంలో ఉన్నా అమలు జరిపిన విదేశాంగ విధానం ఒక్కటే. మార్క్సిజం, లెనినిజం చెప్పినట్లు ఒక దేశం అనుసరించే విదేశాంగ విధానం అయినా, అంతర్గత విధానాలు అయినా ఆయా పాలక వర్గాల వర్గ స్వభావాన్ని వెల్లడిస్తాయి. ఒకే నాణెపు బొమ్మా, బొరుసుల్లాంటివి.

ఒక దేశ అంతర్గత విధానం, విదేశాంగ విధానం ఒక దానినొకటి ప్రభావితం చేస్తాయి. మొత్తం మీద రెండూ ఒకేదారిలో ఉంటూ అనుసంధానంతో ఉండాలి. భారత్ యిటువంటి అనుసంధానం కోసం ప్రయత్నిస్తున్నదని 1960లో నెహ్రూఅన్నారు.

భారత కమ్యూనిస్ట్ ఉద్యమంలో పాలకవర్గ స్వభావాన్ని నిర్వచించడంలో తలెత్తిన తీవ్ర విభేధాలు పార్టీ చీలికకు దారి తీశాయి.

భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) తన కార్యక్రమంలో యీ అంశంపై ఎంతో స్పష్టంగా వైఖరిని వివరించింది. దేశ రాజ్యాంగం, ప్రభుత్వమూ బూర్జువా, భూస్వామ్యస్వభావం గలిగిన వ్యవస్థలని, యీ ప్రభుత్వం బడా బూర్జువాల ఆధ్వర్యంలో నడుస్తున్న బూర్జువా, భూస్వాముల సాధనమని స్పష్టం చేసింది. భూస్వామ్య, పెట్టుబడిదారీ విధానాలను పటిష్టపరుచుకునేందుకు యీ వర్గం బహుళజాతి సంస్థలు సామ్రాజ్యవాదులతో చేతులు కలుపుతుందని, వారి ప్రయోజనాలను రక్షించడం చేస్తుందని పేర్కొన్నది. యాభైఏండ్లలో జరిగిన పరిణామాలు యిందుకు అనుగుణ్యంగా అంతకంతకూ మరింత విస్తృతం అవుతుండగా ప్రస్తుతం స్వాతంత్ర్యానికే ప్రమాదం తెచ్చేవిగా కనిపిస్తున్నాయి.

కొందరు వామపక్ష మేధావులు భారత విదేశాంగ విధానం పూర్తిగా అలీనమని, అభ్యుదయకరమైనదని దాని పరిమితులు, వూగిసలాటలను పరిగణించకుండా నమ్మేవారు వున్నారు. మంచి భూస్వామి, గుణశీలురైన పెట్టుబడిదారులు ఎక్కడైనా ఉంటారా? అయినా భారత బూర్జువా, భూస్వామ్య వర్గం కొందరి చేతనైనా కొంతకాలమైనా తన ఎండమావుల్లాంటి అభ్యుదయ వైఖరి వెంట పరిగెత్తించింది.

అలీన స్వతంత్ర విధానాలకు ప్రాతిపదిక ఏమిటి?

ప్రపంచం రాజకీయాలలో భారత ప్రభుత్వం అలీన, స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తున్నదని చెప్పుకుంటున్నాం. బూర్జువా వర్గమైనా, కార్మికవర్గమైనా ప్రపంచ చరిత్ర నుండి అనుభవాలను →

With Golden Jublee Independence Greetings

Tel: 'SINGARENI'

STD: 08745
Mill: 52083, 52075
Shop: 52023
Resi: 52051, 52151

BALAJI BOILED RICE MILL

SUDIMALLA (Village)
P.O. YELLANDU-507123,
Dist. KHAMMAM (A.P)

Manufacturers of : Boiled Rice, Raw Rice,
Trusted Brand. Tasted Quality

Pro. D. Ramnivas &
D. Balkrishna

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు
పింగళి సత్యనారాయణ, కాంట్రాక్టర్,
గోవింద్ సెంటర్, ఇల్లెందు

శ్రావణ్‌కుమార్ జ్యూయలరీ షాపు
ఆమ్‌బజార్, ఇల్లెందు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
వీణా గ్యాస్ ఏజన్సీ
ఆమ్ బజారు, ఇల్లెందు.
ఫోన్: 52038 ఎస్.టి.డి. 08745

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఇల్లెందు నగర పంచాయతీ

ఇల్లెందు, ఖమ్మంజిల్లా

అభివృద్ధి కార్యక్రమాలు 1997-98

వార్డు కౌన్సిలర్స్:

పులిగడ్ల లక్ష్మి	సుదర్శన్‌కొరి
జంగం సుజాత	పగడాల మంగారాణి
గీకురి వెంకన్న	చంద్రకళ
దొంగల సుదర్శన్	శకుంతల
ఎం.పి. అబీబ్‌బేగ్	పగడాల సత్యనారాయణ
లక్ష్మీప్రసన్న కిరణ్	వస్రాం
ఎం.డి. ఆసిఫ్	యాకయ్య
పల్లెర్ల కళావతి	డెగేశ్వరరావు
లీలా	కూతురి ఐలయ్య
రమేష్‌చంద్రగుప్త	**కోఅప్షన్‌మెంబర్**
బి. సత్యనారాయణపాసి	మహ్మద్ ఆలి
	ఆడేపు రాంచందర్


సి.హెచ్. రాజమల్లు
ఛైర్మన్


రమేష్‌చంద్రగుప్త,
వైస్ ఛైర్మన్

బి. ప్రకాష్
కమీషనర్

* నెహ్రూ రోజ్‌గార్‌యోజన పథకం క్రింద 6లక్షల 40వేల రూపాయలతో స్పెషల్ బస్తి, ఇల్లెందులపాడు, సివిల్‌లైన్, హరిజనబస్తి ఏరియాలలో డ్రైనేజీ నిర్మాణం

* లక్ష రూపాయలతో సొంత ఇల్లుగలవారికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.

* జన్మభూమి రెండోవిడత కార్యక్రమంలో నాలుగులక్షల 60వేల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం.

* ఇన్‌సెంటివ్ గ్రాంటు క్రింద 15లక్షలతో బి.టి. రోడ్లు నిర్మాణం, ఎల్.బి.ఎస్. నగర్, సోలా నెంబర్ బస్తి, ఆమ్‌బజార్, కాకతీయనగర్‌లో రోడ్ల నిర్మాణం.

* 8లక్షల రూపాయలతో ఫ్లడ్‌గ్రాంట్ క్రింద బి.టి. రోడ్లు నిర్మాణం, 2వెంచర్ బస్తి, 1, 2, 3, 7 వార్డులలో

* (పి.వి.పి) ప్రజలవద్దకు పాలనలో 1వ వార్డు, 5వ వార్డులలో కమ్యూనిటీ లెట్రిన్స్ నిర్మాణంకొరకు లక్షా 50వేల రూపాయలు.

* N.R.Y. పథకం క్రింద మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం ఏర్పాటుచేయుట మరియు నిరుద్యోగులకు టి.వి. రేడియో, మెకానిజం శిక్షణ ఇవ్వడం జరిగింది.

* కోటిలింగాల మంచినీటి పథకం క్రింద రిజర్వాయర్ నుండి గోవిందు సెంటర్‌వరకు డిస్ట్రిబ్యూషన్ లైన్ వేయుట.

* బొగ్గువాగునుండి మంతినిపైలు బస్తికి మంచినీటి సరఫరా కొరకు మంచినీటి పైప్‌లైన్ వేసి నీటి సరఫరా జరుగుతున్నది.

* మూడోవిడత జన్మభూమి కార్యక్రమంలో నాలుగువేల ఐదువందల మొక్కలు నాటడం జరిగింది.

గ్రహించి తన వర్గ వైఖరికి పదును పెట్టుకుంటుంది. అది అనుసరించే వైఖరి ఆయా పరిస్థితులను బట్టి నిర్ణయమౌతుంది. ఆంగ్లేయుల రాకకు మొత్తంమీద ఎలాంటి ప్రతిఘటన తెలపని భారత్‌లోని సంస్థానాధీశులు క్రమంగా తమ అస్థిత్వానికే ఎసరు రావడంతో అనివార్య పరిస్థితులలో బ్రిటీష్ వ్యతిరేక వైఖరిని తీసుకోవలసి వచ్చింది. అందుకు ప్రజానీకాన్ని సమీకరించేందుకు పురాతన ఔన్నత్యం, నాగరికత అంశాలను ముందుకు తెచ్చారు. అదే సమయంలో అనేకమంది సంస్థానాధీశులు, జమిందారులు బ్రిటీష్ వారి సాంగత్యంతో దేశంలో పరిశ్రమలు స్థాపించడంతో బాటు బ్రిటీష్ వారి దోపిడీ రీతులను ఆకళింపు చేసుకొని దేశంలోని సహజ వనరులను తమ ఆధిపత్యంలోకి తెచ్చుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. విదేశీ వస్తు, వస్త్ర బహిష్కరణ వంటి స్వదేశీ ఉద్యమాలకు ప్రేరణ యిదే. బ్రిటీష్ పాలనను వ్యతిరేస్తున్న జాతీయ ఉద్యమ నాయకుల చిత్రాలను అహమ్మదాబాద్‌లోని స్వదేశీ వస్త్ర పరిశ్రమ యజమానులు వస్త్రాలపై ముద్రించడం వంటి పనులు చేశారంటే అది తమ ప్రయోజనాల నిమిత్తమే. అనేకమంది భారతీయ పెట్టుబడిదారులు కాంగ్రెస్ నాయకులకు తెర వెనుక మద్దతుదారులుగా కూడా ఉన్నారు. స్వాతంత్ర్య సాధనకు సామ్రాజ్యవాద వ్యతిరేక భావాలను పెద్ద ఎత్తున సామాన్య ప్రజలలోకి తీసుకు పోవడం ఒక ముఖ్యమైన పరిణామం. అయితే యిది దోపిడీ నుండి విముక్తి అంతర్జాతీయ దృక్పధంతోగాక భారత్‌నుండి బ్రిటీష్‌వారు వెళ్ళి పోవాలన్న పరిమిత ప్రయోజనానికే పరిమితం.

భారత స్వాతంత్ర్య పోరాట సమయంలోనే ప్రథమ సోషలిస్ట్ రాజ్య ఆవిర్భావం, పలు దేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ప్రారంభం గావడంతో కాంగ్రెస్ నాయకులు ప్రతి మహాసభలోను సామ్రాజ్యవాద వ్యతిరేక భావనలు వెలిబుచ్చారు. సామ్రాజ్యవాదం అంతమైతేనే ప్రపంచశాంతి, దేశాల మధ్య సమానత్వం, స్వాతంత్ర్యం సాధ్యమని అనేక సార్లు గాంధీ, నెహ్రూ వంటి వారు చెప్పారు. బ్రిటీష్ వారి జాత్యహంకారం కూడా భారతీయులను తీవ్రంగానే ప్రభావితం చేసింది. గాంధీ దక్షిణాఫ్రికాలో ఎదుర్కొన్న పరాభవం భారతీయులపై ఎంతో ప్రభావం చూపింది. 1946లో తాత్కాలిక భారత ప్రభుత్వ ప్రధానిగా నెహ్రూ ఒక ప్రకటన చేస్తూ " మా విదేశాంగ విధాన తత్వం జాత్యహంకార, సామ్రాజ్యవాద వ్యతిరేకత"లని దేశ ప్రజల భావనలను సరైన రీతిలోనే వ్యక్త పరిచారు.

స్వాతంత్ర్య ఉద్యమం ముమ్మరంగా జరుగుతున్న రోజుల్లో పశ్చిమ దేశాల బూటకపు ప్రజాస్వామ్యం, సోషలిజం, కమ్యూనిజాల గురించి విస్తృతమైన సైద్ధాంతిక చర్చ జరిగింది. మార్క్సిజం, లెనినిజం, సోవియట్ ప్రయోగ ప్రేరణతో ఉద్యమనాయకులలో కొంతభాగం భారత ప్రజల సంపూర్ణ విముక్తి అంటే దోపిడీ పీడనను అంతమొందించడమేనని నమ్మి కమ్యూనిస్టులుగా మారారు. కొందరు పశ్చిమ దేశాల కుహనా సోషలిస్ట్ సిద్ధాంతానికి చేరువయ్యారు. మహాత్మాగాంధీ వంటి వారు సోషలిజం, కమ్యూనిజాలను పశ్చిమ దేశాల బూటకపు ప్రజాస్వామ్య వ్యవస్థలతో జమకట్టి వ్యతిరేక భావాలను ఏర్పరచుకున్నారు. ఆధునిక ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లుగా చెప్పుకొనే బ్రిటన్ ప్రజాస్వామ్యం ఎలాంటిదో ప్రత్యక్షంగా అనుభవించిన గాంధి పశ్చిమ దేశాల ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించారు. " నా అభిప్రాయంలో పశ్చిమ దేశాల ప్రజాస్వామ్యం కేవలం బూటకం" అని గాంధీ చెప్పారు. ఆసియా, ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలను అణచి వేస్తున్న పశ్చిమ దేశాల ప్రజాస్వామ్యవాదులు, అవసరమైనపుడు ప్రజలపై ప్రత్యక్ష హింసకు పాల్పడే వారి నైజాన్ని గాంధీ ఉదహరించేవారు. కమ్యూనిజం అంటే హింసతో కూడిందన్న వైఖరిని వ్యక్త పరిచారు.

భారత బుర్జువా, భూస్వామ్య వర్గాలకు స్వరాజ్య సాధన తప్ప దోపిడీ, పీడనల నుండి సామాన్య ప్రజలను విముక్తి చేయడం వారి లక్ష్యం కాదు. అందువలననే బ్రిటీష్ వారి దోపిడీ కంటే వారి ప్రభుత్వ పాలన తొలగింపుకు ప్రాధాన్యత యిచ్చారు. సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ముదిరి ద్వితీయ ప్రపంచ యుద్ధం వచ్చింది. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉన్న సామ్రాజ్యవాదులు సహాయం తీసుకొని వారిని త్వరగా వెళ్ళగొట్టాలన్న ఆలోచనలు కూడా కాంగ్రెస్ నాయకులకు కలిగాయి. చైనాలో కమ్యూనిస్టుల లాంగ్‌మార్చ్ అప్రతిహతంగా పురోగమిస్తున్నది, మరో వైపున సోవియట్ విజయాలు, ఈ స్థితిలో కాంగ్రెస్ నాయకులు 1942లో తక్షణమే స్వపరిపాలనకు అనుమతించాలని బ్రిటీష్ ప్రధాని చర్చిల్‌ను కోరారు. అంతేకాదు నాడు అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్‌ను జోక్యం చేసుకోవలసిందిగా అభ్యర్థించారు. వెంటనే కల్నల్ లూయిస్ జాన్సన్ రూజ్‌వెల్ట్ ప్రతినిధిగా ఢిల్లీ వచ్చారు. క్రిప్స్ రాయబార చర్చలలో పాల్గొన్నారు. దాంతో కాంగ్రెస్ నాయకులకు ఆశలు చిగురించాయి. భారత స్వాతంత్ర్యం పట్ల అమెరికన్లు కాంగ్రెస్ నాయకుల ముందు సానుభూతితో మాట్లాడినా ఆచరణలో బ్రిటీష్ వారికి పూర్తి మద్దతు యిచ్చారు. బ్రిటన్ పరిస్థితి అటూ యిటూగా ఉన్న సమయంలో ప్రభుత్వం కాంగ్రెస్ వారిని మరోమారు జైళ్లకు పంపడంతో అప్పుడు క్విట్ ఇండియా పిలుపు యిచ్చారు. భారత్‌లో రాజకీయ రాయితీలు యిచ్చేందుకు చర్చిల్‌పై వత్తిడి తేరాదని రూజ్‌వెల్ట్ భావించారు. సైద్ధాంతికంగా స్వాతంత్ర్యం, స్వయం పాలన హక్కులను అమెరికన్లు సమర్థించినా ఆచరణలో బ్రిటీష్ పాలనను వ్యతిరేకించే వారికి మద్దతు ప్రకటించకూడదని నిర్ణయించారు.

1942లో యీ వైఖరి తీసుకున్నప్పటికీ తదనంతర కాలంలో బ్రిటీష్‌స్థానంలో సామ్రాజ్యవాదుల నాయకత్వ స్థానానికి వచ్చిన అమెరికాతో 1946లోనే కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్నది. సామ్రాజ్యవాద వ్యతిరేకవైఖరి ఒక వైపు తీసుకుంటూనే మరో వైపు వారితో రాజీ చేసుకోవడం స్వాతంత్ర్యానికి ముందే ప్రారంభమైంది. అనంతరకాలంలో కమ్యూనిజానికి వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచ్ఛన్న యుద్ధం, ఐ.ఎం.ఎఫ్, ప్రపంచబ్యాంకు ఏర్పాటు ద్వారా నయా వలసలకు పథకం వేసిన అమెరికన్లు భారత్‌ను బుట్టలో వేసుకొనేందుకు ప్రయత్నించారు. 1949లో నెహ్రూ అమెరికా, కెనడాలలో నెల రోజులు పర్యటించారు.

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో ..

పినపాక మండల పరిషత్,

ఖమ్మం జిల్లా

ఎన్.వెంకట్రాములు

ఎం.పి.డి.ఒ.

అభివృద్ధి కార్యక్రమాలు

* ఐ.ఆర్.డి.పి. పథకం క్రింద లబ్ధిదారులకు 13 ఆయిల్ ఇంజన్లు పంపిణీ.
* ప్రతినెల 692 మందికి వృద్ధాప్య ఫించన్లు రు. 1,55,000/- పంపిణీ.
* సి.ఎం.ఇ.వై. స్కీమ్ క్రింద ఒక యువజన సంఘానికి ట్రాక్టర్ మంజూరు.
* కుటుంబ ప్రయోజన విధానం క్రింద లబ్ధిదారులకు రు. 50,000/-లు పంపిణీ.

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో...

మణుగూరు గ్రామ పంచాయతీ, ఖమ్మం జిల్లా

శ్రీ ఎం.సుధాకర్‌రావు
జిల్లా పంచాయతీ అధికారి, ఖమ్మం

శ్రీ బి.గోపాలకృష్ణమూర్తి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

అభివృద్ధి కార్యక్రమాలు

శ్రీ ఎం.జనార్దన్
డి.ఎల్.పి.ఒ. కొత్తగూడెం ప్రత్యేక అధికారి,
మణుగూరు పంచాయతీ

* ఒక లక్ష రూపాయలతో బండారి గూడెంలోని మేదర బస్తీలో బ్రిడ్జి నిర్మాణం.
* 20 వేల రూపాయలతో బాపనకుంటలో రమణయ్య ఇంటి నుండి మణుగూరు క్రాస్‌రోడ్ వరకు సైడ్ డ్రైన్ నిర్మాణం.
* బండారిగూడెంలో డి.ఎన్.సి.బార్ నుండి ముత్యాలరావు ఇంటి వరకు గ్రావెల్ రోడ్డు 40 వేల రూపాయలతో
* 10 వేల రూపాయలతో బండారిగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి వయా రైస్‌మిల్లు మీదుగా కృష్ణగారి ఇంటి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం.
* 30 వేల రూపాయలతో భగత్‌సింగ్‌నగర్‌లో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం.
* 20 వేల రూపాయలతో యగ్గడిగూడెంలో అకుల రామయ్య ఇంటి వద్ద బావి రిపేరు.
* 50 వేల రూపాయలతో శివలింగాపురంలోని పెనుగొండ భిక్షం ఇంటి వద్ద బోరుకు 3 హెచ్.పి. మోటార్ మరియు బావికి పైప్‌లైన్ నిర్మాణం.
* 20 వేల రూపాయలతో బోరు బావులకు ప్లాట్ ఫారమ్స్ నిర్మాణం.
* 12 వేల రూపాయలతో మణుగూరు హరిజనవాడయందు స్కూలు రిపేరు.
* 800 ట్యూబులు, ఎస్.వి-250 ల్యాంప్స్ 30, ఎం.వి-250 ల్యాంప్స్ 55లతో విద్యుద్దీకరణ.
* ఇంటి పన్ను డిమాండ్ : రు. 21,32,065.00లు
* వసూలు : రు. 12,13,085.00లు * ప్రభుత్వ కార్యాలయాల బాకీ : రు. 5,77,295.00లు * ఇతర ఆదాయం : రు. 6,30,000.00లు

206

అయితే అమెరికన్లు విధించిన షరతుల కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు విస్తరించలేదు. ఆసియాలో కమ్యూనిజానికి వ్యతిరేకంగా (అంటే చైనాకు) ఒక బలమైన కేంద్రంగా భారత్‌ను మార్చాలని అమెరికన్లు కోరారు. సామ్రాజ్యవాదుల దుశ్చర్యలను ఖండించి, చైనా కమ్యూనిస్ట్ పార్టీకి పలు సందర్భాలలో మద్దతు ప్రకటించిన నెహ్రూ అంతర్జాతీయంగా కమ్యూనిస్ట్ వ్యతిరేకిగా మారేందుకు నాడున్న ప్రపంచ పరిస్థితులలో సిద్ధ పడలేదు. అయితే అదే సమయంలో తెలంగాణాలో కమ్యూనిస్టులను అణచేందుకు అదే నెహ్రూ యూనియన్ సైన్యాలను పంపి ఫ్యూడల్, భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వేలాది మంది యోధులను పొట్టన పెట్టుకున్నాడు. తెలంగాణాలో ఫ్యూడల్ వ్యవస్థను పరిరక్షించేందుకు కమ్యూనిస్టులను అణచివేసినా అప్పటి వరకు సామ్రాజ్యవాద వ్యతిరేకిగా ఫోజుపెట్టి అంతర్జాతీయంగా అమెరికన్ల శిబిరంలో అడుగుపెడితే తమ ప్రయోజనాలకు నష్టదాయకమని భారత బూర్జువావర్గం భావించడమే దానికి కారణం.

రెండు ప్రపంచ యుద్ధాలకు ముందు సంభవించిన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పెను సంక్షోభాలను, ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదం కూలిపోతున్న తీరును, మరో వైపున ప్రణాళికబద్ధ విధానంలో సోవియట్‌లో జరిగిన ప్రగతిని కూడా భారత పాలకవర్గం గమనించింది. అదే సందర్భంలో పెట్టుబడిదారీ, సోషలిస్టుల మధ్య ముందుకొచ్చిన తీవ్ర వైరుధ్యాన్ని కూడా చూశారు. ఈ స్థితిలో పశ్చిమ దేశాల పద్ధతిలో ముందుకు సాగలేమని గ్రహించి తనదైన మిశ్రమ శైలిలో అభివృద్ధి చెందాలని నిర్ణయించుకుంది. సోషలిస్ట్ పెట్టుబడిదారీ కూటముల మధ్య ఉన్న వైరుధ్యాలను ఉపయోగించుకోవడం, ఆసియా, ఆఫ్రికాలోని స్వతంత్రదేశాలతో వ్యాపార, వాణిజ్య అభివృద్ధి పాలకవర్గాల లక్ష్యం. అందుకే సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అనేక విముక్తి ఉద్యమాలను బలపరిచింది. ఐక్యరాజ్య సమితి ఏర్పడిన తొలి దినాలలో పైచేయి సాధించిన అమెరికాతో అనుకూలంగా వ్యవహరించినా అనేక దేశాలు స్వాతంత్ర్యంపొంది ఐక్యరాజ్య సమితి విస్తృతమై సోషలిస్ట్, తటస్థ దేశాల సంఖ్య అధికం గావటం, పశ్చిమాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా (ముఖ్యంగా క్యూబా విప్లవం)ల్లో సామ్రాజ్యవాదులకు ఎదురు దెబ్బలతో భారత పాలకవర్గం తాను ఆశించిన అలీన విధానానికి బలంకలిగి సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరిని తీసుకున్నది. అయితే 1947-55 మధ్య ఐక్యరాజ్య సమితిలో అంతర్జాతీయ సమస్యలపై అమెరికా-సోవియట్ మధ్య వచ్చిన వివాదాల్లో 51 సార్లు ఓటింగ్ జరగ్గా 48 సార్లు అమెరికాకు అనుకూలంగా ఓటు చేసినా భారత్ పట్ల అమెరికన్లు కినుక వహిస్తున్నారని భారత రాయబారిగా పని చేసిన విజయలక్ష్మి పండిట్ ఒక సందర్భంలో వాపోయారు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదుల అడుగుజారటం గమనించి అమెరికా దానిస్థానం ఆక్రమించింది. ఆసియాలో తన ప్రయోజనాల రక్షణకు చైనా అనుకూలమైనదిగా గుర్తించి చాంగ్‌కైషేక్‌ను బలపరిచింది. అది వూహించిన దానికి భిన్నంగా అక్కడ కమ్యూనిస్టులు విజయం సాధించడంతో ఎత్తుగడ మార్చి భారత్‌ను లోబరుచుకునేందుకు ప్రయత్నించింది. భారత పాలకవర్గం సామ్రాజ్యవాదుల నుండి సహకారం పొందటానికి ఏమాత్రం వెనుకాడదు. అయితే తమ ఉనికికే ప్రమాదం వస్తుందనుకుంటే వ్యతిరేకించడం చేసింది. కొరియా సమస్యపై ముందు అమెరికా వైఖరికి అనుగుణ్యంగా ఓటు చేసిన భారత్ ఐక్యరాజ్యసమితి పేరుతో అమెరికా తన ప్రయోజనాలను సాధించుకోవడం చూసి వైఖరిని మార్చుకుంది. తైవాన్‌లో చాంగ్ కైషేక్‌ను ఉంచి పోటీ ప్రభుత్వాన్ని

నడపడం ఇండో చైనాలో జపాన్, ఫ్రెంచి, బ్రిటీష్ వారి స్థానే అమెరికన్లు ప్రవేశించడంతో అక్కడ దేశాలలో మాదిరే తన స్వాతంత్ర్యానికి కూడా ముప్పు రాగలదని భారత పాలక వర్గం భయపడింది.

అలీనవిధానం గురించి వివరించాల్సి వచ్చినపుడు నెహ్రూ భారత పాలక వర్గం ఆకాంక్షలను ఎంతో చక్కగా వక్రీకరించారు. ఎన్నో సహజవనరులు గల యింత విస్తారమైన దేశం తనంతట తానుగా ఒక బడా శక్తిగా తయారుగావటానికి ఎంతో అవకాశం ఉంది. బడా దేశాలతో సైనికపొత్తులు పెట్టుకున్న కొన్ని చిన్న ఐరోపా దేశాల గురించి అర్థం చేసుకోవచ్చు. అటువంటి పొత్తుల గురించి భారత్ వంటి పెద్ద దేశం ఆలోచించడం సబబుకాదు అని చెప్పారు. 1955లో పార్లమెంట్‌లో భారత విదేశాంగ విధానం గురించి వివరిస్తూ " ప్రపంచం కమ్యూనిస్ట్ వ్యతిరేక, అనుకూలమనే రెండు బడా శిబిరాలుగా చీలినట్లు కనిపిస్తున్నది. మన రాజకీయ, ఆర్థిక వ్యవస్థల →

రాష్ట్ర ప్రజలకు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

గ్రామ ప్రజల, పంచాయతీలోని గ్రామాల అభివృద్ధికై అనునిత్యం కృషి సల్పుతున్న గ్రామ పంచాయతీ,

కిష్టారం, సత్తుపల్లి మండలం, ఖమ్మంజిల్లా

పత్తిపాటి భిక్షపతి, సర్పంచ్, కిష్టారం.

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు

కొత్తపాలెం పంచాయతీ

ఎర్రుపాలెం మండలం

ప్రెసిడెంట్: శ్రీవాసంశెట్టి కోటేశ్వరరావు,

వైస్ ప్రెసిడెంట్: **శ్రీ గుజ్జర్లపూడి వెంకటస్వామి**

వార్డు మెంబర్లు:

శ్రీయుతులు హరి సాంబశివరావు, గుండ్ల వెంకటేశ్వర్లు, గొట్టిపల్ల రామారావు, కొమ్మూరికృష్ణమూర్తి, కొమ్మూరు రామారావు, వేల్పుల వెంకటేశ్వర్లు శ్రీమతులు బుద్ధారపు సైదమ్మ, కోరాకుల వెంకట్రామమ్మ, షేక్ సలీమూన్

అభివృద్ధి పథంలో మా పంచాయతీ

1) పి.వి.పి.పనుల క్రింద రు. 1.5 లక్షల నిధులతో రేమిడిచర్ల నుండి రామాపురం వరకు మెటల్ రోడ్డు నిర్మాణం

2) 25 పక్కాగృహాల మంజూరు

3) డి.ఆర్.డి.ఎ. పథకం క్రింద 32 మంది లబ్ధిదారులకు రు. 4.5ల రుణాలు యిప్పించటం జరిగింది.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

పిండిప్రోలు గ్రామ పంచాయతీ

తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా

ప్రెసిడెంట్ : **పిట్టల ప్రసాద్**

వైస్ ప్రెసిడెంట్ : **ఏలూరి లక్ష్మీ**

పిట్టల ప్రసాద్, సర్పంచ్

వార్డు సభ్యులు: పులుగుజ్జ రామయ్య,తెల్లబోయిన లక్ష్మీనర్సు చామకూరి లక్ష్మీరాజ్యం, కావటి సుధాకర్, షేక్ మియా కత్తుల మల్లయ్య, చామకూరి బాలవర్ధిరాజు, పప్పుల పెదవెంకటయ్య చావగాని అనసూర్య, దొడ్డపేద ఏసు, కత్తుల రాముల్లమ్మ

అటెండర్ : పి. ప్రకాశం, వాటర్ మ్యాన్ : పిడతల గోపాల్ పారిశుధ్యం : వెంకన్న

1. బి.సి.కాలనీలో పాతబావి మరమ్మత్తు	-రు. 50వేలు
2. బి.సి. కాలనీలో రోడ్డు మరమ్మత్తు	-రు. 20వేలు
3. కేశ్వాపురం రోడ్డు	-రు. 10వేలు
4. సంత ఫెన్సింగ్	-రు. లక్షా 20వేలు
5. హరిజనవాడ వాటర్ ట్యాంక్	-రు. 10వేలు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

హైదర్‌శాయిపేట గ్రామ పంచాయతీ

మండలం : తిరుమలాయ పాలెం -జిల్లా, ఖమ్మం



ప్రెసిడెంట్ : **బి. వెంకన్న**

వైస్ ప్రెసిడెంట్ : **గూగులోతు చందా**

వార్డు మెంబర్లు :

సి.హెచ్. వెంకటాచారి

లూనావతు గమిలి, భూక్య బాల్య

బాణోతు సూర్య, మూడు బొగ్గి

అజ్మీర లింగ, దాసరి బద్రయ్య

ఇస్లావతు బుచ్చి, ఎస్.కె. కలామి

ఎం.పి.టి.సి. లూనావతు భీముడు

1. ఎక్స్‌టెన్షన్ పైపు లైన్ రు.1 లక్షరూపాయలతో
2. గ్రామములో రోడ్డు మరమ్మత్తు -రు. 50వేలతో
3. సైడు కాలువలు శ్రమదానంతో
4. పడమటి తండ ఎక్స్టెంషన్ పైపు లైన్ రు. 50వేలతో
5. ఇస్లావతుతండ రోడ్డు మరమ్మత్తు రు. 50 వేలతో

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు సందర్భంగా

Save Oil **Save India**

Phone: 67316

NAGARJUNA FILLING STATION

INDIAN OIL DEALERS

Managing Partner: K. SUDARSHANAM

Nelakondapally - Khammam (Dist).

Use Always "SERVO" LUBRICANTS.

K.Sudarshanam

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో...

ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో ప్రగతిపథం వైపు మళ్ళిస్తున్న పేదల పాలిట పెన్నిధి, రాష్ట్రాభివృద్ధికై నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబునాయుడు** గారు ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని ఆకాంక్షిస్తూ...

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



శ్రీ నల్లగట్ల స్వామిదాసు
తిరువూరు
శాసనసభ్యులు

శ్రీ గద్దే రామారావు
(రాంపండు)
తిరువూరు మండల
తెలుగుదేశం అధ్యక్షులు

శ్రీ బొద్దుకోళ్ళ ప్రేమరాజు
మండల తెలుగుదేశం కార్యదర్శి
తిరువూరు మండల
తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా

అధ్యక్షులు: **శ్రీ గద్దే రామారావు**
(రాంపండు)

ఉపాధ్యక్షులు: **శ్రీ రాజవరపు శ్రీనివాసరావు**

కోశాధికారి: **చిత్తలూరి సత్యనారాయణ**

కార్యదర్శి: **శ్రీ బొద్దు కోళ్ళ ప్రేమరాజు**

సహాయ కార్యదర్శి: **గుర్రాల పర్వతారెడ్డి**

కార్యవర్గ సభ్యులు
బొబ్బా జయకుమార్
గొల్లమందల కోటయ్య

కస్టమర్లకు మా ఏజెంట్లకు భారత స్వతంత్ర స్వర్ణోత్సవాల సందర్భంగా విశాఖనగరంలో ప్రతి ఒక్కరికి సొంత ఇంటి స్థలం ఏర్పర్చాలనే లక్ష్యంతో సభ్యులందరికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ఇట్లు.

Sri K. Srinivasa Rao Development Manager	Sri V. Amarnath R.S.M (Sales)
Mr. O. Rambabu	Sr. Development Officer
Smt N Saraswathi	Development Officer
Smt S. suryakumari	Development Officer
Smt. K. Padma (K.V. Mohan)	Development Officer
Mr. s. Bala Subrahmanyam	Development Officer
Miss. R. sujatha	Development Officer
Smt K. Shakunthala	Development Officer
Smt. M. Maha Lakshmi	Development officer

Jana Chaithanya Housing PVT Ltd,

Branch III railway New Colony,
Visakhapatnam-16Phone.Off 549530,
Chamber: 548738
Chamber:43-18-16/2 Venkatapathi Rajes
Nagar,, Dondaparthi Vskp.530016

ఏబది సంవత్సరాల స్వతంత్ర భారత దేశం ప్రగతి పథంలో పయనించాలని, కూడు, గుడ్డ, నీడ కు నోచుకోని అభాగ్యుల జీవితాలు చిగురించాలని స్వతంత్ర భారతావని కి నమస్కరిస్తూ.

శ్రీ బాబు జగజ్జీవన్ రామ్ జూనియర్ కాలేజి

స్థాపితం: 1994
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు సంస్థ మరియు
ఇంటర్మీడియట్ బోర్డు అనుబంధ సంస్థ)
రైల్వేన్యూకోలనీ, విశాఖపట్నం-18

ఇంటర్మీడియట్ కోర్సు
M.P.C, Bi.P.C, M.E.C, H.E.C, C.E.C (Both media)

- SC,ST,BC లకు స్కాలర్‌షిప్స్
- హాస్టలు వసతి
- ప్రభుత్వ నింబంధనలతో

వి.జె. అజయ్‌కుమార్
అధ్యక్షుడు ✆: 842933

ఎం. ప్రేమకుమారి
కార్యదర్శి, కరస్పాండెంట్

గురించి స్పష్టమైన అవగాహన ఉంది. మాకు కమ్యూనిస్టులుగా మారాలనే వాంఛ లేదు. అదే సందర్భంలో మరో ఇతర మార్గం వైపు వెళ్ళాలన్న వాంఛ కూడా లేదు. మేము మా మార్గాన్ని ఎంచుకున్నాము. ఆ బాటనే వెళ్ళాలనుకుంటున్నాము. ఈ మార్గం కొందరు చెబితేనో, వత్తిడి తెస్తేనో ఎంచుకున్నది కాదు. మిలిటరీ లేదా మరొక పద్ధతుల్లో ఏ దేశమైనా మాపై వత్తిడి తెస్తే మేం భయపడం. మా ఆలోచన, వైఖరి కమ్యూనిజం లేదా కమ్యూనిస్టు వ్యతిరేకతలకు తగినది కాదు" అన్నారు.

భారత పాలకవర్గం అలీన విధానం గురించి మాటలలో ఏమి చెప్పినప్పటికీ అనేక సందర్భాలలో బయటి శక్తుల ప్రభావం, వత్తిళ్ళకు గురైంది. సామ్రాజ్యవాదులతో ఒక వైపు రాజీ పడుతూ మరో వైపు విభేదించే విదేశాంగ విధానం అనుసరించింది.

బ్రిటీష్ పాలన భారతీయులను పీల్చి పిప్పి చేసింది. ఆంగ్లేయుల ప్రత్యక్షపాలన తొలిగిందితప్ప దాని దోపిడీకి స్వస్తి పలకలేదు. బ్రిటన్, అమెరికా, జర్మని, జపాన్ తదితర పశ్చిమ దేశాల పెట్టుబడులు, సంస్థలు మన జన ఆర్థిక, సాంఘిక జీవితాలలోకి ఎంతో లోతుగా చొచ్చుకు పోయాయి. ఇది ఒకరోజులో జరిగింది కాదు. విదేశాలపై ఆధారపడటం ఎప్పుడు అధికం అయిందో అప్పటి నుండి నెహ్రూ ఆర్భాటంగా ప్రకటించిన సామ్రాజ్యవాద్య వ్యతిరేకతత్వం అనేక సందర్భాలలో ఆచరణలో నీరుగారిపోయింది. 1960 దశకంలో అమెరికా రుణాల కోసం వారి వత్తిళ్ళకు లొంగి ఉత్తర వియత్నాం, క్యూబాలతో వాణిజ్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నది. వియత్నాంపై దురాక్రమణను సైతం చాలాకాలం ఖండించలేదు. పశ్చిమ జర్మనీ వత్తిడితో చాలా సంవత్సరాలు పాటు నాటి తూర్పు జర్మనీని గుర్తించలేదు. తరువాత కాలంలో వాటితో సంబంధాలను వృద్ధి చేసుకుంది. క్యూబాపై అమెరికా వత్తిళ్ళు కొనసాగుతున్నప్పటికీ యిటీవల గోధుమలు, యితర సహాయం అందజేతకు పరోక్షంగా సహకరించింది.

నానాటికి అమెరికా, జర్మనీ, జపాన్ తదితర పెట్టుబడి దారీ దేశాల పలుకుబడి పెరుగుతుండటంతో, సోవియట్, సోషలిస్ట్ దేశాలతో మంచి సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాన్ని పునర్నిర్ణయించవలసిందిగా ప్రపంచబ్యాంకు కోరగలిగింది. పరిశ్రమల స్థాపన అవసరమైన యంత్రాల ఉత్పత్తికి, భారీ పరిశ్రమలు నెలకొల్పడానికి పూనుకోవద్దని 1975లోనే అది సలహా యిచ్చింది. పెద్ద ఎత్తున ఎగుమతులు చేయటానికి అవసరమైన పారిశ్రామికోత్పత్తికి పూనుకోవాలని, అందుకు విదేశీ సహాయం ప్రాతిపదికగా ఉండాలని సలహా ఇచ్చింది. జన సామాన్యానికి రాయితీలు కల్పించవద్దని కూడా అది అనాడే చెప్పింది అంటే ఉత్పత్తి, పొదుపు ఎగుమతులకే వినియోగించాలి. దానికనుగుణంగానే ఆనాడు 20 అంశాల కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రకటించింది. కుటుంబ నియంత్రణకు ప్రపంచబ్యాంకు పట్టుబట్టడంతో దాని మెప్పు కోసం ఎమర్జన్సీలో నిర్బంధ కుటుంబ నియంత్రణ అమలు జరిపారు.

ప్రపంచబ్యాంకు ఆదేశాలను అమలు జరిపేందుకు పాలకవర్గాలు ప్రజలను మభ్య పెట్టేందుకు ముద్దు పేర్లతో కార్యక్రమాలను ఆర్భాటంగా అమలు జరుపుతాయి. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలకు యిస్తున్న ప్రచారం, నాటి కాంగ్రెస్ 20 అంశాల కార్యక్రమానికి యిచ్చిన తీరు పోల్చి చూడవచ్చు. ప్రపంచబ్యాంకు పదేపదే కోరుతున్న కుటుంబ నియంత్రణకు తె.దే ప్రభుత్వం కూడా జన్మభూమి కార్యక్రమంలో ప్రాధాన్యత నివ్వటాన్ని గమనించాలి.

సోవియట్, చైనా, భారత్‌లకు వ్యతిరేకంగా తమ అనుయాయిని ఏర్పాటు చేసుకొనే పథకంలో భాగంగానే సామ్రాజ్యవాదులు భారత్‌ను విభజించి పాకిస్తాన్ ఏర్పరిచారు. అంతేగాదు కాశ్మీర్‌తో సహా అనేక సంస్థానాలను భారత్‌లో విలీనం కాకుండా స్వతంత్ర రాజ్యాలుగా ఉంచేందుకు చేసిన ప్రయత్నాన్ని భారత పాలక వర్గం వమ్ము చేసి 'పోలీసు చర్య'తో విలీనం చేయాల్సి వచ్చింది. ఇదే మాదిరి చైనాకు వ్యతిరేకంగా తొత్తు రాజ్యాన్ని సృష్టించేందుకు టిబెట్‌ను సామ్రాజ్యవాదులు ఎంచుకున్నారు. దాన్ని వమ్ము చేసి చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వం సైనిక చర్య ద్వారా తన భూభాగాన్ని కాపాడుకుంది. టిబెట్ చైనా అంతర్భాగమని గుర్తించి ఒప్పందంపై సంతకం కూడా చేసింది. ఇదే భారత ప్రభుత్వం టిబెట్‌నుండి పారిపోయి వచ్చిన దలైలామాకు అతని అనుచరులకు యిప్పటికీ ఆశ్రయం కల్పించటం వారి చైనా వ్యతిరేక ప్రదర్శనలకు అనుమతించటం పాలకవర్గ ద్వంద నీతి, చైనా వ్యతిరేక వత్తిడికి లొంగుబాటుకు నిదర్శనమే.

సామ్రాజ్యవాదులు సృష్టించిన సరిహద్దు సమస్యను శాంతియుత పద్ధతులలో సామరస్య పూర్వకంగా పరిష్కరించవలసి ఉండగా చైనాతో సాయుధ ఘర్షణకు దారి తీసింది.

సామ్రాజ్యవాదులు టిబెట్‌ను చైనాకు వ్యతిరేకంగా నిలబెట్ట చూడటమే గాక 1947లో టిబెట్ ప్రాంత ప్రభుత్వం చేత భారత్‌కు ఒక టెలిగ్రామ్ యిప్పించారు. భూటాన్, సిక్కిం, డార్జిలింగ్ జిల్లా, లడక్ ప్రాంతం టిబెట్ అంతర్భాగాలని వాటిని వెంటనే తిరిగి తమకు అప్పగించాలని అందులో డిమాండ్ చేయించారు. దానికి భారత ప్రభుత్వం " సమస్యలను లేవనెత్తాలని ఏ పక్షమైనా కోరుకుంటే నూతన ఒప్పందాలు కుదిరే వరకు ప్రస్తుత ప్రాతిపదిక పైనే సంబంధాలను కొనసాగించాలని" సమాధానం ఇచ్చింది. దాన్ని ఆధారం చేసుకొని వివాదం భారత్ వైపునే ఉందని పేర్కొంటూ సామ్రాజ్యవాదుల మద్దతుతో పనిచేస్తున్న నాటి చైనా కొమింటాంగ్ ప్రభుత్వం భారత్ ఆధీనంలోని కొన్ని ప్రాంతాలను తనవిగా చూపుతూ మాప్‌లను ముద్రించింది. తరువాత వచ్చిన కమ్యూనిస్ట్ ప్రభుత్వం అదే మాప్‌లను కొనసాగించింది. వివాదాస్పద మెక్‌మోహన్ రేఖను సరిహద్దుగా చైనా చేత లాంఛనంగా గుర్తింపచేయాలని దేశంలో కొందరు వత్తిడి చేశారు. చైనా సోషలిస్టు వ్యవస్థకు వ్యతిరేకంగా భారత్‌ను నిలిపేందుకు ప్రయత్నించిన అమెరికన్‌లు తరువాత కాలంలో ఉభయ దేశాల సంబంధాలను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. సరిహద్దు వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని చెప్పిన సి.పి.ఎం.ను దేశద్రోహులుగా చిత్రించి జైళ్ళలో పెట్టిన కాంగ్రెస్‌గాని, జాతిదురహంకారాన్ని రెచ్చగొట్టిన నాటి జనసంఘం 1977లో జనతాలో అంతర్భాగమై అధికారంలోకి వచ్చి,

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

అంజనాపురం

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

కొత్తగూడెం మండలం, ఖమ్మం జిల్లా



శ్రీ వేములపల్లి రాధాకృష్ణ
పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు

అధ్యక్షులు:
వేములపల్లి రాధాకృష్ణ

ఉపాధ్యక్షులు :
శ్రీమతి మాణిక్యం మంగమ్మ

కార్యదర్శి
శ్రీ పి.వెంకటేశ్వరరావు (కన్నయ్య)

పాలకవర్గ సభ్యులు

కొల్లి వెంకటేశ్వరరావు
పొడుగు ముసలయ్య
బెల్లంకొండ శేషయ్య
ఉగ్గం వెంకయ్య
మార్తి నాగయ్య
వాంకుడోత్ నాన్య
ఇస్లావత్ సోమ్లా
భూక్యా రత్న
బాణోత్ మంత్య
సువర్ణపాక చుక్కయ్య
తాటి సమ్మక్క

నేడు బి.జె.పి.గా అవతారం ఎత్తినవారు, వారితో గొంతుకలిపిన వారుగాని తరువాత కాలంలో సామరస్యపూర్వక పరిష్కార మార్గానికే రావడమేగాక చైనాతో సాధారణ సంబంధాలు నెలకొల్పేదారిలో నడుస్తున్నారు. అందరికంటే ఎక్కువగా అతిథులుగా చైనాకు రాకపోకలు సాగిస్తున్నారు. భారత విదేశాంగ విధానంలో యీ మార్పు హర్షణీయమైనదే.

గత 50 ఏండ్ల భారత్-అమెరికా సంబంధాలను పరిశీలిస్తే కీలకమైన అన్ని సమస్యల్లోను భారత్ వ్యతిరేక వైఖరి తీసుకున్నా పాలకవర్గం అమెరికా, దాని ఆధ్వర్యంలో నడిచే ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంకులపై ఆధారపడటం అధికం చేయటమే గాక ప్రస్తుతం నూతన సంస్కరణల పేరిట 50 ఏండ్ల స్వాతంత్ర్యానికే ముప్పు తెచ్చే విధంగా వారి షరతుల ప్రకారం దేశాన్ని నడిపిస్తున్నారు.

భారత్-చైనా సరిహద్దు ఘర్షణను ఆధారం చేసుకొని దేశంలోని అమెరికన్ అనుకూల శక్తులు మిలిటరీని పటిష్టపరచాలని, సైన్యాన్ని పటిష్టపరచాలి గనుక అందుకు అమెరికా సాయం అవసరమని చెప్పారు. కమ్యూనిస్ట్ వ్యతిరేక, చైనా వ్యతిరేక శక్తిగా భారత్‌ను నిలబెట్టేందుకు అవకాశం వచ్చిందని అమెరికన్లు కూడా నమ్మారు. పాలక వర్గం అందుకు అవకాశం కూడా యిచ్చింది. భారత అవసరాలు తెలుసుకొనే పేరుతో అమెరికన్లు దాదాపు అన్ని రహస్యాలను తెలుసుకున్నారు. అంతేకాదు చైనాను ఎదుర్కొనే పేరుతో సి.ఐ.ఎ. సైతం సంబంధాలు పెట్టుకుంది. అన్నింటికీ వరాకాష్టగా చైనా మిలిటరీ రహస్యాలను తెలుసుకొనేందుకు హిమాలయాలలోని నందాదేవి శిఖరంపై సి.ఐ.ఎ, భారత్ ఇంటెలిజన్స్ బ్యూరో కలిసి గూఢచార అణువరికరాలు కూడా అమర్చేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ కాలంలోనే భారత-అమెరికా ఫౌండేషన్ కూడా ఉనికిలోకి వచ్చింది.

కాశ్మీర్ సమస్యను గత 50 ఏండ్లుగా పరిష్కారం గానివ్వడం లేదు. మిలిటరీ వ్యూహరీత్యా ఎంతో కీలకమైన కాశ్మీర్‌ను భారత్ నుండి విడదీసేందుకు యిప్పటికీ సామ్రాజ్యవాదులు కుట్రలు పన్నుతున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో గోవా పోర్చుగీసు వారి ఆధీనంలో ఉంది. విలీనానికి వ్యతిరేకించిన యితర సంస్థానాలపై పోలీసు చర్యను అమలు జరిపారు తప్ప గోవా విషయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవటంలో ప్రభుత్వం వూగిసలాడింది. ఈ వైఖరి తమ విముక్త ఉద్యమాలకు హాని కలిగిస్తున్నదని ఆఫ్రికన్ నాయకులు నెహ్రూపై పెద్ద వత్తిడి తేవాల్సి వచ్చింది. దేశంలో గోవా విముక్తికి వత్తిడి పెరిగింది. సత్యాగ్రహులు గోవాలో ప్రవేశానికి యత్నించారు. అహింసా విధానం పేరుతో నెహ్రూ మీనమేషాలు లెక్కించటాన్ని అవకాశంగా తీసుకొని పాకిస్థాన్, పోర్చుగీసు అధికారుల మధ్య సంబంధాలు ఏర్పడ్డాయి. నాటో ఒప్పందంలో సభ్యదేశ భూభాగాల రక్షణతోపాటు దాని అధీనంలోగల భూభాగాలను కూడా రక్షించాలన్న క్లాజును ఆధారం చేసుకొని గోవాలో అమెరికా మిలటరీ కాలుమోపే సూచనలు కనిపించటంతో చివరికి సైన్యాన్ని పంపి విముక్తి చేసింది. ఉదారవాదిగా పరిగణించబడే అమెరికా రాయబారి స్టీవెన్‌సన్ గోవా విముక్తిని ఖండించారు.

భారత విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేసే వాటిలో హిందూ మహా సముద్రంలోని డిగోగార్షియా దీవిలో గల అమెరికా సైనిక స్థావరం. ఒకటి అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాలను కలిపే హిందూ మహాసముద్రం ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవహారాలలో ఎంతో కీలకమైనది. వలస దేశాల వేటలో పోర్చుగీస్, డచ్, బ్రిటీష్, ఫ్రెంచ్ సామ్రాజ్యవాదులకు యిది కదనరంగమైంది. హిందూ మహాసముద్రం ఆసియా, అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా ఖండ దేశాల విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నది. సూయజ్ కాలువలో స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం, పర్షియన్ గల్ఫ్, దక్షిణాఫ్రికాతీరం, మలాకో జలసంధి భారతవిదేశీ వాణిజ్యానికి ఎంతో కీలకమైనవి. పశ్చిమాసియా నుండి జపాన్ అవసరాలలో 90 శాతం, పశ్చిమ ఐరోపాకు అవసరమైన దానిలో 60 శాతం ఆయిల్ హిందూ మహాసముద్రం గుండారవాణా అవుతుంది. పశ్చిమదేశాల ప్రయోజనాల రక్షణ పేరుతో యీ ప్రాంతంలో అమెరికా తిష్ట వేయాలని నిర్ణయించుకుంది. 1971లో డిగో గార్షియాలో అమెరికా, బ్రిటీష్ నౌకా స్థావర నిర్మాణం ప్రారంభించింది. హిందూ మహాసముద్రంలో సైనిక స్థావరాలను వ్యతిరేకించినా యీ ప్రాంతంలోని పశ్చిమ, ఆగ్నేయాసియా దేశాలలో స్నేహ సంబంధాలను భారత్ కలిగి ఉన్నా హిందూ మహాసముద్ర ప్రాధాన్య కారణంగానే.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, వలసవాదం భారత్, సోషలిస్ట్ దేశాల మధ్య ముఖ్యంగా సోవియట్ మైత్రికి కారణాలుగా చెప్పవచ్చు. వలన వాద వ్యతిరేక పోరాటంలో అనేక నవ స్వతంత్రదేశాలకు సోవియట్ మద్దతుదారుగా మారింది. ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యపై పశ్చిమదేశాలు భారత్ వ్యతిరేక తీర్మానాలు ప్రవేశపెట్టినపుడు, కాశ్మీర్ భారత్ అంతర్భాగమని నిర్ద్వందంగా చెప్పింది. పశ్చిమదేశాల కుట్రల నుండి దేశాన్ని కాపాడేందుకు అవసరమైన సైనిక సాధనాలు ఎక్కడా దొరకని స్థితిలో సోవియట్ ఎలాంటి షరతులు విధించకుండా భారత్‌కు మిగ్ విమానాల తయారీకి తోడ్పడడంతో సహా అనేక ఆయుధాలు అందించింది.

ఒకనాటి తూర్పు పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రజలను అణచివేసిన పాక్ నియంతృత్వానికి వ్యతిరేకంగా బంగ్లా ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు పాక్ పాలకులకు అమెరికా మద్దతు ఇచ్చింది. బంగ్లా ప్రజలకు మద్దతు ఇచ్చిన భారత్‌ను దురాక్రమణదారుగా చిత్రించడమేగాక చేస్తున్న ఆర్థిక సహాయాన్ని అమెరికా నిలిపివేసింది. బంగాళాఖాతంలోకి సప్తమ నౌకాదళాన్ని పంపి బెదిరింపులకు దిగటంతో సోవియట్ యూనియన్‌తో భారత్ స్నేహరక్షణ ఒప్పందం చేసుకుంది. ఇదొక ముఖ్యమైన పరిణామం.

కాశ్మీర్, టిబెట్‌లను చేజిక్కించుకొనేందుకు వేసిన పథకం విఫలం కావడంతో సామ్రాజ్యవాదులు భారత్ రక్షిత ప్రాంతాలలో ఒకటైన సిక్కింలో తిష్ట వేయాలని పథకం రూపొందించారు సిక్కిం బోగ్యాల్ కుమారుణ్ణి వివాహం చేసుకున్న అమెరికన్ వనిత ద్వారా దానిని స్వతంత్ర దేశంగా చేసేందుకుగాను చరిత్రను తిరగరాయడం, గూర్ఖాలీ భాష స్థానే అమెరికన్ ఇంగ్లీష్‌ను అధికార భాషగా చేయడం, అమెరికా నుండి పాఠ్య పుస్తకాలు దిగుమతి చేయడం, ఉన్నత వర్గాలవారిని తమకు అనుకూలంగా మార్చ ప్రయత్నిస్తున్న తరుణంలో →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఏన్కూరు పంచాయతీ

ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా

1996-97 65 శాతం జె.ఆర్.వై. పనుల వివరములు

పని వివరములు	అంచనా	పూర్తిఐనది	పూర్తి చేయబడిన విలువ
1. ఆర్ అండ్ బి రోడ్డు నుండి కె. వెంకటరెడ్డి ఇంటి వరకు రోడ్డు నిర్మాణం (గార్ల ఒడ్డు)	22,500	అయినది	21,153
2. దాసరి బజారు (ఏన్కూరు) రోడ్డు నిర్మాణం	10,000	"	13,589
3. పెద్ద బజారు మిగులు రోడ్డు నిర్మాణం (ఏన్కూరు)	20,000	"	15,919
4. పాశంవారి బజారురోడ్డు నిర్మాణం (ఏన్కూరు)	12,000	"	12,079
5. యు.పి.ఎస్. భవనం మిగులు పని నిర్మాణం	6,500	"	6,052
6. ట్రాన్స్‌ఫారం నుండి వై. నర్సయ్య ఇంటివరకు రోడ్డు నిర్మాణం (గార్ల ఒడ్డు)	10,000	"	9,824
7. గుగులోత్ మంగ్యా ఇంటి నుండి దేవిజా ఇంటివరకు రోడ్డు నిర్మాణం (గార్లఒడ్డు)	10,000	"	10,286

- పైపులు కొనుగోలు చేసి అంతర్గత రోడ్డుకు వేయడమైనది. పని విలువ రు. 8,004రూపాయలు
- దుకాణాల సముదాయం నిర్మాణంలో వుంది.

జనరల్ ఫండ్ అభివృద్ధి పనులు

- పూర్తిగా పాడైన 57 వీధిలైట్లు పూర్తి రిపేరుకు రు. 20వేలతో రిపేర్లు చేయించి ఏర్పాటు చేయడమైనది.
- మురికి కాల్వల రిపేరు చేయించడమైనది
- పంచాయతీకార్యాలయానికిసున్నంవేయించడమైనది.

శ్రీ ఎం. సుధాకరరావు
జిల్లా పంచాయతీ అధికారి
ఖమ్మం

శ్రీ మోత్కూరి జనార్ధన్
డివిజన్ పంచాయతీ అధికారి
కొత్తగూడెం

వి. కన్యాకుమారి
పంచాయతీ
విస్తరణాధికారి
కొత్తగూడెం

శ్రీ టి. మోజెస్
జి.ఇ.ఒ.
ఏన్కూరు

శ్రీ నారా చంద్రబాబునాయుడు.
ముఖ్యమంత్రి

శ్రీ కోనేరు నాగేశ్వరరావు,
ఎం.ఎల్.ఎ.

రెండున్నర సంవత్సరాల కాలంలో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి పనులు గృహ నిర్మాణంలో

- 1995 - 96 సం॥లో గ్రామీణ గృహాలు : 1,005 నిర్మాణం
  1996 - 97 సం॥లో గ్రామీణ గృహాలు : 950 నిర్మాణం
- 1995 - 96 సం॥లో పట్టణ గృహాలు : 1,360 (పాల్వంచలో)
  1996 - 97 సం॥లో పట్టణ గృహాలు : 1,630 (కొత్తగూడెంలో) : 250 నిర్మాణం
- ఎ.సి.డి.పి. పనులు (పూర్తి నియోజకవర్గానికి) - రు. 50 లక్షల కేటాయింపు
- చింతల చెరువు నిర్మాణానికి - రు. 1.50 లక్షలు
- పాల్వంచలో రాళ్ళవాగు ప్రాజెక్టుకు - రు. 8 లక్షలు
- కారెగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు - రు. 10 లక్షల కేటాయింపు
- మార్కెట్ ఫండ్స్‌తో - నియోజకవర్గంలో
  1. 95 - 96 సం॥లో - 3 రోడ్ల నిర్మాణానికి రు. 20 లక్షల కేటాయింపు
  2. 96 - 97 సం॥లో " " రు. 13 లక్షల "
- చంద్రుగొండలోని సీతాయిగూడెం కాలువ రిపేరుకు - రు. 6 లక్షల కేటాయింపు
- రాముడు చెరువు మరమ్మతులకు - రు. 3 లక్షల "
- లక్ష్మీదేవిపల్లి రోడ్లకు - రు. 3 లక్షల "
- హమాలీ కాలనీలో నీటి సరఫరా పథకానికి - రు. 2 లక్షల "
- జె.ఆర్.వై. మరియు ఇ.ఎ.ఎస్. పథకాల నుండి - కొత్తగూడెం నియోజకవర్గంలో 1995 - 96 మరియు 96 - 97 సం॥లలో రు. 35 లక్షలతో పనులు
- కొత్తగూడెం పాలిటెక్నిక్ కళాశాల పనులకు - బిల్డింగ్స్ మరియు ప్రహరీ గోడనిర్మాణానికి రు. 25 లక్షల కేటాయింపు
- బోర్‌వెల్స్ (కొత్తగూడెం, పాల్వంచ, చంద్రుగొండ, పెనుబల్లి మండలాలలో) - 45 బోర్లు వేయించారు.
- గరీబుపేట నీటి సరఫరా పథకానికి - రు. 6 లక్షలు
- నాగారం నుండి దంతెల బోర్ రోడ్డు నిర్మాణపనులకు- రు. 6 లక్షలు
- పెనుబల్లి మండలంలో నీటి సరఫరా పథకానికి - రు. 10 లక్షలు

50 సంవత్సరాల స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

- కొత్తగూడెంలో నూరు పడకల ఆసుపత్రి కొరకు - రు. 1 కోటి 80 లక్షలు
- పెనుబల్లిలో 50 పడకల ఆసుపత్రి కొరకు - రు. 80 లక్షలు
- నాగారంలో అనిమల్ హస్బెండరీ ఆసుపత్రి కొరకు - రు. 3 లక్షలు
- కిన్నెరసాని నీటి సరఫరా పథకానికి - రు. 16 కోట్లు
- కొత్తగూడెంలో కళ్యాణ మండపం నిర్మాణానికి - రు. 25 లక్షలు
- ఆర్ అండ్ బి రోడ్ల పనులకు (95 - 96 - 97 సం॥లలో) - రు. 30 లక్షలు

మున్సిపాలిటీ పనులలో :

మెయిన్‌రోడ్డు విస్తరణకు 10 లక్షలు మంజూరు
పాత బస్‌డిపో రోడ్డుకు 6 లక్షలు,
పబ్లిక్ హెల్త్ పనులకు 20 లక్షలు మంజూరు
వరద నష్టపు పనులకు 50 లక్షలు కొత్తగూడెం టౌన్‌లో ఖర్చు,
1,600 పట్టాలు కొత్తగూడెంలో పంపిణీ,
1,650 ఇండ్లపట్టాలు పాల్వంచలో పంపిణీ,
2 సంవత్సరాలలో 30 బోర్‌వెల్స్,
హెచ్.ఎస్.బి.లో 3 లక్షలతో మంచినీటి పథకం,
పబ్లిక్‌హెల్త్ ఫండ్స్ నుండి 15 లక్షలతో రోడ్డు నిర్మాణం,
పాల్వంచలో 10 లక్షలతో నీటి సరఫరా

- శ్రీనగర్‌లో నీటి సరఫరా పథకానికి - రు. 5 లక్షలు
- శ్రీనగర్‌లో రెండు రోడ్ల నిర్మాణాకి - రు. 4 లక్షల కేటాయింపు
- అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు (కొత్తగూడెంలో) - రు. 1 లక్ష
  (చంద్రుగొండలో) - రు. 50వేలు
- తుపాను బాధితుల సహాయనిధికి విరాళం - రు. 1 లక్ష
- టోల్ టాక్స్ నుండి, ద్వి చక్ర, త్రి చక్ర వాహనాల మినహాయింపు జి.ఒ. కొరకు విశేష కృషి సలిపి విజయం సాధించినారు.
- కొత్తగూడెంలో సంచలనం సృష్టించిన 508 జి.ఒ. మినహాయింపుకు ప్రభుత్వంతో చర్చలు జరిపి తాత్కాలికంగా మినహాయింపచేయడంలో ఘన విజయం సాధించారు.
- జన్మభూమి పనులలో : సుమారు 15 లక్షల రూ.లతో అభివృద్ధి పనుల నిర్మాణం.

నియోజక వర్గ ప్రజలు ఏ సమస్య వున్నా మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటి పరిష్కార సాధనకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నాము

ఈ విధంగా అహర్నిశలు మన రాష్ట్రాన్ని ప్రజాభివృద్ధి కొరకు పాటు పడుతున్న ఈ ప్రభుత్వం మీది. తెలుగుదేశం పార్టీ మనందరిదీ.

ఇట్లు
సదా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల సేవలో
కోనేరు నాగేశ్వరరావు
శాసనసభ్యులు, కొత్తగూడెం.

సిక్కిం ప్రజలు మేలుకొని భారత్‌లో విలీనం కావాలని కోరారు. చివరకు సిక్కిం భారత్‌లో విలీనం అయింది.

తనకు వ్యతిరేకంగా జరుపుతున్న అమెరికా కుట్రలను ఎదుర్కొనేందుకు సాయం చేస్తున్న సోవియట్‌కు చేరువకావడం ద్వారా షరతులు లేని సాయం పొందటం, సోషలిస్ట్, పెట్టుబడిదారీ కూటముల వైరుధ్యాలను ఉపయోగించుకోవటం పాలకవర్గ రాజనీతి. ఈ వైఖరి ఫలితాలను యిచ్చింది కూడా. సోవియట్ సాయంతో అనేక భారీ పరిశ్రమలను ప్రభుత్వరంగంలో నెలకొల్పి వాటి ద్వారా భారత బడా పారిశ్రామిక వేత్తలు లాభపడి యిప్పుడు ఆ పరిశ్రమలనే తాము కొనుగోలు చేసే స్థితికి ఎదిగారు. సోవియట్ సాయాన్ని చూపి అమెరికా తదితర పశ్చిమ దేశాల నుండి కూడా వివిధ ప్రాజెక్టులకు సహాయం పొందడంలో మనపాలక వర్గం కొంత మేర జయప్రదమైంది. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రణాళికాబద్ధ విధానాలకు అమెరికా బద్ధ విరోధి, అయినా భారత్ మొత్తంగా ఎక్కడ సోవియట్ ప్రభావంలోకి పోతుందోనని భయపడి కొన్ని పథకాలకు సాయపడింది.

భారత బూర్జువావర్గం ఒక వైపు తమకు అవసరమైన ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులను పశ్చిమదేశాల నుండి పొందేందుకు ప్రయత్నిస్తూనే తన సాంకేతిక పరిజ్ఞానాన్ని తృతీయ ప్రపంచ దేశాలకు అందచేసి ఆర్థిక ప్రయోజనాలను పొందేందుకు పూనుకుంది. 1946లోనే విదేశీ వ్యవహారాలతోపాటు ఆర్థిక అంశాలను కూడా చూసేందుకు ఫారిన్ సర్వీస్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే అది ఆర్థిక అంశాలపై తగిన శ్రద్ధ వహించలేదని తీవ్ర విమర్శలు రావటంతో పిళ్ళై కమిటీని నియమించారు. విదేశీ ఆర్థిక లావాదేవీలకనుగుణ్యంగా విదేశీ సంబంధాలు ఉండాలని పేర్కొంటూ దానికనుగుణ్యంగా అనేక సిఫార్సులు చేసింది. భారత్‌లోని శిక్షణా సౌకర్యాలను విదేశీయులకు సైతం అందుబాటులోకి తేవటం, నిపుణులను విదేశాలకు డిప్యుటేషన్‌పై పంపడం, కొన్ని దేశాలలో ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టడం. సాంకేతిక ఆర్థిక సర్వేలు నిర్వహించడం వంటి అంశాలు ఉన్నాయి. 1975 నాటికి భారత్ నుండి యిలాంటి సహాయం పొందిన తృతీయ ప్రపంచ దేశాలు 50 వరకు ఉన్నాయి. భారతీయ రైల్వేలు, టాటా, బిర్లా తదితర బడా గుత్త పెట్టుబడిదారీ సంస్థలు యీ మేరకు విదేశాలకు తమ కార్యకలాపాలను విస్తరించాయి.

ప్రభుత్వరంగంలోని సెంట్రల్ మైన్‌ప్లానింగ్ మరియు డిజైన్ ఇనిస్టిట్యూట్ (సి.ఎం.పి.డి.ఐ.) అంతర్జాతీయ కన్సల్టెన్సీగా మారింది. బొగ్గు గనుల సర్వే, తవ్వకంలాంటి పనులు నిర్వహించే 24 అంతర్జాతీయ సంస్థలలో ఒకటిగా అభివృద్ధి చెందింది. ఆఫ్రికా డెవలప్‌మెంట్ బ్యాంక్ సహాయంతో జరిగే మైనింగ్ కార్యకలాపాలలో పాల్గొంటున్నది. చైనా, ఇండోనేషియా దేశాలు సైతం మనదేశ సంస్థ సహకారం తీసుకుంటున్నాయి. మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన బి.హెచ్.ఇ.ఎల్. విదేశాలలో మూడువేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు నిర్మించింది. 1989-90లో దీని ఎగుమతి టర్నోవర్ రు.276 కోట్లు కాగా 96-97 నాటికి 1204 కోట్లకు చేరింది. ఇంతటి ప్రాధాన్యత గలిగిన యీ సంస్థను దెబ్బతీసేందుకు పశ్చిమదేశాలు ఇప్పుడు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఆఫ్రికా ఖండంలోని విద్యుత్ కేంద్రాలలో 17 శాతం ఈ సంస్థ సహకారంతోనే నిర్మించబడ్డాయి. సిరియా, ఘనా, అల్జీరియా, ఈజిప్టు లాంటి దేశాలలో భారత సంస్థలు ఉక్కు రంగంలో సలహాలు, తయారీలో సహకరిస్తున్నాయి. ఇలా అనేక ఉదాహరణలు పేర్కొనవచ్చు. ఈ ఆర్థిక కార్యకలాపాలకు అనుగుణ్యంగా ఆయా దేశాల పరిణామాలపై భారత్ వ్యవహరిస్తున్నది.

ఇందిరా గాంధీ అమెరికాకు వ్యతిరేకంగా పరోక్షంగా ప్రకటనలు చేసినప్పటికీ ఆమె తనయుడు సంజయ్‌గాంధీ, అనేక మంది ఆమె మంత్రులు, మద్దతు దారులు అమెరికాతో విస్తృతంగా సంబంధాలు పెట్టుకున్నారు. 1962 తరువాత 14 ఏండ్లకు 1976లో భారత్-చైనాల మధ్య రాయబార స్థాయిలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి.

ఆధునిక ప్రపంచం అభివృద్ధికి అణుపరిజ్ఞానం ఒక కీలకమైన అంశం. అణుశక్తిని శాంతియుత అభివృద్ధి కార్యక్రమాలకేగాక మారణహోమానికి కూడా వినియోగించవచ్చునని, తద్వారా ప్రపంచాన్ని భయపెట్టి తన గుప్పెటలో ఉంచుకోవాలని అమెరికా తొలిసారిగా అవసరంలేకున్నప్పటికీ ద్వితీయ ప్రపంచ యుద్ధం చివరి రోజులలో జపాన్‌పై అణుబాంబులను వేసింది. అప్పటి నుండి ప్రపంచ దేశాలు శాంతియుత ప్రయోజనాలతోపాటు మిలిటరీ అవసరాల రీత్యా కూడా అణుకార్యక్రమాలు చేపట్టాయి. దాంతో 1968లో అమెరికా, సోవియట్ యూనియన్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని ముందుకు తెచ్చాయి. దానిపై సంతకం చేయటానికి నిరాకరించడం ద్వారా భారత పాలకవర్గం తన స్వతంత్ర పాత్రను ప్రకటించుకుంది. 1974లో భారత్ తొలి అణుపరీక్ష నిర్వహించింది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంతోపాటు ఇటీవలి సమగ్ర అణుపరీక్షల నిషేధం (సి.టి.బి.టి)పై కూడా భారత్ సంతకం చేయాలని పశ్చిమ దేశాలు తెస్తున్న వత్తిడికి భారత్ అంగీకరించడంలేదు. ఇవన్నీ కూడా మన విదేశాంగ విధానంపై ప్రభావితం చేసే అంశాలే.

ప్రపంచ ఆధిపత్యంలో భాగంగా భారత్‌పై కన్నేసిన అమెరికా గత 50 ఏండ్లుగా మన దేశంలో తన లాబీని నిర్వహిస్తున్నది. వారు అనేక రూపాలలో మనకు దర్శనమిస్తారు. ఇండో-అమెరికన్ సొసైటీ అన్నా, ఆసియా ఫౌండేషన్, ఫోర్డ్ ఫౌండేషన్, యిలా తామరతంపరగా అనేక సంస్థలను ఏర్పాటు చేసింది. ఆసియా ఫౌండేషన్ పేరుతో సి.ఐ.ఎ. కార్యకలాపాలు కొనసాగించి బహిర్గతం కావడంతో ఆ దుకాణాన్ని మూసివేశారు. అమెరికా అనేక దేశాలలో కుట్రలు చేస్తుందని తెలిసినా స్వచ్ఛంద సంస్థలు, మరొక పేరుతో అది సాగించే కార్యకలాపాలను యథేచ్ఛగా అనుమతిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లో సి.పి.ఎం.ను దెబ్బ తీసేందుకు అమెరికన్లను ఉపయోగించుకున్న కాంగి పాత్ర వెల్లడైన అంశం తెలిసిందే.

అనేక వూగిసలాటలు ఉన్నప్పటికీ అనేక ప్రధాన సమస్యలపై భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో సోషలిస్టు, తృతీయ ప్రపంచదేశాలకు మద్దతుగా ఓటు చేసింది. అది కాంగ్రెస్ ఐనా, జనతాపార్టీ అయినా అదే విధానాన్ని కొనసాగించింది. జనతా హయాంలో అటల్ బిహారీ వాజ్‌పాయ్ విదేశాంగ మంత్రిగా ఉండి అంతకు ముందు తాను వ్యతిరేకించిన సోవియట్ స్నేహసంధిని కొనసాగించడం, జనచైనాతో స్నేహ సంబంధాలను ఆకాంక్షించడం వారు ప్రాతినిధ్యం వహించే వర్గ ప్రయోజనాలను కాపాడేందుకే.

50 వసంతాల స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయం

ఖమ్మం జిల్లా

సి.ఎం.ఇ.వై. పథకం

* జూలూరుపాడు మండలంలో 10 యువజన సంఘాల గుర్తింపు
* నాలుగు యువజన సంఘాల పథకముల గ్రౌండ్ వర్క్ జరిగినది.
* మరో నాలుగు సంఘాలకు డాక్యుమెంటేషన్ పని పూర్తి చేసి ముఖ్య కార్య నిర్వహణాధికారి (సెట్ కం) ఖమ్మం గార్కి పంపడం జరిగినది.
* మండలంలోని రెండు గ్రామాలలో ఈ పథకం అమలుపరచడం జరిగింది.
* జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో ఈ పథకం అమలుపరచుటకు చర్యలు తీసుకోబడుతున్నవి.



ఋణములు :

డి.ఆర్.డి.ఎ. : పథకం క్రింద మండలంలోని రెండు గ్రామాలను గుర్తించడం జరిగినది.

- అవి 1. పడమటి నర్సాపురం, లబ్ధిదారులు (40), 2. కరివారిగూడెం లబ్ధిదారులు (38)

- ఈ గ్రామాలలో గ్రామసభల నిర్వహణ జరిగింది. త్వరలో అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది.

ఐ.టి.డి.ఎ. ఐ.టి.డి.ఎ. పథకం యాక్షన్ ప్లాన్ క్రింద నర్సాపురం, మాచినేనిపేట, కరివారిగూడెం గ్రామాలలో కొన్ని స్కీములు రైతులకు, యువకులకు మంజూరు ట్రాక్టర్లు, ఆటోలు, వ్యవసాయ పరికరములు, మల్బరీ తోటల పెంపకం, ఆయిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు లబ్ధిదారులకు త్వరలో అందించడానికి చర్యలు తీసుకోబడుచున్నవి.

ఎస్.సి. మరియు బి.సి.—

ఎస్.సి. మరియు బి.సి. స్కీముల క్రింద యాక్షన్ ప్లాన్ (1997-98) రావడం జరిగింది. కోరిన వాటిని వారికి త్వరలో ఇవ్వడం జరుగుతుంది.

ఇ.ఎ.ఎస్. : - ఇ.ఎ.ఎస్. నిధుల నుండి 1993 - 94 సం॥లో 8 లక్షల రూపాయలతో మండలంలో 2 స్కూలు భవనములు, 5 రోడ్లు, 2 చెరువు పనులు పూర్తి చేయబడినవి.

- 1994 - 95 సం॥లో 21 లక్షల రూపాయలతో 5 రోడ్లు, 4 స్కూలు బిల్డింగ్స్, ఒక పశువుల ఆస్పత్రి, ఒక మండల పరిషత్ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయబడినవి. ఒక అంగన్‌వాడీ బిల్డింగ్ పూర్తి చేయబడినవి. 6 లక్షల రూపాయలతో దీని నిర్మాణం పూర్తి చేయబడినవి.

- 1995 - 96 సం॥లో 3 చెక్‌డ్యామ్‌లు, ఒక మెటల్‌రోడ్డు, ఒక ఎ.ఎన్.ఎం. సబ్ సెంటర్ పనులు పూర్తి చేయబడినవి.

జె.ఆర్.వై. : - 1996 - 97 సం॥లో జె.ఆర్.వై. నిధుల నుండి 12 పంచాయతీలకు 12 లక్షల రూపాయల వ్యయంతో 82 పనులు పూర్తి చేయబడినవి.

ప్రజల వద్దకు పాలన / జన్మభూమి పనులు

- 50 శాతం శ్రమదానం క్రింద రెండు బస్‌షెల్టర్లు, 3 స్కూల్ బిల్డింగ్స్ పూర్తి చేయబడినవి.
- పి.వి.పి. గ్రాంటు క్రింద మండలంలో 4 లక్షల రూపాయల ఖర్చుతో 5 పనులు చేపట్టి పూర్తి చేయబడినవి.
- మండలంలో జన్మభూమి పనుల క్రింద 23 పనులకు అంచనాలు చేయబడినవి
- సాధారణ నిధుల నుండి మండలంలో 5 లక్షల రూపాయల ఖర్చుతో స్కూల్ బిల్డింగుల మరమ్మత్తు చేయబడినవి.

శ్రీ ఎం. శ్రీరాములు, ఎం.పి.డి.ఓ.,
జూలూరుపాడు, ఖమ్మం జిల్లా.

రక్షణకు ప్రభుత్వరంగం నేటికీ అవసరం

ప్రతి వస్తువులోను కీలకమైన అంశం వుంటుంది. ఇది ఆ వస్తువు యొక్క స్వభావాన్ని నిర్దేశిస్తుంది. అణువులో, న్యూక్లియస్, సౌర కుటుంబంలో సూర్యుడు, మనిషిలో మెదడులాగే ఆర్థిక వ్యవస్థలో కీలకమైన అంశం వుంటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రధాన అంశం పరిశ్రమలు. దానిలో మౌలిక సదుపాయ రంగ పరిశ్రమలు కీలకమైనవి. మౌలిక సదుపాయ రంగం అంటే పవర్, ఆయిల్, టెలికం, నౌకాయానం, విమానయానం, రోడ్లు, ఉక్కు, బొగ్గు, వైద్యం, విద్య, బీమారంగం, బ్యాంకింగ్‌లాంటి పరిశ్రమలన్నమాట. ఇవి ఏ మేరకు అభివృద్ధి అయితే అంత బలమైన పునాది పరిశ్రమలు పెరగడానికి పడినట్లుగా భావించాలి.

ఈ పరిశ్రమలను ప్రైవేట్‌రంగం నిర్వహిస్తుందా? ప్రభుత్వరంగం నిర్వహిస్తుందా? అనేది యాజమాన్యానికి సంబంధించిన విషయం. ఇది అత్యంత కీలకమైన విషయం. సహజంగానే ప్రైవేట్‌రంగం వ్యక్తిగతంగా తన వర్గ ప్రయోజనాలను చూస్తుంది లేదా ఆ పెట్టుబడిదారుని ప్రయోజనాల కనుగుణంగా ప్రవర్తిస్తుంది. ప్రభుత్వరంగం పాలకవర్గం యొక్క మొత్తం ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వం అంటే మొత్తం ప్రజలకు ప్రాతినిధ్య సంస్థగా వర్గ సమాజంలో పరిగణించలేము. పాలకవర్గ ప్రయోజనాలకు అనుగుణంగా ఆ ప్రభుత్వ పాలసీలు వుంటాయి.

స్వాతంత్ర్యానంతరం మన మౌలిక సదుపాయ రంగ పరిశ్రమలు అతి ప్రాథమిక దశలో వున్నాయి. అప్పటి పాలకవర్గమైన వలన పాలకుల కనుగుణంగా ఆనాటి పరిశ్రమల స్థితి, అభివృద్ధి వుంది. ఉదాహరణకు టాటా ఐరన్ అండ్ స్టీల్ ఆర్గనైజేషన్ అనే isco) ఒకే ఒక ఉక్కు ఫ్యాక్టరీ వుంది. అలాగే దేశం మొత్తంగా 1947 నాటికి 1,300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యేది. తలసరి వినియోగం కేవలం 14 కిలోవాట్ అవర్స్‌గా వుండేది. ఈ పరిమిత స్థాయి పునాది పరిశ్రమల పెరుగుదలకు సరిపోదు.

మౌలిక సదుపాయరంగ పరిశ్రమల పునాది లేకుండా పారిశ్రామికాభివృద్ధి జరుగదు. సహజంగానే ఈ పరిశ్రమలకు వేలాది కోట్ల రూపాయలు పెట్టుబడి కావాలి. లాభాలు కూడా నిర్మాణం అయిన తర్వాత చాలా కాలానికి గాని రావు. అలాగే లాభాల రేటు కూడా చాలా తక్కువగా వుంటుంది. మన జాతీయోద్యమానికి నాయకత్వం వహించిన బడా బూర్జువా వర్గం, తానే పాలకవర్గం అయిన తర్వాత అధికార పరిశ్రమలను నిర్మించే వనరులు వారి వద్ద లేవు. ఆ విషయం వారు స్వాతంత్ర్యం రాకముందే గ్రహించారు. అందుకే అసలైన పాలకవర్గ నాయకులు 1944లోనే మౌలిక సదుపాయరంగ పరిశ్రమల అభివృద్ధికి ఒక ప్లాన్‌ను రూపొందించారు. దానినే "బొంబాయి ప్లాన్"గా వ్యవహరిస్తారు. సహజంగానే ఈ ప్లాన్ కర్తలలో జె.ఆర్.డి. టాటా, జి.డి. బిర్లాలు ఉండటం సహజమైన విషయమే. కాంగ్రెస్ పార్టీ, దాని అధినాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, వారి ఆర్థికవేత్త ప్రొఫెసర్ మహలనోబిస్ లాంటి వారు అప్పటి ఆర్థిక విధానాలకు రూపకల్పన చేశారు. దాని ఫలితమే 1956 పారిశ్రామిక తీర్మానం. ఆ రోజు వున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో ఇది సహజమైన పరిణామం. పెట్టుబడిదారీ వర్గం సంక్షోభానికి గురి అయివుంది. రెండవ ప్రపంచయుద్ధంలో ఈ దేశాలు అన్నీ దెబ్బతిన్నాయి. పెట్టుబడిదారి విధానం తన ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య పద్ధతులను ప్రవేశపెట్టింది. ఆ పద్ధతుల్లో తన ప్రయోజనాలను కాపాడుకోలేని స్థితి వచ్చిన ఫలితంగా తన ప్రయోజనాలను కాపాడుకోవటానికి నాజీజం, ఫాసిజం తలెత్తి ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేసి నియంతృత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా స్థాపించబూనుకున్నది. కాని వాటి కలలు కల్లలు అయినాయి. నాజీయిజం ఓడిపోయింది. సోషలిజం యొక్క ఔన్నత్యం గుర్తించబడింది. సోవియట్ యూనియన్‌లో ప్లాన్ ప్రకారం అప్రతిహతంగా పురోగతి జరుగుతూ వుంది. పెట్టుబడిదారీ ప్రపంచంలో సైతం పడిపోయిన డిమాండ్‌ను పునరుద్ధరించటానికి ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం పెద్దఎత్తున అవసరమని కీన్స్ సిద్ధాంతం. ఈ దేశాలలో సర్వే సర్వత్రా ఆమోదించబడి అమలు చేయబడుతున్న పరిస్థితి ఆనాటిది. వీటి ప్రభావం మన పాలకవర్గంపై వుంది. ప్లాన్ ప్రకారం అభివృద్ధి సాధించాలని భావించారు. పంచవర్ష ప్రణాళికలు రూపొందించారు. అమలు చేశారు. అభివృద్ధి జరిగింది. అయితే నెహ్రూ సహితం సోషలిజం గురించి చెప్పాడన్నది, అభిమానించాడన్నది వాస్తవం. అయితే ఆయన అభిప్రాయాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆ రోజున తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గానికి ఈ సంస్కరణలు అవసరం కాబట్టి ఆ పరిధుల మేరకే ఆయన ప్రవచించారు. "మనం సోషలిస్టు తరహా సమాజం కోరుతున్నాం. అయితే అది పరిష్కారం కాదు. ప్రపంచం మారుతూ వుంది. అసలు విషయం అభివృద్ధి జరగాలి. అంతరాలు తగ్గిపోవాలి. నేను ప్రభుత్వరంగాన్ని అభిమానిస్తున్నానంటే ప్రైవేట్‌రంగాన్ని నిరసిస్తున్నానని అర్థం కాదు. ఏదో వంద సంవత్సరాల క్రితం పుస్తకంలో ఏదో వ్రాశారని దాని ప్రకారం నడవాలని ఏమీ లేదు. జాతీయకరణ ప్రతి సమస్యకు పరిష్కారం కాదు. ప్రస్తుత దశలో ప్రైవేట్‌రంగానికి ఎంతో ప్రాధాన్యత వుంది" అని సోషలిజం గూర్చి, జాతీయకరణ గూర్చి, ప్రైవేట్‌రంగం గూర్చి 1956 లోక్‌సభలో →

మాట్లాడుతూ అన్నారు. ఆయన ధోరణి అప్పటి మన పాలకవర్గ ధోరణి. వారికి వలస పాలకులను, వలస పెట్టుబడిని వ్యతిరేకించాలి. స్వంత కాళ్ళపై నిలబడగలిగే శక్తి ఇంకా రాలేదు. ఊతం కావాలి. ప్రభుత్వం ప్రజల నుండి పన్నుల ద్వారా వసూలు చేసిన డబ్బును తాము ఎదగడానికి ఉపయోగించాలి. అందుకు అనుగుణమైన సిద్ధాంతం, ఆచరణ ఆ రోజు కావలసివచ్చింది. అందుకే ప్రభుత్వరంగం మౌలిక సదుపాయరంగ పరిశ్రమలను నిర్మించడానికి సృష్టించాలని భావించారు. అంటే ప్రజల సొమ్ము అనే పాలను మధిస్తే వచ్చే మీగడను, వెన్నను వారు ఆరగిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వరంగం నెహ్రూ చెప్పినట్లుగా సోషలిస్టు తరహా సమాజ నిర్మాణానికి ఉపయోగపడేది కాదు. లేదా వామపక్షం లోనే బలమైన గండి ఈ ప్రభుత్వరంగం ఆవిర్భావం కల్గించగలిగింది. ఒక బలమయిన సెక్షన్ నెహ్రూ జాతీయ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహిన్నా సోషలిజం నిర్మించ బూనుకున్నారంటూ భ్రమలకు లోనై వామపక్ష విచ్ఛిన్నానికి నాంది పలికింది. వాస్తవానికి సోషలిజానికి, ప్రభుత్వరంగానికి ఎలాంటి సంబంధం లేదు. స్టేట్ క్యాపిటలిజానికి లేదా ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానానికి ఉపకరించే ఆర్థిక యంత్రాంగం ప్రభుత్వరంగం. ఇది దేశంలో పెట్టుబడిదారీ విధానాభివృద్ధికి దోహదం చెయ్యడానికి ఆవిర్భవించింది. అయితే నాటికి, నేటికి ఒక అభివృద్ధికర అంశం దీనిలో ఇమిడివుంది. నాడు విదేశీ పెట్టుబడికి వ్యతిరేకంగా వుండి ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడింది. వాస్తవానికి పారిశ్రామిక ప్రపంచంలో భారతదేశానికి స్థానం కల్గటం ప్రభుత్వరంగ పుణ్యం వల్లనని గమనించాలి. ప్రస్తుత పారిశ్రామికాభివృద్ధికి పునాది ప్రభుత్వరంగం. పునాదివల్ల ఏర్పడిన ప్రస్తుత 25 కోట్ల మార్కెట్ మళ్ళీ విదేశీ పాలకులను, విదేశీ పెట్టుబడిని పూరిస్తున్నది. నేటికి ఆర్థిక స్వావలంబన కాపాడుకోవాలంటే, ఆ పునాది ఇంకా బలపడటం అవసరం. నేటి పాలకవర్గానికి సైతం దాని ప్రయోజనాలను కాపాడుకోవాలన్నా, నయారూపాలలో కొనసాగుతున్న దోపిడీని ఎదుర్కోవాలన్నా, నయారూపాలలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారులను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నా నేటికి ప్రభుత్వరంగ ప్రాధాన్యత వుంది. దాని అవసరం గతం కన్నా మరింత అధికంగా వుంది. అయితే బలహీనతలను గుర్తించటానికి మొత్తం ప్రభుత్వరంగ ఆచరణను సమీక్షించి, వాటిని రూపుమాపటానికి చర్యలను తీసుకోవటం ద్వారా బలపర్చాలి.

బలహీనతలను అన్నింటిని అధ్యయనం చేస్తేనే వాటి ప్రాధాన్యతను, బలహీనతలను మనం గ్రహించటానికి వీలవుతుంది. దురదృష్టవశాత్తూ రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల గుర్చి సమగ్ర సమాచారం లభ్యం కావటం లేదు. సమాచారం లభ్యమయిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల తీరుతెన్నులను పరిశీలిద్దాం.

1995-96 పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ లెక్కల ప్రకారం 243 ప్రభుత్వరంగ పరిశ్రమలు వున్నాయి. దానిలో 1,78,628 కోట్ల పెట్టుబడి వుంది. దానిలో 20,51,000 కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. 1995-96 సంవత్సరం మొత్తం రెండు ప్రభుత్వరంగ సంస్థల టర్నోవర్ 1,87,355 కోట్ల రూపాయలు వుంది.

మొత్తం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ31-3-96 నాటికి 243 నిర్మాణంలో వున్నవి. 4, మాన్యుఫాక్చరింగ్ రంగంలోవున్న పరిశ్రమలు 165, సర్వీసురంగంలో వున్న పరిశ్రమలు 74 ఉన్నాయి. మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలోని 165 పరిశ్రమలతో ఉక్కురంగంలో 9, మూలకాలు-ఖనిజాలు-13, బొగ్గు-లిగ్నైట్-9, పవర్-4, పెట్రోలియంలో-14, ఎరువులలో-8, రసాయనాలు-మందులు-21, భారీ ఇంజనీరింగ్-15, మధ్య-తేలికపాటి ఇంజనీరింగ్-23, రవాణా యంత్రసామగ్రి-12,

'నవరత్నాల'లో ఒకటయిన 'భెల్' తయారు చేసిన 15 మె.వా. జనరేటర్



ప్రభుత్వం కమ్యూనికేషన్ ప్రాధాన్యత గమనించి స్వాతంత్ర్యానంతరం ఒక సంవత్సరంలోనే 1948లో ప్రథమ ప్రభుత్వరంగ సంస్థ ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ (ఐ.టి.ఐ.)ను ఆరంభించినప్పటినుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధ్వర్యంలో ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించాయి. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను మాత్రమే పేర్కొనటం జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరును, 50 సంవత్సరాల స్వతంత్ర పాలన కాలంలో వాటి అభివృద్ధి,

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

NATIONAL OPEN SCHOOL వారి

ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్

గ్రూపులు: M.P.C., Bi.P.C., M.Bi.P.C., C.E.C., H.E.C., M.E.C.,
కేవలం 5 పేపర్లు మాత్రమే. అర్హత: ఎస్.ఎస్.సి. పాస్

పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ప్రత్యేక అవకాశం మీరు ఒకటిన్నర సంవత్సరంలోనే ఇంటర్ మీడియట్ పూర్తి చేయవచ్చు.

హాస్టల్ వసతి కలదు.
పోస్టల్ కోచింగ్ కలదు.
ప్రతి విద్యార్థికి ప్రింటెడ్ మెటీరియల్

పూర్తి వివరాలకు: **అడ్మిషన్లు జరుగుచున్నవి.**

నేషనల్ ఇంటర్మీడియట్ కాలేజి

17/225, తిప్పరాజువారివీధి, నెల్లూరు - 524 001

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

బాసంగి గ్రామ పంచాయతీ

శ్రీమతి పోల లక్ష్మి, సర్పంచ్

శ్రీమతి మూడడ్ల రామలక్ష్మి, ఉప సర్పంచ్

సభ్యులు

శ్రీ గేదెల భగవన్నాయుడు — శ్రీ పోల సత్యంనాయుడు
శ్రీమతి నల్ల పార్వతమ్మ — శ్రీ మర్రాపు వెంకటనాయుడు
శ్రీ మండంగి లక్ష్మణ — శ్రీ గుండ్రెడ్డి చిన్నం నాయుడు

మా విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

నూతన విద్యా ప్రమాణాలకు నూరు శాతం ఫలితాలు

ఒకే సం॥లో ఇంటర్మీడియట్

గ్రూపులు : M.P.C., BI.P.C., M.Bi.P.C., C.E.C., H.E.C., M.E.C., కేవలం 5 పేపర్లు మాత్రమే అర్హత : S.S.C.పాస్.

పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ప్రత్యేక అవకాశం మీరు ఒకటిన్నర సం॥లోనే ఇంటర్ మీడియట్ పూర్తి చేయవచ్చు.

హాస్టల్ వసతి కలదు.
పోస్టల్ కోచింగ్ కలదు.
ప్రతి విద్యార్థికి ప్రింటెడ్ మెటీరియల్

పూర్తి వివరములకు : **అడ్మిషన్లు జరుగుచున్నవి**

కారుణ్యా ఇంటర్మీడియట్ కాలేజీ

17/613, చాకలి వీధి, వి.పి.సి. సెంటర్, నెల్లూరు-1.

స్వతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఫోన్స్-21503, 21908

శ్రీ ధనలక్ష్మి ఎంటర్‌ప్రైజస్

ఫ్యాన్సీ అండ్ స్టేషనరీ, గవర్నమెంట్ సప్లయర్సు,
ఎ.వేమవరం, అమలాపురం మండలం-తూ॥గో॥జిల్లా.
ప్రొ॥ జి.యు.వి.ప్రసాద్

శుభాకాంక్షలతో

శ్రీ ఎ.వి.సుబ్బారావు

డివిజనల్ పౌరసంబంధాల అధికారి
పెద్దాపురం-533437, తూ॥గో॥జిల్లా.

BHAVANI AGENCIES

111-153-1, C.T.M. Road, Near RTC Bus Stand,
Opp. Ganesh Hotel, Madanapalle-517 325, Chittoor Dist (A.P.)

H.O. Podili — **B.O. Madanapalle**
STD. 08571 — Office. 63074, Res. 61051

Pro: P.V.Radha Krishna Murthy

Distributors : **Seeds**

mahyco® Jalne (Maharashtra)

Century Seeds Pvt. Ltd. Delhi

IBM MAINFRAMES TRAINING with 100% Abroad Placements

GLOBAL SOFTWARE SERVICES & CONSULTANTS
(IN PACE WITH THE TECHNOLOGY)

TISL EDUCATION

★ MS COBOL, OS/2, VA COBOL	★ 2 Months Duration, 24 Hrs. Lab Facility.
★ DB 2, CICS, MVS, VSAM	★ Exhaustive Course Material.
★ JCL, Y2K TOOLS	★ 1 Student 1 Computer.

B.Techs. & MCAs solicited – RUSH FOR REGISTRATION
1 week Training on **ORIGINAL MAINFRAME (ES9000)** at Hyderabad

THIRTY PLUS WERE PLACED IN U.S.A. by GLOBAL in one month

Courses conducted at our Franchisee's Premises, drop in for details at :

VINGS TECH 48-9-1, 1st Floor, Sreemukha Titan Showroom Complex, Dwarakanagar Visakhapatnam - 16, Tel : 595368, 560747

Offers ★ One year PGDCA ★ Oracle 7.3 with Developer 2000 ★ Visual Basic 5.0 ★ VC++ (5.0) ★ One month Part Time Computer Awareness Programme for all Age Groups (Students, Housewives & Professionals)

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

బాణాపురం గ్రామ పంచాయతీ

ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా

పి. పాండురంగారావు
సర్పంచ్

సర్పంచ్ః పాల్వాయి పాండురంగారావు

ఉపసర్పంచ్ః తేజావత్ లీలావతి (9వ వార్డు)

కారంగి లక్ష్మయ్య	- 6వ వార్డు
వత్సవాయి సైదులు	- 1వ వార్డు
మరికంటి పిచ్చయ్య	- 2వ వార్డు
చిర్రా లింగయ్య	- 3వ వార్డు
తునికిపాటి లక్ష్మీకాంతం	- 4వ వార్డు
ముడుసు చటారయ్య	- 5వ వార్డు
ధారా స్వరాజ్యం	- 7వ వార్డు
మర్రి రత్తయ్య	- 8వ వార్డు
మరికంటి నాగేశ్వరరావు	- 10వ వార్డు
నెల్లూరు హనుమంతరావు	- 11వ వార్డు

ఫోన్ : 71591

స్వాతంత్ర్య సముపార్జనకై అసువులు బాసిన
అమరవీరులందరికీ మా లాల్ సలామ్

ధరణి చిట్‌ఫండ్స్

5-151/ఎ, మధిర రోడ్డు
వైరా, ఖమ్మం జిల్లా

మా అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న
ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

"ప్రగతిపథంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ - వైరా"

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, వైరా, ఖమ్మం జిల్లా.

సంక్షిప్త నివేదిక

(1) వ్యవసాయ మార్కెట్ కమిటీ, వైరా ది.13-8-1993న మధిర మార్కెట్ కమిటీ నుండి విడిపోయి ప్రత్యేక మార్కెట్ కమిటీగా ఏర్పడి పనిచేయుచున్నది.

(2) వ్యవసాయ మార్కెట్ కమిటీ వైరాకు 9.32 కుంటల స్థలము సేకరించి రైతులకు అమ్మకములు, కొనుగోళ్ళు చేయుటకు తగిన వసతులు ఏర్పాటు చేసినాము.

(3) మార్కెట్ కమిటీ గోదాములో రైతుబంధు కార్డుల ద్వారా గత మూడు సంవత్సరముల నుండి రైతులకు ఋణ సౌకర్యములు కల్పించబడుచున్నవి.

(4) మార్కెట్ కమిటీ వైరా పరిధిలో రైతుల సౌకర్యార్థము ఈ క్రింది విధముగా లింకురోడ్లు, నిర్మించినాము. ఇంకను భవిష్యత్తులో లింకురోడ్ల నిర్మాణము చేయగలము.

1. నారపనేనిపల్లి నుండి ముసలిమడుగు రు.5.12 లక్షలు
2. కొత్త వెంకటగిరి నుండి బిల్లుపాడు - రు. 6.42 లక్షలు

(5) మార్కెట్ కమిటీ వైరాగా ఏర్పడిన నాటినుండి వచ్చిన ఆదాయ వివరములు :

(1) 1993-94 (13-8-93 నుండి) : 10.66 లక్షలు
(2) 1994-95 : 22.93 లక్షలు (3) 1995-96 : 31.81 లక్షలు
(4) 1996-97 : 30.89 లక్షలు

ఇంకను ఆదాయం పెంచుటకు శాయశక్తులా కృషి చేయుచున్నాము.

రైతులు మార్కెట్ కమిటీ, వైరా యార్డులో సరకులను అమ్మినవెంటనే మార్కెట్ కమిటీ ముద్రగల తక్‌పట్టీలను తప్పనిసరిగా తీసుకొనవలెను. తెల్లకాగితము చిట్టీలను తీసుకొనరాదు.

మార్కెట్ యార్డులో మీ సరకులు బహిరంగ వేలము పాటలో అమ్ముటవలన పోటీ ఏర్పడి అధిక ధర లభించును మరియు రైతులకు లాభము చేకూరును.

శ్రీ నారా చంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు
రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామాత్యులు

మీ సరకులకు మార్కెట్ యార్డులో సరైన ధర లభించని యెడల మార్కెట్ గోడౌనులలో నిలువ ఉంచుకొను సౌకర్యము కలదు.

మార్కెట్ యార్డులో అమ్మకములు, కొనుగోలు జరుగునప్పుడు ఎలాంటి అవకతవకలు జరగకుండా మార్కెట్ కమిటీ కార్యదర్శిగారు మరియు ఇతర సిబ్బంది పర్యవేక్షణలో యుండును.

రైతులు తమ సరకును వైరా మార్కెట్ యార్డుకు అమ్మకమునకు తెచ్చిన యెడల అట్టి సరకుకు సరియైన ధర రానియెడల మార్కెట్ గోడౌనులో పెట్టుకొని అట్టి సరకు విలువలో 75% చొప్పున రూ. 5000/- నుండి 50,000/- వరకు ఋణము పొందవచ్చును.

కావున రైతు సోదరులందరు రైతుబంధు పథకమును సద్వినియోగపరుచుకోవలసినదిగా కోరుచున్నాము.

కె.బాబు, కార్యదర్శి/ పర్సన్- ఇన్‌ఛార్జి
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, వైరా - 507 165.

వినియోగ సరకులు-13, వ్యవసాయధారిత పరిశ్రమలు-4, టెక్స్‌టైల్-14 ఉన్నాయి. ఇక సర్వీసు రంగంలో ట్రేడింగ్-మార్కెటింగ్ సర్వీసులలో-18 రవాణా సర్వీసులలో-9, కాంట్రాక్టు-నిర్మాణ సర్వీసులలో-టెక్నికల్ కన్సల్టెన్సీ సర్వీసులలో-13, టూరిస్టు సర్వీసులలో-9, ఫైనాన్షియల్ సర్వీసులలో-7, టెలి కమ్యూనికేషన్స్ సర్వీసు సెక్షన్లలో-6 ఉన్నాయి.

ప్రభుత్వరంగ సంస్థలు అనగానే డిపార్ట్‌మెంట్స్ ద్వారా నిర్వహించబడుతున్న ప్రభుత్వరంగ సంస్థలను మినహాయించుతున్నారు. అది సరి అయింది కాదు. అది ప్రైవేటురంగం చేతుల్లో లేవు. పైగా దేశాభివృద్ధికి తోడ్పడుతున్నాయి. ఆర్డినెన్స్ దేశంలో రెండవ పెద్ద పరిశ్రమ. ఇది 39 ఉత్పత్తి యూనిట్లను కలిగివుంది. 1,70,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ ఉత్పత్తి యూనిట్లలో బూట్ల నుండి ఆయుధాల వరకు అన్నీ ఉత్పత్తిచేస్తారు.

భీమారంగం ప్రభుత్వరంగమే. మొత్తం వ్యక్తిగత, గ్రూపు, పెన్షన్ స్కీమ్‌లద్వారా వసూలు చేస్తున్న ప్రీమియం 16,250 కోట్ల రూపాయలు. పై తరగతులవారిగానే మొత్తం జీవితభీమారంగం కవర్‌చేసిన వారు 1,38,40,000 పాలసీదారులు వున్నారు. గ్రూపువారీగా జీవితభీమా కవర్ అయినవారు 13,93,000 మంది వున్నారు. ఇంతవరకు నూతనంగా ప్రవేశపెట్టిన వ్యక్తిగత పెన్షన్ ప్లానులు అమ్ముడు పోయినవి 1,77,000 మంది ఉన్నాయి.

బొగ్గురంగం తీసుకొండి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి 57 బొగ్గుగనులు వుండేవి. నేడు అవి 502 గనులకు పెరిగాయి. వాటిని ఉపయోగించే 16 ప్లాంటులు, ఒక కోల్ కార్బనైజేషన్ ప్లాంట్ కూడా వుంది. 50 సంవత్సరం స్వాతంత్ర్యకాలంలో ప్రభుత్వరంగ సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ కృషివల్ల 1953లో 27వ స్థానంలో వున్న భారతదేశం నేడు బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచంలో మూడవస్థానంలో వుంది. ప్రథమ, ద్వితీయస్థానాలు చైనా, అమెరికాలవి.

స్వాతంత్ర్యం వచ్చేనాటికి 1,300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఈ 50 సంవత్సరాల ప్రభుత్వరంగ పరిశ్రమల కృషివల్ల 85,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్ధ్యం మనకు వుంది.

ప్రభుత్వరంగం-ప్రస్తుత స్థితి:

అయితే ప్రభుత్వరంగ లాభాల రేటు సంతృప్తిగా లేదనేది వాస్తవం. 1991-92 మొత్తం ప్రభుత్వరంగం యొక్క లాభాలు మొత్తం పెట్టుబడిపైన కేవలం 2 శాతం మాత్రమే. వుంది. 1992-93లో కేంద్ర ప్రభుత్వరంగ సర్వే ప్రకారం మొత్తం పెట్టుబడి రు. 1,46,971 కోట్లు. వివిధ పన్నులరూపేణా ప్రభుత్వానికి చెల్లించిన మొత్తం రు.22,087 కోట్లు. ఆ సంవత్సరం 131 సంస్థలు రు. 7,346 కోట్ల లాభాన్ని ఆర్జించగా మరో 104 సంస్థల నష్టం రు. 3,951కోట్లు. ప్రభుత్వరంగ సంస్థలలో 21.37 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు.

1995-96లో 156 ప్రభుత్వరంగ సంస్థలు లాభాలు గడించాయి. దానిలో 85 పరిశ్రమలు డివిడెండ్ ప్రకటించాయి.

-269 ప్రభుత్వరంగ సంస్థల్లో 87 సంస్థలల్లో దాని పెట్టుబడి లేదా ఈక్విటీ దానిలో పేరుకుపోయిన నష్టాల మూలంగా కొట్టుకుపోయినది. 1996 ఆఖరునాటికి పేరుకుపోయిన నష్టాలు రు.19,618 కోట్లు అని కాగ్ రిపోర్టు.

-59 ప్రభుత్వరంగ పరిశ్రమలను బి.ఐ.ఎఫ్.ఆర్. పరిశీలనకు పంపడం జరిగింది. -కాగ్ రిపోర్టు ప్రకారం 156 ప్రభుత్వరంగ సంస్థల మొత్తం లాభం 19,970 కోట్లు. లాభాల్లో 62 శాతం నియంత్రిత ధరల విధానం అమలు చెయ్యబడుతున్న ఆయిల్, పవర్, కమ్యూనికేషన్స్, బొగ్గు, ఎరువులు, భీమారంగం నుండి వచ్చాయి.

-1995-96లో కాగ్ ప్రకారం ప్రకటించిన ప్రభుత్వరంగ డివిడెండ్లు రు.2,225 కోట్లు. ఈ డివిడెండ్ రు. 58,532 కోట్ల ఈక్విటీ మీద వచ్చింది. అంటే 3.8 శాతం వచ్చిందన్న మాట.

మారిన పరిస్థితి-ప్రభుత్వరంగంపై వైఖరి

ఇంకా బోలెడంత సమాచారం వుంది ఇవ్వవచ్చు. ప్రధానంగా పాలకవర్గ మీడియా నష్టాలకు ప్రత్యామ్నాయ రూపంగానూ ప్రభుత్వరంగాన్ని, సోమరిపోతులుగా ప్రభుత్వరంగ కార్మికులను చిత్రీకరిస్తున్నది. ప్రభుత్వరంగాన్ని నాశనం చేయదల్చుకొంది. అందుకు కుక్కను చంపాలంటే పిచ్చికుక్కగా ప్రచారం చెయ్యాలి. అందుకే ఇదంతా చేస్తోంది. ప్లాన్ ప్రకారం ప్రభుత్వరంగ విధ్వంసానికి పాలకవర్గం పూనుకొంటోంది. ప్లాన్, వత్తాసు ప్రపంచబ్యాంక్, ఐ.ఎం.ఎఫ్. అందజేస్తోంది. ఊతం సామ్రాజ్యవాద పెట్టుబడి కలుగచేస్తోంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఆర్థిక పోరాట రూపంగా ప్రభుత్వరంగం ఆవిర్భవించింది. పురిటిలోనే చంపెయ్యాలని ఆనాడు శతథా ప్రయత్నించింది. సాధ్యంకాలేదు. తండ్రి చనిపోయినా వర్వాలేదు మేనమామ వుండాలన్నట్లుగా ఆనాడు మనను సోవియట్ యూనియన్ మన మీద జరిగిన అన్ని ప్రత్యక్ష, పరోక్ష, ఆర్థిక, రాజకీయదాడులన్నింటికీ కాపుకాసి కాపాడింది. ఆ మేనమామ నేడు లేకుండాపోయారు. దేశంలోనే సామ్రాజ్యవాద పెట్టుబడికి అనుకూలశక్తులు ఆవిర్భవించాయి. అంతర్జాతీయంగా అనుకూల పరిస్థితులు కలిగాయి. మళ్ళీ ప్రభుత్వరంగం మీద దాడి ఆరంభమయింది.

ఆర్థిక సార్వభౌమత్వానికి ఆలంబనంగా వున్న ప్రభుత్వరంగాన్ని విస్తృత ప్రజా చైతన్యం కూడగట్టి కాపాడుకోవల్సిన బాధ్యత నేడు కార్మిక, శ్రామికరంగంపై వుంది. వాటి ప్రయోజనాలను కాపాడే వామపక్ష ఉద్యమంపై వుంది. అందుకోసం విస్తృత ప్రాతిపదికపై విశాల వేదికను నిర్మించి కాపాడుకోవాల్సి ఉంటుంది.

ఇలా దాడులు జరుగుతున్న స్థితిలో కూడా 1991-92లో మొత్తం పెట్టుబడిపై 2 శాతం మాత్రమే లాభం వచ్చిన ప్రభుత్వరంగం 1995-96 నాటికి 5.68 శాతం లాభాలు రావటం గమనించదగిన విషయం. అంతే కాదు సంతోషించదగిన విషయం. క్రమంగా మొత్తం ప్రభుత్వరంగాన్ని నూతన ఆర్థిక విధానాల అమలు ఆరంభమయి నప్పటినుండి గమనించనప్పటికి ఒక విషయం బోధపడుతుంది. ప్రభుత్వరంగం పోటీకి తయారవుతున్నది. నిలదొక్కుకోవటానికి కృషి చేస్తున్నది. 1992-93లో 131 సంస్థలు లాభాలు ఆర్జించితే 1995-96లో 156 సంస్థలు, 1996-97వ సంవత్సరంలో 161 సంస్థలు లాభాలను ఆర్జించటం ఆరంభించాయి. అంటే క్రమంగా లాభాలను ఆర్జించే ప్రభుత్వరంగ సంస్థలు పెరుగుతున్నాయన్నమాట. లాభాలు కూడా పెరుగుతున్నాయి అనేది గమనించాలి. అలా లాభాలు పెరగటం వల్లనే మొత్తం పెట్టుబడి

వివాహాది శుభకార్యాలకు ప్రసిద్ధి దేవస్థానం

శ్రీ కృష్ణావతార మహోత్సవములు

26.8.97 నుండి 1.9.97 వరకు జరుగును.

మేనేజర్ : ఎ. విద్యార్థి

ఇట్లు :-
వంశపారంపర్య ధర్మకర్తలు
ఆనం వివేకానందరెడ్డి
ఆనం చంద్రశేఖరరెడ్డి
మన్నం లక్ష్మీనాథరెడ్డి
తుమ్మల సుబ్బారెడ్డి
మజ్జిగి చంద్రమౌళిరెడ్డి

శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం

మూలాపేట-నెల్లూరు-524003

50 సంవత్సరాల స్వాతంత్ర్య
స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

శ్రీ వేణుగోపాల్‌స్వామి కాలేజీ

With Best Complements 15th INDIPENDENCE DAY

ANAM VIVEKANANDA REDDY
V.R.INSTITUTE OF POST - GRADUATION STUDIES
V.R. INSTITUTE OF ADVANCE STUDIES
V.R.CHILDREN'S ACADEMY, NELLORE.

వచ్చే లాభాలు 1991-92లో వున్న 2 శాతం నుండి 1995-96 నాటికి 5.68 శాతానికి పెరిగింది.

పెరుగుదల ముఖ్యంగా మౌలిక నదుపాయ రంగ పరిశ్రమలలో బాగా ఉంది. ఎంతగా ఉందంటే 9 ప్రభుత్వరంగ సంస్థలను ఎన్నుకొని వాటిని ప్రపంచ మొనగాళ్ళుగా తయారు చెయ్యటానికి కృషి చేస్తారంట. వాటికి "నవరత్నాలు" అని పేరుపెట్టారు. వీటి ఆచరణ చూసినా ప్రభుత్వరంగ శక్తిద్యోతకమవుతుంది.

ఉదాహరణకు నవరత్న బి.హెచ్.ఇ.ఎల్.ను చూడండి బి.హెచ్.ఇ.ఎల్. మొదట 50 దశకంలో భోపాల్ యూనిట్ నిర్మించింది. 60వ దశకంలో హరిద్వార్, హైదరాబాద్, తిరుచ్చిలలో ప్లాంట్లను నిర్మించింది. ప్రస్తుతం బి.హెచ్.ఇ.ఎల్. 14 మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను కలిగివుంది. 9 సర్వీసు సెంటర్లు, 4 ప్రాంతీయ సెంటర్లు కలిగివుంది. 30 ఉత్పత్తిరకాలకు చెందిన 180 రకాల ఉత్పత్తులను తయారుచేస్తుంది. ఇది పవర్, పరిశ్రమ, రవాణా, రైల్వేలు, ట్రాన్స్‌మిషన్, ఆయిల్, గ్యాస్, టెలికం, రక్షణ, సంప్రదాయేతర ఇంధన వనరులకు సంబంధించిన ఉత్పత్తులను తయారుచేస్తోంది. 1971-72 నుండి నికరంగా లాభాలను ఆర్జిస్తున్నది. 1976-77నుండి డివిడెండ్‌లను చెల్లిస్తున్నది. 1996-97లో దాని టర్నోవర్ రు.5,739 కోట్లు. పన్ను కట్టటానికి పూర్వం దాని లాభం రు.865 కోట్లు. భారతదేశంలో ఉన్న 85,000 మె.వా. ఉత్పత్తి సామర్థ్యంలో 65 శాతం దానిదే. అమెరికా, న్యూజిలాండ్‌లతో సహా 52 దేశాలకు దాని ఉత్పత్తులు ఎగుమతి చెయ్యబడ్డాయి. 65,000 మంది నిపుణులయిన కార్మికులు గల యూనిట్ బి.హెచ్.ఇ.ఎల్.

ఇదిగాక మరో అయిదు ఆయిల్ రంగానికి సంబంధించిన 'నవరత్నాలు' ఒకటి విద్యుత్‌రంగానికి, మరొకటి బొగ్గు రంగానికి సంబంధించిన నవరత్నాలు ఉన్నాయి.

వీటి ఆచరణ ఏమిటో తెలియచేస్తుంది. వీటిలో ఇమిడివున్న అపారమైనటువంటి శక్తి యుక్తులను తెలియజేస్తున్నాయి. వీటి అనుభవాన్ని అధ్యయనం చేసే తెలిసే ప్రధాన విషయాలు రెండు ఒకటి, విస్తృతమైన, నిజమయిన అటానమి కలిగివుండటం. రెండు, నిత్యం రాజకీయ, అధికార్ల జోక్యం లేకుండా ఉండటం. పార్లమెంట్, ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలను ఏర్పర్చి దాని పరిధిలో స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం యాజమాన్యాలకు ఇవ్వాలి. అప్పుడే దానిలో శక్తియుక్తులు బహిర్గతమవుతాయి. ప్రభుత్వం సామాజిక బాధ్యతగా భావించి నియంత్రిత ధరను నిర్ణయించి, ఉత్పత్తి ఖర్చులకన్నా తక్కువ ధరకే అమ్మించి, లాభనష్టాలకు ప్రభుత్వరంగాన్ని, సంస్థని బాధ్యత వహించమనటం అన్యాయం. ఉదాహరణకు ఐ.డి.పి.ఎల్. సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వ ఆదేశానుసారం అతిచౌకగా మందులను సప్లై చేసింది. దాని నష్టాలకు ప్రభుత్వరంగ సంస్థ ఎలా బాధ్యత వహించాలి. ఎందుకు బాధ్యత వహించాలి.

అభివృద్ధి చెందిన దేశాలలో సైతం నేటికీ ప్రభుత్వరంగ సంస్థలు ఉన్నాయి. ప్రధాన సామాజిక బాధ్యత నిర్వహించాల్సిన రంగంలోనే అవి ఉన్నాయి. వాటికి సంపూర్ణ అటానమి యిచ్చి నిర్వహిస్తున్నారు. అంతేకాదు, మనలాంటి దేశాలలో ఇంతవరకూ ఎస్.సి., ఎస్.టి.లాంటి సామాజికంగా వెనుకబడిన వర్గాలను బాధ్యతగా గుర్తించి సామాజిక న్యాయం, వారికి రిజర్వేషన్ల ద్వారా ఈ రంగంలో కల్పించటం వల్ల ఒక మేరకైనా కృషి చేయడం జరిగింది. ప్రైవేటురంగం ఆ బాధ్యత నిర్వహించదు. పాలకవర్గం, వారి రాజకీయ ప్రతినిధులు వివిధ మార్గాలద్వారా ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చెయ్యడానికి త్వరితపడుతున్నారు. ఆ ప్రక్రియలో వారు ఎన్నుకున్న ప్రధాన సాధనం పెట్టుబడి ఉపసంహరణ. పెట్టుబడి ఉపసంహరణద్వారా వచ్చే మొత్తాన్ని ఆ రంగ అభివృద్ధికి ఉపయోగించుతామని ముందుగా చెప్పారు. కాని ద్రవ్యలోటు తగ్గించటానికి దానిని ఒక మార్గంగా ఎంచుకొన్నారు. మనీ మార్కెట్‌లో అది చౌకగా వాటి షేర్లను అమ్మటానికి ప్రయత్నం చేస్తున్నారు. 1991-92లో రెండు దఫాలుగా ప్రభుత్వరంగ ఈక్విటీలు అమ్మగా రు.3,038 కోట్లు వచ్చింది. మార్కెట్ ధరకన్నా అతి తక్కువగా అమ్మటంవల్ల రు.3,342 కోట్ల నష్టం వచ్చిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టులో చెప్పారు. గత రెండు సంవత్సరాలు రు.5,000 కోట్ల షేర్ల అమ్మకం ద్వారా సాధించాలని భావించారు. కాని మూడు అంకెలను కూడా దాటలేకపోయారు. వాటికి డిమాండ్ లేక కాదు. అతిచౌకగా వాటిని కొట్టెయ్యడానికే ఒక ఎత్తుగడగా ఇది ఉపయోగిస్తున్నారు. మంచి లాభాలు వస్తున్న సంస్థలలో షేర్లను కొనటం జరుగుతూ ఉంది.

ప్రభుత్వరంగం యొక్క ఆవశ్యకత

50 సంవత్సరాల క్రిందట పాలకవర్గమే నేటి పాలకవర్గం. నాడు అది బాల్యావస్థలో వుంది. దానికి అండ అవసరం. అందుకు ప్రజల సొమ్మును ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పెట్టుబడిదారీ పద్ధతుల ద్వారా తమ పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి కావడానికి ప్రభుత్వరంగం రూపంలో సహాయం తీసుకొన్నారు. తల్లిపాలుతాగి తల్లి పాలిండ్లను తన్నినట్లుగా వాటి అవసరం తీరిపోయిందని భావిస్తున్నారు. అప్పట్లో పదుల కోట్లలో ఈ బడా వర్గం పెట్టుబడి నేడు వేలాది కోట్లకు పెరిగింది. ఇదంతా ప్రభుత్వ పెట్టుబడిదారీ విధాన ఫలితమే. సోషలిస్టు ఫలితమని ఎవరైనా అంటే పిచ్చోడని జమ కట్టాల్సిందే. ప్లాన్ ప్రకారం మార్కెట్ వ్యవస్థ ఫలితమే. కాని ప్లాన్ ప్రకారం సామాజికాభివృద్ధి ఫలితం కాదు. అయినా ప్రపంచ ప్రఖ్యాత బహుళజాతి కార్పొరేషన్ల ముందు మన కార్పొరేట్లు సూర్యుడిముందు దివిటీలే. నేటికి ఆ సామ్రాజ్యవాద పెట్టుబడి రూపాలయిన బహుళజాతి కార్పొరేషన్ల నుండి మన బడా పెట్టుబడిదారులు తమ ప్రయోజనాలను కాపాడుకోవాలంటే ప్రజల శ్రమ ఫలాన్ని పాలుగా యిచ్చే ప్రభుత్వరంగ అవసరం నేటికీ దానికి వుంది. అందుకే బొంబాయి క్లబ్ ఆ నివేదిక ఏర్పరచుకొని భారత పెట్టుబడిదారీ వర్గం వారి నుండి రక్షణ కోరుతోంది. టాటా, బిర్లాలాంటి కుటుంబాలు, రిలయన్స్ వారు సైతం వీటి పోటీనుండి తట్టుకోవడానికి తగు చర్యలు తీసుకోక తప్పటం లేదు.

అందువల్ల నేటికీ ఆర్థిక సార్వభౌమత్వం కాపాడబడాలంటే ప్రభుత్వరంగ అవసరం ఎంతైనా ఉంది. ఆర్థిక సార్వభౌమత్వ వేదిక విస్తృతమైంది. దాని క్రిందికి వివిధ వర్గాల ప్రజానీకాన్ని కూడగట్టడం నేటి శ్రమజీవుల కర్తవ్యం, వామపక్షాల కార్యక్రమంగా ఉండాలి.

జి. యశోద (సర్పంచ్)

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

యడవల్లి గ్రామ పంచాయతీ

ముదిగొండ మండలం, ఖమ్మంజిల్లా.

సర్పంచ్ : గుంజలూరి యశోద (సి.పి.ఎం.)	ఉప సర్పంచ్ : కొనేకంచి మోహన్‌రావు (సి.పి.ఎం.)

సభ్యులు:

షేక్ మౌలానా
మొండితోక వెంకన్న
చిర్కుపల్లి యల్లమ్మ
దొంతగాని నర్సమ్మ
వల్లాల లచ్చమ్మ
పాతత్తి పుల్లయ్య
ఎరకాల వెంకటయ్య
చెర్కుపల్లి రాములు
మొండితోక నర్సయ్య

* యడవల్లి గ్రామంలో కొన్నిచోట్ల మరియు కాల్వలు తీసుకొనుటకు నిర్ణయించుకొన్నాము * యడవల్లి గ్రామంనకు బస్సు సౌకర్యం కొరకు జన్మభూమి ద్వారా రోడ్డు మరమ్మతులు చేయించుకున్నాము *తల్లంపాడు వరకు రోడ్డుమరమ్మతులు పోయిట పూర్తియింది. *యడవల్లి చివర నుండి గ్రామంలో మెయిన్ బజార్ పూర్తి అయినది * చెర్వు కట్ట బజారు నుండి యడవల్లి ప్రాథమిక పాఠశాల వరకు రోడ్డు పని పూర్తి అయినది. * 39వ సర్వే నంబర్ పొలంలో గల రోడ్డు చేయించుట పూర్తి అయినది. *యడవల్లి లక్ష్మీపురం గ్రామం నుండి ముదిగొండ ప్రజల సౌకర్యార్థ వెళ్ళుటకు ఊటవాగు దగ్గరకు పూర్తి అయినది. *యడవల్లి ప్రాథమిక పాఠశాలలో పిల్లలు ఇబ్బందులు పడుచుండగా వారి కొరకు ఆవరణలో రేకులషెడ్ నిర్మించియున్నాము.

మొదలుపెట్టబోవు పనులు: * యడవల్లి బ్రిడ్జిదగ్గర నుండి తల్లంపాడు రోడ్డు వరకు రెండు ప్రక్కల మురికి కాల్వలు నిర్మించుటకు జన్మభూమిలో నిర్ణయించియున్నాము. *యడవల్లి గ్రామ ఎస్.సి. కాలనీలో మురికి కాల్వలు నిర్మించుటకు నిర్ణయించుకున్నాము. *ధనియాల గూడెం మెయిన్ బజార్ మురికి కాల్వలు కట్టుట.

ఇట్లు : **జి. యశోద**, యడవల్లిగ్రామ సర్పంచ్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో



శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



ఎస్.వి.ఎస్.ఎస్.ఆర్.సోమయాజులు,
అధ్యక్షులు

జ్యేష్ఠ రమేష్‌బాబు
ఎం.ఎల్.ఎ.

రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలో పేద ప్రజల సమస్యలు తన సమస్యగా భావించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకువచ్చి శ్రీనారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ రాష్ట్రం మరింత ముందంజవేయాలని, అదే విధంగా మన ముఖ్యమంత్రి అతిచిన్న వయస్సులో జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర వహిస్తు భారతదేశ ప్రజల మనస్సును ఆకట్టుకున్న మన ముఖ్యమంత్రి రాష్ట్రంలో జన్మభూమి ఉద్యమాన్ని జయప్రదంచేయుటకు అన్ని విధముల ప్రజలు ముందుకు వస్తున్నందుకు వారిని అభినందిస్తూ ఆయన అడుగుజాడలలోనడుస్తామని తెలియచేస్తూ ఈ సందర్భంగా భారత మాత బిడ్డలకు శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము.

ఇట్లు

మైలవరం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు

శ్రీ ఎస్.వి.ఎస్.ఎస్.ఆర్. సోమయాజులు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలలో క్రీడారంగ దర్శనం



పోతుకూరు శ్రీనివాసరావు

నం విశాల భారతావనికి స్వాతంత్ర్యం లభించి 50 ఏళ్ళయ్యింది. ఈ సందర్భంగా జాతి యావత్తూ స్వర్ణోత్సవ సంబరాల్లో మునిగి తేలుతున్నది. స్వాతంత్ర్యానంతర అర్ధశతాబ్ది కాలంలో మన దేశం కొన్ని క్రీడాంశాలలో అద్భుత విజయాలను సాధించి అనితర సాధ్యమైన ముద్రవేసినప్పటికీ అంతర్జాతీయ క్రీడారంగంలో మనం ఇంకా చాలా వెనుకబడే ఉన్నామన్నది చేదునిజం. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలను అందుకొనే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అనేక కారణాల రీత్యా మనం వాటికి ఇంకా దూరంగానే వున్నాం. సుదీర్ఘమైన వలస పాలన, దేశంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు మన సంప్రదాయక క్రీడలలో కొన్నింటిని నామరూపాలు లేకుండా చేశాయి. అయితే వలస శక్తుల నుండి స్వాతంత్ర్యం పొందిన మిగిలిన దేశాలతో పోల్చితే మనం గణనీయమైన అభివృద్ధినే సాధించాం. అయినా 90 కోట్లమంది జనాభాతో ప్రపంచంలో రెండవ అతిపెద్ద దేశంగా వున్న భారతదేశం క్రీడారంగంలో ఆ స్థాయి గుర్తింపు పొందలేకపోవటం విచారకరం. అంతర్జాతీయ క్రీడలలో భారతదేశం నిర్వహించిన పాత్రను అధ్యయనం చేసేందుకు నియమించిన పార్లమెంటరీ కమిటీ పై అభిప్రాయాలనే వ్యక్తం చేసింది. హాకీ, క్రికెట్ వంటి క్రీడల్లో గతంలో భారత్ అగ్రభాగాన నిలిచినప్పటికీ ఇప్పుడవి గత వైభవపు గుర్తులుగానే మిగిలిపోయే ప్రమాదమేర్పడింది. ఈ నేపథ్యంలో గడచిన యాభై ఏళ్ళలో అంతర్జాతీయ క్రీడారంగంలో భారత్ సృష్టించిన సంచలనాలను ఒక్కసారి సింహావలోకనం చేసుకొంటే మన దేశంలో క్రీడాభివృద్ధికి అవరోధాలుగా నిలిచిన అవాంతరాలేమిటో అవగతమవుతాయి.

అథ్లెటిక్స్

స్వాతంత్ర్యానంతరం భారతీయ అథ్లెట్లు మొట్టమొదటిసారిగా 1951లో ఢిల్లీలో జరిగిన ఆసియన్ గేమ్స్‌లో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్‌లో జరిగిన ప్రధాన క్రీడా పోటీలు కూడా ఇవే కావటం గమనార్హం. ఇందులో మనదేశం నుండి 49 మంది అథ్లెట్లు పాల్గొని 10 స్వర్ణపతకాలు సాధించారు. పతకాల పట్టికలో అగ్రభాగాన వున్న జపాన్‌కూ మనకూ తేడా ఒకే ఒక స్వర్ణ పతకం. భారత అథ్లెట్లు 10 స్వర్ణాలు, 10 రజత, 7 కాంస్య పతకాలు సాధించారు. 100, 200 మీటర్ల రన్నింగ్‌లో స్వర్ణ పతకాలు సాదించిన లెవీపింటో "ఫాస్టెస్ట్ మాన్ ఇన్ ఆసియా"గా పేరుపొందాడు. ఆ తరువాత మూడు దశాబ్దాల కాలంలో జరిగిన ఆసియా, కామన్వెల్త్ క్రీడల్లో కూడా భారత అథ్లెట్లు పలు పతకాలను సాధించారు. భారత అథ్లెటిక్స్‌లో మొట్టమొదటగా సంచలనాలు సృష్టించిన ఘనత 'మిల్కాసింగ్'కు దక్కుతుంది. టోక్యోలో జరిగిన ఆసియా క్రీడలలో 200 మీ. 400 మీ. రన్నింగ్‌లో మిల్కాసింగ్ స్వర్ణాలను సాధించటమేగాక కొత్త రికార్డులు నెలకొల్పాడు. 1958లో కార్డిఫ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో 400 మీటర్ల రన్నింగ్‌లో స్వర్ణం సాధించిన మిల్కాసింగ్‌కు 'హెల్ప్స్‌ట్రోఫీ' లభించింది. 1960లో రోమ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో మిల్కాసింగ్ 400 మీటర్ల రన్నింగ్‌లో 4వ స్థానంలో నిలిచినప్పటికీ 45.6 సెకన్లతో ప్రపంచ రికార్డును అధిగమించాడు. ఈ రికార్డును ఇంతవరకూ అందుకొన్నవారే లేరు. 1982లో ఢిల్లీలో జరిగిన ఆసియా క్రీడల పోటీల్లో 33 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో భారత్ మొత్తం 57 పతకాలతో చైనా, జపాన్‌ల తరువాత మూడవ స్థానంలో నిలిచింది. షాట్‌పుట్‌లో బహదూర్‌సింగ్, 20 కి.మీ. నడకలో చాంద్‌రామ్, 400 మీటర్ల హార్డిల్స్‌లో ఎం.డి. వలసమ్మ స్వర్ణ పతకాలను సాధించారు. 800 మీటర్ల పరుగు పందెంలో ఛార్లెస్ బరోమియెూ నూతన రికార్డు నెలకొల్పాడు. 1984లో లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ఒలింపిక్స్ నుండి దశాబ్ద కాలంపాటు భారత అథ్లెటిక్స్‌లో పి.టి. ఉష శకం కొనసాగింది. లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని త్రుటిలో కోల్పోయిన పి.టి. ఉష ఆ తరువాత కొన్నేళ్ళపాటు భారత్‌కు పతకాల పంట పండించింది. 85లో జకార్తాలో జరిగిన ఆసియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఉష ఐదు స్వర్ణ పతకాలను, ఒక కాంస్య పతకాన్ని సాధించి ఆసియా దేశాలన్నిటినీ నివ్వెరపరిచింది. వ్యక్తిగత ఈవెంట్స్ అన్నింటిలోనూ నూతన రికార్డులను ఆవిష్కరించింది. 1986లో సియోల్‌లో జరిగిన ఆసియాడ్‌లో కూడా నాలుగు స్వర్ణపతకాలను, ఒక కాంస్య పతకాన్ని సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో అరుదైన రీతిలో 25 స్వర్ణాలను సాధించిన ఉషకు ఆసియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్



పి.టి. ఉష

కోచెస్ అసోసియేషన్ ఉత్తమ అథ్లెట్ అవార్డును బహూకరించి సత్కరించింది. సియోల్ ఆసియాడ్‌లో భారత రెజ్లర్ కర్తార్‌సింగ్ కూడా స్వర్ణ పతకాన్ని సాధించాడు. 1985లో జకార్తా ఆసియాడ్‌లో మరో అథ్లెట్ షైనీ విల్సన్‌కు కూడా మంచి గుర్తింపు వచ్చింది. సియోల్ ఆసియాడ్ తరువాత భారత అథ్లెట్లు అంతర్జాతీయ పోటీలలో ఒకటీఅరా వ్యక్తిగత ఈవెంట్లలో తప్ప చెప్పుకోదగిన విజయాలేమీ సాధించలేకపోయారు. 1991 ఆసియాడ్‌లో 400 మీటర్ల రన్నింగ్‌లో షైనీ అబ్రహం, 1995లో 5000 మీటర్ల రన్నింగ్‌లో బహదూర్ ప్రసాద్, 800 మీటర్ల రన్నింగ్‌లో జ్యోతిర్మయి సిక్దర్‌లు స్వర్ణ పతకాలను సాధించారు.

హాకీ

1928లో ఆమ్‌స్టర్ డామ్ ఒలింపిక్స్ నుండి 1960లో రోమ్‌లో జరిగిన ఒలింపిక్స్ వరకు హాకీలో భారత్‌కు తిరుగులేదు. స్వాతంత్ర్యానంతరం జరిగిన మూడు ఒలింపిక్స్‌లలో భారత హాకీ జట్టు స్వర్ణ పతకాలను సాధించి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. 1948లో లండన్‌లోనూ, 1952లో హెల్సింకిలోనూ, 1956లో మెల్బోర్న్‌లోనూ జరిగిన ఒలింపిక్స్‌లో హాకీలో భారత్ విజయాలను సాధించింది. అయితే 1860లో రోమ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ విజయపరంపరకు పాకిస్తాన్ గండికొట్టింది. ఒకేఒక్క గోలుతో అది విజయం సాధించింది. 1964 ఒలింపిక్స్‌లో హాకీ టైటిల్‌ను తిరిగి సాధించినప్పటికీ 1980లో జరిగిన ఒలింపిక్స్ వరకూ అది పరాజయాలను చవిచూసింది. 1980లో మాస్కోలో జరిగిన ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు టైటిల్‌ను తిరిగి సాధించింది. 1984లో లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్ నుండి 1996 అట్లాంటా ఒలింపిక్స్ వరకూ భారత హాకీ జట్టుకు పరాజయాల పరంపర కొనసాగింది. హాకీలో ఇతర దేశాలన్నీ తమ సామర్థ్యాన్ని గణనీయంగా పెంపొందించుకొంటుండగా పటిష్టమైన శిక్షణ, ఇతర చర్యలు చేపట్టినప్పటికీ భారత హాకీ జట్టు అంతర్జాతీయ స్థాయికి ఆమడ దూరానే వుంటోంది.

క్రికెట్

భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాపితం చేసిన క్రీడల్లో క్రికెట్‌ను ప్రధానంగా చెప్పుకోవచ్చు. విశ్వవిఖ్యాత క్రీడాకారులు

మిల్కాసింగ్

రంజిత్‌సింగ్‌జీ, సి.కె. నాయుడు, విజయ్ మర్చంట్, వినూమన్కడ్, ప్రసన్న, వెంకటరాఘవన్, చంద్రశేఖర్, బిషన్‌సింగ్ బేడీ, సునీల్ గవాస్కర్, కపిల్‌దేవ్‌లు భారత క్రికెట్ ఖ్యాతిని ద్విగుణీకృతం చేశారు. గవాస్కర్, కపిల్‌దేవ్‌లు వ్యక్తిగత ప్రతిభతో ఒకరు బ్యాటింగ్‌లోనూ, మరొకరు బౌలింగ్‌లోనూ ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. గవాస్కర్ 34 టెస్ట్ సెంచరీలు సాధించి 10,000 పరుగులతో ప్రపంచ రికార్డు నెలకొల్పగా కపిల్‌దేవ్ 434 వికెట్లు పడగొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. 1970 తరువాత దశాబ్దిన్నర పాటు భారత క్రికెట్‌కు స్వర్ణయుగంగా చెప్పవచ్చు. 1971లో వెస్టిండీస్, ఇంగ్లండ్‌లను ఆ దేశాల్లోనే భారత జట్టు ఓడించి సంచలనం సృష్టించింది. టెస్ట్ క్రికెట్‌లో పాల్గొన్న ప్రతి దేశంపైనా భారతదేశం విజయం సాధించింది. ఇదంతా ఒక ఎత్తయితే 1983లో భారత జట్టు కపిల్‌దేవ్ సారథ్యంలో ప్రపంచకప్ సాధించటం ఒక ఎత్తు. జింబాబ్వేపై కీలకమైన మ్యాచ్‌లో హర్యానా హరికేన్ కపిల్‌దేవ్ నిఖంజ్ 175 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడమే గాక ఐదు వికెట్లను కూడా తీసుకొని భారత్‌ను ఫైనల్‌కు చేర్చాడు. ఫైనల్లో కూడా కపిల్ సేన విజృంభించి అప్పటివరకు క్రికెట్‌లో 'రారాజు'గా వెలుగొందుతున్న వెస్టిండీస్‌ను మట్టి కరిపించి విశ్వవిజేతగా ఆవిర్భవించింది. ఆ తరువాత ఒకరోజు అంతర్జాతీయ పోటీలలో భారత జట్టు పలుమార్లు రాణించింది. 1996లో సచిన్ నేతృత్వంలో భారత జట్టు మూడు దేశాల టైటాన్ కప్ సాధించింది. గత ఏడాదే భారత అండర్-15 క్రికెట్ జట్టు సైతంప్రపంచకప్‌ను గెలుపొందింది. ప్రస్తుతం భారత జట్టులో సచిన్, అజహర్, గంగూలీ, ద్రావిడ్ తప్ప అంతర్జాతీయస్థాయి ఆటగాళ్ళు కరువవడంతో వరుస పరాజయాలు తప్పడం లేదు. కపిల్ తరువాత నిలకడగా బౌలింగ్ చేయగల మంచి ఫాస్ట్‌బౌలర్ భారతజట్టుకు దొరకలేదు.

షూటింగ్

1962లో ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో డాక్టర్ కర్నిసింగ్ భారత్‌కు గుర్తింపు తెచ్చాడు. ఆ పోటీలలో కర్నిసింగ్ రజత పతకాన్ని సాధించారు. తరువాత 1974లో టెహరాన్‌లో జరిగిన ఏసియాడ్‌లో కర్నిసింగ్ రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. 1978లో జరిగిన ఆసియాడ్‌లో రణధీర్‌సింగ్ షూటింగ్‌లో భారత్‌కు మొట్టమొదటి అంతర్జాతీయ స్వర్ణ పతకాన్ని అందించాడు. 1993లో మనీలాలో జరిగిన ఆసియన్ ట్రాప్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మన్షేర్‌సింగ్ రజిత పతకాన్ని సాధించాడు.

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా

గుంటుపల్లి గోపవరం గ్రామపంచాయతీ

శ్రీ తేనె రాజారావు
సర్పంచ్

ఎర్రుపాలెం మండలం, ఖమ్మంజిల్లా



చిట్టిమోదు ముత్తారావు
ఎం.పి.టి.సి.

వార్డు మెంబర్లు:: శ్రీమతులు బండి సావిత్రి, గుడ్డూరు చిట్టెమ్మ, చాట్ల పుష్పమ్మ శ్రీయుతులు మందడపు సత్యనారాయణ, చేబ్రోలు తిరుపతిరావు, మందడపు రామారావు, మందడపు శేషగిరిరావు, భీమాల కృష్ణ, కోటస్వామి, దర్శి సత్యనారాయణ

అభివృద్ధిపథంలో మా పంచాయతీ

1) రెండు లక్షల రూపాయల నిధులతో చెరువు రిపేరు
2) రు. 1.50 లక్షలతో మంచినీటి పైపులైన్
3) శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారి కోటానుండి 20 పక్కా గృహాల నిర్మాణం
4) బోడేపూడి వెంకటేశ్వరరావు ఎం.ఎల్.ఎ. నిధులతో పంచాయతీ కార్యాలయం నిర్మాణం
5) ఎస్.సి., బి.సి. కాలనీలో రోడ్ల నిర్మాణం

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు

భీమవరం గ్రామ పంచాయతీ

ఎర్రుపాలెం మండలం, ఖమ్మంజిల్లా

సామినేని రామారావు
సర్పంచ్

ఎం.పి.టి.సి. సభ్యులు : **శ్రీ అనుమోలు ఉద్దండు**

ప్రెసిడెంట్: **శ్రీ సామినేని రామారావు**

వైస్ ప్రెసిడెంట్: **శ్రీ కోటా వెంకటేశ్వర్లు**

అనుమోలు ఉద్దండు
ఎం.పి.టి.సి.

వార్డుమెంబర్లు: శ్రీమతులు అనుమోలు లక్ష్మి, దివ్వెల సత్యవతి, చిలుకూరి శివపార్వతి, శ్రీయుతులు షేక్ జానీ సాహెబ్, పోతురాజు బాబు, యల్లావుల పెద్ద అంకాలు, అనుమోలు నర్సింహారావు, శీలం బ్రహ్మారెడ్డి, కోట సంజీవరావు

భరతమాత బానిస సంకెళ్ళ నుండి విముక్తికై అమరులైన వారి ఆశయాలకు అనుగుణంగా చేపట్టిన అభివృద్ధి పనులు

1) లక్షరూపాయల నిధులతో హరిజన వాడలో మంచినీటి పథకం ఎక్స్‌టెన్షన్. 2) శాసనసభ్యులు అమరజీవి శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు సహకారంతో రు. 1.5 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం, 3) జన్మభూమి పనులలో 30-70 శాతం పనులకై రు. 1.5 లక్షల నిధులతో యు.పి.ఎస్.లో అదనపు గది నిర్మాణం, పాఠశాల అప్‌గ్రేడింగ్‌కై ప్రపోజల్

1994లో మిలన్‌లో జరిగిన జూనియర్ వరల్డ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 20 ఏళ్ళలోపు విభాగంలో జస్పాల్ రాణా బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దాంతో అప్పటినుండి షూటింగ్‌లో రాణా సంచలనం ఆరంభమైంది.

అదే ఏడాది హిరోషిమాలో జరిగిన ఆసియాడ్‌లో బంగారు పతకాన్ని, 1995లో మనీలాలో జరిగిన ఆసియన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బంగారు పతకాన్ని రాణా సాధించాడు. ఇటీవల జరిగిన జాతీయ క్రీడలలో రాణా సెంటర్‌ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో ప్రపంచ రికార్డును సమం చేశాడు.

టెన్నిస్

ప్రపంచస్థాయి ప్రముఖ ఆటగాళ్ళు పాల్గొనే డేవిస్ కప్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రాణిస్తూనే వున్నది. అలాగే ఆసియన్ టెన్నిస్‌లో కూడా భారత్‌ది అనేక ఏళ్ళుగా అగ్రస్థానమే. భారత టెన్నిస్ క్రీడకు రామనాథన్ కృష్ణన్, విజయ్ అమృతరాజ్, రమేష్ కృష్ణన్‌ల వంటివారు చిరస్మరణీయమైన సేవలందించారు. 1953లో రామనాథన్ కృష్ణన్ జూనియర్ వింబుల్డన్ టైటిల్‌ను సాధించాడు. తరువాత మూడుసార్లు ఆసియన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను ఆయన గెలుచుకున్నాడు. 1960లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో రామనాథన్ కృష్ణన్ మూడవ ర్యాంక్‌లో నిలిచాడు. రెండుసార్లు 1961, 1963 సంవత్సరాల్లో వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు చేరుకొన్న ఆటగానిగా రామనాథన్ రికార్డు సృష్టించాడు. ఆసియా ఖండంలో అత్యుత్తమ అమెచ్యూర్ ఆటగానిగా యు.ఎస్. హెల్ఫ్స్ అవార్డు ఆయనకు లభించింది. తరువాతి కాలంలో విజయ్ అమృత్‌రాజ్ కూడా కీర్తి నార్జించాడు. 1973లో జరిగిన వింబుల్డన్ సెమీ ఫైనల్స్‌లో విజయ్ అమృత్‌రాజ్‌కు విజయం తృటిలో తప్పిపోయింది. ఆయనపై జెకొస్లేవేకియాకు చెందిన కోడెస్ గెలుపొందాడు. తరువాత రామనాథన్ కృష్ణన్ కుమారుడు రమేష్ కృష్ణన్ కూడా జూనియర్ వింబుల్డన్ టెటిల్‌ను సాధించాడు. 1986లో వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. డేవిస్ కప్ పోటీల్లో అనేక విజయాలకు రమేష్ సూత్రధారిగా వున్నాడు. తరువాత తరం ఆటగాళ్ళు లియాండర్ పేస్, గౌరవ్‌నటేకర్, మహేష్‌భూపతి వంటి వాళ్ళు కూడా టెన్నిస్‌లో చెప్పుకోదగిన రీతిలోనే రాణిస్తున్నారు. 1996

గోస్వామి

అట్లాంటా ఒలింపిక్స్‌లో ఏకైక పతకాన్ని సాధించి లియాండర్ పేస్ భారత్ పరువు నిలిపాడు. పేస్ సాధించిన కాంస్య పతకం భారత్‌కు పతకాల పట్టికలో 16 సంవత్సరాల తదనంతరం స్థానాన్ని కల్పించింది. ఈ ఏడాది మహేష్ భూపతి ఫ్రెంచ్ ఓపెన్‌లో మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను సాధించి భారత్‌కు తొలి గ్రాండ్ శ్లామ్ టైటిల్‌ను అందించాడు.

బ్యాడ్మింటన్

స్వాతంత్ర్యానంతర తొలి సంవత్సరాలలో దేవేందర్ మోహన్, అమృత్‌దివాన్ వంటి అత్యుత్తమ బ్యాడ్మింటన్ ఆటగాళ్ళు భారత్‌కు కీర్తి ప్రతిష్టలనార్జించి పెట్టారు. వీరుగాక నందు నటేకర్, టి.ఎన్. సేథ్, సురేష్ గోయల్ వంటి వారు కూడా 50వ దశకంలో భారత ప్రతిష్టను ప్రపంచస్థాయిలో నిలిపారు. ఆ కాలంలో నటేకర్ ప్రపంచంలో 4వ ర్యాంక్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా నిలిచాడు. 1956లో నటేకర్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సింగిల్స్ టైటిల్‌ను సాధించాడు. 1962లో నటేకర్, మీనాషాలు కలిసి బ్యాంకాక్ 'కింగ్స్‌కప్' ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. 1963లో ఇదే టోర్నీలో నటేకర్‌కు సింగిల్స్ టైటిల్ లభించింది. 65లో లక్నోలో జరిగిన ఎ.బి.సి. ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆసియన్ టైటిల్‌ను ఖన్నా గెలుచుకున్నాడు. 1980వ దశకం ప్రారంభం నుండే బ్యాడ్మింటన్‌లో ప్రకాష్ పడుకొనే సంచలనం ఆరంభమైంది. 1978లో ఎడ్మంటన్‌లో జరిగిన కామన్వెల్త్ పోటీలలో ఇంగ్లండ్ ఆటగాడు డేరెక్ టోల్‌బోట్‌ను ఓడించిన ప్రకాష్‌కు స్వర్ణం లభించింది. 1979లో 'మాస్టర్స్ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్'ను ప్రకాష్ సాధించాడు. ఈ టోర్నీలో 'ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్' స్వెండ్ ఫ్రీని, ప్రముఖ ఆటగాడు ఫ్రాస్ట్‌ను ప్రకాష్ ఓడించి సంచలనం సృష్టించాడు. తరువాత డానిష్, స్వీడిష్ ఓపెన్‌లను కూడా ప్రకాష్ గెలుచుకొని బ్యాడ్మింటన్‌లో యూరోపియన్ టైటిల్స్ అన్నింటినీ సాధించిన మొదటి క్రీడాకారుడయ్యాడు. తరువాత బ్యాడ్మింటన్‌లో ప్రపంచంలోకెల్లా అత్యుత్తమ టైటిల్‌గా భావించే 'ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్' పోటీలలో కూడా ప్రకాష్ హేమాహేమీలను ఓడించాడు. ఈ ఛాంపియన్ షిప్‌ను రెండుసార్లు సాధించిన లియామ్ స్వీన్‌కింగ్ (ఇండోనేషియా)ను ప్రకాష్ చిత్తుగా ఓడించాడు. ఆ విజయం భారతదేశ బ్యాడ్మింటన్ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిపోయింది. ప్రకాష్ తరువాత ఆస్థాయి ఆటగాళ్ళు భారత్‌కు మళ్ళీ →

With Best Compliments From

Phones : Office : 28755
29755
Factory : 65314

RAJESWARI GRANITES PRIVATE LIMITED

7-2-216, ADDANKIVARI STREET
KHAMMAM-507001

BLACK GRANITE QUARRY OWNERS AND PROCESSORS OF 20MM THICK PANELS

పూజ్య బాపూజీ కలలు గన్న భారత స్వరాజ్య స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్న శుభ సందర్భంగా శుభాకాంక్షలతో

ఎర్రుపాలెం గ్రామ పంచాయతీ, ఖమ్మంజిల్లా

శ్రీ గుర్రాల రామిరెడ్డి
సర్పంచ్

సర్పంచ్: **శ్రీ గుర్రాల రామిరెడ్డి**

వైస్ సర్పంచ్: **శ్రీ కనక వినోద రావు**

వార్డు మెంబర్లు :శ్రీమతులు ఆకెళ్ళ గిరిజాకుమారి, కోలకంటి కుమారి, దేవర కొండ చిన్న భాగ్యమ్మ, జడవెంట్రామమ్మ, శ్రీయుతులు షేక్ మౌలానా, దేవరకొండ భూషణం, పెనుమల్లి వీరభద్రం, ధనిశెట్టి చిన్నవెంకటేశ్వర్లు, దామెర్ల వెంకట రామారావు, పరిటాల సాంబశివరావు, బి. ముత్తయ్య

గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఎర్రుపాలెం పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ తమ్మినేని వీరభద్రం తమ కోటా నుండి అందజేసిన లక్షరూపాయల నిధులతో 1.5కి.మీ. రోడ్డు నిర్మాణం పూర్తి, శాసనసభ్యులు అమరజీవి శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారిసహాయ సహకారాలతో 45పక్కాగృహాలు, జన్మభూమి పనులు క్రింద హరిజనవాడనుండి తెల్లబాలెం వరకు తారు రోడ్డు, ఎర్రుపాలెంలో బస్సు షల్టర్, గ్రామంలో మెటల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. గ్రామాన్ని నందనవనం చేయటమే మా పంచాయతీ లక్ష్యం.

228

లభించనేలేదు.

వెయిట్ లిఫ్టింగ్

ఈ క్రీడాంశంలో భారత్‌కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టింది మాత్రం మన రాష్ట్రానికి చెందిన కరణం మల్లీశ్వరినే. 1994లో ఇస్తాంబుల్‌లో జరిగిన పోటీలలో మల్లీశ్వరి స్వర్ణపతకం సాధించి తొలిసారిగా భారత్‌కు వెయిట్‌లిఫ్టింగ్‌లో గుర్తింపు తెచ్చిపెట్టింది. 1995లో పూసాన్‌లో జరిగిన ఆసియన్ వెయిట్‌లిఫ్టింగ్‌లో కూడా మల్లీశ్వరి స్వర్ణపతకం సాధించింది. ఈ పోటీలో కుంజురాణిదేవి కూడా స్వర్ణం సాధించింది. ప్రస్తుతం భారత్‌లో మల్లీశ్వరి, కుంజురాణి దేవి, సుమితా లాహా వంటి అంతర్జాతీయ స్థాయి మహిళా వెయిట్‌లిఫ్టర్లున్నారు.

చదరంగం

అంతర్జాతీయ చదరంగ పోటీలలో అగ్రశ్రేణి క్రీడాకారులపై అనేక విజయాలను సాధించిన భారతదేశ తొలి గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్. 1987లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్న ఆనంద్‌కు అదే ఏడాది భారతదేశ మొట్టమొదట గ్రాండ్‌మాస్టర్ హోదా లభించింది. ప్రపంచ రాపిడ్‌చెస్ టైటిల్‌ను ఆనంద్ రెండుసార్లు గెలుచుకున్నాడు. ప్రపంచ చెస్ దిగ్గజాలైన కాస్పరోవ్, కార్పోవ్‌లను ఓడించిన ఘనత ఆనంద్‌కే దక్కింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాస్టర్ హరికృష్ణ గత ఏడాది స్పెయిన్‌లో మొనార్కోలో ప్రపంచ బాలుర అండర్-10 టైటిల్‌ను గెలుచుకొని దేశప్రతిష్టను ఇనుమడింపజేశాడు.

బిలియర్డ్స్

ఈ క్రీడాంశంలో భారత్‌కు పలుమార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ లభించింది. మొట్టమొదటిగా 1953లో కలకత్తాలో జరిగిన పోటీలలో నిల్సన్ జోన్స్ భారతదేశానికి బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను అందించాడు. తరువాత 1964లో ఆక్లాండ్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌ను కూడా జోన్స్ కైవసం చేసుకున్నాడు. 1977లో ఈ టైటిల్‌ను మైఖేల్‌ఫెరీరా దక్కించుకున్నాడు. మైఖేల్ పెరీరా ఈ టైటిల్‌ను భారత్‌కు నాలుగుసార్లు సంపాదించి పెట్టాడు. 1985లో న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ ఛాంపియన్ షిప్ టైటిల్‌ను గీత్‌సేథీ సాధించాడు. 1991లో జరిగిన ప్రపంచ ప్రొఫెషనల్ బిలియర్డ్స్ ఛాంపియన్ షిప్‌ను కూడా గీత్‌సేథీ భారత్‌కు అందించాడు. తరువాత నాలుగేళ్ళలో గీత్‌సేథీ ప్రపంచ ఛాంపియన్ షిప్‌ను మూడుసార్లు భారత్‌కు అందించాడు.

ఫుట్‌బాల్

ఫుట్‌బాల్ ఈవెంట్‌లో ఆసియా క్రీడలలో లభించిన పతకాలతోనే భారత్ సంతృప్తి పడుతున్నది తప్ప ప్రపంచ సాకర్ ఛాంపియన్ షిప్ పోటీలకు కనీసం అర్హతను కూడా సాధించలేకపోతున్నది. మన దేశంలో బైచుంగ్ భాటియా, విజయన్‌లాంటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులున్నప్పటికీ వారి ప్రతిభ తెరమరుగౌతున్నది. ఫుట్‌బాల్ రంగంలో తిరుగులేని జట్లయిన బ్రెజిల్, జర్మనీ, అర్జెంటీనా, బ్రిటన్‌ల మాదిరిగా మన దేశంలోనూ పోటీలను నిర్వహించే క్లబ్‌లు పెరగాలి. మనదేశంలో అనువైన మైదానాలు, సరైన సదుపాయాలు లేకపోవడంతో అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారులు కూడా తక్కువ మందే ఉన్నారు.



విశ్వనాథన్ ఆనంద్

ఇకపోతే స్విమ్మింగ్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్, ఆర్చరీ, కానోయింగ్, హ్యాండ్‌బాల్, జూడో, మోటార్ రేసింగ్, వాలీబాల్, కయకింగ్, ఈక్వెస్ట్రియన్, తైక్వాండో, ఫెన్సింగ్, జిమ్నాస్టిక్స్ వంటి క్రీడాంశాలలో భారత్ అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడలేని దుస్థితిని ఎదుర్కొంటున్నది.

క్రీడారంగంలో భారత్ వైఫల్యాలకు కారణాలేమిటి?

ప్రపంచ దేశాలలో ముఖ్యంగా ఆసియా దేశాలు గణనీయంగా అభివృద్ధిని సాధిస్తున్నాయి. అన్నిరంగాలతోపాటు క్రీడారంగంపై కూడా అవి ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. ఇటీవలి కాలంలో చైనా క్రీడాకారులు అంతర్జాతీయ పోటీలలో సాధిస్తున్న విజయాలు విశ్వవుదేశాలను కలవరపరుస్తున్నాయి. చైనా స్ఫూర్తితో దక్షిణ కొరియా, జపాన్ వంటి దేశాలు కూడా క్రీడా ప్రమాణాలను మెరుగుపరచుకొన్నాయి. అయితే భారతదేశం పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. అనేక ముఖ్యమైన క్రీడాంశాలలో సైతం భారత్ క్రీడాకారులు ఘోరంగా విఫలమౌతున్నారు. ఆసియడ్‌లలో సైతం భారత్ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంబొట్లుగా మారిపోతున్నది. అంతర్జాతీయ పోటీలలో భారత క్రీడాకారులకు పరాజయాలు, పరాభవాలు నిత్యకృత్యమైపోయాయి. దానికి కారణాలను అనేకం చెప్పుకోవచ్చు. ఇంత పెద్ద జనాభా ఉన్న భారత్‌లో ప్రతిభా పాటవాలకు కొదువలేదు. అయితే క్రీడాసామర్థ్యం ఉన్నవారిని వెలికితీసి, వారి ప్రతిభకు పదునుపెట్టి, సరైన రీతిలో వినియోగించే ప్రణాళికాబద్ధమైన పథకం లేకపోవడం భారత క్రీడారంగానికి పెద్దశాపంగా పరిణమిస్తోంది. చైనా, దక్షిణకొరియా వంటి దేశాలు అంతర్జాతీయ పోటీల్లో విజయ పరంపరలు సృష్టించటానికి వెనుక ఉన్న అసలు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

తెల్దారుపల్లి గ్రామపంచాయతీ

ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా

శ్రీమతి తమ్మినేని కమలమ్మ
సర్పంచ్

శ్రీ జాలా గాంధీ
ఉప సర్పంచ్

వార్డు సభ్యులు: శ్రీ ఎస్.డి. పాషా, శ్రీ జి. రాములు శ్రీ బోడపట్ల నాగేశ్వరరావు, శ్రీ పగిడిపల్లి బిక్షం, శ్రీదోనోజు విశ్వనాథం శ్రీ భూక్యా హర్యా, శ్రీ జాలారు సైదయ్య, శ్రీమతి యలంపల్లి ఉమ, వేగినాటి సత్యవతి, సిరిగొండ లక్ష్మి, దుంపల గ్రేసుమణి

అభివృద్ధి కార్యక్రమాలు

1. జన్మభూమి కార్యక్రమాలలో భాగంగా 14లక్షలతో స్కూల్ బిల్డింగ్, మెటల్ రోడ్డు నిర్మాణం.
2. జె.ఆర్.వై. నిధులు 2లక్షలతో దళితవాడ, బి.సి. కాలనీ, చావడి సెంటర్, పెద్దబజార్, గ్రామంలోని గొంది బజార్లలో మెటల్ రోడ్డునిర్మాణం, మెయిన్‌బజార్‌లో సైడ్ డ్రైన్స్ నిర్మాణం, పారిశుధ్య కార్యక్రమాలు
3. తెల్దారుపల్లి గ్రామం నుండి గుర్రాలపాడు గ్రామానికి రోడ్డు నిర్మించుటకుగాను సన్నాహాలు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

బోనకల్లు గ్రామ పంచాయతీ

బోనకల్లు, బోనకల్లు మండలం

బూక్య జాలు, సర్పంచ్

సర్పంచ్ : బూక్య జాలు వైస్ ప్రెసిడెంట్ : అంతోటి బుజ్జి

సభ్యులు :
నోముల శ్రీను
గాలి శ్రీను
శ్రీమతి మరీదు పద్మ
మంద నాగేశ్వరరావు
శ్రీను- కెబుల్
కొసూరి వెంకటేశ్వర్లు
శ్రీమతి గుడిమళ్ళ లక్ష్మి
షేక్ లాల్జి
బూక్య సైద
గంగుల పుల్లయ్య
పెద్దోడు

ఉత్తమ పంచాయతీ
రెండవ స్థానం

రహస్యమిదే. అవి దీర్ఘకాలికమైన, ప్రణాళికాబద్ధమైన శిక్షణా కార్యక్రమాన్ని అనుసరిస్తాయి. ఒలింపిక్స్‌కు - ఒలింపిక్స్‌కు మధ్య ఆ దేశాల శిక్షణా కార్యక్రమాలేవీ మనకు లాగా నిలిచిపోవు. అవి నిరంతరాయంగా కొనసాగుతుంటాయి. ప్రతిభావంతుల ఎంపికకోసం మనదేశంలోనూ పోటీలను నిర్వహిస్తున్నప్పటికీ ఎంపిక తరువాత శిక్షణా కార్యక్రమాలను మాత్రం అంతగా పట్టించుకోవటంలేదు. హిరోషిమా ఆసియాడ్‌లో చైనా మహిళా వెయిట్‌లిఫ్టర్లు మొత్తం తొమ్మిది ఈవెంట్లలో స్వర్ణాలను సాధించారు. అందరూ 20 ఏళ్ళలోపు వారే. వారిలో ఒకావెను ఆసియాడ్ కోసం ఎప్పటినుండి కృషి చేస్తున్నారని అడిగితే 12 ఏళ్ళ వయసు నుండి అని సమాధానమిచ్చిందట. అంత ఓపిక, దీక్ష మనవారికున్నాయా?

అధునిక క్రీడారంగంలో పోటీ విపరీతంగా పెరిగిపోవటంలో అన్ని రంగాలలోనూ ప్రొఫెషనలిజం అనివార్యంగా అవసరమైపోయింది. ఈ పోటీ తీవ్రతను తట్టుకొని నిలబడాలన్నా, ప్రొఫెషనలిజాన్ని అలవరచుకోవాలన్నా మంచి నిష్ణాతులైన కోచ్‌లు తప్పనిసరి. మనదేశంలో ప్రస్తుతం వివిధ క్రీడాంశాలకు పన్నెండువేల మంది వరకూ కోచ్‌లున్నారు. వీరిలో చాలామందికి ఆధునిక శిక్షణా పద్ధతులపై సరైన అవగాహన లేదంటే అతిశయోక్తికాదు. కోచ్‌ల పనితీరును పర్యవేక్షించి సాధిస్తున్న ఫలితాలను విశ్లేషించేందుకు తగిన యంత్రాంగం కూడా లేదు. కొన్ని కొన్ని చోట్ల ఒక క్రీడాంశానికి వేరే క్రీడాంశంలో నిపుణుడు కోచ్‌గా నియమించబడటం కూడా కన్పిస్తుంటుంది. ఇప్పుడు కొన్ని క్రీడలకు నిపుణులైన విదేశీ కోచ్‌లను నియమిస్తున్నా వారిని ఒకటి రెండేళ్ళ పాటే ఉంచుతుండటం వల్ల ఉపయోగం ఉండటంలేదు. ఒకేసారి నాలుగైదేళ్ళకు ఒప్పందం కుదుర్చుకొని, వారికి అన్ని వనరులను సమకూర్చటంవల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఈ విషయమై ప్రముఖ అథ్లెట్ మిల్కాసింగ్ మాట్లాడుతూ అప్పటి కోచ్‌లు ఎంతో ఆదర్శంగా ఉండేవారని, ప్రాక్టీస్‌లో తమతోపాటు వారూ పరుగెత్తేవారని అన్నారు. ఇప్పటి కోచ్‌లకు అటువంటి అంకితభావం, కష్టపడే మనస్తత్వం కరువయ్యాయని ఆయన వాపోయారు.

క్రీడా సమాఖ్యలలో రాజకీయ నాయకుల ప్రవేశం కూడా పలు అనర్థాలకు దారితీస్తోంది. క్రీడలపై సరైన అవగాహన, క్రీడాకారుల సాధకబాధకాలు, వారికి అవసరమైన సౌకర్యాల గురించి వీరికి తెలిసే అవకాశం ఉండదు. దాదాపు అన్ని క్రీడా సమాఖ్యల అధ్యక్ష పదవులలోనూ రాజకీయనాయకులు ఉన్నారు. వారిలో క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రయత్నించే వారు కొంతమంది ఉన్నప్పటికీ అటువంటి వారి సంఖ్య చాలా స్వల్పం. ఇదే తరహాలో క్రీడాకారుల ఎంపికలోనూ రాజకీయనాయకుల ప్రాబల్యం నానాటికీ పెరిగిపోతోంది. ప్రతిభ గురించి పట్టించుకోకుండా తమ ప్రాంతం వారిని ఎంపిక చేయాలంటూ వారు సెలెక్టర్లను ఒత్తిడికి గురి చేసే సంఘటనలు కోకొల్లలు.

అయితే క్రీడారంగ వైఫల్యానికి రాజకీయనాయకులనే పూర్తిగా బాధ్యులను చేయజాలం. ఎందుకంటే ఇందులో క్రీడాకారుల పాత్రకూడా తక్కువేమీ కాదు. క్రీడాకారులలో చిత్తశుద్ధి, దీక్ష, పట్టుదల లోపించటం, స్వార్థం పెరిగిపోవటం మనకు అన్ని రంగాలలోనూ కన్పిస్తోంది. సరైన శిక్షణా సదుపాయాలు లేక కొంతమంది కనుమరుగవుతుండగా, వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేక తెరమరుగవుతున్న వారు మరి కొంతమంది. అలాగే క్రికెటర్లకు లభించినన్ని ప్రోత్సాహకాలు మిగిలిన క్రీడాకారులకు లభించటంలేదు. రాష్ట్రస్థాయి క్రికెటర్‌కు కూడా మంచి మంచి ఉద్యోగాలు వెతుక్కొంటూ వస్తాయి. అదే ఇతర క్రీడాంశాలలో అయితే జాతీయ స్థాయి క్రీడాకారునికి కనీస వేతనం సైతం కరువే. ఈ పరిస్థితుల్లో క్రీడాకారులు అంకితభావంతో కృషి సాగించటం ఎలా సాధ్యమౌతుంది?

స్పాన్సరర్లు ముందుకు రాకపోవడం మన క్రీడాభివృద్ధికి మరో కొరత. బయట దేశాలలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు శిక్షణా సదుపాయాలు కల్పించటానికి, వారి మౌలిక అవసరాలు తీర్చటానికి ప్రైవేట్ స్పాన్సరర్లు ముందుకువస్తుంటారు. వాస్తవానికి ఉత్తమ క్రీడాకారులకోసం అక్కడి ప్రైవేట్ సంస్థలు ఎదురుచూస్తుంటాయి. అయితే మనదేశంలో పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. బడా పారిశ్రామికవేత్తలు బోలెడుమందున్నా క్రీడాకారుల శిక్షణకు మాత్రం ముందుకు రావటంలేదు. క్రికెట్‌కున్న క్రేజ్ దృష్ట్యా ఈ విషయంలో దానికి కొంచెం మినహాయింపు ఉంది.

క్రీడారంగంలో భారత్ వెనుకబాటుతనానికి ఇక్కడి సామాజికపరమైన సమస్యలుకూడా తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నాయి. ఇప్పటికీ ప్రజలలో క్రీడలపట్ల సరైన అవగాహన ఉండటం లేదు. స్కూల్ స్థాయిలో ఆడపిల్లలు రాణిస్తున్నప్పటికీ కళాశాల స్థాయిలో వారిని చాలామంది తల్లిదండ్రులు ప్రోత్సహించటంలేదు. చాలాచోట్ల ప్రజలు ఇంకా సామాజికపరమైన కట్టుబాట్ల నుండి బైటపడటంలేదు. చదువుకు ఇబ్బంది అన్న దృష్టితో మరికొందరు తల్లిదండ్రులు నిరుత్సాహపరుస్తుంటారు. క్రీడలు కూడా ఉపాధి మార్గాన్ని చూపుతాయన్న నమ్మకం చాలామందికి ఉండటంలేదు. క్రీడల్లో ఉన్నత శిఖరాలు అందుకోవాలన్న ఆశయం ఉన్నవారు ఏదైనా ఒక క్రీడాంశాన్ని ఎంచుకొని దాన్నే ఏకాగ్రతతో ప్రాక్టీస్ చేయాలి. దానివల్ల వారు ఉత్తమ క్రీడాకారులుగా రాణించగలుగుతారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం మేల్కొని క్రీడారంగాన్ని చక్కదిద్దే ప్రయత్నాలు ప్రారంభించాలి. క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి. పారిశ్రామిక సంస్థలు కూడా మరింత చురుగ్గా క్రీడాకారులు శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనే పరిస్థితులు కల్పించాలి. ○

SRI PADMAVATHI MAHILA VISVAVIDYALAYAM TIRUPATI

Admissions are in progress for B.Sc., B.P.Ed., started form 1997-98, in Sri Padmavathi Mahila Visvavidyalayam. Those who passed Intermediate (Arts and Science groups) from any recognised Educational Institutions are eligible to apply. After completion of the course can be employed as Physical Directresses in schools and colleges or can open Gym and slimming centres for which there is great demand from the public.

DATE : 8-8-97

DR. C.ANJALIDEVI,
REGISTRAR.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

JAGAN'S
TRIBUTE TO
50 YEARS OF INDEPENDENCE

JAGAN'S COACHING CENTRE

MBA FOR MCA

Jawaharlal Road, Near V.R.C. Nellore-3

Admissions open for Long Term Coaching for
MBA/MCA New Batches Commerce
on 22nd August

A.C. సుబ్బారెడ్డి పండ్ల వ్యాపారస్తుల వెల్‌ఫేర్ అసోసియేషన్

Regd No-304

మా ఖాతాదారులకు
శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య
స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

తంజావూరు సుబ్బరామయ్య - ప్రెసిడెంట్
S.K.సార్జాన్ - వైస్ ప్రెసిడెంట్
CH.మణి - సెక్రటరీ
S.K. మస్తాన్ - వైస్ సెక్రటరీ
A. సుబ్రహ్మణ్యం - కోశాధికారి
CH.వెంకటేశ్వర్లు, టి. బాబు (పెద్ద), M. శీనయ్య,
CH.నాగభూషణం, S.K.బాబు

మోనార్క్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

104, 1వ అంతస్థు, లాల్ బంగళా,అమీర్‌పేట, హైదరాబాద్ - 500 016
ఫోన్స్ : 3320870, 3327827, 3302184, 3302185

బ్రాంచి : H.No. 15/130, 2వ అంతస్థు, శ్రీవారి నిలయం
సుబేదారుపేట, నెల్లూరుజిల్లా, ఫోన్ : 320235

హైర్ పర్చేజ్, లీజింగ్ మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్లు

మోనార్క్

పైపుల అనుబంధ సంస్థ

స్వాతంత్ర్య సమరాంగణంలో సాహిత్య రణశంఖం

అక్కిరాజు రమాపతిరావు

సమకాలీన సామాజిక చైతన్యం సాహిత్యంలో కూడా ప్రతిబింబించడం అనివార్యం. 1910 నాటికే తెలుగునాట ఉవ్వెత్తున స్వాతంత్ర్యోద్యమ చైతన్యం ఉప్పొంగింది. 1905 నాటి వంగ రాష్ట్ర విభజనం భారతదేశాన్నంతా అతలాకుతలం చేసింది. వందేమాతరం ఉద్యమం ఆంధ్రదేశంలో దావానలంలా వ్యాపించింది.

ఇంగ్లీషు అధికారులను చూసినప్పుడు తెలుగు యువకులు, బాలురు వందేమాతరం అని నినదిస్తే ఆ ఆఫీసర్లు రెచ్చిపోయేవాళ్ళు. కాకినాడలో కోవల్లె కృష్ణారావు అనే పదమూడు పద్నాలుగేళ్ళ బాలుణ్ణి అక్కడి యూరోపియన్ పోలీస్ సూపరింటెండెంట్ చావబాదాడు. అది చాలా పెద్ద కేసుకి దారితీసింది. ఆంధ్రదేశమంతా ఈ సంఘటనను తీవ్రంగా నిరసించింది. రాజమండ్రి ఎల్.టి. కళాశాల విద్యార్థులపై ప్రిన్సిపాల్ మార్క్ హంటర్ భౌతికంగా విరుచుకుపడి వందేమాతరం నినాదం చేసినవాళ్ళను కళాశాల నుండి బహిష్కరించాడు. వారు చొక్కాలకు ధరించిన 'బ్యాడ్జీ'లను లాగిపారవేశాడు. గాడిచర్ల హరి సర్వోత్తమరావు అప్పట్లో రాజమండ్రిలో ట్రైనింగ్ కాలేజీ విద్యార్థి. ఆయన్ను కళాశాల నుండి బహిష్కరించారు. ఆయన 'డిగ్రీ'ని చెల్లకుండా చేశారు. రాజమండ్రిలో పోలీసులు ఇళ్ళలోకి చొరబడి తిలక్ పటాల కోసం, వందే మాతరం 'బాడ్జీ'ల కోసం సోదాచేసేవారని దిగవల్లి వెంకటశివరావు రాశారు. ఈ విధంగా అతిస్వల్ప కాలంలోనే వందేమాతరం ఉద్యమం తెలుగునాట విజృంభించింది.

అప్పట్లో బందరు పట్నం నుండి వెలువడుతున్న కృష్ణాపత్రిక తెలుగువారిలో జాతీయాభిమానాన్ని తీవ్రతరం చేస్తుండేది. 1902 నాటికే కొండా వెంకటప్పయ్య, దాసు నారాయణరావు, శెడింబి హనుమంతరావు ఈ పత్రికను స్థాపించారు. బందరు నుండి ముట్నూరి కృష్ణారావు కలకత్తా వెళ్ళి, అక్కడి ఉద్యమ స్వరూపాన్ని ఆకళించుకొని బిపిన్ చంద్రపాల్‌ను ఆంధ్రప్రదేశంలో పర్యటించవలసిందిగా ఆహ్వానించారు. బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశం వస్తున్నట్లు విని మద్రాసు నుండి సుబ్రహ్మణ్య భారతి ఆయన్ను కలుసుకోవడానికి రాజమండ్రి వచ్చినట్లు ఆనాటి ఉద్యమ నాయకులు ప్రవక్తం చేశారు. బిపిన్ చంద్రపాల్ రాజమండ్రిలో మూడు నాలుగు రోజులున్నారు. అత్యంత ఉత్తేజకరమైన ఈ సమాచారమంతా చిలకమర్తి లక్ష్మీనరసింహం స్వీయ చరిత్రలో ఉంది. ప్రకాశం పంతులు తమ్ముడు శ్రీరాములు బిపిన్ చంద్రపాల్ సభలకు రాజమండ్రిలో అధ్యక్షత వహించినట్లూ, పాల్ ఇంగ్లీష్ ప్రసంగాన్ని అంతా ధారణ చేసి ఆయన ప్రసంగం ముగిసిన తర్వాత తాను తెలుగులో రాజమండ్రి పౌర జనసందోహానికి ప్రబోధించినట్లూ చిలకమర్తి వారి వక్కణం. ఇటువంటి సభలోనే పాల్‌కు రాజమండ్రి పౌరులు వీడ్కోలు చెప్పే సందర్భంలో తాను ఆశువుగా భరత ఖండంబు చక్కని పాడియావు, హిందువులు లేగదూడలై యేడ్చుచుండ, తెల్లవారను గడసరి గొల్లవారు పితుకుచున్నారు మూతులు బిగియగట్టి, అనే పద్యం చెప్పినట్లు, ఆ పద్యం అతి స్వల్పకాలంలోనే ఆంధ్రదేశమంతా ప్రతి ధ్వనించినట్లూ చిలకమర్తి చెప్పారు.

ఆ రోజుల్లో హరికథలు చెప్పేవారంతా ఈ పద్యం తమ కథకాలక్షేపాలలో తప్పక వినిపించేవారట. బెజవాడలో కృష్ణానది రైలు వంతెనపై ఈ పద్యం సాక్షాత్కరించింది అని చిలకమర్తి రాశారు. వీరి సమకాలికులే చెన్నా ప్రగడ భానుమూర్తి, భానుమూర్తి రచించిన భారత మాత స్తవం మాలికావృత్తంలో సాగింది. నవ్యాంధ్ర సాహిత్య వీధులలో కురుగంటి వారు ఇట్లా వ్యాఖ్యానించారు. "1907 - 08 సంవత్సరాలలోనే సహాయ నిరాకరణాన్ని ఈ పద్య మూలంగా నిరూపించిన మహామహుడు భానుమూర్తిగారు." అప్పటికి గాంధీజీ సహాయ నిరాకరణోద్యమానికి రూపురేఖలే ఏర్పడలేదు.

తెలుగు నవల 1872 ప్రాంతాలలో పుట్టింది సంఘ సంస్కరణోద్బోధం కోసం ఆ తర్వాత ఇంచుమించు పాతిక సంవత్సరాలు ఆ ప్రయోజనోన్ముఖంగానే తెలుగు నవలారచన సాగింది. అయితే, ఈ శతాబ్ది మొదటి దశాబ్దంలో తెలుగు సాహిత్యంలో చారిత్రక నవలకు వచ్చిన ప్రాధాన్యం ఇంతా అంతా కాదు. 1905 నాటికే స్థాపితమైన విజ్ఞానచంద్రికా గ్రంథమండలి చారిత్రక నవలల పోటీని మాత్రమే నిర్వహించింది.

విజ్ఞానచంద్రికా గ్రంథమండలి సంఘ సంస్కరణ ధ్యేయంతో కాక, జాతీయోద్యమ వ్యాపనతత్పరతతో పని చేసింది. అందుకనే ప్రపంచ దేశ చరిత్రలు, ప్రపంచ దేశ మహాపురుషుల జీవిత చరిత్రలు తన తొలి ప్రచురణలుగా కొమర్రాజు లక్ష్మణరావు ఆధ్వర్యంలో వెలువరించింది. విమలాదేవి, ఆంగ్లరాజ్య స్థాపనం, →

50వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో

డా॥ మట్టా ఆరోగ్యం

వెంకటేశ్వర థియేటర్ రోడ్,
సత్తుపల్లి, ఖమ్మంజిల్లా.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో   Phone: 35035

Manju Modern Electronics

BPL Authorised Dealer's
Opp: Sub-Collector Office,
Narsipatnam-531 116

శుభాకాంక్షలతో

భాజీపురం గ్రామపంచాయతీ

మధిర మండలం, ఖమ్మం జిల్లా

సర్పంచ్:
శ్రీ ఎం.ఎ. రహీం



ఉపసర్పంచ్:
శ్రీ ఎస్.కె.మహబూబ్

వార్డు సభ్యులు:

1. ఖాజాబీ
2. మౌలాఖాన్
3. ఎస్.కె. బహద్దూర్
4. ఎం.డి. సుబానీ
5. ఎస్.కె. జాని
6. సుఫియాబేగం

శుభాకాంక్షలతో

జానకిపురం గ్రామపంచాయతీ

బోనకల్లు మండలం, ఖమ్మంజిల్లా

సర్పంచ్: శ్రీమతి కొమ్ముగిరి నాగేంద్రమ్మ
ఉపసర్పంచ్: తాళ్ళూరిబాబు

వార్డ్ మెంబర్స్

పత్తెపురపు భూలక్ష్మి	కర్లకంటి రామారావు
శ్రీమతి కోట వనమ్మ	బొల్లేపోగు రామారావు
శ్రీమతి చట్టు పుల్లమ్మ	శిరివేరి వెంకటేశ్వర్లు

స్వీపరు: కొమ్ముగిరి స్వామి.

శుభాకాంక్షలతో

చిరునోముల గ్రామపంచాయతీ

బోనకల్లు మండలం, ఖమ్మం జిల్లా

సర్పంచ్: నిమ్మతోట గోపయ్య
ఉప సర్పంచ్: చావా భద్రయ్య

వార్డ్ మెంబర్స్:

యిమ్మడి వెంకయ్య	నిమ్మతోట సుబ్బారావు
శ్రీమతి షేక్ సైదాబి	నిమ్మతోట వెంకటేశ్వర్లు
నర్సింగుల కోటేశ్వరరావు	ఆది కాజరమ్మ
పరిశ వెంకటి	జి.ఇ.ఒ. పి. కైలాసం
శ్రీమతి చాపలమడ్గు శేషమ్మ	గుమస్తా పి. రామారావు
చాపల మడ్గు శ్రీను	నిమ్మతోట ఖాన ఎం.పి.టి.సి.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

పెదబీరవల్లి గ్రామపంచాయతీ

బోనకల్లు మండలం

సర్పంచ్: మిరియాల వెంకటకృష్ణ
వైస్ ప్రెసిడెంట్: ఆళ్ళ హనుమంతరావు

వార్డు మెంబర్లు

కుక్కల ఆదిలక్ష్మి
బోగి నర్సింహారావు
చిన్నబోని కృష్ణ
షేక్ సైదా
పిట్టల అనుసూర్య
కర్లకుంట ఏసు
శ్రీమతి తాళ్ళూరి దుర్గమ్మ,
యనమద్ధి రాధాకృష్ణ
కర్లకుంట ముత్తయ్య

234

రాయచూరు యుద్ధం, అల్లాహెూ అక్బర్ వంటి చారిత్రక నవలలు ఆ గ్రంథ మండలి నుండి వెలువడ్డాయి. ఈ

కొమర్రాజు లక్ష్మణరావు

కాలంలో చిలకమర్తి వెంకట పార్వతీశ్వర కవులు చారిత్రక నవలా రచయితలుగానే ప్రసిద్ధులైనారు.

1908 నాటికే బంకించంద్రుడి ఆనందమఠం తెలుగులోకి వచ్చింది. అందులోదే వందేమాతరం గీతం. ఒక రకంగా చూస్తే బ్రహ్మ సమాజం బెంగాలీలను ప్రభావితం చేసినట్లే, దివ్యజ్ఞాన సమాజం తెలుగువారిని అంతగా ప్రభావితం చేసింది. జాతీయోద్యమానికి బానటగా పనిచేసింది దివ్యజ్ఞాన సమాజం.

న్యాయానికి స్వాతంత్ర్య సముపార్జనా కాంక్ష పందొమ్మిదో శతాబ్దంలో భారతదేశంలో ప్రవర్తిల్లిన మత సాంస్కృతికోద్యమాలన్నింటా అంతర్వాహినిగా ఉండనే ఉన్నది. రాజారామోహనరాయ్ ఇంగ్లండ్‌కు స్టీమర్‌లో ప్రయాణం చేస్తుండగా, స్పెయిన్ దేశపు ఓడ మీద ఆ దేశపు స్వాతంత్ర్య పతాకం కళ్ళబడినప్పుడు తన దేశానికి ఈ అదృష్టం ఎన్నడుపడుతుందా అని ఆయన కన్నీరు పెట్టుకున్నట్లు 1857 పూర్వరంగములు అనే గ్రంథంలో దిగవల్లి వెంకట శివరావు రాశారు. దయానందుని మహత్వకాంక్ష భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనమే. శ్రీ రామకృష్ణ పరమహంస కూడా భారతదేశానికి త్వరలోనే స్వాతంత్ర్యం సమకూరుతుంది అని ఆకాంక్షించేవారట. ఇక వివేకానందుని మహదాశయం భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనమే.

ఇంచుమించుగా 1910వ సంవత్సరం నుండి ఆధునిక తెలుగు సాహిత్యంలో జాతీయోద్యమ ప్రభావ ప్రబోధం కనపడుతున్నదని చెప్పవచ్చు.

ఒకవిధంగా తెలుగుసాహిత్యంలో ఆధునిక కవితా మార్గ ప్రవర్తకులు ఇద్దరు. వారే గురజాడ, రాయప్రోలు. ఒకరిది నవ్య సంప్రదాయమైతే, మరొకరిది సంప్రదాయ నవ్యత. తేదీలు, సంవత్సరాలు, గణాంకాల మాట కేమిగాని దేశమును ప్రేమించుమన్నా, ఏ దేశ మేగినా ఎందు కాలిడినా అనే వారి గేయ కవితలు ఆధునిక కవిత్వపు తూర్యారవాలైనాయి. గురజాడది విశ్వజనీన దృష్టి. రాయప్రోలుది జాతీయ ప్రబోధ దృష్టి. రాయప్రోలుకు, గురజాడకు జనన కాలం మధ్య ముప్పైఏళ్ళ వార ఉన్నది. రాయప్రోలు శాంతినికేతనంలో రవీంద్రుడి అంతేవాసిత్వంలో జాతీయోద్యమ ప్రేరితుడైనాడు. 1915 నాటికే ఆయన కరుణాసాంద్ర మోహనదాస కరమ చంద గంధి వంటి పద్యాలు, నల్ల మేకల మూక నవసి పోతున్నాది, తెల్ల పోతుల పొగరు త్రెళ్ళిపోతున్నాది, నెట్టరా అనే గేయము ఆంధ్ర భారతి పత్రికలో ప్రచురించారు. ఈ పత్రికలోనే గురజాడ అప్పారావు చిన్నకథలు, ముత్యాల సరాలు వచ్చాయి. 1908లో బొంబాయిలో వారపత్రికగా ప్రారంభమైన ఆంధ్రపత్రిక 1914 నుండి మద్రాసులో దినపత్రికగా కూడా వెలువడడం మొదలైంది. తెలుగునాట జాతీయోద్యమ వికాసానికి ఆంధ్రపత్రిక ఎంతగానో కృషి చేసింది.

వందేమాతరం ఉద్యమం నుండి క్విట్ ఇండియా ఉద్యమం వరకు మధ్యకాలంలో సహాయ నిరాకరణం, త్రివిధ బహిష్కారం (న్యాయస్థానాలు, ప్రభుత్వోద్యోగాలు, విద్యానంస్థలు), ఉప్పుసత్యాగ్రహం, వ్యక్తి సత్యాగ్రహం వంటి ఉద్యమాలు తెలుగువారిని ఉత్తేజితుల్ని చేశాయి. ఆ కాలంలో వెలువడ్డ అన్ని ప్రక్రియా రచనలలోనూ జాతీయోద్యమ ప్రభావం కనపడుతుంది. 1907 తర్వాత రాజమహేంద్రవరం, బందరు, విజయవాడ వంటి చోట్ల జాతీయ పాఠశాలలు నెలకొన్నాయి. బిపిన్ చంద్రపాల్ రాక సందర్భంగా బందరులో నెలకొన్న ఆందోళన వాతావరణాన్ని కురుగంటి సీతారామయ్య నవ్యాంధ్ర సాహిత్య వీధులలో ఇలా చెప్పారు. "నేను బందరులో చదువుకుంటూ ఉండేవాడను. పాల్‌గారు బందరు వచ్చిన దృశ్యం ఎన్నడూ మరవను. పట్టణమంతా పని స్తంభించిపోయింది. యావత్పట్టణం పాల్‌గారి ఊరేగింపుతో ఉన్నది. విద్యార్థులు పాఠశాలలకు పోలేదు. నభలకు హాజరుకావటం, నేను వందేమాతర గీతమూ, కేకా కూడా మొదటిమారు అప్పుడే విన్నాను.'
'

ఆ రోజుల్లో ఆంధ్రదేశంలో సుప్రసిద్ధ నటుడిగా గణుతికెక్కిన పిల్లలమర్రి సుందరరామయ్య గురించి చెపుతూ "ఆయన వందేమాతరం గీతం పాడుతూంటే యుద్ధం కోసం పిలిచినట్టే ఉండేది" అన్నారు కురుగంటివారు.

వందేమాతరం ఉద్యమాన్ని గూర్చి

చిలకమర్తి లక్ష్మీనరసింహం

చిలకమర్తి స్వీయచరిత్రలో ఇట్లా చెప్పారు. ''బిపిన్ చంద్రపాల్‌గారు చెన్నపురి రాజధానిలో రాజకీయోపన్యానము లీయదలచి కలకత్తా నుండి బయలుదేరి

ESTD - 1991 Ph:556007

రామకృష్ణ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్

N.A.D. KOTHA ROAD, NEAR N.S.T.L., VISAKHAPATNAM - 27

S.S.C- 1997 పరీక్షకు హాజరైన స్కూల్ విద్యార్థులు **222 ALL FIRST CLASSES**

H.T.No From	863694 to 863818	125
H.T.No from	876797 to 876893	97
		222

Mathematics లో 100 కి 100 సాధించినవారు-10
Mathematics 100 కు 99 సాధించిన వారు-21
Mathematics 100 కు 98 సాధించిన వారు-18
Mathematics 100 కు 97 సాధించిన వారు-23
Mathematics 100 కు 96 సాధించిన వారు-22
Mathematics 100 కు 95 సాధించిన వారు-11

S.S.C 97 పబ్లిక్ పరీక్షలలో 600 కు 500 లు ఆపైన సాధించినవారు-29

Science లో 100 కు 99 సాధించిన వారు -3
Science లో 100 కు 90 పైన సాధించిన వారు-18 మంది

Above 499 Marks	450 to 499 marks	400 to 449 Marks	391 to 399 Marks	TOTAL
29	133	59	1	222

అఆ ఇఈ ఉఊ ఋౠ ఎఏఐ ఒఓఔ అం:అః క

ఱ క్ష ళ హ స ష శ వ ల ర

ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ

"సంక్షేమానికి సప్తసూత్రాలు"



శ్రీనారాచంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి



1. "అందరికీ విద్య- అందరిదీ బాధ్యత"
2. "చిన్న కుటుంబం - చింతలేని కుటుంబం"
3. "నేటి పొదుపు - రేపటి మదుపు"
4. "సారాతాగితే అధోగతి - మానితే పురోగతి"
5. "పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు"
6. "శ్రమదానం - నిత్యాన్నదానం"
7. "ప్రకృతిసేవ - పరమాత్మ సేవ"

"తెస్తాయవి మనకు స్వర్ణమయ శ్రేయోరాజ్యం"





డి.సత్యమూర్తి బి.ఎ.,
జిల్లా రెవెన్యూ అధికారి,
ప్రకాశంజిల్లా, ఒంగోలు

డి. శ్రీనివాసులు ఐ.ఎ.ఎస్.
జిల్లా కలెక్టర్ ప్రకాశంజిల్లా ,ఒంగోలు



య మ భ బ ఫ ప న ధ ద థ త ణ ఢ డ ఠ ట

Prajasakti - PM-5.0-12

236

బరంపురం, విశాఖపట్టణముల మీదుగ రాజమహేంద్రవరం వచ్చిరి. వారి వచ్చి మొట్టమొదట యిన్నీసుపేటలో నుపన్యసించిరి. అప్పటి నుండియు ఆ భాగమునకు "పాలు చౌక"ని పేరు వచ్చెను. బిపిన్ చంద్రపాల్ గారు దొరతనం వారు హిందూ దేశమును పరిపాలించుచున్న పద్ధతులను ప్రబలంగా ఖండించుచు టవున్ హాలు యొక్క యావరణంలో అయిదు దినములు వరుసగా ప్రతి దినమును సాయంకాలమున ఇంగ్లీషులో గంభీరంగా నుపన్యసించిరి. శ్రీకృష్ణుని గానం విని మోడులు చిగిరించినట్లు,

రాయప్రోలు సుబ్బారావు

రాళ్ళు ప్రవించినట్లు బిపిన్ చంద్రపాలు గారి యుపన్యాసములు విని జనులుద్రేకపూరితులైరి."

ఆ తరువాత ఆంధ్రదేశంలో గొప్ప రాజకీయోద్రేకాన్ని సృష్టించింది గాడిచర్ల హరిసర్వోత్తమరావు నిర్బంధం. రాజద్రోహ నేరం క్రింద పూనాలో బాలగంగాధర తిలక్‌ను అరెస్టు చేసిన రోజుననే, అంటే 1908 జూలై 18వ తేదీన గాడిచర్ల హరిసర్వోత్తమరావును బందరులో అరెస్టు చేశారు. బెజవాడ సబ్ జైలులో నిర్బంధించారు. ఆ రోజులలో బెజవాడ నుండి హరిసర్వోత్తరామ స్వరాజ్య అనే వారపత్రికను నడుపుతూ ఉండేవారు. తిరునల్వేలిలో జరిగిన కాల్పులను గూర్చి ఉద్రేకపూరితమైన వ్యాసం స్వరాజ్య పత్రికలో ప్రచురించినందుకు హరిసర్వోత్తమరావును నిర్బంధించారు. కలకత్తా సమీపంలో మానిక్‌తోలా బాంబుల కుట్ర కేసును గూర్చి సమర్థిస్తూ కేసరి పత్రికలో బాలగంగాధర తిలక్ ప్రచురించిన వ్యాసం వల్ల ఆయన కారాగారవాసం అనుభవించవలసి వచ్చింది. తిలక్‌కు బర్మాలోని మాండలే నగరంలో ఏకాంత ప్రవాస కారాగారశిక్ష విధించింది అనాటి ప్రభుత్వం. అది కూడా ఆరు సంవత్సరాలు. ఈ కారాగారవాసశిక్ష భారతదేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. మాండలే జైలులో తిలక్ చాలా బాధలు అనుభవించినా భగవద్గీతకు గొప్ప వ్యాఖ్యానం ఆ ప్రవాస కారాగార జీవితంలో రాశారు. హరిసర్వోత్తమరావు అనుభవించిన కఠినశిక్ష కూడా తిలక్ మహాశయులు అనుభవించిన శిక్ష కంటే తక్కువైనదేమీ కాదు. అందువల్ల హరిసర్వోత్తమరావుని 'ఆంధ్ర తిలక్' అని కొనియాడారు తెలుగువారు. ఆంధ్రదేశంలో స్వరాజ్యోద్యమ యోధులలో హరిసర్వోత్తమరావు పొందిన కఠిన కారాగార క్లేశం తక్కినవారు పొందలేదనడం అతిశయోక్తి కాదు. ఆ తరువాత రాజకీయ ఖైదీలకు క్రమంగా కొన్ని సదుపాయాలు, సౌకర్యాలు లభిస్తూ వచ్చాయి. మొదటి రోజుల్లో మాత్రం అత్యంత క్రూర కఠిన దండనలకు సత్యాగ్రహులు గురి అయినారు. గాడిచర్ల అనుభవించిన విషాద క్రూర శిక్షను అయ్యదేవర కాళేశ్వరరావు స్వీయచరిత్రలో ఇట్లా అభివర్ణించారు.

"హరిసర్వోత్తమరావుగారు మూడు సంవత్సరములు కఠిన ఖైదును అనుభవించిరి. అప్పుడు రాజకీయ ఖైదీలకు ప్రత్యేక సౌకర్యములు లేవు. తక్కిన ఖైదీల వలెనే తలకు మురికి టోపి, కాళ్ళకు ఇనుప కడియములు తగిలించడం, మట్టలాగులు తొడగడం, గొంగట్లో పడుకోవడం, నెయ్యి, మజ్జిగ లేకుండా పప్పు పులుసుతో మట్టి చిప్పలో అన్నపు ముద్ద తినడం, మట్టిముంతలో నీరు త్రాగడం, పిండిని విసరడం మొదలైన జైలు పనులు చేయడం అంతా తక్కిన మామూలు ఖైదీలతో పాటే

గాడిచర్ల సర్వోత్తమరావు

జరిగినది. హరిసర్వోత్తమరావుగారు విడుదల అయి వచ్చిన పిమ్మట ఆయన భార్యకు కొంతకాలం పిచ్చెత్తినది కూడాను."

'బాలగంగాధర తిలక్' మహాశయుణ్ణి మాండలే కారాగారంలో నిర్బంధించడానికి ఒక సంవత్సరం పూర్వమే లాలా లజపతి రాయ్‌ని అరెస్టు చేసి మాండలే కారాగారానికి పంపడం జరిగింది. అంతకు పూర్వం బిపిన్ చంద్రపాల్ సభలో "భరత ఖండంబు చక్కని పాడియావు" అనే పద్యం చెప్పి ఆంధ్రదేశమంతటా గొప్ప సంచలనం సృష్టించిన చిలకమర్తి లక్ష్మీనరసింహకవి లజపతి రాయ్ నిర్బంధాన్ని గూర్చి కూడా ఖేదిస్తూ పద్యాలు చెప్పారు.

1913వ సంవత్సరం నుండి ప్రారంభమైన ఆంధ్రోద్యమం కూడా స్వరాజ్యోద్యమంలో అంతర్వాహినియై సాగింది. అందువల్ల తెలుగు వారి పూర్వ వైభవాన్ని సంస్మరించే, ప్రబోధించే రచనలు కూడా బయలుదేరాయి. రాయప్రోలు వారి అమరావతి విశ్వవిద్యాలయమున బౌద్ధులు విశ్వవిద్యాలయములు స్థాపించునాడు మొదలైన ప్రబోధ రచనలు, విశ్వనాథవారి ఆంధ్ర ప్రశస్తి, కొడాలి సుబ్బారావు హంపీ క్షేత్రం ఈ కాలంలో వెలువడి తెలుగు వారిని ఉత్తేజితుల్ని చేశాయి.

1919లో బాలగంగాధర తిలక్ మహాశయుడి మరణంతో గాంధీజీకి జాతీయోద్యమ నాయకత్వం సంక్రమించింది. పంజాబ్ దురంతాల వల్ల దేశంలో →

ప్రగతిపథంలో పెందుర్తి గ్రామపంచాయితీ



డాక్టర్ దొగ్గ అక్కయ్య
సర్పంచి

శ్రీమతి శరగడం విజయలక్ష్మి
ఉప సర్పంచి

వార్డుమెంబర్లు

1. శ్రీమతి పాలిశెట్టి లక్ష్మి
2. శ్రీ పెతకంశెట్టి రాము
3. శ్రీ వేగి పరమేశ్వరరావు
4. శ్రీ లాలం అప్పలనాయుడు
5. శ్రీమతి షేక్ షరాబి
6. శ్రీ చింతాడ అప్పారావు
7. శ్రీ గొట్టపు సంఘమేశ్వరరావు.
8. శ్రీమతి కసిరెడ్డి సత్యవతి
9. శ్రీ కరక రమణ
10. శ్రీ ఎర్ర అప్పారావు
11. శ్రీ కొల్లు సత్యనారాయణరాజు
12. శ్రీ శరగడం సత్యనారాయణ
13. శ్రీ పోలారపు అప్పారావు

ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు

★ చిన్న తరహా మంచి నీటి సరఫరా పథకం ఏర్పాటు.

47 కుళాయిలతో 1/3 వంతు గ్రామానికి మంచినీటి సరఫరా ఎస్.సి కాలనీలో మరొక మంచినీటి పథకం నిర్మాణం.

★ వెలంపేట, రాతి చెరువు, దొగ్గవానిపాలెం గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్మాణానికి ప్రతిపాదనలు.

★ విద్యుత్ సౌకర్యం మెరుగుదలకు కృషి. 624 ఫ్లోరోసెంటు, 64 మెర్క్యూరీలైట్ల ఏర్పాటు.

★ రాజ్యసభ సభ్యులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణగారి పది లక్షల నిధులతో రెండు కమ్యూనిటీ హాళ్లు, కళ్యాణమండపం నిర్మాణం.

★ రోడ్డు సౌకర్యం మెరుగుదలకు కృషి.

★ రూ 16.5 లక్షల వ్యయంతో మార్కెట్ దుకాణాల నిర్మాణం

★ శ్రమదానంతో రూ. 23 లక్షల విలువైన రోడ్లు నిర్మాణ పనులు పూర్తి

★ లోక్‌సభసభ్యులు శ్రీ టి. సుబ్బిరామిరెడ్డిగారి నిధులతో (రూ.1.5 లక్షలు)

★ రైల్వేగేటువద్ద బి.టి రోడ్డునిర్మాణం.

పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు: శ్రీ గొట్టిముక్కల సూర్యనారాయణ ఆచార్యులు

గొప్ప సంక్షోభం చెలరేగింది. బ్రిటిష్ ప్రభుత్వం దమనకాండ సాగించిన కొద్దీ భారతీయులలో సత్యాగ్రహోద్యమం, అణచివేత చర్యల నిరోధ తీవ్రత కూడా ఎక్కువైనాయి. ఆనాటి సాహిత్యంలో ఈ నిరసన కనపడుతుంది.

కొడాలి ఆంజనేయులు గొప్పకవి. ఒకప్పుడు విశ్వనాథ

మట్నూరు క్రిష్ణారావు

సత్యనారాయణతో జంటకవి. 'సత్యాంజనేయ కవు'లని వీరి గీతాలు కృష్ణాపత్రికలో కనపడతాయి. కొడాలి వారు అవతార పరివర్తనం అనే నాటకం రచించారు. ఈ నాటకం ప్రచురణ కాకుండానే సంచలనం సృష్టించింది. విశ్వనాథ వారికి ఇబ్బంది కలగకుండా కర్తృత్వం తమ పేరనే ప్రకటించారు కొడాలి వారు. ఒకటి, రెండు ప్రదర్శనలైనా జరిగాయో లేదో ఈ రాత ప్రతిని జప్తు చేశారు. నాటకాన్ని నిషేధించారు. అవతార పరివర్తనం ఇతివృత్తం ఏమంటే, తిలక్ మహాశయుడి స్వర్గతితో భారతమాత విమోచన నాయకత్వ బాధ్యత గాంధీజీకి పరివర్తనం చెందడం. జైలులో చందమామ వంటి హృద్యమైన ఖండికలెన్నో రచించిన కొడాలి వారు కారాగార క్లేశాన్ని అనుభవించారని వేరే చెప్పాలా? ఆ తర్వాత ఆ మహాకవుల మార్గాలు వేరైనాయి. విశ్వనాథవారు పూర్తిగా సాహిత్యానికే అంకితమైపోగా, కొడాలి వారు జాతియోద్యమానికే తమ జీవితాన్ని అర్పించుకున్నారు.

సహాయ నిరాకరణోద్యమం ముమ్మరమైన కాలానికి జాతీయోద్యమ ఉత్తేజాన్ని ప్రతిబింబించే కథలు, నాటకాలు, నవలలు, ముఖ్యంగా గేయ కవిత్వం వెలువడ్డాయి. పల్లెటూళ్ళలో సంప్రదాయసిద్ధంగా పాడుకొనే భజన గీతాల వరవడిలో, శతకాల బాణీలో ఎన్నో రచనలు వచ్చాయి.

పూర్తి సంప్రదాయ వాదిగా పరిగణితులైన విశ్వనాథ సత్యనారాయణ అంతరాత్మ అనే తొలి రచనలో జాతీయోద్యమ ప్రభావం ఇతివృత్తంగా కనపడుతుంది. ఇది అసంపూర్ణ రచన. దీనిని వారు పూర్తి చేస్తే బాగుండేది. బందరులో విశ్వనాథ వారు చదువుకుంటున్న రోజులలో కళాశాల విద్య బహిష్కరణ, ఉద్యమ తీవ్రత మొదలైనవిఈ అసంపూర్ణ నవలికలో ప్రసక్తమైనాయి.

తెలుగునాట 1920 నుండి 1940 వరకు రెండు దశాబ్దాలు, స్వరాజ్యోద్యమం తీవ్రతరంగా సాగింది. తెలుగువారు పల్లెల నుండి, పట్టణాల నుండి వేలమంది జైళ్ళ పాలైనవారు. ఈ మధ్యకాలంలోనే అడవి బాపిరాజు నారాయణరావు, ఉన్నవ లక్ష్మినారాయణ - మాలపల్లి, విశ్వనాథ వేయిపడగలు వంటి ఐతిహాసిక నవలలు వచ్చాయి. దేశాన్ని పట్టి పీడిస్తున్న అస్పృశ్యతా నిర్మూలన ప్రబోధం ఇతివృత్తంగా గల ఎన్నో మంచి నవలలు వెలువడ్డాయి.

తిరుపతి వెంకటకవుల మహాభారత ఇతివృత్త నాటకాలకు ఎక్కడ లేని కీర్తి, ప్రచారాలు రావడానికి కూడా జాతీయోద్యమ ప్రభావమే ముఖ్యకారణం. బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, దామరాజు పుండరీకాక్షుడు వంటి గొప్ప రచయితలు తమ నాటకాల ద్వారా, పాటల ద్వారా ఎంతో ప్రసిద్ధి పొందారు ఆ రోజుల్లో.

1920వ సంవత్సరం తర్వాత గేయాలూ, కావ్యాలూ రాసిన వారిలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, గరిమెళ్ళ సత్యనారాయణ, మాధవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రి ప్రముఖులని నవ్యాంధ్ర సాహిత్య వీధులలో కురుగంటి సీతారామయ్య పేర్కొని, వీరి రచనలు సమీక్షించారు.

బలిజేపల్లి వారు స్వరాజ్య రథం, స్వరాజ్య సమస్య అనే ఖండ కావ్యాలు ప్రకటించారు. వీటిలో రచనలు అత్యంత దేశభక్తి ప్రదీప్తములు. స్వరాజ్యోద్యమమూ, దాని స్వరూప స్వభావాలు, తిలక్ మహాశయుడి త్యాగం, గాంధీజీ ప్రబోధం, ప్రజల కర్తవ్యం వివిధ ఖండికలుగా బలిజేపల్లివారు రచించారు. ఇక గరిమెళ్ళ

వడ్డాది సీతారామాంజనేయ కవి

సత్యనారాయణ 1922 తర్వాత మెప్పుపొందారు. గరిమెళ్ళ వారిని గురించి, ఆయన రచించిన మా కొద్దీ తెల్ల దొరతనం పాట గురించీ టేకుమళ్ళ కామేశ్వరరావు గారిట్లా రాశారు.

''ఆయన ఒకే ఒక పాట సృష్టించేడు. రాజకీయ స్వాతంత్ర్యపు పాట. దానిని పాడని పెద్దవారు గాని, ముసలి వారుగాని, పసిబిడ్డలు గాని, స్త్రీలు గాని, పురుషులు గాని లేరు. కాంగ్రెస్ వలంటీర్లు ఖద్దరు ఉడుపులను ధరించి, గాంధీ టోపి పెట్టుకొని బారులు తీరి మూడు రంగుల జాతీయ జెండాను ఎగుర వేసుకొంటూ మా కొద్దీ తెల్ల దొరతనం - దేవ - మాకొద్దీ తెల్ల దొరతనం అనే పల్లవితో ఆకాశం ఎగిరిపోయేటట్లు వీధులలో కవాతు చేసేవారు.''

ఒకసారి సబర్మతీ ఆశ్రమంలో

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

The Vaddigudem Primary Agricultural Co-op. Credit Society Ltd.

No.B.1060, Vaddigudem, Khammam.

Secretary: V.V. Bhaskara Rao, Ph.6852 President: M. Adinarayana, Ph. 6852

సంఘం స్థాపించిన తేది: 1/2/1957
సంఘం పరిధిలోని గ్రామములు (4) సంఘ సభ్యుల సంఖ్య: 735

సంఖ్య	రుణములు	సంఖ్య	రుణములు
1996-97	స్వల్పకాలిక రుణములు	423	రు.23,60,000లు
	మధ్యకాలిక రుణములు	107	రు. 8,50,000లు
	దీర్ఘకాలిక రుణములు	30	రు. 10,80,000లు
1997-98	స్వల్పకాలిక రుణములు	289	రు. 17,16,000లు
	దీర్ఘకాలిక రుణములు	11	రు. 3,10,700లు

1996-97 సం॥ అప్పులు వసూళ్ళు 100%, 1997 సం॥ అప్పులు వసూళ్ళు 90%
ఈ సంఘము గత 1996-97 వసూళ్ళు కార్యక్రమములో ఉన్నత సంఘం క్రింద ఎంపిక చేసి జిల్లాలో 3వ స్థానం సాధించింది. (అవార్డు కూడా ఇచ్చినారు)

పాలకవర్గ సభ్యులు

1. శ్రీ ముత్యాల ఆదినారాయణ	అధ్యక్షులు
2. శ్రీ కోలా బాబూరావు	ఉపాధ్యక్షులు
3. శ్రీ రేవు జోగారావు	డైరెక్టర్
4. శ్రీ ముత్యాల రాజారావు	డైరెక్టర్
5. శ్రీ బి.సూర్యప్రకాశరావు	డైరెక్టర్
6. శ్రీ బి.రామారావు	డైరెక్టర్
7. శ్రీ పి.ముత్యాలరావు	డైరెక్టర్
8. శ్రీ ఎం.నాగరాజు	డైరెక్టర్
9. శ్రీ తాళ్ళ రాజారావు	డైరెక్టర్
10. శ్రీమతి ములకలపల్లి సరోజిని	డైరెక్టర్
11. శ్రీమతి బచ్చు రాజేశ్వరి	డైరెక్టర్
12. శ్రీమతి బొర్రా దుర్గాంబ	డైరెక్టర్
13. శ్రీ కుంజా కన్నయ్య	డైరెక్టర్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి॥ వి.ఆర్.పురం నెం.1081

మొత్తం సభ్యుల సంఖ్య - 2044
సంఘ పరిధిలోని గ్రామముల సంఖ్య-36 సంఘం స్థాపించిన తేది: 1-1-1951.

	సంఖ్య	మొత్తం రూ.
1996-97 సం॥ ఖరీఫ్ స్వల్పకాలిక రుణాలు	406	రు.13,77,400లు
దీర్ఘకాలిక రుణాలు	1	రు. 1,75,000 లు
ట్రాక్టరు (1)		
1997-98 సం॥ ఖరీఫ్ స్వల్పకాలిక రుణాలు	414	రు.15,59,000లు

1996-97 సం॥ అప్పులు వసూళ్ళు 76% 1997 సం॥నకు అప్పులు వసూళ్ళు 60%
పి.ఎ.సి.ఎస్. వి.ఆర్.పురం సంఘ మెంబర్లకు ఇచ్చిన రుణాలు.

	సభ్యులు	
దీర్ఘకాలిక రుణములు ట్రాక్టర్లు	2	రు. 3,15,000లు
1997-98 సం॥ స్వల్పకాలిక రుణములు	414	రు. 15,59,000లు
మొత్తం	416	రు. 18,74,000లు

పాలకవర్గ సభ్యుల వివరములు

1. శ్రీ మామిడి వెంకటరమణ అధ్యక్షులు
2. శ్రీ వాదం కృష్ణ ఉపాధ్యక్షులు

3. శ్రీ కడుపు వెంకటేశ్వర్లు	డైరెక్టర్	9. శ్రీ మెంతుల సత్యనారాయణ	డైరెక్టర్
4. శ్రీ గండేశి త్రినాథ్‌రెడ్డి	డైరెక్టర్	10. శ్రీ వడ్డాణపు అంజన్‌రావు	డైరెక్టర్
5. శ్రీ పండా ముత్యాలు	డైరెక్టర్	11. శ్రీ సోడె వెంకట్రామయ్య	డైరెక్టర్
6. శ్రీ బచ్చు సూర్యారావు	డైరెక్టర్	12. శ్రీమతి వెన్నపూస వరలక్ష్మి	డైరెక్టర్
7. శ్రీ మాచర్ల గంగయ్య	డైరెక్టర్	13. శ్రీమతి గోలి నాగమణి	డైరెక్టర్
8. శ్రీ ముత్యాల నాగేశ్వరరావు	డైరెక్టర్	14. శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు	సెక్రటరీ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

వ్యవసాయ సాంఘిక అభివృద్ధి సంస్థ, రేఖపల్లి ఖమ్మం జిల్లా

ఖమ్మం జిల్లా, వి.ఆర్.పురం మండలంలోని ఎ.ఎస్.డి.ఎస్. (అగ్రికల్చర్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్‌సొసైటీ) గత 10 సంవత్సరాలనుండి గిరిజన గ్రామాలలోని అనేక కార్యక్రమాలలో గిరిజనులను చైతన్యవంతులుగాను, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నది.

1.ఆరోగ్య కార్యక్రమం: ఆరోగ్యము, విద్య, పరిశుభ్రత మొ॥ అంశములపై గిరిజనులలో అవగాహన పెంపొందించుటకు, ఫిల్మ్ షోస్, కుటుంబ నియంత్రణ ఉపయోగములు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆరోగ్యపరిరక్షణ కొరకు వారికి తెలియజేయుటకు గాను స్థానిక కళాకారులతో చిన్న వీధి నాటకములు, జానపద గీతములు ఆలపించుట ద్వారా జనాభా పెరుగుదల, మూఢ నమ్మకాలు, వీటి వల్ల వచ్చేరోగాలు, సమస్యలు తెలియజెప్పడం జరిగింది. కుటుంబ నియంత్రణ శిబిరంలో 35 మందికి ఆపరేషన్లు చేయించటం జరిగింది. టి.బి. రోగులకు శిబిరం నిర్వహించి 68 మందికి టి.బి. రోగులకు చికిత్స చేయించటం జరిగింది.

2. అడవుల పెంపకం: ప్రజలలో అడవుల పెంపకం వల్ల లాభాలు, ఉపయోగాలు వివరించి వారిద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టటం జరిగింది.

3. Joint Forest Management (ఉమ్మడి అటవీ యాజమాన్యం): ఫారెస్టు డిపార్ట్‌మెంట్, మరియు గ్రామస్తులు ఉమ్మడి యాజమాన్యంతో వనసంరక్షణ సమితులు 4 ఏర్పాటుచేసి అడవులు కాపాడుట, మొక్కలు నాటుట కార్యక్రమములు చేపట్టుట జరిగినది. జె.ఎఫ్.ఎం. గ్రామ అభివృద్ధి నిధులలో గ్రామ అవసరాల కొరకు, మైక్‌సెట్స్, వంటపాత్రలు మొ॥ ఏర్పాటు జరిగినవి.

4. పొదుపు కార్యక్రమములు: గ్రామములలోని గిరిజనులతో 15 మందిని ఒక గ్రూపుగా చేసి వారిచే పొదుపు కార్యక్రమం చేయించటం జరుగుతోంది. ఇలాంటివి 20 గ్రూపులు కలవు. వీరికి డి.ఆర్.డి.ఎ. నుండి, రివాల్వింగ్ ఫండ్స్, బ్యాంకు రుణాలు ఇప్పించటం జరుగుతోంది.

5. 'వాటర్ షెడ్' కార్యక్రమాలు: డి.ఆర్.డి.ఎ. ఖమ్మం, వారి సహకారంతో 8 వాటర్ షెడ్స్ ఏర్పాటుచేసి వాటి ద్వారా చెర్వులు నిర్మాణం, భూములు బాగుచేయుట, సామాజిక వనముల పెంపకం, ఇతర అభివృద్ధి పనులు చేయుచున్నాము.

6. బంజరు భూమి పంపిణీ: వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి గ్రామంలో 14-00 ఎసి. కన్నాయిగూడెంలో 7-00 ఎసి. మొద్దులగూడెంలో 6-00 ఎసి. ప్రభుత్వ భూమిని గుర్తించి 37మంది పేద గిరిజనులకు ఈ భూమిలోనికి దింపి ఈ విషయం రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వచ్చి వీరికి పొజిషన్ పట్టాలు ఇప్పించటం జరిగింది.

గాంధీజీ జాతీయ గీత రచయితలందరినీ సమావేశపరిచారట. ఈ పాట రాసినందుకు తనకు ఏడాది కఠిన కారాగారశిక్ష లభించిందని గరిమెళ్ళ వారు చెప్పగా, గాంధీజీ నమ్మలేదట. ఏదీ పాడమన్నారట. అప్పుడు గరిమెళ్ళ వారు సముద్రం హోరెత్తినట్లు ఈ పాట పాడి వినిపించారు. గాంధీజీ చాలా మెచ్చుకుని తక్కిన భాషలన్నిటా కూడా ఇదే బాణీలో ఇటువంటి పాటే రాయాల్సిందని

గరిమెళ్ళ సత్యనారాయణ

రచయితలను కోరారని టేకుమళ్ళ కామేశ్వరరావుగారు - నా వాఙ్మయమిత్రులన్న గ్రంథంలో రాశారు. ఈ పాటను పాడిన వాళ్ళందరికీ ఆనాటి పరాయి ప్రభుత్వం జైలుశిక్ష విధించింది. కేవలం ఈ గీతం ఆలపించి వేలమంది జైలు పాలైనారు. ఆ రోజుల్లో ఏ మహోపన్యాసాలు, ప్రబోధాలు చేయని పని ఈ పాట చేసింది. ఆ తర్వాత ఈ పాట ఇంగ్లీషు అనువాదాన్ని ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు గారు తమ స్వరాజ్య పత్రికలో ప్రకటించారు. ఆచార్య రంగా గరిమెళ్ళ వారిని 'ప్రజా పాటల త్యాగయ్య' అని మెచ్చుకున్నారు. ' ఆయన తెలుగువారికి సుబ్రమణ్య భారతి వంటివాడు. తెలుగు వారీయనను గౌరవించలేదు' అని బాధపడ్డారట వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి.

మాధవపెద్ది బుచ్చిసుందర రామ శాస్త్రి "అంటరాని వారెవరో కారు మా వెంట రాని వారే" అనే పాట బహుళ ప్రచారం పొందింది. మమ్ము బ్రోవ మహిని వెలసితివా మహాత్మ గాంధీ, దేశమాత సేవ చేయండీ, జనులార మీరు దేశ దాన్యం తొలగ ద్రోయండీ, మేలుకొనుమీ భరతపుత్రుడ, మేలుకొనుమీ సుజనమిత్రుడ మొదలైన గేయాలు తెలుగు వారి కెంతో ప్రీతిపాత్రమైనాయి.

తెలుగువారి జాతీయ గీత రచయితలలో గరిమెళ్ళ వారి తర్వాత పేర్కొనవలసిన వారు వడ్డాది సీతారామాంజనేయ కవి. ఆయన రచించిన దండాలు దండాలు భారతమాతా, అవి, అందుకొని దీవించు భారతమాతా, రెండు వందలేండ్ల కింద భారతమాత, కుంపినోడు దిగినాడె భారతమాతా, దిగి యూరకున్నాడా భారతమాతా, మాకు, చిప్ప చేతికిచ్చినాడే భారతమాత అని ఉత్తేజకరమైన శైలిలో ఈ సుదీర్ఘ గేయం సాగుతుంది. ఇది ఆ రోజుల్లో బహుళ ప్రచారం పొందింది. వీరిదే దండాలండోయ్, మేముండ లేమండోయ్ బాబు, ఉప్పుకును పన్ను బాబు పప్పుకును పన్ను బాబు కొవ్వు కాన్త దేవుడికి వొప్పుకుంటే పన్ను బాబు వంటి గీతాలు జానపద గీతాల స్థాయి సాధించి తెలుగు ప్రజల రసనాగ్రాల నర్తించాయి. జయగాంధి దేవ మంగళం నీకు, సత్యాగ్రహా శ్రమతా వసా మంగళం వంటి మంగళహారతులు పుట్టాయి. దామరాజు పుండరీకాక్షుడు కర్త అని చెపుతున్న శ్రీ గాంధి నామం మరువాం మరువాం, సిద్ధం జైలుకి వెరువాం వెరువాం, కూడి భరతమాత గొలుతాం, కొలుతాం, భూదేవి గుణముల దలతాం, తలతాం ఆ రోజుల్లో చాలా ప్రాచుర్యం పొందింది. గాంధీ పిలుపు విని జాతీయోద్యమంలోకి ఉరికిన దేశభక్తుడు పుండరీకాక్షుడు గారు. 1920 - 24లలో అనేకములైన దేశీయ రచనలను సలిపి దేశీయులలో దేశభక్తినీ, త్యాగ గరిమనూ పురికొల్పినాడు. అసహాయోద్యమంలో పాల్గొని కృషి చేసినాడు. జాతీయ ప్రబోధకాలైన నాటకాలను రచించి, నట సమాజాల చేత వాటిని ఆడించి దేశాన్ని ఉత్రూతలూగించిన వ్యక్తి. స్వరాజ్య సోపాన నిలయమని పేరు పెట్టి దాని తరపున ఆ నాటకాలను ప్రచురిస్తూ ప్రచారం గావించాడు. అప్పుడు ప్రభుత్వం వీటిని ఆడరాదని ఆంక్ష కూడా వేసినది.

స్వరాజ్య సోపానం, గాంధీ విజయం, పాంచాల పరాభవం లేక పంజాబు దురంతములు అనే నాటకాలు, కలియుగ ప్రహ్లాద అనే హరికథ మొదలైన రచనలు చాలా ప్రచారం పొందాయి. పెదనందిపాడు పన్నుల నిరాకరణం - ఇతివృత్తంగా గుంటూరు గొప్ప అనే రచన చేశాడీయన.

ఆంధ్రరత్న దుగ్గిరాల

దుగ్గిరాల గోపాలక్రిష్ణయ్య

గోపాలకృష్ణయ్య తెలుగు రచనలు, ఆయన చాటువుల ద్వారా ప్రసిద్ధం. ఆయన సమకాలీన కవులను ఎంతో ఉత్తేజపరిచాడు. బసవరాజు అప్పారావును ఎంతో ప్రభావితం చేశాడీయన. అడవి బాపిరాజు ఈయనపై గీతాలు రాశాడు. ఆయన నడిపిన పేరాల - చీరాల సత్యాగ్రహం బ్రిటిష్ పార్లమెంటునే ఒక్క కుదుపు కుదిపింది. 'ఆంధ్రరత్న' అనే ఈయన బిరుదు అన్వర్థమే. కేంద్ర సాహిత్య అకాడమీ బహుమానం పొందిన శ్రీమతి మాలతీ చందూర్ నవల హృదయనేత్రి చీరాల - పేరాల సత్యాగ్రహ దివ్యోజ్జ్వల చరిత్రే. ఆనాటి సత్యాగ్రహ సంబంధి సమరగాథలన్ని హృద్యంగా చిత్రీకరించారు రచయిత్రి. గోపాలకృష్ణయ్య త్యాగజీవితాన్ని గూర్చి వచ్చిన గొప్ప నవల అని చెప్పవచ్చు హృదయనేత్రి అనే ఈ నవలను.

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

మల్లవరం గ్రామపంచాయతీ

తల్లాడ మండలం, ఖమ్మంజిల్లా



శ్రీ దుగ్గిదేవర నర్సయ్య
సర్పంచ్

అమరజీవి బోడేపూడి
వెంకటేశ్వరరావు

శ్రీ కటిక వెంకటేశ్వర్లు
ఉపసర్పంచ్

శ్రీ దుగ్గిదేవర నర్సయ్య
సర్పంచ్

శ్రీ కటికి వెంకటేశ్వర్లు
ఉపసర్పంచ్

వార్డు సభ్యులు:

శ్రీమతి పునాటి లీలావతి	శ్రీమతి కటికి భారతమ్మ	శ్రీ షేక్ అజగర్ సాహెబ్
శ్రీ చెరుకూరి శ్రీనివాసరావు	శ్రీ తోట కృష్ణయ్య	శ్రీ అద్దంకి దానియేలు
శ్రీ గుడిపల్లి తిరుపతయ్య	శ్రీ దడిపల్లి శీతారాములు	శ్రీమతి అద్దంకి శాంతమ్మ
	శ్రీ చాపల భిక్షమయ్య	శ్రీమతి తాటి తిరపతమ్మ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఎం. పెద్ద సత్తిరెడ్డి
సర్పంచ్

నెల్లిపాక గ్రామ పంచాయతీ

అశ్వాపురం (మం), ఖమ్మం (జిల్లా)

శ్రీ మిట్టకంటి పెద్దసత్తిరెడ్డి సర్పంచ్

శ్రీ వీరమాచిని రాజశేఖర్ ఉప సర్పంచ్

వార్డు సభ్యులు : శ్రీమతి జి. ఉమారాణి, శ్రీ గొర్రుముచ్చి అచ్చయ్య, శ్రీ చేమంతుల రామకృష్ణ, శ్రీ పాడియం వెంకయ్య, శ్రీమతి బద్ధి ధనమ్మ, శ్రీ కాశబోయిన సైదయ్య, శ్రీమతి బి.పద్మ, శ్రీ వి. బాలు, శ్రీ సామ కృష్ణారెడ్డి

అభివృద్ధి కార్యక్రమాలు :

* బేతిస్ని పెదరామకృష్ణ ఇంటి దగ్గర నుండి పి.డబ్ల్యు.డి. రోడ్డు వరకు రు.16వేలతో గ్రావెల్‌రోడ్డు.
* మండ్రు నారాయణరావు ఇంటి దగ్గర నుండి పి.డబ్ల్యు.డి. రోడ్డు వరకు రు.15వేలతో గ్రావెల్ రోడ్డు.
* ఎస్.సి. కాలనీలో రు.18వేలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం.
* జన్మభూమిలో మొండికుంట ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి భద్రాచలం వెళ్ళే ఆర్‌అండ్ బి రోడ్డు వరకు రు1.50లక్షలతో రోడ్డు నిర్మాణం.
* 2 లక్షల రూపాయలతో తుమ్మల చెరువు రిపేరు.
* 20వేల రూపాయల విలువైన 135 వీధి దీపాల విద్యుధీకరణ

242

దువ్వూరు రామిరెడ్డి

చిత్తరంజన్ దాస్, లజపతిరాయ్, దాదాభాయి నౌరోజి, బాలగంగాధర తిలక్, సరోజినీ దేవి వంటి ఉత్తమ దేశభక్తులు, స్వాతంత్ర్యోద్యమ కర్తలను గూర్చి ఆనాటి రచయితలు మెప్పు పద్యాలు రాశారు. బసవరాజు అప్పారావు గాంధీజీని గూర్చి రచించిన గీతాలలో కొల్లాయి గట్టితేనేమి చాలా ప్రచారం పొందింది. అప్పారావు మొత్తం పది దాకా జాతీయ గీతాలు రచించారు. స్వరాజ్యలక్ష్మి పెండ్లి, జాతీయ పతాకం, వేణునాదం, బాపూజీ మాబాస్ మొదలైన గీతాలు బసవరాజు అప్పారావు ఆర్ద్రచిత్తాన్నీ, దేశభక్తినీ వెల్లడిస్తాయి. ఇంటింటా తమకంతో పాడుకొనే పాటలైనయి ఆయన గీతాలు. చలన చిత్రాలలో కూడా ప్రవేశించాయి. కొల్లాయి గట్టితేనేమి అనే ఆయన పాట చరణాన్ని తమ నవల పేరుగా పెట్టుకున్నారు మహీధర రామమోహనరావు. సత్యాగ్రహోద్యమపు తొలి ఘట్టాల తెలుగుదేశపు, అందునా గోదావరి జిల్లాల సామాజిక జీవన చరిత్ర ఈ నవల. మూడు దశాబ్దాల రాజకీయ, సాంఘిక వికాస పరిణామాలు వివరిస్తుంది.

జాతీయోద్యమం ఆలంబనగా చేసుకుని తెలుగులో వచ్చిన నవలలు ఈ నూరేళ్ళలో నూరైన ఉంటాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో కూడా ఆనాటి సమాజాన్ని, స్వాతంత్ర్యోద్యమ త్యాగ జీవితాలను చిత్రించే నవలలు ఎన్నో వచ్చాయి. ఇక ఉన్నవ వారి మాలపల్లి, అడవి బాపిరాజు నారాయణరావు, ఉప్పల లక్ష్మణరావు అతడు - ఆమె, కొడవటిగంటి కుటుంబరావు చదువు, విశ్వనాథ వారి వేయిపడగలు జాతీయోద్యమ ప్రభావాన్ని చిత్రీకరించిన నవలలే.

అట్టడుగు వర్గాల, ముఖ్యంగా అస్పృశ్య సమాజాల దీనగాథలను ఈ శతాబ్ది రెండు మూడు దశకాల నుండి గొప్ప రచయితలు కథా వస్తువు చేసుకున్నారు. 1925 ఫిబ్రవరి శారద మాసపత్రిక సంచికలో లాజరస్ అనే కథ ఉంది. ఈ పత్రిక బందరు నుండి వెలువడేది. 'భాసుడు' అనే కలం పేరుతో రచయిత కథ రాశారు. ఆయనెవరో ఇంతవరకు ఇదమిద్ధంగా తెలియదు. గాంధీజీ ప్రేమ సిద్ధాంతాన్ని కథారూపంగా రచయిత ప్రతిభావంతంగా ఈ రచనలో శిల్పించాడు. తెలుగులో దళిత జీవన దీనగాథలకు ఈ కథే నాంది పలికిందేమో ననుకోవాలి. ఆ తర్వాత వచ్చిన దళిత కథలలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఇలాంటి తవ్వాయి వస్తే, కరుణ కుమార పోలయ్య, వేలూరి శివరామ శాస్త్రి వృత్యయం చెప్పదగినవి. భారతి పత్రికలో రాయసం వెంకట శివుడు ఈ సమస్యను తీసుకొని ఒక గొప్ప కథను రాశారు. తన ప్రపంచం వేరైనా చలం కూడా స్వాతంత్ర్యోద్యమ ప్రభావితుడై ఒక కథ రాశారు. ఆ కథ పేరు సుశీల. ఖద్దరు కట్టడం, జైలుకి వెళ్ళడం, సహాయ నిరాకరణోద్యమం ఈ కథలో సన్నివేశాలైనాయి. అడవి బాపిరాజు రచించిన ద్వేషం సత్యాగ్రహోద్యమాన్ని చిత్రించే గొప్పకథ. ఈ కథలో ఆయన గాంధీ మహాత్ముణ్ణి గొప్పగా వర్ణించారు.

ఏ గొప్ప రచయిత అయినా సమకాలీన సామాజిక పరిణామాలను పట్టించుకోకుండా నేల విడిచి సాము చేయలేడు. బుచ్చిబాబు నవల చివరకు మిగిలేదిలో కూడా స్వరాజ్యోద్యమ గాథ వస్తుంది. అందులో అమృతం ఖద్దరు చీరలు మాత్రమే కడుతుంది. దయానిధి మామగారు పోలీసాఫీసరు. సహాయ నిరాకరణోద్యమ బద్ధవిరోధి. స్వాతంత్ర్యానంతర కాలంలో వచ్చిన పాలగుమ్మి పద్మరాజు రామరాజ్యానికి రహదారి స్వాతంత్ర్యోద్యమ గాథే. అట్లానే పోలాప్రగడ సత్యనారాయణమూర్తి రచించిన కౌసల్య అనే నవల.

కవులు, కథా రచయితలు, నవలా రచయితలు, నాటక రచయితలు ఈ శతాబ్ది పూర్వార్ధంలో స్వాతంత్ర్య జాతీయోద్యమ ప్రభావం నుండి దూరంగా వెళ్ళలేదు. రత్నచ్యుతి పేరుతో మహాకవి జాషువా ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య అకాలమృతికి సంతాప సూచకంగా రచించిన పద్యాలు రత్నకాంతులు వెదజల్లేవే. పెదవి గదలించి నీవు నవ్వింపనట్టి, భారతీయుడు, నొక తెల్లవాడులేడు. ఇంత చాతుర్య జలనిధి వింతలోన రూపు మాసితివే రత్నరూప కృష్ణ, దాసువోయిన యల కల్కతాపురంబు పగిది, గుంటూరు పురిశోక భరితమయ్యె, మరణధాటికి, జరకు, దత్తరముపడని తతయశఃకాయ మిప్పుడు దాల్చినావు, ఇప్పుడు జీవించి యున్నాడ వింద్ర సభకు రత్నదీపంబు లేని కొరంత దీర్చి అనే భావాలు జాషువా మహాకవి ఒక్కడే పల్కగలడేమో ! ఆయన రాసిన హిందూరమ పద్యాలు మనోహరాలు. గాంధీజీ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్‌కు ఇంగ్లండు వెళుతున్న సందర్భంలో జాషువా రాసిన మరకత మాణిక్య దివ్యకాంతులీ పద్యాలు. నీ గర్భంబున గాంధీ పుట్టినపుడే నీ కష్టముల్



దుర్భాక రాజశేఖర శతావధాని

We Care for Your Career

CAT COMPUTER CENTRE

Cat Centre

(Govt. of INDIA)

FEATURES

*Largest Central Network in the State of A.P.
*Career guidance & Employment Cell
*Certificates Can be Enroled in Central Employment Exchanges

ANNOUNCES

DCA	3,000/-
DCP	2,600/-
DTP	2,500/-
PGDCA	3,600/-
AUTO CAD	2,500/-
ORACLE	3,000/-

FOR DETAILS DROP IN:-

CAT CENTRE

Near Poorna Theatre & Near Bus Station

KOTHAGUDEM

Dt-KHM-507 101

With best compliments from :

SRI SATYA BHASKARA PUBLIC SCHOOL

&

SRI SATYA BHASKARA JUNIOR COLLEGE

BANDARUGUDEM - MANUGURU

SRI. P.K.S. GANDHI BABU

CHAIRMAN & CORRESPONDENT

శుభాకాంక్షలతో

మల్లెల మడుగు గ్రామ పంచాయతీ

అశ్వాపురం మండలం, ఖమ్మం జిల్లా

"నా జీవితం ప్రజా సేవకే అంకితం" -దానూరి అబ్బయ్య, సర్పంచ్

1996-97 అభివృద్ధి కార్యక్రమాలు:

* రు. 50 వేలతో మల్లెల మడుగు మెయిన్ రోడ్డుకు సైడు వాల్స్ నిర్మాణం.
* రు. 20 వేలతో అల్లూరు రాములమ్మ ఇంటి నుండి అనుముల నర్సయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మాణం
* రు. 50 వేల రోజ్‌గార్ నిధులతో 1 లక్ష జన్మభూమి నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చర్చి వరకు రోడ్డు నిర్మాణం.
* రు. 20 వేల ఇ.ఎ.ఎస్. నిధులతో ఎస్.సి.కాలనీకి రోడ్
* రు. 1 లక్ష రోజ్‌గార్ నిధులతో పనులు చేపట్టుట. * పక్కా గృహాలు * వృద్ధాప్య ఫించన్లు * మరుగుదొడ్లు

చుట్టలై, యేగెన్ గుండ్రని బల్లలేరు
పడిపోయెన్ సీమ దేశానగా; కే గోసాయి
విసాళి నవ్వీటుల మోహింపించె
ముల్లోకమున్: సాగింపంగల వింక
శాంతియుత సంసారంబు హిందూరమా.

దువ్వూరి రామిరెడ్డి స్వాతంత్ర్య రథం, భవిష్యద్దర్శనం స్వాతంత్ర్యోద్యమ ప్రభావోద్దీపకాలే. విశ్వమానవులంతా ఒకే కుటుంబంలా కలిసి మెలసి వర్తించే సుందర సురుచిర సన్నివేశాన్ని భవిష్యద్దర్శనంలో ఆకాంక్షించారు దువ్వూరి రామిరెడ్డి.

గడియారం వేంకట శేషశాస్త్రి

వేదుల సత్యనారాయణ శాస్త్రి దేశభక్తుల కర్పించిన నివాళి కవితా సుగంధ బంధురం. కాంక్ష అనే పేరుతో వృష్ప హృదయాన్ని ఆయన ఆవిష్కరించారు.

ఇక దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, కేశవపంతుల నరసింహశాస్త్రి ప్రభృతులు స్వాతంత్ర్యోద్యమ ఉత్తేజకర గీతాలాలపించారు.

స్వాతంత్ర్యానంతరం వందేమాతరం అని పద్దెనిమిది పర్వాల మహాకావ్యాన్ని రచించిన ముదిగొండ వీరభద్రమూర్తి వంద్యులు. 1857 నుండి 1947 వరకు ఆధునిక భారతేతిహాసం పరమోజ్జ్వలమైనది. ఈ గాథను అష్టాదశ పర్వ నిర్వహణ సంభృతంగా మహాకావ్యంగా తీర్చిదిద్దారు వీరభద్రమూర్తి. నిజానికి మహాకవులైన దుర్భాక రాజశేఖర శతావధాని, గడియారం వెంకట శేషశాస్త్రి రచించిన రాణాప్రతాపసింహ చరిత్ర, శివభారతాలపై జాతీయోద్యమ ప్రభావం ఎంతగానో ఉన్నది.

ఎక్కువగా సృజనాత్మక సాహిత్యకృషి చేయకపోయినా ఈ శతాబ్దిలో జాతీయోద్యమ ప్రభావంతో చరిత్ర పరిశోధన చేసిన కీర్తి దిగవల్లి వెంకటశివరావుది. ఈయన బి.డి. బసు వంటి ప్రామాణిక చరిత్ర రచయిత అని నార్ల వారు ప్రశంసించారు. బ్రిటిష్ యుగానికి సంబంధించిన చరిత్ర విషయమై శివరావు ప్రామాణికులు. వేలూరి శివరామశాస్త్రి గాంధీజీ ఆత్మకథ తెనిగించారు. తుమ్మల సీతారామమూర్తి చౌదరి స్వరాజ్యోద్యమ కవిగా పేరుపొందారు. గాంధీజీ ఆత్మకథ తెలుగు చేశారు.

తెలంగాణాలో, రాయలసీమలో, కోస్తా జిల్లాలలో జాతీయోద్యమ ప్రేరితులైన రచయితలు ఆధునిక భారతేతిహాసాన్ని అనేక ప్రక్రియలలో అనుసంధానించారు. కల్లూరి వెంకటనారాయణరావు అశోక సమ్రాట్చరిత్ర స్వాతంత్ర్యానంతరం వెలవడ్డ జాతీయోద్యమ ప్రభావంతో వెలువడ్డ మహా కావ్యమేనని చెప్పాలి.

భారతీయ స్వాతంత్ర్యోద్యమానికి పరమ భావుకతా సుందరమైన నివాళి దాశరథి చెప్పిన ఈ పద్యం. గొప్ప ప్రతిభావంతుడు దాశరథి.

జెండా ఒక్కటే మూడు వన్నెలది దేశం
బొక్కటే భారత
ఖండాసేతు హిమాచలోర్వర
కవీత్కాండమ్ము లోనన్ రవీంద్రుండొ
క్కండె కవీంద్రుడూర్జిత జగద్యుద్ధాలలో
శాంతికో
దండోద్యద్విజయుండు గాంధీ ఒకడే, తల్లి
మహాభారతీ !

రవీంద్రుడొక్కడే కవీంద్రుడు శాంతి కోదండుడు గాంధీ ఒక్కడే అనడంలో దాశరథి జాతీయాభిమానం ప్రస్ఫుటమవుతున్నది. గాంధీయుగ సాహిత్యంలో మంగిపూడి వెంకటశర్మనీ, గరికపాటి మల్లావధానినీ విస్మరించలేము. వెంకటశర్మ నిరుద్ధ భారతం గొప్పకావ్యం. మల్లావధాని భారతాంబిక ఒక శతకం చెప్పుకోదగినది. నమకాలంలో సత్యాగ్రహులను ఎంతగానో ఉత్తేజితుల్ని చేసింది. సత్యాగ్రహోద్యమంలో కారాగారవాసం చేశారీకవి. కోర్టులో కూడా వాఙ్మూలాన్ని పద్యాలలోనే ఏకరవు పెడుతా గాంధేయ సిద్ధాంతాలను బోధించారట ఈ కవి.

భారతదేశంలో జాతీయాభిమానం,

బసవరాజు అప్పారావు

ప్రబోధం వేదకాలమంత పురాతనం. వేదాలలోనే పృథ్వీ సూక్తం ఉంది. ఇతిహాసాలు, పురాణాలు, ధర్మశాస్త్రాలు భారతీయ భౌగోళిక ఏకత్వాన్నీ, పారమార్థిక ఏకాత్మతను ప్రతిపాదిస్తూనే ఉన్నాయి. కాళిదాసాది మహాకవులు కూడా ఈ ఏకత్వాన్ని దర్శించారు. ఏ దేశానికైనా జాతీయ సంస్కృతి వెన్నుముక. కవులు, కళాకారులు దానిని ఎల్లవేళలా పరిరక్షించుకుంటారు.

ఆధునిక కాలాన స్వాతంత్ర్యోద్యమ వేళ కూడా అదే సంభవించింది.

-'ఇండియా టుడే' సౌజన్యంతో

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

Phones: 08719, 40143
Res: 08745, 8525

Kakateeya Tiles Company

Manufacturers Manglore Rosting
Sealing Ridge Tiles
Prop: M. Radhakrishna Murthy,
Via: Kothoor
Mandalam: Kurani
Dist: Warangal

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

Ph:8565
Resi: 8534
FAX: 8543

SRI VENKATESWARA TILES

(P.O) GANDHAMPALLY-507 211
(Via) Garla,
BAYYARAM (Mandalam)
Khammam (Dist.)
Managing Partner:
G. Raghavendra Rao L.M.E.
&
POORNA TILES

50 సంవత్సరాల స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
Right choice for your bright future

We take you to latest Information Technology

SS **Info-tech** systems
computer education
Totally Professional Management with
Most Advanced computer Systems (LAN & UNIX)
Join in

IBM MAINFRAMES

SS **Info-tech** systems
computer education

OPP : PARAMESHWARI TALKIES, L.D.PALLY
SRINIVAS ITI, KOTHAGUDEM,
Phones : 43265, 43220, 45992.

HEAD OF COMPUTER EDUCATION
J.V.S. Chowdary
CORRESPONDENT OF SRINIVASA
& SURYA I.T.I.
KOTHAGUDEM.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

మాణిక్యారం P.A.C.S.LTD

నెం.364 టి.ఇ సింగరేణి మండలం బ్రాంచి, ఇల్లెందు

ఎ. సామ్య
అధ్యక్షులు

సొసైటీ ఆర్థిక పరిస్థితి
* సభ్యత్వం - 3,976
* SAO రుణాలు 40 లక్షలు
* LT దీర్ఘకాలిక రుణాలు 14 లక్షలు
* సభ్యుల పొదుపు ధనం 4లక్షల 25వేలు

డైరెక్టర్స్:
*టాకూరి విఠల్‌సింగ్
*అడపా పుల్లారావు
*బుక్యా సింగ్లో
*వాంకుడోతు భీమా,
*సూరపాక స్వామి
*అంబటి వెంకటేశ్వర్లు
*మద్దెల వెంకటేశ్వర్లు
*మురారి మల్లయ్య
*అయినాల రోశయ్య
*శ్రీమతి రాకూరి జానకమ్మ
*శ్రీమతి నల్లమోతు లక్ష్మి

పాలకవర్గం
అధ్యక్షులు:
వాంకుడోతు సామ్య
(DCMS డైరెక్టర్)
ఉపాధ్యక్షులు: వున్నం వీరేంద్ర
కార్యదర్శి:
దమ్మాలపాటి పుల్లయ్య
క్లర్క్: దేవి పిచ్చయ్య

246

స్థానిక సమస్యతో మిళితమైన స్వాతంత్ర్యపోరు

చీరాలలో సాగిన ఉద్యమాలహోరు

"దేశం మొత్తం మీద చీరాల-పేరాల పోరులు ఒక అడుగు ముందుకు వేశారు. దేశమంతా కళ్ళు తెరుచుకుని మీ ఉద్యమాన్ని చూస్తుంది. నిజమైన ప్రతిష్ఠ దక్కించుకొన్నారు' '. - ఈ మాటలు మహాత్మాగాంధీ అన్నారు. చీరాల ప్రాంతంలో విభిన్న తరహాలో సాగుతున్న స్వాతంత్ర్యపోరుకు ఆయన కిచ్చిన కితాబు ఇది! ఆదర్శనీయమైన మార్గాన్ని చూపిన చీరాల-పేరాల మున్సిపల్ ఉద్యమం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త భూమికను ఏర్పరచింది. స్థానిక సమస్యలో మిళితం చేసి జాతీయ పోరు ఉవ్వెత్తున ఎగసింది. క్షీరపురి దేశ చరిత్రలో భాగమయ్యింది. ఐదు దశాబ్దాల స్వాతంత్ర్య జీవనంలో మార్పుల నంగతెలావున్నా....... చీరాలలో మూడు దశాబ్దాల పాటు అత్యంత దీక్షాబద్ధంగా సాగిన స్వాతంత్ర్యపోరాటం ఆదర్శనీయమైంది. నేటి తరానికి అది స్ఫూర్తిదాయకం. ఐక్యత సాధించలేనిది ఏమీ లేదన్న మాటలకు నిదర్శనం. అటువంటి ఉద్యమాన్ని మరోసారి మననం చేసుకుంటూ ప్రస్తుతం నుంచి భవిష్యత్‌కు మార్గం వెతుక్కోవాల్సిన తరుణం ఇది.

అప్పట్లో గుంటూరు జిల్లా పరిధిలో వున్న చీరాల పట్టణంలో కేవలం 18 వేల మంది జనాభా మాత్రమే ఉండేది. 1918వ సంవత్సరంలో ఆకస్మికంగా ప్లేగు వ్యాధి గ్రామాన్ని పట్టి కుదిపింది. పెద్దఎత్తున ప్రాణనష్టం సంభవించింది. పారిశుధ్య లోపమే వ్యాధులకు కారణంగా నిర్ధారించారు. గ్రామ పరిస్థితి మెరుగుపరచాలంటే మున్సిపాలిటీగా మార్చడం మేలని సూత్రీకరించారు. దీంతో 1919లో చీరాల, జాండ్రపేట, పేరాల, వీరరాఘవపేటలను కలిపి మున్సిపాలిటీగా మార్చడంపై అక్షేపణలు తెలపాలని ప్రభుత్వం ప్రకటించింది. పేద ప్రజలు అధికంగా వుండే ప్రాంతంలో మున్సిపాలిటీల వలన పన్నుల భారం అధికమవుతుందని ప్రజలు భావించారు. చీరాల-పేరాల రెండు పంచాయతీ బోర్డులుగా వుంచమని అప్పటి మద్రాసు ప్రభుత్వానికి అర్జీ దాఖలు చేశారు. ప్రజలనివేదకను పెడచెవిన పెట్టిన ప్రభుత్వం 1920 ఏప్రిల్‌లో సబ్ కలెక్టర్ అఫీషియల్ ఛైర్మన్‌గా నామినేటెడ్ సభ్యులతో మున్సిపాలిటీని ప్రకటించింది. ఒంగోలు సబ్ కలెక్టర్ శాంతిరామమూర్తి పంతులు ఆధ్వర్యంలో తహశీల్దార్ రుస్తుం సింగ్ పోలీసు బలంతో పాలనసాగించాడు. చీరాల ప్రజలకు ఆత్మీయులైన శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. వ్యాపారులకు లైసెన్సులు లేవని క్రిమినల్ కేసులను ప్రభుత్వం బనాయించింది. ప్రారంభంలో 12మందికి బాపట్ల కోర్ట్ ఏడు రోజుల కారాగార శిక్ష విధించింది. వారిలో ఏకైక మహిళగా శ్రీమతి రావూరిఅలివేలు మంగతాయారమ్మ ఉంది. ప్రజా ఉద్యమంలో కారాగారాని కెళ్ళిన మహిళా రత్నంగా ఆమె చిరస్మరణీయురాలైంది.

పన్నులుకట్టలేదని ప్రజల ఆస్తులు జప్తు చేయడం ప్రారంభించారు. క్రూర నిర్బంధం పట్టణంలో అమలోవుంది. ప్రభుత్వం ఏకపక్షంగా శిక్షలు, జరిమానాలు విధించడంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. ఇటువంటి పరిస్థితుల్లో 1921 ఏప్రిల్ 6న విజయవాడ జాతీయ కాంగ్రెస్ మహాసభలకు వచ్చిన గాంధీజీ చీరాలను సందర్శిం చారు. అప్పుడు జరిగిన పెద్దసభలో మున్సిపాలిటీ రద్దుపై ఉద్యమానికి గాంధీజీ మద్దతు తెలుపుతూ పన్ను నిరాకరణ లేదా పుర బహిష్కారం ద్వారా నిరసన తెలపాలని సూచించారు. శ్రీ దుగ్గిరాల నేతృత్వంలో పుర బహిష్కారంకు ప్రజలు మద్దతు పలికారు. ఒక కమిటీని ఏర్పరచుకొని ధన సేకరణ చేశారు. పట్టణం వెలుపల గల బోస్‌నగర్, ఆంజనేయస్వామి దేవాలయం అవతల పూరిపాకలు సిద్ధం చేశారు. వెంటనే చీరాల ప్రజలంతా 1921 ఏప్రిల్ 26న సొంత ఇళ్ళను వదలి సామానుతో ఊరిబయటకు తరలి వెళ్ళారు. జనంలేని నగరం వెలవెల బోయింది. మున్సిపల్ అధికార్లకు దిక్కుతోచలేదు. పరిపాలనకు ప్రజలు కరువయ్యారు. ప్రజలను లొంగదీసేందుకు రాక్షస విధానం అవలంబించారు. అర్థరాత్రి పాకలకు నిప్పంటించారు. చీరాల ప్రజల అకుంఠిత దీక్షకు మెచ్చిన ఇతర ప్రాంతాల వారు ధన సహాయం చేశారు. తిరిగి పాకలు వేసుకుని ఐక్యతతో ప్రజలు నిరసన కొనసాగించారు. ప్రభుత్వాధికారుల రాజీలు, విభజించుపాలించు సూత్రాలు చీరాల

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అత్యాధునిక డిజైన్లలో
సూటింగ్స్ అండ్ షర్టింగ్స్ కొరకు
నేడే విచ్చేయండి

ప్రేమ్

బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 23294।

గుంటూరు
ప్రజల మనస్సుల్లో
చిరస్థాయిగా
నిలిచిపోయిన
ప్రియతమ
వస్త్రాలయాలు

చీరలు, ధోవతులు, లుంగీలు
ఫర్నిషింగ్స్, బెడ్‌షీట్స్, స్కూల్
యూనిఫారమ్స్, డ్రెస్ మెటీరియల్స్
కొరకు విచ్చేయండి.

ప్రియతమ్

బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 23294।

With best Compliments for
Golden Jubilee Indipendence Special Issue

GEETHA RESTAURENT

Brodipet, Guntur. Ph: 232134

శుభాకాంక్షలతో

ASSIST
1996

అసిస్ట్

(స్వచ్ఛంద సేవా సంస్థ)
మార్కాపురం, ప్రకాశంజిల్లా

J. Ranga Rao, Director

K.S.R. Murthy,
Associate Director

G. Padmaja,
Dy. Director

J.V. Mohana Rao,
Programme
Co-Ordinator

Head Office ASSIST.
Chilakaluripet

Liasion Office ASSIST.
Ongole

పౌరుల దీక్షను అడ్డుకోలేకపోయాయి.

ఈ సమయంలో దేశంలోని స్వాతంత్ర్య పోరు ఉవ్వెత్తున ఎగసింది. నిషేధాజ్ఞల మధ్య ప్రజలు సభలు చేశారు. బరంపురం సభలలో ప్రసంగించిన దుగ్గిరాలను ప్రభుత్వం నిర్బంధించి జైలులో పెట్టింది. దీంతో చీరాలలో ప్రజలకు నాయకత్వ పటిమ కొరవడింది. ప్రభుత్వ రాబందులు ప్రజల్లో చీలిక తెచ్చి తమ అనుకూలురతో పురపాలకసంఘం ఏర్పరిచారు. ఇదిలా సాగుతుండగా 1937న ఫెడరల్ ఇండియా చట్టం అనుసరించి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి మద్రాసు కాంగ్రెస్ పరమైంది. రాజగోపాలచారి ముఖ్యమంత్రి అయ్యారు. స్థానిక పరిపాలనా శాఖామాత్యులయిన బెజవాడ గోపాలరెడ్డి చీరాల మున్సిపాలిటీని రద్దు చేసి, రెండు పంచాయతీలను ఏర్పరచి ప్రజల కోరిక తీర్చారు. అప్పటినుంచి 1948వరకు చీరాల పంచాయతీగానే వుంది.

ఆ విధంగా స్థానిక సమస్యపై వీరోచిత పోరాటం సాగిస్తూనే చీరాల ప్రజలు జాతీయోద్య మంలో భాగస్వాములయ్యారు. 1930-31 సంవత్సరాలలో ఓడరేవులో ఉప్పుసత్యాగ్రహం జరిగింది. 600 మంది వలంటీర్లు ఉద్యమంలో పాల్గొన్నారు. లాఠీఛార్జి జరిగింది. జనాబ్ గౌస్‌బేగ్ సాహెబ్, కాంగ్రెస్ శాస్త్రి, వై.రంగనాయకులు తదితరులు నాయకత్వం వహించారు. 140 మందిని నిర్బంధంలోకి తీసుకొని, గాంధీ - ఇర్విన్ ఒడంబడిక తర్వాత విడుదల చేశారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలోనూ చీరాల ప్రజలు చైతన్యం చూపారు. తీరువీదుల వెంకమ్మ, బాలాత్రిపుర సుందరమ్మ లాంటి మహిళామణులుకూడా పోరుబాట సాగారు. 1936లో గాలివాన బీభత్సం చీరాలను కుదిపివేసింది. గాంధీజీ నాయకత్వంలో ప్రజల సహాయంతో ప్రజల జీవనం మామూలు స్థితికి తెచ్చుకున్నారు. 1942లో క్విట్‌ఇండియా ఉద్యమంలో కూడా చీరాల ప్రజలు ముందు నడిచారు. 1942 ఆగస్టు 12వ తేదీన పెద్ద ఉద్రేకపూరిత ప్రదర్శన సాగింది. రైల్‌స్టేషన్‌లో పాసింజర్‌రైల్‌ను ప్రదర్శకులు అడ్డుకున్నారు. అయినా అధికారులు రైల్‌ను ముందుకు నడిపారు. దాంతో ఆగ్రహించిన ప్రజలు స్టేషన్ ధ్వంసం చేశారు. పోలీసులు లాఠీఛార్జి చేశారు. గుంపులో గోవింద అంటూ కొందరు దుండగులు పేరాలను దోపిడీ చేయప్రారంభించారు. కొందరు పౌరులు ఏకమై దుండగులను తరిమి చైతన్యం చూపారు. ఈ విధంగా స్వాతంత్ర్య పోరులో గ్రామీణుల ఐక్యతకు ప్రతీకగా చీరాల ప్రజలు చరిత్రలో నిలిచిపోయారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వ పటిమ ప్రజలను ఏకత్రాటిపైన నడిపింది. ఆయన 'రామదండు' ఆదర్శనీయంగా నిలిచింది. చీరాల-పేరాల ఉద్యమం స్వాతంత్ర్య పోరులో ఒక ఘట్టంగా మిగిలిపోయింది.

కార్మికుల పోరాట స్ఫూర్తి

ఇదే సందర్భంలో చీరాల ప్రాంతంలో కార్మికులు జరిపిన పోరాటం చెప్పుకోదగిందిగా ఉంది. కర్కశ బ్రిటిష్ వారిపై ప్రాణాలొడ్డి పోరిన కార్మికుల చరిత చీరాల్లో స్ఫూర్తినిస్తుంది. బ్రిటిష్ పాలనలో మగ్గుతున్న భారతదేశంలో 1920 నాటికి వలనపాలకులు వర్జీనియా పొగాకును వ్యాపారపంటగా ప్రోత్సహించారు. లండన్ కేంద్రంగా అంతర్జాతీయ పొగాకు వ్యాపారం సాగిస్తున్న ఇండియన్ లీఫ్ టుబాకో కంపెనీ లిమిటెడ్ మనదేశంలో కలకత్తా కేంద్రంగా వెలసింది. ఐ.టి.సి పేరుతో ఏర్పాటైన అది ఐ.ఎల్.టి.డి. కంపెనీతో గుంటూరులో వ్యాపారం ప్రారంభించింది. చీరాల, అనపర్తిల్లో పెద్ద రీడ్రయింగ్ ఫ్యాక్టరీలు నిర్మించారు. రాష్ట్రంలో పెద్ద ఫ్యాక్టరీగా చీరాల ఐ.ఎల్.టి.డి ఐదువేల మంది కార్మికులకు పనిచూపింది. జాతీయోద్యమంలో ఈ ఫ్యాక్టరీ కార్మికులు కూడా భాగస్వాములయ్యారు. తెల్లదొరల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సమ్మెలు, పోరాటాలు నడిపారు. 1937లో చీరాల ఐ.ఎల్.టి.డిలో పెద్దఎత్తున సమ్మె జరిగింది. కార్మిక చైతన్యానికి బెంబేలెత్తి ఫ్యాక్టరీవారు పోలీసులను ఆశ్రయించారు. అప్పటి పోలీసు కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారు. ఆ కార్మికుల వీరమరణం చీరాలప్రాంత స్వాతంత్ర్య పోరుకు ప్రాణం పోసింది. కార్మిక సంఘంలో పనిచేసిన పిల్లిఅంకమ్మ పోలీసు తూటాలకు నేలకొరిగారు. నేడు ఆ వీరుల త్యాగాన్ని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా వుంది.

- పొణకల అప్పారావు,
చీరాల.

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ఊటుకూరు గ్రామపంచాయతీ

క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా.



షేక్ సైదులు,
సర్పంచ్

సర్పంచ్: షేక్ సైదులు

ఉపసర్పంచ్: విప్పర్ల శివయ్య

మరియు

వార్డు మెంబర్లు.

అభివృద్ధి:

గ్రామంలో చాలా వరకు రోడ్లు వేయించినాము
బి.సి., ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో రోడ్లు, పైపులు వేయించినాము
శ్రమదానం ద్వారా 730 మొక్కలు వేయించుట, స్మశానం రోడ్డు వేయుట, కంప నరికించుట, డ్రైనేజిని బాగు చేయుట
మంచినీరు బోర్లు పరిశుభ్రత కార్యక్రమాలుచేశాము

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

భారత రత్న
డా.బి.ఆర్. అంబేద్కర్

డా.బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ టెక్నికల్ ట్రైనింగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ

స్థాపితం: 1988 కొలకలూరు

సంస్థ ఆశయాలు:

మైనారిటీ విద్యా సంస్థల అభివృద్ధికి స్థల, సామాగ్రి ఇతర అవసర సదుపాయాలను అందించి కృషి చేయుట.
మైనారిటీ కమ్యూనిటీల సామాజికాభివృద్ధికి ఇతర అనుబంధ విద్యా సంస్థలను స్థాపించి నిర్వహించుట.
మెకానికల్, వైద్య, పౌల్ట్రీ, మరియు డైరీ రంగముల యందు మైనారిటీ కమ్యూనిటీలకు శిక్షణ నిచ్చుట.
క్రీడా, సాంస్కృతిక కార్యక్రమములను నిర్వహించుట
లైబ్రరీ, రీడింగ్ రూమ్ వంటి సదుపాయములను ఏర్పాటు చేయుట

మైనారిటీల సామాజిక అభివృద్ధి కృషిలో డా॥ బి.ఆర్. అంబేద్కర్
మెమోరియల్ టెక్నికల్ ట్రైనింగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ
కొలకలూరు గ్రామము
తెనాలి మండలం, గుంటూరుజిల్లా - 522 207.

శ్రీ కొలకలూరి ప్రకాశరావు,
వ్యవస్థాపక అధ్యక్షులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అభివృద్ధి పథంలో జి. కొండూరు మండల పరిషత్

జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా

శ్రీ ఎ.వి. నరసింహారావు
ఎం.పి.పి.

శ్రీ జేష్ట రమేష్‌బాబు
మైలవరం ఎం.ఎల్.ఎ.

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ వుయ్యూరు వెంకట నరశింహారావు -అధ్యక్షులు
శ్రీ మన్నే వెంకట సత్యనారాయణ - ఉపాధ్యక్షులు

ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు

శ్రీ ఆలజర్లి నరశింహరావు	గంగినేనిపాలెం	శ్రీమతి వల్లభాపురపు పద్మావతి	వెంకటాపురం
శ్రీ కోన భిక్షమేశ్వరరావు	చెరువుమాధవరం	శ్రీమతి వంగూరి మరియమ్మ	కుంటముక్కల
శ్రీమతి నలమోలు నాగమణి	జి. కొండూరు-2	శ్రీ బద్దిర వెంకటేశ్వరరావు	కందులపాడు
శ్రీ చావల పూర్ణచంద్రరావు	కవులూరు-2	శ్రీ తాటిపాముల నాగేశ్వరరావు	వెలగలేరు
శ్రీమతి గురిమెళ్ళ రాజకుమారి	కవులూరు-1	శ్రీ వెలిశల ఏసుపాదం	వెల్లటూరు
శ్రీ ఉమ్మడి వెంకటస్వామి	చెవుటూరు	శ్రీ షేక్ చినబాషా	కో -ఆప్షన్ సభ్యులు

జి.కొండూరు మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు

జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు

* ఇప్పటి వరకు డ్వాక్రా గ్రూపులు 45 ఇవ్వడం జరిగింది
* ఎస్.సి. సొసైటీ ద్వారా 150 మందికి ఆర్థిక సహాయం
* డి.ఆర్.డి.ఎ. ద్వారా 416 మందికి ఋణ సౌకర్యం కల్పించడం జరిగింది.
* కుటుంబ సంక్షేమ పథకంక్రింద 54మంది లబ్ధిపొందారు
* బి.సి., ఎస్.సి. సొసైటీల ద్వారా 50మందికి రిక్షాలు పంపిణీ చేయటం జరిగింది.
* బోర్లు,బావులు, పాఠశాలలు, రోడ్లు, చెరువులు మరమ్మతులు సుమారు 80లక్షల విలువైన పనులు చేపట్టడం జరిగింది.



అర్ధశతాబ్ది స్వాతంత్ర్యం

యాభైయేళ్ళ స్వాతంత్ర్యానికి
అర్ధ శతాబ్ది ఉత్సవాలు
అందరికీ ఆహ్వానం
మామిడి తోరణాల పసిడి మండపాల
పరిమళ పుష్పమాలిక స్వాగతాంజలి
దయచేయండి దయచేయండి-
స్వాతంత్ర్యం జన్మహక్కని
అసువులు బాసిన త్యాగధనుల సాక్షిగా
స్వార్థమయ స్వాతంత్ర్యం మనది!
ఆడించేది ఒక్కడే ఆడేది కోకొల్లలు
అడిగేందుకు హక్కులేదు
అణిచేందుకు హక్కుభుక్తం
నిండు బతుకుల మధ్య ఎండిన బతుకులు
కొండల ప్రక్కన చిరురప్పల చిరునామాలు
చేతులు యాచనకే అంకితం
మాటల అర్జింపుకే పరిమితం
అవినీతి దోపిడీ దౌర్జన్యాలు జాతీయం!
గంగా గోదావరుల నిత్యజీవధారలో
పవిత్ర భారతి పదఘట్టన రవళులు మృగ్యం
న్యాయాన్యాయ నిర్ణయాధికార పీఠంపై
న్యాయదేవత ఆశ్రిత పక్షపాతం!
అధర్మం రహదారి ప్రయాణం
ధర్మం సందుగొందుల సంచారం
మాటలు లేనివాడు పాటలు పాడుతాడు
నడకలు రానివాడు పరుగులు తీస్తాడు
చదువురానివాడు ఉద్గ్రంథాలు రాస్తాడు!
ఆసేతు హిమాచలం ఒక్క కుటుంబం కాదు
వేరుకుంపట్ల వేర్పాటువాద నిలయం
మతాల రణక్షేత్రం కులాల కురుక్షేత్రం
ఆగని ఆరని కయ్యాల ఉలిపి కట్టె నెయ్యం!
తప్పు ఒప్పుగా చిత్రీకరణలో ఐకమత్యం
ఒప్పుతప్పుగా చూపించడంలో సఫలీకృతం
పుణ్యభూమి చిగురుకు చీడ
కూకటి వేరుకు క్రిమి చుట్టుకుంది
అర్ధశతాబ్ది స్వాతంత్ర్యానికి జయమంగళంపాడి
మళ్ళీ మొక్కను నాటి లెక్కను ప్రారంభిద్దాం
మరో ప్రపంచపు స్వాతంత్ర్యం మనం పంచుదాం!

-అడిగోపుల వెంకటరత్నమ్

255

Golden Jubilee of Indian Independence

Congratulation to all Indian's on this auspicious occassion

from

✆ 559298

ESTD:1985

STEELCITY PUBLIC SCHOOL

(Reg by Govt of A.P)

NH.5, Kancharapalam, VSP-8

English Medium.

ADMISSIONS IN PROGRESS

LKG to xth Standred 1997-1998

1947 to 1997
August 15th

Best whishes to our parents/ facality/well wishers

P. Rama Rao.
Correspondent

100% RESULT
EVERY YEARS

P.S. Sukumar
BSC, MSW, MACCp, PG.DCA, P.G. DED,
(Principal)

WELCOME TO ALL THE PARENTS FLAG HOISTING AT 9'0 CLOCK.

స్వతంత్ర భారతి స్వర్ణోత్సవాల సందర్భంలో
హార్దిక శుభాకాంక్షలతో...

50

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం

తిరుపతి - 517 502

కల్లోలిత భారతం పయనం ఎటువైపు?

ఎన్. రామ్

ప్రపంచంలో బాగా రాజకీయ స్పృహ కలిగిన దేశాల్లో ఇండియా ఒకటి. ఇది 1947లో ఎంత వాస్తవమో, యాభైఏళ్ళ స్వాతంత్ర్యానంతరం కూడా అంతే వాస్తవం. అయితే ప్రజాస్వామ్య రాజ్యాంగ సంస్థలలో దిగజారుడు, జనబాహుళ్యం దుర్భర దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో వైఫల్యం, అత్యంత విస్తారమైన స్థాయిలో ఆర్థిక సాంఘిక క్షీణత, వేళ్ళు తన్నుకున్న వెనుకబాటుతనం, నిరక్షరాస్యత, మతతత్వం, అవినీతి విజృంభణ, నేరస్థ రాజకీయాలు అప్పుడప్పుడు నిస్పృహకు ఆస్కారం కలిగిస్తుంటాయి.

1960వ దశకం మధ్యభాగం నుంచి భారత రాజకీయాల్లో చోటుచేసుకున్న ఒక లక్షణంతో ఈ క్షీణతకు నిస్పృహకు సంబంధం ఉంది. అయితే అంతమాత్రాన అవి దీర్ఘకాలికంగా రాజకీయ నిరాసక్తత కలిగించలేకపోయాయి. రాజకీయ కార్యకలాపాలలో మరీ ముఖ్యంగా ఎన్నికలలో పట్టణ, పల్లెప్రాంతాల ప్రజలు స్త్రీలు, పురుషులు సాపేక్షంగా హెచ్చుసంఖ్యలో పాల్గొనడం ఇందుకు ఒక నిదర్శనం. నిరంతర రాజకీయ కరణను భారతీయ అనుభవంలోని ప్రాథమిక శక్తికి ఒక కారణంగా గుర్తించవలసింది. ప్రజలు తమ రాజకీయ హక్కులను ఎంపికలను తీవ్రంగా తీసుకుంటారు. అనేక రంగాల్లో అనేక విధాలుగా ఇండియా కన్నా హెచ్చుగా అభివృద్ధి చెందిన పలు దేశాలతో పోల్చినప్పుడు ఇండియాకు ఉన్న సదుపాయమిది. ఎన్ని బలహీనతలు ఉన్నప్పటికీ 1947 తరువాత రూపుదాల్చిన వ్యవస్థ స్థిరత్వం కాకపోయినా కొంత ప్రాథమికమైన సంస్థాగత నిలకడ సంతరించుకొన్నట్లు కనిపిస్తుంది.

అయినప్పటికీ ఇటీవలి రాజకీయ ఘటనలు ఒక వాస్తవాన్ని సువిదితం చేశాయి. స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంవత్సరంలో ఇండియా బాధాకరమైన పరివర్తనకు గురి అవుతున్నది. ఆ పరివర్తన ఎటువైపు ? ఘర్షణలు, వత్తిడిలు పరిగణనలోకి తీసుకోకుండా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం సాధ్యంకాదు. వాటిలో కొన్ని ధోరణులు అపాయకరమైనవి కూడా. దీర్ఘకాలంగా ఇవన్నీ జాతీయ ప్రతిపత్తికి, సామాజిక వ్యవస్థకు, రాజకీయ స్థిరత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. అయితే వీటన్నిటి మధ్యా అంతఃసంబంధం ఉన్నమాట నిజమే.

ఇటీవలి, ప్రస్తుత రాజకీయ సామాజిక పరిస్థితి అస్థిరంగా ఉందని, కల్లోలితమైందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన సామాజిక వ్యవస్థల్లో ఒకటి ఈ దేశంలో ఉంది. ఈ వ్యవస్థలో సామాజిక, ఆర్థిక న్యాయం తిరస్కరణ పెద్దఎత్తున కొనసాగడమేగాక, అనవసరంగా సాంఘిక, జాతి, మత, కుల, విచ్ఛిన్నకర ధోరణులు, శత్రుత్వాలు 1970,80 దశకాలలో వచ్చిపడ్డాయి. పర్యవసానంగా ఈ దశకాలలో బలమైన పాలన సాగుతున్నట్లు కనిపిస్తున్నా, రాజకీయ వ్యవస్థ దెబ్బతినిపోయింది. అనేక ప్రజాస్వామిక సంస్థలు అస్థిరత్వానికి గురయ్యాయి.

రాబోయే దశాబ్దంలో ఇండియా మనగలుగుతుందా? మన పౌర సమాజం, సామాజిక వ్యవస్థ సమస్యలను అధిగమించ గలుగుతాయా? కనీసమైన రాజకీయ స్థిరత్వం, ఏకీభావాలతో గల సహేతుకమైన ప్రాథమిక రేఖను మనం రక్షించుకోగలమా ? ఇవి ఇంకా అనేకం ఇలాంటి సమస్యలు మన లక్ష్యాలను ప్రభావితం చేస్తాయి.

ఢిల్లీని ఎవరు పాలిస్తారన్నది ముఖ్యమైన సమస్యే. అయితే అంతకన్నా మౌలికమైన సమస్యలూ ఉన్నాయి. దేశ సమైక్యత దాని ప్రజాస్వామిక సెక్యులర్ నిర్మాణాల సమగ్రత గత పాతికేళ్ళలో తీవ్రమైన ఒత్తిడికి గురయ్యాయి. నాలుగురకాలైన సాంఘిక, రాజకీయ ధోరణులు ఇందుకు కారణం.

మొదటి సమస్య : వేర్పాటు వాదం లేక మతఛాందసంతో ముడివడిన విచ్ఛిన్నవాదం. సైనిక లేదా టెర్రరిస్టు పద్ధతులను అనుసరించే ఇతర తీవ్రవాద సిద్ధాంతాలు సాంఘిక ధోరణులు ఈకోవకే చెందుతాయి. వీటి తాకిడికి గురైన రాష్ట్రాలలో లేక ప్రాంతాలలో పౌర సమాజాన్ని ఈ సైద్ధాంతిక, సాంఘిక, రాజకీయ సమస్యలు కాళ్ళబేరానికి తెచ్చాయి. అయిదు దశాబ్దాలలో ఈ ధోరణుల ప్రభావం ఉధృతమై వెనక్కు తగ్గిపోయింది. కొన్నిసార్లు రాజకీయ నియంతృత్వానికీ, మితిమీరిన కేంద్రీకరణకూ, అవకాశవాదానికీ వ్యతిరేకంగా ఇవి పెద్దఎత్తున ప్రజ్వరిల్లాయి.

రాజకీయంగా సంఘటితమైన తీవ్ర మతతత్వం రెండవ సమస్యగా ముందుముందు కొస్తున్నది. అనేక తీవ్ర నష్టాలకు కారణమైంది. రాజకీయ వ్యవస్థ సమైక్యతను, మౌలిక స్వభావాన్ని సవాలు చేస్తున్నవి. అనేకరకాలైన మతఛాందస స్పందనల రూపంలో ఇది వ్యక్తమవుతున్నది. కానీ హిందుత్వ రూపంలో ఇది అన్నిటికన్నా ప్రమాదకరంగా జాతీయ రంగంలోకి వచ్చింది. దుందుడుకు హిందూ దురభిమానంతో కాషాయ కూటమి 1980వ దశకం మధ్యకాలంనుంచీ 'హిందూరాష్ట్రవేదికను ముందుకు నెడుతున్నది.

కులవ్యవస్థ చుట్టూ నిర్మితమైన అత్యంత హానికర ధోరణులు, ఒత్తిడులు సామాజిక ఘర్షణలు మూడవ సమస్య. ఈ వ్యవస్థ భూస్వామ్య విధానం వల్ల బలం పెంచుకున్నది. అర్థ ఫ్యూడల్ విలువలలోనూ, మిక్కిలి తిరోగమన భావాలలోనూ అది నాటుకొని వున్నది. బొత్తిగా మార్పు చెందని స్థితి లేకపోయినప్పటికీ అపాయకరమైన రీతిలో అది మనుగడ కొనసాగించగలుగుతున్నది. సామాజిక న్యాయం కావాలన్న విస్తృతమైన డిమాండ్లు, సామాజిక విభజనలు, ఘర్షణలు కొన్ని సార్లు ప్రజాస్వామ్య రాజకీయాలను ముంచెత్తుతున్నాయి.

సహకార సమాఖ్య పని విధానం మరింత నిర్దిష్టంగా చెప్పాలంటే కేంద్ర రాష్ట్ర సంబంధాలకు సంబంధించిన సమస్య నాల్గవది. →

253

శుభాకాంక్షలతో

రుచికి, శుచికి విచ్చేయండి

ఫోన్: 45459

హోటల్

అన్నపూర్ణ

కాఫీ, టిఫిన్ మరియు శాఖాహార, మాంసాహార భోజనం లభించును

వివాహాది శుభకార్యములకు ఆర్డర్‌పై సప్లై చేయబడును

ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, గజపతినగరం, ఎన్.హెచ్.: 43. విజయనగరం జిల్లా

మేనేజింగ్ పార్టనర్స్: ఆవుల సాంబశివరావు

నల్లూరి బ్రదర్స్

With Best Compliments From

Manyam Electricals

☎ Off:69872, Res:69804

28-9-17, Suryabagh,
VISAKHAPATNAM - 530 020.

రాంపురం గ్రామ పంచాయితీ
పెందుర్తి మండలం

సర్పంచ్ శ్రీ రెడ్డినారయణ, ఉపసర్పంచ్ శ్రీ దమరసింగ్ సారధిగారు
శ్రీమతి చప్పలక్ష్మి, MPTC



శీ రెడ్డి నారయణ B.Com
సర్పంచ్

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు

1. 115 ఇళ్ళు నిర్మాణం పూర్తి
2. హైస్కూలు. 2, ప్రాధమిక పాఠశాలు.3 పూర్తి,
3. ఆడిటోరియరియం పూర్తి.
4. 4 లక్షల నిధులతో రోడ్లు, కాల్వుల నిర్మాణం పూర్తి.

జన్మభూమి పనులు

1, 5 లక్షల నిదులతో సి.సి. రోడ్లు, కాలువ నిర్మాణం పూర్తి
2. 3 బోర్లు నిర్మాణం పూర్తి

చేయవలసినవి

1. గ్రామానికి 8 లక్షల విలువగల వాటర్ ట్యాంక్ కృషి
2. వార్డులో కాల్వులు, రోడ్లు నిర్మాణానికి కృషి
3. హైస్కూలుకిచుట్టు ప్రహరి కృషి
4. ఇరిగేషన్ పనుల నిర్మాణం కృషి

సభ్యులు

1. శ్రీమతి బాదిరెడ్డి సత్యవతి
2. వంటాకుల చిట్టిమ్మ
3. కుమారి. దొగ్గరమణమ్మ
4. వాకాడ గంగరాజు
5. చలపాక దేవుడు
6. చప్ప రమణ
7. కుచ్చు కన్నయ్య
8. శ్రీమతి అన్నం రెడ్డి సత్యవతి
9. బాదిరెడ్డి విజయ కుమార్.
10. కుచ్చు సూర్యరావు.
11. బి. ప్రసాద్‌రావు.

With Best Compliments

NAGARAJ OPTICS

Naina Complex, Near Chandra Mahal,
G.T. Road, Srikakulam
* Available all Types of Cooling Glasses,
Power Glasses
* Priscription work is our Speciality
* Authorised Dealer for RayBan Sun Glasses.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

న్యూ శ్రీరామ

(Non-Veg)

ఆర్.టి.సి. కాంప్లెక్సుదరి, కాన్వెంట్ జంక్షన్, శ్రీకాకుళం.

స్పెషల్: దావత్ రైస్‌తో చికెన్ బిరియాని తయార్.
ప్రతి రోజు ఓ ప్రత్యేకత.

50వ స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో...

తాతయ్యగుంట గంగమ్మగుడి దేవస్థానం

తిరుపతి

తాతయ్యగుంట గంగమ్మ గుడిని సందర్శించండి...

ఎస్.ఆర్.కృష్ణారెడ్డి
కార్యనిర్వహణాధికారి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలు

ప్రతి మనిషికి సుందరస్వప్నమైన స్వంత ఇంటిస్థలాన్ని సరసమైన ధరలలో, సులభ వాయిదాలలో అందిస్తున్న సంస్థ

జె.డి. ఎస్టేట్స్ ప్రై. లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు :
40-15/2-1, మాచినేని వెంకటేశ్వరరావు వీధి,
బృందావన్ కాలనీ, గ్రీన్‌లాండ్స్ రోడ్,
విజయవాడ-10. ఫోన్ : 473920.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు :
30-5/1/1, శ్రీ లక్ష్మీ అపార్ట్‌మెంట్స్,
కోకా చలపతిరావు వీధి, విజయటాకీస్ వద్ద,
విజయవాడ -2. ఫోన్ : 434001.

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ

శ్రీ ఏలూరి స్వామి

స్వర్ణోత్సవ స్వతంత్ర్య భారతానికి ప్రియాంకిత వందనం, శతోత్సవ జాతీయ కాంగ్రెస్ బలోపేతానికే ప్రియతమ "కన్నా"కు అభినందనం

ఏలూరి స్వామి
ఉపాధ్యక్షులు- సహకార వ్యవసాయ సొసైటీ, అచ్చెంపేట
గుంటూరుజిల్లా.

మా విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

విద్యారంగంలో సంచలనం GR College ఆగమనం

EAMCET వ్రాయకపోయినా ! లో RANK రాకపోయినా ఇంజనీరింగ్

బ్రాంచీలు : మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్స్ సివిల్ మొ॥ 12 బ్రాంచీలు కలవు

ఒకే సం॥లో పాలిటెక్నిక్

Machanical, Automobile

ఎట్టి విద్యార్హత లేకుండా S.S.C

కెమికల్ ఇంజనీరింగ్

Qualifications : Inter M.P.C., Bi.P.C., Polytechnic

వివరములకు: Regd : 234/97 Phone : 320119

GR College

Opp : Telegraph Office
Near Leela Mahal
Nellore - 1

స్వాతంత్ర్య దిన స్వర్ణోత్సవ సందర్భముగా
దేశ ప్రజలకు శుభాకాంక్షలు

ది బెస్ట్ జూనియర్ కాలేజి

కస్బాబజార్-ఖమ్మం.

(నిర్మల్ హృదయజూనియర్ కాలేజిగా ప్రభుత్వ గుర్తింపు పొందింది)

శుభాకాంక్షలు

ఈ శుభ సమయాన ఎంసెట్-98కు కోచింగ్ ప్రారంభమైనదని ప్రకటించుటకు సంతోషిస్తున్నాం. ఎంసెట్‌లో 1994-95, 1995-96, 1996-97లలో రికార్డుస్థాయిలో ర్యాంకులు సాధించిన, ఘనత వహించిన 'ది బెస్ట్' జూనియర్ కాలేజి ఎంసెట్-98కు కూడా ఇదే స్ఫూర్తితో శిక్షణ ఇచ్చుటకు సిద్ధముగా యున్నది.

వివరాలకు:

ది బెస్ట్ జూనియర్ కాలేజీనందు సంప్రదించండి

మా ఖాతాదారులకు,
వినియోగదారులకు,శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య సర్ణోత్సవ శుభాకాంక్షలు

వివాహాది శుభకార్యములకు విస్తృత అమ్మకాలు.

ఈనాటి సరికొత్త డిజైన్ల షర్టింగులు, ప్యాంటింగ్‌లు
ఇపుడు మీ కొరకై మీ అభిమాన షోరూంలో
లభిస్తున్నాయి.

B

ఫోన్ : 26405

బొమ్మన A/C

లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్

మినర్వాదరి యం.జి.రోడ్

విజయనగరం.

బొమ్మన వారి పట్టుచీరలు
నిత్యనూతన సోయగాలతో ఎల్లప్పుడూ
మీకోసం విరజిల్లుతుంటాయి

TEXMO

Ph: 63997



VERTICAL JET MONOBLOC PUMP



SUBMERSIBLE PUMP SETS

- **Domestic Jet Pumps & Monobloc Pumps**
- **Apartment Purpose 4" Submersible pumps single phase and three phase.**
- **6" submersible pumps for Agriculture and Industrial purposes.**
- **GI, MS-PVC pipes & fittings.**

For Details :Contact Authorised Dealer :

SREE VENKATARAMA ENGINEERING COMPANY

Door No. 31-32-81/c1, R.K. ARCADE Cellar,
Opp: Hotel JUPITER, DABAGARDENS
VISAKHAPATNAM - 20. Ph: 63997

'స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు'

ప్రగతి పథంలో చీమకుర్తి మండలం

చీమకుర్తి, ప్రకాశంజిల్లా

జరిగిన అభివృద్ధి పనులు :

కోడూరి రాఘవులు

1. మూడవ విడత జన్మభూమి కార్యక్రమంలో మొదటి 19 పనులు 17.65 లక్షలు రూపాయలకు మంజూరు చేయటమైనది.
2. మండలంలో 6 గ్రామాలను క్లస్టర్ గ్రామాలుగా గుర్తించి దారిద్ర్యరేఖకు దిగువనున్న 129 మందిని ఎంపిక చేయగోరుచూ ఆదేశాలు అంది వుండగా 140 మందిని ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపడమైనది.
3. పి.ఎం.ఆర్.వై. క్రింద చదువుకున్న నిరుద్యోగులకు 40 మందికి 14.50 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం చేయడమైనది.
4. మండలంలో 73 డ్వాక్రా గ్రూపులు 818 సభ్యులతో 15.22 లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్‌తో నడుపబడుతున్నాయి. 31 పొదుపు గ్రూపులు 310 సభ్యులతో 1.21 లక్షల రూపాయలతో నడుస్తున్నాయి.
5. 7 సి.ఎం.ఇ.వై. గ్రూపులు ఎంపిక చేసి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మంజూరు చేయడమైనది.
6. 31 మహిళా మండలలో 500 సభ్యులతో నడుపబడుతున్నాయి.
7. 29 మహిళా మండలులకు ఆర్థిక విరాళంతో కుట్టుమిషన్లు ఇప్పించడమైనది.
8. 95 మందికి వివిధ రకాల పనిముట్లు (టూల్ కిట్స్) సబ్సిడీపై ఇప్పించడమైనది.
9. పి.వి.పి.లో 34 లక్షల రూపాయలు లింకురోడ్ల నిర్మాణం జరిగింది.
10. చీమకుర్తి - రామచంద్రాపురం తారురోడ్డు నిర్మాణానికి వరల్డ్ బ్యాంక్ 40 లక్షలు మంజూరు చేసింది.
11. పిడతలపూడి నుంచి రామచంద్రాపురం వరకు నాబార్డు 20 లక్షలు మంజూరు చేసింది.
12. చీమకుర్తి మండలానికి జన్మభూమి కార్యక్రమంలో దాతల సహాయంతో 60 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి.

చీమకుర్తి మండల సర్వ ముఖాభివృద్ధికి జిల్లా, మండల నాయకుల, అధికారుల సహాయ సహకారాలతో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల అమలుకు శాయశక్తుల కృషి చేస్తూ మండలాన్ని ఆదర్శమండలంగా తీర్చిదిద్దగలను.

జాతీయ సమైక్యత, రాజకీయ స్థిరత్వం దీనిపై చాలావరకు ఆధారపడి ఉన్నది.

తక్షణ భవిష్యత్తులో ఇండియా చక్కగా ఉండాలంటే ఈ సవాళ్ళను స్వీకరించాలి. గత ఒకటిన్నర దశాబ్దంలో జరిగిన కన్నా మెరుగైన రీతిలో ఆలోచనాత్మకంగా స్పందించాలి.

ఈ యాభైఏళ్ళలోనూ అత్యధిక భాగం కాంగ్రెస్ పార్టీయే పాలించింది. స్వాతంత్ర్య పోరాటంలో దాని నాయకత్వపాత్ర ఈ అవకాశం కల్పించింది. అఖిల భారత స్థాయిలో ఒక ఏకీకృత ప్రత్యామ్నాయం లేకపోవటం ఇందుకు రెండవ కారణం. అయితే కాంగ్రెస్ రాజకీయ ఆధిపత్యానికి 1967లో తీవ్రమైన సవాలు ఎదురైంది. 1980 చివరి భాగంలో అది నిర్ణయాత్మకంగా ముగింపుకొచ్చింది. ఇప్పుడు మనం ఒక నూతన అధ్యాయంలోకి వచ్చాము. గత మూడు సాధారణ ఎన్నికలలోనూ (1989, 1991, 1996) ఒక విషయం రూఢి అయింది. భారత రాజకీయ రంగం మూడురకాలుగా విభజితమైవుంది. మెజారిటీ గల ప్రభుత్వం అన్నది ఇప్పుడు దాదాపు అసాధ్యం ఇప్పుడు, సమీప భవిష్యత్తులో కూడా కొన్ని కనీస వైఖరులు భిన్నధ్రువాల ప్రాతిపదికన మిశ్రమ ఏర్పాట్లు జరగాల్సి ఉంటుంది. దాంతోపాటే చాలా విభేదాలు, పరిస్థితుల వత్తిడికూడా ఉంటాయి. జాతీయ స్థాయిలో అలా పేర్కొనదగిన మూడు రాజకీయ పొందికలు లేక కలయికలు ఏవంటే - కాంగ్రెస్ దాని (అప్రధాన మిత్రులు), బి.జె.పి. శివసేన, ఇవ్వుడివ్వుడు వన్నున్న అకాళీ సమతాపార్టీల కలయిక. రాజకీయంగా సైద్ధాంతికంగా చిన్నాభిన్నత ఉన్న ఆసక్తి కలిగించే యునైటెడ్ ఫ్రంట్. ఏకేంద్ర ప్రభుత్వమైనా వీటిలో ఒకదాని నుంచి గానీ లేక వాటి కలయికవల్ల గానీ రావల్సిందే.

ఏభైఏళ్ళయినా కొనసాగుతూనే ఉన్న దారిద్ర్యం

ఈ మూడు పొందికలలో ఏ ఒక్కటీ, 545పైగా స్థానాలుగల లోక్‌సభలో మెజారిటీ దరిదాపులకు రాలేవని ఇటీవలి చరిత్ర స్పష్టం చేస్తున్నది .అనేక పరిణామాలను బట్టి 12వ జనరల్ ఎన్నికలు పెద్దదూరంలో లేవని అర్థమౌతుంది. అప్పుడు నిజమైన పోటీ జరుగుతుంది. కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటును శాసించగల పెద్ద శక్తిగా ఎవరు వస్తారన్నదే సమస్య. ఆ ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించగలుగుతారు దానిలోని వేర్వేరు భాగస్వాములకు ఎలాంటి ప్రాతినిధ్యం లభిస్తుంది అన్నది ఈ సమయలో చెప్పటం కష్టం. కొన్ని ఆశ్చర్యకరమయిన మార్పులు జరగవచ్చు. అయితే ఒక విషయం మాత్రం స్పష్టం. హిందూ మతోన్మాద పొందిక బలం పుంజు కుంది. అది రాబోయే పర్యాయం మెజారిటీకి దగ్గర కాగలదా ?

ఈ పరిస్థితికి కారణాలేమిటో అర్థం కావాలంటే భారత రాజకీయాల్లో దీర్ఘకాలంగా గల కొన్ని ధోరణులను పరిశీలించాలి. వీటిలో ముఖ్యమైనది కాంగ్రెస్ చారిత్రక క్షీణత. ఈ వ్యవస్థలో సాంప్రదాయికంగా ప్రాబల్యం వహించిన కాంగ్రెస్ ప్రజల మద్దతు, ఓట్లలో వాటా, పాలనా సామర్థ్యం అన్నింటా దెబ్బతిన్నది. ఈ క్రమాన్ని ఇప్పుడిక వెనక్కు మరల్చడం సాధ్యమయ్యేట్లు లేదు.

కాంగ్రెస్ (ఐ) క్షీణతకు కారణాలేమిటన్నదానిపై పత్రికలలో రకరకాలైన విశ్లేషణలు కనిపిస్తుంటాయి. ఆ వ్యాఖ్యాతలు అనేక సార్లు ఆ పార్టీని కొట్టివేయడానికి ప్రయత్నించారు. ముఠా తగాదాలు, అంతఃకలహాలు లేకపోతే ఆపార్టీయే ఉండదు. అయినప్పటికీ ఏదో ఒకవిధంగా అధికారానికి అంటకాగడంలో అది నైపుణ్యం సాధించింది. ఒక విశాలమైన సమ్మిశ్రిత దేశంలో కాంగ్రెస్ తిరిగి రాగలగడం అన్నది నాయకత్వం యొక్క దూరదృష్టివల్ల కాక కేవలం చారిత్రకంగా దానికిగల అనుకూలతవల్లే సంభవిస్తుంటుంది. ఇప్పటికీ దేశం అన్నిప్రాంతాల్లోనూ ఉనికి కలిగివున్న పార్టీ అదొక్కటే. అధికారానికి అంటిపెట్టుకోవడంలో, తిరిగి ఎగబాకడంలో దానికిగల శక్తిని తక్కువ అంచనా వేయరాదు. సీతారాం కేసరి నాయకత్వంలో కొన్ని చర్యలు తీసుకున్న తర్వాత ఆ పార్టీలో సంస్థాగతంగా ఒక కొత్త కదలిక వస్తోంది. లేదా మళ్లీ పని ప్రారంభమైందని చెప్పుకోవచ్చు. అందువల్ల యునైటెడ్ ఫ్రంట్‌తోనూ, దాని మైనారిటీ ప్రభుత్వంతోనూ వ్యవహరించడంలో కాంగ్రెస్‌కు అను కూలత పెరిగింది. అయినప్పటికీ గత దశాబ్దం అంతకుముందునుంచి కాంగ్రెస్ దెబ్బతినటంవల్ల ఏర్పడిన ఖాళీ అలాగే ఉంది. స్వతంత్ర కాలంనుంచీ ఈ పార్టీకి గల ప్రజా మద్దతు 15 శాతం క్షీణించింది. ముఖ్యంగా యు.పి., బీహార్, తమిళనాడులలో ఇది మరింత ఎక్కువగా కనిపిస్తుంది. స్థిరత్వాన్ని గురించి ఎప్పటికప్పుడు కాంగ్రెస్ చెప్పే మాటలు ఇప్పుడు విలువకోల్పోయాయి. కాంగ్రెస్ క్షీణించడం, ఆ స్థానంలో కనీస కార్యక్రమం ఆధారంగా ముందుకురాగల ఏకీకృత ప్రజాతంత్ర ప్రత్యామ్నాయం లోపించటం వల్లనే భారతదేశంలో ప్రస్తుత రాజకీయ అస్థిరత్వం ఏర్పడింది.

35 కన్నా ఎక్కువ లోక్‌సభ స్థానాలుగల ఏడు పెద్దరాష్ట్రాల్లోనూ, మధ్యప్రదేశ్‌లో మాత్రమే కాంగ్రెస్ అధికారంలో ఉంది.

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

''కార్ప్స్'' సంస్థ ఆద్వర్యంలో వివిధ అభివృద్ది కార్యక్రమాల గురించి గ్రామాలలో ప్రదర్శనలు ఇస్తున్న కళాబృందం



''కార్ప్స్'' సంస్థ ఆద్వర్యంలో వికలాంగ విధ్యార్థినులకు మూడు చక్రాల సైకిళ్ళు పంపిణీ



బొల్లా పల్లి మండలం కంద్రిక గ్రామంలో ''కార్ప్స్'' సంస్థ ఆధ్వర్యములో బాల వికాస్ కేంద్రం

CARDS PROGRAMME IS GODS PROGRAMME ★ CARDS

''కార్ప్స్'' సంస్థ ఆద్వర్యంలో ప.గోదావరి జిల్లాలో తుఫాన్ బాధితులకు వంట సామాగ్రి పంపిణీ చేస్తున్న సంస్థ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఫ్రాంక్ విశ్వనాథ్

COMMUNITY AND RURAL DEVELOPMENT SOCIETY

POST BOX NO. 309, SANTOSH NAGAR, GUNTUR - 522 004
A.P. INDIA, TEL (0863) 231942 FAX (0863) 354675
TELEX - 0471233 TEL. GRAMS : CARDS

1979 - 80 EDUCATION CENTRE FOR RURAL DEVELOPMENT
1980 - 81 DALIT INTERNATIONAL CULTURAL EXCHANGE PROGRAMME
1981- 82 DALIT SEVA DAL - DALIT SERVICE TEAM
1982 - 83 BALAVIKAS KENDRAS - DEVELOPMENT SCHOOLS FOR CHILDREN
1983 - 84 DALIT KALA PARISHAD - DALIT CULTURAL FORUM
1984- 85 RURAL CHRISTIAN JUNIOR COLLEGE
1985 - 86 DALIT WRITERS FORUM
1986 - 87 DALIT OPEN UNIVERSITY OF INDIA
1987 - 88 SCHOOL FOR PHYSICALLY DISABLED CHILDREN
1988 - 89 INTERNATIONAL FORUM FOR DALIT DEVELOPMENT
1989 - 90 ALL INDIA DALIT WOMEN'S FORUM
1990 - 91 ALL INDIA ASSOCIATION OF DALIT INTELLINGENTIA
1991 - 92 ALL INDIA INDIGENOUS YOUTH FORUM
1992 - 93 FR. HEYER DEGREE COLLEGE
1993 - 94 WOMENS EDUCATIONAL DEVELOPMENT SADAN
1994 - 95 DALIT WOMEN SELF HELP GROUPS - MICRO CREDIT PROGRAMMES
1995 - 96 I - WILL INITIATIVES OF WOMEN IN LEARNING
1996 - 97 DALIT MAHILA NIDHI

పి. రంజన్‌బాబు
డైరెక్టర్ ''కార్డ్స్''

(P. Ranjan Babu)
Director

258

వీటిలో యు.పి., బీహార్, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో అది సమీప భవిష్యత్తులో అధికారానికి వచ్చే అవకాశం లేదు. 20 నుండి 30వరకు స్థానాలుగల అయిదు మధ్య తరహా రాష్ట్రాలలో ఒక్క ఒరిస్సాలో మాత్రమే కాంగ్రెస్ అధికారం చేస్తున్నది. ఉత్తరాదిన గల మూడు చిన్న రాష్ట్రాలలో అది పూర్తిగా దెబ్బతినిపోయింది. ఈశాన్య ప్రాంతాలలోని చిన్న రాష్ట్రాలలో మాత్రమే అది ఒంటరిగా బలం కలిగి ఉన్నది. ఈ అంశాలన్నీ ఇండియాలో ఫెడరల్ విధానం అమలును ప్రభావితం చేస్తాయి.

హిందూ మతఛాందసం, లేక మతతత్వం విజయవంతం కావడం రాజకీయాల్లోమరొక ముఖ్య అంశం. జనాభా ఎక్కువ గల ప్రాంతాల్లో ఈ మార్పు వచ్చింది. ఉత్తర, పశ్చిమ ప్రాంతంలో కాంగ్రెస్ క్షీణతవల్ల ఏర్పడిన ఖాళీని దూకుడుగా ఉపయోగించుకొంటున్నది చీలిపోయింది. మహారాష్ట్రలో ఆ పార్టీ శివసేనకు దిగువమెట్టున ఉంటోంది. తాను యుద్ధభూమిగా ఎంచుకున్న ఉత్తరప్రదేశ్‌లోనూ దానిక గట్టి ప్రజాతంత్ర ప్రతిఘటన ఎదురౌతున్నది. పచ్చి మతతత్వ రాజకీయలు అయోధ్య అమానుషకాండవల్ల ప్రజలు హిందుత్వ పార్టీని సమైక్య, లౌకిక, ప్రజాతంత్ర కూటమిద్వారానే ఎదుర్కొగలమని గ్రహించగలుగుతున్నారు. ఏమైనా సెక్యులర్ ప్రజాతంత్ర శక్తులు భుజం భుజం కలపకపోతే అక్కడ బి.జె.పి. మాట చెలామణి అవుతుంది. తాను ఇతర పార్టీలకన్నా భిన్నమైన దానిగా చెప్పుకునే బి.జె.పి. గొప్పలుకూడా కుప్పకూలిపోయాయి. అవకాశవాదం, అవినీతి వ్యవహారాలలో ఆ పార్టీ నాయకులు చిక్కుకుపోయారు.

మొత్తంమీద చెప్పాలంటే బి.జె.పి.కి. భౌగోళికపరమైన పరిమితులున్నాయి. కర్ణాటకను మినహాయిస్తే, దక్షిణాదిన దానికి ఉనికి లేదు. ఈశాన్యప్రాంతంలోనూ లేదు. ఆపార్టీ లేనిచోట్ల గలవారు దాని బలాన్ని తక్కువ అంచనావేస్తారు. ఉన్నచోట్ల ఎక్కువ అంచనా వేస్తారు. నిజమైన రాజకీయ విశ్లేషణలో ఇవిరెండూ పొరపాట్లే.



కాంగ్రె, బి.జె.పి.లకు తృతీయ ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించిన యునైటెడ్ ఫ్రంట్

బి.జె.పి. తప్ప సెక్యులర్ పార్టీలు కాదు. 1984-1991 మధ్య జాతీయ ఓటింగ్‌లో బి.జె.పి. వాటా 14 వంతు నుండి 5వ వంతుకు పెరిగింది. తన మిత్రపార్టీలతో కలిసి అది ఇప్పుడు 4వ వంతును చేరుకోగలుగుతుంది. మూడవవంతు ఓటింగ్‌కు ఏమాత్రం దగ్గరైనా అది కేంద్రంలో అధికారాన్ని అందుకునే ప్రమాదం ఏర్పడుతుంది.

ఏమైనా కొన్ని అంశాలు ఖచ్చితంగా బి.జె.పి. ఆశలకు వ్యతిరేకంగా ఉన్నాయి. 250 లోకసభ స్థానాల్లో అది గట్టిగా పోటీచేయలేదు. ఈ భౌగోళిక పరిమితి లేక పగ్గం ఆపార్టీకి పెద్ద ప్రతిబంధకం. అంతేగాక కాంగ్రెస్, యునైటెడ్‌ఫ్రంట్‌లోని ప్రాంతీయ పార్టీలకన్నా బి.జె.పి. ప్రభుత్వాలు త్వరితంగా తమకు ప్రజలిచ్చిన తీర్పులను కోల్పోతాయని అనుభవం చెబుతున్నది. ఇక పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపురలలోని వామపక్ష సంఘటనలతో పోల్చడానికే లేదు. దుందుడుకు తత్వం, విధాన నిర్ణయంలో మందకొడితనం దాని పాలనతీరు ప్రజలలో అసంతృప్తికి కారణమౌతుంటాయి. 1990-93 మధ్య మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఇది స్పష్టమైంది. గుజరాత్‌లో అది దారుణంగా

చారిత్రికంగా చూసినప్పుడు యునైటెడ్‌ఫ్రంట్ దీనికి ముందున్న నేషనల్ ఫ్రంట్, కాంగ్రెస్, బి.జె.పిల తర్వాత వస్తాయి. కాంగ్రెస్ క్షీణతకు సమాధానంగా, నేషనల్ ఫ్రంట్ ముందుకొచ్చింది. 1980వ దశకం ద్వితీయార్ధంలో పుంజుకున్న బి.జె.పి.కి కూడా అది ఒక విధమైన సమాధానమే. అయితే అవసరవాదం జనతాదళ్, నేషనల్‌ఫ్రంట్‌లను ప్రభావితం చేసింది. కాంగ్రెస్‌ను తొలగించేందుకు అవి హిందుత్వ పార్టీతో సీట్ల సర్దుబాటు చేసుకున్నారు. అయోధ్య సమస్యను ముందుకు తెచ్చిన తర్వాతే ఈ పని జరిగింది. ఈ ప్రయోగం వల్ల బి.జె.పి. ఎక్కువగా లాభపడింది తప్ప, నేషనల్ ఫ్రంట్ కాదు. మామూలుగా చెప్పాలంటే నేషనల్ ఫ్రంట్‌లో బి.జె.పి.కి వ్యతిరేకంగా నిలబడిన వారే 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వ కూల్చివేత తరువాత ఎక్కువగా ప్రజల మద్దతు పొందారు. మెతకవైఖరి ప్రదర్శించినవారు దెబ్బతిన్నారు. అయితే బి.జె.పి. తానుగా మద్దతు ఉపసంహరించుకోవడంవల్ల తృతీయ పొందిక హిందూమత్వం నుంచి విడగొట్టుకోవటం తేలికైంది.

నేషనల్ ఫ్రంట్ నుండి యునైటెడ్ ఫ్రంట్‌గా మారిన తృతీయ శక్తిలో పరిస్థితులకు తగిన మార్పులున్నాయి. పొందికలోనూ, స్వభావంలో →

స్వతంత్ర భారతి స్వర్ణోత్సవ
శుభాకాంక్షలతో

కె.వెంకటేశ్వరరావు
ఎం.వి.రాజేంద్రప్రసాద్

అడ్వకేట్స్
సత్తుపల్లి-ఖమ్మం జిల్లా

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల శుభాకాంక్షలతో

సువర్ణాపురం పంచాయతీ

ముదిగొండ మండలం

ఖమ్మంజిల్లా

పి. వెంకట్రావమ్మ,
సర్పంచ్

సిహెచ్. పాపమ్మ,
ఉప సర్పంచ్

పసుపులేటి వెంకట్రావమ్మ,	సర్పంచ్
చేకూరి పాపమ్మ	ఉపసర్పంచ

సభ్యులు

పసుపులేటి నాసరయ్య	- 1వ వార్డు
తోట సత్యం	- 2వ వార్డు
కంచం లింగయ్య	- 3వ వార్డు
అమరబోయిన వెంకటనారాయణ	-5వ వార్డు
ఇనుకొండ నాగేశ్వరరావు	-6వ వార్డు
వేల్పుల వెంకట్రావమ్మ	-7వ వార్డు
కనపర్తి గోవిందమ్మ	-8వ వార్డు

స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

సయ్యద్ మూసా

అడ్వకేటు
సత్తుపల్లి, ఖమ్మంజిల్లా

స్థాపితం: 1989

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

ఇంటర్ మరియు EAMCET-97 ఫలితాల్లో "క్రాంతి" విజయభేరి

ఇంటర్ State 12th Rank మరియు జిల్లా ఫస్ట్ **952/1000**

బి. అవినాష్‌బాబు, ఇంటర్
12th Rank EAMCET 258 Rank

ఎస్. జగదీష్
EAMCET State 131 Rank

ప్రదీప్
346 Rank

ఎం.పి. రెడ్డి
459 Rank

పి. శ్రీనివాసరావు
1346 Rank

జె. దుర్గాప్రసాద్
1351 Rank

ప్రథమ ప్రయత్నంలోనే EAMCET నందు
మంచి ర్యాంక్‌లు సాధించిన మా విద్యార్థులకు
హార్థిక శుభాకాంక్షలు

క్రాంతి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

భల్లేపల్లి, ఖమ్మంజిల్లా ☎ 25288 (08742)

కూడా ఈ మార్పులున్నాయి. నేషనల్ ఫ్రంట్ అన్నది ప్రధానంగా జనతాదళ్, మరి ఒకటిరెండు ప్రాంతీయ పార్టీల కలయికకాగా యునైటెడ్‌ఫ్రంట్ మరింత విస్తృతమైన ప్రాతినిధ్యం కలిగిన సంఘటన. ములాయంసింగ్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీ వంటి వాటికి వీటిలో హెచ్చుపాత్ర ఉంది. అంతేకాక వామపక్షం దీనిలో భాగస్వామి. ప్రధాన వామపక్షమైన సి.పి.ఐ(ఎం) ప్రభుత్వంలో కాకపోయినా ఫ్రంట్‌లో ఉంది. మరింత ముఖ్యమైన విషయం ఏమంటే ఒక మైనారిటీ ప్రభుత్వంగా యునైటెడ్ ఫ్రంట్ మనుగడకోసం కాంగ్రెస్‌పై ఆధారపడి ఉంది. కేంద్రంలో ఏదైనా

మాసాలలో కాంగ్రెస్ మరిన్ని షరతులు విధించే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.

సంఖ్యాపరంగా చూస్తే ఇక్కడ చర్చించిన రాజకీయ పొందికల్లో వామపక్షం అతి చిన్నది. స్వాతంత్ర్యానంతరం యాభైఏళ్ళలోనూ జాతీయ రాజకీయాల్లో దాని తూకం పెద్దగా పెరగలేదు. అయితే స్థిరమైన పునాది, విలక్షణమైన ప్రతిష్ట దానికున్నాయి. లౌకికతత్వం, జాతీయ సమైక్యత ఫెడరలిజం కోసం అది స్ఫూర్తివంతంగా పోరాడుతున్నది. వర్గ, విధానపరమైన సమస్యలపై వివిధ రాష్ట్రాలలో అది ప్రజాందోళనలు సాగిస్తోంది. ఆర్థిక విధానాలపై పోరాటం నడుపుతున్నది. భవిష్యత్తును గురించి దానికి స్పష్టమైన అవగాహన, ధృక్పదం ఉంది. అందువల్ల భారత జాతీయ రాజకీయాల్లో అది గుణాత్మక ప్రాధాన్యతగల పాత్ర నిర్వహించగలుగుతుంది.



ప్రతిష్టను ఇనుమడింప చేసుకుంటున్న వామపక్షాలు

ప్రభుత్వమంటూ ఉండాలంటే ఈ పరాధీనత తప్పనిసరి. ఇది దానికిగల నిర్ణయాత్మకమైన బలహీనత.

ఐ.కె.గుజ్రాల్ నాయకత్వంలో రెండవ యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం విధానాలకు సంబంధించిన అనేక సమస్యల్లో వైరుధ్యాలు, ఊగిసలాటలు ప్రదర్శిస్తోంది. మనుగడకోసం దాని నాయకుడు అనేక ప్రధాన విషయాల్లో ఒత్తిడికి లొంగిపోతునట్లు కనిపిస్తుంది. అవినీతి కేసుల్లో అధికార దుర్వినియోగంలో చిక్కుకున్నవారి పట్ల అది ఎలాంటి సూత్రబద్ధమైన వైఖరిని చేపట్టలేకపోతున్నది. బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఉదంతం ఇందుకు ఉదాహరణ. యునైటెడ్ ఫ్రంట్ ఆర్థిక విధానాల విషయంలోకూడా విభేదాలతో ఉంది. కనీస ఉమ్మడి కార్యక్రమంలోని అనేక వాగ్దానాలు అమలుకు నోచుకోవడంలేదు. ఫ్రంట్‌లోని కొన్ని భాగస్వామ్య పార్టీలమధ్య సరైన సంబంధాలు లేవు. దుర్భలమైన యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వంపై రానున్న

గత ఏభైఏళ్ళ స్వాతంత్ర్యం తరువాత రంగంమీదకి వచ్చిన ప్రధాన సమస్యలపై తీసుకునే వైఖరిని బట్టి తృతీయశక్తి నిలవడం లేక పడిపోవటం ఆధారపడి ఉంటుంది. అవి ఏమంటే 1. ఊహించనంతగా పెరిగిపోయిన రాజకీయ అవినీతి, దాంతోపాటు నేరస్థ శక్తుల చొరబాటు. 2. 1991 నుంచి అమలు జరుగుతున్న నూతన ఆర్థిక విధానలకు సంబంధించిన సమస్యలు. 3. మతతత్వం సవాలు. 4. వేర్పాటువాద ప్రమాదం. 5. సామాజిక న్యాయ సమస్య. 6. ఫెడరలిజం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి 7. జనబాహుళ్యానికి సంబంధించిన విద్యా,వైద్యం, ప్రాథమిక అవసరాల కల్పన, 8. భారత విదేశాంగ విధానంపై విదేశీ ఒత్తిడులు. ఈజాబితా విస్తారమైంది కాదుకాని రాబోయేకాలంలో దేశం మెరుగుపడాలంటే వీటిని తప్పక చేపట్టవలసి ఉంటుంది. ప్రజాస్వామ్య, లౌకిక, ప్రజానుకూల సారాంశం, సామనత్వం, న్యాయం లేని స్థిరత్వం నిరర్థకమని గత అనుభవం స్పష్టంగా చెబుతున్నది. కనుక కేంద్రంలో స్థిరత్వం గురించి అతిగా ఆందోళన చెందనవసరం లేదు. ○

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

స్వప్న హోటల్	స్వప్న లాడ్జి
మెయిన్‌బజార్	పటేల్‌చౌక్
ఇల్లెందు ఫోన్	ఇల్లెందు
నెం.52259	ఫోన్ నెం.52115

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ఎం.డి.రఫీ

నాలుగో తరగతి ఉద్యోగుల మెడికల్ ఇన్ వాలిడేషన్‌కు ఉద్దేశించిన జి.ఒ.నెం. 508ని అమలు పర్చాలి.
హక్కుల పరిరక్షణకై నాలుగో తరగతి ఉద్యోగులంతా ఐక్యంగా కదలిరండి.

ఎం.డి.రఫీ, రాష్ట్ర కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి మరియు స్థానిక సంస్థల సంక్షేమ సంఘం

చిరునామా: ఎం.డి.రఫీ, కేరాఫ్ మండల రెవెన్యూ కార్యాలయం, తిరువూరు, కృష్ణాజిల్లా.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, బోనకల్లు మండలం

అధ్యక్షులు : కాకాని హనుమంతరావు
ఉపాధ్యక్షులు : చంద్ర నాగేశ్వరరావు

డైరెక్టర్లు

కరివెద వెంకటేశ్వరరావు
కరివెద కాంతారావు
సూర్యదేవర సుధాకర్‌బాబు
కొత్త నాగభూషణం
గౌర్రాజు నారాయణ
శ్రీమతి కూచపూడి భద్రమ్మ
శ్రీమతి కోట చిట్టెమ్మ
పేరబత్తిన నర్సయ్య
కాపా ప్రసాదు
బుంగా ఆదినారాయణ
పాగి శాంతయ్య

సెక్రటరీ :మెదరమెట్ల నాగేశ్వరరావు
అదనపు సెక్రటరీ : యనమద్ది శ్రీనివాసరావు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

లక్ష్మీపురం గ్రామపంచాయతీ

బోనకల్లు మండలం

ప్రెసిడెంట్: మాదినేని నారాయణ
వైస్ ప్రెసిడెంట్: గుండూరు రాణి

వార్డు మెంబర్స్:

1. ఇరుగు బిక్షం
2. మంద ఆదాం
3. పొన్నం జయమ్మ
4. జట్టం అక్కమ్మ
5. ఏసుపోకు బాబు
6. ధర్మపూరి రవి
7. పొన్నం నాగేశ్వరరావు
8. కళ్యాణపు బుచ్చయ్య
9. చింతలచెర్వు నాగేంద్ర
10. ఉమ్మినేని లక్ష్మీనారాయణ
11. కారంగుల లక్ష్మణ్

గుమస్తా: కోటయ్య

ఇ.ఒ. కైలాసం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

ముష్టికుంట్ల గ్రామపంచాయతీ

బోనకల్లు మండలం

కొంగర వెంకట నారాయణ	షేక్ హుస్సేన్ సాహెబ్
(ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత) సర్పంచ్	వైస్ ప్రెసిడెంట్

వార్డు మెంబర్స్

డి. బ్రహ్మం
డి. భద్రయ్య
శ్రీమతి బి. ముత్తమ్మ
బి. రామచంద్రయ్య
బి. వెంకటేశ్వర్లు
బి. రాజ్యం
ఎస్.కె.జాన్
బి. లాలమ్మ
ఎ. పెద్దబజారు,
వి. మణెమ్మ
జి. పుల్లయ్య

1988-1997 వరకు సర్పంచ్‌గా కొనసాగుతూ ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాలకు రు.70 లక్షలు ఖర్చుకాగా ఇంకా రు.30 లక్షలతో పనులు జరుగుచున్నవి.
ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు వచ్చినది

జి.ఇ.ఓ. పిల్లలమర్రి కైలాసం
గుమస్తా: పి. పానకాలు,
స్వీపరు: వి.ఎ. నారాయణ

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం-బోనకల్లు బినెం. 5681



గుండపనేని సుధాకరరావు
అధ్యక్షులు

అధ్యక్షులు
గుండపనేని సుధాకరరావు
ఉపాధ్యక్షులు
నీలం వెంకటేశ్వర్లు

డైరెక్టర్లు:

లగడపాటి బుచ్చిరాములు
జొన్నలగడ్డ శ్రీనివాసరావు
గోంగూర శ్రీనివాసరావు
బూక్యా సక్కు
కర్నాటి సక్కు
మిట్టెల వీరయ్య
శ్రీమతి పిల్లెం మంగమ్మ
గోంగూర వెంకటి
మల్లెల శ్రీనివాసరావు
మంద రాములు

సెక్రటరీ : బి. తిరుపతిస్వామి
Adl. సెక్రటరీ : మండెపుడి వెంకటేశ్వరరావు

స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించిన చలన చిత్రాలు



సినిమాలలో సామాజిక స్పృహ, రాజకీయ చైతన్యం అన్న భావనలు ఈనాడు కొత్తగా ప్రారంభమైనవికావు. 30వ దశకంలో తొలి టాకీలు ప్రారంభమైనప్పటినుండి భారతీయ సినిమాలలోనూ, అందులో భాగమైన తెలుగుసినిమాలోనూ సామాజిక దృష్టి, స్వాతంత్ర్య పిపాస, సంస్కరణ ప్రబోధం వుంటూ వచ్చాయి. మరీ మొదటి దశలో బాగా సంపన్నులు మాత్రమే చిత్ర నిర్మాణం చేసిన దృష్ట్యా బ్రిటిష్ ప్రభుత్వాన్ని నిరసించేందుకు వెనుకాడినప్పటికీ ఆనాటి వాతావరణం అనతికాలంలో సినిమారంగాన్ని కూడా ప్రభావితం చేసింది. తెలుగులో 60ఏళ్ళ క్రితమే చెప్పుకోదగిన రాజకీయ చిత్రాల నిర్మాణం ప్రారంభమైంది. 1936లో వెలువడిన తమిళ రీమేక్ చిత్రం బాలయోగిని కుల వ్యవస్థను, పూజారుల బూటకత్వాన్ని ఎండగట్టింది. గూడవల్లి రామబ్రహ్మం, బి.ఎన్. రెడ్డి, హెచ్.ఎం. రెడ్డి 1938లో సంయుక్తంగా నిర్మించిన 'గృహలక్ష్మి' మద్యపానం వల్ల కలిగే నష్టాలను చిత్రించింది. నాగయ్య నటించిన ఈ తొలిచిత్రం ప్రేక్షకులను అలరించింది. ఈ విజయంతో ఉత్సాహం పొందిన రామబ్రహ్మం గుడిపాటి వెంకటాచలం కథతో తాపీ ధర్మారావు సంభాషణలతో 'మాలపిల్ల' చిత్రం అందించారు. బ్రాహ్మణ యువకుడు దళిత యువతిని ప్రేమించడం ఇతివృత్తంగా గల ఆ చిత్రం రైతుకూలీల సమస్యలను కూడా చర్చిస్తుంది. లీలామాత్రంగా ఆనాటి స్వాతంత్ర్యోద్యమ నేపథ్యం గోచరిస్తుంది. కుల ఛాందసాన్ని సూటిగా సవాలు చేసిన మాలపిల్ల ఆరోజుల్లోనే రికార్డులు బ్రద్దలు కొట్టడం గొప్ప విషయం. "మాలలు మాత్రము మనుషులు కారా అన్న ఆ చిత్రంలోని సూరిబాబు గీతం ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. వై.వి. రావు 1938లో వితంతు పునర్వివాహ సందేశంతో 'మళ్ళీ పెళ్ళి' తీశారు. వరకట్న సమస్యపై సి. పుల్లయ్య 'వరవిక్రయం' నిర్మించారు. కళాతపస్విగా పేరుగాంచిన బి.ఎన్.రెడ్డి వాహినీ సంస్థ స్థాపించి 1939లో నాగయ్య కథానాయకుడుగా 'వందేమాతరం' చిత్రం నిర్మించారు. ఈ చిత్ర కథ నేరుగా స్వాతంత్ర్య పోరాటం కాదు. భూస్వామ్య కుటుంబాలనుండి వచ్చిన యువకులు వ్యవసాయం చేసేందుకు ఇష్టపడక బ్రిటిష్‌వారి క్రింద పనిచేసేందుకు మనస్కరించక పడే ఘర్షణను ఈ చిత్రం చూపించింది.

1937లో రాష్ట్రాలలో ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే దేశవ్యాప్తంగా జమీందారీ వ్యతిరేక రైతాంగ పోరాటాలు ప్రారంభమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రామబ్రహ్మం 1939లో 'రైతుబిడ్డ' తీశారు. భూస్వామ్య వ్యవస్థకు ప్రతీక అయిన చల్లపల్లి రాజా సొమ్ముతో రామబ్రహ్మం ఈ చిత్రం తీయడం పెద్ద విశేషం. జమీందారుల చేతుల్లో రైతులు, కూలీలు పడే బాధలు, పోలీసులు, రెవెన్యూ అధికారుల పీడన, ఈ చిత్రం హృద్యంగా చిత్రిస్తుంది. ప్రముఖ రచయిత గోపీచంద్, కొసరాజు ఈ చిత్రానికి సంభాషణలు రాశారు. బళ్ళారి రాఘవ, టంగుటూరి సూర్యకుమారి, సూరిబాబు, గిడుగు సీతాపతివంటి ఆనాటి అతిరథులు ఈ చిత్రంలో నటించారు. రైతుబిడ్డ' చిత్రం ఈరోజు చూసినా దానిలోని సాంకేతిక నైపుణ్యం దర్శకుల అవగాహన ఆశ్చర్యం కలిగిస్తాయి.

స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి రోజుల్లో కూడా ఆ నేపథ్యంతో సినిమాలు వస్తూనే వుండేవి. ప్రసిద్ధ కథానాయకుడు ఎన్.టి. రామారావును ఎల్.వి. ప్రసాద్ వెండితెరకు పరిచయం చేసిన 'మనదేశం' (1949) ఆ కోవకు చెందినదే. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఒక సంపన్న యువకుడు మతిస్థిమితం కోల్పోవడం ఆ చిత్రం ఇతివృత్తం. పోరాటాన్ని అణచివేసే ఎస్.ఐ.గా ఎన్.టి.ఆర్. చిన్నపాత్రలో కనిపిస్తారు.

రైతుబిడ్డలో బళ్ళారి రాఘవ ప్రభ్రుతులు

50వ దశకంలోనూ, 60వ దశకం ప్రారంభంలోనూ కూడా చిత్రాల్లో ఏదో ఒక విధంగా జాతీయోద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే సన్నివేశాలు, గీతాలు, అంతర్నాటకాలు తప్పక చోటుచేసుకునేవి. వీటిలో కొన్ని చాలా ఉత్తేజకరమైనవిగా కూడా ఉండేవి. వెలుగునీడలు చిత్రంలో శ్రీశ్రీ రచించిన 'పాడవోయి భారతీయుడా' నృత్యనాటిక ఇందుకు చక్కటి ఉదాహరణ. స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన సరిపోదని, సమసమాజం స్థాపించే వరకు పోరాడాలని సందేశమిచ్చే ఆ గీతం స్వర్ణోత్సవ సందర్భానికి కూడా అద్భుతంగా సరిపోవడం అది మహాకవి ప్రతిభకు ప్రతీక మాత్రమే. 50వ దశకంలో ప్రజానాట్యమండలినుండి వచ్చిన కళాకారులు, దర్శక నిర్మాతలు అందించిన అనేక చిత్రాలు సామాజిక చైతన్యోద్దీపకాలయ్యాయి. 'నమ్మినబంటు', 'పల్లెటూరు, 'నిరుపేదలు', 'రోజులుమారాయి'వంటి చిత్రాలన్నీ భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని పల్లెసీమల్లో సామ్యవాద భావాలు తెచ్చిన నూతన

→

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో.....

అశ్వాపురం మండల పరిషత్, ఖమ్మం జిల్లా

అభివృద్ధి కార్యక్రమాలు: * పి.వి.సి.లో 13 పనులు రు.5.10 లక్షలతో, సాధారణ నిధుల నుండి 6 పనులు రు. 1.50 లక్షలతో చేపట్టి పూర్తి చేయడం జరిగింది. * 50 శాతం శ్రమదానం క్రింద 16 పనులు రు. 4.46 లక్షలతో, జన్మభూమి-1 పథకము క్రింద 4 పనులు రు.4.50 లక్షలతో, జన్మభూమి-2 పథకము క్రింద 40 పనులు రు.35 లక్షలతో చేపట్టనైనది. * డి.ఆర్.డి.ఎ. పథకము క్రింద 80 మంది లబ్ధిదారులకు 80 యూనిట్లు మంజూరు చేయనైనది. * 42 డ్వాక్రా గ్రూపుల ద్వారా రు. 1,22,000/-లు వివిధ బ్యాంకులలో పొదుపు చేయనైనది. * ప్రతి నెల 675 మందికి రు. 2,89,800/-లు వృద్ధాప్య ఫించన్ల పంపిణీ.

-శ్రీమతి ఎస్.ఉషాకుమారి ఎం.ఎ., ఎం.పి.డి.ఒ., అశ్వాపురం.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

లక్ష్మీపురం విశాల సహకార పరపతి సంఘం 82 టి.ఇ. బోనకల్లు (మండలం)

అధ్యక్షులు : శ్రీ వుమ్మినేని కోటయ్య

ఉపాధ్యక్షులు : శ్రీ తుల్లూరు రమేష్

డైరెక్టర్లు

	చింతలచెర్వు వెంకన్న
తుల్లూరు శ్రీనివాసరావు	మోతరపు రాంచందర్‌రావు
ఇర్ల మస్తాన్	కంచర్ల చెంచయ్య
రంగా కృష్ణమూర్తి	సాదుపాటి గోపాల్
కొత్తపల్లి రమేష్	శ్రీమతి పణితి లిల్లెమ్మ
కురిశేటి నర్సింహరావు	తాతా అన్నపూర్ణమ్మ

సెక్రటరీ : డి.జయరావు
సేల్స్‌మెన్ : కె. కృష్ణమూర్తి
సహాయ సెక్రటరీ: వై. లక్ష్మణరావు
అటెండర్ : షేక్ మదారు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

పెదబీరవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, బోనకల్లు మండలం

అధ్యక్షులు : చల్లకొండ రామనర్సయ్య

ఉపాధ్యక్షులు : కోరివి సుబ్బారావు

డైరెక్టర్లు: చిత్తలచెర్వు వీరస్వామి	చిలక వెంకటేశ్వర్లు
శ్రీమతి పెద్దపోలు చెంచమ్మ	కల్లకొంట నాగేంద్ర
మేడ గోపయ్య	మాదినేని నారాయణ
యనమద్ది రంగయ్య	చిలుక వెంకటేశ్వర్లు
యనమద్ది శ్రీనివాసరావు	(తండ్రి) పున్నమయ్య
గంగదరి కృష్ణయ్య	యనమద్ది నర్సింహయ్య

సెక్రటరీ : యనమద్ది రామకృష్ణబాబు
క్లర్క్ : రాయల నాగేశ్వరరావు
అటెండర్ : తారెల్లి ఏసోబు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

మోటమర్రి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రి.నెం: 6019, బోనకల్లు మండలం

అధ్యక్షులు: శ్రీ చిటంమోదు వెంకటేశ్వరరావు,
బి.ఎ., జె.డి.సి.

ఉపాధ్యక్షులు: శ్రీ భాగం పాపారావు



శ్రీ చిటంమోదు
వెంకటేశ్వరరావు
అధ్యక్షులు

డైరెక్టర్లు : శ్రీ మంద హనుమంతు
శ్రీ గుడిద స్వామి
శ్రీ పంగాల ముత్తయ్య
శ్రీ బండి ప్రతాప్
శ్రీ అనుబోతు వెంకటనారాయణ
శ్రీ బోంతుల శ్రీనివాసరెడ్డి
శ్రీ లావూరి శ్రీరాములు
శ్రీ యంగల బాబూరావు
శ్రీమతి గుడిద బసవమ్మ
శ్రీమతి పాముల పుష్పలత
శ్రీమతి నంద్రు కమలమ్మ

సెక్రటరీ: శ్రీ సిహెచ్. నరసింహారావు
ఇంటర్ (జె.డి.సి)
క్లర్క్: సిహెచ్. వెంకటేశ్వర్లు
ఎం.కాం. (జె.డి.సి)
అటెండర్ : పి. రాములు.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

నారాయణపురం గ్రామపంచాయతీ

బోనకల్లు మండలం

సర్పంచ్: పొన్నం వెంకటేశ్వర్లు

వైస్ ప్రెసిడెంట్: సాదినేని హనుమంతరావు

వార్డ్ మెంబర్లు

శ్రీమతి రావన కమలమ్మ
శ్రీ కాకాని రమేష్‌బాబు
శ్రీ కోట శ్రీనివాసరావు
శ్రీ కొంగల ప్రభాకరరావు
శ్రీమతి ముప్పారపు ముత్యాలమ్మ
శ్రీమతి నావవరపు రమణ

ముప్పారపు యాకోబు, స్వీపరు.

264

జాగృతిని ప్రతిబింబించాయి. కె.వి.రెడ్డి 'పెద్దమనుషులు' (1954) స్వాతంత్ర్యా నంతర భారతంలో అప్పుడప్పుడే తిష్ఠ వేస్తున్న వినాయకుల గోత్రాలను బట్టబయలు చేస్తుంది. తర్వాత కాలంలో హాస్యానికి మారుపేరుగా నిలిచిపోయిన రేలంగి వెంకట్రామయ్య ప్రధాన పాత్ర ధరించిన ఒకే ఒక్క చిత్రం ఇది.

సాధారణ ఫార్ములాలతో, వాణిజ్యవిలువలతో నిర్మాణమయ్యే మన చిత్రాలకు సహజంగానే అనేక పరిమితులుంటాయి. అయితే ఆనాటి రాజకీయ వాతావరణం తప్పనిసరిగా వాటిలో పరోక్షంగానైనా ప్రతిబింబిస్తుంది. పంచవర్ష ప్రణాళికలు, స్వావలంబన నినాదాలు మార్మోగిస్తున్న నాటి పాలకవర్గాల ప్రభావం అప్పటి సినిమాలలో ప్రస్ఫుటంగా కానవస్తుంది. 'రాముడు-భీముడు'లో ''ఉందిలే మంచికాలం ముందు ముందున'' అంటూ సాగే బృందగానం స్వాతంత్ర్యం ఏదో ఉద్ధరించిపెడుతుందని చెబుతుంది. ''గాంధీ మహాత్ముడు కలగన్నరోజు, నెహ్రూ అమరాత్ముడు నెలకొల్పు రోజు'' రాబోతుందని ఆశ కల్పిస్తుంది. ఈ పాట రాసింది కూడా శ్రీశ్రీ యే కావడం విశేషం. అదేచిత్రం చివరలో ప్రాజెక్టుల నిర్మాణాన్ని కీర్తించే మరో యుగళగీతం కూడా వుంది. బాక్రానంగల్, నాగార్జున సాగర్‌వంటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆకాశానికెత్తే పాటలు ఆరోజుల్లో ఎన్నో వచ్చాయి. 1962లో భారత-చైనా వివాదం, 1966లో భారత-పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా లాల్‌బహదూర్ శాస్త్రి 'జైజవాన్-జైకిసాన్' నినాదం, 1972లో బంగ్లాదేశ్ యుద్ధం వగైరాలన్నీ మన సగటు చిత్రాల్లోనే దర్శనమివ్వడం యాదృచ్ఛికంకాదు. ఆయాసందర్భాలనుబట్టి గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీల ఫొటోలు చూపించి చప్పట్లు కొట్టించడం అప్పట్లో రివాజుగా వుండేది.



గూడవల్లి రామబ్రహ్మం

70వ దశకం నుండి ఈ పరిస్థితి త్వరితంగా మారిపోయింది. సినిమాలలో గాంధీ టోపీని దేశభక్తికి ప్రతీకగాకాక, కుళ్ళు రాజకీయాలకు సంకేతంగా చూపడం ప్రారంభమైంది. రాజకీయాల్లో అవినీతి పెరుగుతున్నకొద్దీ చిత్రాల్లోనూ అలాంటి నాయకులను విలన్లుగా పెట్టే ధోరణి పెరిగింది. బహుశా 1970లో వచ్చిన కథా నాయకుడు చిత్రం ఇందుకు నాంది పలికిందనవచ్చు. అయితే అవినీతిపరులకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటం గాక, సి.ఐ.డి.ల ద్వారా పట్టుకోవడం వీటిలో జరిగేది. 1973లో వచ్చిన 'దేశోద్ధారకులు' కూడా అలాంటి చిత్రమే. అయితే ఆకలయ్యి అన్నమడిగితే పిచ్చోడన్నారు నాయాళ్ళు అంటూ ఆ చిత్రంలోని పాట మారుతున్న సాంఘిక పరిస్థితుల్లో నిర్భాగ్య ప్రజల బాధావేదనలను సూటిగా పలికించింది. ఆ తర్వాతకాలంలో రాజకీయ చిత్రాలు మరింత వేగం పుంజుకున్నాయి. వాటన్నింటి సమీక్ష ఈ వ్యాసం ఉద్దేశ్యంకాదు. ప్రస్తుత చిత్రాల్లో నేరస్థ రాజకీయాలు ప్రధాన ఇతివృత్తం కావడం ఈ క్రమంలో భాగమే. అయితే అప్పుడూ, ఇప్పుడు కూడా ఈ చిత్రాలలో సమస్యను చిత్రించేందుకు ఇచ్చిన ప్రాధాన్యత సహేతుక పరిష్కారం చూపేందుకు ఇవ్వడంలేదు. ప్రజల భాగస్వామ్యం లేని కృత్రిమ, హింసాత్మక పరిష్కారాలతోనే సరిపెట్టడం జరుగుతున్నది. ఇటీవలకాలంలో నక్సలైట్ తీవ్రవాదాన్ని కమర్షియల్ ఫార్ములాగా వాడుకోవడం కూడా దీని కొనసాగింపే.

జాతీయోద్యమం ముగిసిపోయిన చాలాకాలం తర్వాత కూడా దానికి సంబంధించిన మంచి చిత్రాలు రాకపోలేదు. తెలుగువరకు చూస్తే కృష్ణ 'అల్లూరి సీతారామరాజు' ఆ కోవలో అగ్రశ్రేణికి చెందుతుంది. చారిత్రికంగా కొన్ని అవాస్తవాలు దొర్లాయనే విమర్శలు ఉన్నప్పటికీ మన్య విప్లవాన్ని మహోన్నతంగా చిత్రించిన ఆ చిత్రం తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మలబార్‌లో సాగిన మోప్లా తిరుగుబాటును చక్కగా చిత్రీకరించిన 1921 చిత్రం మలయాళంనుండి డబ్ చేయబడి మంచి విజయం సాధించింది. స్వాతంత్ర్యయోధుల పాత్రలను ఇరికించి ప్రేక్షకులను మెప్పించిన చిత్రాలు కూడా కొన్ని లేకపోలేదు. దాసరినారాయణరావు ఎన్.టి.ఆర్.తో నిర్మించిన 'సర్దార్ పాపారాయుడు' ఇందుకు ఉదాహరణ. విశేషమేమంటే ఈ చిత్రాల్లో కూడా జాతీయోద్యమ ఘట్టాలను ప్రేక్షకులు అమితంగా ఆదరించారు.

దాదాపు ఇలాంటి పరిణామక్రమం ఇతర భాషా చిత్రాల్లోనూ కనిపిస్తుంది. ముఖ్యంగా దేశవ్యాపిత ప్రభావంగల హిందీలో తొలిరోజుల్లో అనేక దేశభక్తిపూరిత చిత్రాలు వచ్చాయి. ఇండియన్ పీపుల్స్‌ఆర్ థియేటర్ (ఇప్టా) కళాకారులు మహబూబ్, బాలరాజ్‌సహానీవంటివారు ఎన్నో శక్తివంతమైన సామాజిక చిత్రాలు అందించారు. బ్రిటిష్‌వారి నిషేదాల మధ్యనే సుత్తికొడవలి బ్యానర్‌లో చిత్రాలు తీసిన సాహసి మహబూబ్. 'దోభీగే జమీన్', 'ఔరత్', 'ధర్తీకీలాల్', 'మదర్‌ఇండియా'వంటివి ఇందుకు ఉదాహరణలు. రాజ్‌కపూర్ చిత్రాల్లో కూడా వివిధ రూపాల్లో →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గోకినేపల్లి గ్రామ పంచాయతీ ముదిగొండ మండలం

సర్పంచ్ : **మాతంగి చంద్రయ్య**

ఉప సర్పంచ్ : **వాసిరెడ్డి వరప్రసాద్**

వార్డు మెంబర్లు

శ్రీ పద్మాల విద్యాసాగర్
శ్రీ మెట్టిల పిచ్చయ్య
శ్రీ చావా ఇందిర
శ్రీ గుంజులూరి వీరయ్య
శ్రీ తోటమళ్ళ వెంకటేశ్వర్లు
శ్రీ గుంజులూరి రాములు
శ్రీ బొలికొండ వెంకటలక్ష్మి
శ్రీ పుల్లెమల జానయ్య
శ్రీ ధర్వాత్ పాండ్య
శ్రీ దారపల్లి లక్ష్మీబాయి
శ్రీ షేక్ ఖాదర్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

☎ 82065 రెసి:82604

సుందర్ ఎలక్ట్రికల్స్

డీలర్:

వాటర్‌మెన్ సబ్ మెర్సిబుల్ మోటార్లు, గోదావరి
హెచ్.డి.పి.ఇ. పైపులు, జి.ఐ. పైపులు

ప్రొ॥ : పోకాలపాటి శ్రీనివాసరావు

మెయిన్‌రోడ్డు-సత్తుపల్లి, ఖమ్మం జిల్లా

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

రామానగరం గ్రామపంచాయితీ

సత్తుపల్లి (మండలం) :: ఖమ్మం (జిల్లా)

సర్పంచ్: వాడపల్లి జాన్రోజ్

ఉపసర్పంచ్: నీలాల నర్సింహులు

అభివృద్ధి కార్యక్రమాలు:

* 7 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభం
* లక్ష రూపాయలతో స్కూల్ బిల్డింగ్ నిర్మాణం
* 1 లక్షతో పాఠశాల బిల్డింగ్ నిర్మాణం
* లక్ష రూపాయలతో పంచాయితీ ఆఫీసు నిర్మాణం
* లక్ష రూపాయలతో రోడ్లు నిర్మాణం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ముష్టికుంట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, బోనకల్లు (మం)

బూర్గుల రామచంద్రయ్య
అధ్యక్షులు

అధ్యక్షులు :
బూర్గుల రామచంద్రయ్య

ఉపాధ్యక్షులు :
తోటకూరి మాధవరావు

డైరెక్టర్స్ :

కంజుల కోటిరెడ్డి
కందికొండ నాగమణి
గద్దల సుందరరావు
బొడ్డుపల్లి నాగయ్య
సంగాపు శ్రీనివాసరావు
చెల్లి ప్రసాదరావు
బందం గోపాళ్ళు
కావూరి నర్సింహారావు
శ్రీమతి అదికట్ల రత్తమ్మ
సిమ్మసత్తి రోశయ్య
అమరేసి సీతయ్య

సెక్రటరీ : **గుండపునేని ఆదినారాయణ**, సహాయ సెక్రటరీ : **కొమ్మినేని నర్సింహారావు**

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

కాకర్లపల్లి గ్రామ పంచాయతి

సత్తుపల్లి మండలం, ఖమ్మం (జిల్లా)

బొజ్జా వెంకటరమణ, సర్పంచ్

అభివృద్ధి కార్యక్రమాలు :

1. రు.10లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయటం జరిగింది.
2. రు. 2లక్షలతో ప్రాథమిక పాఠశాల భవననిర్మాణం పూర్తి చేయటం జరిగింది.
3. పక్కాగృహాలు 50నిర్మాణ దశలో ఉన్నాయి.
4. రు.లక్షరూపాయలతో రోడ్లు వేయడం జరిగింది.
5. రు. 1.20వేలతో జె.ఆర్.వై. నుంచి పంచాయతీ కార్యక్రమాలు చేయటం జరిగింది

నెహ్రూ మార్కు సందేశాలు ప్రతిధ్వనించేవి.

శాంతారాం చిత్రాలు 'ఆద్మీ' (1939), 'దునియా నమానే' (1937), 'పడోసి' (1941), మెహబూబ్‌ఖాన్ ఔరత్ (1940).



అబ్బాస్ ధర్తీ కేలాల్ (1946), ఉదయశంకర్ సృష్టి కల్పన (1948).

'దునియా నమానే'లో శాంతా అప్టే పాత్ర ద్వారా స్త్రీకి వివాహ విషయంలో జరిగే అన్యాయం చూపించలేదు. ఇక 'పడోసి' విషయం. మజ్హార్ ఖాన్ హిందువుగా, గజానన్ జాగీర్దార్ ముస్లింగా నటింపజేసి, హిందూ ముస్లిం ఐక్యతకు జీవం పోశాడు. శాంతారాం. బహు ఆదర్శ ప్రాయమైన చిత్రం. పరపాలనకాలంలో తన సంస్థ పతాకం మీద సుత్తి - కొడవలి చిహ్నాన్ని ప్రదర్శించి సాహసం చూపించిన మెహబూబ్ ఖాన్



'ఔరత్' లో ఒక దృశ్యం

చిత్రం 'ఔరత్'లో తల్లిగా సర్దార్ అక్తార్ నటన అత్యున్నతం. 'ఔరత్' కరువు దృశ్యాలు ఆనాడు అందరి కంటనీరు పెట్టించాయి. అదే చిత్రం తర్వాత 'మదర్ ఇండియా'గా పునర్నిర్మించబడింది.

నర్గీస్ సునీల్‌దత్‌లతో, అభ్యుదయ వాది అబ్బాస్ తీసిన 'ధర్తీకే లాల్' బెంగాల్ కరువు యితి వృత్తంగా సంచలనం సృష్టించిన సినిమా. 60వ దశకంలో మనోజ్‌కుమార్ భగత్‌సింగ్ బలిదానం ఇతివృత్తంగా నిర్మించిన 'షహీద్' ప్రత్యేకించి చెప్పుకోదగినది. తాజాగా వెలువడిన 1942 'ఎ లవ్ స్టోరీ' చిత్రం క్విట్ ఇండియా ఉద్యమం నేపథ్యంలో ఒక బ్రిటిష్ అధికారి కుమార్తెకు, భారతీయ యువకుడికి మధ్య సాగిన ప్రేమకథను హృద్యంగా అందించి గొప్ప విజయం సాధించింది. సినిమారంగం ఎంత వ్యాపారమయమైనప్పటికీ దేశ కాల పరిస్థితుల ప్రభావానికి అతీతంకాదని, సామాజిక చైతన్యంలో దాని పాత్ర తప్పకుండా వుంటుందని ఇవి మనకు తెలియజేస్తాయి.

గత 30 సంవత్సరాలుగా మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు 50వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మా శుభాకాంక్షలు.

కమలేంద్ర ప్రెస్

Quality Printers, Binders & Screen Printers

హనుమాన్ పేట, విజయవాడ- 3.

శుభాకాంక్షలతో

మొవ్వా పూర్ణచంద్రరావు

అధ్యక్షులు

పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం రంగన్నగూడెం

బాపులపాడు మండలం :: కృష్ణాజిల్లా

స్వర్ణోత్సవ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

☎ (R) 23480 (H) 23426

శుశ్రుత క్లినిక్

డాక్టర్ పి.సుబ్బారావు హెచ్.ఎం.బి.ఎస్.

రిజిష్టర్డ్ నెం.5450, డోర్‌నెం. 4-2-46,

శ్రీనివాసనగర్-ఖమ్మం

శుభాకాంక్షలతో

గుండపనేని ఉమావరప్రసాద్

శ్రీ హనుమాన్ కో-ఆపరేటివ్ షుగర్స్ మాజీ ఛైర్మన్

వీరవల్లి, బాపులపాడు మండలం

కృష్ణాజిల్లా.

COLOUR CARE

Chandralok Complex,
K.P. Nagar,
Near Stella College,
Vijayawada - 520 008.
Ph : 474727

Our Sister Concern : Temptations

BLOSSOMS

We Undertake all Interior works on Turn Key Basis for RESIDENTIAL, COMMERCIAL, INDUSTRIAL

THE BIGGEST INTERIOR DECORATION SHOW ROOM IN VIJAYAWADA

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, మధిర

రైతు బంధు పథకం : రైతుల పాలిట వరం

1. మార్కెట్ యార్డుల ద్వారా ఉత్పత్తులను విక్రయించే రైతులకు రైతుబంధు పరపతి కార్డుల జారీ.
2. గిట్టుబాటు ధర రాని పంటను గోదాములో నిల్వచేసి రు.50వేలు వరకు ఋణం పొందే సౌకర్యం.
3. సరుకు విలువలో 75% వరకు ఋణం మంజూరు, ఋణం మొత్తంపై నామమాత్రపు వడ్డీ, ఋణం తిరిగి చెల్లింపుకు 90రోజుల వ్యవధి.
4. ఒకసారి జారీ చేసిన కార్డు మూడేళ్ళపాటు అమలు. నిలువ చేసిన సరుకుకు భీమా సౌకర్యం.

మధిర మార్కెట్ యార్డు పురోగతి

మధిరలో ఎర్రుపాలెం మండలంలో ఈదిగువ చూపబడిన లింక్‌రోడ్లు రు. 17.00లక్షలతో నిర్మాణము చేపట్టి పూర్తి కావించడమైనది.

1.ఇనగాలి నుండి సైదెల్లిపురం
2. ఎర్రుపాలెం నుండి పెగళ్ళపాడు డొంక
3. మడుపల్లి నుండి శివాపురం
4. దేశినేనిపాలెం నుండి ఇల్లూరు
5. క్రిష్టాపురం నుండిబయ్యారం
6. సఖినవాడు నుండి రాజులదేవరపాడు
7. హరిజనకాలనీ పి.డబ్ల్యు.డి. రోడ్డు నుండి మీనవోలు

మధిర మార్కెట్ యార్డులో 18.24ఎకరముల స్థలములో విశాలమైన 4గోదాములు, 3ప్లాటుఫారములు, రైతుల విశ్రాంతి భవనము, పశువులకు నీటితొట్లు వగైరా అన్ని సదుపాయములు రైతుల వినియోగార్థము కల్పించబడినవి. ఇవియేగాక రాబోవుకాలములో రైతులు మిర్చిపంటను కూడా యార్డులోనే అమ్మకము జరుపుటకు అన్ని చర్యలు తీసుకోవడమైనది.

ఆర్. రామకృష్ణారావు కార్యదర్శి అండ్ పర్సన్ ఇన్‌ఛార్జి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

రావినూతల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,

రావినూతల, బోనకల్లు (మండలం)

సిహెచ్. వెంకటేశ్వరరావు
అధ్యక్షులు

అధ్యక్షులు
శ్రీ చేడే వెంకటేశ్వరరావు

ఉపాధ్యక్షులు
శ్రీ మరీదు కిట్టయ్య

డైరెక్టర్లు 265

శ్రీ మరీదు నర్సింహం
శ్రీ సోల నాగేశ్వరరావు
శ్రీ బాణోతు స్వామి
శ్రీ చిన్నకేశి చినరాములు
శ్రీ చేబ్రోలు వెంకటేశ్వర్లు
శ్రీ యిండ్ల ప్రసాద్
శ్రీ పర్సబోయ్న వెంకటేశ్వర్లు
శ్రీ మొండితోక జాన్
శ్రీ షేక్ ఖాశిం
శ్రీమతి కొమ్మినేని తులసమ్మ
శ్రీమతి కొత్తపల్లి బ్రహ్మమ్మ

సెక్రటరీ : జి. సూర్యప్రకాశరావు
పి.ఎ.సి.ఎస్., రావినూతల

క్లర్క్ : జి. వెంకట్రావ్.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

1996 ఇంటర్ ఫలితాలలో రెసిడెన్షియల్ కళాశాలల్లో...

జిల్లా ఫస్ట్



V. రాధాకృష్ణ (పెద్ద కోరుకొండి (గ్రా. కల్లూరు మం॥) 1996 ఇంటర్‌లో 932/1000 మార్కులతో రెసిడెన్షియల్ కళాశాలల్లో జిల్లా ఫస్ట్ సాధించిన మా విద్యార్థి



Ch. ప్రమోద్, ఖమ్మం 1996 ఇంటర్‌లో 918/1000 మార్కులతో మొదటి ప్రయత్నంలోనే 496 ర్యాంక్‌తో ఉస్మానియా ఇంజనీరింగ్ క్యాంపస్ నందు సీటు సాధించిన మా విద్యార్థి

S. శ్రీనివాస్, ఖమ్మం 1996 I.I.T. మద్రాస్ నందు మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించిన మా విద్యార్థి

స్కాలర్స్

రెసిడెన్షియల్ కాలేజి

(Recognised by Govt. of A.P. No. 7/E4/94)

మామిళ్ళగూడెం, ఖమ్మం

ఇంటర్ మీడియట్ బోర్డు అనుమతితో ఈ క్రింది సెక్షన్లకు అడ్మిషన్లు జరుగుచున్నవి

M.P.C. (T.M.) - 2, M.P.C. (E.M.) -1,Bi.P.C. (T.M.) -1, Bi.P.C. (E.M.) -1

మా కాలేజీ ప్రత్యేకతలు

- మారిన EAMCET విధానానికి అనుగుణంగా మా ప్రణాళికలో తగు మార్పులతో ఇంటర్‌తో పాటు ఎంసెట్ కోచింగ్
- హైదరాబాద్ అధ్యాపకులచే మా కాలేజి విద్యార్థులకు ప్రత్యేక ఎంసెట్ శిక్షణ
- మా కాలేజి గవర్నమెంట్ గుర్తింపు కలిగి ఉన్నది.SC,ST,BC విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు.
- ప్రశాంత వాతావరణం కలిగిన కళాశాల ఆవరణ
- అన్ని వసతులు కలిగిన చక్కని రూమ్‌లతో బాల, బాలికలకు హాస్టల్ వసతి
- హాస్టల్ మరియు కళాశాలను సందర్శించి మా ప్రమాణాలతో సంతృప్తి చెందిన తర్వాత అడ్మిషన్ పొందవచ్చు.
- డే-స్కాలర్స్‌కు పూర్తి సెమి - రెసిడెన్షియల్ విధానం

Note : ఇంటర్‌తో పాటు మొదటి ప్రయత్నంలోనే ఎంసెట్ ర్యాంక్‌ల సాధనకు, "**EAMCET** గ్యారంటీ ప్రోగ్రామ్" కలదు. వివరాలకు స్వయంగా సంప్రదించండి.

268

చరిత్ర రచనలో భిన్నధోరణులు

రాడికల్ రీతిమాటున ప్రగతి నిరోధక ధోరణులు

—కె.ఎన్.ఫణిక్కర్

1947లో దేశానికి స్వాతంత్ర్యం రాకముందు 200 ఏళ్ళ చరిత్రలో రెండురకాల ఇతివృత్తాలు ప్రాధాన్యం వహిస్తాయి. దోపిడీ కోసం ఉద్దేశించిన పాలనా యంత్రాంగంతో బ్రిటిష్ వలస వాదులు ఇండియాను ఎలా తొక్కి వుంచారన్నది మొదటి విషయం. సూత్రాలు ఉదారంగా వున్నా ఆచరణలో ఆవిధానం బలప్రయోగంగా వుండేది. ఆపాలన నుండి బయట పడేందుకు ప్రజలు ఎక్కడి కక్కడ ఎలా ప్రతిఘటించారు ఎలాంటి సంఘటిత ఉద్యమాలు నడిచాయి అన్నది రెండో విషయం. ఆ పాలన భారత దేశ చరిత్రలోనే అత్యంత క్రూరమైనఘట్టమని ఆనాటి ఒక ప్రముఖ మేధావి అభివర్ణించారు. ఆకాలాన్ని సాధారణంగా చారిత్రిక దృష్టినుంచి ఆధునికమైందిగా పేర్కొంటున్నప్పటికీ దానిలో ఆధునికత తక్కువ. వలసతత్వం ఎక్కువ. చరిత్ర విశ్లేషణ నుంచి వలస వాదాన్ని మటుమాయం చేసేందుకు ఇటీవలి కాలంలో కొన్ని ప్రయత్నాలు జరిగాయి. నయా వలసవాద ఆధునికానంతర చరిత్రకారులు అలాంటి ప్రయత్నాలు చేసినప్పటికీ వలస వాద పీడన అనుభవాన్ని కొట్టివేయడం అంత తేలికకాదు. గత యాభై సంవత్సరాలలో వెలువడిన చరిత్ర రచనలు చూస్తే విశ్లేషణలో వ్యాఖ్యానంలో వచ్చిన గణనీయమైన మార్పు బాగా అర్థమౌతుంది.

వలస పాలన అనంతర ధోరణి

వలసయుగం అనంతర రాజకీయ మేధా వాతావరణం చరిత్ర రచనను కూడా ప్రభావితం చేసింది. అప్పటి వరకు మిగిలిన రంగాలలో వలెనే చరిత్ర కారుడి పద్ధతి కూడా సామ్రాజ్యాలతో ముడివడి వుండేది. వలసవాద భారతాన్ని గురించిన అధ్యయనం స్వభావం, సారాంశం రెండు కూడా ఇంగ్లిషు వారి అడుగు జాడల్లో నడిచేవి. భారత దేశాన్ని బ్రిటన్ ఆక్రమించుకోవడం, ఆ తరువాత దాన్ని అణచి వుంచడం పైనే వారి దృష్టి కేంద్రీకృతమై వుంది. కనుక వారి ప్రోత్సాహంతో సాగిన చరిత్ర పరిశోధన బ్రిటిష్ రాజ్యం స్థాపనను మించి ముందుకు సాగకపోవడంలో ఆశ్చర్యం లేదు. పాలనా యంత్రాంగం విద్య, సాంఘిక సంస్కరణల ద్వారా సామాజిక మార్పుకై కృషి వగైరాలన్నీ భారత దేశంలోగల ఆంగ్లేయ ఉదార వాదుల బృహత్ పథకంలో భాగంగా వుండేవి. భారతీ యులు దీన్నే అనుసరించారు. ఇంగ్లాండ్‌లోని యూనివర్శిటీల లోనే గాక ఇండియాలోని వారు కూడా అదే చేశారు.

బ్రిటిష్ ప్రయోజనాలకు అనుకూలమైన ఈ చొరవ నుంచి గుణాత్మకమైన మార్పు జాతీయోద్యమంతరువాతే ప్రారంభమైంది. భారతీయ మేధావులు అంతరావలోకనం ప్రారంభించారు. బ్రిటిష్ వారు ఏమి సాధించారనేది కాక భారతీయులు ఏమి ఆలోచించారు, ఏమి చేశారు అన్నదానిపై దృష్టి కేంద్రీకృతమైంది. అయినప్పటికీ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాని వలనవాద చరిత్ర రచన నుంచి నిజంగా విడగొట్టుకోవటం జరగలేదు. ఆ తరువాతనే సంస్థాపరమైన, మేధాపరమైన స్వాతంత్ర్యం నిజంగా లభ్యమైంది. అయితే వలస వాదం సైద్ధాంతిక ప్రభావాలుకూడా కొనసాగుతూనే వచ్చాయి.

> **వలన వాదాన్ని, జాతీయ వాదాన్ని అవగాహన చేసుకోవడంలో గుణాత్మకమైన పురోగమనం రావడానికి దోహదపడింది మార్క్సిస్టు పద్ధతి ప్రభావమే. వలస వాదానికి,జాతికి మధ్యగల వైరుధ్యమే జాతీయ వాదానికి ప్రారంభమని మార్క్సిస్టు విశ్లేషణ చెప్పింది. అంతటితో ఆగక అంతర్గత వర్గ పోరాటాలకు వలస వాద వ్యతిరేక ఉద్యమానికి గల సంబంధాన్ని వివరించింది.**

చరిత్ర పరిశోధన కేంద్రీకరణలో త్వరలోనే మార్పు వచ్చింది. బ్రిటిష్ సైన్యం జైత్రయాత్రలు, వేసవి గడ్డు వాతావరణంలో బ్రిటిష్ వారు పడిన కష్టాలు గురించి చెప్పడం గాక పారిశ్రామికీకరణ వెనుకబాటు, రైతాంగం దివాళా, సంపద తరలింపు వంటి అంశాలపై దృష్టి పెరిగింది. అది వరకు వలసవాద చరిత్ర కారులు బ్రిటిష్ పాలనను ఉదారమైనదిగా చిత్రించారు. ఆస్థానంలో వలసవాద వికృత స్వరూపాన్ని ముందుకు తేవడం ప్రారంభమైంది. ప్రజల సంక్షేమానికి చేటుతెచ్చే దోపిడీ విధానం కొనసాగిన తీరు ఎండగట్ట బడింది. ఈ మార్పు ప్రాధాన్యత ఇతివృత్తం ఒక్కటే కాదు వలసవాద సిద్ధాంతం ఏర్పరచిన పరిమితులను అధిగమించడం అంతకన్నా ప్రధానమైంది.

వలసాధిపత్యానికి భారత ప్రజల స్పందన ఏమిటన్నది ఇందుకు సంబంధించిన మరో సమస్య. బ్రిటిష్ అధికారులు భారతీయుల ప్రతిఘటనను తక్కువచేసి చూపారు. దాన్ని శాంతిభద్రతల సమస్యగా చిత్రించారు బ్రిటిష్ పాలకుల అపారమైన రికార్డులు తిరగ వేసిన ఒక యువ పరిశోధకుడికి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రైతాంగ తిరుగుబాట్లను గురించిన దాఖలాలే కన్పించలేదు. చివరకు "కల్లోలాలు" అన్న శీర్షికక్రింద చూస్తే అది కన్పించింది. వాస్తవానికి సమాజ చరిత్ర రచనలో తొలి ప్రయత్నాలు ప్రజల అసమ్మతిని, నిరసనను కనుగొనడంతోనే ప్రారంభమయ్యాయి. కార్మికులు,కర్షకులు, గిరిజనులు తదితర బడుగు ప్రజల చరిత్ర ఇప్పుడు కేంద్ర స్థానానికి వచ్చి కూర్చుంది. అయితే స్త్రీల చరిత్రపై ఆవిధంగా దృష్టి కేంద్రీకరించ బడటానికి ఇంకా చాలా కాలం ఆగాల్సి వచ్చింది. ప్రజల చరిత్రపట్ల ఆసక్తి ఆవిధంగా మొదలైంది. తత్ఫలితంగా సుసంపన్నమైన సారస్వతం రూపుదాల్చింది.

జాతీయ వాద వ్యాఖ్యానం

అన్నిటినీ మించి ఆధునిక భారత చరిత్ర రచనలో →

అమితాసక్తి రేకెత్తించిన అంశం ఒకటి వుంది. అది కొన్నిసార్లు ఉద్రేకాలకు కూడా దారి తీసింది. భారతీయులు జాతీయత గురించి చైతన్యం తెచ్చుకోవడం వలనపాలనను ఎదురించేందుకు, కూలద్రోసేందుకు సంఘటితం కావడం అన్నదే ఆ అంశం. వాస్తవానికి జాతీయ వాద చరిత్ర రచనలో చాలా వైఖరులు వున్నాయి. ఇవి వేరువేరు సైద్ధాంతిక దృక్పధాలను, వ్యాఖ్యానాలను ప్రతిబింబించాయి. మొత్తంగా వలస భారత చరిత్ర రచనకు ఇవి సమాచారం సమకూర్చాయి. ఈ కాలం చరిత్ర ప్రాథమికంగా వలస వాదానికి, జాతీయ వాదానికి మధ్యగల బంధం చుట్టూ పరిభ్రమిస్తుంది.

వలస, నయావలస దృక్పథాలు ఈసంబంధానికి అనుబంధమైనవి. కొన్ని సార్లు ఇవి పూర్తి సంబంధం లేనివిగా కూడా కన్పిస్తాయి. జాతీయవాదం ఇండియాలో ఇంగ్లండ్ కృషి సహజ పర్యవసానం అని చెప్పేది మొదటి వైఖరి. దానికి సంబంధించిన విభిన్న అంశాలు మార్పు చెందినధోరణులు ఈ నాటికి చలామణిలో వున్నాయి. కాని భారత జాతీయ వాదంలో చోటు సంపాదించుకున్న ఈ ఉదార దృక్పధానికి కొంత సైద్ధాంతిక సమర్థన వుంది. అలాగే దానిపై అంతర్గతంగానే విమర్శకూడా వుంది. వలన్‌టీన్ కిరోల్ అలాంటి విమర్శకుల్లో తొలి దశకు చెందిన వాడు. భారత దేశంలో అశాంతి పాశ్చాత్య విద్యా విధానం వల్లగాని లేక పాశ్చాత్య తరహా ప్రజాస్వామ్యం కావాలన్న ఆకాంక్షల వల్లగాని తలెత్తింది కాదని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రం పట్ల తీవ్రమైన వ్యతిరేకతకు వ్యక్తీకరణే అది అని ఆయన చెప్పారు. యూరోపియన్‌ల వలెగాక భారతీయులు ఆదర్శవాదాన్ని లేక సిద్ధాంతాలపై ఆధారపడిన రాజకీయాలను అనుసరించలేరని ఆయన ఉద్దేశ్యం. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నయావలసవాద చరిత్ర అధ్యయనాన్ని కిరోల్ వారసత్వం ప్రభావితం చేసినట్లు కన్పిస్తుంది. దానిలో జాతీయ వాద సిద్ధాంతం దాదాపు కన్పించదు. పైగా జాతీయ వాద రాజకీయాలు ముఠాతగాదాలుగా చిత్రించబడ్డాయి. వలస వాదానికి, జాతీయ వాదానికి మధ్యగల వైరుధ్యాన్ని తక్కువచేసి చూపటమే ఇక్కడ ప్రధానోద్దేశ్యం. అనిల్ సీల్ వలె పైకి కన్పిస్తున్న ఘర్షణ నుంచి దృష్టి మళ్ళించటం అన్నమాట. నిజంగా ఘర్షణ లేదని వలస వాదం,జాతీయ వాదం మధ్య భాగస్వామ్యం ఉన్నదని చెప్పటమన్నమాట. ఈ కోవకు చెందిన వారి తదుపరి అధ్యయనాలలో వలస వాదం, జాతీయ వాదం వంటి వర్గీకరణలనే తుడిచి పెట్టేందుకు ప్రయత్నం జరిగింది. కేంబ్రిడ్జి అధ్యయనం వలసవాదాన్ని పరోక్షంగానైనా సమర్థిస్తుంది. అదే సమయంలో దాని తాకిడికి గురైన వారి న్యాయమైన చరిత్రను నిరాకరిస్తుంది. అందుకే దాన్ని నయావలస ధోరణిగా పేర్కొనడం జరుగుతున్నది.

> ***క్రిందనుంచి చరిత్ర వ్రాయాలనే ప్రణాళికతో "దిగువ శ్రేణి వాద"చరిత్ర కారులు ఒక బృందంగా ముందుకు రావడం ఆహ్వానించదగినదే. అయితే వారు పాత దాన్ని పూర్తిగా తుడిచిపెట్టడం ద్వారా "నూతన" ప్రపంచాన్ని సృష్టించాలని కోరుకుంటున్నారు. అందువల్ల వారికి ఇప్పుడున్న చరిత్ర రచనల్లో ఎలాంటి సారం కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా మార్క్సిస్టు చరిత్రకారులుప్రజల చరిత్రపై చేసిన గణనీయమైన రచనలు కూడా వారు త్రోసి పుచ్చుతున్నారు.***

వలస వాదం, జాతీయ వాదం గురించిన సిద్ధాంత అవగాహన లేకపోతే ఈ వ్యాఖ్యానం చెల్లుబాటును సవాలు చేయడం సాధ్యంకాదు. ఎందుకంటే వలస, నయావలస కల్పనలు కేవలం హేతుబద్ధమైనవి కావు. అనుభవంపై ఆధారపడినవి పాక్షికంగానైనా వాస్తవికత రాజకీయ ఆచరణ, చైనత్యం కలగలసినవి. భారత దేశం ఒక గొప్ప భౌగోళిక స్వరూపం అన్నది ప్రత్యక్షంగా కన్పించేదే. అందువల్ల వలస పాలన అందించే పరిమితమైన అధికారంలో ఇమిడివున్న పరిమితమైన అవకాశాల కోసం విద్యాధికులైన భారతీయుల్లో పోటీ నిజంగానే తలెత్తింది. వివిధ వర్గాలు, బృందాలు వలస రాజ్యంతో నిజంగానే చేతులు కలిపారు. అయినా వలస వాదానికి, జాతీయ వాదానికి మధ్య సంబంధం ఈ తక్షణమైన, పరిమితమైన ప్రయోజనాలకే పరిమితం కాకుండా రెండింటి మధ్యగల వైరుధ్యాలను ముందుకు తెచ్చింది.

మార్క్సిజం ప్రభావం

ఈ వైరుధ్యం స్వభావాన్ని పట్టుకోవడంతో జాతీయ వాద విశ్లేషణలో ఒక గణనీయమైన మార్పు వచ్చింది. జాతీయ వాద చరిత్ర రచన ఈ క్రమాన్ని ప్రారంభించింది. అయితే మౌలికంగా అది విడగొట్టుకోలేకపోయింది. ప్రధానంగా వలస వాద ఆచరణ విమర్శపైన ప్రధానంగా ఆధారపడి ఉదార వాద ఆదర్శాలనుండి అది విడివడిన తీరును జాతీయ చరిత్ర కారులు ఎత్తిచూపారు. వలస వాదానికి వ్యతిరేకంగా జాతీయోద్యమ ప్రగతిశీల స్వభావాన్ని చాటేందుకు ప్రయత్నించారు. అయితే వారు జాతీయ వాదాన్ని కాల్పనికంగా చిత్రించాలనే ప్రయత్నంలో దానిలోని సంక్లిష్టతలను విస్మరించారు.

వలస వాదాన్ని, జాతీయ వాదాన్ని అవగాహన చేసుకోవడంలో గుణాత్మకమైన పురోగమనం రావడానికి దోహదపడింది మార్క్సిస్టు పద్ధతి ప్రభావమే. వలస వాదానికి,జాతికి మధ్యగల వైరుధ్యమై జాతీయ వాదానికి ప్రారంభమని మార్క్సిస్టు విశ్లేషణ చెప్పింది. అంతటితో ఆగక అంతర్గత వర్గ పోరాటాలకు వలస వాద వ్యతిరేక ఉద్యమానికి గల సంబంధాన్ని వివరించింది. వర్గ విశ్లేషణ అన్నది ఒక బలంగాను, బలహీనతగాను కూడా పరిణమించింది. తొలి దశలో మార్క్సిస్టు పండితులు ఆ ఉద్యమానికి గల వర్గ పునాదిని సరిగానేగుర్తించారు. అయితే నాయకత్వాన్ని అంచనా వేయడంలో పాక్షిక ధోరణి ప్రదర్శిం చారు. తదుపరి అధ్యయనాలు దీన్ని సరిదిద్దేందుకు ప్రయత్నిం చాయి. అయితే వాటిలో కొన్ని అసలు వర్గ దృక్పథాన్నే వదిలి పెట్టాయి.

మార్క్సిస్టు చరిత్ర రచన సాపేక్షంగా చూస్తే . కులాన్ని, సంస్కృతిని నిర్లక్ష్యం చేయడంఒక బలహీనత. వర్గపరమైన విభజనకు తోడు భారతీయ సమాజంలో గల ఇతర అంతర్గత విభజనలు తత్ఫలితంగా కలిగిన చైతన్యం జాతి నిర్మాణంలో నిర్వహించిన పాత్ర అన్న విషయాలు దాదాపుగా మార్క్సిస్టుల దృష్టికి వెలుపలే వుండిపోయాయి. అలాగే సమాజంలో సాగే సాంఘిక, సాంస్కృతిక అణచివేత ప్రజలకు,

→

దేశానికి మధ్యగల సంబంధంపై దాని ప్రభావం కూడా .

సంస్కృతికి,జాతీయ వాదానికి మధ్యగల సంబంధం అన్నది జాతీయ వాద సూత్రీకరణలో ఒక ప్రధాన అంశం. ఈ సంబంధం పట్ల చరిత్ర కారుడుచూపించే ఆసక్తి ప్రధానంగా సృజనాత్మకత పరిధిలోనే ఉండిపోయింది. అయితే సాధారణంగా సంస్కృతి అన్నది మరీ ముఖ్యంగా జాతీయ వాద యుగంలో అలాంటి పరిమితులను అధిగమించి ప్రజలకొక విశ్వజనీనమైన దృక్పథాన్ని కల్గిస్తుంది. అదే ఆధునికత పెరుగుదలకు భూమిక. అలాంటి ఆదాన ప్రధానాల ద్వారానే ప్రజల సాంస్కృతిక ఇంగిత జ్ఞానం పెంపొందుతుంది. భారత జాతీయ వాదాన్ని గురించిన మార్క్సిస్టు చారిత్రిక వ్యాఖ్యానాలు ఈ సమస్యకు తగినంతగా స్పందించలేదు. అయితే సాంస్కృతిక సమస్యలను చర్చించడానికి మార్క్సిజం పరిధిలో చాలా అవకాశాలు వున్నాయని రేమాండ్ విలియమ్స్, ఇ.పి. థామ్సన్ వంటి పండితులు నిరూపించారు. ఈసమస్య ప్రాధాన్యతపట్ల మార్క్సిస్టు చరిత్రకారులు ఉదాసీనత వహించారని దీని అర్థంకాదు. మొదట్లో సుశోభన్ సర్కార్, ఎఆర్. దేశాయ్ వంటి మార్క్సిస్టుపండితులు జాతీయవాదం సాంస్కృతిక సందర్భాన్ని జాతీయ చైతన్యం రూపొందించడంలో సాంస్కృతిక పోరాటల ప్రాముఖ్యతను గమనంలోకి తీసుకొన్నారు. ఇటీవలి కాలంలో ఈ ఆసక్తి మళ్ళీ పుంజుకోవడం హిందూ మతతత్వ వాదులు ఆధునికానంతర "రాడికల్స్" జాతీయ వాదానికి సాంస్కృతిక భాష్యం చెపుతున్న దృష్ట్యా ప్రత్యేక ప్రాముఖ్యత సంతరించుకొంది. ఈ ఉభయులు కూడా సాంస్కృతినేసర్వస్వంగా చూస్తున్నట్లు కన్పిస్తుంది. మతతత్వ వాదులు దాన్ని కేంద్ర స్థానంలోకి తీసుకు వస్తుండగా "రాడికల్స్" సార్వ భౌమిక జాతిలో ఉండే అంతర్గత సాంస్కృతిక భూమికను విడగొట్టి చూస్తున్నారు.

వలస పాలన అనంతర కాలంలో భారతీయ చరిత్ర రచన పురోగమనం సాధించినప్పటికీ నూతన దిశలో కృషి చేయవలసిన అవసరం మిగిలే వుంది ఇప్పుడున్న పద్ధతులను మెరుగు పర్చుకోవడం నూతన రంగాలకు విస్తరించడం కూడా నిస్సందేహంగా అవసరం. అలాంటి చొరవలపైనే చరిత్రకారుల భవిష్యత్ పురోగమనం ఆధారపడి వుంటుంది. క్రిందనుంచి చరిత్ర వ్రాయాలనే ప్రణాళికతో "దిగువ శ్రేణి వాద" చరిత్ర కారులు ఒక బృందంగా ముందుకు రావడం ఆహ్వానించదగినదే. అయితే వారు పాత దాన్ని పూర్తిగా తుడిచిపెట్టడం ద్వారా " నూతన" ప్రపంచాన్ని సృష్టించాలని కోరుకుంటున్నారు. అందువల్ల వారికి ఇప్పుడున్న చరిత్ర రచనల్లో ఎలాంటి సారం కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా మార్క్సిస్టు చరిత్రకారులుప్రజల చరిత్రపై చేసిన గణనీయమైనరచనలు కూడా వారు త్రోసి పుచ్చుతున్నారు. వాటి అన్నింటినీ కులీన వర్గాలకు సంబంధించినవిగా త్రోసిపుచ్చడాన్ని దృష్టి దోషంగా వదిలివేయవచ్చు. కాని దాని వల్ల దిగువ శ్రేణి చరిత్ర కారుల సైద్ధాంతిక లక్షణాలు చాలా గణనీయంగా ప్రభావితమవు తాయి. ఏకీకృత సిద్ధాంతంలేకపోవడం దృక్పథాలలో నిర్దిష్టత లోపించడం జరుగుతుంది. నిబద్ధత లేని పటాటో పంతోకూడిన స్వీయ ప్రాము ఖ్యత ఆపాదించుకొని పైపైన రచన చేయడంగా మారి పోతుందని ఇటీవలనే ఒక పండితుడు వర్ణించాడు. వివిధ వర్గాలను, భాగాలను అతిశయోక్తిగా చూపుతూ పై బృందానికి చెందిన చరిత్రకారులు అనేక రచనలు వెలువరించారు. దీనికి తోడుగా భాషా పరమైన అధునికానంతర మలుపులకు, వివరాల విశ్లేషణలువచ్చి చేరాయి. దాంతో దిగువ నుంచి చరిత్ర రచన అన్న దృక్పథం మూలసూత్రమే తలక్రిందులైపోయింది. ఇది కులీన తరహా చరిత్ర రచన ధోరణికి ప్రతిక్రియ వంటిది కాదా? బహుశా అంతకంటే ఎక్కువ కూడా కావచ్చు. ఎందుకంటేజాతీయ వాదం, సంస్కృతి గురించిన వారి అధ్యయనాలు ఉద్దేశ్యపూర్వకంగా కాకపోయినా సరే వలస వాదంతోను, మత తత్వంతోను ఉమ్మడి లక్షణాలు పంచుకోవడం జరుగుతున్నది. వలస వాద, మతతత్వచరిత్రలు లేదా కనీసంవాటిలో కొన్ని "రాడికల్" దొడ్డి దోవనుండి మరొక్కసారి రంగ ప్రవేశం చేయబోతున్నాయా.? ○

Bhuvaneswari Paints & Hardware
Door No. 9-1-241, Amarnagar, Ramatalkies Road,
Visakhapatnam-3 Ph: 558857, 555040
AUTHORISED STOCKISTS
* Johnson& Nicholoson India Ltd.,
* Nerolac paints Ltd.,
* Coromandel Paints Ltd.,
* Building & Hardware Materials

శుభాకాంక్షలతో......... ఫోన్ : 431774
నాగరాజు & కో
సోనోవిజన్ ప్రక్కన, ఏలూరు రోడ్డు
విజయవాడ- 520 002.
స్టీలు బీరువాలు, అయిరన్ మంచాలు, డబుల్‌కాట్ మంచాలు, కాటన్ పరుపులు, ఫోమ్ పరుపులు, దిండ్లు, మిక్సీలు, గ్రైండర్స్, వాటర్ ఫిల్టర్స్ మా వద్ద లభించును

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
క్రౌన్ టైలర్స్
కిన్నెర లాడ్జి ఎదురుగా, పాలకొండరోడ్, శ్రీకాకుళం
స్పెషాలిటీ: సూట్సు, సఫారీస
CROWN TAILORS
OPP: Kinnera Lodge
Palakonda Road
SRIKAKULAM
Specialist in : SUITS & SAFARIES

అందరికీ అందుబాటులో వివిధ రకాల చిట్ గ్రూప్స్
Uplands Finance & Chitfunds Pvt. Ltd.,
Waltair Uplands, Visakhapatnam - 3. Phones: 550358, 572554
అప్‌లాండ్స్‌తో అందుకోండి అధికరాబడి అవసరాలకు అప్పుతుంది అదే పెట్టుబడి.
U F.C
అప్‌లాండ్స్
ఫైనాన్స్ & చిట్‌ఫండ్స్ (ప్రై) లి.
నమ్మకం సహకారం అదేమాధ్యేయం
షేక్ షబ్బర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఎస్.ఎం. అహమ్మద్, మేనేజింగ్ డైరెక్టర్

With best Compliments from

CRYSTAL DOT SCAN PVT. LTD.,

OFFSET COLOUR SCANNING

Work:
DoorNo. 27-6-186, 1st Floor,
Srihari Complex,
Prakasam Road, Governorpet,
Vijayawada-520 002, Tel: 68125

Regd. Office:
3-6-195/A, Street No.17, Urdu Hall Lane,
Himayath Nagar, Hyderabad-500 029
Tel: 235546
Fax: (Int+91) 40-236535

"భారత స్వతంత్ర స్వర్ణోత్సవాల సందర్భంగా
భారత ప్రజలకు మా శుభాకాంక్షలు"

వీర్ల వెంట జనం　　జనంచెంత వీర్ల

స్థాపితం:1995

VEERLA PARA BANK

Agent to: VEERLA INVESTMENTS& FINANCE (INDIA) LTD.,
Regd. Off: 27-12-52, Alibaig Street, Governorpet,
VIJAYAWADA-520 002 Krishna Dist., A.P

ఆంధ్రప్రదేశ్‌లోని మా బ్రాంచిలు:

కృష్ణాజిల్లా: విజయవాడ, నూజివీడు, పెడన, వత్సవాయి
త్వరలో: జగ్గయ్యపేట, నందిగామ, గుడివాడ, మచిలీపట్నం, మైలవరం, విస్సన్నపేట etc.
నల్గొండ జిల్లా: సూర్యాపేట, కోదాడ, ఆత్మకూర్, మునగాల, నల్గొండ, నకిరేకల్, మిర్యాలగూడ, హుజూర్ నగర్ (త్వరలో)
అనంతపురం జిల్లా: అనంతపూర్, గుంతకల్,
త్వరలో: హిందూపూర్, కదిరి, తాడిపత్రి etc.
పశ్చిమ గోదావరిజిల్లా: ఏలూరు, తణుకు, భీమవరం, ఆకివీడు, తాడేపల్లి గూడెం, జంగారెడ్డి గూడెం, నిడదవోలు, నల్లజర్ల (త్వరలో)

శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానము

ద్వారకా తిరుమల- (చిన్న తిరుపతి)
ఫోన్: 7427, 7436,7469

ప్రత్యేక సేవా పథకములు

1. శాశ్వత నిత్య కళ్యాణము: రు.3,500/- చెల్లించినచో ప్రతి సంవత్సరం మీరు కోరిన ఒక రోజున శ్రీ స్వామివారికి "నిత్యకళ్యాణము" జరుపబడును.
2. శాశ్వత అన్నదానము: దానశీలురగు భక్తాగ్రేసరులు రు.1,116/- చెల్లించినచో తమ పేరున సంవత్సరమునకు తాము కోరిన ఒక రోజున "అన్నదానము" జరుపబడును.
3. రు.150/- చెల్లించిన సహస్ర నామార్చన, రు.116/-చెల్లించిన అష్టోత్తర శత నామార్చన మీ గోత్ర నామములతో శాశ్వతముగా సం॥నకు ఒకరోజున మీ పేరున జరుపబడును.
4. కాటేజీలు: నానాటికీ పెరుగుతున్న యాత్రీకులకు వసతి సౌకర్యములు అభివృద్ధి పరచుటకై వధాన్యులైన భక్తపరుల యొక్క భూరీ విరాళములతో ద్వారకా తిరుమల క్షేత్రములో "కాటేజీలు" నిర్మించు ప్రణాళిక వేయబడుచున్నది. మొత్తం ఖర్చులో సగభాగం ఇచ్చిన భక్తులకు దేవస్థానం కాటేజీలో 1 సంవత్సరమునకు 30రోజులు ఉచితంగా వసతి కల్పించబడును.

శ్రీ ఎస్.వి.సుధాకరరావు,
ఫౌండర్ ట్రస్టీ
అధ్యక్షులు స్పెసిఫైడ్ అథారిటీ

శ్రీ ఎన్.సోమశేఖర్, బి.కాం., బి.ఎల్.
ఉపకమిషనర్ మరియు
కార్యనిర్వహణాధికారి

WITH BEST COMPLIMENT FROM

FAX-08672-21651
Apostolic Church. -Ph No-22661
GRACE SCHOOL OF NURSING
P.B. No. 11,
Machilipatnam-521001, Krishna (D.T)

Recognised by Govt of A.P. A.P.Nursing Counciel and Indian Nursing Counciel Sent Percent Pass Results in the Previous Bactches

S. RAMESH
Secretary

M.S KUMAR
(B.Sc (N)
Principal.

'సరళీకరణ' ప్రచారాలు 'ప్రగతి' లెక్కల బూటకాలు

అశోక్ మిత్రా

ఉదార వాద ఆర్థిక విధానాలను బలపరిచేవారు ఊహాగానాలను వాస్తవాలుగా చెలామణి చేయడానికి అలవాటు పడ్డారు. విదేశీరుణ దాతలు దాదాపు తలుపులు మూయడంతో దేశం 1991 వేసవి నెల మధ్యభాగానికంతా దాదాపు దివాళా అంచులకు చేరుకున్నదని వారు చెపుతారు. ఆ సమయంలో ప్రపంచబ్యాంక్, ఐ.ఎం.ఎఫ్.ల ఒత్తిళ్ళులను ప్రతిఘటిస్తూనే వుండివుంటే అది నిరర్థక వ్యవహారంగా తయారయ్యేదని వారి వివరణ. ఈ రెండు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రతిపాదించిన వ్యవస్థాపరమైన సర్దుబాట్ల షరతులను ఆమోదించడం అప్పట్లో అనివార్యమని దీని సారాంశం. అయితే ఆనిర్ణయం అప్పట్లో కేంద్రంలో అధికారం చలాయిస్తున్న మైనార్టీ ప్రభుత్వాధినేతల మనస్తత్వ సంక్షోభంనుండి ఉత్పన్నమైనది కాదా! ఆ సమయంలో ఎలాంటి స్పష్టమైన వ్యూహం రూపుదిద్దుకోలేదు. ఇప్పుడు చాలా కాలం గడిచింతర్వాత కూడా వారు తదనంతర ఊహాగానాలనుంచి బయట పడే స్థితిలో లేరు. అప్పటి ప్రభుత్వం ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంక్‌లతో పూర్తి చర్చల్లో కూరుకు పోయే బదులు వేరొక మార్గం చేపట్టి వుండకూడదా! ఈ సంస్థలనుండి మరింత తేలికైన షరతులపై స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలు లభించేవి కావా! పరిశ్రమలపైనా, ద్రవ్యమారకం పైనా ఆంక్షలు ఎత్తివేయడానికి దశల వారీగా మరింత దీర్ఘకాలిక వ్యూహం రూపొందించుకుని ఉండవచ్చు.

వర్థమాన దేశాల్లో మూడవ అతిపెద్ద అప్పుల మారి దేశంగా రూపొందడం మనకు లాభదాయకమైంది. దీని వల్ల ప్రతికూల ప్రభావాలు పడ్డాయి. వక్రభావాలు ప్రాబల్యం వహిస్తున్న ప్రపంచంలో విదేశీ వాణిజ్య ప్రతిష్టంభన మరింత బేరసారాలకు అవకాశం కల్పించేది. విదేశీ రుణాలను చెల్లించజాలమని మాట మాత్రంగా బెదిరించినప్పటికీ విదేశీ రుణదాతలు ఒక మెట్టు దిగి వచ్చేవారు. ఇలాంటి దృష్టాంతరాలు లేకపోలేదు. అనేక లాటిన్ అమెరికన్ ప్రభుత్వాలు తమ దురదృష్టకరమైన విదేశీ ఖాతాల పరిస్థితిని చక్కగా ఉపయోగించుకొని విదేశీ ఆర్థిక సంస్థల నుంచి తమ కోర్కెలు నెరవేర్చుకోగలిగాయి. దురదృష్టవశాత్తూ మన విధాన నిర్ణేతలకు అలాంటి నైతిక దృఢత్వంకాని, సంప్రదింపులలో వ్యవహార నైపుణ్యంగాని లేకపోయింది. సంప్రదింపులలో ప్రత్యామ్నాయ వైఖరులను చేపట్టడానికి చాలా వైముఖ్యం కానవస్తుంది. అలాంటి విధానచట్రమేది ఊహించడం సాధ్యంకాదనే వాదన ముందుకు వచ్చింది.

వాస్తవాల స్థానంలో కట్టుకథలు చెప్పే ధోరణి కొనసాగుతూనే వున్నది. ఉదాహరణకు అధికార వర్గాలు ఎప్పటికప్పుడు విడుదల చేసే సమాచారాన్ని పరిశీలించండి. ఉదార వాద విధానాలు ప్రారంభమయింతర్వాత గడచిన 6 సంవత్సరాలలో జాతీయ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వెలువరించబడిన సంఖ్యా వివరాలు చూడవచ్చు. తాజా ఆర్థిక సర్వే అదేవిధంగా ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పరిశీలిస్తే దేశ ఆర్థిక ప్రగతి ఏడాదికి ఏడు శాతం పెరుగుతున్నట్లు పేర్కొనబడింది. అది మరింత ఉన్నత స్థితికి చేరుకోనున్నట్లు చెప్పబడింది. అయితే వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా వున్నాయి. ఉదార వాద విధానాల తర్వాత వ్యవసాయంలో సంబంధిత రంగాల్లో అభివృద్ధి ఒక శాతం కూడా లేదు. ఇది జాతీయ జనాభా రేటు పెరుగుదల కన్న తక్కువ. మరో విధంగా చెప్పాలంటే దేశంలో ఆహార పదార్థాలు, ముడిసరుకుల తలసరి లభ్యత 1991-92 కన్నా ఇప్పుడు తక్కువగా ఉంది. అధికార వర్గాలు ఎంతో ఆకర్షణీయమైన చిత్రం ఇచ్చినప్పటికీ పరిశ్రమల విషయంలోకూడా పరిస్థితి ఏమీ మెరుగ్గాలేదు. ఈ ఆరేళ్ళలోను నాలుగేళ్ళులో పారిశ్రామికోత్పత్తి పెరుగుదల రేటు అంతకు ముందటి సంవత్సరాలకన్నా తక్కువగా వుంది. 1991-92, 1996-97 సంవత్సరాల మధ్య పారిశ్రామికాభివృద్ధి సగటు వార్షిక రేటు 4.5శాతం కన్నా పెద్ద ఎక్కువగా వుండే అవకాశం లేదు. 1980వ దశకంలో నమోదైన పారిశ్రామిక విస్తరణ రేటులో ఇది సగానికి సగం మాత్రమే.

పారిశ్రామికోత్పత్తికి సంబంధించి అధికారిక లెక్కలలో ఇంకా మరో ఒకటిరెండు విడ్డూరాలు కానవస్తాయి. సరళీకరణ అనంతరం తొలి రెండు సంవత్సరాలలో ప్రాతిపదిక పరిశ్రమలు అంటే గనులు, విద్యుదుత్పత్తి వంటివి ఉత్పత్తి రంగం కన్నా మెరుగ్గా పనిచేశాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఈ ధోరణి వెనుకపట్టుపట్టింది. ఉత్పత్తి రంగంలో అభివృద్ధి విద్యుత్, గనుల అభివృద్ధికన్నా వేగంగా వుంది. ఏమైనా మొత్తంమీద పరిస్థితి చాలా అసౌకర్యంగా వుంది. వినియోగదారుల సరకులకు గిరాకీ పెరిగే కొద్దీ పారిశ్రామికాభివృద్ధికూడా పెరుగుతూనే వుంటుందని మొదట్లో చాలా విశ్వాసం వ్యక్తమయింది. అలాంటి ఆశాభావం ఇప్పుడు అదృశ్యమయింది. తాజా నివేదికలను పరిశీలిస్తే ఈరంగంలో భారీ ఎత్తున లైసెన్సులు పేరుకుపోయినట్లు కన్పిస్తుంది. పరపతి సరళీకరణ, వడ్డీ రేట్ల తగ్గింపును కూడా చాలా స్వల్పంగానే ఉపయోగించుకోవడం జరిగింది. దేశీయ గిరాకీ పుంజుకోలేదు.

మరో అంశాన్ని కూడా గమనించవలసి వుంది. అధికార రీత్యా రూపొందించబడే పారిశ్రామికాభివృద్ధి సూచి చిన్న పరిశ్రమల రంగానికి సంబంధించిన వివరాలను సేకరిస్తుంది. అది ఈ చిన్న పరిశ్రమలరంగం వార్షిక అభివృద్ధి రేటు సరళీకరణ అనంతరం 15శాతం వున్నట్లు పేర్కొంది. ఈ అంచనాకుగల ప్రాతిపదిక చాలా బలహీనమయింది. దాన్ని బట్టి చిన్న పరిశ్రమల రంగంలో పెట్టుబడుల వెల్లువ వచ్చిపడినట్లు ఆర్థిక రంగంలో అది లక్షలాది అదనపు ఉద్యోగావకాశాలు కల్పించినట్లు మరో పొరపాటు అంచనా సృష్టించబడింది.

1991-92 తర్వాత వ్యవసాయోత్పత్తి పెరుగుదల కేవలం ఒక శాతం, పారిశ్రామికాభివృద్ధి 4.5శాతం మాత్రమే అయితే ఆ కాలానికి 1996-97కు మధ్య మొత్తంగా వస్తూత్పత్తి సగటు వార్షిక పెరుగుదల మూడు శాతానికి మించకూడదు. వర్షాలు వరసగా పదవ సంవత్సరం →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ముస్తాబాద గ్రామపంచాయతీ

గన్నవరం మండలం, కష్ణాజిల్లా

సర్పంచ్: **శ్రీమతి కూరేటి కుమారి**

సభ్యులు: శ్రీ షేక్ ముస్తాఫా- ఉపసర్పంచ్, శ్రీ వై.రాఘవరెడ్డి, శ్రీమతి కైలే రత్నకుమారి, శ్రీ దాసే బాబురావు, శ్రీ కైలే ఏసుదాసు, శ్రీ పల్లి శౌరి, శ్రీమతి కొండపాటూరి ధనలక్ష్మి, శ్రీ భీమవరపు సాంబశివరావు, శ్రీ కొమ్మినేని వెంకటేశ్వరరావు, శ్రీ పిన్నిబోయిన వెంకటేశ్వరరావు, శ్రీమతి తాడిశెట్టి రాఘవమ్మ, శ్రీమతి కొమరవల్లి సుగుణమ్మ, శ్రీమతి కళ్ళం బుజ్జి, శ్రీమతి గరిమెళ్ళ పద్మజ

సిబ్బంది: పులవర్తి సుబ్బారావుఇ.ఓ., గూటాల రాఘవరావు జె.ఎ., లింగాల నాగేశ్వరరావు బి.సి., వడ్డాది గంగమ్మ, అటెండర్

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో...

ఎల్.కె.జి. నుండి ఏడవ తరగతి వరకు

తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం

క్రాంతి కాన్వెంట్

ఆరుపంపుల సెంటర్,

కొండపల్లి

ఇబ్రహీంపట్నం మండలం

స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అభివృద్ధి పథంలో

బుద్ధవరంగ్రామ పంచాయతీ

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా

సర్పంచ్: గండికోట దశరథరామయ్య   ఉప సర్పంచ్: కంభంపాటి వెంకటరత్నం

ఇ.ఒ.: వై. శీతారామయ్య

మెంబర్లు:

తాడి రాంబాబు, ఎ.మల్లయ్య, ఎం. సత్యనారాయణ, కె. నాస్పతిరావు, ఎం.వసంతరావు, జి. ప్రసాదరావు, టి. నాంచారయ్య, ఎం. శ్రీరాములు, జె.నాగసుశీల, ఎ.ధనలక్ష్మి, కె.ఝాన్సీ, టి.వెంకాయమ్మ, నక్కా ధనమ్మ మరియు సిబ్బంది.

కామ్రేడ్ "చింతపల్లి లక్ష్మారాయుడు" కృషితో
అభివృద్ధిలో బుద్ధవరం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

గన్నవరం గ్రామపంచాయతీ

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

సర్పంచ్- **శ్రీమతి తుల్లిమిల్లి ఝాన్సీలక్ష్మి**

వైస్‌ప్రెసిడెంట్-**శ్రీ కాసర్నేని గోపాలరావు**

సభ్యులు : కె.భారతికుమారి, దొంతి చిన్నా, ఎస్.చలపతిరావు, ఎ.బేబి, ఎస్.సాంబశివరావు, బి.వెంకటకృష్ణారావు, బి.భాగ్యలక్ష్మి, ఎం.జయరామిరెడ్డి, బి.శ్రీనివాసరావు, పి.సర్దార్, ఎన్.సులోచన, డి.మార్తమ్మ, ఎం.నాగమణి, కె.పున్నయ్య, ఎన్.నాగేశ్వరరావు, పి.శివరామశాస్త్రి, జి.ఆదినారాయణ.

"ఎస్.వి.ఎస్.ఎస్. చలపతిరావు ఇ.ఓ."

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

అన్నిరకములైన కరెంటు సామాన్లు సరసమైన ధరలకు లభించుచోటు

సురేఖ ఎలక్ట్రికల్స్

మన్నం నాగరాజు

గొల్లపూడి కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, చీమకుర్తి, ప్రకాశంజిల్లా

ఆథరైజ్డ్ డీలర్స్: క్రాంప్టన్ బల్బులు, బెస్టో ప్లాస్ట్ పైపులు, లతావైర్లు

ప్రగతిపథంలో కొత్తగూడెం గ్రామపంచాయతీ

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా

సిహెచ్. మురళీధరరావు,
సర్పంచ

సర్పంచ్: **చిలకపాటి మురళీధరరావు**

వైస్ ప్రెసిడెంట్: **కొండ్రు ధర్మారావు**

మెంబర్లు

వేమూరి కృష్ణారావు
అంగడాల చింతయ్య
కొణతం సత్యనారాయణ
కొలుసు శకుంతలమ్మ
కొలుసు శేషారత్నమ్మ
బైరవ వెంకటేశ్వరరావు
కోలా విశ్వనాథం

శుభాకాంక్షలతో

శ్రీ అన్నాబత్తుల సత్తిరాజు

శ్రీ ఈశ్వరా సిమెంట్ వర్క్సు

జగ్గంపేట రోడ్

పెద్దాపురం-533437

తూ॥గో॥ జిల్లా.

బాగా కురిస్తే వ్యవసాయ కార్యకలాపాలు పెట్టుబడి కొరత లేకుండా సక్రమంగా సాగితే తప్ప 1997-98 అంచనాలు కూడా పెద్ద మెరుగ్గావుండవు. ప్రపంచ బ్యాంక్, ఐ.ఎం.ఎఫ్.లకు సంబంధించినంత వరకు ప్రజావసరాలపై పెట్టుబడులు నిషిద్ధం. ప్రైవేట్ పెట్టుబడులు దాదాపు వట్టి పోయాయి. పారిశ్రామిక రంగంలో కూడా గిరాకీలేని మాంద్యం కారుమేఘాలు అంత త్వరగా తొలగిపోయే పరిస్థితి కన్పించడంలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండు మాసాల సంఖ్యా వివరాలు చాలా గడ్డుపరిస్థితిని సూచిస్తున్నాయి.

అలాంటప్పుడు ఏడు శాతం ఆర్థికాభివృద్ధి రేటుకు వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో వాస్తవ పరిస్థితికి ఎలా పొంతన కుదురు తుంది. జాతీయ ఆదాయంలో దాదాపు మూడింట రెండు వంతులు జాతీయ ఉపాధిలో అయిదింట నాలుగు వంతులు ఈరెండు రంగాలనుంచే రావాలి కదా! సర్వీసు రంగంలో బ్రహ్మాండమైన ఊపు వచ్చిందని చెప్పవచ్చు. ఆర్థిక ఉవరంగాన్ని కూడా చూపించ వచ్చు. దీనిలో 1991-92 తర్వాత విదేశీ ఉనికి అపారంగా పెరిగింది. ఆర్థిక లావా దేవీలు మ్యూచ్‌వల్ ఫండ్స్ కార్యకలాపాలు, వర్తక బ్యాంక్‌లు తామంతంవరగా విస్తరించాయి. అలాగే టెలి కమ్యూనికేషన్‌లు, విదేశీ ఛానల్స్ ప్రసారాలు కూడా విస్తరించాయి. హోటళ్ళు, టూరిజం త్వరితగతిని విస్తరించాయి. అలాగే విలాసవంతమైన ఆహార పదార్థాలు, పానీయాల సంస్థలు కూడా వీటిలో ఎక్కువ భాగం విదేశీ సంస్థలు స్థాపించినవే. ఇలాంటి రంగాలలో జీతభత్యాలు ఆకాశానికంటాయి. కొన్నిసందర్భాల్లో గత దశాబ్దం కన్నా వెయ్యిశాతానికిమించిన పెరుగుదల కన్పిస్తుంది. అయితే ఆదాయం పెరుగుదలలో ఈ విధమైన ఉధృతి పట్టణప్రాంతాల జనాభాలోని చాలా పరిమితమైన వర్గాల్లో అందుతున్నది. అలాగే అది వరకు చిన్న సంస్థలకు మాత్రమే పరిమితమైన ఈ రంగంలో విదేశీ వాణిజ్య సంస్థలు చొరబడటం వల్ల శ్రామికుల ఉద్యోగాలు ఊడిపోవటం కూడా జరిగి వుండవచ్చు.

అయినప్పటికీ అధికార వర్గాలకు మొత్తంపైన ఈ రంగంలో వచ్చిన అభివృద్ధి సంతృప్తి కలిగిస్తున్నదంటే అందుకు తగు కారణాలు వున్నాయి. ఈఅభివృద్ధి రేటు 1990వ దశకంలో ఇంచుమించు 10శాతం వుంది. ఈ రేటు కొనసాగవచ్చు కూడా. పారిశ్రామిక వ్యవసాయ రంగాలు రెండు దాదాపు స్తంభించి వున్నప్పటికీ ఈరంగం ఉరకలువరుగులు వేయవచ్చు. ఈ సర్వీసు రంగాన్నిఅదుపుచేసే ధనాఢ్య వర్గాలు, విదేశీ సంస్థలు తాము ఎంత ప్రతిఫలం తీసుకోవాలన్నది స్వయంగా నిర్ణయించుకొనే స్థితిలో వున్నాయి. సరళీ కరణ వారికి కొంత స్వాతంత్ర్యం ఇచ్చింది. కొన్ని సర్వీసు రంగాల్లో జీతం స్కేళ్ళు అంతరాజ్జతీయ స్థాయిని ఇప్పటికే అందుకున్నాయి. ఆ విధంగా జాతీయ ఆదాయం అభివృద్ధి అంచనాలు దాదాపు 7శాతం వరకు చేరుకోవటానికి అవకాశం కల్గింది. జనాభాలో సగం మంది పౌష్టికాహారంతో సహా కనీస అవసరాలు కూడా నోచని ఒక దేశంలో జనాభాలో అతికొద్ది భాగానికే అందే సర్వీసు రంగంలో ఆర్జనలు ఇలా విజృంభించడం పాక్షికమైన అభివృద్ధికి అసాధారణమైన ఉదాహరణ.

విదేశీ ఆర్థిక ఖాతాలలో ముందుకు వస్తున్న ధోరణులను ఇక్కడ ప్రస్తావించడం అసందర్భంగాదు. సంస్కరణలుగా చెప్పబడుతున్న విధానాల విజయాలుగా అధికార వర్గాలు చాటింపు వేసుకొనే వాటిలో చాలా భాగం ఈ రంగానికి సంబంధించినవే. 1991 జూన్‌లో దేశానికి గల విదేశీ మారకం నిల్వలు ఒక నెల దిగుమతుల బిల్లు చెల్లించడానికి కూడా సరిపోనంత తక్కువగా వుండేవి. కాని ప్రస్తుతం అవి 2,300 కోట్ల డాలర్లు అంటే ఆరుమాసాల దిగుమతులకు సరిపోయినంత వున్నాయి. ఇది గొప్ప మార్పుకు సంకేతంగా చలామణీ అవుతున్నది. అది అభివృద్ధి కాకపోతే సరళీకరణపట్ల ఉత్సాహమేం చల్లబడిపోతుంది. అయినప్పటికీ రెండు విషయాలు మాత్రం సక్రమంగానే వున్నాయి. ఇప్పుడు వున్న విదేశీ నిల్వల ఖాతాలలో కనీసం సగం హాట్ మనీగా వచ్చినవే. ప్రస్తుతానికి, తాత్కాలికంగా విదేశీ స్పెక్యులేటర్‌లు, ప్రవాస భారతీయులు వీటిని వుంచవచ్చు. స్పెక్యులేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే వారి ఆర్థిక కార్యకలాపాలు ఎటుపడితే అటు పోతుంటాయి. విదేశీ చెల్లింపులలో అకస్మాత్తుగా ఒడిదుడుకులు వస్తే ఇవి ఒక్కసారిగా ఉపసంహరించబడతాయి. అప్పుడు వాటిని అందుకోగల సామర్థ్యం వుంటుందా అన్నది పెద్ద ప్రశ్నార్థకం. అలాగే భారతీయ కంపెనీలు విదేశీ పెట్టుబడి మార్కెట్లనుంచి స్వీకరించే గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్ (జి.డి.ఆర్.)ల పరిస్థితి కూడా అంతే. ఈనిధులపై ఎలాంటి అదుపు వుండదు కనుక అధికార వర్గాల గొప్పలు నిలిచేవి కావు. దేశం 10వేల కోట్ల డాలర్ల విదేశీరుణాన్ని మోయవలసి వుందనే వాస్తవాన్ని కూడా విస్మరించరానిది.

ఎగుమతుల రంగంలో గజిబిజి మరింత నిరుత్సాహకరంగా →

వుంది. దిగుమతులపై ఆంక్షలను వాటి పరిణామానికి సంబంధించిన నిబంధనలతో సహా క్రమక్రమంగా ఎత్తివేయడం సుంకాలను తగ్గించడం వల్ల ఊహించదగిన రీతిలోనే గత కొద్దికాలంలో దిగుమతులు బాగా పెరిగాయి. కాని ఎగుమతులు మాత్రం పెరగలేదు. ఎగుమతి ప్రాధాన్యత గల లేదా దిగుమతుల ద్వారా సాధించగల అభివృద్ధి వగైరా సిద్ధాంతాలన్నీ ఇప్పుడు గాలికెగిరిపోయాయి. పశ్చిమ దేశాలిప్పుడు అమలు జరుపుతున్న స్వీయ రక్షణ విధానాలను చూస్తే మన ఎగుమతులు ఊపందుకునే అవకాశాలు ఏమాత్రం ఉత్తేజకరంగా లేవు. పెట్రోలియం ధరలను పెంచడం వల్ల ద్రవ్యోల్బణం మళ్ళీ వచ్చేట్లయితే ఇప్పటికే ఎగుమతుల పెరుగుదల రేటు మరింత తగ్గిపోతుంది. నూతన ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే అది తగ్గుముఖంగా వుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల దిగుమతి మన సరకుల నాణ్యతను మార్చి వేస్తుందని మన ఎగుమతులు పెంపొందుతాయని వ్యక్తమయిన అభిప్రాయాలు కూడా అవాస్తవాలేనని తేలిపోయింది.

విదేశీయులు ఉత్పత్తి ప్రాజెక్టులపై భారీ ఎత్తున పెట్టుబడులు పెడతారా? అన్న అంశంపైనే అధికార వర్గాల్లో సరళీకరణ అనంతర ఉత్సాహ వాతావరణం సమస్యపైకేంద్రీకృతమైంది. రాబోయే దశాబ్దంలో ఏటా వేయి కోట్ల డాలర్ల పెట్టుబడులు రావచ్చునని ఆర్థిక శాఖ అంచనా చూపింది. తమ పెట్టుబడి వనరులతో సహా మళ్ళీ రమ్మని ఇంకో రెండు వందల సంవత్సరాలపాటు దేశాన్ని స్వాధీనం చేసుకొని తమ ఆర్థిక కార్యకలాపాల ద్వారా చేతనైనంత గుత్త లాభం మూటగట్టుకొమ్మని ఆర్థిక శాఖ బ్రిటన్ వంటి పాశ్చాత్య దేశాలను అధికారికంగా ఆహ్వానించింది. అయితే విదేశీ పెట్టుబడుల రాకకు సంబంధించి ప్రభుత్వ అంచనాలలో 5వ వంతు కూడా నిజం కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కూడా నిధుల రాక విలాస వంతమైన వినియోగరంగం వైపే మొగ్గుతున్నది. ఈలోగా ప్రజావసర పెట్టుబడులు గణనీయంగా కోత కోయబడ్డాయి. ప్రత్యక్ష పన్నులను తగ్గించడం ద్వారా వినియోగాన్ని పెంచాలనే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నది. పొదుపు మొత్తాలు దాదాపు నేలమట్టం చేయబడ్డాయి. అలాగే పెట్టుబడులు కూడా. ఉపాధికల్పన కుదించి వేయబడింది. కష్టాల్లో వున్న ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమైన పెట్టుబడులు, నిధులు నిరాకరించబడుతున్నాయి. ఆర్థిక శాస్త్రం ఒక మూర్ఖపు శాస్త్రంగా మార్చివేయబడింది. ఇప్పటికే దేశం తన స్వీయ కృషి ద్వారా ఏర్పాటు చేసుకున్న ఉత్పాదక సామర్థ్యం నుంచి ఉత్పత్తిని, ఉపాధిని కల్పించే ప్రయత్నాలు కూడా దెబ్బతిన్నాయి. ఎందుకంటే అలా చేస్తే సరళీకరణతో ముడిపడిన మూఢనమ్మకాలను విడనాడినట్లు అవుతుందని పాలకుల భయం. ఈ లోగా విదేశీ పెట్టుబడుల వెల్లువ వచ్చి పడుతుందనే నిరీక్షణ కొనసాగుతూనే వున్నది. అసాధారణ మైన ఆకర్షణలు కల్పించినప్పటికీ నిజంగా అవి వచ్చి పడతాయా అని చెప్పగలవారు దరిదాపుల్లో ఎవ్వరూ లేరు.

స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

మేడా అజయ్‌కుమార్

అడ్వకేట్

కేరాఫ్ కృషి పబ్లిక్‌స్కూల్

సత్తుపల్లి-ఖమ్మంజిల్లా

స్వతంత్ర భారతి స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

సుంకర లక్ష్మణరావు,

ఎం.కాం.,ఎల్.ఎల్.బి.,

అడ్వకేట్,

బస్టాండ్ ఎదురు, సత్తుపల్లి.

ఫోన్: 82656

స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో



లయన్. ఎన్.వి.కె. గోపాలకృష్ణమూర్తి

లయన్ ఎన్.వి.కె. గోపాలకృష్ణమూర్తి

డిస్ట్రిక్ట్ ఛైర్మన్

ఉమెన్స్ ఎడ్యుకేషన్

డిస్ట్రిక్ట్-324-సి3

లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి, ఖమ్మంజిల్లా.

స్వర్ణ భారతం

స్వేచ్ఛా దేశానికి
నేడు, అర్ధ శతాబ్దం
అయినా, నేటికీ
ఆకలీ దరిద్రం

★ ★ ★

స్వర్ణోత్సవ భారతాన
స్వేచ్ఛ ఎవరికున్నది?
వస్తులుండు మన
హక్కును
కాదనెవరు అన్నది?

★ ★ ★

కన్నీరే తన్నీరుగ
సాగుతున్న సమాజం
అంతరాల దొంతరలో
బ్రతుకే చావైన నిజం

నిష్ట దరిద్రుల కష్టం
కొద్దిమంది భోజ్యం
నికృష్టుల జీవితాన
మృష్టాన్నమే మృగ్యం

★ ★ ★

కుర్చీ అధిరోహించి
కుచేలునిగ వుండాలా?
కులాసాగ కూడబెడితె
కుళ్లుకు చస్తుంటారా?

★ ★ ★

గడ్డి ఏల తిన్నావని
గొడ్డును నిలదీస్తారా?
పేడ ఎందుకేశావను
ప్రశ్నలు స[illegible]బంటారా?

★ ★ ★

చదువుకునే అవకాశం
అందరికీ లేనపుడు
చదువు'కొనే' వాళ్లంతా
సంతకు ఎగబడినపుడు

★ ★ ★

ప్రశ్నలూ, పత్రాలూ
అంగడిలో దొరుకుతాయి
విలువలనన్ని, వలువలూడి
వెలకు నిలువబడతాయి

★ ★ ★

చేసేందుకు పని దొరకని
నిరుద్యోగ పర్వం
అసంతృప్త యువలోకం
అన్యమార్గ పయనం

★ ★ ★

ఎండిన ప్రేవులతో
అన్నార్తుని ఆరాటం
ఎంగిలి విస్తరికై
శునకంతో పోరాటం

★ ★ ★

భరతమ్మాపు గ్రాపు పైన
పెరుగుతుండె దరిద్రరేఖ
ఏబదేళ్ల స్వేచ్ఛనాట
ఆకలితో పాలికేక

★ ★ ★

కడుపు చేతబట్టినోరు
నూటికి తొంబై
వారి కడుపు, కొట్టు వారు
ఆ మిగిలిన టూ.ఫైవ్

★ ★ ★

ఓటరన్న దయ కోసం
రథయాత్రలు పదయాత్రలు
ఆ దేముడు కరుణించకె
వృధ జాత్రలు తుది యాత్రలు

జైనుగారి డైరీలో
పేరు వున్న అద్వానీ
చెప్పబోతే ఎట్లనండి
నేతి బీర కహాని

★ ★ ★

మాతృభూమి నేలపైన
వనరులెన్ని వున్నా
బీదవారి కందేది
పెద్ద గుండు సున్నా

★ ★ ★

దేశంలో జరుగుతుండె
స్వేచ్ఛకు గోల్డెన్ జూబిలీ
అవినీతి భారతాన
అడుగడుగో భన్సాలి

★ ★ ★

కమలానికి పట్టెనండి
అక్రమాల తామర
కాంగిరేసు వారికేమొ
ఛార్జిషీట్ల జాతర

★ ★ ★

అవినీతి పంకిలాన
వికసించిన హస్తం
ప్రజా ముంగిటకొచ్చి
ముకుళించిన శూన్యం

★ ★ ★

పాడెమీద చేర్చినాక
దింపుడుకల్లం ఆశ
పరువు పోయినాకకూడా
పదవి కొరకు పేరాశ

-కొండబాబు

శుభాకాంక్షలతో

మీ వివాహాది శుభ కార్యక్రమాలకు
ఫ్యాన్సీ, గిఫ్ట్ ఆర్టికల్స్ మా వద్ద లభించును

శుభ్రపరిచి ప్యాకింగ్
చేసిన కిరాణ సామాన్లు
మా ప్రత్యేకత

శివానంద డిపార్ట్ మెంటల్ స్టోర్

డే &నైట్ దగ్గర, పాలకొండ రోడ్, శ్రీకాకుళం.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

కుటుంబమందరికీ
కావలసిన
అన్నిరకాల
వస్త్రాలకు అద్భుత
శ్రేణిగల షోరూం

సరి అయిన ధరకు
సరితూగే వస్త్రాలు !

సూటింగ్స్
షర్టింగ్స్
చీరలు
డ్రస్ మెటీరియల్
రెడీమేడ్స్
బెడ్‌షీట్స్

ఓ-ఆప్టెక్స్

హోల్‌సేల్ మరియు రిటైల్ షోరూమ్

మెయిన్ బ్రాంచి : జగదాంబ సెంటర్, విశాఖపట్నం.
Phones : Off : 62987 H.O. : 69279

హెడ్డాఫీసు :
26-15-23, జగన్నాథస్వామి గుడి ఎదుట
మెయిన్‌రోడ్, విశాఖపట్నం-1

న్యూ ఓ-ఆప్టెక్స్
శేషమహల్ ప్రక్కన, గాజువాక

SRI VENKATA RAMANA TRAVELS

(Suppliers of Cars & jeeps)
48-17-14, Srinagar, Opp: R.T.C.Complex
Out Gate, Beside Hotel Anupama,
VISAKHAPATNAM - 16.

విశాఖ నుండి ప్రతిరోజు 2x2=36 సీట్లు అత్యాధునికమైన వీడియో సదుపాయంతో: అమలాపురం, విజయవాడ, గుంటూరు, చీరాల, ఒంగోలు, తెనాలి, పొన్నూరులకు సైట్ సీయింగ్ బస్సు కలదు.

VIDEO COACH BUSSES:- DAILY TRIPS TO VIJAYAWADA, HYDERABAD, AMALAPURAM..

Fax:91-891-543535 ✆ : 552555, 547847

ప్రగతి పథంలో వేపగుంట పంచాయతీ

సర్పంచ్: శ్రీ గంట్లా పెంటారావు
ఉప సర్పంచ్: శ్రీ గొరుబిల్లి ఉమా మహేశ్వరరావు (మహేష్)

పాలక వర్గం

1. శ్రీమతి దమర సింగు లక్ష్మి
2. శ్రీ శేసెట్టి అప్పారావు
3. శ్రీ గంగిరెడ్డి చిన్నారావు
4. శ్రీ దుర్గా లింగయ్యశెట్టి
5. శ్రీమతి గొల్లవిల్లి రమణమ్మ
6. శ్రీ కోశెట్టి సత్యనారాయణ
7. శ్రీమతి నాగిశెట్టి నూకాలమ్మ
8. శ్రీ సూరిశెట్టి సత్యనారాయణ
9. శ్రీమతి రాజాన రామలక్ష్మి
10. శ్రీ గంగ కృష్ణ
11. శ్రీ నంబూరి వెంకట రామరాజు
12. శ్రీ భరణికాన పైడమ్మ
13. శ్రీ నక్కా అప్పారావు
14. శ్రీ కంపర శ్రీనివాసరావు
15. శ్రీ రాపర్తి త్రివేణి వరప్రసాద్ (కన్నా)

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు:

1. వేపగుంట గ్రామంలో సిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 9 లక్షలు
2.నాయుడు తోట సిమెంట్ రోడ్డు,కాలువలు	రు. 6 లక్షలు
3. కృష్ణనగర్ సిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 4 లక్షలు
4. దుర్గానగర్ సిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 4 లక్షలు
5. ఆర్.ఆర్. వెంకటాపురంసిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 1,50,000
6. ఇరాట్ నగర్ సిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 1,50,000
7. ప్రహ్లాద పురం సిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 4,50,000
8. గొల్ల నారాయణ పురం సిమెంట్ రోడ్డు, కాలువలు	రు. 6 లక్షలు
9. శ్రీనివాస్‌నగర్ సిమెంట్‌రోడ్డు, కాలువలు	రు. 7 లక్షలు
10. గణేష్ కాలనీ సిమెంట్‌రోడ్డు, కాలువలు	రు. 3 లక్షలు
11. అప్పన్న పాలెం సిమెంట్ రోడ్డు,కాలువలు	రు. 1,50,000

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో



డిస్ట్రిబ్యూటర్స్ : బాట్లీబాయ్ మరియు ఎల్లెన్ ఇండస్ట్రీస్
డీలర్స్ మరియు స్టాకిట్సు : కె.ఎస్.బి. & కిర్లోస్కర్

శ్రీ సాయినాథ్ ఇంజనీరింగ్ కంపెనీ

జి.టి. రోడ్, శ్రీకాకుళం. ఫోన్స్ : 23794 (S) 23345 (R)

ఆదాయం దారిద్ర్యం

దారిద్ర్యం తీవ్రతను అంచనా వేయడం కోసం తలసరి సూచి అనేది తరచు ఉటంకించబడుతుంది. దురదృష్ట వశాత్తూ నేషనల్ శాంపుల్ సర్వే 1972-73 వరకు అమలు జరిపిన పద్ధతిలో ఈ సూచిక పోల్చడానికి వీలు లేని రీతిగా తయారయింది. అయినప్పటికీ కొన్ని స్థూలమైన నిర్ధారణలు చేయవచ్చు. 1950వ దశకం మధ్య భాగంలోను, 1960వ దశకం ప్రారంభంలోను దారిద్ర్యం తగ్గుముఖం పట్టడం కానవచ్చింది. రెండు, 1960వ దశకం మధ్యలో పంటలు దెబ్బతినటంతో మొదలు పెట్టి దారిద్ర్యం పెరుగుదల మనకు కానవచ్చింది. ఆ దశకం చివరి భాగానికంతా తారాస్థాయికి చేరింది. మూడు, అప్పుడు మొదలై మరీ ముఖ్యంగా 1975 తర్వాత 1989-90 వరకు దేశంలో మరొక్క సారి దారిద్ర్య తీవ్రత తగ్గినట్టు కన్పించింది. చివరగా ఆర్థిక స్థిరత్వం వ్యవస్థావరమైన సర్దుబాట్లు ప్రకటించబడిన కాలంలో దారిద్ర్యం త్వరితంగా, తీవ్రంగా పెరిగింది. ఇందుకు సంబంధించి అనేక భిన్నమైన అభిప్రాయాలు అంచ నాలు ఉన్నప్పటికీ కొట్టవచ్చి నట్లు కన్పించే వాస్తవాలు కాదనలేనివి.



ఇటీవల ప్రచురించబడిన ప్రపంచ బ్యాంక్ గ్రంథం, ప్రణాళికా సంఘం పేర్కొంటున్నట్లు దారిద్ర్య రేఖ (పల్లెలలో రు. 49.09, పట్టణాలలో రు. 56.64) ఆధారం గానే అంచనాలు ప్రకటించింది. దాని ప్రకారం గ్రామీణ భారతంలో దారి ద్ర్యరేఖ దిగువనున్నవారి శాతం 1987-88లో 39.23శాతం నుంచి 1990-91లో 36.43శాతానికి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో ఇది 36.60శాతం నుండి 32.76 శాతానికి తగ్గింది. అతరువాత ఈ శాతాలు 1991లో 37.42, 33.23కు పెరిగాయి. 1992లో మరింత పెరిగి 43.47, 33.73 శాతాలకు చేరుకున్నాయి.

అంచనాల్లో అనేక అవకతవకలున్నప్పటికీ గ్రామీణ భారతంలో దారిద్ర్యం ఇంత దారుణంగా పెరగటం గమనించాల్సిన విషయం. అంతేగాక దారిద్ర్య విస్తృతి కూడా 1993-94లో పెరిగింది.

1987-88లో దారిద్ర్య రేఖ దిగువన వున్నవారి సంఖ్య 30.58 కోట్లు కాగా 1993-94లో ఇది 31.46 కోట్లకు పెరిగింది. అంటే ఏడాదికి 17.6 లక్షల చొప్పున పెరిగిందన్నమాట. స్వతంత్ర్య భారతంలో సగటు ఆయుర్ధాయం గణనీయంగా పెరిగింది. 1951-61 మధ్య పురుషుల సగటు జీవన ప్రమాణం 35.5 సంవత్సరాలు, స్త్రీల జీవన ప్రమాణం 35.7 సంవత్సరాలు వుండగా 1994 నాటికి ఇది 61.1, 61.4 సంవత్సరాలకు పెరిగింది. అయితే అంతర్జాతీయంగా చూసినప్పుడు ఇతర దేశాలు ఈ విషయంలో ఇండియా కన్నా చాలా ముందున్నాయి. సాధారణ ప్రజారోగ్యాన్ని పరిశీలిస్తే గ్రామీణ భారతంలో సాధించాల్సింది ఇంకా చాలా వుంది.

విద్యారంగంలో వ్యత్యాసాలు చాలా తీవ్ర రూపంలో సాగుతున్నాయి. 21వ శతాబ్దంలోకి మన జనాభాలో సగం మంది నిరక్షరాస్యులుగా ప్రవేశించే పరిస్థితి కన్పిస్తుంది. (ఇందులో 60శాతం మందికి పైగా స్త్రీలు) దేశంలో స్కూలుకు వెళ్ళలేని బాలబాలికలు 7.8కోట్లమంది అని అంచనా. బాల శ్రామికులు కూడా ప్రపంచంలోకెల్లా ఇండియాలోనే ఎక్కువగా వున్నారు. రాజ్యాంగంలో నిర్బంధ పాఠశాల విద్యకు సంబంధించిన చట్టమేదీ లేదు.

ANDHRA STATIONERY SYNDICATE

SPECIALISTS For

O.H.P. Films& Rolls& PENS
S.T.D. ROLLS, TELEPRINTER ROLLS
OFFICE& SCHOOL STATIONERY
STATE GOVERNMENT COMPUTER STATIONERY
FAX ROLLS, XEROX PAPER

Ph: 564361.
PP. 62024

ART MATERIALS,
ENGINEERING SURVEY & DRAWING ITEMS

22-2-4, Prakasarao peta, VISAKHAPATNAM-530 002

K. NARASIMHAM
Proprietor

K.R. ENTERPRISES

Mangala Street, M.G. Road, VIZIANAGARAM - 1
Ph : 25671 (O) 26529 (R)

A to Z Dealers in Industrial Electricals & Engineerings

IBW Engine Bearings
USHA FUEL INJECTION
Komal Gold Quality Engine Spares

రి.నెం. 034 32/94 ఫోన్: 2279

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

CHIT FUNDS

భాగ్యశ్రీ చిట్ ఫండ్స్

11-2-1 అంబేద్కర్ సెంటర్

మణుగూరు, ఖమ్మం.

బ్రాంచి ఆఫీస్: డా॥ బసవయ్య కాంప్లెక్స్

ఆర్.టి.సి. బస్‌స్టాండ్ ఎదుట,

కొత్తగూడెం.ఫోన్: 42556 పి.పి.

"భవిష్యత్‌కు పొదుపే సురక్ష- భాగ్యశ్రీలో మదుపే శ్రీరామరక్ష"

పార్టనర్:	మేనేజింగ్ పార్టనర్:
లయన్ డా॥జి. కోటేశ్వరరావు	లయన్ పి. సూరిబాబు,
శుశ్రుత నర్సింగ్ హోమ్	శ్రీసత్యభాస్కర థియేటర్,
మణుగూరు	మణుగూరు.

ప్రజలందరికీ నా హృదయ పూర్వక

50వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పి. అప్పలనాయుడు

సర్పంచ్

పురుషోత్తపురం గ్రామపంచాయతీ

పెందుర్తి మండలం, విశాఖపట్నం జిల్లా.

- గ్రామంలో కొంత మేర సిమెంట్ రోడ్లువేయడం జరిగింది.
- ఓవర్ హెడ్ ట్యాంక్ కట్టడం జరిగింది.
- జన్మభూమి పనుల్లో భాగంగా కాలువలు, బస్సు షెల్టర్ కట్టాము.

భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో...

జన్మభూమి మహోద్యమంతో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు మళ్లిస్తున్న మన యువ

ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబునాయుడు**కు అభినందనలతో...

శ్రీ నల్లగట్లస్వామిదాసు
తిరువూరు శాసనసభ్యులు

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ సుంకర కృష్ణమోహనరావు
తెలుగుదేశం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రగతి పథంలో తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గం తిరువూరు, కృష్ణాజిల్లా

అభివృద్ధి పనుల వివరాలు:

1) తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ కోర్సుల ఏర్పాటు, రు.2.40 లక్షలతో సైన్స్ బ్లాక్ నిర్మాణం
2) తిరువూరులో టి.టి.డి. కల్యాణ మండప నిర్మాణానికి ఏర్పాట్లు 3) తిరువూరులో రు.24 లక్షలతో వాటర్ ట్యాప్ నిర్మాణం
4) తిరువూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయడంలో కృషి, నూతన భవనాల నిర్మాణం
5) కట్టలేరు వాగుపై కోకిలంపాడు వద్ద రు.40లక్షలతో వంతెన నిర్మాణం 6) తిరువూరు పడమటి వాగుపై నున్న రాకట్టు సప్లై ఛానల్ అభివృద్ధికి రు.10 లక్షల ఖర్చు
7) తిరువూరు ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు స్థల సేకరణ- రు.20 లక్షలతో భవన నిర్మాణానికి ఏర్పాట్లు
8) తిరువూరులో స్టేడియం నిర్మాణానికై పురప్రముఖుల సహకారంతో 5 1/2 ఎకరాల స్థలసేకరణ 9) రు.14 లక్షలతో చాట్రాయిలో హైస్కూలు నిర్మాణం
10) ఊటుకూరులో పి.హెచ్.సి. ఏర్పాటు, 11) చాట్రాయిలో ఎస్.సి. హాస్టల్ ఏర్పాటు
12) గంపలగూడెం రాణీగారి ట్యాంక్ మరమ్మతులకై రు.10 లక్షల ఖర్చు 13) విస్సన్నపేట జూనియర్ కళాశాల అదనపు భవనాలకై రు.10 లక్షల వ్యయం
14) పోలిశెట్టిపాడు, పుట్రేల గ్రామాలలో హైస్కూలు భవనాల నిర్మాణం 15) నియోజకవర్గంలో 1400 పక్కా ఇండ్ల నిర్మాణం
16) వేంపాడు మేజర్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో సాగర్ జలాల పారుదలకై కాలువల అభివృద్ధికి కృషి
17) నియోజకవర్గంలోని ప్రధాన దార్లన్నింటినీ తారురోడ్లుగా మార్చడం, నియోజకవర్గంలోని ప్రజలందరి సహకారంతో పార్టీల కతీతంగా నియోజకవర్గ అభివృద్ధికై నిరంతర కృషి

శ్రీ నల్లగట్ల స్వామిదాసు తిరువూరు శాసనసభ్యులు	జన్మభూమి మహోద్యమంలో పాల్గొనండి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో పాలుపంచుకోండి	శ్రీ సుంకర కృష్ణమోహనరావు తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి

2 80

కార్మికవర్గం

(26వ పేజీ తరువాయి)

సందర్భంగా మననం చేసుకోవలసినదే. ఎ.ఐ.టి.యు.సి.కి ఉపాధ్యక్షుడు కావలసిన తిలక్ ఆకస్మిక మరణం వలన కాలేకపోయాడు. నెహ్రూ, బోస్‌లు అధ్యక్షపదవికి ఎన్నిక జాతీయోద్యమంలో కార్మికోద్యమ పాత్రను తెలియజేస్తుంది.

కాని బూర్జువా నాయకత్వం కార్మిక ఉద్యమాన్ని తక్కువ అంచనా వేసి, స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన పాత్ర నిర్వహించటానికి యిష్టపడలేదు. స్వాతంత్ర్యోద్యమంలోని వారి పరిమితులు ప్రతి పోరాటంలోను ప్రతిబింబించాయి. ఇది 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు స్పష్టంగా కనిపించింది. దేశంలో పెరుగుతున్న బూర్జువావర్గం కార్మిక వర్గాన్ని శత్రువుగా చూసింది. ఈ విషయం కార్మికవర్గం పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించినప్పుడు స్పష్టంగా బయటపడింది. అందువల్లనే కార్మికవర్గ రాజకీయ సమ్మెలను అది వ్యతిరేకించింది.

1934లో ప్రారంభించబడిన అఖిల భారత కిసాన్‌సభ అనేక మిలిటెంట్ పోరాటాలు చేసింది. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామి అయింది. గ్రామీణ ప్రాంతాలలో సామ్రాజ్యవాదులకు ఏజెంట్లుగా వున్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. అనేక సంస్థానాలలో ఫ్యూడల్ వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించింది.

మన 50వ స్వాతంత్ర్య దిన సందర్భంగా కయ్యూర్ వీరులను, ఉన్నప్పాయలార్ రైతాంగ పోరాటాన్ని, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో దాని వీరోచిత పాత్రను మనం గుర్తించుకోవాలి. కార్మికోద్యమం వీరికెంతో ఋణపడివుంది.

1939లోని యుద్ధ వ్యతిరేక సమ్మెలు కార్మిక వర్గ సామ్రాజ్యవాద వ్యతిరేకతకు మచ్చుతునకలు. రెండవ ప్రపంచ యుద్ధ ప్రారంభంలో అనేకమంది కార్మిక నాయకులను యితర స్వాతంత్ర సమరయోధులను కాంగ్రెసు నాయకత్వం జైళ్ళలో పెట్టింది.

కాని సోవియట్ యూనియన్ వీరోచిత పాత్ర ఫాసిజాన్ని ఓడించడంతో ప్రపంచంలో అనేక మార్పులు వచ్చాయి. యుద్ధానంతరం జరిగిన సమ్మెలలో అనేక వేల మంది పాల్గొన్నారు. వీటిలో కొన్ని ఆర్థిక పరమయినప్పటికీ సామ్రాజ్య వాద వ్యతిరేకతను ప్రతిబింబించాయి. వెల్లువగా వస్తున్న రైతాంగ పోరాటాలు ఆనాటి సామ్రాజ్యవాద వ్యతిరేకతకు చిహ్నం.

కార్మికవర్గం, రైతాంగం, ఐ.ఎన్.ఎ. నాయకులను, సైనికులను విడుదల చెయ్యాలని కోరుతూ అనేక పోరాటాలు నిర్వహించాయి. విద్యార్థి, యువజన, మహిళా ఉద్యమాలు గణనీయమైన పాత్రను నిర్వహించాయి.

యుద్ధానంతర పోరాటాలకు పరాకాష్ట ఆర్.ఐ.ఎన్ (రాయల్ ఇండియన్ నేవీ) తిరుగుబాటు. విదేశ పాలనను సవాలు చేస్తూ తిరుగుబాటు చేసిన నావికులకు కార్మికవర్గం మరువలేని మద్దతును ప్రకటించింది. బొంబాయిలో మూడు రోజులపాటు కార్మికవర్గం నిర్వహించిన సమ్మె, చేసిన రక్తతర్పణం దేశవ్యాపితంగా సామ్రాజ్యవాద వ్యతిరేకతను, పోరాటాల వెల్లువను రేకెత్తించాయి. పెరుగుతున్న పోరాటాల వెల్లువతో బ్రిటీష్‌పాలకులు తమ నూకలు చెల్లవని నిర్ణయించుకున్నది. ఆర్.ఐ.ఎన్. తిరుగుబాటు జరిగిన మూడు రోజులలోనే బ్రిటీష్ ప్రభుత్వం అధికార బదలాయింపుపై బూర్జువా నాయకత్వంతో చర్చిస్తానని ప్రకటించటం కాకతాళీయం కాదు. ఈ క్రమంలో దేశ విభజనను రుద్దారు. కాంగ్రెసు, ముస్లింలీగ్ ఒక అంగీకారానికి వచ్చాయి.

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కార్మికవర్గం, యితర కష్టజీవులు అందరితో కలసి ఆనందోత్సవాలలో పాలు పంచుకున్నారు. వారి ఆలోచనలో దేశ భవిష్యత్‌పై అనేక ఆశలు పెట్టుకున్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం భూస్వాముల సహకారంతో అమలు చేసిన పెట్టుబడిదారీ విధానం వలన అభివృద్ధిలో కుంటి నడక, అత్యధిక జనాభాలో బీదరికం సంభవించింది.

సోవియట్ యూనియన్, యితర సోషలిస్టు దేశాలు వున్నంతకాలం భారతదేశం స్వ... అభివృద్ధి, ప్రభుత్వరంగ అభివృద్ధి అనే విధానాన్ని అవలంబించింది. ఈ ప్రభుత్వాలు కూలిపోయిన అనంతరం భారత ప్రభుత్వం ఐ.ఎం.ఎఫ్, ప్రపంచబ్యాంకుల షరతులను అప్పుల కోసం అంగీకరించింది. మౌలిక స్వరూపంలో మార్పులు ప్రారంభించింది. ఫలితంగా స్వయం అభివృద్ధికి తిలోదకాలు యిచ్చి, ప్రైవేటీకరణకు, విదేశీ సంస్థల ప్రవేశానికి పూనుకున్నది.

ఈనాడు దేశ సార్వభౌమాధికారి, ఐక్యత ప్రమాదంలో వున్నాయి. విదేశీ సంస్థలు భారతదేశ మార్కెట్‌ను ఆక్రమించుకుంటున్నవి. భారతీయ సంస్థలు తమ దేశంలోనే పోటీ తట్టుకోలేక పోతున్నవి.

దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది చేసిన మహోన్నత త్యాగాలు, అనుభవించిన జైలు శిక్షలు నిరర్థకం చేయబడుతున్నవి. లంచగొండి బూర్జువా వర్గం బీద ప్రజల కడుపులు కొట్టి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నది. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం ప్రజల జీవితాల్ని మరింత నికృష్టం చేస్తున్నాయి.

మతతత్వ వాదులు, కులతత్వవాదులు, విచ్ఛిన్నకరవాదులు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని దేశ ఐక్యతకే ముప్పు తెస్తున్నవి. కార్మికవర్గం, యితర కష్టజీవులు ఒక్కటిగా కదిలి ఈ బూర్జువా భూస్వామ్య ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి. ఈ 50వ వార్షికోత్సవ సందర్భంగా ఈ విచ్ఛిన్నకర శక్తులను, దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టే శక్తులను తిప్పి కొడతామని మనమందరం ప్రతిజ్ఞ చేయాలి. కార్మికవర్గం యొక్క నాయకత్వ పాత్ర ఒక్కటే ఈ పోరాటంలో దేశం యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దగలదు. దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోగలదు.

1973

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

A MILLION THANKS
TO OUR VALUED CUSTOMERS

ది మోడరన్ ఆటో మొబైల్సు

షాపు నెం. 32, 'అమ్మన ఎస్టేట్స్', మ్యూజియం రోడ్, విజయవాడ-2 Ph : 433411

ప్రొ॥ కొత్తూరు సుకుమార్

అన్నిరకముల కార్లకు, లారీలకు, ట్రాక్టర్లకు, మోపెడ్‌లకు, జనరేటర్లకు, వెట్‌గ్రైండర్లకు, కాంక్రీట్ మిక్సర్లకు బెల్టులు లభించును.

కె. సుకుమార్

1997

With Best Compliments

Ph: 75254, 255, 256

50th INDEPENDENCE DAY ANNIVERSIRY

DCL MARITECH LIMITED

North Raju Palem. Kodavalur (Mandalam)
NELLORE.



Your Patronage is the Secret of our Success

HOTEL Daspalla

We Thank you.

VISAKHAPATNAM - 530 020

Phones : 564825 (6 Lines) 563141 (4 Lines)

282

మతోన్మాదం తెచ్చిన మహాప్రమాదం

"అయోధ్య ఉద్యమం మా విజయానికి దోహదం చేసిందనడంలో సందేహంలేదు. భారతీయులందరి సాంస్కృతిక వారసత్వానికి శ్రీరాముడు ప్రతీక కనుక మేము ఆ ఉద్యమంలో చేరాము. ఆయన మన సాంస్కృతిక జాతీయతకు చిహ్నం. కొట్లాదిమంది భారతీయులలో అణగారివున్న ఆకాంక్షలను ఈ ఉద్యమంద్వారా మేము ప్రజ్వరిల్లచేయ గలిగాము. వారి జాతీ యావేశాన్ని జాతి నిర్మా ణంవైపు మరల్చ గలిగాము. రాముడు ప్రవర్తనకు ఆదర్శం అనే విష యాన్ని అయోధ్య ఉద్య మంద్వారా చాలా శక్తి వంతంగా చాటి చెప్పాము. బి.జె.పి. చెప్పే రామరాజ్యం ఆదర్శ ప్రభుతకు ప్రాతినిధ్యం వహిన్తుంది. శ్రీరాముడి జన్మస్థానంలో ఆలయాన్ని పునరుద్ధరించడం అయోధ్య ఉద్యమ లక్ష్యం. ఇది మన సంస్కృతిక వారసత్వ మున రుజ్జీవానికి అలాగే ఒక చారి త్రక తప్పిదాన్ని చక్కదిద్దడానికి దోహ దం చేస్తుంది."

బి జె.పి.లో మధ్యేవాదిగా ప్రశంసించ బడే నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అయిన అటల్ బిహారి వాజ్‌పేయి ఫ్రంట్‌లైన్ పత్రిక స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంచికలో రాసిన ఈ వాక్యాలు భారత రాజకీయాల్లో మతతత్వ శక్తుల కుటిల వ్యూహానికి అద్దంపడుతున్నాయి. ఈ యాభైఏళ్ళ స్వాతంత్ర్య భారత చరిత్ర సింహావలోకనం చేసినప్పుడు ప్రస్ఫుటంగా కానవచ్చే అంశాల్లో మతోన్మాద శక్తుల పెరుగుదల ఒకటి. బి.జె.పి. నాయకత్వంలో రూపొందిన కాషాయ కూటమి మన దేశ సమైక్యతకు, రాజ్యాంగం వాగ్ధానం చేసిన లౌకిక వ్యవస్థకు ఒక పెద్ద సవాలుగా తయారైంది. రాజకీయంగానేగాక సాధారణ ప్రజాజీవితంలోకూడా కనీస శాంతి సామరస్యాలకు, నాగరిక సహజీవనానికి అది చిచ్చుపెడుతున్నది. మతతత్వ ప్రమాదాన్ని గుర్తించకపోతే సూటిగా ఖండించకపోతే స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సమీక్ష అర్థం లేనిదవుతుంది.

జాతీయోద్యమ కాలంనుండి మతతత్వ ప్రమాదం వివిధ దశల్లో వివిధ రూపాల్లో దేశాన్ని పీడిస్తూనే వున్నది. వేలాదిమంది ప్రజల ప్రాణబలికి దేశ విభజనకు ఆఖరకు స్వాతంత్ర్యోద్యమ మహానాయకుడైన మహాత్ముని ఘోరహత్యకు మతోన్మాదం దారితీసింది. ఆ హత్యకు ఆధ్వర్యం వహించిన ఆర్.ఎస్.ఎస్. కుదురునుండి పుట్టుకొచ్చిన రాజకీయ ముఖాలే జనసంఘం/ బి.జె.పి. గత ఎన్నికల తర్వాత 13రోజుల అతిస్వల్ప కాలమైనా సరే ఈ పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టగలిగిన విషయం గుర్తుంచుకుంటే మతోన్మాద ప్రమాదం ఊహాజనితమైందికాదని, స్పష్టమవుతుంది. ఈ శక్తుల విస్తరణ వెనుక వున్న చరిత్ర సుదీర్ఘ మైనది, ఆసక్తికరమైనది, అనేక మలు పులతో కూడింది. మతో న్మాద ప్రమా దాన్ని తిప్పికొట్టాల న్నట్లయితే క్లుప్తంగానైనా ఈ పరిణా మాల పరిశీలన అవ సరమౌతుంది.

మతం, దేశం, జాతి వీటన్నింటిని కలగాపులగం చేయడమే ఎప్పుడూ మత తత్వ రాజకీయాల సారాంశంగా వుం టుంది. మొదట్లో జాతీయోద్యమంలో భాగస్వామి అయిన వీర సావర్కర్ ఆ తర్వాత హిందూ మతోన్మాదిగా మారి ఇలాంటి భావాలకు అక్షరరూపం కల్పించారు. హిందూమతాన్ని వేద ప్రామా ణ్యాన్ని అంగీ కరించేవారే నిజమైన భారతీయులని వక్రభాష్యం సృష్టించారు. 1925లో ఆవిర్భవించిన ఆర్.ఎస్.ఎస్. స్థాపకుడు హెగ్డేవార్, అంతకన్నా ముఖ్యంగా గోల్వార్కర్. ఆ తర్వాతకాలంలో దేవరస్ వంటివారు ఈ వక్ర సిద్ధాంతాన్ని మరింత విస్తృతపరచారు. హిందూమతాన్ని అనుసరించేవారే ఈ దేశంలో వుండడానికి అర్హులని, తక్కినవారు శత్రువులని వీరంతా స్పష్టంగా చెప్పారు. హిందూ మత గ్రంథాలలో ఉన్నదాన్ని తు.చ తప్పకుండా ఆమోదించడం, హిందువుల పండుగలను జాతీయ పర్వదినాలుగా పాటించడంద్వారానే ఎవరైనా జాతీయ ప్రవంతిలో భాగం కాలగలుగుతారని జనసంఘం అధ్యక్షుడు బాలరాజ్ మధోక్ రాశారు. మెజారిటీ ప్రజలు ఏ మతాన్ని పాటిస్తారో →

With Best Compliments From

Ph : Off : 74784.
Res : 472454

SARASWATHI CHEMICALS

Manufacturers of VOLGA QUALITY PRINTING INKS

27-5-16, Gopuvari St., Gopal Reddy Road, VIJAYAWADA-2

శుభాకాంక్షలతో

అన్నిరకాల కంపెనీల టైర్లకు విచ్చేయండి

ఆర్.కె.టైర్స్

D.NO: 74-1-20,
పాత పోలీస్‌స్టేషన్ ఎదుట,
బందర్‌రోడ్, పటమట,
విజయవాడ-6
ఫోన్: 554478 (O), 542136 (R)

భారత దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవ
శుభాకాంక్షలతో

రవి ఆటోమొబైల్స్

అన్ని రకములైన లారీలకు ఇంజను
సామాన్లు మా ప్రత్యేకత

మేనేజింగ్ పార్టనర్ :
ఎం.పూర్ణచంద్రరావు
ఫోన్ : 542811
2వ రోడ్, జవహర్ ఆటోనగర్,
విజయవాడ -7

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

బాపులపాడు శ్రీరామ హనుమాన్ ప్రాథమిక
వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

బాపులపాడు నెం. కె.ఆర్. 151
బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా

అధ్యక్షులు: రాపర్ల మురళీమోహనరావు
సెక్రటరీ: వీరమాచినేని నాగేశ్వరరావు

పాలకవర్గ సభ్యులు

ఉపాధ్యక్షులు: కాట్రు జేయపాల్

డైరెక్టర్లు

కంభంపాటి సరస్వతమ్మ, వల్నాటి నాగ రామ్మోహనరావు, నూకల నాగేశ్వరరావు, వేగిరెడ్డి బాలాజీ, కొమరగిరి వెంకటేశు, వక్కి దుర్గాప్రసాద్, పచ్చిగళ్ళ యోహాను, దయాల జాన్ సుందరరావు, కత్తుల ప్రసాద్, చోడగిరి లక్ష్మి

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
నర్సాపురం, దుమ్ముగూడెం మండలం, ఖమ్మం జిల్లా

P.A.C.S. Narasapuram N.O.B. 1034, Regd. No. 3-4-1950, Date of Starting 21-5-1950, Area of operations : 25 Villages, Population : 10,910, No.of Agricultural Farmers 2,309, No.of Members 2,380, Members Share Capital : 5,34,234, Govt . Share Capital 38,333-34 K.D.E.C.B.Loans outsanding as on date Rs 47,07,536, K.D.E.C.B. ST/Prl Rs. 10,81,215, K.D.E.C.B. Interest Paid above Rs. 5,01,000, P.A.C.S. Narasapuram Names of the Board of Directors

శ్రీ సోడే చిన్నయ్య — అధ్యక్షులు
శ్రీ అమరవాది రామచంద్రరావు — ఉపాధ్యక్షులు

శ్రీ సున్నం నరశింహాచారి	శ్రీ శెట్టి మహేశ్వరరావు ‖
పంచాయతీదారులు	శ్రీమతి రావుపల్లి సుశీలమ్మ ‖
శ్రీ వర్సా వీరాస్వామి ‖	శ్రీమతి జెట్టిశకుంతల ‖
శ్రీ కారం జోగయ్య ‖	శ్రీ కనుకు మోహనరావు ‖
శ్రీ వర్సా కృష్ణయ్య ‖	సొసైటీ సిబ్బంది
శ్రీ గంపల వెంకన్న ‖	ఎస్.రామారావు : ప్రిన్సిపల్ సెక్రటరీ
శ్రీ కుంజా నారాయణ ‖	ఎ. ఏసుదాస్ : అడిషనల్ సెక్రటరీ
శ్రీ బద్దె భాస్కరరావు ‖	ఎం.వి. రామారావు : క్లర్క్

284

అదే ప్రభుత్వ మతంగావుండాలన్న ఆయన ప్రవచించారు. జనసంఘం ఆర్.ఎస్.ఎస్. రాజకీయ వేదికగానే 1951లో ఏర్పడింది. ఆర్యసమాజ్ నాయకుడుగావుండి ఆ తర్వాత నెహ్రూ ప్రభుత్వంలో చేరి బయటకు వచ్చిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జనసంఘ్‌కు మొదటి అధ్యక్షుడు. ఆర్.ఎస్.ఎస్. జనసంఘ్‌కు కేటాయించిన తొలి కార్యకర్తల్లో ఎల్.కె. అద్వానీ, ఎ.బి. వాజ్‌పేయిలు ముఖ్యులు. పాతికేళ్ళపాటు హిందూ జాతీయవాదంతో పనిచేసినప్పటికీ జనసంఘం హిందీ రాష్ట్రాల్లో పెద్దగా పురోగతి సాధించలేకపోయింది. 1957 ఎన్నికలలో ఆ పార్టీ 130 స్థానాల్లో పోటీ చేయగా ఒక్క శ్యాంప్రసాద్ ముఖర్జీ మాత్రమే గెలిచారు. 1962లో 196 సీట్లకు పోటీచేసి 14 మాత్రమే గెలవగలిగింది. 1967లో మాత్రం 35 స్థానాలు సంపాదించింది. జనసంఘం చరిత్రలో అదే అత్యధిక విజయం. అయితే అప్పుడూ ఇప్పుడూ కూడా అలవిమీరిన పోటీలు చేసి డిపాజిట్లు కోల్పోవడంలో బి.జె.పి.దే ప్రథమస్థానం) 1967లో కాంగ్రెస్ వ్యతిరేక ఐక్యసంఘటనలలో భాగస్వామిగా అది కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి రాగలిగింది. ఎమర్జెన్సీ తర్వాత 1977లో ఏర్పడిన జనతాపార్టీలో లీనమైనప్పటికీ ఆర్.ఎస్.ఎస్.లో సభ్యత్వాన్ని వదులుకోవడానికి నిరాకరించి ఆ ప్రభుత్వ పతనానికి కారణమైంది. జనతా ప్రభుత్వంలో భాగస్వామిగావున్న కొద్దికాలంలోనే మత ఛాందసాన్ని జొప్పించేందుకు ఆర్.ఎస్.ఎస్. కూటమి చేసిన ప్రయత్నాలు లౌకిక శక్తుల నిరసన నెదుర్కొన్నాయి. ఆ ప్రయత్నం విఫలమయ్యాక 1980లో బి.జె.పి. ఏర్పడింది. వాజ్‌పేయి నాయకత్వంలో గాంధేయ సోషలిజం వగైరా నినాదాలతో తన అసలు రంగును కప్పిపుచ్చుకునేందుకు కొంతకాలం ప్రయత్నం చేసింది. కాని 1984లో ఇందిరాగాంధీ హత్య నేపథ్యంలో పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో రెండు స్థానాలు మాత్రమే తెచ్చుకుని ఘోర పరాభవం చెందాక ముసుగులు తొలగించుకొని సూటిగా తన మతోన్మాద భావజాలంతో ముందుకొచ్చింది. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు కూడా ఆ సమయంలో అవకాశవాదంతో అటు మైనారిటీ ఇటు మెజారిటీల మతశక్తులపట్ల ప్రదర్శించిన లొంగుబాటు వైఖరి దానికి వరప్రసాదమైంది. ఆ ఊపులోనే రాజీవ్‌గాంధీ అయోధ్యలో వివాదాస్పదమైన రామమందిరం/బాబ్రీమసీదు ఆవరణ తాళాలు తెరిపించడం పొంచికూర్చున్న బి.జె.పి.కి మహదవకాశమైంది. విశ్వహిందూపరిషత్‌వంటి అనుబంధ వేదికలద్వారా ఈ కార్యక్రమం మొదలుపెట్టించిన బి.జె.పి. కొద్దికాలంలోనే రంగంలోకి దూకింది. సాధుసంతులను ముందుపెట్టుకొని వెనకనుండి తాను రాజకీయం నడపడం ప్రారంభించింది.



అధికార కాంక్షతో రథయాత్రలు

అలాంటి బి.జె.పి.తో ఎన్నికల పొత్తుగాని, అవగాహనగాని తగవని వామపక్షాలు గట్టి వైఖరి తీసుకోవడంవల్ల నేషనల్ ఫ్రంట్‌లో అది స్థానం సంపాదించలేకపోయినప్పటికీ జనతాదళ్ ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవడం ఒక పెద్ద తప్పిదమయింది. రాజీవ్‌గాంధీ అవినీతి ప్రభుత్వాన్ని కూలదోసేందుకు దేశమంతా ప్రజలు సన్నద్ధమౌతుండగా, బి.జె.పి. మాత్రం రామమందిర నిర్మాణానికి ఇటుకలు దేశమంతా ఊరేగించడం యాదృచ్ఛికంకాదు. చివరకు దాని 'శిలాన్యాస్' కార్యక్రమాన్ని రాజీవ్‌గాంధీ ఆశీస్సులతో నిర్విఘ్నంగా ముగిసిపోయింది. మతోన్మాద రాజకీయ వ్యూహం తొలి ఫలితాలను బి.జె.పి.కి పొందగలిగింది. కాంగ్రెస్‌పట్ల వ్యతిరేకతవల్ల ఆ ఎన్నికల్లో బి.జె.పి. ఒక్కసారిగా 86స్థానాలకు ఎగబ్రాకింది. అప్పట్లో వి.పి.సింగ్‌కున్న ప్రతిష్ఠ, సద్భావంవల్ల తాత్కాలికంగా తన మతోన్మాదాన్ని పక్కన పెట్టినప్పటికీ అనతికాలంలోనే దాన్ని అంబులపొదినుండి బయటకు తీసింది. మండల్ సిఫార్సుల అమలుతో జనతాదళ్‌కు లాభం కలుగుతుందని కంగారుపడ్డ బి.జె.పి. అధ్యక్షుడు ఎల్.కె. అద్వానీ హడావిడిగా రథారోహణం చేశారు. రామడి బొమ్మ ఒకవైపు, కమలం గుర్తు మరోవైపు వేసుకొని రథయాత్ర →

ప్రారంభించారు. భారత రాజకీయాలలో మతతత్వం చొరబాటుకు అది పరాకాష్ఠ. కరడుకట్టిన శక్తులకే పరిమితమైన మతోన్మాద నినాదాలను గౌరవనీయుడుగా పరిగణించబడే ఒక జాతీయ స్థాయి రాజకీయవేత్త చేపట్టడం ఇక్కడ వైపరీత్యం. మతాన్ని, రాజకీయాలను దూరంగా వుంచాలనే కనీస లౌకికసూత్రాన్ని తుంగలో తొక్కి రాముడి బొమ్మతో రాజకీయం ప్రారంభించిన బి.జె.పి. జాతీయోద్యమ సాంప్రదాయాలనేగాక రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలను కూడా మంటగలిపింది. అద్వానీ ఉద్రేకపూరిత ప్రసంగాలు, ఆసందర్భంగా కాషాయకూటమి ప్రచారాలు ముఖ్యంగా ఉత్తరభారతదేశంలో వాతావరణాన్ని విషపూరితం చేశాయి. దారిద్ర్యం, నిరుద్యోగం, అభద్రత వంటి అనేక కారణాలవల్ల అసంతృప్తులైవున్న అమాయక యువత ఈ సరికొత్త ఉన్మాదం తలకెక్కించుకొని ఊగిపోయింది. ఊరూరా ఆయనకు ఉన్మత్త సమూహాలు స్వాగతం పలికాయి. అలాంటి పరిస్థితుల్లో వి.పి.సింగ్ ప్రభుత్వం అధికారం పోతుందని తెలిసికూడా ఆయనను ధైర్యంగా అరెస్టు చేయించి లౌకికతత్వానికి గొప్ప సేవ చేసింది. జనతా ప్రభుత్వంలాగా జనతాదళ్ ప్రభుత్వాన్నికూడా బి.జె.పి. వెన్నుపోటు పొడిచింది. లౌకిక శిబిరంలో చీలికలతో 1991 ఎన్నికల్లో బి.జె.పి. తన బలం మరింత పెంచుకోగలిగింది. దాని ఆధారంగా అప్పటి పి.వి. నరసింహారావు ప్రభుత్వంతో బేరసారాలు కూడా సాగించుకున్నది.

1992 డిసెంబర్ ఆరోతేదీన బాబ్రీ మసీదు విధ్వంసం బి.జె.పి. మతోన్మాద రాజకీయాల మహాప్రమాదాన్ని దేశానికి తెలియజెప్పింది. ఆ విధ్వంసాన్ని నిరోధించేందుకు ఎలాంటి ప్రయత్నమూ చేయని పి.వి. ప్రభుత్వం ఆ తర్వాత తలెత్తిన మారణకాండను కూడా అదుపుచేయలేకపోయింది. వామపక్షాలు తప్ప పాలకవర్గ పార్టీలు మతోన్మాద పోరాట ప్రాధాన్యతను తగినంతగా గుర్తించలేదు. యు.పి.లో ములాయంసింగ్‌యాదవ్, బీహార్‌లో లల్లూప్రసాద్‌యాదవ్ మాత్రమే ఆనాడు బి.జె.పి.కి వ్యతిరేకంగా ఖచ్చితంగా నిలబడ్డారు. అందువల్లనే విధ్వంసం తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బి.జె.పి. తన పాలనలోని మూడు రాష్ట్రాలను కోల్పోవలసి వచ్చింది. ఈ అవకాశం తీసుకొని మతోన్మాద వ్యతిరేక ప్రచారాన్ని, పోరాటాన్ని మరింత సంఘటితపరచేందుకు లౌకికశక్తులు చొరవ చూపివుంటే దాన్ని ఇంకా వెనక్కు కొట్టడం సాధ్యమై వుండేది. అలా జరక్కపోగా బూర్జువా లౌకికపార్టీలు ఎక్కువభాగం అంతర్గత చీలికలకు గురయ్యాయి. కాంగ్రెస్ కూడా అవినీతి కుంభకోణాల్లో చిక్కి అప్రతిష్ట పాలైంది. ఈ అవినీతి వ్యవహారాలలో బి.జె.పి. అధ్యక్షుడు అద్వానీతోసహా ఆ పార్టీ అతిరథులెందరో చిక్కుకున్నప్పటికీ మొత్తంమీదైన కాంగ్రెస్ వ్యతిరేక వాతావరణాన్ని, ఇతర లౌకిక పార్టీల చీలికలను బి.జె.పి. ఉపయోగించుకోగలిగింది. ఆవిధంగా 1996 ఎన్నికల్లో లోక్‌సభలో ఏకైక పెద్దపార్టీగా వచ్చింది. అప్పటి రాష్ట్రపతి నిర్ణయంవల్ల అధికారం కూడా చేపట్టగలిగింది. అయితే స్వంతంగా మెజారిటీ లేక కొత్తగా బలపరచేవారెవరూ లేక 13రోజుల పగటికలగా ఆ ప్రభుత్వం కరిగిపోయింది. వామపక్షాల నికరమైన వైఖరివల్ల జాతీయ స్రవంతినుండి బి.జె.పి. ఏకాకి కావడం ఇందుకు కారణం. అయినప్పటికీ 20శాతం ఓట్లతో 165సీట్లతో బి.జె.పి. లౌకిక భారతానికి ఒక పెద్ద ప్రమాదంగానే కొనసాగుతున్నది. శివసేన, సమతాపార్టీ, అకాలీదళ్, ఇప్పుడు యు.పి.లో బి.ఎస్.పి.వంటి పార్టీలను చిన్నా, చితక గ్రూపులను కలుపుకొని గద్దెనెక్కాలని ఉవ్విళ్ళూరుతున్నది. ఇందుకోసం పాత మత పాచికలతోపాటు, సరికొత్త పథకాలకు పదనుపెడుతున్నది.

మతోన్మాదం మినహా వేరే ప్రజానుకూల కార్యక్రమం లేని బి.జె.పి. కాంగ్రెస్‌కు నకలుగానే తయారైంది. అవినీతి కేసులేగాక అంతర్గత కలహాలు, అధికార పోరాటాలు ఆ పార్టీలో బాహాటంగా సాగుతున్నాయి. క్రమశిక్షణ, విలువలతోకూడిన రాజకీయాలు, సచ్ఛీలత వగైరా మంత్ర జపాలు ఇప్పుడు మరుగునపడిపోయాయి. అధికారం చేతికొచ్చినా నిలుపుకోలేని పార్టీగా అది ప్రజలముందున్నది. వరుసగా కొనసాగుతున్న ప్రభుత్వాలుగానీ, అయిదేళ్ళు పూర్తిచేసుకున్నవిగానీ లేవు. గుజరాత్‌లో మూడింట రెండువంతులు మెజారిటీ వున్నప్పటికీ శంకరసింగ్ వాఘేలా తిరుగుబాటుతో బి.జె.పి. అధికారం కోల్పోయింది. రాజస్థాన్‌లో భైరాన్‌సింగ్ షెకావత్ ప్రభుత్వం కూడా చావు తప్పి కన్నులొట్టబోయి బైటపడింది. ఢిల్లీలో ప్రస్తుత ముఖ్యమంత్రి సాహెబ్‌సింగ్ వర్మకు మాజీ ముఖ్యమంత్రి మదన్‌లాల్ ఖురానాకు మధ్య ముఠా కుమ్ములాట తారాస్థాయిలో సాగుతున్నది. మహారాష్ట్రలో శివసేన అధిపతి బాల్‌థాకరేకు, యు.పి.లో బి.ఎస్.పి. నేత కాన్షీరామ్‌కు, పంజాబ్‌లో అకాలీదళ్‌కు తలవంచి బి.జె.పి. పబ్బం గడుపుకుంటున్నది. అయితే స్వంత పార్టీలోనే ఐక్యత లేని పరిస్థితిలో ఈ భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే నడుస్తున్నది. ముఖ్యంగా యు.పి.లో బి.ఎస్.పి. ముఖ్యమంత్రి మాయావతికి, బి.జె.పి. మాజీ కళ్యాణ్‌సింగ్‌వర్గానికి బొత్తిగా సఖ్యత లోపించింది. లక్షణ ప్రభావం మాట ఎలా ఉన్నా వీటన్నింటివల్లా బి.జె.పి. ప్రతిష్ఠ మాత్రం బాగా దెబ్బతిన్నది. నూతన ఆర్థిక విధానాల విషయంలో ఆ పార్టీ రెండు నాల్కల ధోరణి కూడా ప్రజలు గమనిస్తున్నారు.

స్వర్ణోత్సవ భారతంలో బి.జె.పి. కూటమి వల్ల కలిగే ప్రమాదాలను అదేసమయంలో దానికిగల పరిమితులను కూడా ఈ వివరాలు తెలియచేస్తున్నాయి. ఏమైనా లౌకికశక్తులు ఐక్యంగా, అప్రమత్తంగా ఉండకపోతే మతోన్మాద భావజాలం ప్రజలను దారితప్పించేందుకు చాలా అవకాశం వుంటుంది. భారతదేశాన్ని, హిందూమతాన్ని ఒకటిగా చూపే ప్రయత్నాలు శాస్త్రీయమైనవికావు, చారిత్రిక యథార్థాలూకావు. ప్రజాస్వామ్యంలో మెజారిటీ అన్నది ప్రజల

(మిగతా 286వ పేజీలో)

285

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అశేష త్యాగాలు చేసిన వారందరికీ, తమ ప్రాణాలు సైతం తృణ ప్రాయంగా అర్పించిన వేలాది లక్షలాది త్యాగ ధనులకు స్వర్ణోత్సవాల సందర్భముగా విజయవాడ నగర పాలక సంస్థ ఘనమైన నివాళులర్పించుచున్నది.

స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలను సాధించుటకు దేశ సమైక్యత కొరకు, మత శక్తులకు వ్యతిరేకంగా లౌకిక సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా పురోభివృద్ధి చెందుటకు దేశ ప్రజలందరూ నడుము కట్టి ముందుకు సాగాలని మా ఆంకాంక్ష!

విజయవాడ నగర పాలక సంస్థ

మూడవ సంవత్సరంలో (1997-98) నగరాభివృద్ధిలో మరో మైలురాయి

శ్రీ సిహెచ్. బాబూరావు
స్టాండింగ్ కమిటీ ఛైర్మన్

శ్రీ టి. వెంకటేశ్వరరావు
మేయర్

శ్రీ రజత్ భార్గవ ఐ.ఎ.ఎస్
మున్సిపల్ కమీషనర్

శ్రీ వి. ఉమామహేశ్వరరావు
డిప్యూటీ మేయర్

పలు పథకాల అమలుకు హడ్కో సంస్థ నుండి రూ॥ 32 కోట్లు ఋణం మంజూరు పొందగలిగాం.

1997-98లో రూ॥ 43 కోట్ల భారీ వ్యయంతో దిగువ పేర్కొన్న వివిధ పథకాల అమలు

- ★ 25 కోట్ల రూపాయల భూగర్భ మురుగు నీటి పథకంలో ప్రథమ దశగా రూ॥ 6 కోట్ల వ్యయంతో పటమటలో పథకం అమలు ప్రారంభం.
- ★ ఒక కోటి డెబ్బయి లక్షల రూపాయల వ్యయంతో బుడమేరుపై రామకృష్ణాపురంలో రెండవ వంతెన నిర్మాణ ప్రారంభం. ఒక కోటి రూపాయల వ్యయంతో రవీసు కాల్వపై కార్మికపురం వద్ద రెండవ వంతెన నిర్మాణానికి చర్యలు ప్రారంభం.
  గుణదల వద్ద రవీసు, ఏలూరు కాల్వలు బుడమేరుపై సుమారు రూ॥ 3 కోట్ల వ్యయంతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూపకల్పనకు చర్యలు.
- ★ ఒక కోటి రూపాయల వ్యయంతో పలు పాఠశాల భవనాల నిర్మాణం. అవసరమయిన ఫర్నిచరు, లేబరేటరీలు, లైబ్రరీల ఏర్పాటు.
- ★ సుమారు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ఆటోనగర్‌లో సిమెంటు రోడ్లు, డ్రయిన్లు నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి.
- ★ రూ॥ 4.5 కోట్ల వ్యయంతో ప్రసిద్ధి చెందిన కాళేశ్వరరావు మార్కెటు అభివృద్ధి పథకం అమలుకు చర్యలు.
- ★ రూ॥ 2 కోట్ల వ్యయంతో హనుమంతరాయ మార్కెటు పునర్నిర్మాణానికి ప్రాథమిక చర్యలు.
- ★ రూ॥ 2.5 కోట్ల వ్యయంతో గవర్నరు పేట సి.వి.ఆర్.జి.యం. హైస్కూలు ప్రాంగణంలో భారీ వాణిజ్యం సముదాయాలు, ఆధునిక ఆడిటోరియం నిర్మాణం.
- ★ రూ॥ 60 లక్షల వ్యయంతో బ్రహ్మానందరెడ్డి నగర్‌లో వాణిజ్య సముదాయం. 45 లక్షల వ్యయంతో పాతబస్తీ (పి.యస్.యం.జి.హైస్కూలు) వద్ద వాణిజ్య సముదాయం నిర్మాణం ప్రారంభం.
- ★ నగరంలో 3 ప్రాంతాలలో 2 కోట్ల రూపాయల వ్యయంతో 3 మినీ స్టేడియంల నిర్మాణం, 2 ఈత కొలనులు, 2 స్కేటింగ్ రింగ్స్‌ఆటస్థలాల అభివృద్ధి వగైరా.

- ★ రూ॥ 7 5 కోట్ల వ్యయంతో నగరంలో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, మురుగు నీటి డ్రైన్ల నిర్మాణం.
- ★ రూ॥ 11 లక్షల వ్యయంతో ఫుట్ పాత్ నివాసితులకు రాత్రి షెల్టర్ నిర్మాణం.
- ★ రూ॥ 50 లక్షల వ్యయంతో పాతబస్తీ వర్షపు, వరదనీటి పారుదలకు డ్రయిను నిర్మాణం. (ఇందులో సగం రైల్వే శాఖ భరించు ఏర్పాటు)
- ★ ఏలూరు కాల్వలో పలు ప్రాంతాల నుండి కలుస్తున్న కలుషిత, మురుగు నీటి మళ్ళింపు పథకం అమలుకు సుమారు రూ॥ 50 లక్షలతో ప్రారంభం.
- ★ సుమారు కోటిన్నర రూపాయల వ్యయంతో ఉద్యోగుల గృహ వసతికి తదితర కార్యక్రమాలకు గుణదలలో 60 ఎకరాల భూమి కొనుగోలు
- ★ అజిత్ సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతాలకు 5 కోట్ల రూపాయల వ్యయంతో 80 లక్షల గాలన్ల మంచినీటి సరఫరా పథకం విస్తరణ - రిజర్వాయర్ల నిర్మాణం, సీవేజ్ గొట్టాలు పొడిగింపు - ఏర్పాటు
- ★ రూ॥ 25 లక్షల ప్రారంభ వేగంతో నగరంలో సంపూర్ణ అక్షరాస్యతా పథకం అమలు
- ★ పారిశుద్ధ్యం మెరుగుదలకు అదనంగా ఆరు టిప్పర్లు, రెండవ సూయర్ క్లీనింగ్ మిషను కొనుగోలు, ఆస్పత్రుల వ్యర్థ పదార్థాలను ధ్వంసం చేయుటకు ఇన్సినరేటర్ ఏర్పాటు, రాజీవ్ గాంధి పార్కులో హెల్త్ మ్యూజియం ఏర్పాటుకు ప్రయత్నాలు.
- ★ కేదారేశ్వరపేట పండ్ల మార్కెటు అభివృద్ధికి రూ॥40లక్షల వ్యయం.
- ★ కార్పొరేషన్ ఆవరణలో 50లక్షల వ్యయంతో ఆధునిక కౌన్సిల్ హాలు నిర్మాణం.
- ★ ఒక కోటి రూపాయల వ్యయంతో 1700 వీధిలైట్లు, 300 యం.వి.ల్యాంప్స్, కాళేశ్వర రావు మార్కెటు వద్ద, చిట్టినగర్ సెంటర్లో హైమాస్టు లైట్లు ఏర్పాటు
- ★ రూ॥20 లక్షల వ్యయంతో పుష్కర ఘాటు వద్ద, కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ''సబ్ - వే'' ల నిర్మాణానికి చర్యలు.
- ★ రూ॥ 12 లక్షల వ్యయంతో పేద మహిళలకు 2 ప్రసూతి ఆస్పత్రుల ఏర్పాటు.
- ★ రూ॥ 3 కోట్ల వ్యయంతో గవర్నరుపేటలో యస్.టి ఆర్ కాంప్లెక్స్, పార్కింగ్ సెంటర్ నిర్మాణం 70% పూర్తి.
- ★ రూ॥ 30 లక్షల వ్యయంతో మున్సిపల్ అతిథి గృహములో 2 అంతస్తుల నూతన భవనం ఏర్పాటు.
- ★ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ॥ 3 కోట్ల వ్యయంతో కబేళా ఆధునీకరణ ప్రథమ దశలో రూ॥ 30లక్షల వ్యయంతో భవనాలు, ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి
- ★ కేంద్ర ప్రభుత్వ సహాయంతో 1కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి మంజూరు.
- ★ దక్షిణ భారత దేశంలో మొట్టమొదటి గార్బేజ్ (చెత్త) ఎరువుగా మార్చే కర్మాగారం మన నగరంలో ఏర్పాటైంది భారత దేశంలోనే ప్రప్రథమంగా గార్బేజ్‌ని పెల్లెట్స్‌గా (బొగ్గు కణికలు) మార్చే కర్మాగారాన్ని మన నగరంలో ఏర్పాటు ప్రారంభం.
- ★ వెజిటబుల్, కబేళాల, మానవ వ్యర్థ పదార్థాలతో మూడు గ్యాస్ తయారీ పథకాలు శాంక్షన్.
- ★ అత్యంత ఆకర్షణీయమైన పార్కుల అభివృద్ధి, చెట్లు పెంపకం వగైరా - ఇంకా ఇంకా ఎన్నో కార్యక్రమాలు
- ★ 1997 మేలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో 1కోటి 35లక్షల రూపాయల విలువగల 85 పనులు చేపట్టబడి, మూడింట 2 వంతులు పూర్తి చేయబడ్డాయి. రూ॥ 5 కోట్ల 30 లక్షల వ్యయంతో అజిత్ సింగ్ నగర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చురుకుగా సాగుతోంది. సత్యనారాయణ పురంలో రైల్వే లైను తొలగింపుకు రైల్వే శాఖ ఆమోదం, తదుపరి చర్యలు కొనసాగింపు. నగరంలో మరి కొన్ని ప్రాంతాలలో భూగర్భ మురుగునీటి పథకం విస్తరణకు, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మరొక ఒక కోటి గాలన్ల మంచి నీటి సరఫరా విస్తరణ పథకానికి యు యస్. ఎయిడ్ సంస్థ ద్వారా మరొక రూ॥30కోట్ల ఋణ సహాయానికి ప్రయత్నాలు.

మా అధికార వర్గం, ఉద్యోగుల, కార్మికుల, నగరపాలకసంస్థలోని అన్ని పక్షాలు, నగరంలోని వివిధ వర్గాల ప్రజల, సంఘాల సహాయ సహకారాలతోను, రాష్ట్రంలో విజయవాడను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుటకు అంకిత భావంతో పురోగమిస్తున్నాం

(283వ పేజీ తరువాయి)

మద్దతుతో సాధించుకోవాలితప్ప మతాన్నిబట్టి, కులాన్ని బట్టి కాదు. ఏవిధంగానైనా మెజారిటీ సాధించుకున్నా దాన్ని మైనారిటీలకు వ్యతిరేకంగా ఉపయోగించడంకూడా ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమైంది. జర్మనీలో నాజీ హిట్లర్ ఉదంతం చేసే హెచ్చరిక ఇదే. గోల్వాల్కర్‌వంటివారు హిట్లర్‌ను నేరుగా కొనియాడటం ఆనాటి నాజీల పత్రికలు ఆర్.ఎస్.ఎస్. గురించి ప్రశంసాపూర్వకంగా రాయడం విస్మరించరాని విషయాలు. ఆ ఫాసిస్టు బోధలకు ప్రతిరూపాలవంటి హిందూత్వ శక్తులను తిప్పికొట్టి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటం ఈనాడు ఒక కీలక కర్తవ్యం.

-'హరిశ్చంద్ర'

TOP COLLECTIONS AT LOWEST PRICE
KONARK SHIRTS
G.T.Road-SRIKAKULAM, Jagadamba Centre-VISAKHAPATNAM.
కోణార్క్ షర్ట్స్
సరికొత్త డిజైన్లు అందరికి అందుబాటు ధరల్లో

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
మీ వివాహాది శుభ కార్యక్రమాలకు ఫ్యాన్సీ, గిఫ్ట్ ఆర్టికల్స్ మావద్ద లభించును
శుభ్రపరిచి ప్యాకింగ్ చేసిన కిరాణా సామాన్లు మా ప్రత్యేకత
శ్రీ రాజేశ్వరి డిపార్ట్‌మెంటల్ స్టోర్సు
సూర్యమహల్ ఎదురుగా, జి.టి.రోడ్,
శ్రీకాకుళం.

ఎం. నీలిమ
స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో
మా పాఠశాలలో అత్యున్నత మార్కులు 541 సాధించిన మా విద్యార్థిని కుమారి ఎం. నీలిమ కు మా అభినందనలు
స్థాపితం: 1977
చైతన్య విద్యా సంస్థ
ఫోన్: 71305
మధు విద్యాలయం
సుందరయ్యనగర్, వైరా: ఖమ్మంజిల్లా

ఈ సంవత్సరపు 10వ తరగతి ఫలితాలు	పరీక్షకు హాజరైన వారు: 130 ప్రథమ శ్రేణి: 76	ద్వితీయ శ్రేణి: 29 తృతీయ శ్రేణి: 11	10వ తరగతి ఫలితాలు: 90% 7వ తరగతి ఫలితాలు: 100%

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు!! - 97
మీ నీటి సమస్యా? వెంటనే సంప్రదించండి

Md. Yousuf
విజయనగరంలో గల విశాఖ బోర్‌వెల్స్ 4 1/2, 6", 6 1/2 బోరులు వేయుట మా ప్రత్యేకత
గత కొన్ని సం॥రముల నుండి మీ అందరి సహకారముతో నమ్మకముగా పనిచేయుచున్న సంస్థ "విశాఖ బోర్‌వెల్స్"
మీ ఇంటి వద్ద గాని, వ్యవసాయ భూములలో గాని, పరిశ్రమలలో గాని, నీటి సమస్య తీరాలంటే స్థానికముగా ఉన్న విశాఖ బోర్‌వెల్స్ వారిని సంప్రదించినచో మీ నీటి సమస్యను వెంటనే పరిష్కరించగలరు.
తక్కువ సమయములో ఎక్కువ లోతు బోరు త్రవ్వుట మా ప్రత్యేకత
నిపుణులు అయిన ఆపరేటర్స్‌తో సాంకేతికముగా బోరు త్రవ్వుట మా ప్రత్యేకత


విజయనగరం జిల్లా ప్రజలకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, అనధికారులకు, మా ఖాతాదారులకు, రైతు సోదరులకు స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు
విశాఖ బోర్‌వెల్స్
(విజయనగరం డ్రిల్లింగ్ కంపెనీ)
M.I.G-7, R.C.M. స్కూలు ఎదురుగా, వివేకానంద కాలనీ,
విజయనగరం. ఫోన్ : 26854

అర్ధ శతాబ్దిలో ఊడలు వేసిన అవినీతి విష వృక్షం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సన్నాహక సంఘ సమావేశం లోను ఆగస్టు తొమ్మిదిన ముంబాయిలో స్వర్ణోత్సవ సంరంభ ప్రారంభం సభలోను ప్రధాని ఐ.కె. గుజ్రాల్ అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో ఆయన ఏ సభలో మాట్లాడినా, ఏ పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చినా అవినీతి నిరోధం, పారదర్శక పాలన అనే సందేశం ఇస్తున్నారు. బీహార్ పశుగ్రాసం కుంభకోణంలో నిందితుడైన లల్లూ ప్రసాద్ యాదవ్‌తో రాజీనామా చేయించడం పట్ల పెద్ద శ్రద్ధచూపని ప్రధాని మాటలు చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నలు వున్నప్పటికీ అవినీతి సమస్య తీవ్రతను అర్థం చేసుకోవటానికి అవి పనికి వస్తాయి.

బ్రిటీష్ వారి హయాంలో రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికలు జరిగిన కొద్దికాలం నుంచే అధికార దుర్వినియోగం, అవినీతి సమస్యలు అజెండాలోకి వచ్చాయి. కాంగ్రెస్ వృద్ధ నాయకుడు అయ్యదేవర కాళేశ్వరరావు కాంగ్రెస్ మంత్రుల ప్రమాణాల పతనం గురించి జైల్లోని మహాత్మా గాంధీకి ఉత్తరం రాస్తూ ఆవేదన వెలిబుచ్చారు. దానిపై మనస్తాపం చెందిన గాంధీజీ స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్‌ను రద్దుచేయాలని సూచించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన మంత్రుల జీవనశైలి ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్న తీరు ఆయన నిశిత విమర్శకు గురయ్యాయి. తన హత్యకు ముందు ఆయన వ్రాసిన చివరి వ్యాసాలలో ఒకటి కాంగ్రెస్ ప్రక్షాళన గురించిందే.

నెహ్రూ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా వున్న టి.టి.కృష్ణమాచారి ముంద్రా కుంభకోణంలో తీవ్రమైన అవినీతి ఆరోపణలకు గురై రాజీనామా చేయాల్సి వచ్చింది. డాక్టర్ ధర్మతేజ షిప్పింగ్ కంపెనీ కుంభకోణం ఇందిరా గాంధీ హయాంలో జరిగింది. పుదుచ్చేరి లైసెన్సుల కుంభకోణం కూడా అప్పటిదే. పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ ఖైరాన్ ఆరోజుల్లోనే అవినీతి ఆరోపణలపై దిగిపోవాల్సివచ్చింది. ఇందిరా గాంధీ హయాంలో మిగిలిన అనేక అవలక్షణాల్లాగే అవినీతి కూడా విస్తరించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుండి ఎలాంటి రశీదు లేకుండా అరవై లక్షలు రూపాయలు సంపాదించిన నగర్వాలా ఉదంతం ఇందుకు హైలెట్. ఇందిరా గాంధీ టెలిఫోన్‌లో ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ డబ్బు అందించినట్లు క్యాషియర్ కథనం. నగర్వాలా ఆమె గొంతును "మిమిక్రీ" చేశాడని పోలీసుల కథనం. దీన్ని అతనూ అంగీకరించాడు. అయితే కేసు దర్యాప్తు మధ్యలోనే నగర్వాలా కస్టడీలో అనుమానాస్పదంగా చనిపోవడం అనుమానాలను తీవ్రం చేసింది. 1975-77 మధ్య ఎమర్జెన్సీ కాలంలో ఇందిరా గాంధీ, ఆమె కుమారుడు సంజయ్ గాంధీల ఖుద్దున జరిగిన అవినీతి భాగోతాలు ఎన్నో షా కమిషన్ దర్యాప్తులో బయట కొచ్చాయి. అయితే వాటిని కూలంకషంగా దర్యాప్తుచేసి దోషులను శిక్షించగల సత్తా అప్పటి జనతా ప్రభుత్వానికి లేకపోయింది. ఈలోగా ఆ ప్రభుత్వమే కూలిపోయి 1980లోమళ్ళీ ఇందిరా గాంధీ అధికారం లోకి వచ్చారు.

ఆనాటి అంతూలే సిమెంట్ కుంభకోణంఅవినీతి విజృంభణలో కొత్త మలుపు. 'ఇందిరా ప్రతిభా ప్రతిష్టాన్' పేరుతో విరాళాలు సేకరిస్తూ అలా ఇచ్చిన వారికే సిమెంట్ కోటా మంజూరు చేయడం ద్వారా అంతూలే కోట్లు కూడబెట్టాడు. చివరకు కోర్టు చివాట్ల తర్వాత పదవి నుంచి వైదొలగాడు. అప్పుడే ఆంధ్రప్రదేశ్ లో మర్రి చెన్నారెడ్డి తులాభార చక్రవర్తిగా అవినీతిలో కొత్త అధ్యాయాలు రచించడం ప్రారంభించాడు. ఆయన ప్రభుత్వం హయాంలో భూమి, సిమెంట్, తారు వగైరా రకరకాల కుంభకోణాలు బ్రద్ధలయ్యాయి. కేంద్ర మంత్రి పి.సి. సేథీ, కువో ఆయిల్ కుంభకోణంలో రచ్చకెక్కారు. శ్రీమతి గాంధీ ఈ వ్యవహారాలు వేటిలోనూ ఎలాంటి చర్యా తీసుకోకపోగా అవినీతి ఈనాడు విశ్వవ్యాపిత లక్షణమని పరోక్షంగా సమర్థించారు.

→

ఇందిరా గాంధీ హత్యా నంతర సానుభూతి వెల్లువలో అపూర్వమైన మెజారిటీతో అధికారం చేపట్టిన రాజీవ్ గాంధీ మొదట్లో "మిస్టర్ క్లీన్" సర్టిఫికెట్ తగిలించుకున్నప్పటికీ అనతి కాలంలోనే అవినీతి బురదలో కూరుకుపోయారు. బోఫోర్సు శతఘ్నుల కొనుగోలుకుగాను స్వీడన్ సంస్థనుండి 64కోట్ల రూపాయలు ముడుపులు స్వీకరించినట్లు ఆరోపణ వచ్చాక 1986నుంచి ఆయన ప్రభుత్వం దాదాపు ప్రతిష్టంభనలో పడిపోయింది. రక్షణమంత్రి వి.పి.సింగ్ ప్రభుత్వంనుంచి వైదొలగి అవినీతి వ్యతిరేక పోరాటం ప్రారంభించారు. బోఫోర్సు ముడుపులపై ఎలాంటి దర్యాప్తుకైనా సిద్ధమేనని నమ్మబలుకుతూనే రాజీవ్ గాంధీ దాన్ని వమ్ముచేయడానికి అన్ని రకాల అక్రమాలకు పాల్పడ్డారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తును బూటకంగా మార్చివేశారు. సి.ఎ.జి. ఇచ్చిన నివేదికను కూడా త్రొక్కిపట్టారు. అందుకే 1989లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆయన పార్టీని ఘోరంగా ఓడించి తగిన శాస్తి చేశారు. ఆఎన్నికల తర్వాత ఏర్పడిన వి.పి.సింగ్ ప్రభుత్వాన్ని ఆయన బి.జె.పి.తో కలసి కూలద్రోశారు. చంద్రశేఖర్ నాయకత్వాన ఫిరాయింపు దారులతో కూడిన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని గద్దెక్కించారు. ఇది కూడా రాజకీయ అవినీతిలో భాగమే. " ఆయన (రాజీవ్ గాంధీ) రు. 60కోట్లు కమీషన్ పుచ్చుకోవడమే మహాపాపమా? దేశ భవిష్యత్తును నిర్మించే లేక కమ్మివేసే మహాప్రమాదమా అది? జవహర్‌లాల్ నెహ్రూ కాలంనుంచి కమీషన్‌లను తీసుకోవడం జరుగుతూనే వుంది" అని ప్రధాని హోదాలో చంద్ర శేఖర్ 1991 ఏప్రిల్ 11న ఎకనమిక్ టైమ్సు పత్రికిచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు.

బోఫోర్సు కేసును మాఫీ చేసేందుకు ఆయన ప్రభుత్వంకూడా అన్ని విధాలా 'పాటు' పడింది. నిజాయతీ పరుడైన సి.బి.ఐ. అధికారులను బదిలీ చేసింది. రాజీవ్ గాంధీ హత్యానంతరం అనుకోని రీతిలో అధికారంలోకి వచ్చిన పి.వి. నరసింహారావు ప్రభుత్వం ఈ మాఫీ తతంగాన్ని మరింత పకడ్బందీగా అమలు జరిపింది. అంతకు ముందు వి.పి.సింగ్‌కు వ్యతిరేకంగా పి.వి. ప్రత్యక్ష ప్రమేయంతో జరిగిన 'సెంట్ కిట్స్ ఫోర్జరీ పత్రాల' కేసు కూడా అలాగే నీరుగార్చబడింది.

అవినీతి పర్వాన్ని "అత్యున్నత శిఖరాలకు" చేర్చిన ఘనత పి.వి. ప్రభుత్వానికే దక్కింది. ఆయన మంత్రి వర్గ సహచరులు 14 మంది నానారకాల కుంభకోణాలలో చిక్కి వైదొలగాల్సివచ్చింది. నడమంత్రపు కుబేరుడు హర్షద్ మెహతా తాను నరసింహారావుకు కోటి రూపాయలు ఎన్నికల నిధి సమకూర్చినట్లు స్వయంగా వెల్లడించారు. (హర్షద్ మెహతా ఎన్నివేల కోట్లు గల్లంతు చేసింది ఇప్పటికీ స్పష్టంగా తెలియదు) పాతిపెట్టిన పాపాలు పైపైకి వచ్చినట్లు పదవీకాలం ముగుస్తున్న దశలో ఒక్కొక్క వ్యవహారం బయటపడి పి.వి. ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరైంది. 1994లో చివరిలో హవాలా కుంభకోణం వెలికి రావడం ఈ క్రమానికి నాంది పలికింది. (వాస్తవానికి హవాలా కేసును కూడా రెండేళ్ళపాటు తొక్కిపట్టారు. ప్రధాన ప్రతిపక్షంగా వున్న బి.జె.పి.కూడా ఇందుకు సహకరించింది.) అవినీతికి వ్యతిరేకంగా న్యాయస్థానాలు క్రియాశీల పాత్ర చేపట్టిన తర్వాత ప్రభుత్వం విధిలేక దర్యాప్తుకు సహకరించాల్సి వచ్చింది. తీగెలాగితే డొంక కదిలినట్లు వరుసగా కుంభకోణాల పరంపర వెల్లడైంది. ఆఖరుగా పి.వి. కూడా 420 కేసులో ముద్దాయిగా అరెస్టు కాక తప్పలేదు. ఆయన మంత్రి వర్గ సభ్యులైన సుఖ్‌రాం టెలిఫోన్ కుంభకోణంలోను, కల్పనాధ్ రాయ్ పంచదార కుంభకోణంలోను,

→

ప్రగతిపథంలో మరికాల PACSLTD

హెచ్. వెంకటేశ్వరరావు,
సెక్రటరీ

వెంకటాపురం మండలం, ఖమ్మంజిల్లా
సంఘం పేరు :- మరికాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
రిజిష్టరు నెం. D 1359
సంఘ వ్యవస్థాపకులు :- శ్రీ బాలసాని సన్యాసయ్య
సంఘ సభ్యులు :- 615 మంది

మొత్తం యిచ్చిన అప్పులు :- రు. 27,98,835/-
దీర్ఘకాలిక ఋణాలు :- రు. 4,99,360/-
స్వల్పకాలిక ఋణాలు :- రు. 22,99,475/-
సంఘ సభ్యుల పేరుధనం :- రు. 2,92,665/-

సంఘ కార్యవర్గ సభ్యుల పేర్లు :-
1. శ్రీయుతులు బాలసాని లక్ష్మీనారాయణ అధ్యక్షులు
2. " గావెటోయిన మల్లయ్య ఉపాధ్యక్షులు
3. " చేకుల రాములు డైరెక్టర్
4. " అట్టె సమ్మయ్య డైరెక్టర్
5. " కొప్పుల అప్పాలు డైరెక్టర్
6. " గుడిమెట్ల బాలరాజు డైరెక్టర్
7. " బాలసాని వీరభద్రయ్య డైరెక్టర్
8. " యిర్ప రామారావు డైరెక్టర్
9. " మూకల చంద్రయ్య డైరెక్టర్
10. " జాడి రామమూర్తి డైరెక్టర్
11. " బట్టు రామసమ్మయ్య డైరెక్టర్
12. " శ్రీమతి తలగాని సావిత్రి డైరెక్టర్
13. " ఇమ్మిడి సాలమ్మ డైరెక్టర్

సంఘ సిబ్బంది :- 1. హనుమకొండ వెంకటేశ్వరరావు, సెక్రటరీ
2. R.V.V. సత్యనారాయణ, గుమస్తా.

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

1. శ్రీ బోకం రామకృష్ణారావు
కంట్రాక్టర్, పెద్దాపురం
2. శ్రీ వెన్నెల శ్రీనివాస్
యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ - పెద్దాపురం
3. శ్రీ మహమ్మదు లాయక్ ఆలీ
కౌన్సిల్ మైనార్టీ సభ్యులు - పెద్దాపురం
4. శ్రీ మహమ్మదు అన్వర్
4వ వార్డు కౌన్సిలర్ - పెద్దాపురం
5. శ్రీ పూలంశెట్టి సత్తిబాబు
6వ వార్డు కౌన్సిలర్ - పెద్దాపురం

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

సోమవరం (వైరా) గ్రామ పంచాయతి

వైరా మండలం, ఖమ్మం జిల్లా.

శ్రీమతి బి. పద్మావతి

సభ్యులు : - శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ బందెల ప్రకాశం, శ్రీమతి మచ్చ మణి, శ్రీ షేక్ జమాల్ సాహెబ్, శ్రీ నల్లమోలు వెంకటేశ్వరరావు, శ్రీ మిట్టపల్లి నాగేశ్వరరావు, శ్రీమతి కట్ల పద్మ, శ్రీ బాగోత్ రామకోటి, శ్రీమతి వేముల నాగమ్మ, శ్రీ పెద్దప్రోలు వెంకన్న, శ్రీమతి నాయుడు పద్మావతి, శ్రీ నూతి సత్యనారాయణ, శ్రీమతి కన్నెగంటి వజ్రమ్మ, శ్రీ ముగ్గు ప్రభాకర్, శ్రీ పాలేటి నర్సింహారావు, శ్రీమతి దేవరకొండ ఝాన్సీ, శ్రీ బత్తుల రాజేష్

22.10.95 నుండి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనుల వివరములు

(1) వైరా 5వ వార్డులో సాయిబాబా గుడి బజారు మరమ్మతులు - 4000/-
(2) వైరా యాదవుల బజారులో సైడ్ డ్రైన్ నిర్మాణం - 30,000/-
(3) వైరా 12వ వార్డులో సైడ్ డ్రైన్ నిర్మాణం - 45,000/-
(4) వైరా 11వ వార్డులో సైడ్ డ్రైన్ నిర్మాణం - 25,000/-
(5) బ్రాహ్మణపల్లిలో పోలీసు క్వార్టర్ల వద్ద సైడ్ డ్రైన్ నిర్మాణం - 25,000/-
(6) బ్రాహ్మణపల్లిలో పెట్రోల్‌బంక్ వెనుకగల రోడ్ల నిర్మాణం - 40,000/-
(7) వైరా 7వ వార్డు యందు ఎస్.సి. కాలనీలో రోడ్డు నిర్మాణం - 12,000/-
(8) గ్రామంలో వీడిగా మొరం తోలకం - 30,000/-
(9) 86 పబ్లిక్ ట్యాప్‌లకు ఫ్లాట్ ఫారముల నిర్మాణం - 30,000/-
(10) గండగలపాడు గ్రామంలో 3 రోడ్ల మరమ్మత్తులు - 25,000/-
(11) బండారు కోటయ్య ఇంటివద్ద సైడ్ డ్రైన్ నిర్మాణం - 10,000/-
(12) ఊటుకూరు కృష్ణమూర్తి గారి బజారులో సైడ్ డ్రైన్ నిర్మాణం - 20,000/-
(13) సత్రం బజారు కల్వర్టు వద్ద రోడ్ల నిర్మాణం - 6,000/-
(14) చేపల కాలనీయందు సైడ్ డ్రైన్ నిర్మాణం - 15,000

II. ప్రభుత్వ నిధుల నుండి
(1) బ్రాహ్మణ పల్లిలో ఓ.బి.బి. నిధులలో స్కూలు బిల్డింగ్ నిర్మాణం - 1.10 లక్షలు
(2) వైరా ఎస్.సి. కాలనీ యందు ఓ.బి.బి. నిధుల నుండి స్కూలు బిల్డింగ్ నిర్మాణం - 1.10 లక్షలు
(3) వైరా రాజశేఖర్ నగరులో పైపు లైన్ నిర్మాణం - 1 లక్ష రూపాయలు
(4) ఫిల్టర్ బెడ్స్ రోడ్డు నిర్మాణం - 50,000/-
(5) బ్రాహ్మణపల్లె వాటరు సప్లై స్కీం నిర్మాణం - 10 లక్షలు III.

3, శ్రమదాన కార్యక్రమం
(1) శ్రమదాన కార్యక్రమంలో భాగంగా సోమవరం గ్రామంలో 2 రోడ్ల నిర్మాణం - 25,000/-
మొత్తం 5 సోషల్ ఫారెస్టులపై నిర్వహణ, పనివారల జీతములు - 70,000/
శ్రీ నంబూరి శ్రీనివాసరావు - ఉప సర్పంచ్

1996-97 సంవత్సరం ఆదాయ వ్యయములు

1.4.96 నుండి 31.3.97 వరకు వివిధ పద్దుల క్రింద మొత్తం ఆదాయం	22,00,000
1.4.96 నుండి 31.3.97 వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపైన మరియు పంచాయతీ సిబ్బంది, కాంట్రాక్ట్ లేబర్ జీత భత్యములు మరియు వేతనములపై ఖర్చు	21,60,000
మిగులు నిల్వ రు. 40.000/-	40,000

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

విప్పలమడక, వైరా మండలం, ఖమ్మం జిల్లా రి.నెం - 38 టి.ఇ.

వజినేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షులు

టర్నోవర్ స్వల్పకాలిక ఋణాలు
ఎల్.టి. ఋణాలు 22 లక్షలు
పశువుల ఋణాలు 10 లక్షలు
1996-97 ఆర్థిక సంవత్సరం వసూళ్ళు 100 శాతం
సభ్యులు - 1160
షేర్ కాపిటల్ -2, 79, 732,
ప్రభుత్వ షేర్ కాపిటల్ 49,000
త్రిఫ్ట్ డిపాజిట్ - 2780



చెరుకూరు నాగేంద్రబాబు కార్యదర్శి

పాలకవర్గం

అధ్యక్షులు :- వజినేపల్లి వెంకటేశ్వర్లు
శ్రీ బూర్గు రోజాను
శ్రీ కాశిమాల ఏసుపాదం
శ్రీ యేదా శేషయ్య
శ్రీ యర్లపల్లి వెంకటేశ్వర్లు
శ్రీ వాక శ్రీనివాసరావు
శ్రీ బూర్గు రాజలీలమ్మ
శ్రీ ఆళ్ళ బాబూరావు
శ్రీ గరిడేపల్లి సత్యం
శ్రీ వీరపనేని ముసలమ్మ
శ్రీ షేక్ కరీం
శ్రీ బూర్గు జయరాజు
శ్రీ జుంజునూరు నాగరత్నం
కార్యదర్శి: చెరుకూరి నాగేంద్రబాబు

292

సతీష్ శర్మ గ్యాస్ కుంభకోణంలోను, జాఫర్ షరీఫ్ రైలు పెట్టెల కుంభకోణంలోను, సంతోష్ మోహన్‌దేవ్ బైలాదిల్లా గనుల కుంభకోణంలోను ఇలా ఎవరికి వారు తమకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు. ఆయన కుమారుడు ప్రభాకరరావు, ఇతర బంధువులు యూరియా కుంభకోణానికి ఆధ్వర్యం వహించి కటకటాల్లో చిక్కారు. ఆఖరుకు మహిమాన్వితుడుగా చెలామణి అయ్యే ఆయన గురువు చంద్రస్వామి శిష్యుడుడితో సహా సెంట్ కిట్స్ కుంభకోణంలో చిక్కుకొని చాలా కాలం శ్రీకృష్ణ జన్మస్థానంలో గడిపివచ్చారు. మాధవరావు సిందియా, బలరాం జక్కర్ తదితరులు హవాలా కేసులో దిగిపోయారు. కాంగ్రెస్ వాదులైన గవర్నర్లు కూడా చాలా మంది గబ్బుపట్టిపోయారు. అంతులేని ఈ కుంభకోణాల జాబితాను ఇలా కొనసాగించడం స్థలాభావం రీత్యా సాధ్యం కాదు. వీటివల్ల మొత్తం మీద దేశానికి రు. 50వేల కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేయబడింది.

కాంగ్రెస్ మాత్రమే కాక బి.జె.పి.కూడా ఈ అవినీతి వ్యవహారాల్లో కూరుకుపోయిందని తెల్సి దేశం నివ్వెర పోయింది. అవినీతిపై పోరాడే యోధులం తామే నన్నట్టు ఫోజుపెట్టే బి.జె.పి.నేతల పేర్ల జాబితా హవాలా జైన్ డైరీలో లభ్యమైంది. ఎల్.కె. అద్వానీ, మదన్‌లాల్ ఖురానా వంటి కమలనాథుల గోత్రాలు బయటపడ్డాయి. జనతాదళ్ నాయకులు శరత్ యాదవ్, ఎస్.ఆర్. బొమ్మై వంటి వారుకూడా జైన్ సోదరుల ముడుపుల జాబితాలో ప్రత్యక్ష మయ్యారు. ఒక ముక్కలో చెప్పాలంటే వామపక్షాలు, ప్రాంతీయ పార్టీలు మినహాయిస్తే తక్కిన పాలక వర్గ పార్టీల నాయకులందరూ ఈ వ్యవహారంలో భాగం పంచుకున్నారు. అందుకే హవాలా కుంభకోణం స్వతంత్ర భారత చరిత్రలో ఒక కొత్త మలుపుకు ప్రతీక అయింది. అది బయట పడ్డాక 1995 మేలో జరిగిన ఎన్నికలలో మరొక్క సారి అవినీతి సమస్య కేంద్ర స్థానానికి వచ్చింది. కాంగ్రెస్ చరిత్రలో ఎన్నడూ లేనంత ఘోర పరాజయం పొందింది. దానిపట్ల గల అసంతృప్తిని వినియోగించుకోవడం వల్ల బి.జె.పి.మాత్రం బాగానే లాభపడింది.

కాంగ్రె, బి.జె.పిలతో పాటు ఇతర పాలక పార్టీలు కూడా అవినీతిలో తమేమీ తీసిపోమని నిరూపించుకున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితది ఈవిషయంలో అగ్రస్థానం. నెచ్చెలి శశికళతో కలసి ఆమె సాగించిన అవినీతి పురాణాలు వర్ణించడానికి ఒక గ్రంథం కావాలి. రాచరిక వైభవాన్ని తలదన్నే రీతిలో పెంపుడు కొడుకు పెళ్ళి జరిపించడం ఆమె అహంభావానికి, ధన గర్వానికి పరాకాష్ట. ఇందుకు గాను రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో ఆమెకు శృంగ భగం చేశారు. ఇప్పుడు ఆమె కోర్టులు, జైళ్ళచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బీహార్‌లో పన్నెండేళ్ళపాటు సాగిన పశుగ్రాసం కుంభకోణంలో రు. 950కోట్లు ప్రజాధనం గల్లంతయింది. ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లతో పాటు కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్‌మిశ్రా, జనతాదళ్ ముఖ్యమంత్రి లల్లూ యాదవ్‌లు కూడా ఈకేసులో నిందితులుగా ఛార్జిషీట్ కెక్కారు. అయినా చివరి వరకు రాజీనామా ఇచ్చేందుకు లల్లూ తిరస్కరించి తీవ్ర ప్రతిష్టంభన



సృష్టించాడు. ఆఖరుకు జనతాదళ్‌ను చీల్చి ఆర్.జె.డి. పేరుతో ద్వంద్వ పార్టీపెట్టి భార్యను ముఖ్యమంత్రిని చేసి ఆ తర్వాతే లొంగి పోయాడు. ఈకేసులో ఆయనతోపాటు ప్రస్తుత కేంద్రమంత్రి చంద్రదేవ్ రాష్ట్రమంత్రులు గూడా రాజీనామా చేయాల్సి వచ్చింది.

రాజకీయ వేత్తలేగాక ఐ.ఎ.ఎస్.లు తదితర అత్యున్నతాధికారులు పలువురు అవినీతిపరులుగా దొరికి పోయారు ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రజ్ఞులు విదేశాలకు పరిశోధనా రహస్యాలు విక్రయించడం దిగ్భ్రాంతి కలిగించింది. కొన్ని మహనగరాల్లో డాక్టర్లు రోగుల మూత్రపిండాలు అపహరించిన అనూహ్య ఘటనలు కూడా ఈ కోవలోవే. అవినీతిని ఎండగట్టడంలో క్రియా శీల పాత్ర వహించి అందరి మన్ననలూ పొందిన న్యాయవ్యవస్థ కూడా దాని ప్రభావానికి అతీతంగా →

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో.....

బోనాల రామారావు
పంచాయతీ స్పెషల్ ఆఫీసర్
దుమ్ముగూడెం మండలం.

V.R.K.శాస్త్రి,
E.O. Cum V.D.O.
పర్ణశాల సర్కిల్

S.భద్రయ్య
E.O.Cum V.D.O.
నర్సాపురం సర్కిల్

పంచాయతీలు

1. పర్ణశాల
2. కాశీనగరం
3. పైడి గూడెం
4. గౌరవరం
5. పెద్దనల్లబెల్లి
6. చిన్న నల్లబెల్లి
7. ప్రగళ్ళపల్లి
8. దుమ్ముగూడెం
9. అంజిపాక
10. ఆర్లగూడెం
11. పెద్ద కమలాపురం
12. మహాదేవిపురం
13. మారాయిగూడెం
14. కొత్తపల్లి
15. లక్ష్మీనగరం
16. గంగోలు
17. రామారావుపేట
18. నడికుడి
19. నర్సాపురం
20. తూరుబాక
21. శింగవరం

వుండలేకపోయింది. జస్టిస్ వి. రామస్వామి అక్రమార్జనకు పాల్పడినట్లు రుజువై చివరకు రాజీనామా చేశారు. ముంబాయి హైకోర్టుకు చెందిన మరోన్యాయమూర్తి అనుమానాస్పదంగా వ్యవహరించడమే కాక అనధికారికంగా పుస్తక రచనకు సొమ్ముపుచ్చుకొని అభిశంసనకు గురయ్యాడు. ఇక పోలీసులూ, అధికారుల అవినితిని గురించి చెప్పనవసరం లేదు. విద్యారంగంలో వ్యాపార ధోరణులు ప్రబలి పోయిన తర్వాత సీట్ల కేటాయింపు పరీక్షా పత్రాలు, ఫలితాలు అన్నీ అవినీతి మయమై పోయాయి.

ఒక విధంగా చెప్పాలంటే అర్ధశతాబ్ది స్వాతంత్ర్యంలో అవినీతి సర్వవ్యాపితమైంది. విష వృక్షంలా ఊడలు తన్నింది. లైసెన్సులు, పర్మిట్ల విధానం అవినీతిని పెంచుతున్నది గనుక వాటిని ఎత్తివేసిన నూతన ఆర్థిక విధానాలతో అది పూర్తిగా నిర్మూలించబడుతుందని చెప్పిన జోస్యాలు తలక్రిందులై గతంలో ఎన్నడూ లేనంత తీవ్ర స్థాయిని అందుకున్నది. స్వప్రయోజనాల సాధనకై అక్రమ మార్గాలను ప్రోత్సహించడంలో బహుళ జాతి కంపెనీలు పేరుమోశాయి. విదేశీ బ్యాంక్‌లను కూడా ఆహ్వానించడం దేశీయ బ్యాంకులను లాభార్జన పేరిట వెంట తరమటం ఇందుకు మరింత ప్రోత్సాహమిచ్చింది. విధానాలతో ప్రజల విశ్వాసం పొందే సత్తా, చిత్తశుద్ధి లేక ధన బలం, కండబలం ప్రధానంగా చేసుకొన్న పాలక వర్గాలు ఈ అక్రమ మార్గాలకు ఆనందంగా తలవంచాయి. నేరస్థ శక్తుల రాజకీయ చొరబాటుకుకూడా ఇదే కారణమైంది. రాజకీయ వేత్తలు, ఉన్నతాధికారులు, పోలీసుల కూటమి సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు ఓరా కమిటీ ఇచ్చిన నివేదిక ఈ పరిస్థితికి అద్దం పడుతుంది. నిజానికి పెట్టుబడిదారీ విధానమే అక్రమ మార్గాలపై ఆధారపడింది. ప్రజలను దోచుకోవడమే దాని ఏకైక లక్ష్యం. ఇందుకోసం ఎలాంటి నీతిని, నిబంధనలను అది ఖాతరు చేయదు. అవసరాలు, లేదా ఆశలు తీరని వారిని ధనాశతో వశపరుచుకొని తన పబ్బం గడుపుకోవడం దానికి వెన్నతోపెట్టిన విద్య. అందుకే అమెరికా, ఇటలీ,జపాన్, జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి బడా పారిశ్రామిక దేశాలనుంచి వెనుకబడిన లాటిన్ అమెరికన్ దేశాల వరకు అన్ని చోట్లా ఇలాంటి అవినీతి పురాణాలే దర్శనమిస్తాయి. ఇటలీ,జపాన్‌లలో ఇది తారా స్థాయికి చేరి ప్రభుత్వాలు పేకమేడల్లా కూలిపోవడం నిత్యకృత్యమైంది. పెట్టుబడిదారీ మార్గాన్ని చేపట్టిన కారణంగా మన దేశంలో కూడా ఈ అవినీతి భూతం తిష్ట వేసింది.

ఇటీవలి కాలంలో న్యాయస్థానాల క్రియాశీల పాత్ర అవినీతి నేతలను ఎండగట్టడంలో ఉపయోగపడినప్పటికీ దానికీ కొన్ని పరిమితులున్నాయి. రాజ్యాంగం ప్రకారం న్యాయ వ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థలో కొంత వరకే జోక్యం చేసుకోగలుగుతుంది. కోర్టులు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న కొద్ది వాటిని అదుపు చేయాలన్న గగ్గోలు పాలకవర్గ పార్టీల నుంచి అప్పుడే ప్రారంభమయింది. రాష్ట్రాల్లో అవినీతి నిరోధక శాఖ (ఎ.సి.బి.), కేంద్రాల్లో సి.బి.ఐ. వంటి దర్యాప్తు సంస్థలు లోకాయుక్త వంటి ప్రత్యేక విభాగాలు వున్నప్పటికీ అవినీతి నిరోధంలో సాధించిన పురోగతి స్వల్పమేనని యీ యాభై ఏళ్ళ చరిత్ర స్పష్టం చేస్తున్నది. మంత్రులను విచారించడానికి రాష్ట్రాలలో గవర్నర్‌లు, కేంద్రంలో రాష్ట్రపతి అనుమతి తప్పని సరి. పత్రికల ద్వారా, ప్రతిపక్షాల ద్వారా కుంభకోణాలు కొన్ని బయటకు వచ్చినప్పటికీ వివరాల సేకరణకు అధికారాల రహస్యాల చట్టం ఆటంకం అవుతున్నది. పదే పదే చెప్పుకునే పారదర్శకత ఆచరణలోకి రావడం లేదు. సమాచార హక్కు కల్పిస్తామని ఇటీవల చేస్తున్న వాగ్దానమైనా అమలుకు వస్తుందేమో వేచి చూడాలి. ఏమైనా పత్రికల ద్వారానే అవినీతిని అరికట్టడం కూడా సాధ్యమయ్యేది కాదు. ఈ యాభై ఏళ్ళలో అవి ఎన్నో కుంభకోణాలు వెలికి తీసినప్పటికీ దోషులు శిక్ష నెదుర్కొన్న సందర్భాలు నామమాత్రం. పైగా పత్రికలయినా ఎల్లవేళలా పక్ష పాతరహితంగా వాస్తవిక దృష్టితోనే వ్యవహరిస్తాయని చెప్పడానికి లేదు. వ్యాపార పత్రికలకూ స్వప్రయోజనాలుంటాయి. అవినీతికి అతీతంగా నిలబడిన వామపక్షాలను కూడా కుంభకోణాల బురద పులిమేందుకు పశ్చిమబెంగాల్‌లో సాగిస్తున్న నిరాధారమైన ప్రచారాలు చేస్తున్న తీరు ఇందుకు నిదర్శనం. కనుక ప్రజాస్వామ్యంలో అత్యున్నత నిర్ణేతలైన ప్రజలే అవినీతిపై పోరాటంలో చొరవ చూపాల్సి వుంటుంది. అవినీతి పరులు ఎంతటి ఉన్నత స్థానంలో వున్నా సహించబోమని ప్రజలు చాటిచెప్పాలి. వారిని బోనెక్కించి, విచారించి, శిక్షించే వరకు పోరాడాలి. చేసిన వాగ్దానాలు మరచి కనీస ప్రమాణాలు కూడా పాటించని అనీతిమాలిన నేతలను, రంగులు మార్చే ఫిరాయింపుదారులను వెనక్కు పిలిపించేందుకు వీలుగా రీ కాల్ హక్కును కూడా రాజ్యాంగంలో పొందుపరచాలి. ముడుపులు తీసుకోవడమేగాక నిబంధనల ఉల్లంఘన, ఆశ్రితపక్షపాతం కూడా నీతిబాహ్యతగా పరిగణించబడాలి. అవినీతి పరులను అనుమతించే పార్టీలను ప్రజలే దూరంగా వుంచాలి. దైనందిన జీవితంలో కూడా ఎక్కడికక్కడ అవినీతిని నిలదీయగల చైతన్యం అలవరుచుకోవాలి. తమ వరకు తాము కూడా అక్రమాలను ప్రోత్సహించకుండా నీతి వంతంగా నిలవాలి. అవినీతిని ఎన్నికల సమస్యగానో, తక్షణాంశంగానో చూడకుండా ఆవిధంగా ఒక దీర్ఘకాలిక జాడ్యంగా గుర్తించి మౌలిక పరిష్కార మార్గాలు అన్వేషించాలి.

-తె.ర.

ప్రజాశక్తి

కుల వ్యక్తీకరణ రెండు కోణాలు

సీతారాం ఏచూరి

మన దేశంలో సంక్షోభం తీవ్రతరమైన గత చరిత్రను దృష్టిలో వుంచుకొని యీనాడు వ్యక్తమవుతున్న కుల వ్యక్తీకరణ స్వభావాన్ని అర్థం చేసుకోవలసి వుంది. ఇది ద్విముఖ మైనది. స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి కాస్తో కూస్తో జరిగిన అభివృద్ధి ఫలితంగాను అదేవిధంగా సంక్షోభం తీవ్రతరమైన నేపథ్యంలోనూ సామాజిక అణచివేతకు కారణమవుతున్న పరిస్థితులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలన్న చైతన్యం ఒకవైపున అణగారిన కులాలలో పెరుగుతున్నది. ఇది సానుకూల అంశం. ఈ రకమైన చైతన్యం పెరగకుండా అణచివేతకూ, దోపిడీకి వ్యతిరేకంగా నికరమైన పోరాటం చేయడం సాధ్యపడదు. వర్తమాన సామాజిక ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో యీరకమైన జాగృతిని సమన్వయం చేసే ప్రయత్నంలో యీ చైతన్యాన్ని పెంపొందిస్తూ, దృఢతరం చేయవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఎంతైనా వున్నది. సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని, ఆధునిక కాలపు వర్గ దోపిడీకి వ్యతిరే కంగా జరిగే పోరాటాన్ని సమన్వయం చేయడంద్వారా మాత్రమే వ్యవ సాయ విప్లవ పోరాటం బలోపేతమై ముమ్ముందుకు గొనిపోబడుతుంది.

ప్రస్తుతకాలంలో వ్యక్త మౌతున్న కులవ్యక్తీకరణకు మరో కోణం కూడా వున్నది. అణగారిన కులాలలో పెరుగుతున్న చైతన్యాన్ని సంబంధిత కులం పరిధిలో బిగిం చడా నికి చేసే ప్రయత్నమిది. ఈనాడు సాగుతున్న ఉద్యమాల నాయకులు దీనిని ప్రోత్సహిస్తున్నారు. ఇంతకుముందు చర్చించిన నాయకుల దృక్పథంతో వీరి దృక్పథం ఎంత మాత్రం విభేదించదు. ఈ చైతన్యంపై దృష్టిని నిలిపిన నాయకులు ప్రస్తుతం ఉనికిలోవున్న వ్యవసాయ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన మౌలిక అంశాన్ని జారవిడువనప్పటికీ అలక్ష్యం చేస్తున్నారు. పునాదుల జోలికి పోకుండా ఉపరితలంలో మార్పుల కోసం మళ్ళీ యీ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలా చేయడంలో వారు దళితుల్లోనూ, వెనుకబడిన కులాల్లోనూ పెరుగుతున్న చైతన్యాన్ని విడదీసి, తమ రాజకీయాలకు ఓటు బ్యాంకుగా మారుస్తున్నారు. అంతేగాని సమస్యకు అసలైన పరిష్కారం కోసం వెదకటంలేదు.

సామాజిక అణచివేతకూ, వర్గదోపిడీకీ వ్యతిరేకంగా సాగే పోరాటాలను సమన్వయం చేయవలసిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉన్నది. వర్తమాన సామాజికార్థిక వ్యవస్థలో మార్పులు గొనిరావటానికీ, వ్యవసాయ విప్లవాన్ని తేవడానికి విస్తృతమైన వర్గ పోరాటాలు సాగాలి. ఇది యీనాటి అవసరం. నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, అదేవిధంగా సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో పీడిత ప్రజలను కదిలించడానికి ఎర్రజెండా చురుకుగా కదలాలి.

కుల ఉద్యమాల పరిమితులు

ఈరకమైన కుల నాయకులు తమ మద్దతుదారులకు చేసే విజ్ఞప్తులు ప్రస్తుత సామాజికార్థిక వ్యవస్థలో మార్పుల కోసం జరిగే సమిష్టి పోరాటాన్ని పటిష్టమొనర్చడానికి మాత్రం కాదు. అధికార పీఠానికి మీ వాడిని ఎన్నుకోండి అన్నదే వీరిచ్చే సందేశం. ఈనాటి సామాజికార్థిక విధానాలను పరిరక్షిస్తున్న ప్రస్తుత వ్యవస్థ పరిధిలోనే అధికారానికి రావటంద్వారా తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చునన్న భ్రమలను యీవిధంగా వ్యాప్తిచేస్తున్నారు. ఈ పద్ధతి నాయకుల అధికారలాలసను తీర్చడానికి ఉపయోగపడుతుంది. ప్రజల జీవన పరిస్థితి అట్టడుగుస్థాయిలోనే వుండిపోతుంది. బీహార్, యు.పి.లలో అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాల అనుభవం యిదే. పశ్చిమబెంగాల్‌లోని వామపక్ష ప్రభుత్వంవలె ప్రస్తుతమున్న భూసంస్కరణల చట్టాన్ని అమలుచేయడానికి వీటిలో ఏ ఒక్కటీ చొరవ చూపలేదు. సామాజిక అణచివేతకు గురవు తున్న వారిలో పెరుగు తున్న చైతన్యాన్ని స్వార్థానికుప యోగించుకోవడంద్వారా ప్రస్తుత సామాజికార్థిక వ్యవస్థ యొక్క దోపిడీని శాశ్వతం చేస్తున్నారు. వ్యవసాయక రంగంలో మార్పులకు బదు లుగా కుల వ్యవస్థను, దాని అణచివేతను శాశ్వతం చేసే ప్రస్తుత విధానాలనే నిలబెడుతున్నారు.

అణగారిన కులాలలో చెప్పుకోదగిన సంఖ్యలో ప్రజలు తాత్కాలికంగానైనా తమ నాయకుల పిలుపులకు ఎందుకు స్పందిస్తున్నారు? కుల కట్టుబాట్లు యిప్పటికీ బలంగా ఉన్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. అగ్రకులాలవారు అత్యాచారాలు సాగిస్తున్నప్పుడు వాటిని ప్రతిఘటించాలన్నా, అణగారిన ప్రజలను రక్షించాలన్నా వారికి సంఘటిత బలమొక్కటే మార్గంగా వున్నది. ప్రత్యేకించి దళితుల విషయంలో యీనాటికీ అనేక సందర్భాలలో యిది రుజువైంది. వారు ఒకచోటనే వుంటూ నిర్దిష్టమైన ప్రాంతాలలో నివాసాలేర్పరచుకుంటారు. బంధుత్వ సంబంధాలు, సామూహిక ఇబ్బందులు సంఘీభావం యొక్క సమిష్టి చైతన్యాన్ని పెంపొందిస్తాయి. అగ్రకులాలకు చెందినవారు తిరస్కార భావనతో వ్యాఖ్యానించినట్లుగా వారికి విద్య లేదా వినయం లోపించడంవల్ల వారు సమిష్టిగా కదలడంలేదు. తామెదుర్కొంటున్న అణచివేతను సాధ్యమైన మేర ప్రతిఘటించవలసిన అవసరంనుండి యీ సమిష్టితత్వం పుట్టుకొస్తున్నది.

అంతిమంగా తేలేదేమిటంటే అణగారిన ప్రజలలో చోటుచేసుకుంటున్న సామాజిక చైతన్యం ద్వంద్వత్వంతో కూడినదేమోనన్న రీతిలో ప్రస్తుతమున్న కుల వ్యక్తీకరణ యొక్క ద్వంద్వ స్వభావం తనంతట తాను వ్యక్తమౌతున్నది. ఆర్థిక పోరాటాల సమయంలో ఎర్రజెండా క్రింద నిలుచుని పోలీసుల పాశవిక అణచివేతను సాహసంతో ఎదుర్కొనే అణగారిన తరగతులు ఎన్నికలు వచ్చేసరికి సాంఘిక, బంధుత్వ, కుల సంబంధాలవైపుకు మొగ్గుచూపుతున్న అనుభవాలు కమ్యూనిస్టు ఉద్యమానికి ఉన్నాయి. సామాజిక చైతన్యంలో ద్యోతకమయ్యే యీ ద్వంద్వ ప్రవృత్తిని, స్వార్థపర శక్తులైన కుల నాయకులు తమ ఎన్నికల ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారు.

ఈక్రమంలో సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని ఆధునికకాలపు వర్గ దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటంనుండి

→

పెద్దాపురం పురపాలక సంఘం

తూర్పు గోదావరి జిల్లా

శ్రీ బి.అజయ్ కిషోర్
కమీషనరు

శ్రీమతి బచ్చు శ్రీదేవి
చైర్ పర్సన్

శ్రీ కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు -వైస్ చైర్మన్

శ్రీ కె.సూర్యచంద్రరావు - మేనేజర్

శ్రీ ఆర్.వి. రమణ - అసిస్టెంట్ ఇంజనీర్

శ్రీ టి.వి.రమణమూర్తి - టి.పి.ఎస్.

కౌన్సిలర్లు

1. శ్రీ చక్కిడాల నాగేశ్వరరావు
1వ వార్డు
2. శ్రీమతి ఆకుల సత్యవతి
2వ వార్డు
3. శ్రీమతి పులి తేజస్వి
3వ వార్డు
4. శ్రీ మహమ్మదు అన్వర్
4వ వార్డు
5. శ్రీ పూలంశెట్టి సత్తిబాబు
5వ వార్డు
6. శ్రీ దార్ల బ్రహ్మాజీ
6వ వార్డు
7. శ్రీ గోలి కొండలరావు
7వ వార్డు
8. శ్రీ పైల పైడియ్య
8వ వార్డు
9. శ్రీమతి గంటి శాంతకుమారి
9వ వార్డు
10. శ్రీ కొయ్యాన రాజు
10వ వార్డు
11. శ్రీ కందుల వెంకటాచలం
11వ వార్డు
12. శ్రీ యాసలపు సూర్యారావు
12వ వార్డు
13. శ్రీమతి మేకా అనంతలక్ష్మి
13వ వార్డు
14. శ్రీ కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు
14వ వార్డు (వైస్ చైర్మన్)
15. శ్రీమతి వనమాల సత్యవేణి
15వ వార్డు
16. శ్రీ శలా కృష్ణమూర్తి
16వ వార్డు
17. శ్రీ ఆకుల బూరయ్య
17వ వార్డు
18. శ్రీమతి గుమ్మడి సూర్యకుమారి
18వ వార్డు
19. శ్రీ ముప్పన సోమరాజు
19వ వార్డు
20. శ్రీమతి గొల్లా నాగాయమ్మ
2వ వార్డు
21. శ్రీ ధరణికోట సత్తిబాబు
21వ వార్డు
22. శ్రీ భూసారి తాతారావు
22వ వార్డు
23. శ్రీ సిరికి సూర్యనారాయణ
23వ వార్డు
24. శ్రీమతి కడగల మంగమ్మ
24వ వార్డు

ఎక్స్ అఫీషియో సభ్యులు

శ్రీ బొడ్డు భాస్కర రామారావు
పెద్దాపురం, ఎం.ఎల్.ఎ.

కో- ఆప్టెడ్ సభ్యులు

1. శ్రీ తోట కామరాజు
2. శ్రీ జట్లా యల్లారయ్య

మైనారిటీ సభ్యుడు

1. శ్రీ మహమ్మద్ లాయక్ ఆలీ

అభివృద్ధి పనులు

1. జన్మభూమిలో 38 లక్షల రూపాయలతో 71 పనులు పూర్తి
2. మంచినీటి సరఫరా నిమిత్తం - రు. 9 లక్షల వ్యయంతో 15,23,19 వార్డుల్లో మంచినీటి బోర్లు నిర్మాణం
3. ఎత్తుప్రదేశాలకు మంచినీటి సరఫరా నిమిత్తం రు. 15 లక్షలతో నిర్మాణ పనులు సిద్ధం
4. ప్రజలందరికీ గోదావరి నీటి సరఫరాకు రు. 3 కోట్లతో ప్రతిపాదనలు పూర్తి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలతో



ఇమ్మానుయేల్ హాస్పటల్ - కొండల అగ్రహారం

మాకవరపాలెం మండలం - విశాఖపట్నం జిల్లా

ఫోన్ (H)32236, (R) 32231 STD 08924

విడదీయాలని కుల నాయకులు కోరుతున్నారు. ఈనాటి సామాజికార్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజల ఐక్యతను పటిష్టమొనరించడానికి బదులుగా యీ రెండు పోరాటాలను విడదీయడంద్వారా సమైక్యతను బలహీనపరుస్తున్నారు.

వ్యవసాయ విప్లవ పోరాటం

సామాజిక అణచివేతకూ, వర్గదోపిడీకీ వ్యతిరేకంగా సాగే పోరాటాలను సమన్వయం చేయవలసిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉన్నది. వర్తమాన సామాజికార్థిక వ్యవస్థలో మార్పులు గొనిరావటానికీ, వ్యవసాయ విప్లవాన్ని తేవడానికి విస్తృతమైన వర్గ పోరాటాలు సాగాలి. ఇది యీనాటి అవసరం. నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, అదేవిధంగా సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో పీడిత ప్రజలను కదిలించడానికి ఎర్రజెండా చురుకుగా కదలాలి.

ఈరకమైన సమన్వయం కోసం కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నందునే వివిధ కుల నాయకులు మనపైన విషం గ్రక్కుతున్నారు. ఈరకమైన సమన్వయాన్ని సాధించగలిగినప్పుడు అతి హేయమైన రాజకీయ బేరసారాలకుగానీ, దోపిడీకి గురవుతున్న కులాల పేరుతో నాయకులు పన్నే కుయుక్తులకుగానీ (ఈనాడు యు.పి.లో వలె) ఎంతమాత్రం స్థానముండదు. కనుకనే కమ్యూనిస్టులపైనా ప్రత్యేకించి మార్క్సిస్టుపార్టీపైనా కాన్షీరామ్ అసంగత విమర్శలు చేస్తున్నారు.

దళితులకు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు వుండటాన్ని కమ్యూనిస్టు ఉద్యమం సమర్థిస్తూనే, అదే సమయంలో యిది ఎంతమాత్రం తుది పరిష్కారం కాదని నిరంతరం నొక్కి చెపుతున్నది. రిజర్వేషన్లు ఉన్నప్పటికీ యీ తరగతుల ప్రజలలో చెప్పుకోదగిన మార్పు రాలేదని గణాంక వివరాలు నిరూపిస్తున్నాయి.

అణగారిన ప్రజల పరిస్థితిని మెరుగుపరచడానికి సమూల ఆర్థిక సంస్కరణల ఆవశ్యకతను గురించి అన్ని కులాల నాయకులూ ఎలుగెత్తి చాటుతున్నప్పటికీ వ్యవసాయ విప్లవం లేకుండా గత సామాజిక పాపాలకు మూల్యం చెల్లిస్తున్న యీ అణగారిన తరగతులకు నిజమైన విమోచన సాధ్యంకాదని స్పష్టమైంది.

-1997 సుందరయ్య స్మారకోపన్యాసం నుండి

తిరుగుబాటు బావుటా ఎగుర వేసిన 'తెర్నేకల్లు'

స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం తెగించి పోరాడారు. రాయలసీమ ప్రాంత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో పత్తికొండ నియోజకవర్గంలోని తెర్నేకల్లు గ్రామానికి ఓ విశిష్టత ఉంది. బ్రిటిష్ వారి విధానాలను నిరసిస్తూ పన్నులు కట్టబోమంటూ తిరుగుబాటు బావుటా ఎగురవేసి ప్రాణాలు సైతం లెక్క చేయని వీరులుగా చరిత్ర కెక్కారు తెర్నేకల్లు గ్రామ ప్రజలు. కర్నూలు జిల్లా చరిత్రలో బ్రిటిష్ సైన్యాలను ఎదిరించిన మొట్టమొదటి గ్రామంగా తెర్నేకల్లు చరిత్రకెక్కింది. దేశ స్వాతంత్ర్యం కొరకు ఎందరో మహానుభావులు తమ కాయశక్తులా శ్రమించి, బ్రిటిష్ వారి తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి పోరాడారు. అప్పట్లో సర్ థామస్ మన్రో రాయలసీమ ప్రాంతానికి అధికారిగా వుండేవాడు. ఆ రోజుల్లో ఆదోనిని ముఖ్య పట్టణంగా చేసుకుని రాజకీయ, వ్యాపార కార్యకలాపాలను సాగిస్తూ పాళెగాళ్ళు స్వతంత్ర రాజులుగా వ్యవహరిస్తుండేవారు. ఆనాడు ప్రత్తికొండ, కోటకొండ, దేవనకొండ, కప్పట్రాళ్ళ, మద్దికేరు గ్రామాలను పంచపాళెంగా వ్యవహరించేవారు. ఇందులో కోటకొండ పాళెగాళ్ళ అధికారం క్రింద తెర్నేకల్లు గ్రామం వుండేది. జమాబందీకి రావాల్సిందిగా అన్ని గ్రామాల రెడ్డి, కరణాలకు సర్ థామస్‌మన్రో ఆదేశాలు పంపారు. గ్రామాధికారులకు ఈ ఆదేశాలు తెలియ చేసేందుకు శ్రీనివాసరావు అనే గుమస్తాను తెర్నేకల్లుకు పంపారు. అయితే తమ గ్రామం విషయంలో బ్రిటిష్ వారు జోక్యం చేసుకోవడం సమంజసం కాదని, పన్నులు అధికంగా కట్టే ప్రసక్తి లేదని గ్రామ ప్రముఖుడైన ముత్తుకూరు గౌడప్ప ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు శ్రీనివాసరావు వద్దకు వెళ్ళి నిర్భయంగా ప్రకటించారు. అదే సమయంలో తెర్నేకల్లు గ్రామ ప్రజలకు శత్రువులైన గంజిహళ్ళి సుంకిరెడ్డి, పెసలదిన్నె నారప్ప, బైలుప్పల రామిరెడ్డి, శ్రీనివాసరావు వద్ద వున్నారు. ముత్తుకూరి గౌడప్ప తదితరులు పన్నులు కట్టేందుకు నిరాకరిస్తూ బ్రిటిష్ వారి విధానాలను వ్యతిరేకించారని గమనించి, 'ఇది మొఘలు దర్బారు కాదు, బ్రిటిష్ రాజ్యమ'ని సంజిహళ్ళ సుంకిరెడ్డి తదితరులు తెర్నేకల్లు గ్రామ నాయకులను హేళనచేస్తూ నానా దుర్భాషలాడారు. దీంతో గౌడప్ప ఆగ్రహం చెంది తన అనుచరులతో కలిసి శత్రువులైన సుంకిరెడ్డి, నారప్ప, రామిరెడ్డి తదితరులపై ఆయుధాలతో దాడి చేసి దారుణంగా నరికి పోగులేశారు. ఈస్టిండియా కంపెనీ క్లర్క్ అయిన శ్రీనివాసరావు గాయాలతో తప్పించుకోవడం జరిగింది. శ్రీనివాసరావు జరిగిన విషయం బ్రిటిష్ వారితో చెప్పడం జరిగింది. బ్రిటిష్ వారు దాడికి పాల్పడతారని గ్రహించిన తెర్నేకల్లు గ్రామ ప్రజలు ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. గ్రామ ద్వారాలన్ని మరమ్మతులు చేసుకొని పటిష్టపర్చుకున్నారు. మూలపడిన ఆయుధాలను బయటకు తీసి సానపెట్టి రేయింబవళ్ళు కాపలా కాశారు. వారు అనుమానించినట్లుగానే శ్రీనివాసరావు ఆదోనికి వెళ్ళి బ్రిటిష్ అధికారులకు జరిగిన విషయం వివరించడం జరిగింది.

వెంటనే బ్రిటిష్ సైన్యాధికారి ఠాకరే పెద్ద సైన్యంతో తెర్నేకల్లు బయలుదేరాడు. కదివెళ్ళ గ్రామం వద్ద సైన్యాన్ని వుంచి ఒంటరిగా గుర్రంపై తెర్నేకల్లు వెళ్ళి గ్రామ సింహద్వారం వద్ద నిలబడి గ్రామాధికారులను పిలిపించుకుని, వెంటనే ఆదోనికి వెళ్ళి పన్నులు చెల్లించాలని, లేనిపక్షంలో గ్రామాన్ని ధ్వంసం చేస్తామని హెచ్చరించాడు. అలాగే పన్నులు కడతామని గ్రామాధికారులు లోపలికి వెళ్ళి వెంటనే గ్రామ ద్వారాలను మూసివేశారు. దీంతో ఠాకరే తాను మోసపోయిన సంగతి గ్రహించి ఆగ్రహంతో వెనుదిరిగి తన సైన్యాన్ని తీసుకుని రావడం జరిగింది. తెర్నేకల్లు గోడలను పడగొట్టేందుకు ఫిరంగుల ప్రయోగించడం జరిగింది. గ్రామస్థుల వద్ద మందుగుండు సామగ్రి లేకపోవడంతో బ్రిటిష్ సైన్యాలపై రాళ్ళ వర్షం కురిపించడం జరిగింది. హోరాహోరీగా యుద్ధం జరిగింది. గ్రామ కోటగోడలను బ్రిటిష్ వారు ఛేదించలేకపోయారు. చివరకు సంధి ప్రయత్నాలు చేశారు కాని అవి ఫలించలేదు. ఈ తరుణంలోనే గ్రామానికి శత్రువులైన పెసలదిన్నె వారు గ్రామ ఉత్తర ద్వారం బలహీనంగా వుందని బ్రిటిష్ వారికి చెప్పడంతో వెంటనే ఠాకరే అటువైపు వెళ్ళి ఫిరంగులతో ఆ ద్వారాన్ని కూలగొట్టి సైన్యంతో గ్రామంలో ప్రవేశించి దొరికినవారిని దొరికినట్లు హతమార్చారు. గ్రామ రెడ్డి, కరణాలను, ముత్తుకూరి గౌడప్పను ఊరు వాకిట ఉరి తీయించారు. గ్రామమంతా అట్టుడికి పోయింది. బ్రిటిష్ వారి అవమానాలను భరించలేక ద్వారం ప్రక్కనే వున్న గడ్డెన్న బావిలో దూకి పలువురు మహిళలు ఆత్మహుతి చేసుకోవడం జరిగింది. నేటికీ ఆ బావి వుంది.

– 'ప్రజాశక్తి' విలేకరి, మంత్రాలయం.

స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

చెరువుమాధారం, నెలకొండపల్లి మండలం ఖమ్మం జిల్లా, రిజిష్టర్ నెంబర్. 1156 టి.ఐ.

మహేశ్వరపు శంకర్

అధ్యక్షులు

ఆర్. శ్రీధర్‌రావు

కార్యదర్శి

అధ్యక్షులు: మహేశ్వరపు శంకర్, వైస్ ప్రెసిడెంట్: భూక్యా ఏశ్యా, కార్యదర్శి ఆర్. శ్రీధర్‌రావు, సొసైటీ డైరెక్టర్లు: భూక్యా శ్రీనివాసరావు, తేజావత్ కోటేశ్వరరావు, జి. శ్రీనివాసరావు, వి. లక్ష్మయ్య, చౌడం లక్ష్మి ఎస్. ధానయ్య, ఎన్. లక్ష్మమ్మ బి. తిరుపతయ్య, ఎన్. గోవిందరెడ్డి, టి. ధనమూర్తి, వై. కోటయ్య,

అభివృద్ధి కార్యక్రమాలు: 1997-98 సంవత్సరానికి ఋణవసూల్లు 90 శాతం, ఎస్.ఎ.ఓ.లోను 971 మంది సభ్యులకు 41 లక్ష 50 వేల రూపాయలు, ఎల్.టి లోను 221 మంది సభ్యులకు 13 లక్షల 35 వేల 286 రూపాయలు, సభ్యుల వాటా ధనం: 5.31 లక్షలు

సిబ్బంది : ఎస్. కోటయ్య అదనపు సెక్రటరీ, ఎన్. బ్రహ్మారెడ్డి గుమస్తా, భూక్యా భగియా అటెండర్.

స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

చెన్నారం, నెలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా,

రిజిష్టర్ నం, 202 టి.ఐ.

అధ్యక్షులు: వందనం. నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్: జె. సత్యనారాయణ, డైరెక్టర్లు : టి. వెంకయ్య, ఎం. బుచ్చయ్య, పి. వెంకటేశ్వర్లు, ఎం. వెంకటేశ్వర రావు, ఎ. లక్ష్మీనారాయణ, టి. వెంకన్న, బి. చిన లచ్చయ్య, ఎస్.కె. మదార్ సహెబ్. ఆర్. పుల్లయ్య బి. లక్ష్మి, ఎన్. ముత్తమ్మ

అభివృద్ధి కార్యక్రమాలు: ఎస్.ఎ.ఒ. లోను 465 మంది సభ్యులకుగాను 62 లక్షల 50 వేలుఎల్.టి. లోను 120 మంది సభ్యులకు 22 లక్షలు వాటా ధనం 8 లక్షల 40 వేలు వసూళ్ళు 100 శాతం

సిబ్బంది: సెక్రటరీగా పి. అరుణాచలం, అదనపు సెక్రటరీ: ఎన్. నాగేశ్వరరావు, గుమస్తా బి. కోటేశ్వ రరావు

స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

గ్రామపంచాయతీ మోటాపురం

నేలకొండపల్లి మండలం ఖమ్మం జిల్లా,

సర్పంచు: భూక్యా రామకోటి

ఎం.పి.టి.సి.: పప్పుల జయ (చెన్నారం మోటాపురం)

వార్డు మెంబరులు : డి. బాబు, ఎన్. సరస్వతి, ఆర్. అంజయ్య. బి. ఆదెమ్మ, పెద్దినేని వెంకటయ్య, ఇ. రంగయ్య, జె. భారతి, డి. నాగేశ్వరరావు, భూక్యా వెంకటరాములు.

అభివృద్ధి కార్యక్రమాలు: రోడ్లను మరమ్మత్తులుచేసే డ్రైనేజి లు నిర్మించుట, ఎం.ఎల్.ఎ నిధులనుండి రక్షిత మంచినీటి స్కీము నిర్మించి జన్మభూమిలో ఈ స్కీమును 14 వందల మీటర్ల పైపుల ద్వారా విశాల పర్చుట. స్వయం ఉపాధి హామీ పథకం ద్వారా స్కూల్ బిల్డింగు నిర్మాణం చేసి మొక్కలు నాటుట.

స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

గ్రామపంచాయతీ గువ్వలగూడెం

నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా

సర్పంచ్: కొలిగపల్లి నర్సయ్య ఎం.పి.టి.సి.: వంగూరి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్: తాళ్ళూరి వెంకటేశ్వర్లు

వార్డు మెంబర్లు: బి. సీతారావమ్మ ఎ. నర్సయ్య ఎస్.కె. జానీమియా, ఎం. శ్రీను, టి. వెంకటేశ్వర్లు, ఆర్. రామకోటమ్మ ఎం. ఇందిరా, కె. నాగయ్య, వి. వెంకయ్య

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు : రోడ్ల మరమ్మత్తులు డ్రైనేజి నిర్మాణం, ఎం.ఎల్.ఎ నిధులనుండి రక్షిత మంచినీటి పథకం పూర్తి చేయుట మరియు చెరువు కట్ట నిర్మాణం పనులు పూర్తిచేయుట.

299

భారత జాతీయ పతాక రూపశిల్పి

పింగళి వెంకయ్య

శ్రీ వెంకయ్యగారు 1878వ సంవత్సరం చల్లపల్లికి సమీపానగల యార్లగడ్డలో ఆగస్ట్ 2వ తేదీన జన్మించారు. 1890 నాటికే లోయర్ సెకండరీ పరీక్షలో ఉత్తీర్ణులై బందరు వచ్చి హిందూ హైస్కూల్‌లో ఉన్నత విద్యాభ్యాసం చేశారు.ఆయన తన 19వ ఏటనే బొంబాయి వెళ్ళి అక్కడ యుద్ధంలో చేరి ఆఫ్రికాకు వెళ్ళారు. ఆఫ్రికాలో జరుగుతున్న బోయరు యుద్ధంలో పాల్గొన్నారు. ఆఫ్రికాలో చాలాభాగం తిరిగి, 16 మాసాలు అక్కడ గడిపి భారతదేశానికి తిరిగివచ్చారు. బోయరు యుద్ధంలో పాల్గొనడం ఆఫ్రికా సంచారంవల్ల తానూ ఒక స్వతంత్ర ప్యారుణ్ణి కావాలనే కోరిక కల్గింది వెంకయ్యగారికి, భారతదేశానికి తిరిగివస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్‌లను కూడా చూసివచ్చారు. సిలోను వెళ్ళి కొలంబోలోని సిటీ కళాశాలలో చేరి రాజకీయ ఆర్థికశాస్త్రం (పొలిటికల్ ఎకనామిక్స్) అభిమాన విషయంగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణులైనారు. 1906లో భారతదేశానికి తిరిగివచ్చి బెంగుళూరు-మద్రాస్ లైన్‌లో రైల్వే గార్డ్‌గా చేరి కొంతకాలం పనిచేశారు.

భారతజాతి పితామహుడు శ్రీ దాదాభాయి నౌరోజీ అధ్యక్షతన 22వ అఖిలభారత కాంగ్రెస్ మహాసభ కలకత్తాలో సమావేశమౌతున్నట్లుగా విని కలకత్తాకు వెళ్ళి ఆ మహాసభలో పాల్గొన్నారు. విషయ నిర్ణయసభలో సభ్యులుగా ఎన్నికైనారు. తత్ఫలితంగా సభల్లో పాల్గొంటూ భారత జాతీయ మహాసభలో సభ్యులుగా పరిగణింపబడ్డారు. దాదాపు5 సంవత్సరాలు ఉత్తర హిందూస్థానంలో రావల్పిండి, ఢిల్లీ, కాశీ, అలహాబాద్‌లలో వసతిని ఏర్పర్చుకొని అనేక విషయాలను అవగాహన చేసుకొని విప్లవవాదులతో సంబంధాలను పెట్టుకొన్నారు. 1907 నుండి 1910 వరకు మునగాలలో ఉండి ఆ వ్యవసాయ పరగణాల పద్ధతులు - భూమి స్వభావం పరిశీలన చేశారు. మునగాలలో ఉండగానే భారతదేశానికి యూనియన్ జాక్ పతాకంగా నుండుట ఏమిటి? బ్రిటిష్ పాలన క్రింద భారతీయులున్ననూ, వీరికి ప్రత్యేక పతాకం ఉండవలెననే" సంకల్పంతో ఆయన తీవ్ర ఆలోచనలో పడ్డారు. దీనికి కారణం కలకత్తా భారత జాతీయ మహాజనసభలో పతాక ప్రతిష్ట యూనియన్ జాక్‌తోనే జరగటం వల్ల అప్పటినుండి వెంకయ్యగారికి ఈ విషయం తలలోనే మెదులుతుండడం, ఆనాటి నుండి పతాక విషయాల పరిశోధనలు చేయడం ప్రారంభించారు. బందరు - చల్లపల్లి రోడ్డు మీద మాజేరు ప్రాంతంలో స్వేచ్ఛాపురమనే వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించారు. వ్యవసాయ పరిశోధనలు - పద్ధతులు- అవలంభనలలో శ్రీ వెంకయ్యగారికి ప్రత్యేకశైలి కలదు. పాశ్చాత్య దేశాలవారు కూడా ఆయన సలహామేర వ్యవసాయం చేసేవారు. బ్రిటిష్‌వారు వెంకయ్యగారికి "రాయల్ అగ్రికల్చరల్ సొసైటీ"లో సభ్యత్వం ఇచ్చి గౌరవించారు. వెంకయ్యగారు బందరు జాతీయ కళాశాలనందు అధ్యాపకులుగా పనిచేశారు. విద్యార్థులకు వెంకయ్యగారు సైనిక శిక్షణనిస్తూ స్వాతంత్ర్య సమరయోధులుగా తర్ఫీదు చేశారు. నేటి ఎన్.సి.సి. ఉద్యమాన్ని వెంకయ్యగారు అర్ధశతాబ్దికి ముందే అమలు చేశారు. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అని ఒక గ్రంథాన్ని రచించి అందులో 30 రకాల పతాకాలను శిల్పించారు. అందులో ఒకటిగా నేట మన జాతీయ పతాకమైన త్రివర్ణ పతాకం కూడా యిమిడి ఉంది. ఈ గ్రంథ ప్రచురణలో వెంకయ్యగారికి ఒక స్థిరమైన ప్రతిష్ట లభించింది. భారత జాతీయ మహాసభ వారు కూడా "భారత జాతీయ పతాక" సమస్యను పూర్తిగా వీరికే అప్పగించారు. అప్పట్లో ఎచ్చట ఏ ఉపన్యాసం, ఏ మహాసభ జరిగినను వీరి ఉపన్యాసం 'భారత జాతీయ పతాకం'ను గూర్చి నిర్దేశించబడి ఉండేది.

అలాగే వెంకయ్యగారి దేశ పర్యటన వల్ల జాతీయతత్వం పూర్తిగా తమలో జీర్ణింపచేసుకున్నారు. అదేవిధంగా స్వదేశీవస్తు పునర్నిర్మాణోద్యమం కూడా లేవదీశారు. తద్వారా అఖిలభారత జాతీయ కాంగ్రెస్ నాయకులలో అతి ముఖ్యులుగా పరిగణింపబడ్డారు. 1921లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ బెజవాడలో సమావేశమైనప్పుడు మహాత్మాగాంధీ శ్రీ వెంకయ్యగార్ని ఆహ్వానించి ఒక జాతీయ పతాకాన్ని చిత్రించి యిమ్మని కోరారు. మూడు గంటలలో ఆంధ్ర జాతీయ కళాశాల చిత్రకారులు శ్రీ వీరంకి వెంకటశాస్త్రిగారి సహాయంతో రంగులు వేయించి నేటి త్రివర్ణ పతాకాన్ని తయారు చేయించి మహాత్మాగాంధీగారికి సమర్పించారు. గాంధీగారు వెంకయ్యకి తర్వాత రాబోవు భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలో ప్రవేశపెట్టి చర్చించి, తీర్మానిస్తామని చెప్పి నమూనా పతాకాన్ని తీసుకెళ్ళారు. తదుపరి ఆ ప్రకారమే తీర్మానించింది. 1921 ఏప్రిల్ 13వ తేదీన "యంగ్ ఇండియా" పత్రికలో గాంధీజీ "మన జాతీయ పతాకం" అను శీర్షికలో యిట్లు వ్రాసి ప్రచురించారు. "ఏకైక జాతీయ పతాకం కోసం తమ సర్వస్వం త్యాగం చేయడానికి సంసిద్ధులైవుండాలన్న విషయాన్ని మనం విస్మరించకుండా ఉండడం ఎంతో అవసరం. మచిలీపట్నంకు చెందిన ఆంధ్ర జాతీయ కళాశాలలోని శ్రీ పింగళి వెంకయ్యగారు లోగడ కొన్ని సంవత్సరాలుగా యితర దేశాల పతాకాలను వర్ణిస్తూ భారత జాతీయ పతాకానికి నమూనాలను ఇస్తూ ఒక చిన్న పుస్తకాన్ని భారత ప్రజలకందజేశారు. గడిచిన 4 సంవత్సరాలుగా శ్రీ వెంకయ్యగారు భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ప్రతి సమావేశంలోనూ జాతీయ పతాకాన్ని గూర్చి అత్యంతోత్సాహంతో, దీక్షతో నలిపే కృషిని నేను ఎప్పుడూ కొనియాడుతున్నాను. బెజవాడలో శ్రీ వెంకయ్యగారిని ఎరుపు, ఆకుపచ్చ రంగులు గలిగి మధ్యరాట్నం చిహ్నంగా గల పతాకాన్ని చిత్రించి యిమ్మని అడిగాను. వారి అకుంఠితోత్సాహ ఫలితంగా మూడు గంటలలో నేనొక పతాకాన్ని పొందగలిగాను. సత్యాహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన తెలుపు రంగు కూడా ఉండాలని తర్వాత అభిప్రాయపడి దాన్ని కూడా అందులో చేర్పించాను. ఎరుపురంగు హిందువులకు, ఆకుపచ్చ మహ్మదీయులకు, తెలుపు ఇతర మతాలవారికి ప్రాతినిధ్యం వహిస్తుందని అభిప్రాయపడ్డాము. ఈ త్రివర్ణ పతాకమే భారత జాతీయ పతాకంగా రూపొందిందని చెప్పారు. ఈ పతాకాన్నే భారతదేశం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1947 జూలై 22వ తేదీన భారత రాజ్యాంగ సభలో అంగీకరిస్తూ రాట్నంనకు బదులుగా అశోకచక్రాన్ని చేర్చి స్వీకరించారు.

ప్రజాశక్తి

300

శ్రీమతి బర్రే శుభలక్ష్మీ రత్నం డిగ్రీ కళాశాల

(ఆంధ్రా యూనివర్శిటీ అనుబంధ కళాశాల)

రంపచోడవరం-533288; ఫోన్స్: (08864) 3483, 3593, 3545

ఆఫర్ చేయు కోర్సులు

బి.ఎస్.సి.	బి.ఎ.
1. మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ,	1. హిస్టరీ, ఎకనామిక్స్ పొలిటిక్స్,
2. మేథమేటిక్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్,	2. ఎకనామిక్స్, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్, ఇండస్ట్రీయల్ రిలేషన్స్,
3. మేథమేటిక్స్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్,	3. పొలిటిక్స్, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ,
4. బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ,	4. హిస్టరీ, ఆంత్రోపాలజీ, తెలుగు, మరియు.
5. కెమిస్ట్రీ, జువాలజీ, ఫిషరీస్,	బి.కాం.
6. కెమిస్ట్రీ, బోటనీ, బయో కెమిస్ట్రీ	



పై కోర్సులకు ఎటువంటి డొనేషన్లులేవు.

బీద విద్యార్థులకు ఫీజులలో రాయితీ

ఎస్.సి.., ఎస్.టి., బి.సి.., విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్ సౌకర్యం.



స్వాతంత్ర్య ప్రకటన వార్తను మొదటిగా చదివిన న్యూస్‌రీడర్

పరాయి పాలన నుంచి మన శానికి విముక్తి లభించిన 1947 ఆగస్టు 14 ాత్రి చాలా కొద్దిమంది మాత్రమే నిద్రపోయివుంటారు. ఆ రాత్రి దేశమంతా పండుగ వాతావరణం అలుముకుంది. వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రజలంతా కేరింతలతో ఆనందడోలికల్లో తేలుతూ ఉత్సవాలు చేసుకున్నారు. కుల, మత, జాతి. భాషాభేదాలతో నిమిత్తం లేకుండా భారతీయులంతా కలిసి నృత్యాలు చేశారు. బానిస సంకెళ్ళ నుంచి విముక్తి లభించినందుకు అందరూ సంతోషంతో స్వాతంత్ర్య సంరంభాలు దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. అయితే దేశ విభజన మత కలహాలకు దారితీసింది.

ఆ అర్థరాత్రి ఓ తమిళ యువకుడు స్వాతంత్ర్య ప్రకటనను ప్రజానీకానికి తెలవడానికి ఢిల్లీ రేడియోస్టేషన్‌లో సిద్ధంగా వున్నాడు. ఆ యువకుని వయస్సు ఇరవయ్యారు సంవత్సరాలు మాత్రమే. రేడియోలో ప్రత్యక్షంగా ప్రసారమౌతోన్న జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసాన్ని చాలా శ్రద్ధగా వింటున్నాడు. కొద్ది నిమిషాల్లో రేడియోలో చదవవలసిన వార్తలకు సంబంధించి వివరాలు తయారు చేసుకుంటున్నాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన విషయాన్ని ఆల్ ఇండియా రేడియో ద్వారా లోకానికి తెలియపర్చిన వ్యక్తి ఈ యువకుడే. దేశ స్వాతంత్ర్యానికి చెందిన వార్తను చదివేటప్పుడు తన రోమాలు నిక్కబొడుచుకున్నాయని, ఆనందభాష్పాలు తన కళ్ళల్లో చెమర్చాయని ఆయన వివరించారు.

ఆ యువకుడు ఆల్ ఇండియా రేడియోలో బాధ్యతలు స్వీకరించి అప్పటికి కొద్దిరోజులే అయ్యింది. ఆగ్నేయాసియాలోని తమిళ శ్రోతలకోసం వార్తలు తయారుచేసి చదవటం, స్వాతంత్ర్య పోరాటాలకు సంబంధించిన ప్రోగ్రాములు రూపొందించి తమిళ ప్రజల్ని చైతన్యవంతులు గావించటం అతని బాధ్యతలుగా ఉండేవి.

స్వాతంత్ర్యం రావడానికి వారం క్రిందట ఢిల్లీలోని లోడికాలనీలో వున్న తన ఇంటి కిటికీ నుంచి రోడ్డుపై చూస్తున్నప్పుడు పరుగెత్తుకొస్తున్న పెద్ద గుంపు కనపడినట్లు, నడివయస్కురాలైన ఒక స్త్రీ వెంట ఆ గుంపు పరిగెత్తుకొస్తోందని ఆయన తెలిపారు. వారికి అందకుండా తప్పించుకోవటానికి ఆమె మరింత వేగంగా పరుగెడుతోంది. చిట్ట చివరికి ఆమె ఆ గుంపుకు చిక్కి చంపబడింది. ఆనాటి కాలంలో జరిగిన ఇటువంటి ఘోర దురంతాల నేకం తోటి ఉద్యోగులు, స్నేహితుల ద్వారా ఈ యువకుడు విన్నాడు. లూటీలు, దహనాలు, అత్యాచారాల వంటి సంఘటనలు ప్రతినిత్యం ఆనాటి పత్రికలు ప్రచురించేవి. ఇటువంటి ఘోర సంఘటనలకు అతను ప్రత్యక్ష సాక్షిగా కూడా ఉన్నాడు. ఆనాటి ఘోర దురంతాలు యాభై సంవత్సరాల తరువాత కూడా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఆనాటి ఆ యువకుడి పేరు పూర్ణం విశ్వనాథన్, స్వాతంత్ర్య కాలం నాటి తన జ్ఞాపకాలను ఆయన నెమరువేసుకున్నారు.

ఆ రోజుల్లో గాంధీ టోపీ ధరించి ఎవరైనా ఎదురైతే యాదృచ్ఛికంగా లేచి నిలబడి ఆయనకు నమస్కరించేవారమని ఆయన వివరించారు. నియమబద్ధమైన జీవితం గడిపేవారికి ఆనాటి కాలంలో గాంధీ టోపీ చిహ్నంగా ఉండేదని తెలిపారు. ఇవన్నీ గత కాలపు గుర్తులుగా మిగిలిపోయినట్లు ఆయన చెప్పారు. తాను రూపొందించి ప్రసారం చేసిన కార్యక్రమాల్లో సాంఘిక వ్యత్యాసాలకు గల కారణాలను వివరించినట్లు, స్వాతంత్ర్య పోరాటాలను గూర్చి తెలిపినట్లు ఆయన వివరించారు. దేశవిభజన విషయాన్ని వెల్లడించే సందర్భంలో తాననుభవించిన మానసిక సంఘర్షణను మాటల్లో చెప్పలేనని ఆయన అన్నారు. ప్రస్తుతం విశ్వనాథన్ చెన్నైలో నివసిస్తున్నారు. ఢిల్లీలో ఉండగా ఆయన జ్ఞాపకాలన్నీ బిర్లాహౌస్ చుట్టూ ప్రతిధ్వనిస్తుంటాయి. సూర్యోదయంకాకముందే ఆయన వార్తలను చదవవలసివచ్చేది. అందుకే ఆయన తెల్లవారకముందే ఇంటినుంచి బయలుదేరేవారు.

గాంధీజీ రాజధానిలో ఉన్నప్పుడు ఆయన మొదటిగా బిర్లాహౌస్‌ను సందర్శించేవాడు. గతం రోజు సాయంత్రం గాంధీజీ చేసిన ఉపన్యాసం కాపీని ఆయన కార్యదర్శి విశ్వనాథన్‌కు అందజేసేవారు. ఆ ఉపన్యాసాన్ని విశ్వనాథన్ సంక్షిప్తంగా తమిళంలోకి అనువదించి వార్తలు చదివేవారు.

ఆగస్టు 15 స్వాతంత్ర్యం ప్రకటన సందర్భంగా ఉత్సవాలు జరగటం తనకిష్టంలేదంటూ గాంధీజీ రాజధాని విడిచి బీహార్‌లో కొఖాల్‌కి వెళ్ళినప్పుడు మాత్రం విశ్వనాథన్ దినచర్యకు భంగం వాటిల్లింది. మతకలహాలు సృష్టించే విధంగా స్వాతంత్ర్య ప్రకటన చేయాలన్న మౌంట్ బాటన్ ఆలోచనలను గాంధీజీ తీవ్రంగా వ్యతిరేకించారు.

జనవరి 30న గాంధీ మహాత్ముని హత్య వార్త విని తాను దిగ్భ్రాంతి చెందినట్లు విశ్వనాథన్ తెలిపారు. మరుక్షణం బిర్లా హౌస్‌కు వెళ్ళినట్లు, ఉదయం 6 గంటలకు ముందే తాను అక్కడకు చేరినట్లు ఆయన వివరించారు. అప్పటికే పెద్దగుంపుగా అక్కడికి చేరి రోదిస్తున్నారు. నెహ్రూగేటును పట్టుకొని విషాదవదనంతో కనపడ్డారు. కోపాగ్నితో ఊగిపోతున్న ప్రజల్ని శాంతివహించవలసిందిగా రెండు చేతులెత్తి ఆయన ప్రార్థిస్తున్నాడు. గాంధీజీ హత్య జరిగిన అనేక నెలల వరకు కూడా తన సైకిల్ బిర్లా హౌస్‌కు దానంతటదే పోయేదని ఆయన తన గత స్మృతులను వివరించారు.

ప్రజాశక్తి

ఐదు దశాబ్దాల ఆర్థిక వ్యవస్థ నత్తనడక

ఆరు రెట్లు పెరిగిన స్థూల జాతీయోత్పత్తి

(1980-81 ధరల్లో, రు.కోట్లు)



తలసరి ఆదాయం పెరుగుదల 2.28 రెట్లే

(1980-81 ధరల్లో, ఏడాదికి రూపాయల్లో)



పొదుపు, మదుపు

(కరెంట్ మార్కెట్ ధరల్లో జి.డి.పి.లో శాతం)



ఆర్థికాభివృద్ధి రేటులో ఎగుడుదిగుళ్ళు
వార్షిక కాంపౌండ్ పెరుగుదల రేటు శాతం



20 రెట్లు పెరిగిన ధరలు



ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులు

(వివిధ రంగాలలో ఉత్పత్తి, జి.డి.పి.లో శాతం)



ఫలితం లేని దారిద్ర్య నిర్మూలన పథకాలు

(దారిద్ర్యరేఖకు దిగువనున్న జనాభా శాతం)



మా ఇన్వెస్టర్లకు, ఫీల్డ్ మరియు ఆఫీస్ స్టాఫ్‌కు "స్వాతంత్ర్య స్వర్ణోత్సవ" శుభాకాంక్షలు

సంపాదించటమేకాదు
దాన్ని పెట్టుబడి పెట్టడం కూడా ఒక కళే

సర్వీస్, మెచ్యూరిటీలలో
ఇండియాలో నెం.1

విజేత

మనీబ్యాక్ పాలసీ కలదు * నామిని సౌకర్యం * ప్రీమెచ్యూరిటి



మీపెట్టుబడి

* 3 1/2 సం॥లకు	2 రెట్లు
* 6 సం॥లకు	4 రెట్లు
* 10సం॥లకు	10 రెట్లు
* ఇన్సూరెన్స్ సౌకర్యం	2లక్షల వరకు
* లాభాలు 24%	

- విజేత తమ ఇన్వెస్టర్ల పెట్టుబడి మొత్తానికి 'బ్యాంకు గ్యారంటీ'ఇస్తుంది. ఇక రిస్క్ లేనేలేదు.
- 3నెలలకొకసారి 18% రిటర్న్స్‌ను Post dated Bank Warrants ద్వారా చెల్లిస్తుంది. ఇక చెక్కు చెల్లదనే భయం లేనేలేదు.
- మీ డ్రాఫ్టు మా కార్పొరేట్ ఆఫీసుకు చేరిన తేదీని ప్రారంభతేదీగా పరిగణిస్తూ, ఆనాటినుండి 45రోజులలో మీ పెట్టుబడికి Bank Cash Certificates మరియు Bank Warrants రూపంలో మీకు రిటర్న్స్ పంపబడతాయి.
- 10,000 Denomination పెట్టుబడి పెట్టవచ్చు **కాలపరిమితి 10సం॥లు**

NOTE: U.T.I., L.I.C., N.S.C ఏజెంట్లు పెట్టుబడులు సేకరించవచ్చు. 1 Lakh & above Investments సేకరించిన వారికి 5%, 3 Lakhs above సేకరించిన వారికి 7%, 6 Laks above సేకరించిన వారికి 8% Incentive ఇవ్వబడుతుంది.

విజేత ఆగ్రోఫార్మ్స్ (ఇండియా) లిమిటెడ్

(AGRICULTURAL COMPANY IN CORPORATE SECTOR)

కార్పొరేట్ ఆఫీస్12-12-84,ఓల్డ్ క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు-1

ఫోన్: 356719. ఫ్యాక్స్: 0863 - 322235

REGIONAL OFFICES

(1)HYDERABAD
2nd Floor, Ramkoti Chourasta,
Balaji Buildings. Ph:4750834.

(2) VISAKHAPATNAM
Seetammapeta Junction,
RTC Complex Road, D.No. 50-81-19,
Near Anjaneya Tent House.

OUR OFFICES FOR YOUR SERVICE: (3) **VIJAYAWADA :** 1st Floor, Swarna Complex, Eluru Road, (4) **KURNOOL:** KSR Complex, Near Ea-d-Ga. Bellary Road, (5) **CUDDAPAH:** 1st Floor, Opp. Saibaba Theatre, D.No.4/59-1, RS Road, Pin: 516 001. (6) **ONGOLE :** 1st Floor, Ratna Golden Towers, Near Busstand (7) **MAHABOOBNAGAR:** Near Niveditha Nursing Home, Station Road, D.No.1-6-79/A, Pin: 509 001. (8) **NALGONDA :** Prakasam Bazar, Opp. Jt. Collector Bunglow, Subash Road, (9) **NELLORE:** H.No. 16-2910, Opp. Jayabharat Hospital , Near V.R.C (10) **SRIKAKULAM:** Near Murali Talkies , Women's College Road, (11) **GUNTAKAL:** Opp. Lepakshi Lodge , Anantapur Dist. (12) **MARKAPUR:** Near Chennakesava Swamy Temple, Ph:23001, Prakasam Dist, (13) **NANDYAL:** Opp. City Bus Stand, Kurnool Dist, (14) **SRI SAILAM DAM EAST:** Opp. Rayalaseema Grameena bank,Sundipenta Main Road, Srisailam Dam East. (15) **KOTHAGUDEM:** H.No.5-56, 2nd Floor, Lakshmidevipally, Khammam Dist. (16) **ANAKAPALLI:** Near Kondumaster School, Perugu Street, Visakhapatnam Dist., (17) **CHOWDAVARAM:** Main Road, Kothur Junction , Visakhapatnam, Visakhapatnam Dist., (18) **Gajuwaka:** Haritha Complex, Visakhapatnam -16, Visakhapatnam Dist (19) **TUNI:** Balaji Complex, East Godavari Dist., (20) **VINUKONDA:** Opp Petrol Bunk, Markapur Road, Guntur Dist. (21) **BANAGANAPALLY:** Main Road, Apco Fabric, Kurnool Dist., (22) **BETHAMCHERLA :** Main Road, Kurnool Dist, (23) **ANANTAPUR:** 15/140, First Floor, Kamala Nagar, (24) **SURYAPET:** Near Alankar Theatre, Suryapet, Nalgonda Dist.(25) **HALIA:** Miryalaguda Road, Near Telephone Exchange , Nalgonda (26) **SIDDIPET:** Near Khadi Bhandar, Medak Road, Medak Dist. (27) **GADWAL :** Opp: Busstand, Mahaboobnagar Dist. (28) **GIDDALUR:** Ganesh Nagar (29) **NARASARAOPET:** Old Police Station Road, Near Veg. Market, (30) **CHIRALA:** Darbar Road, Prakasam Dist (31) **MIRYALGUDA:** Main Road, Nalgonda Dist. (32) **VINJAMUR:** Main Road, Nalgonda Dist (33) **CHITTOR:** 10-916, 1st Floor, Seshapiran St, Opp. SBH, (34) **NAGAR KURNOOL:** Opp. Post Office, Main Road, Mahaboobnagar (35) **TANDOOR:** Near Ellamma Temple, Tandoor Gunj, Rangareddy Dist. (36) ADDANKI: Beside Panchayati Office, Main Road, Prakasam Dt. (37) **YARRAGONDAPALEM:** Opp. Ayyappa Swami Temple, Prakasam Dist. (38) **NARSIPATNAM:** Venkatadri Lodge, shop No. 4 & 5 Near R.T.C Busstand , Main Road (39) **ATMAKUR:** Behind SBI, Main Road, Atmakur, Kurnool Dt. (40) **CHOWTUPPAL:** Opp. Navodaya Talkies , Nalgonda District, (41) **GODAVARI KHANI:** N.T.P.C,Road, Near Andhra Bank, Karimnagar Dt. (42) **PARVATHIPURAM:** C/o Hotel Ravi Teja. Opp. R.T.C Complex Vizia nagaram Dt. (43) **BIJAPUR :** D. Rambabu (31679). S/o D. Lingaiah , Bijapur (Village & Post), Bastar Dt. Madhyapradesh State.

304

సభ్యులకు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు, ఫీల్డ్ ఆఫీసర్లకు మరియు శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య స్వర్ణోత్సవ శుభాకాంక్షలు.

ధనమే జగతికి మూలం
పొదుపే మనిషికి జీవం

అనతికాలంలోనే రాష్ట్రంలోని అనేక జిల్లాలకు విస్తరించి
ఆర్థిక రంగంలో ఆశాకిరణంగా నిలచినటువంటి

Ph: 28193

KCC

కుసుమశ్రీ క్రెడిట్ & కమర్షియల్ లిమిటెడ్

రిజిష్టర్ ఆఫీస్ : వైరా రోడ్, ఖమ్మం - 507 001.

కుసుమశ్రీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్

- కుసుమశ్రీ చిట్ ఫండ్స్ ప్రై॥ లి॥
- కుసుమశ్రీ ఎస్టేట్స్
- కుసుమశ్రీ హాస్పిటల్స్
- కుసుమశ్రీ ఆగ్రో ఫామ్స్

డిపాజిట్‌దారులకు

- మీ పెట్టుబడికి పూర్తి భద్రత; రెట్టింపు
- లక్ష రూపాయల ప్రమాద భీమా
- రూ. 3000/- ల హెల్త్ కార్డు సౌకర్యం
- వాహన ఋణ సౌకర్యం
- సంస్థ స్థాపించే విద్యాలయాలు, హాస్పిటల్స్, రియల్ ఎస్టేట్స్‌లో రాయితీ మరియు గొప్ప ఇన్సెంటివ్స్ కలవు.

కుసుమశ్రీలో పొదుపు - మీ భవితకు మలుపు

Ph: 61891

KCF

కుసుమశ్రీ చిట్ ఫండ్స్ (ప్రై) లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్ : యం.జి. రోడ్, వరంగల్

ఏజెంట్లకు
ఆకర్షణీయమైన కమీషన్,
బోనస్ మరియు
లక్ష రూపాయల
ప్రమాద భీమా

* అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే గ్రూపులు
* ప్రతి సభ్యునికి ఒక లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యం.

బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్
కుసుమశ్రీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్

Check List

Book Number	PV02C423	Date	28/6/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	1TO4		
Prepared By	Sandhya	Cutting By	Sandhya
Scanned By	Sruthi	Pages	305